
# ...తులూరి వీరబ్రహ్మంగారి జీవితచరిత్ర



"దాసోఽహం కోసలేంద్రస్య రామస్యాక్లిష్ట కర్మణః"

గ్రన్థకర్తయొక్క

# గురుదేవుల వివరములు

1. సంస్కృతాంధ్ర భాషావిజ్ఞానము :- గ్రంథకర్తయొక్క పితృదేవులును, తాతయ్యగారను వ్యావహారిక నామధేయముగల శ్రీ గురుమూర్తిశాస్త్రిగారు.

2. ఆంగ్ల భాషా విజ్ఞానము :- కీ. శే. బ్ర. వే. శ్రీ పారనంది సీతారామయ్యగారు

3. జ్యోతిష, సంగీత, వైద్యశాస్త్రములు :- వంశపారంపర్యము.


4. వీణావాదనము :- వంశపారంపర్యము.

5. చిత్రలేఖనము :- బ్ర వే. శ్రీ మొక్కపాటి బుచ్చిసుందరరామశాస్త్రిగారు.

6. వ్యవసాయశాస్త్ర విజ్ఞానము :- బ్ర. వే. శ్రీ నవుడూరి సత్యన్నారాయణగారు.

7. వయొలిన్ వాదనమునందు శిక్షణ నొసంగినవారు :-

(1) కీ. శే. శ్రీ వానపల్లి పెంటాచలంగారు (వెంక[illegible]చలంగారు)



(2) బ్ర. వే. భమిడిపాటి కామేశ్వర శర్మగారు.

(3) తిరుశ్రీ తూపూరాణి అనంతాచార్యులుగారు.

(4) కీ. శే. మైసూర్, టి చౌడయ్యగారు.

8 తారక మంత్రోపదేశము :- నవవ్యాకరణ పండితులు తిరుశ్రీ కె. హనుమాదాచార్యులవారు.

9. రచనలకు ప్రోత్సాహకులు :-

(1) బ్ర. వే. పండిత, శ్రీ నేమాని శ్రీరామశాస్త్రిగారు (శ్రీ సరస్వతీ జ్యోతిషాలయం, కాకినాడ.)

(2) బ్ర. వే. వడ్డాది వీర్రాజు సిద్ధాంతిగారు (శతాధిక గ్రంథకర్తలు, రాజమండ్రి)

(3) బ్ర. వే. మధుర కృష్ణమూర్తిశాస్త్రిగారు (జ్యోతిషవిజ్ఞాన పత్రికా సంపాదకులు, రాజమండ్రి)

(4) శ్రీ ఆకుల సూర్యనారాయణ సోదరులు (శ్రీ లక్ష్మీనారాయణ బుక్ డిపో, రాజమండ్రి)

(5) శ్రీ జి. అప్పారావుగారు (బుజ్జాయి, పిక్చర్‌ఫీల్డు పత్రికల స్థాపకులు, మద్రాసు)

శుభం భూయాత్।

ఇతి శ్రీమత్ కోదండ రామార్పణమస్తు।

హరిః ఓమ్!

శ్రీ

# పరిచయము

శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాములవారి దివ్య చరిత్రమును ఆమూలాగ్రము పఠియించి మిగుల యానందించియుంటిని. ఇట్టి యుదాత్త గ్రంథరాజమునకు పరిచయ వాక్యములు వ్రాయుటకు తగిన యవకాశము నాకు లభియించుట నా పూర్వజన్మ సుకృత విశేషంబుగను, సాయి రాముని ఆశీర్వచన బలంబుగను భావించుచున్నాడను.

ఇందనేక శాస్త్రవిషయములు, విజ్ఞాన విషయములు చారిత్రికవిషయము, మతధర్మములు, సందర్భశుద్ధి గలిగి పఠితల మనసులను బుద్ధిని పరిశుద్ధముల గావించు నంతటి శక్తివంతములై యున్నవి.

మన భారతీయ సంస్కృతి మిగుల పవిత్రమైనది. మన హైందవ మతము నందనేక సిద్ధాంతములు గన్పట్టుచుండును. మానవజీవితమునకు గమ్యస్థానము మోక్షసిద్ధియని యెల్లరు నంగీకరింతురు. మోక్ష సముపార్జనమునకు వివిధ మార్గములను మన మహర్షులు మనకు ప్రసాదించియే యుండుట మన యదృష్టము. జీవితమును సార్థకము జేసికొనుమని శాస్త్రములు శాశించు చున్నవి, ఉపనిషత్తులు ఉద్ఘాటించు చున్నవి, వేదములు ఘోషించుచున్నవి. ఋగ్వేదకాలమునకును నేటి సాంఘిక పరిస్థితులకును చెప్పనలవిగాని భేదము లేర్పడియున్నవి. ఈర్ష్య, అసూయ, ద్వేషము, స్వార్థపరత్వ మిత్యాది గుణముల ప్రభావ వశంబుననే "ఈ"



భేదము కలుగుటకు కారణంబని పండిన పండితులు పసిడి పలుకులను పలుకుచుందురు. ఈ ఈర్ష్య, అసూయ, ద్వేషాదులు జన్మబంధములను పెంచునని సర్వులును గమనించి దివ్యశక్తియుతుడగు భగవానుని చేరుకొనుట కెల్లఱును యత్నించవలయు ననెడు సత్సంకల్పము "ఈ" గ్రంథరాజమున గన్పట్టుచుండును.

శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాములవారు సిద్ధ పురుషులు. భగవంతుని యవతారమూర్తి యనుటలో సందేహము గన్పట్టదు. వారు మోక్షసిద్ధికి దగ్గఱ మార్గములను చాల విపులముగను, వివరముగను, సుబోధకముగను వివరించియుండిరి. సంఘము నందేర్పడి యుండిన దురాచారాదులను మృదు మధురముగ ఖండించి సర్వప్రాణుల యందును తేజరిల్లునట్టి యాత్మయొకటియేనని యెలుగెత్తి చాటియుండిరి. దైవతత్త్వమును విశదపరచి యుండిరి. ముందు జరుగబోవు భవిష్యద్విషయంబులను కాలజ్ఞానముల రూపంబున ప్రచారము గావించియుండిరి. గాంధీజీ జన్మించుననియు, అష్టాదశవర్ణంబులవారి ననేక వర్ణమువారిగా జేయుననియును, పవిత్ర గంగానది యదృశ్యమగుననియు- ఇత్యాది యనేక విషయంబులను వివరించియుండిరి. వారు వచియించిన వన్నియును జరుగుచుండుట మనలను మిగుల యానందాశ్చర్యముల మునుంగ జేయుచుండుట యనుభవము నందలి సద్విషయంబై యున్నది. వారు తమ జీవితము నందనేక మాహాత్మ్యములు ప్రజలకు చూపి ప్రజల మానసిక స్థితియందును, సాంఘిక పరిస్థితులయందును చెప్పుకొనదగిన పరిణామమును దీసికొని వచ్చియుండిరి.

శ్రీ స్వాములవారి జననమాదిగ జీవసమాధి వఱకుంగల యనేక విషయములు "ఈ" గ్రంథరాజమున విపులముగా విపరింపబడియున్నవి. వారు చెప్పిన కాలజ్ఞానములు, విశ్వబ్రాహ్మణులకు సంబంధించిన గోత్ర ప్రవరలు, గృహనామధేయముల యందలి పరిణామములు, వారి వర్ణము (కులము) పతనమగుటకుంగల కారణములు, కుల విచక్షణ, శూద్రాదుల యనర్హత, బ్రాహ్మణుల పుట్టు పూర్వోత్తరములు, వారి యందుగల అంతశ్శాఖల వివరములు, భవిష్యత్పురాణాంతర్గత రహస్యంబులు, శరీర

శాస్త్ర స్వరశాస్త్ర, యోగశాస్త్ర, ధర్మశాస్త్రాది యనేక సద్విషయంబులు తగు చిత్తరువుల (బొమ్మల)తో సహితముగ వివరించబడియుండుట ముదావహము. ఈ గ్రంథపఠనమువలన ఉపనిషదాదుల శ్రమియించి పఠియించు నవసరతలేకయే సకల విషయంబులు కరతలామలకంబుగా ప్రసాదింపఁబడుట విశేషము.

గురుతుల్యులు, భేదభావరహితులు, సకలశాస్త్రకోవిదులు, నిత్య సహస్రగాయత్రీజప తత్పరులు, శాంతస్వరూపులునగు పండిత, శ్రీ ఏలూరి సీతారామ్, ఎమ్. ఏ గారి హృదయ మీ గ్రంథరాజమున గన్పట్టుచునేయుండును. సకల ప్రాణులయందును భగవంతుని కనుగొను దృష్టి గలిగినట్టి యీ పూజ్యులకు గ్రంథరచనమునందు ఇంటియందును, బంధువర్గమునందును వ్యతిరేకత గన్పట్టినను సరకుగొనక- యదార్థవాది యగుటంజేసి, ఈర్ష్యాసూయలకు తావొసంగక గ్రంథ రచనమును పూర్తిగావించి యాంధ్రలోకమునకు అందజేయగలిగిరి. వీరలకు నా "సాయిరాముని" ఆశీర్వచనము లెల్లవేళల ప్రాప్తించు చుండవలయునని సత్సంకల్పము చేయుచున్నాడను.

విజ్ఞానప్రదమును, ముక్తిప్రదమును, పవిత్రమును, ఉదాత్తమునగు నీ గ్రంథరాజమును వివిధశ్రమలకు, విఘ్నములకు నోర్చి పట్టుదలతో వ్రాయింపజేసి, ఆంధ్రలోకమున కమూల్యమగు కానుకగా నొసంగిన శ్రీ లక్ష్మీనారాయణ బుక్ డిపో అధినేతలగు శ్రీ ఆకుల సూర్యనారాయణ సోదరులకు నా "సాయిరాము"ని దీవెన లెల్లవేళల లభించుచుండ వలయునని సత్సంకల్పము చేయుచున్నాడను. శుభం భూయాత్ ।

సాయిరామ్ ।। ఇట్లు తమవిధేయుఁడు,

హరి: ఓమ్ భాషాప్రవీణ,

కె. వివేకానంద, P. O. L.

"వనమాలీ గదీ శార్ఙ్గీ ! శంఖీ చక్రీచ నన్దకీ !
శ్రీమన్నారాయణో విష్ణుః సాయిదేవోఽభి రక్షతు॥"

# విషయసూచిక

## అవతార ప్రకరణము.


| | పేజీ |
|---|---|
| 1. మంగళ శ్లోకాః | 17 |
| 2. జగన్నాటకము | 19 |
| 3. సృష్టిక్రమ వర్ణనము | 23 |
| 4. భూదేవి మొఱ | 27 |
| 5. జగద్రక్షకుల సమావేశము | 31 |
| 6. పాపాఘ్నీనది | 34 |
| 7. పాపాఘ్నీ మఠము | 35 |
| 8. శివయోగి యాగమనము | 38 |
| 9. ద్వాదశ విధపుత్రులు | 40 |
| 10. తీర్థయాత్రలు | 44 |
| 11. శ్రీ వీరబ్రహ్మంగారి జననము | 49 |
| 12. పెంపకము | 57 |
| 13. బ్రహ్మంగారి బాల్యము | 60 |
| 14. జ్ఞానోపదేశము | 64 |
| 15. పిండోత్పత్తిక్రమము | 66 |
| 16. తారకోపదేశము | 73 |
| 17. విశ్వరూపదర్శనము | 75 |
| 18. విశ్వబ్రాహ్మణులు | 83 |
| 19. విశ్వబ్రాహ్మణుల పతనము | 88 |
| 20. శైవమతానుయాయులు | 93 |
| 21. హరిహరపుర ప్రవేశము | 94 |

22. ఆనందభైరవయోగి మృగయావినోదము 9
23. గోహత్యాదోష పరిహారమార్గము 9

## సేవా ప్రకరణము.

24. బనగానపల్లి ప్రవేశము 106
25. అచ్చమాంబ దీనాలాపములు 112
26. యాగంటిక్షేత్ర దర్శనము 114
27. కాలజ్ఞానబోధ I 118
28. ముచ్చట్లకొండ 123
29. మఠ నిర్మాణము 124
30. అంధత్వహరణము 125
31. పూర్వజన్మ కర్మఫలితములు 126
32. చింతచెట్టు మహాత్మ్యము 131
33. అన్నాజయ్య ఆగమనము 133
34. కాలజ్ఞానము II 135
35. శ్రీ వీరబ్రహ్మకవచము 144
36 నవాబు ఆహ్వానము 147
37. ఇస్లాము మత వివరణము 150
38. స్వామి మాహాత్మ్యము 153
39. కాలజ్ఞానము III 154

## రాజయోగ ప్రకరణము.

40. పోలేలమ్మ కథనము 159
41. భక్తి పంచకము 163
42. గోవిందమ్మ జననము 164



43. పెద్దకొమ్మర్ల ప్రవేశము 167
44. ప్రాణదానము 169
45. కాలజ్ఞానబోధ IV 173
46 స్వప్న వృత్తాంతము 178
47 అతిధ్యాహ్వానము 179
48. మాహాత్మ్య ప్రదర్శనము 181
49. వివాహము 184
50. తీర్థయాత్రా చరణము 186
51. పతంజలి మహర్షి 188
52. స్వగ్రామ ప్రవేశము 194
53 పుత్రలాభము
54. సిద్దయ్య జన్మకధనము 196
55. గురుశిష్య ధర్మములు 199
56. సిద్దయ్య ఆగమనము 210
57. గురుస్తుతి 201
58. మతభేద ప్రభావము 202
59. పుత్రాన్వేషణము 208
60. స్థిరసంకల్ప పరిశీలనము 217
61. సిద్దయ్య పూర్వజన్మ వృత్తాంతము 218
62. సిద్దయ్య పునర్జన్మ వృత్తాంతము 225

## ఉపదేశ ప్రకరణము.

63. అనుగ్రహము 224
64. జపవిధాన వివరణము 226
65. జపమునందలి భేదములు 228
66. జపస్థానముల ఫలములు
67. జపదిశల ఫలములు 230

68. జపాసనముల ఫలములు
69. సాంఖ్యశాస్త్రోత్పత్తి
70. యోగవిషయము 29
71. ఆహార వివరము 24
72. యోగభేదములు 24
73. పంచముద్రలు 246
74. పంచాకాశములు 247
75. సమాధి లక్షణము 249
76. రాజరాజేశ్వరీయోగము 253
77. అమనస్కయోగము 258
78. హంస విషయము 265
79. అక్షి విషయము 267
80. చక్రవిషయము 269
81. షట్కమలములు 274
(i) మూలాధారము 279
(ii) స్వాధిష్ఠానము
(iii) మణిపూరకము
(iv) అనాహతము
(v) విశుద్ధము
(vi) సహస్రారము
82. పంచాక్షరీ స్థానములు
83. కక్కయ్య కథ 286
84. ఛాయాపురుష యోగము 289
294

## సంచార ప్రకరణము.

85. ఉత్తరదేశ సంచారము
86. హైదరాబాదు నవాబు ఆహ్వానము 298
300



87. మాహాత్మ్య ప్రదర్శనము 301
88. కాలజ్ఞానబోధ V 302
89 ఆగమశాస్త్రముల వివరణము 307
90. గుణపాఠము 311
91. కుష్ఠువ్యాధి హరణము 317
92 కడపనవాబు కథనము 320
93. సిద్దయ్యశక్తి ప్రదర్శన 323
94 లోహపానము 327
95. సత్కర్మల ఫలితము 330
96. పూజావిధులు 334
97. నంద్యాల ప్రవేశము 338
98. అహోబల క్షేత్రదర్శనము 342
99. బ్రహ్మరాక్షసి గర్వభంగము 344
100 నవాబు ఆతిధ్యము 347
101 శంకానివృత్తి 348
102. కాలజ్ఞానము VI 350
103. చోరబాధ 356
104. శాపవాక్కులు 361
105. శూద్రుల యనర్హత
106. కులవిచక్షణ 363
107. బ్రాహ్మణుల పూర్వోత్తరములు 367
108 బ్రాహ్మణులయందలి భేదములు 373
109. వెలనాటిశాఖవారు 374
110. నియోగులు 375
111. కరణకమ్మలు 376
112. తెలగాణ్యులు 377
113. మురికినాటి బ్రాహ్మణులు 378
114. బ్రహ్మపుర వైష్ణవులు
115. వైఖానసులు 379

116. నంబులు
117. వర్ణవ్యవస్థా పరిణామము 3
118. పరశురామప్రీతి
119. కాలజ్ఞానము VII 39
120. భవిష్యత్ పురాణము 40
121. చోరుల దృష్టి హరణము 40
122. దృష్టి ప్రదానము 424

## పట్టాభిషేక ప్రకరణము.

123. సమాలోచనము 427
124. అమ్మవారి యాగమనము 429
125. పట్టాభిషేకము 431
126. లింగవిషయము 434
127. రుద్రాక్ష విషయము 436
128. విభూతి విషయము 438
129. ఋగ్వేదీయుల సూత్రకర్తలు 440
130. ఋగ్వేదీయుల గోత్రప్రవరలు 441
(i) సానగసూత్రము 442
(ii) మన్యుపతి సూత్రము
(iii) సమంతసూత్రము
(iv) వనజ సూత్రము
(v) సత్యక సూత్రము
131. యజుశ్శాఖీయుల సూత్రకర్తలు 450
132. యజుర్వేదీయుల గోత్రప్రవరలు 451
(vi) సనాతన సూత్రము
(vii) మానుష సూత్రము
(viii) వర్ధక సూత్రము




(ix) విశ్వతోముఖ సూత్రము
(x) రైవత సూత్రము
133. సామశాఖీయుల సూత్రకర్తలు 457
134. సామవేదీయుల గోత్రప్రవరలు 458
(xi) అహభూన సూత్రము
(xii) సంవర్తక సూత్రము
(xii) లోకేశ సూత్రము
(xiv) బోధాయన సూత్రము
(xv) ప్రభోన్నత సూత్రము
135 అధర్వణ శాఖీయుల సూత్రకర్తలు 465
136 అధర్వణ వేదీయుల గోత్రప్రవరలు 466
(xvi) ప్రత్నస సూత్రము
(xvii) ప్రహర్షణ సూత్రము
(xviii) వాస్తుక సూత్రము
(xix) విశ్వభద్ర సూత్రము
(xx) శక్వర సూత్రము
137. ప్రణవశాఖీయుల సూత్రకర్తలు 472
138. ప్రణవ వేదీయుల గోత్రప్రవరలు 473
(xxi) సుపర్ణస సూత్రము
(xxii) మణిభద్ర సూత్రము
(xxiii) ఆదిత్యసేన సూత్రము
(xxiv) మైత్రేయ సూత్రము
(xxv) బోధక సూత్రము
139. యోగాసన విషయము 480
(i) పద్మాసనము
(ii) స్వస్తికాసనము
(iii) ముక్త పద్మాసనము

(iv) కూర్మాసనము
(v) మయూరాసనము
(vi) అర్భకాసనము
(vii) ధనురాసనము
(viii) గోముఖాసనము
(ix) సిద్ధాసనము
(x) మత్స్యేంద్ర సిద్ధాసనము
(xi) సింహాసనము
(xii) కపాలాసనము
(xiii) అపానాసనము
(xiv) ప్రాణాసనము
(xv) ముక్తాసనము

సమాధి ప్రకరణము

140. దేవరహస్యము 489
141. గురుని లీలావిలాసము 493
142. గురుపత్ని తిరస్కారము 498
143. సిద్దయ్య పరితాపము 500
144. సద్గురుని దర్శనభాగ్యము 502
145. గురుని యాదేశము 504
146. తస్కరయత్నము 507
147. గోవిందమ్మ శాపవాక్కులు 510
148. పాపపరిహార మార్గోపదేశము 512
149. శ్రీ పోతులూరయ్యవారి వనవాసము 514
150. సిద్దయ్య మహిమ 516
151. గోవిందశాస్త్రి యాగమనము 518
152. గోరక్షణ
153. ఉపసంహారము





శ్రీ వీరబ్రహ్మంగారు శిష్యుడు సిద్దయ్యగారు



శ్రీరామ

"దాసోహం కోసలేంద్రస్య రామస్యాక్లిష్టకర్మణః"

# శ్రీ పోతులూరి వీరబ్రహ్మంగారి చరిత్ర

## 1. మంగళ శ్లోకాః

శుక్లాంబరధరం విష్ణుం । శశివర్ణం చతుర్భుజమ్ ।
ప్రసన్నవదనం ధ్యాయేత్ ।సర్వ విఘ్నోప శాంతయే॥

రామాయ రామభద్రాయ । రామచంద్రాయ వేధసే।
రఘునాథాయ నాథాయ । సీతాయాఃపతయేనమః ॥

శ్రీవాగ్దేవిం మహాకాళీమ్ । మహాలక్ష్మీం సరస్వతీమ్।
త్రిశక్తిరూపిణీ మంబాం।దుర్గాంచండీం నమామ్యహం॥

దాసోఽహం కోసలేంద్రస్య । రామస్యాక్లిష్ట కర్మణః॥

ఆదిత్యాయచ సోమాయ । మంగళాయ భుధాయచ ।
గురుశుక్ర శనిభ్యశ్చ । రాహవే కేతవే నమః ॥

ఇతి మంగళాచరణమ్.

# అవతార ప్రకరణము



## జగన్నాటకము

(మం) ఓమ్ పూర్ణమదః । పూర్ణమిదం ।
పూర్ణాత్పూర్ణ ముదచ్యతే ।
పూర్ణస్య పూర్ణ మాదాయ ।
పూర్ణ మేవా వ శిష్యతే ॥

శ్రీ పరబ్రహ్మము జగదానందమును పొందగోరి యాది గుండు విష్ణుదేవుని, వాని కమలగర్భమునుండి బ్రహ్మదేవుని సృజియించెను. వారలు జగన్నాటకమునకు సూత్రధారులైరి. ట్టి సూత్రధారులయందు పంచముఖములు కలిగిన బ్రహ్మదేవుఁడు సృష్టిఁ గావించు కార్యక్రమమును నిర్వహింప డంగెను.

శ్లో॥ మనుం పూర్వముఖంచైవ । మయాఖ్యం దక్షిణం ముఖం ।
త్వష్టాఘోరముఖం చైవ । ఏవం జన్మక్రమం క్రమాత్॥
బ్రహ్మదేవునకు "సద్యోజాత-వామదేవ-అఘోర-తత్పురుష-ఈశాన్య" మనియెడు పేర్లంబరగు పంచముఖములు గలవు.

సద్యోజాత మనియెడు ముఖము తూర్పుదిక్కునకు గాచుచుండును. దానినుండి ఋగ్వేదము వెలువడినది. ఆ ముఖమునుండియే సానగఋషి యుద్భవించెను. అతఁడు ఆది క్తిని పరిణయ మాడెను. ఆ పుణ్యదంపతులకు ఉపసానగ, భాజ, కశ్యప మను విశ్వకర్మ, విశ్వాత్మక యనెడు పుత్రు మగురు జన్మించిరి. వారియందు జ్యేష్ఠుఁడగు ఉపసానగ

బ్రహ్మర్షి బ్రహ్మచర్య వ్రత దీక్షాపర తంత్రుండయ్యె తక్కంగల నలుగురును గృహస్థాశ్రమమును స్వీకరించి వీరందఱకు నొక్కొక్కరికి నైదుగురు పుత్రులుద్భవించి వి విస్తారులైరి.

వామదేవమునియెడు ముఖము దక్షిణ దిక్కున జూచుచుండును. దానినుండి యజుర్వేదము వెలువడియున్న ఆ ముఖకమలము నుండియే సనాతన ఋషి యుద్భవించెను సనాతన ఋషి పరాశక్తిని వివాహము చేసికొనియెను. పూజ్యదంపతులకు ఉపసనాతన; వామదేవ, విశ్వతత్వ ప్ర తత్వ, సునందయను వారలుద్భవించిరి. వారియందు ప్ర ముండగు ఉపసనాతన ఋషి బ్రహ్మచర్య వ్రతదీక్షా ప తంత్రుండయ్యెను. తక్కిన నలుగురును గృహస్థులై సంతాన వంతులైరి.

అఘోరమునియెడు ముఖము పశ్చిమ దిశను చూచు చుండును. దానినుండి సామవేదము వెలువడినది. ఆముఖము నుండియే 'అహభూన బ్రహ్మర్షి' యుద్భవించెను. అహభూన ఋషి యిచ్ఛాశక్తిని పెండ్లి చేసికొనియెను. ఆ పవిత్ర దంప తులకు ఉపాభూన, భద్రదత్త, కాండవ,విశ్వరూప, శ్రీముఖ యను వారలు గలిగిరి. వారియందు జ్యేష్ఠుండగు ఉపాభూన బ్రహ్మర్షి సంప్రదాయ బద్ధుడై బ్రహ్మచారి యయ్యెను. ఆతని సోదరులు నలుగురును గృహస్థులై సంతానవంతులైరి.



తత్పురుష మునియెడు ముఖముత్తర దిక్కున యుం ... దానినుండి యథర్వణ వేదము వెలువడినది. ఆ ...ము నుండియే ప్రత్నస బ్రహ్మర్షి యుద్భవించెను. ...ను క్రియాశక్తిని చేపట్టెను. ఆ దంపతులకు ఉపప్రత్నస- ...నిరత్త-వాస్తుపతి-కౌశల-సనాభసులను పుత్రులు కలిగిరి. ...యందు జ్యేష్ఠుండగు ఉపప్రత్నస బ్రహ్మర్షి బ్రహ్మచర్య ... పరతంత్రుండు కాంగా మిగిలిన సోదరులు గృహస్థు ...

ఈశాన్యమునియెడు ఊర్ధ్వముఖమునుండి ప్రణవ వేదము ప్రసరించుచున్నది. ఆ ముఖమునుండియే సుపర్ణబ్రహ్మర్షి ...టెను. అతండు జ్ఞానశక్తిని స్వీకరించి యామెవలన ఉప సుపర్ణస, విశ్వజ్ఞ, పరీత, సౌరసేన, సాంఖ్యాయనులనియెడు పుత్రులను పొందెను. వారియందు జ్యేష్ఠుండగు ఉపసుపర్ణస బ్రహ్మర్షి దీక్షాపరతంత్రుండు కాంగా మిగిలినవారు నల్వు రును గృహస్థులై సంతానవంతులైరి.

ఋగ్వేదమంతె ప్రాచీనమైనదగు మూల స్తంభమునందు

శ్లో॥ నభూమి నచలం చైవ । నతేజోనచ మారుతః ।
నచాకాశనం చిత్తంచ । న బుద్ధ్యాఘ్రాణ గోచరాః ।
నచ బ్రహ్మన విష్ణుశ్చ । నచ రుద్రాశ్చ తారకః ।
సర్వసూన్య నిరాలంబో । స్వయంభూ విశ్వకర్మణః ॥

అని చెప్పబడియున్నది అనంగా ఆదియందు భూమి ... నీరు, గాలి, ఆకాశము, జ్ఞానము, వాసన, ఇంద్రియ

ప్రియము, బ్రహ్మ, విష్ణు, రుద్రుండు, నక్షత్రములు మొద లగునవి లేవు. సర్వశూన్యమగు వ్యవకాశము మాత్రమే యుండెను. తనంతటతానే సంభవించిన వాఁడగు విశ్వకర్మ మాత్రమే యుండెనని భావము. అందు విశ్వకర్మ సర్వ దిశలయందుఁ గండ్లును, సకలదిశలందును గరములు, సకల దిశలయందును బాదములుగల దైవముగ వర్ణింపఁబడి యుండెను.

విశ్వమును సృష్టించుటవలన విశ్వకర్మయనియెడు నామధేయము ప్రసిద్ధమయ్యెను. బ్రహ్మదేవుడు సకల చరాచరమును సృష్టింప మొదలిడెను. బ్రహ్మమానస పుత్రులగు సానగ ఋషికి మనువనియు శివుఁడనియు నామాం తరములు కలిగెను; సనాతన ఋషికి మయుఁడనియు కేశవుఁ డనియు పేర్లు కలిగెను; అహభూనఋషికి త్వష్టయనియు బ్రహ్మయనియు నామాంతరములు కలిగెను; ప్రత్నసఋషికి శిల్పియనియు ఇంద్రుఁడనియు నామాంతరము లేర్పడెను; సుపర్ణబ్రహ్మర్షికి విశ్వజ్ఞుఁడనియు సూర్యుఁడనియు మూరు పేరులు కలిగి ప్రసిద్ధము లయ్యెను.

ఈ పంచవిధ బ్రహ్మలను ఋగ్యజుస్సామాధర్వణ పణవవేదంబులనియెడు పంచవేదముల నాలంబనముగ గొని తదుక్తంబుగా సకల లోకంబులను పాలనము గావించు చుండిరి.



# సృష్టి క్రమవర్ణనము

స్వయంభూవైన పరబ్రహ్మము ఆయా మనువులకు ఆయుర్దాయ క్రమమును నిర్ణయించి యుండెను. శ్రీ మహా విష్ణువు నాభికమలమునుండి యుద్భవించిన బ్రహ్మయొక్క ఆగమాయుర్దాయము దేవమానము ననుసరించి నూరు సంవత్సరములయ్యెను.

మనుష్య కాలమానము ననుసరించి కృత, త్రేతా, ద్వాపరకలి యుగములు కలసి యొక మహాయుగమనఁ బడును. మహాయుగంబునకు 4320000 సంవత్సరములు. ఇట్టి మహాయుగము బ్రహ్మదేవునకొక యర్ధదినంబగును. ఇట్లు బ్రహ్మయొక్క వేయియుగంబులు గడచుచో మహావిష్ణువున కొక గడియ (24 నిముసములు) యగును. విష్ణుదేవుని పది రెండు లక్షల యుగాదులు గడచిన యెడల రుద్రునకు ఒక కళార్ధమగును. రుద్రుని యొక్క పదికోట్ల యుగములు అక్ష రాత్మక మనబడును.

బ్రహ్మదేవుని యొక్క యొక దినప్రమాణమునందు పదునాలుగు మన్వంతరము లుండును. వర్తమానకాలంబున గల బ్రహ్మదేవునకు పూర్వార్ధమైన యేబదిసంవత్సరములు గడచినవి. ఏబది యొకటవ సంవత్సరమునందు ప్రథమ మాసమునందలి ప్రథమ పక్షములో ప్రథమ దినమునందు పదమూఁడు గడియల నలువది రెండు విఘడియల మూడు

వీసముల నలుబదినాలుగు విలిప్తలు గడచినవి. మన్వంతరములయందు స్వాయంభువ, స్వారోచిష, ఉత్తమ, తామస రైవత, చాక్షుష మన్వంతరములు గడచెను. ఇపుడు ఏడవదియను వైవస్వత మన్వంతరమునం దిరువదియేడు మహాయుగములు గడచెను. ఇరువది యెనిమిదవ మహాయుగమునందు—

శ్లో॥ అష్టావింశే యుగేయుగ చతుష్కే కలియుగే ప్రథమ చరణే॥

అని చెప్పఁబడి యుండుటవలన కృతత్రేత ద్వాపర యుగములు గడచి వర్తమానంబున కలియుగమునందు ప్రథమ చరణము (మొదటి పాదము) నడచుచున్నది.

మాయా ప్రభావమున జీవులు కర్మబంధములకులోనై ఆశాపాశముచే బంధింపబడి సర్వమును శాశ్వతమని భ్రమ చెంది, పరతత్త్వమును మఱచి చేయరాని దుష్కృత్యములను గావించుచుందురు. ఆధ్యాత్మిక జ్ఞానసంపన్నులు జీవితము బుద్బుదప్రాయ (నీటిబుడగ) మనియు, లోకనాటకమునందు తామొక పాత్రధారులమనియు నెఱింగి తామరాకుపై నీటి చందమున ప్రాపంచిక విషయములకు లోనుగాక దైవశక్తిని విశ్వసించి మనోవాక్కాయకర్మలెల్ల భగవదర్పణము గావించి ధన్యులగుచుందురు. అజ్ఞానాంధకారమున మునిఁగిన జీవులు వేదధర్మములను, దైవనిర్ణయములను మీరి వర్తించి భూమికి భారమగుచుందురు.



ప్రతి యుగమునందును ప్రారంభమునందుఁగల విజ్ఞా... యుగాంతమునందధిక ప్రాణులలో నంతరించి యజ్ఞా...కార ప్రభావశమున నశించి పాపము పెరుగుచుండును. ...నం జేసి ప్రతియుగమునందును భగవంతుఁడనేక యవతా...ములను దాల్చుచు దుష్టశిక్షణము శిష్టరక్షణము గావిం...చి సకలజీవులను మేలుకొలుపు చుండును.

గడచిన ద్వాపరయుగాంతమునందు భూమాత పాప భారమును భరియించలేని స్థితియందు కృష్ణావతారమును ...గియించి కురుపాండవ యుద్ధము నెపమున భూభారమును ...లగించెను పార్థునకు గీతావచనముల దెల్పుచు శ్రీకృష్ణ ...గవానుఁడు—

॥ "పరిత్రాణాయ సాధూనాం । వినాశాయ చదుష్కృతామ్ ।
ధర్మసంస్థాపనార్థాయ । సంభవామి యుగే యుగే ॥"

"సాధువులను రక్షించుటకును, దుష్టులను శిక్షించుట...ను, ధర్మమును పునరుద్ధరించుటకును ప్రతియుగమునందు ...వతరించుచుందున"ని వచియించెను.

శ్రీకృష్ణ పాండవాదులు భౌతికకాయములను విసర్జిం...గిరి. వారలవతరించిన కార్యక్రమము పూర్తియయ్యెను. ...నంతరము కలిపురుషునకు జగము స్వాధీనమై యుండుటం...సి కలియుగము ప్రారంభమాయెను.

కలియుగ ప్రారంభమున వేదధర్మములు సంపూర్ణ...గ సర్వప్రాణులయందును నెలకొనియుండెను. పాపభీతి

మిక్కుటమయ్యెను. 'సత్యేస్థాపితాభూమిః'-భూమి నిల
టకు సత్యమే ప్రధానమను వేదసూక్తి ననుసరించి యెల్లర
సత్యవ్రతులైరి. అప్పుపత్రములు (నోటులు) బీగము
(తాళములను ఇండ్లకు పెట్టెలకు) వేసికొనుట యవసర
లేకుండెను. వేదధర్మము ననుసరించి కులగోత్రములు రా
స్థానములయందున్యాయమూర్తులచే నిర్ణయించబడుచుండె
స్వార్థపరులు కానరాకుండిరి.

భగవంతుడు కలియుగంబునకు నవగ్రహంబులయం
ప్రముఖుండగు శనైశ్చరున కాధిపత్యము నొసగెన
మందుండు (శని)ను, కలిపురుషుండును భవిష్యత్కార్యక్ర
మును నిర్ణయించుకొనిరి. విజ్ఞానులయందు స్వార్థపరత్వము
ప్రవేశపెట్టి, కర్మబంధములను ప్రాణులయందు ప్రవేశపె
యుండిరి. దానంజేసి-పరతత్త్వము మరుగుపడెను. వేదధ
ములతిక్రమించి పుట్టుకతో వచ్చునదియే కులమని నిర్ణయిం
బడినది. కాంతాకనకముల మూలంబునను రాజ్యకాంక్ష
చేతను పాపమభివృద్ధిగా జొచ్చెను ప్రజాస్వామ్య ప్రియుండ
శనిదేవుడు ప్రపంచమందెల్లెడల ప్రజాస్వామ్యమును ప్రవే
పెట్టుటకు వలయు స్థితిగతుల నేర్పరచుచుండెను. మో
గాండ్రధికము కాజొచ్చిరి. ప్రజాసేవ పేరిట పాపకార్యము
నొనరించువారధికమగు చుండిరి. ద్వాపర యుగాంతము
యిరవది యెనిమిదవ వ్యాసుడు (కృష్ణద్వైపాయనుడు) అష్టా



పురాణాదులను రచించి మానవలోకమునకు ప్రసాదించి
...సను వానియందు దెలుపబడిన ధర్మమీమాంసను
...ంచలేని దుస్థితి ప్రారంభమై కాలక్రమమున వృద్ధి
...చ్చెను. భవిష్యత్పురాణమునందు కలియుగంబున
...ు సంఘటనలెల్ల యుల్లేఖింపబడినవి. దేవీభాగవతమున
...హ్మణాధిపత్యము ప్రస్తావించి బ్రాహ్మణపతనమును
...యు వర్ణించబడియున్నది. ఆకాలజ్ఞానమును తిరిగి
...నవులకు ప్రబోధించవలసిన యవసర మేర్పడెను

పెద్దబరువును మోయ కూలివాడైనను బరువును
దిన తదనంతరము చిన్నమూటనైనను మోయుటకిచ్చగిం
... ఏతద్విధంబున భూమాతకు కురుపాండవ సంగరానంత
... పాపభారము తొలగినది. కలియుగమునందు ప్రథమ
...మునందే పాపభారము పెరుగజొచ్చెను. కలిప్రభావము
...గిన భూదేవి మిగుల దుఃఖించి తన కష్టములను శ్రీమ
...రాయణునికి విన్నవించుకొన సంకల్పించెను.

## భూదేవి మొఱ

అంత నామె వైకుంఠనాధుని దర్శించి చేతుల జోడించి
...లాండకోటి బ్రహ్మాండనాయకా! ఆదిమధ్యాంతరహితా!
...భక్తవత్సలా! పురాణపురుషా! పుండరీకాక్షా! అనంత!
...త! లక్ష్మీవల్లభా! రక్షమాం! రక్షమాం!" అని
...గింప దయార్ద్రహృదయుండగు నారాయణుండు "దేవీ!
...ల దుఃఖింప కారణమేమి?" యని ప్రశ్నించెను.

విష్ణుమూర్తి శేషతల్పముపై నుండగా భూదేవి అంజలి ఘటించు చుండు



అంత భూమాత తన దుఃఖకారణమును వివరింప నాయత్తయై కన్నీరు తుడుచుకొని "దేవదేవా! ద్వాపరయుగంబున సంపూర్ణావతారంబగు శ్రీకృష్ణావతారముదాల్చి జగన్నాటక సూత్రధారివైయై పాపభారమును తొలగించి యుంటివి కలి ప్రవేశించినది. పాపభారము నానాటికి పెరుగజొచ్చినది ఆ భారమును తొలగింప మున్నొకపరి ప్రార్థింప నీయంశ నొకటిపంపి యద్దానిని శ్రీకృష్ణచైతన్యునిగా నుద్భవింపజేసితివి. చైతన్యస్వామియును తన కార్యక్రమమును ముగించుకొని సమాధినిష్ఠయందుండెను. అసుర ప్రవృత్తి దినదినాభివృద్ధి చెందుచున్నది. సురప్రవృత్తిగల రాజులు నిహతులగుటచే విజయనగరసామ్రాజ్య మంతరించినది. అసురులు మ్లేచ్ఛులై జన్మించి దైవీసంపదను హరించుచు సన్మార్గులను భక్తులను పీడించుచుండిరి. ఇట్టితఱి సమతావాదు లావిర్భవించుటత్యవసరమని భావించుచుంటిని. ధర్మోద్ధరణము గావించి నన్నీ యాపదనుండి కాపాడుము." అని మొఱలిడజొచ్చెను అంత నఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుండగు దామోదరుండు భూదేవిని యూరడించి యభయప్రదానము గావించిపంపెను.



| బ్రహ్మయొక్క ముఖ నామధేయము | దిశ | వెలువడిన వేదము | ఉద్భవించిన బ్రహ్మర్షి | ఉద్భవించిన బ్రహ్మర్షి యొక్క నామాంతరములు |
|---|---|---|---|---|
| సద్యోజాత | తూర్పు | ఋగ్వేదము | సానగ | మను — శివ |
| వామదేవ | దక్షిణము | యజుర్వేదము | సనాతన | మయ — కేశవ |
| అఘోర | పశ్చిమము | సామవేదము | అహభూన | త్వష్ట్రి — బ్రహ్మ |
| తత్పురుష | ఉత్తరము | అధర్వణవేదము | ప్రత్నస | శిల్పి — ఇంద్ర |
| ఈశాన్య | ఊర్ధ్వము | ప్రణవవేదము | సుపర్ణ | విశ్వజ — సూర్య |



## జగద్రక్షకుల సమాలోచనము

తదనంతరము సర్వజగద్రక్షకుండును, పురాణ పురుషుండును, దేవదేవుండును, వేదవేద్యుండును, భక్తజన రక్షకుండును, సకలలోకపాలకుండునగు విష్ణుభగవానుఁడు తన మనంబున చతుర్బ్రహ్మల స్మరించినంత వార లేతించి తమ్ము స్మరించిన కారణము నెఱుంగఁగోరిరి. అంత నారాయణుండు ఓ పూజ్యులారా! మన సృష్టికార్యక్రమమునందు భూలోకంబున వర్తమానమున జరుగుచుండు విశేషంబుల మీ రెఱుంగుదురు మానవులాచార విహీనులై అజ్ఞానాంధకారమున మునిఁగియుండిరి; వారలకు జ్ఞానోపదేశము గావించి ధర్మమును పునరుద్ధరించి భూభారమును హరించవలయును. మర్త్యలోకమందిపుడు కలియుగము నడచుచున్నది. కలియుగంబునకు శనైశ్చరుని యధ్యక్షునిగా మనము నియమించియుంటిమి. అతఁడు కలిపురుషుని జేరి మానవులకు పాపభీతిలేని భంగిచేయుచుండెను. దానంజేసి మనము దేవరూపములతోఁగాక మనుష్యాకారమున యవతరింపవలసియున్నది.

శంకరుని యంశ యొకటి భూలోకంబునగల ప్రసిద్ధ పుణ్యక్షేత్రంబగు వారణాసియందుఁగల విజయసింహుఁడను క్షత్రియునకు 'ఆనందవర్మ' అను నామంబున జన్మించి జనక మహారాజువలె రాజయోగియై ఆనందభైరవయోగియను సార్థపౌరుష నామధేయమును వహించి రాజ్యమును పాలించగలుగును.



బ్రహ్మదేవుని యంశము ఒకటి బ్రహ్మణ కులంబు [illegible]నుద్భవించియున్న విశ్వాత్మకుఁడు మాయాదేవియను పుణ్య[illegible]వతులకు 'అన్నాజయ్య' నామధేయంబున జన్మించి 'బ్రహ్మానందుఁడ'ను పేరంబరగుచు ప్రసిద్ధ పుణ్యక్షేత్రముల [illegible] సేవించుచు ప్రజలకు జ్ఞానభిక్ష ప్రసాదించవలయును.

మదీయ యంశల యందొకటి బ్రహ్మాండ పురంబునఁ [illegible] పరిపూర్ణయాచార్యులకు నాతని ధర్మపత్నియగు ప్రకృ[illegible]బ గర్భంబున 'వీరంభొట్ల'ను నామంబున జన్మించి [illegible]ప్పయ్య' 'వీరబ్రహ్మము'నియెడు వ్యావహారిక నామంబు[illegible]ను వహించి ప్రజాకోటియందలి యజ్ఞానాంధకారమును [illegible]గద్రోలుచు, కాలజ్ఞానమును వివరించుచు హరిహర పురం[illegible]బున 'ఆనందాశ్రమము'ను నిర్మించుకొని సూర్యోపాసనా [illegible]గ్రగుండై యుండవలయును. ఇయ్యది మనలకర్తవ్యము. [illegible] పగిది గావించుటంజేసి భూదేవి కోరికను మన్నించినవార[illegible]ము కాగలము''—అని పలుక వారలు వల్లెయనిరి. దామో[illegible]గుండు సంకల్పసిద్ధుడై వారల వీడ్కొలిపెను.

శ్రీమహావిష్ణు భగవానుఁడు భవిష్యత్కార్యక్రమ[illegible]ము గూర్చి యిట్టి పగిది సత్సంకల్పము చేసినయంత [illegible]త్రంబున యాతని యిచ్ఛ ననుసరించి సకల కార్యక్ర[illegible]ములును నిర్విఘ్నంబుగా నడువఁదొడంగెను.

## పాపాఘ్ని నది

సకలసృష్టికి మూలాధారంబగు వేదమాత ని[illegible] స్థానంబగు భరతఖండంబున పవిత్రములగు నదీనదముల[illegible] బులు గలవు. మైసూరు రాజ్యమున బెంగుళూరునకు నల[illegible] మైళ్లదూరమున నందదుర్గమని యెడుమనోహర పర[illegible] మొండు కలదు. నందిదుర్గ ప్రదేశమంతయు నొక కో[illegible] మధ్యంబునందున్నయది. కోట మధ్యంబునందొక యూట[illegible] గల బొడ్డనబావి గలదు అయ్యదియేనట జలాధార[illegible] యున్నయది. దానికి అమృత సరోవరమను పేరు ప్రసిద్ధ[illegible] యుండెను. ఇటనుండి రెండు నదులుద్భవించినవి.

పర్వతము దిగువున నందియను గ్రామము కలదు నందిగ్రామంబున భోగనందీశ్వర దేవాలయంబును, కొండపై[illegible] దుర్గమున యోగనందీశ్వరుని శివాలయమును గలవు. ఇవ్వి[illegible] కెంపగౌడ నృపాల ప్రతిష్ఠితములు. కొండపై నెక్కుటక[illegible] సోపానములు కలవు.

కొండపై గల దుర్గము జైనులగు గంగవంశపు నృ[illegible] తులకు క్రీస్తుపూర్వము రెండవ శతాబ్దము నుండి క్రీస్తు వెన[illegible] పదునొకండవ శతాబ్దము వరకు బలమగు నునికి పట్టయ్యెను. పదునొకండవ శతాబ్ద ప్రారంభమునందు చోళరాజులు గంగ రాజులను జయించి దుర్గము నాక్రమించి నంది దుర్గమను హిందూనామము నిడిరి, ఇచటినుండియే పినాకినీనది యావిర్భ[illegible] వించినది.



పినాకినీ దివ్యతీర్థమునందు గ్రుంకులిడినవారి పాపములు [illegible]ంచలములగు ననియెడు పురాణ ప్రమాణముల ననుస[illegible] యీ నదిని జాపాఘ్ననది యనియును నామధేయంబు [illegible]య్యెను.

ఈ పవిత్రనదీతీరమునందు విశ్వకర్మ సంతతివారి [illegible]ఘ్నమఠమొండు వెలసి చిరకాలము నుండి జనులకు [illegible] నిచ్చుచుండెను.

## పాపఘ్నమఠము

హిందూసంఘమునందు వేదధర్మము శనైశ్చరుని [illegible]వము చేసెను, కలిపురుషుని మాయవలనను విపరీతార్థము [illegible]లోనైనది. కొందరు స్వార్థపరుల ప్రయత్నబలముచే [illegible]రీతార్థముల ఫలితంబుగ వర్ణవ్యవస్థ కంచుకోటయైనది. బ్రాహ్మణులకు దక్క నితరులకెవ్వరికిని మోక్షార్హత లేదని [illegible] విశ్వాసము ప్రజావాహినియందు వ్యాపించుటంజేసి [illegible]ల్లెడల నసంతృప్తి ప్రబలమయ్యెను.

ఏతత్కారణంబున జైన బౌద్ధమతము లుద్భవించి [illegible]సంతృప్తిని పొందుచున్న ప్రజావాహినికి యూరట గలిగిం[illegible]వి. శివపురాణాదులయందు లిఖింపబడిన పగిది యమాయ[illegible]త్వంబునను అజ్ఞాన ప్రాబల్యము చేతను, ఆత్మసంస్కార[illegible]హీతులెల్లరును జైన బౌద్ధమతములపై మోజుచూపి [illegible]సులైరి. ఏతత్ పాషండ మతంబులు బలిష్టములై యూరు[illegible]యులు మూడు పూవులుగా వెలుగొందుచుండె వారికు విమ

ర్శల నెవరొక్కనజాలక, ప్రభువుల యండదండలును లేక మ
తులు మఠాధిపతులు స్థానభ్రంశము బొందజొచ్చిరి. అ
తరి పాపఘ్నీమఠము సహితము స్థలాంతరమునకు బోవంద
దుస్థితి యేర్పడియెను.

త్రిలింగ దేశాంతర్గత గుంటూరు మండలమునం
నందికొండయను కుగ్రామమొండు గలదు. ఆ గ్రామవాసు
ప్రోత్సాహసహకారంబుల వలన పాపఘ్నీమఠ మచటకు త
లించబడియెను.

ఆ మఠాధిపతులు విశ్వకర్మలయ్యును శాంతశమ
మాది సద్గుణోపేతులై, జ్ఞానభాస్కరులై, సమతావాదు
పరుల నెన్నడు పరుషము పలుకక, ప్రజల మన్ననలను పొంద
చుండిరి.

పదునేడవ శతాబ్దియందా మఠమునకు, సదాచా
సంపన్నుడును, విజ్ఞానవన్తుడును, పండితుండును, వేదధర
బద్ధుండునగు యనమదల వీరభోజయాచార్య లధ్యక్షులుగ
నుండిరి. వారి ధర్మపత్ని వీరపాపమాంబయును భర్తకుదగిన
భార్యయై పతివ్రతానియమంబుల దప్పక, మఠంబునకు
విచ్చేయువారల కన్నబిడ్డలవలె జూచుచు; అతిథి యభ్యా
గతుల సేవింపుచుండెను.

పాపఘ్ని మఠంబునకు విచ్చేయు ప్రజావాహిని యా
పుణ్యదంపతుల బోధనలవలన తరించుచు తమ యజ్ఞానము
నకు వీడ్కోలు పులపాడుచు కందార్థములను, దరువులను
గానము చేయుచు నిత్యానందము ననుభవించుచుండిరి.



పాపఘ్ని మఠాధ్యక్షులగు యనమదల వీరభోజ
...చార్యునకు సంతానము కలుగలేదు. తనకు బిడ్డలు
...గలేదని యాతడెన్నడును చింతించియు స్మరించియు
...లేదు. సర్వమును దైవసంకల్పానుసారము నడచిపోవు
...ను పూర్ణ విశ్వాసముతో సచ్చిదానందము ననుభవించు
...డెను.

సంతానాపేక్ష సహజముగా స్త్రీలయందు మిక్కుట
...ండును. ప్రకృతి స్వరూపిణియైన స్త్రీ యెల్లపుడును
...త్వమును కోరుకొనుచుండును అట్లే వీరపాపమాంబ
...న. సంతానము కావలయునని యామెకు సంకల్పముదయించెను.
'అపుత్రస్య గతిర్నాస్తి' పుత్రులు లేనివారలకు గతులుకలుగ
...యను సూక్తియందు విశ్వాసమధికము కాజొచ్చె తాను
...నవతి కాజాలకపోయినందులకై యెకనాడ వ్యధ
...చు తనకు పుత్రప్రాప్తి కలుగజేయుమని భగవన్తునకు
మొరలిడ దొడంగెను. అంతియెగాక పుత్రార్థియగుటంజేసి
...నేక వ్రతములను నియమ నిష్టలతో గావించుచుండెను
...మునకు విచ్చేయు భక్తురాండ్రు వీరపాపమాంబకు తమ
...నుభవములను, తమకు సంతానము కలుగుటకై వారలొనర
...చిన వ్రతాదులను దెలుప సాహసించిరి. వారల పలుకు
...లించుచును నాయావ్రతములనెల్ల యామె నిశ్చలబుద్ధితో
సేయదొడంగెను.

## శివయోగి యాగమనము

కొండొక దివసంబున వీరభోజయాచార్యులు మఠమున లేని తఱి దివ్యమంగళవిగ్రహుండగు నొక మహాత్ముండు యతివేషంబున పాపాఘ్ని మఠమున కరుదెంచెను. సకలసద్గుణ విరాజితయగు వీరపాపమాంబ యతీశ్వరుని కెదురేగి నమస్కరించి యాశ్రమమునకు దోడితెచ్చి ఉచితాసనమున గూర్చుండ నియోగించి యర్ఘ్యపాద్యంబుల నొసంగి యతిమర్యాదల నొనరించెను.

పాపమాంబ యొనరించిన యతిథిసేవలకు మార్గాయాసము తొలంగ యోగిపుంగవుండు సంతుష్టుండై తన దివ్యదృష్టిచే భవిష్యత్తును గ్రహించి "ఓ చిరంజీవీ! సౌభాగ్యవతీ! నీవు నాయందు చూపిన గౌరవాదరణములకు మిగుల సంతసించుచుంటినని" పలికెను. ఆమె వినయముతో "స్వామీ! శివపూజ (భోజనము)కు వేళయగుచున్నది. దయతో ప్రసాదమును స్వీకరింప వేడుచుంటి"నని పలికి వడ్డన చేయ సిద్ధపడెను.

అంత ముని తన యభ్యంతరమును దెలుపుచు తనకొక నియమము కలదనియు, సంతానరహితులగు వారలొసగు పదార్థ పరబ్రహ్మమును స్వీకరింపజాలననియు, మార్గాయాసము తీఱుటం జేసి నాదారిని నేను పోయెదననియు పలికెను.



ముని పలుకులు ములుకులవలె సోకవీరపాపమాంబ హృదయము వగచి యతీంద్రునకు సాష్టాంగవందనప్రమాణము లాచరించుచు కరుణింపమని కోరుకొనెను. అంత ముని యా పుణ్యాంగనామెను దీవించి "తల్లీ! నీకీజన్మమునందు సంతానము కలుగుటకు యోగ్యత గన్పట్టుటలేదు. నీవనేక వ్రతంబులు నియమనిష్ఠలతో గావించియుంటివి. తత్ఫలితమున నొక మహాముని శ్రేష్ఠుని వలన నొక బాలుడు నీకు లభించును. ఆ బాలుడు సామాన్యుండని భావింపకుము. భగవదాజ్ఞచే మర్త్యలోకంబున నిర్ణీత కార్యక్రమమును నిర్వహింప నవతరించెను. మీరు కొలది దినములలో తీర్థయాత్రలకు వెడలు యోగము సమీపించుచున్నయది. యాత్రలను సేవించి తిరిగి వచ్చునపుడు మార్గమధ్యంబున సరస్వతీ నదీతీరంబున సామాన్యమానవులకు దృగ్గోచరము కాని యత్రిమహాముని యాశ్రమంబును జూడగలుగుదురు. మీ యోగ్యతను గుఱుతించి యత్రిమహాముని మీకా బాలుని ప్రసాదించును. అందుంజేసి దుఃఖమును దూరముగావించి సుఖమును పొందుట శ్రేయము"-అని పలికి యామెను మనసార దీవించి వెడలి పోయెను.

యతిపుంగవుండాతిథ్యము స్వీకరించక పోవుటంజేసి చింతపొడమినను యతి యమృతవాక్కుల వినిన వీరపాపమాంబ యమితానందమున మునిఁగి తేలుచుండు తఱి వీరభోజయాచార్యులు మఠంబున కరుదెంచెను. వీరపాపమాంబ

పతికి యెదురేగి లోనికి దోడెచ్చి సపర్యలు గావించి మార్గ
యాసంబుడిగిన యనంతరంబ యతిశ్రేష్ఠుని యాగమన
మాదిగాగల సకల విషయంబులను నివేదించెను. అంతియెగా
దొరకిన బాలుడు పుత్రుడెటుల కాగలడను తన శంకన
బహిర్గత మొనరించెను.

## ద్వాదశ విధపుత్రులు

వీరభోజయాచార్యులు ఆమె అజ్ఞానమునకు చింతి
చుచు 'దేవీ! పుత్రులు పండ్రెండు విధంబులుగ మానవు
పూర్వకృత సుకృత దుష్కృతంబుల ననుసరించి యేర్పడ
చుందురు.

1. ఏ స్త్రీకేనియును తన భర్తవలన తనకు గలుగ
కుమారుడు ఔరసుడనబరంగును.

2. కుమార్తెకు కలిగిన పుత్రుండును పుత్రతుల్యు
యగును. అట్టి వానిని దౌహిత్రుండని వ్యవహరించ
చుందురు.

3. భర్తయొక్క యనుమతిచే ఇతరులవలన కలుగ
కుమారులను క్షేత్రజ్ఞులనియందురు. కుంతీదేవి గర్భమున జ
యించిన ధర్మరాజు, భీముడు, అర్జునుడు; మాద్రి పుత్ర
లగు నకుల సహదేవులును క్షేత్రజ్ఞులని యెఱుంగును.

4. పురుషునకు అన్యస్త్రీయందు గూఢముగ కలిగి
పుత్రుని గూఢజుడని పేర్కొందురు.



5. అవివాహితయగు కన్యకు కలిగిన కుమారుని
కానీనుడని వాకొందురు. కుంతి యవివాహితగానుండు కాలం
... దుర్వాసమహాముునిని సంతోషపరచి మంత్రగ్రహణ
...గునరించి యవివేకముచే నామంత్రరాజమును పరీక్షింప
...ంచి సూర్యభగవానుని యాహ్వానించి పుత్రవతియయ్యెను.
... బాలుడే భారతయుద్ధరంగమునందు ముఖ్య పాత్రధారి
...యిన కర్ణుడు. దానంజేసి కర్ణుని కానీనుడనియు పేళన
...యుచుందురు

6. తనంతటతానుగ మీకు పుత్రుడ నగుదునని
...న బాలుని స్వయందత్తుడని పేర్కొనుచుందురు.

7. పునస్సంధానములేని స్త్రీకి కలిగిన పుత్రుని
...నర్భవుడని వ్యవహరింతురు.

8. తల్లిదండ్రుల వలన పెంచుకొనుటకు ప్రసాదింప
...ిన బాలుని దత్తుడనియు;

9. విక్రయింపబడి (కొనబడి) పుత్రునిగ పెంచు
...నబడు బాలుని క్రీతుడనియు;

10. అభిమానముగ పుత్రుని పగిది చూడబడువానిని
...త్రిముడనియు;

11. తల్లిదండ్రులచే విడువబడగ పెంచబడినవాడు
...పవిద్ధుడనియు;

12. తండ్రి ప్రమేయరహితముగ తల్లిచే దత్తత
...గావింపబడు బాలుని సహోఢజుడనియు పేర్కొందురు.

దానంజేసి సంతానరహితులీజగంబున గానరారు. శాస్త్రప్రమాణముల ననుసరించి పండ్రెండు విధంబులగు పుత్రులలో నేదోఒక విధంబగు పుత్రులను మానవులు పొందుచునే యుందురు. మన యాశ్రమమున కనేకులు వచ్చుచుందురు. వారినందఱిని మనము పుత్రులవలె చూచుచుంటిమి. కాన వారెల్లరును మన యభిమాన పుత్రులై యగుదురు. అట్టియెడ మనకు పుత్రులు లేరని నీవేల చింతించుచుంటివి ? అజ్ఞానాంధకారమునం దేల మునుంగుచుంటివి ?

శ్లో॥ ఋణానుబంధ రూపేణా పశుపత్ని సుతాలయః।
ఋణక్షయే క్షయం యాంతికాతత్ర పరివేదనా ॥

— అను ప్రమాణ వచనానుసారము భార్యాబిడ్డలు పశుసంపది లిత్యాదులెల్ల ఋణానుబంధము ననుసరించియే మానవున కేర్పడుచుండును. ఆ ఋణానుబంధములు నానాటికి క్షీణించుచుండ పరివేదనమేల పొందుచుంటివి ?

'అపుత్రస్యగతిర్నాస్తి'-పుత్రులు లేనివారలకు గతులు కలుగవు-అను సూక్తినందుగల ధర్మసూక్ష్మమును నీవు గమనించియుండకపోవుట దురదృష్టకరము. జ్ఞానమని యెడు పుత్రుఁడు కలుగని యజ్ఞానులకు గతులు కల్పించబడవని చెప్పఁబడి యుండెను. కాని శారీరక సంబంధమగు పుత్రుని వలన పున్నామ నరకము తొలంగునని భావించుట యవివేకమే యగును.



ఒకవేళ నా సాధుపుంగవుండు చెప్పిన పగిది మనకొక [illegible]ఁడు లభించునంతమాత్రమున మోక్షము లభించ నేరదు.

([illegible]. వె.) ఆశవిడువకగాని పాశముక్తుడు కాడు।
ముక్తుడయినగాని మునియు గాడు;
మునికి గాని సర్వమోహంబు లూడవు।
విశ్వదాభిరామ వినరవేమ ॥

ఆశయెంతవరకు నుండునో అంతదనుక కర్మబంధము [illegible]వదు. సర్వమును వదలకగాని మౌనవ్రతుఁడుగాఁడు. [illegible]నము నవలంబించినవాఁడే సర్వదుఃఖములను వదలి [illegible]క్షము నొందును. కావుననే 'ఆశాశాః పరమం దుఃఖం [illegible]రాశాః పరమం సుఖం' అనియును 'ఆశయాబద్ధతేలోకే'-[illegible]నియును చెప్పఁబడి యున్నది.

(50.) విషయముల బొరలి రోయక
విషమంటిగ గతిని జూచు * విధమున ధరలో
విషసమ మాయా సుఖముల
విషయములన్ గూడకుండ్రు * వేత్తలు వేమా ।

సంసారమునందు దగిలినవాఁడైనను ఆలుబిడ్డలాదిగా [illegible] వారియెడ విశేషప్రీతినుంచి సదా వారి క్షేమమునే [illegible]గుచు తనగతిని తలంచకుండుట యజ్ఞానుల ముఖ్యలక్ష[illegible]ము. ఎప్పుడును సంసారములో నుండువాఁడు అన్ని విష[illegible]గుములను విషమునంటినట్లు చూచుచుండ వలయును.

సర్వము నెఱింగిన వేదాంతవేత్తలు విషయ సుఖములయందు దగులకయుందురు. ఈ యదార్థమును గ్రహించి నీవట్టి కో కను విడచి సుఖముగ నుండుమని చెప్పి భార్యను మం లించెను.

## తీర్థయాత్రలు

కేతు మహాదశా ప్రభావ వశంబున వీరపాపమాంబ యందు తీర్థయాత్రాసక్తి నానాటికి పెరుగజొచ్చెను. ఆమె నిత్యమును తన భర్తను తీర్థయాత్రలకు పోవుదమని కోరు చుండినను వీరభోజయాచార్యులు మౌనముగనుండుచుండెను. ఆమె ఎంత వేడుకొనుచుండినను నాతఁడంగీకరింపక యామె నూరడించుచు నిటుల బోధింపదొడఁగెను.

(ఆ. వె) కాశికి బోవువాని కర్మమేమనవచ్చు ।
చావ హేతువుండి చచ్చెనేని ।
మనసు కాశిజేరు మరిముక్తి లేదురా ।
విశ్వదాభిరామ వినరవేమ ॥

కాశికి పోవువానికి విశేషమైన ప్రయాసయేగాని వేరు లేదు. ఒకానొకవేళ అచ్చోట చచ్చినను వారి మనస్సులో మాత్రము కాశిలో గతించితిమని యుండును గాని ముక్తి లభించదు. దానంజేసి - చిత్తశుద్ధి ప్రధానముకాని తీర్థ యాత్రల వలన ప్రయోజనముః గానరాదు.



(ఆ. వె) కాశికి బోవువాఁడు కడగి వేడుకతోడ ।
వెర వెరింగి మేను విడచె నేని ।
నెలతకు సగమిచ్చి నెరిసగమునుగొను ।
విశ్వదాభిరామ వినరవేమ ॥

ఒకానొక సమయమున కాశికి పోయినవాఁడు అచ్చట [illegible]గమును పొందినప్పటికిని తానుచేసిన పుణ్యములో [illegible]ము భార్యకు చెందును. కాన తనకు సగము ఫలమే [illegible]మును. దానంజేసి సంసారుల కెచ్చటను సంపూర్ణ ఫల [illegible] కలుగజాలదు.

(ఆ. వె) కాశికి బోవువారి కష్టమింతేగాని ।
తిరుగనేల కాళ్ళు తీటకాగ ।
కూలికై వనితలు కొనినీళ్ళు మోయరే ।
విశ్వదాభిరామ వినరవేమ ॥

కాశికి పోవువారికి అధిక బాధయేకాని అందువలన [illegible]యోజన మిసుమంతయును లేదు. నీళ్లకావళ్లు ఎందఱో [illegible]లికి మోయుచుండు విధముగా ఫలమునుకోరి కావడి [illegible]యుటవలన ప్రయోజనము కలుగను. కర్మఫలత్యాగ [illegible]తో తీర్థయాత్రలను సేవింపవలయును కాని సంతానార్థ [illegible]ము ఫలకాంక్షతో తీర్థయాత్రలు చేయదగునా!

(ఆ. వె) తిరుమలందు కుక్క తిరుగ సింగముగాదు ।
కాశిబోవపంది గజముగాదు ।

భరతమాడు లంజ పతివ్రతగాదురా ।
విశ్వదాభిరామ వినరవేమ ॥

తిరుపతియందు కుక్క ఎన్నిమారులు తిరిగినను సి
హము కానేరదు కాశికి పోయినట్టి పందియు ఏను
కానేరదు. భరతశాస్త్ర నియమబద్ధముగా నాట్యప్రదర
నము గావించినను కులట పతివ్రత కానేరదు. దానంజేసి
మన ప్రారబ్ధమిటులుండ దానిని తీర్థయాత్రాది పుణ్యకార
ములచే తొలగింప నెంచుట యవివేకమేయగును. కానున్న
కాకమానదు. అన్నిటికిని సర్వజగద్రక్షకుండగు నా భగ
వంతుడే గలడు. మనము నిమిత్తమాత్రులము. మన పూర
జన్మ సుకృత మింతియే యని తృప్తిచెంది దుఃఖమును వీడి
దైవధ్యాన నిమగ్నురాలవుకమ్ము'' అని బోధించి యామె
నూఱడించెను.

ఇట్టి పగిది కాలము గడచుచుండఁగా నొక నాటి రేయి
సదాశివుండు వీరభోజ యాచార్యునకు సాధురూపంబున
స్వప్నమునందు దర్శనము నొసంగి "పుత్రా! నీ భార్య
మాటలను బెడ చెవిఁబెట్టక సత్వరము తీర్థయాత్రలగావించుట
సర్వవిధముల శ్రేయము. మీరు యాత్రలను ముగించుకొని
తిరిగి వచ్చు తఱియొక యమూల్యంబగు కానుక లభించ
గలదు. దానంజేసి మీ జన్మంబులు సార్థకంబులగును. నీ
యర్ధాంగి పతివ్రతయగుటంజేసి యామె సత్సంకల్పమును
నెఱవేర్పఁబూని శ్రీ మద్విరాడ్విశ్వకర్మయే యామెకు



...ండగుటకు మాచే నిశ్చయింపఁబడి యున్నది. ప్రజల
...జ్ఞానాంధకారము పాఱద్రోలుటకు తగిన శక్తి యుక్తులు
... పవిత్రాత్మలను భూలోకమునకు పంపియుంటిమి. గాన
...మీ ప్రయాణముకమ్ము. ఈ కదళీఫలమును స్వీకరిం
...'' అని పలుకుచు నొక యరటిపండు నొసంగి యదృ
...శ్యుండయ్యెను. జాగ్రదావస్థ యందుండిన వీరభోజయా
...గ్యులు కలచెదిరిన వెనువెంటనే మేల్కాంచి తన ధర్మ
...పత్నిని మేల్కొలిపి స్వప్న వృత్తాంతమంతయు వివరించి
"...భాగ్యవతీ! నీవను దినమున చెప్పు తీర్థయాత్రా విష
...యమును త్రోసిపుచ్చుచుంటిని. నేటి స్వప్న వృత్తాంతము
...గు గొప్ప విశేషము గన్పట్టుచున్నది.

"సూచకశ్చ హి శ్రుతే రాచక్షతేచ తద్విదః"
(...సూ. 3-2-1-4) శ్రుతేః=వేదమువలన; సూచకశ్చహి=
...స్వప్నము శుభాశుభ సూచకమైనదని తెలియుచున్నది.
...తద్విదః=ఆ స్వప్నాధ్యాయ మెఱింగినవారు; ఆ చక్షతేచ=
...ఫలములను చెప్పుచుందురు. ఛాందోగ్యోపనిషత్తునందు

...) యదా కర్మసు కామ్యేషు స్త్రియం స్వప్నేషుపశ్యతి।
సమృద్ధిం తత్ర జానీయాత్ తస్మిన్ స్వప్న నిదర్శనే॥ (5-2-9)

యని చెప్పంబడియున్నది. కామ్యకర్మముల నొనర్చు
...లంబున స్వప్నములందు స్త్రీని దర్శించినచో నా కర్మము
...కు సమృద్ధి కలుగునని యర్థమును శ్రుతి చెప్పుచుండ
...దే స్వప్నము సత్యమునైన శుభాశుభములను సూచిం

చును. స్వప్నము "సూచకశ్చహి" సూచకమైనదికదా దానంజేసి నీకు యతి చెప్పిన భంగి పుత్రప్రాప్తి కల గలదనుటకు నిదర్శనముగా సదాశివుండు నాకొక కదళీఫ మును దానము చేసియుండెను. వర్తమానమున నీకు కేతు మహాదశయును, నాకు గురుమహాదశయందలి కేత తరమున నడచుచున్నవి. గ్రహబలముచే మనకు తీర్థయాత్ర యోగమున్నను దాని నుపేక్షింపవలయునని యత్నించితి దైవాజ్ఞ ననుసరించి మనము తీర్థయాత్రలకు వెడలు తప్పదు. ఈ వత్సరమంతయు మన దేశమునందలి పవిత్ర తీర్థరాజంబుల నెల్ల సేవించుచు సంవత్సరాంతమునకు మఠమ నకు చేరండగును. మన యాత్రాకాలమునందు మన శిష్య వర్గమీ మఠమును కంటికి రెప్పవలె కాపాడుచుండుట సూర్యోదయాత్పూర్వమె మనము శన్యాసమునందు తీర్థ యాత్రలకు బయలుదేరవలయును. గాన సంసిద్ధురాలవ గమ్ము"— అని ఆజ్ఞాపించెను.

వీరపాపమాంబ తన సంకల్పసిద్ధికి సంతసించుచు ప్రయాణావసర సంబారముల నన్నిటిని సిద్ధపఱచుకొనియెను. వారు శిష్యులకు మఠమును నొప్పగించిరి. శిష్యవర్గము సం తోషముతో నా పుణ్యదంపతులకు వీడ్కోలు చెప్పంగ వారు సర్వమును భగవంతునిపై భారముంచి తీర్థయాత్రలకు బయలువెడలిరి.

వారలాదియందు సప్తగిరియందు వెలసియున్న కలి యుగ దైవంబగు శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించి కాళ



...స్తి జేరి జ్ఞానప్రసూనాంబను కాళహస్తీశ్వరుని సేవించి ...టనుండి శ్రీశైల మల్లిఖార్జుని దర్శించి యొక క్రమంబున ...మేశ్వరము వరకుఁ గల సకల పుణ్యతీర్థముల సేవించుచు ...నుండి ఉత్తరాభిముఖులై వారణాసి పోవుచు మార్గ మధ్యంబునందలి యనేక పుణ్య నదీనదంబుల గ్రుంకులిడుచు ...కేశవ భేదరహితులై సకల దేవతల సేవించుచు కొంత ...మునకు కాశీపట్టణము చేరుకొని కాశీవిశ్వనాథుఁ సేవింప ...ద్పిరి.

## శ్రీ వీరబ్రహ్మంగారి జననము

గంగానదీ తీరంబునందనేక పవిత్రతీర్థస్థలంబులుగలవు. ...మానమునందలి కాన్పూరు పట్టణమునకు పదునాలుగు మైళ్లదూరమునందు చిత్తూరను పట్టణమొండు కలదు. పూర్వము దానిని బ్రహ్మావర్తమనియు బ్రహ్మావర్తపుర మనియు బ్రహ్మాండపురమనియు వ్యవహరించుచుండెడివారు. అచట చూడదగిన బ్రహ్మావర్త ఘట్టమున నున్న యొక దేవా లయంబున తొల్లింట శ్రీరాముఁడు అశ్వమేధయాగము ...నర్పుతటి వదలిన అశ్వమునకై కుశలవులతో సంభవించిన కలహమునందు వారు శ్రీరామునిపై విడచిన శరము కలదు. అయ్యది యేలోహమో తెలియదు కాని ఆకుపచ్చరంగుగ నుండును.

ఇట్టి పవిత్ర స్థలంబున సదాచార సంపన్నుండును, అహంకారరహితుండును, సకల పురాణేతిహాస పారంగతుండును,

సకల సద్గుణసంపన్నుండునగు పరిపూర్ణాచార్యస్వాముల
యెడూ రాజయోగియుండెను అతని భార్య ప్రకృతాం
యును ప్రాపంచిక విషయములందగులక భర్తకు దగి
భార్యయై యాతనికి చేదోడు వాదోడుగ నుండుచు జీ
నౌక నడపుచుండెను. ఆ పుణ్యదంపతులకు సంతానము లే
పోవుట వలన కాశీవిశ్వేశ్వరుని యర్చించుచో సంతానము
కలుగునని విశ్వసించి వారలిరువురును కాశీక్షేత్రమునకు చేరి
భక్తిశ్రద్ధలతో విశ్వేశ్వరుని సేవించుచు నందే వసింప
జొచ్చిరి.

ఆ పుణ్యదంపతుల నిశ్చలభక్తికి సదా శివుడు సంత
సించి యొకనాటిరేయి ప్రకృతాంబకు స్వప్నంబున దర్శన
మొసలగి "సౌభాగ్యవతీ! మీ యచంచల భక్తివిశ్వాసము
లకు సంతసించితిని. మీ సంకల్పము సిద్ధించునటుల వరము
నొసంగుచుంటిని. మీ గర్భమునందు పవిత్ర చరిత్రుడగు
పుత్రుడు విష్ణుభగవానుని యంశము నుండి జన్మించును.
కాని-యా మహాత్మ జన్మించిన వెంటనే నీ భర్త యసువు
లను బాయును. దానికై నీవు వగవంబని లేదు. 'జాతస్య
మరణం ధృవం' - పుట్టిన ప్రాణి గిట్టకమానదు. ఇయ్యది
ప్రకృతి స్వభావము. జనన మరణములు దేహమునకేగాని
ప్రాణమునకుండవు. ఆత్మశాశ్వతమైనది. నీవు ప్రకృతి సహ
జంబగు మాయచే కప్పబడి చింతించుట తగదు"-అని చెప్పి
యదృశ్యుండయ్యెను.



ప్రకృతాంబ మేల్కాంచి మహాత్ముని పుత్రునిగ
బొందనున్న భాగ్యమునకు సంతోషము కలిగినను కలుగ
బోవు భర్తృవియోగమునకు మిగుల కృంగి నిద్రించుచున్న
భర్తను చూచుచు భవిష్యత్తు నూహించుచుండ దుఃఖము
పొల్లుబుకుటచే భరింపజాలక భర్తను మేల్కొలిపి తన
స్వప్న వృత్తాంతమంతయు వివరించెను. పరిపూర్ణయాచా
ర్యుడు తన ధర్మపత్ని పలుకులను శ్రద్ధగ నాలించి సంతోష
భరితుడై "సౌభాగ్యవతీ! నేటికి మన కోరిక నెరవేరుట
నాకు బ్రహ్మానందము కలిగించు చున్నది. నాకై విచారింప
పనిలేదు. జనన మరణములు ప్రకృతి సిద్ధములు. భగవద్గీత
యందలి 'వాసాంసిజీర్ణాని'యను భగవానువాచను స్మరణకు
తెచ్చుకొనుము. ఇక నేను బ్రతికి యుండియు చేయందగు
కార్యక్రమము కన్పట్టదు. మానవుడెన్ని కష్టముల ననుభ
వించుచుండినను చిరకాలము జీవించవలయునని వాంఛించు
చుండును. వస్త్రతుల్యమగు నీ శరీరముపై నాకెట్టి యభి
మానమును లేదు. నాయాత్మ పరమాత్ముని సన్నిధికి చేరు
కొనుటయే నాధ్యేయము. దానంజేసి నీవు నాకై విచారిం
పక దైవానుగ్రహంబున కలుగబోవు పుత్రుని కాపాడు
చుండుమ"ని యామె నోదార్చెను. ఆ దంపతులు ద్విగుణీ
కృతంబగు భక్తిశ్రద్ధలతో కాశీవిశ్వనాధుని సేవింపదొడంగిరి.

ఒకానొక దివసంబున నిశీధ సమయంబున ప్రకృ
తాంబ తన భర్తకు సేవలజేయుచు నీశ్వరధ్యాన తత్పరయై

యుండెను. ఆమె భర్త నిశ్చింతగ నిద్రించుచుండెను. అ
తటి వారి గదియందొక యఖండజ్యోతి గన్పట్టెను. ప్రకృ
తాంబ యా జ్యోతిని యాశ్చర్యమానసయై తిలకించుచు
సమాధి చిత్తయయ్యెను. ఆ జ్యోతి రూపంబున వెలుఁగొందు
చున్న మహితాత్మ యామెను సమీపించి యామె నాసికా
పుటము నుండి గర్భకోశమున ప్రవేశించెను. తెల్లవారిన
తదనంతరంబ ప్రకృతాంబ తనకు కలిగిన యనుభూతిని
భర్తకు నివేదించెను. అతఁడు మిగుల సంతసించి యా పవి
త్రాత్మను సందర్శించగలిగిన యామె యదృష్టమును మిగుల
కొనియాడెను.

కాలచక్రము సాగిపోవుచుండెను. ప్రకృతాంబకు ఎని
మిది నెలలు నిండినవి. వారు స్వగ్రామమునకు పోవుట శ్రేయ
మని భావించిరి. దైవసంకల్పబలముచే వారు మృత్యుపంచక
మునందును రాహుకాలమునందును ముందు వెనుకలారయక
స్వగ్రామమును సాధ్యమగునంత తొందరలో చేరుకొన
వలయునను కాంక్షతో పయనమైరి. విధిబలీయమైనది. సకల
శాస్త్రపారంగతులకేనియు విధివక్రించునెడ వారి పాండిత్యము
బూడిదలోపోసిన పన్నీరుచందమున కాగలదను యదార్థ మీ
పండిత పుణ్యదంపతులవలన బోధపడు చున్నయది.

వారు సరస్వతీ నదీతీరము వెంబడిపోవుచుండిరి. అట్టి
తరి ప్రకృతాంబకు ప్రసవవేదన మారంభమయ్యెను. పరి
పూర్ణయాచార్యులకు దిక్కుతోచక భగవంతుని ధ్యానిం



...ను కూర్చొనియుండెను. ఇంతలో శుభలగ్న మాసన్న
...టంజేసి ప్రకృతాంబ పురుషశిశువును ప్రసవించెను.

తత్పూర్వ దివసంబున తూర్పుదిశయందు తేజోవంత
... నక్షత్రరాజమొకటి గన్పట్టుటంజేసి మహాపురుషు
...ండు జన్మింపనున్నాడని పండితులు నిశ్చయించి తెలిపి
...ందుటవలన యాప్రాంతవాసులెల్లరు మరుదివసంబున నెవ
...ట ప్రసవింతురోయని పరిశీలించు టుండిరి. సరస్వతీ నదీ
...యునందు వటవృక్ష మూలంబున ప్రకృతాంబ ప్రసవించె
... వివరము మాబాలగోపాలమునకు క్షణములో తెలియు
...టంజేసి పరిసరగ్రామవాసులెల్లరును విచ్చేసి యబ్బా
...సి దర్శించి యాతని రూపురేఖలకును తేజమునకును మిగుల
...చ్చెరువందుచు కానుకల సమర్పించిరి. మరుదినంబున
...బ్రహ్మముహూర్తమున పరిపూర్ణయాచార్యులు స్నానజపం
...గావించి ప్రకృతాంబను గాంచి "దేవీ! నాకు పరమేశ్వ
...యాజ్ఞయైనది. శివదూతలు విచ్చేసిరి. వారితో నేను
...చున్నాను. నాకై నీవు చింతించకుము. నీవు చింతించి
... నీ కన్నీటి బిందువులేరులై నాకు మార్గాయాసము
...గ జేయగలవు. దానంజేసి జాగ్రత్త వహించి బిడ్డ
...మము నరయుము."— అని పలికి నిమీలిత నేత్రుఁడై
...ణవ మంత్రరాజము నుచ్చరించుచు ప్రాణత్యాగము
...ంచెను.

దైవాజ్ఞ ననుసరించి తన భర్త శివసాయుజ్యమును పొందుటవలన మహత్తర క్లేశము నొందుచు; భర్త పలికిన తుదిపలుకుల స్మరించుచు మనసు దృఢపఱచుకొని కంట నీరు బెట్టక భవిష్యత్కార్యక్రమమునకై యోచింప దొడంగెను.

శ్లో॥ జరారూపం హరతి ధైర్యమాశా।
మృత్యుః ప్రాణాన్ ధర్మచర్యా మసూయా।
క్రోధః శ్రియం శీలమనార్యసేవా
హ్రియం కామః సర్వమేవాభిమానః॥

వృద్ధాప్యము రూపమును హరించును. ఆశ ధైర్యమును పోగొట్టును. మృత్యువు ప్రాణములను గొనిపోవును. అసూయయనంబడు నట్టి యోర్వలేని తనము ధర్మాచరణమును భంగము వాటిల్ల జేయును కోపము సంపదలను హరించును. అయోగ్యుల సేవించుటవలన ప్రవర్తన పాడగును. కోరికలు సిగ్గును హరించును. ఒక్క అభిమానమే సకల సద్గుణములను హరించును. దానంజేసి - నాయందు మొలకెత్తుచున్న యభిమానమునకు నేను దాసురాలను గాకుండగ నుండవలయును.

శ్లో॥ అంగేన గాత్రం నయనేన వక్త్రం।
న్యాయేన రాజ్యం లవణేన భోజ్యమ్।
ధర్మేణ హీనం ఖలు జీవితంచ।
న రాజతే చంద్రమసా వినానిశా॥



అవయవము లేని శరీరము, కన్ను లేని ముఖము, న్యాయము లేని రాజ్యము, ఉప్పు లేని భోజనము, ధర్మహీనమైన జీవితము, చంద్రుడు లేని రాత్రియు శోభించనేరవు. అట్టి పగిది- గతనారికి భర్తృహీన జీవితము శోభించదు. కాన నేను పతిని యనుగమించుట సర్వవిధముల శ్రేయమును పతివ్రతాధర్మమునై యున్నది. నేను దేహత్యాగము గావించుచో యీ పసిగందు నెవరు కాపాడుదురు!'' అని యోచించుకొనుచు యా నదీతీరమునగల నొక యశ్వత్థ వృక్షమూలమున యాసీనురాలై యుండెను.

ఆ సమీపంబున యాశ్రమం బొండుగలదు. అందు తపస్విగరిష్ఠుండగు నత్రిమహర్షి వాసము చేయుచుండెను. అతడు నిత్యకృత్యముగ స్నానార్థియై సరస్వతీ నదీతీరంబునకు విచ్చేసి, యట ప్రకృతాంబను గాంచి యచ్చెరువంది యట్టి నిర్జన ప్రదేశంబున యామె యుండుటకుం గల కారణమును గురుంగ దలంచి "తల్లీ! నీవెవరవు? ఇట్టి రీతి యేకాంతమున నిట కూర్చుండి యేల చింతించుచుంటివి. నీ యొడిలో శిశురూపంబున గల మహాతేజస్వి యెవరు! భయమందక నీ యుదంత మంతయు వివరించిన నీకు వలయు సహాయంబు నొనరింతు'' నని పలికెను. ప్రకృతాంబ మునిశ్రేష్ఠునకు నమస్కరించి తన వృత్తాంత మంతయు వివరించి ''మహాత్మా! నేను ఊర్ధ్వలోక కామినినై నా భర్తను ననుగమించినచో

నీ బాలుని సంరక్షించు వారెవరుందురో యని యోచించు చుంటిని. ఇంతలో సదాశివుఁడే మిమ్ముల నిక్కడకు ప యుండెను. పరిశీలింప నిదియెల్ల దైవ సంకల్పమువలె గన్పట్టు చున్నది. ఇంక మీఁదట నీ బాలుని సంరక్షించు భారము మీపై నిడి నా భర్త సన్నిధికి పోవుదును.'' అని పలి తేజస్వియగు ఆ బాలుని ముని చంద్రుని కరకమలంబుల దుంచి పద్మాసనము వేసికొని యాసీనురాలై వాయువును కుంభించి యోగవిద్యచే ప్రాణవాయువును షడాధారంబుల భేదించి సహస్రారంబునకుం జేర్చి ముక్తురాలయ్యెను.

తదనంతర మాయతీంద్రుఁడా బాలుని తన యాశ్ర మంబునకుం గొంపోయి దివ్యదృష్టిచే దేవరహస్యంబుల నెఱిఁగి యట్టి మహాత్ముని లాలించు భాగ్యమునకు మిగుల సంత సించి 'వీరంభొట్లయ్య' అను నామకరణము గావించి యల్లారు ముద్దుగా పెంచుచు తన నిత్యకృత్యంబులకు భంగము వాటిల్లని భంగి వర్తించుచుండెను.

చతుర్వేదియు నియమనిష్ఠా గరిష్ఠుండునగు నత్రి మహర్షి గావించు వేదపఠనమా బాలునకు జోలపాట లయ్యెను. బహుజన్మముల నుండి ధారణ చేసియుండిన సద్వాస యంబులగుటం జేసి యా బాలుఁడు వేదపఠన సమయముల యందు కేరింతలు కొట్టుచు మహదానందము పొందు చుండెను.



## పెంపకము

వరుణానది కుత్తరమునను, అసీ. దికి దక్షిణమునను దియుందు చేరియుండు మధ్య ప్రదేశమునకు వారణాసి యు కాశీక్షేత్రమనియు తొల్లింటి కాలము నుండియు మునందు గలదు. ఇట వెలసియున్న యన్నపూర్ణా విశ్వేశ్వరుండు భక్తులపాలిటి కొంగుబంగారము.

యాత్రార్థులై దక్షిణదేశమునందలి పాపఘ్నిమఠా గు శ్రీ వీరభోజయాచార్యుండును, నాతని ధర్మపత్ని వీరపాపమాంబయును శివార్చనలు చేసిచేసి సతృప్త సులై యాత్రలను ముగించి మఠంబునకు చేరుకొన యించుకొనిరి వారు తిరుగు ప్రయాణము గావించుచు నదీతీరంబును చేరిరి. వారలకు వారి పూర్వపుణ్య బున యటగల యత్రిమహాముని యాశ్రమంబు గన్ప ను. వారు సూర్యాస్తమయ సమయ బగుటంజేసి యా నాయాశ్రమంబున గడపి మరుదినంబున ప్రయాణము పవచ్చునను సంకల్పముతో నాయాశ్రమంబునకు గిరి.

అంద త్రిమహాముని యేకాగ్రచిత్తుఁడై తపోనిష్ఠయం ట గాంచి యాతనికి తపోభంగము చేయుట ధర్మవిరు మని యెఱింగిన వారలగుటంజేసి మునిశ్రేష్ఠునకు బాహ్యా కలిగి తమ్ము వీక్షించునంతదనుక నమస్కరించుచు ద నిలచియుండిరి.



బ్రహ్మంగారిని పెంపకమునకు విచ్చుట



లింగార్చి వేళయగు సమయంబునకు అత్రిమహాముని [illegible]ష్ఠను ముగించి కట్టెదుటనున్న పుణ్యదంపతుల గాంచి [illegible]లారా! మీరెవ్వరు? ఇటుల విజనప్రదేశంబుల చరిం[illegible] మా యాశ్రమంబునకు ఏల వచ్చిరి”ని యడుగ వీర[illegible]చార్యులు వినయ ముట్టిపడగ “స్వామీ! మేము [illegible]పథము నందలి నందికొండ గ్రామవాసులము. ఆ [illegible]ంబునగల పాపఘ్ని మఠంబునందుండి శివసేవ చేయుచు [illegible]ము గడపుచుంటిమి శివాజ్ఞ లేని కతంబున మాకు పుత్ర [illegible] కలుగ లేదు. తీర్థయాత్ర లొనరించుచో సంతాన [illegible] యగునని పుణ్యపురుషులు జెప్పుటంజేసి సకల తీర్థం [illegible] సేవించి యాత్రలను ముగించి యింటికి పోవుచుంటిమి. [illegible]గ్గమధ్యంబున మా పూర్వజన్మసుకృత విశేషంబున తమ [illegible] భాగ్యము లభించినది. నేను మాకొక పర్వదినంబై [illegible]రారుచున్నయది.”-అని పలికెను.

అత్రిమహాముని యా పుణ్యదంపతుల నవలోకించి [illegible]దమంది వారల కూర్చుండ నియోగించి పాపఘ్ని మఠాధి [illegible] గాంచి “వత్సా! మీరలు పుణ్యశీలురగుటంజేసి మా [illegible]శమంబునందడుగిడ గలిగిరి. సదాశివుండు మీ వాంఛిత [illegible]ను దీర్పనెంచియె మా యాశ్రమంబునకు గొనివచ్చి [illegible]డెను మీ దంపతులు మా ఆశ్రమంబున మూండు [illegible]బులుండిపోవుట శ్రేయము”-ని చెప్పెను. వారు ముని [illegible]దుని పలుకుల కెదురాడక ఆశ్రమమునందే యతిథులుగ

ఆ ఆశ్రమంబునందుగల నొక ఉయ్యెలయందుగ బాలుండా దంపతుల నాకర్షించెను. అత్రిమహర్షి వేదప నము గావించు సమయములందు ఆ బాలుడు చూపు ఉత్ కతను వారు గ్రహించిరి. అత్రిమహాముని వారలగాం "మీరు పుత్రుని కోరుకొనుచుంటిరి. ఈ శిశువునకు త యుపచారములు మా ఆశ్రమమున జరుగుట బహుదుర్లభమ దానంజేసి మీరీ బాలుని తీసుకొనిపోయి పెంచుకొనుడ" పలుకుచు తనకా బాలుం డెటుల లభించినదియు వివరిం "ఈ బాలుడు సామాన్యుడుగాడు. వీని యొక్క తే రూపాదులబట్టియు, సాముద్రిక లక్షణముల ననుసరించి నాలోచించినచో లోకోద్ధరణమునకై అవతరించిన భగ దాంశ యని తోచుచున్నది. దానంజేసి వీనికి వీరబ్ర మను నామకరణము గావించితిని."- అని పలికి యబ్బాల వారి చేతులలో మంత్రపూర్వకముగ నుంచి ఆశీర్వదిం వీడ్కొలిపెను. వారు సరస్వతీనదీ తీరముచేరి ఆశ్రమము పరికించి చూడ వారికచట ఆశ్రమంబు గనుపట్టకపోవుట ఆశ్చర్యమానసులై పయనము సాగించిరి.

## బ్రహ్మంగారి బాల్యము

పుత్రసమేతులై వీరభోజయాచార్య దంపతు పాపఘ్ని మఠంబునకు చేరుకొనిరి. సద్గురుని యాగమ నకై కన్నులు కాయలుగాచు భంగి నెదురుచూచుచు



శిష్యవర్గము వారలు మిగుల ఆనందమానసులై వారలకు స్వాగతవచనంబుల పలికిరి. సుందర వదనుండగు బాలుని ఆ భక్తగణంబు లాలింపదొడంగిరి. వీరభోజయాచార్యులును, పాపమాంబయును, తమ పుత్రుని మిగుల గారాబముగ పెంచుచుండిరి.

వీరంభొట్లు శుక్లపక్ష చంద్రుని పగిది దినదినాభివృద్ధిని పొందుచు తన సద్గుణసంపత్తిచే నెల్లర నచ్చెరువు గావించుచుండెను. పరిసరప్రభావంబున చిన్నవయసునందె పద్మాసనము వైచికొని మౌనముగానుండు టభ్యసించెను. పంచవర్ష ప్రాయంబున యక్షరాభ్యాసము గావింపబడెను. నాటినుండియు నేకసంథాగ్రాహియై సకలశాస్త్ర పురాణేతిహాసంబులను షట్ఛాస్త్రంబుల నభ్యసింపదొడంగెను. వేదశాస్త్రాది పఠనావసరంబున తనయందేర్పడు శంకల నెఱింగించి తన తండ్రియగు వీరభోజయాచార్యులవలన శంకానివృత్తిని బొందుచుండెను. వీరంభొట్లయ్యకు పదునాలుగు వత్సరముల ప్రాయము వచ్చుసరికి సకలశాస్త్రంబులును కరతలామలకంబయ్యెను.

## వీరభోజయాచార్యుల సిద్ధి

పాపఘ్ని మఠాధిపతులగు శ్రీ శ్రీ వీరభోజయాచార్యులు తమపుత్రుండగు వీరంభొట్లయ్యకు సకల రహస్యంబుల నెరిగించి సంతుష్టి నొందినవాడై తన కార్యక్రమము

సమాప్తంబయ్యెనని ముదమంది శిష్యులనెల్లరను రావించి తాను సిద్ధి పొందనున్నాడనని ప్రకటించెను.

ఆ పలుకుల నాలించిన శిష్యవర్గము విలపింపదొడంగ వీరభోజయాచార్యులు మందహాసము వారల వారించుచు ఇటుల బోధింపదొడంగెను.

"బిడ్డలారా! మీరలు తిరిగి అజ్ఞానాంధకారమున బడుచుండిరి.

అంతవంత ఇమే దేహాః । (గీ 2-18)

— ఈ దేహంబులు నశించుగుణము కలవి.

దేహీనిత్యమవధ్యోయం దేహే సర్వస్యభారత ॥ (2-30)

అని కృష్ణభగవానుఁడు గీతయందు చెప్పియుండెను. దానంజేసి దేహమునందుండెను ప్రాణము నిత్యమైనది. అది చంపబడదు. అనగా దేహము అనిత్యము. ఎప్పటికైనను దానికి చావుతప్పదు. శీతోష్ణములు సుఖదుఃఖములు శరీర సంబంధములేకాని ఆత్మకంటనేరవు. కాబట్టి వానిని ఓర్పుకొనగలిగి యుండవలయును. జీవునకు ప్రతి జన్మమునందును జాతిమత నామరూపాది భేదములు కలిగి వాని కనుగుణ్యంబులగు ధర్మముల నిర్వహించుచుండును.

వాసాంసి జీర్ణాని యధా విహాయ ।
నవాని గృహ్ణాతిన రోపరాణి ॥
తధా శరీరాణి విహాయ జీర్ణా ।
న్యన్యాని సంయాతి నవాని దేహీ ॥ (గీత 2_22)



— అని చెప్పఁబడి యుండుటవలన మనము చినిగిపోయిన దుస్తుల విడచి నూతనమగు వస్త్రాలు ధరించుభంగి జీవుఁడుకూడ జీర్ణమయిన శరీరమును విడచి నూతన శరీరమును ధరించుచుండును. మన శరీరము వస్త్రముతో పోల్చబడి యుండుటవలన నేను వస్త్రంకాదు- వస్త్రం నాదియని యెట్టిరీతి భావించుచుందుమో అట్టిరీతి నేను దేహముకాను. దేహము నాదియను సత్యమును మీరెల్లరు గమనించవలయును

నాయనలారా! ఈ లోకమునందు నేను నిర్వర్తించదలసిన కార్యక్రియంబులు సకలంబును సమాప్తంబైనవి. ఆజ్ఞ యగుటంజేసి జీవబ్రహ్మైక్యసిద్ధి నొందవలయునను సంకల్ప ముదయించినది. దానంజేసి- మీరలు నిశ్చింతగ నుండుడ"ని పలికి పద్మాసనము వైచికొని సకల జనులు చూచుచుండ జీవబ్రహ్మైక్యసిద్ధిని పొందెను.

దుస్సహమగు భర్తృవియోగమును భరింపజాలక వీరపాపమాంబ తనభర్త ననుసరించి జీవయాత్ర ముగించవలయునని తలంచినను బహుప్రయాసాఫలితంబుగ ప్రాప్తించిన సంభోట్లు అనాధబాలుండగునని భావించి తన సంకల్పము నుపసంహరించుకొని బాలుని జూచుచు కాలముగడుప నిశ్చయించుకొనెను. కాని ఆమె రేయింబవళ్ళు భర్తకై విచారింపదొడంగెను.

## జ్ఞానోపదేశము

వీరపాపమాంబ ఆహార పానీయంబులు యందు శ్రద్ధ వహించి భర్తృధ్యానతత్పరయై యుండుట గమనించిన ఆమె కుమారరత్నంబగు వీరంభొట్లయ్య యచ్చెరువంది ఆమెకు జ్ఞానోపదేశము గావింప సంకల్పించెను. విషణ్ణవదనయై యున్న తల్లి చెంత జేరి "అమ్మా! నీ మనోవ్యథ నా కాశ్చర్యము కల్గించుచున్నయది. జ్ఞానమార్గానువర్తినివై ప్రజలకు హితబోధ గావించుచు జీవించుచున్న నీవే యిట్టిపగిది మాయకు లోనై విచారించుట తగదు. తల్లీ! అజ్ఞానమును వీడి చిదానందము ననుభవింపుము. సుఖదుఃఖములు పూర్వజన్మకృత పుణ్యపాప విశేషంబులచే ప్రాప్తించుచుండును. భార్యాబిడ్డలుగాని, భర్తగాని, బంధువులుగాని, స్నేహితులుగాని, ఆప్తులుగాని ఋణానుబంధములచే నేర్పడుచుందురు. ఋణము తీరిన వెనుక మనతో వారికెట్టి ప్రమేయము నుండనేరదు. పాంచభౌతికమగు నీశరీరము బుద్బుదప్రాయంబని గమనింపుము. జ్ఞానశూన్యులగు మానవులు శరీరము నిత్యమనియు సంసారసుఖంబులు శాశ్వతంబులనియు విశ్వసించి మాయలోబడి సతమతమగుచుందురు. నీవు నేను అను భ్రాంతి ఈ తనువుచే నేర్పడినవి. నదీనాం సాగరోగతిః — నదులన్నియు సముద్రమునందే చేరుభంగి సకల ప్రాణులను ఎప్పుడోయొకప్పుడు పరమేశ్వరునియందు లీనంగావలసియే యుండును. మానవులు ఆశాపాశమున జిక్కి, జనన మరణ చక్ర



[illegible] బహుజన్మములకు కారణంబులగు పాపకార్య[illegible] ఆచరించుచుందురు. ఈ శరీరము నరములతోడను [illegible] మాంసాదులతోడను ఏర్పడియున్నది. ఉదరమునందలి [illegible] మలమూత్ర సంయుతంబులై మిగుల హేయములై [illegible]ను. అమ్మా! నేను నీకు చెప్పందగినవాడను గాను. [illegible] మాటలయందలి యంతరార్థమును గ్రహించి విచార[illegible] విడచి శివధ్యానతత్పరవు కమ్మా.

అమ్మా! నాదొక చిన్న విన్నపము గలదు. నేను [illegible]సము గావింపుచు సకల పుణ్యక్షేత్రముల సేవించి [illegible]గావలయునను సత్సంకల్పము కలిగినది కాన దయతో [illegible] అనుమతినొసంగి యాశీర్వదించి పంపుము" — అని [illegible]నెను.

పుత్రుని యభీష్టంబు నెఱింగి వీరపాపమాంబ మిగుల [illegible]చుచు "తండ్రీ! మీ నాయన బ్రహ్మైక్యము పొంది [illegible]న్ను జూచుకొనుచు కాలము గడపుచుంటిని. ఇట్టితరి [illegible]తీర్థయాత్రానెపంబున నన్ను విడచిపోవుచుండ నాకిక [illegible] దేహముతో పని లేదు." — అని వాపోయి దొడంగెను.

వీరంభొట్లయ్య తల్లినిగాంచి "అమ్మా! నీయందింకను [illegible]ము తొలగినటుల గన్పట్టుట లేదు. శరీరతత్త్వమును [illegible] విమర్శించినచో తనువులు అశాశ్వతములని బోధపడ[illegible]ను. తదనంతరము సర్వము పూర్వకృతము ననుసరించియె

ప్రాప్తించుననియెడు నిశ్చయజ్ఞానము ప్రాప్తించును. దా
జేసి నీకు మఱందుగ పిండోత్పత్తి క్రమంబును వివరింతును
వివేక చిత్తమున చిత్తగింపుము"ని పలికి పిండోత్పత్తి క్రమ
బును వివరింప సంకల్పించి ధ్యాననిమగ్నుడయ్యెను

## పిండోత్పత్తిక్రమము

విచారాంబుధి యందు మునిఁగియున్న తన పెంపు
తల్లియగు వీరపాపమాంబను గాంచి మందహాసము చేయు
వీరభోట్లయ్య "జననీ! నేను వివరించబోవు పిండోత్పత్తిక్ర
మును వినుము-"అని యిట్లు చెప్పదొడంగెను.

శ్రు॥ అన్నాన్మేదో జాయతే మేదాన్మాంసః
మాంసాద్రక్తః రక్తాద్రేతః రేతసోమోహః॥

మనము భుజించిన యాహారము మూఁడు భాగ
ములగ నుండును. మన కంటికి కనబడునది స్థూలంబని
దానియందిమిడియుండి జిహ్వకు రుచిని కలిగించు రస
సూక్ష్మంబనియు, నందుగలశక్తిని యణువనియు నందురు.

మన మారగించిన యన్నము ఏడు దినములకు
మగును.

| | |
|---|---|
| సరము | ఏడు దినములకు రుధిరమగును. |
| రుధిరము | ఏడు దినములకు మాంసమగును. |
| మాంసము | ఏడు దినములకు మేధస్సగును. |
| మేధస్సు | ఏడు దినములకు అస్తియగును. |



| | |
|---|---|
| అస్తి | ఏడు దినములకు మజ్జయగును. |
| మజ్జ | ఏడు దినములకు శుక్లశోణితములగును. |

శ్రు॥ శుక్ల శోణితా ధావర్ధతే గర్భః।
స్త్రీరేతోతిరిక్తాత్ స్త్రీయోభవతి।
పురుషరేతోతి రక్తాత్పురుషోభవతి।
ఉభయోర్బీజ తుల్యాన్నపుంసకో భవతి॥

సతిపతులు రతులు సల్పగ శుక్లశోణితములు మేళనమై
...గు దినంబులకు నీరు బుగ్గ యగును. పది దినంబులకు
...గ పదునైదు దినంబులకు మాంసపుముద్ద యగును.
...గ యిరువది దినంబులకు గట్టిపడి యిరువదియైదు దివ
...కు మనుష్యాకారం జేర్పడును. మొదటి నెల యందు
...భూతములు గూడి తల యేర్పడును. రెండవ నెలను
...ను, చేతులు, కాళ్ళు ఏర్పడి మూడవ నెలను ఎము
...మజ్జగోళ్లు వెండ్రుకలు, చర్మము కలుగును. నాలుగవ
... సప్తధాతువులును, అయిదవ నెలయందు చెవులు
...కన్నులు నోరు జనించి యాకలిదప్పులు పుట్టును.
నెలయందు కంఠనాళము యేర్పడి అరణియందగ్ని
...చునటుల జీవుఁడు గర్భరూపముగ ప్రవేశించును. ఈ
...యందే మావిచేత గప్పబడి తల్లి భుజించిన యన్నపానా
...వలన తృప్తినొందుచుండును. ఏడవ నెలయందు జని
...న రోగియగును. ఈ మాసమునందే జ్ఞానము కలు
... ఎనిమిదవ నెలయందు కలిగిన బిడ్డ బ్రతుకదు. తల్లి

గాని బిడ్డ గాని మృత్యువాతఁబడుట తథ్యము. తొమ్మి
నెలయందు గర్భము నందలి శిశువునకు విజ్ఞానము కలుగు
మావి యనెడు సంచియందలి నీటియందు తోఁణికిస లా
చుండును. శుక్లశోణిత వికారముగా మాతృగర్భము
చిక్కుపడి జఠరాగ్ని చేతను, క్రిమికీటకాదుల చేతను, మా
భుక్తకటుకాషాయాది పదార్థముల చేతను, శ్రమ నొం
చుండినను బయలున తిరుగ నభ్యాసము లేని యెల
తానున్న కలుగే ప్రపంచమనియు, సౌఖ్యమైనదనియు నెం
పగిది మాతృగర్భకోశమే సుఖమైనదిగా దలంచి యచ్చట
యుండ నిశ్చయించి ప్రపంచములోనికి పోజాలనని పరితపిం
చుండును. నెలలు నిండగను నాభి నళము క్రియముగ
యుంటచేత మాతయొక్క సమాన వాయువు నిలువ తావు
వ్యానవాయువు చేత ద్రోయఁబడి తల్లి అన్నకోశములో ను
పంకిన పండునకు తొడిమ దానికది సళ్ళిన చందంబున జా
చుండగ నొప్పులు కనిపించును. అపుడు వాయువు కుంభిం
బడును. అట్టి కుంభకము చేత పొరయందున్న శిశువు అధ
ముఖంబై తెలివి నశించి కుంభకము చేతనే పొర పగిలి శిశు
భూమిమీదపడి జన్మించును.

స్త్రీలకు ఋతుదినము మొదలు పదునాఱు దినంబు
వరకు కళ హెచ్చి గర్భము నిలచును.

స్త్రీ బహిష్టియైన దినంబున పురుషునితో కూడుచ
శుక్లశోణితంబులు బలరహితంబులగుటచే నల్పాయువుగ
శిశువు జననమందును.



రెండవ దినంబున కూడినచో పిండంబు మధ్యదినంబు
నే యూడి భూమిమీద పడును.

మూఁడవ దినంబున కూడిన యెడల యతిచోరుండగు
కొడుకుదయించును

నాలుగవ దివసంబున కూడుచో అల్పాయువు దారిద్ర్య
యుండునగు కుమారుఁడు కలుఁగును.

అయిదవ దివసంబున మంచి పుత్రుల ప్రసవించునట్టి
పుత్రి కలుగును.

ఆరవ దివసంబున మధ్యమ గుణయుక్తుఁడగు కుమా
రుఁ డుద్భవించును.

ఏడవ దివసంబున పుత్రవతియగు కుమార్తెయును;

ఎనిమిదవ దినంబున మహాదైశ్వర్య సంపన్నుండగు
కుమారుండును;

తొమ్మిదవ దివసంబున పతివ్రతయగు కుమార్తెయును;

పదియవ దినంబున మంచి కుమారుండును;

పదునొకండవ దివసంబున యధర్మురాలైన పుత్రి
కలుగును;

పదిరెండవ దినంబున పురుషోత్తముఁడగు కుమా
రుఁడును;

పదమూఁడవ దినంబున వర్ణసంకరురాలును, దుర్మార్గ
నగు కుమార్తెయును;

పదునాలుగవ దివసంబున ధర్మము చేయువాఁడును, కృతజ్ఞుఁడును, దృఢవ్రతుండును, ఆత్మజ్ఞానము కలవాఁడునగు సుపుత్త్రుండును;

పదునైదవ దివసంబున అధిక సౌభాగ్యముగలదియును, పుత్త్రవతియును, పతివ్రతయునగు కూతురును;

పదునాఱవ దివసంబున మహావిద్యాప్రవీణుండును, సర్వలక్షణ సంపూర్ణుండును, సత్యవాక్యపరిపాలకుండును జితేంద్రియుండును, బ్రహ్మవిద్యాధురంధరుండును, సకలజన మిత్త్రుండునగు పుత్త్రుండును కలుగుదురు.

ఋతుకాలమందలి సరిదినములయందు గర్భము నిలచిన మగబిడ్డలును, బేసిదినములయందు గర్భము నిలచిన యాఁడుబిడ్డలును గలుగుదురు.

ఎముకలు, మెదడు, వీర్యము తండ్రియంశమునను, నెత్తురు, వెండ్రుకలు, మాంసము తల్లియంశమునను కలుగును. సంభోగ కాలమునందు పురుషునకు రాజసగుణ మెచ్చిన రాజసుండును; తామస గుణమధికముగా నుండిన తామసుండును; సత్త్వగుణము హెచ్చుగానుండిన సాత్త్వికుండును జన్మించెదరు. స్త్రీకి రాజ్యగుణము కలిగినచో వ్యర్థుండును, తామసగుణ మధికమగుచో క్రూరుండును, సత్త్వగుణ మధికముగా నుండిన తపస్సంపన్నుండు నుద్భవించెదరు గాన స్త్రీపురుషులిరువురును సంభోగకాలమునందు మంచి గుణములను పొందియుండవలయును.



ఉదయకాలంబున జననమందిన సాత్త్వికుండును, మధ్యాహ్నకాలమునందు జనించిన దుష్టవర్తనముగల ఘోరుఁడును, అస్తమయకాలంబున జనియించిన అసుర భావుండును, రాత్రి సరిప్రొద్దుకాలంబున జనించిన సకల సామ్రాజ్య సంపదలు కలవాఁడును; వేకువ జామున జనించిన కీర్త్యాయుష్మంతుండునగు పుత్త్రులు గలుగుదురు. శుక్లమధికమైన పురుషుండును, శోణితమధికమైన స్త్రీయును శుక్లశోణితములు సమమైన నపుంసకుండు నగుదురు. గర్భమందు శుక్లశోణితములు వాయువుచే భేదింపబడెనేని ఇరువురు లేక ముగ్గురు శిశువులు కలుగుదురు. అష్టమ మాసమందు స్త్రీపురుషులు రతి సల్పగ శిశువు వీర్యపానము చేయును గాన పాపకర్ముండును జాడ్యగ్రస్తుండు నగును. గర్భమునందు పురుషుడు కుడిప్రక్కను స్త్రీ యెడమ పార్శ్వమునందు నుండును.

ఎనిమిది తొమ్మిది నెలలలో జీవునకు పూర్వస్మృతి గలిగి యుండి గర్భనరకమును భరింపజాలక తన పూర్వజన్మముల యందలి స్వయంకృతాపరాధములను స్మరింపుచు గలుగబోవు జన్మము నందైనను సత్కార్యముల చేయవలయునని భావించుచు భూలోకంబున బ్రవేశింప యత్నించుచుండెను. ఆ ప్రయత్నము వలన పిండము అధోముఖుండై తల్లికి ప్రసవవేదన కలుగజేయును. ఆమెయొక్క అపానవాయు ప్రసారముచేతను పిండముయొక్క ప్రాణవాయు ప్రసారము చేతను శిశువు జననమందును భూపతనమైన

వెంటనే కలిప్రభావ వశంబున జీవుఁడు పూర్వస్మృతిని గోల్పోయి యేడ్వదొడంగును.

ఇట్టి పగిది జనన మందిన ప్రతిప్రాణియును దినదినాభివృద్ధిని పొంది విషయవాంఛల దగిలి సృష్టికారణుండగు భగవంతుని విస్మరించి ఆశాపాశబద్ధుడై యనేక పాపకార్యములాచరించుచు కాలము గడపుచుండును. జీవితమునందు బాల్యయౌవ్వన కౌమార దశలను గడిపి వృద్ధుడైన తదుపరి తగు రక్షణ గానంబడక విలపించుచుండును.

శ్లో॥ ధనాని భూమౌ పశవశ్చ గోష్ఠే।
నారీ గృహద్వారి జనః స్మశానే।
దేహశ్చితాయాం పరలోకమార్గే।
కర్మానుగో గచ్ఛతి జీవ ఏకః॥

అనెడు సత్యమును విస్మరించుచుందురు. జీవుడు పరలోకమునకు పోవునపుడు తాను భూలోకములో చేసికొనిన పుణ్యపాపములు తక్క మరేవియును వెంటరావు. తాను సంపాదించిన ధనము భూమిలోను, పశువులు గోశాలలోను తన భార్య యింటివాకిటి యందును, తన బంధుమిత్రులు శ్మశానములోను తన శరీరము కాష్టములోను నిలచిపోవును. ఈ సత్యము నెఱింగియు మానవులు పాపకర్మముల నాచరించు చుందురు. అమ్మా! నీవు ఈ పాంచ భౌతికమగు తనువుపై మమకారమును విడచి జ్ఞానమార్గము నవలంభించి ముముక్షువువై సదా భగవత్ ధ్యానము గావించు చుండుము"-



[illegible] మధుర వచనంబుల పలికెను. తన కుమారుని [illegible]ంపదకును మనోహర భాషణమునకును అమితానంద[illegible] పొంది వీరపాపమాంబ "బిడ్డా! నీ పలుకులు నాకమి[illegible]ము కలుగజేసినవి. అంతియెగాక జ్ఞానోదయం[illegible]ను. నీ జన్మరహస్యంబు నెఱింగినదాననగుటం జేసి నీ[illegible]మునకు నేను ఆశ్చర్యపడుటలేదు. భగవదంశా సంభూ[illegible]వగు నిన్ను తనయునిగ బొందిన దివసంబుననే మదీయ[illegible]త్వము కలిగినది. మాయా ప్రభావంబున ఎంతగొప్ప[illegible]నను నజ్ఞానమున యెడనెడ బడుచుండుట ప్రకృతి[illegible]. నన్ను అజ్ఞానాంబుధి నుండి సంరక్షించి మాతృ[illegible]ము తీర్చుకొన గలిగితివి. నా యాత్మ సచ్చిదానంద[illegible]పము నందు లీనమగుటకు తగు వెరవు నుపదేశింపు[illegible] యడిగెను.

## తారకోపదేశము

శ్రీ వీరంభొట్లయ్య తన పెంపుడు తల్లియగు వీరపాప[illegible] పలుకులకు ముదమంది యామెకు తారకోపదేశము [illegible] సంకల్పించి "తల్లీ! నీకు అతిరహస్యంబగు యోగ[illegible]ము వివరింతును. శ్రద్ధాళువువై వినుము. దృఢసంక[illegible] స్థిర చిత్తము పద్మాసనము వైచికొని కూర్చుండి [illegible]వు కంటె వేగముకలదియును, చపలత్వమే స్వభావ[illegible]గా గలదియునగు మనస్సును బంధించి కన్నులు మూసి [illegible] మనసును భగవస్తునియందు లయము గావింపవలయును,

కం. ఎన్నగ మనసే కారణ
మన్నిటికిని చూడ జూడ వాత్ముడు తానై
యున్నంతకాలమెచ్చట
నున్నను నిది నిజము తెలియనొప్పుగ వేమా ॥

శరీరమునందు ఆత్మయుండునంతదనుక వాడెచ్చోట నుండినను సుఖముసైనను, దుఃఖముసైనను, మోక్షము సైనను అనుభవింపవలయును. వీని కన్నిటికిని మనస్సే కారణమై యున్నది. కావున నే—

శ్లో. మనయేవ మనుష్యాణాం
కారణంబంధ మోక్షయోః ।

—అని చెప్పంబడియున్నయది. అనగా బంధమునకు బంధనివృత్తియైన మోక్షమునకు మనస్సే కారణమగుచున్న యది. దానంజేసి యా మనస్సును నిలుపగలిగినపుడు నీకు చిన్మయస్వరూపుండు కోటిసూర్యప్రకాశంబుతో దర్శనము నీయగలడు. ఆ జ్యోతి నుండియే సకల చరాచరంబులును పుట్టి మరల యందే లయములగుచున్నయవి. ఆ జ్యోతిని వేదాంతులు శుద్ధస్ఫటిక పరిపూర్ణపరమపదంబని పేర్కొను చుందురు. తదనంతరంబ మనలోగల యజ్ఞానమనియెడు నువ్వులను భగవత్ నామోచ్ఛారణ మనంబడు కల్వము నందుంచి మర్ధనము గావించి దానినుండి జ్ఞానమనియెడు తైలమును తీసి నేత్రములనియెడు ప్రమిదలయందా చమురు నుంచి చిత్తభ్రాంతిని వత్తిగాజేసి నిర్వికారంబను అగ్ని



...గ బుచే కోటిసూర్యసమాన తేజోవంతమగు అనిర్వా ...సిడు జ్యోతియందు మనసును లయముచేసి సుస్థిరం ...సచ్చిదానందమున మునిగి తరించవలయును.


శ్లో. అనంతస్య పరం స్థానం నిధానం తేజసః పరమ్ ।
సత్యస్య పరమంధామతం నమామి జగత్పతిమ్ ॥

ఆనందమునకు అంతిమమైన స్థానము ఎవ్వడో, ప్రకా...నకు అంతులేని గనియెవ్వడో, సత్యమునకు ఉత్త...త్తమ మయిన స్థానం బెవ్వడో. అట్టి జగత్పతియైన భగ...నకు నమస్కరించుచున్నాడను. ఇంతకుమించిన తరుణో...యము లేదు"-అని పలికెను.

వీరపాపమాంబ మిగుల సంతసించి యతఁడు జగము ...రింప నవతరించిన మహానుభావుండని యెఱింగియుండుటం... "నాయనా! నిన్ను మాకు అత్రిమహాముని ప్రసాదించిన ...మున నీయొక్క జన్మకారణము వివరించియే యుండెను. ... నీ నిజవృత్తాంతమును దెలుపలేదు. కాన-నీవెవరివో ...మ్పై దేనికొఱకు అవతరించియుంటివో తెలిపి నన్ను ...థార్థరాలను గావింపుము"-అని పలికెను.

## విశ్వరూప సందర్శనము

శ్రీ వీరంభొట్లయ్య తన తల్లి యీప్సితమును సిద్ధింప ...గఁగు సంకల్పించి "అమ్మా! మనసును ఎల్లపుడు నిర్మల...ముగా నుంచుకొనవలయును. శరీరసంబంధములగు ముప్పది



విశ్వరూప దర్శనము



[illegible] తత్త్వంబులలో మనస్సు, బుద్ధియనునవి ప్రధానం [illegible]. ఇయ్యవి యితర యింద్రియములపగిది కంటికగుపడవు. [illegible] బుద్ధులు కలవని మనస్సుచేతనే యెఱుంగనగును. [illegible]స్సు స్వచ్ఛమైనది. దానికి స్వతసిద్ధమైన గుణదోషము [illegible]వు. అట్టిదానిని బుద్ధిప్రోత్సహించుచు దానికి గుణదోష [illegible] లక్షణములుగఁ గల్గించుచుండును. ఇంతియేకాదు [illegible]కృత్య జీవితకార్యము లన్నింటికి మనస్సును ప్రోత్స [illegible]ంచుచుండునది బుద్ధియేయగును. సర్వసాధారణముగ నీ [illegible]పూర్వానుభూతి, ఊహాపోహాలు యోచనలపై నాధార [illegible] యుండును. బుద్ధిని మోహాసంతస దుఃఖాదులకు మూల [illegible] నవ్యక్తముగ తెలియందగును.

నీకు పరిపూర్ణబోధ గావింప సంకల్పించితిని. కండ్లు [illegible]సికొని లక్ష్యము సాధించి మనస్సును బంధించి 'అన్యధా [illegible]ం నాస్తి' యనుచు భగవంతుని దలంచుచు బాహ్య [illegible]ంచమంతయు మాయ యను యదార్థమును గుఱుతించి [illegible]మును పరబ్రహ్మస్వరూపంబని యెఱుగదగును.

క. చదువులు చదివేయయ్యలు
పదవిని బొందంగలేరు పరమార్థముగా
పెదవులు గదల్ప కుండిన
మదిలోనిది రాజయోగ మహిమము తల్లీ ॥

నాలుగు వేదములను ఆఱు వేదాంగములను అరువది [illegible]లుగు కళలను నభ్యసించినప్పటికిని బ్రహ్మపథమును

పొందుట దుర్లభము. ఇహలోక సంబంధమును వదలి పర మాత్మ తత్వ విచారమును జేయుచు రాజయోగియై మౌన మును వహించినవారే పరబ్రహ్మైక్యమును బొందుదురు. దానంజేసి 'మౌనాన్ముక్తిః' అని చెప్పంబడియున్నది.

సాధ్యమైనంత దనుక మౌనముగా నుండుటవల కాయక, వాచిక, మానసికంబులనియెడు త్రివిధపాపంబుల దూరముగా నుండుటకు మార్గం బేర్పడగలదు."-అని పలు వీరపాపమాంబ "నాయనా! నీవు చెప్పునది యదార్థము 'ఆత్మవత్సర్వభూతాని'-అన్ని ప్రాణులయందును ఆత్మకలదు కాన సకలము నారాయణ స్వరూపంబుగనే భావింపుచు తర తమ భేదంబులను పాటింపక సమచిత్తంబుతో నీ యాశ్ర ధర్మంబుల పాటించుచు చిరకాలము నుండి సేవలనొనరిం చుంటిని. నేను నీ నిజవృత్తాంతమున వివరింప గోరియుంటిని కాన యీ భక్తురాలియందుదయ చూపవలెనని నీకు వేరుగ జెప్పంబనిలేదు." అని పలుకుచు కండ్లు మూసికొని స్తుతిం దొడంగెను. వీరంభొట్లయ్య దయార్ద్రహృదయుండై తన మాతృరూపంబున పలుసేవలు గావించిన భక్తురాలికి త నిజస్వరూపము చూప సంకల్పించెను.

వీరపాపమాంబ కండ్లు మూసికొని యేకాగ్రచి ముతో భృకుటిని వీక్షించుచుండ అందొక వింతయగు కాం గన్పట్టెను. ఆ కాంతి క్రమక్రమముగా నొక యాకృతి బొందెను అంత నామె యారూపమును వర్ణించుచు—



శ్లో. నమోఽస్త్వనంతాయ సహస్ర మూర్తయే।
సహస్ర పాదాక్షి శిరోరు బాహవే।
సహస్ర నామ్నే పురుషాయ శాశ్వతే।
సహస్ర కోటీ యుగధారిణే నమః॥

వేయి శిరంబులును వేయి నాలుకలును, వేయి త్రములును, వేలకొలది చెవులును, వేలకొలది నాలుక ను, అసంఖ్యాకములగు కరంబులును పాదంబులును గలిగి స లోకంబులును నీవై పాదములయందు పాతాళాదిగా యధోలోకంబులును హస్తాదులయందు స్వర్గమాదిగా యూర్ధ్వలోకంబులును కలిగి సూర్యచంద్రాగ్నులు ంబులుగను దిక్కులు కర్ణంబులుగను, నాసికారంధ్రం సత్యాదిలోకమార్గంబులుగను, సకల సంద్రంబులును ంబుగను మహానదులు నాడులుగను, మహావృక్షంబులు ంబులుగను, అస్థికలు పర్వతంబులుగను కేశంబులు ంబులుగను గన్పట్టుచున్నవి. వాయుదేవుడు నీకు ప్రదంబుగ నుండెను. నీ సకలేంద్రియంబులయందును దేవతలు గన్పట్టుచుండిరి. ఆర్త త్రాణ పరాయణా! ఆది ాంతరహితా! అనంతా! ఆనందరూపా! సర్వసాక్షీ! ణామయా! భక్తజన సంరక్షకా! భవబంధ విమోచనా! తవేద్యా! విశ్వరూపా! నీ దివ్యరూప సందర్శనము చే రాలనైతిని" అని పొగడుచున్నంతలో నా రూపము జ్యోతిగ మారెను. ఆ జ్యోతి యందు తన పుత్రు

డగు వీరంభొట్లయ్య రూపము గన్పట్టసాగెను. అంత నామె ప్రయత్నపూర్వకముగ కన్నులం దెఱచి కట్టెదుటనున్న తనయుని గాంచి "వత్సా! నీ వృత్తాంతము నిక జెప్పంబని లేదు. సకలము జ్యోతి రూపముననే బోధపడి యున్నయది. తండ్రీ! నన్ను జనన మరణ ప్రవాహము నుండి తప్పించుమ"ని కోరెను.

అంత వీరం భొట్లయ్య మందహాసము జేయుచు "జననీ! నీవు మహాపతివ్రతవగుటంజేసి విశ్వరూప సందర్శనమును బొందగలిగితివి. నీ జీవితము ధన్యమయ్యెను. ఇంక నీవు నిష్కామ కర్మము నాచరింపుచు ప్రజావాహినికి జ్ఞానోపదేశము గావించుచు నీ పాపాఘ్నిమఠమునందె యుండుము. దయతో నన్నాశీర్వదించి సెలవునొసంగి తీర్థయాత్రలకై పంపుమ"ని పలికెను.

వీరపాపమాంబ ముదంబున తన సుతుని కౌగలించుకొని "తండ్రీ! నిన్నాశీర్వదించుటకును సెలవు నొసంగి పంపుటకును నేనెంతటిదానను. అయినను లోకాచారము ననుసరించి యడిగితివి గాన నీకు సర్వత్రజయము ప్రాప్తించగలదు ఏలయన—

శ్లో॥ యఃపృష్ట్వా కురుతే కార్యం ప్రష్టవ్యాన్ స్వహితాన్ గురూన్
న తస్య జాయతే విఘ్నః కస్మింశ్చిదపి కర్మణి॥



-అని పెద్దలు వచియించుచుందురు. ఎవ్వడైతే తన తమును కోరునట్టియు, అడుగుటకు అర్హులైనట్టి గురువులను పెద్దలను అడిగి కార్యమును జేయునో అట్టి వానికి విఘ్న కలుగం జాలవు. నీవు భగవదంశా సంభూతుండనను నాపై పెద్దతనమునుంచి యట్లడిగితివి. కాన లోకాము ననుసరించియె నీకు యనుజ్ఞనొసంగుచుంటిని సకల త్రలు గావించి సుఖముగ మఠంబునకు విచ్చేయుమ"ని శీర్వదించెను. అట్లు వీరం భొట్లయ్య తన తల్లి యనుమ యాశీర్వాదములను పొంది యాత్రార్థియై పాపఘ్ని ము నుండి బయల్వెడలెను.

(శ్రీ) శ్రీ వీరం భొట్లయ్యవారు యాత్రార్థులై పాపాఘ్ని ము నుండి బయల్వెడలిరని యెడు విషయమా ప్రాంతవాసు కను తెలియవచ్చెను. వీరం భొట్లయ్య పాదచారియై ణము చేరుకొనియెను. ఆ పట్టణమునందు చిలకలపూడి లింగాచారియను నతండు నివసించుచుండెను. అతండు సుండై సదాచార సంపత్తితో అతిథియభ్యాగతుల ంపుచు కాలమును ప్రశాంతముగా గడుపుచుండెను. భొట్లయ్యవారు సిద్ధవటము విచ్చేసెననియెఱింగి యెదు తన గృహంబును పావనము గావింప వేడుకొనియెను. భొట్లయ్యవారాతని ప్రార్థనలను మన్నించి యతిథిగా యింటికేగెను.

నిత్యానుష్ఠానములు పూర్తియైన తదనంతరంబ రాజలింగాచార్యులు వీరం భొట్లయ్యకు సేవల నొనరించుచు "స్వామీ! తమరు సకలశాస్త్రపారంగతులనియు, తపశ్శాలురనియు కర్ణాకర్ణిగ వినియుంటిని. నాకుంగల సందేహములను దీర్పతమరే సమర్థులని నా శ్రేయోభిలాషులనేక మహాత్ములు వివరించియుండిరి. దానంజేసి దయతో నా సందేహములు నివృత్తిగావింప ప్రార్థించుచుంటిన"ని విన్నవించెను. వీరం భొట్లయ్యవారు మందహాసముచేయుచు "రాజలింగాచార్య నామధేయా! సద్గుణసంపన్నా! నీ సత్సంకల్పమునకు నేనెంతయో సంతసించుచుంటిని. నీకు గలిగిన సందేహములు పాంచభౌతికమైనవియై యుండినను వానికిందగు సమాధానములను పొందగలుగునటుల సత్సంకల్పము చేయుచుంటిని. సందేహింపక నీకుంగల శంకలను వివరింపుమ"ని పలికెను.

అంత రాజలింగాచార్యులు ముకుళిత హస్తుండై "స్వామీ! దేవబ్రాహ్మణులమగు మన వర్ణము కలియుగంబున పూజ్యత గోల్పోవుటకుంగల కారణమును విశదపరుప ప్రార్థించుచుంటిన"ని పలికెను.


అంత వీరం భొట్లయ్య చిఱునగవు లొలుకించుచు "నీ సందేహము పాంచభౌతికమైనదని ముందే వివరించియుంటిని. పూజ్యత-అపూజ్యతలు దేహమునకేగాని యాత్మకెన్నడును కలుగజాలవు. అజ్ఞానాంధకారమున మునింగి స్వార్థపరత్వము



లోనై మానవులు తరతమ భేదములను పాటించుచుందురు.

శ్లో॥ విద్యా వివాదాయ ధనం మదాయ ।
శక్తిః పరేషాం పరిపీడనాయ ।
ఖలస్య సాధోః విపరీతమేతత్ ।
జ్ఞానాయ దానాయ చ రక్షణాయ ॥

దుష్టుండు విద్యను పొందినచో వితండవాదముల నొన దొడంగును. ధనము కలిగినచో పొగరుబోతగును; ము చేత నితరులను మిక్కిలి పీడించును. ఈ త్రయమే పురుషులకు కలిగినచో వారు విద్యచేత జ్ఞానమును సంపాదురు; ధనమును దానమునకై వినియోగింతురు; బలమును ఇతరులను రక్షించు నిమిత్తముపయోగింతురు. దానం విద్యయు ధనమును బలమును ఆశ్రయమును ననుసరించి ది చెడుల కలుగజేయుచుండును. అవియున్నంత మాత్ర మానవుడు గౌరవింపడు. సత్ప్రవర్తన చేతనే లోకమున గౌరవము ప్రాప్తించుచుండును.




## విశ్వబ్రాహ్మణులు

విశ్వకర్మ సంతతివారికి విశ్వబ్రాహ్మణులను ప్రసిద్ధమైయున్నది. ప్రభాసుడు యోగసిద్ధియను దంపతుల పుత్రుడును దేవశిల్పియునగు విశ్వకర్మకు బ్రాహ్మణ కార్యక్రమమునందు ప్రధానపాత్ర గలదు.

విశ్వకర్మ సంతతియందు సానగర్షి, సనాతనర్షి, అభువనర్షి, ప్రత్నర్షి, సువర్ణర్షి యను పంచర్షులు ప్రసిద్ధులు వారు వరుసగ సానగసూత్రము, సనాతనసూత్రము, అభువన సూత్రము, ప్రత్నసూత్రము, విశ్వజ్ఞసూత్రము ననునైదు ధర్మగ్రంథములను రచియించియుండిరి. సానగర్షి సంతతి వారికి ఋక్శాఖవారని పేరుగలదు. వీరు బ్రాహ్మణవర్ణ మనియు లోహకార (ఇనుపపని చేయువారు) వర్ణమనియు నిరుదెగలుగనైరి.

బ్రాహ్మణ విశ్వబ్రాహ్మణులు; పర్యాయ వృత్తి వారనియు, వీరిది కాళీపీఠమనియు, శివసంతతివారనియు ప్రఖ్యాతిని పొందియుండిరి. వీరల యందొక్క సుమంతగణ మును, అందైదు గోత్రములును గలవు.

లోహకారవర్ణపు విశ్వబ్రాహ్మణులు; ఆదివృత్తి వార నియు వీరిది ఆదిశక్తి పీఠమనియు, మనుసంతతి వారనియు పేరు పొందియుండిరి. ఈ మనువే మనుస్మృతిని రచియించి యుండెను. అతడే తిథికధిపతియని గ్రహింపుము. ఈ లోహ కార వర్ణపు విశ్వబ్రాహ్మణులయందు సానగగణము మన గణము వనజగణము సత్యకగణము నని నాలుగు గణంబు లును, అందిరువది గోత్రంబులును గలవు.

సనాతనర్షి సంతతి వారికి యజుశ్శాఖవారని పేరుగలదు. వీరు క్షత్రియ వర్ణము, దారుకావర్ణము (చెక్కడపు పని



పని చేయువారలు) లుగ రెండు తెగలుగనైరి. ఈ రెండు తెగలవారికిని సనాతన సూత్రమే మతధర్మగ్రంథమై యున్నది.

క్షత్రియ విశ్వబ్రాహ్మణులు పర్యాయ వృత్తి వారని యు వీరిది విష్ణుసంతతి యనియును, కాళీపీఠమనియును ప్రసిద్ధి నహించియుండిరి. వీరియందొక్క సనాతన గణమును అయిదు గోత్రములును గలవు.

దారుకావర్ణపు విశ్వబ్రాహ్మణులాదివృత్తివారనియు, మయసంతతియనియు, పరాశక్తి పీఠమనియు నెలుం ... ఈ మయుడే వాస్తు శాస్త్రమును రచియించి ...డెను. ఇతడే వారమున కధిపతి. వీరియందు రైవత ...ము విశ్వతోముఖగణము, వర్ధకిగణము అనుమానుష ...ము నను నాలుగు గణంబులును నిరువది గోత్రంబులును గలవు.

అభువనర్షి సంతతివారికి సామశాఖ విశ్వబ్రాహ్మణు ...పేరు గలదు. వీరిది వైశ్యవర్ణము. అయస్కార లేక ...స్యవర్ణము (కంచుపని) నని యిరుదెగలుగనైరి. వీరి ...ధర్మగ్రంథమున కభువనసూత్రమని పేరు వీరియందు ...విశ్వబ్రాహ్మణులు పర్యాయ వృత్తివారనియు బ్రహ్మ ...రునియు సరస్వతీ పీఠము వారనియు గమనించుము.

వీరియందొక్క లోకేశమను గణమును నందైదు గోత్రములును గలవు.

వీరియందు రెండవ తెగవారగు అయస్కార లేక కాంస్యవర్ణము వారాదివృత్తివారనియు, వీరిది యిచ్ఛాశక్తి పీఠమనియు, త్వష్టృసంతతి వారనియు నెరుంగుము. ఈతండే శ్రౌతమును రచియించెను. నక్షత్రమున కధిదేవతయయ్యెను. వీరియందభువనగణము సంవర్తగణము బోధాయనగణము ప్రభోన్నతగణము నను నాలుగు గణంబులును అందిరువది గోత్రంబులును గలవు.

ప్రత్నర్షి సంతతివారికి అధర్వణశాఖవారను పేరుగలదు. వీరియందు శూద్రవర్ణము, శిల్పి లేక పాషాణవర్ణము (రాతిపనివారు)నని యిరుతెగలు గలవు. శూద్రవర్ణపు విశ్వబ్రాహ్మణులు పర్యాయ వృత్తివారనియు, వీరిది ఇంద్రసంతతియనియు శచీదేవి పీఠమనియు నెరుంగుము. వీరియందొక్క వాస్తుకగణము అందైదు గోత్రములును కలవు. శిల్పి లేక పాషాణవర్ణపు విశ్వబ్రాహ్మణులాదివృత్తివారనియును శిల్పిసంతతియనియును వీరిది క్రియాశక్తి పీఠమనియును నెరుంగుము. ఈ శిల్పియే శిల్పశాస్త్రమును రచియించి యోగమున కధిపతియయ్యెను. వీరియందు ప్రశూర్షణగణము ప్రత్నసగణము. విశ్వభద్రగణము, శర్వరగణమునను నాలుగు గణంబులును అందిరువది గోత్రంబులును గలవు.



సుపర్ణర్షి సంతతివారికి ప్రణవశాఖవారని నామాంత[illegible] కలదు. వీరియందు ఘండాలవర్ణము. స్వర్ణకారవర్ణము [illegible] రెండు తెగలు గలవు. విశ్వజ్ఞసూత్రము వీరి మతధర్మ[illegible]ము.

ఘండాలవర్ణ విశ్వబ్రాహ్మణులు పర్యాయ వృత్తి[illegible]యును సూర్యసంతతి వారనియును సంజ్ఞాశక్తి పీఠము[illegible] పేరు పొందియుండిరి. వీరియందొక్క ఆదిత్యసేన[illegible]మును అందైదు గోత్రములును గలవు.

స్వర్ణకారవర్ణ విశ్వబ్రాహ్మణులాదివృత్తి వారనియును [illegible] విశ్వజ్ఞసంతతి యనియును జ్ఞానశక్తి పీఠమనియు నెరుం[illegible]. ఈ విశ్వజ్ఞుండే జ్యోతిషమును రచియించెను. అతండే [illegible]మునకాధిపత్యమును పొందెను. వీరియందు బోధక[illegible]ము మైత్రేయగణము మణిభద్రగణము సుపర్ణగణము [illegible] నాలుగు గణంబులును అందిరువది గోత్రంబులును [illegible]వు.

మన యాంధ్రదేశము వాచకముగ కంసాలు[illegible] వాడుటయును కలదు. కంసాలి శబ్దము కర్మశాలి అనగా [illegible]వాడు అను శబ్దము నుండి యుత్పత్తియైనది.

మన కొలము వారలెల్లరు పేరుననుబిదపనాచార్య[illegible] పదమును కులబిరుదముగ వాడుక చేయుచుండిరి. మన

యందాడి వృత్తి వర్ణములగు 1. స్వర్ణకార వర్ణము 2. శిల్ప లేక పాషాణవర్ణము 3. ఆయస్కార లేక కాంశవర్ణము 4. దారుకావర్ణము 5. లోహకారవర్ణము గలవని చెప్ప యుంటిని. ఇందలి నూరు గోత్రములవారు శక్తిపుత్రులు గా శాక్తేయులనియును, దేవపుత్రులనియును దేవాంశ సంప్ర దాయస్థులనియును, ప్రథమశాఖవారనియును మన మ గ్రంథములయందు జెప్పఁబడియున్నది.

మన పూర్వౌన్నత్యమును గుఱించియు ననంతర కార ణాంతర పతనము గూర్చియు వివరింతును వినుము.

## విశ్వబ్రాహ్మణుల పతనము

పూర్వము చోళరాజ్యపు రాజకుటుంబపు నాచార్య పీఠమునకేమి, దేశమునగల పౌరోహిత్యపదమునందేమి విశ్వ బ్రాహ్మణులధిష్ఠించి యుండెడివారు. అట్టియెడ సోరిన్ రాజ పరిమళమహారాజు చోళదేశమును బాలించుచున్న సమయం బున వ్యాసుడను నొక బ్రాహ్మణుఁడు వర్ణాభిమానియై తన కులంబున కున్నతి గలిగింప యత్నించుచు మహారాజును ఆశ్రయించెను. అతఁడు ఆచార్యపీఠము నుండి విశ్వబ్రాహ్మ ణులను తొలగించి తన్నును దనపుత్రులను తన కొలము వారిని ప్రతిష్ఠింపవలయునని మహారాజును అర్థించెను. కాని పరంపరగా నాచార్య పురుషులుగ నున్నవారిని పీఠమునుండి



...సిష్టము లేక యా బ్రాహ్మణుని కోర్కెను రాజు ...ంచెను. మరికొంత కాలమునకుఁ బరిమళ భూపతి ...పుటయు నాతని సోదరుఁడు రాజ్యమునకు వచ్చుటయు ...ందను అంత నా వ్యాసుఁడు మఱల క్రొత్త నృపునిఁ ...బూర్వము వలెనే ప్రార్థించి నిరాకరింపఁబడుటంజేసి ...ళరాజు భోగవనిత సుతుండును, నతి దుర్మార్గుండును ...గళింగుఁడను వాని జేరి దన్నును దనపుత్రులను నాచార్య ...మున బ్రతిష్ఠించి నంగీకరించినచో — భూపతిని జంపి సింహా ...క్రమించుటలో సహాయము నొనరింతుననియు కళిం ...బ్రోత్సహించెను. వ్యాసుఁడు పన్నిన పథకముల ...సరించి భూపతి హత్యగావింప బడెను. కళింగ బాలరాజు ...సన మాక్రమించెను.

కళింగ బాలరాజు సహితము దన వాగ్దానము ననుస ... విశ్వబ్రాహ్మణుల నాచార్య పీఠమునుండి దొలంగింప ... వారికిని వ్యాసుని కుటుంబమునకును సమాన గౌర ...ముల నొసంగి సరిపుచ్చ జూచెను. కాని — తమ గౌర ...ములయందు నొరులకు భాగమీ నొల్లనివారును ఆత్మాభి ...నులు నగు మన విశ్వబ్రాహ్మణులు ఆ రాజును ఆచార్య ...ని దృణీకరించిరి. దానంజేసి కళింగరాజు గోపమునొంది ...చార్య పీఠమున వ్యాసుని బ్రతిష్ఠించెను.

నాటినుండియు విశ్వబ్రాహ్మణులు దమతమ యథోచిత ...లను సలుపమి నక్కు, నాగలి, కత్తి, గొడ్డలి, యుద్ధోప

కరణములు మొదలగు నుపకరణములు లేక ప్రజలు తహ తహ పడుట జూచి భూపతి విశ్వబ్రాహ్మణుల దండింప సమ కట్టెను. అంత కొందరు పర్వత గుహాలకు పారిపోయిరి మరి కొందరు ప్రచ్ఛన్న వేషములతో నా రాజ్యమునందే దామోజుల మను పేర్లతో నజ్ఞాతవాసము సల్పుచుఁ కామాక్షి మహాదేవిని గూర్చి మొఱలిడిరి. అంత నా దేవి ప్రసీదయై వారికభయ మొసంగి, రాజువలన భయము లేదనియు, నోజ నామముల నింటిపేర్లుగా ధరింపవలసినదనియు దాసింకొక రూపమున వారల విముక్తులనుగా నొనర్తుననియు సెలవిచ్చి పంపెను. ఆ కాలమున విశ్వబ్రాహ్మణులు సకల చోళ దేశమున స్వస్థానములకుఁ జేరి యోజు నామముల నింటిపేరులుగా ధరించి మెలంగ జొచ్చిరి. వారెవరందు వేని——

| | | |
|---|---|---|
| 1 అక్రోజు | 11 కనుమోజు | 21 చిట్టోజు |
| 2 అద్దోజు | 12 కల్లోజు | 22 చిట్టిమోజు |
| 3 అనుపోజు | 13 కాటోజు | 23 చెన్నోజు |
| 4 అలుగోజు | 14 కామోజు | 24 జిల్లోజు |
| 5 అములోజు | 15 కుప్పోజు | 25 తిప్పోజు |
| 6 ఆకోజు | 16 కూర్మోజు | 26 తుమ్మోజు |
| 7 కంచుమోజు | 17 కొమ్మోజు | 27 దాకోజు |
| 8 కంతోజు | 18 గారోజు | 28 దాసరోజు |
| 9 కట్టోజు | 19 గుండోజు | 29 నవరోజు |
| 10 కత్రోజు | 20 చింతోజు | 30 నాగోజు |



| | | |
|---|---|---|
| [illegible] సాపోజు | 41 మహారోజు | 51 వాంపోజు |
| [illegible] సురాకోజు | 42 ముత్తోజు | 52 శీలపోజు |
| [illegible] పాటోజు | 43 యర్రోజు | 53 నంగోజు |
| [illegible] పుత్తోజు | 44 రమణోజు | 54 సంబోజు |
| [illegible] పుల్లోజు | 45 రామోజు | 55 సాపోజు |
| [illegible] పోలోజు | 46 లంగోజు | 56 సిద్దోజు |
| [illegible] బ్రటోజు | 47 లింగోజు | 57 సూరోజు |
| [illegible] బల్లోజు | 48 లక్కోజు | 58 హాలమోజు |
| [illegible] మండలోజు | 49 వనమోజు | 59 హీరోజు |
| [illegible] మల్లోజు | 50 వల్లెమోజు | 60 పీరోజు |

...రలని వేరుగా జెప్పంబని లేదు.

రాజుల అండదండలు లేకపోవుటచేతను, అధికారము ...బడి హస్తగతము గావించుకొనిన వ్యాససంతతివారలు ...ంచిన విషప్రచారముచేతను, విశ్వబ్రాహ్మణజాతి పత ...ము పొందినది. వ్యాసనామధేయుండగు నా బ్రాహ్మణుడు ...సరాయణుడు కృష్ణ ద్వైపాయనుండును, వేద విభాగము ...ంచి వేదవ్యాసుండునైన వ్యాసమహర్షి రచించిన యిష్టా ...పురాణాదుల యందును శాస్త్రేతిహాసముల యందును ...కనుకూలంబులగు శ్లోకంబుల రచియించి వాని నందు ...సెను. అట్టి విధంబున స్వార్థపరుండగు నా బ్రాహ్మ ...ుడు సంఘమునందు బ్రాహ్మణాధిక్యతను నిలుప గలిగెను.” ...సి పలికెను.

అంత రాజలింగాచార్యులు విస్మయమందుచు "స్వామీ! వ్యాసమహర్షియే బ్రాహ్మణాధిక్యతను ప్రతిష్ఠించెనని విశ్వసించి యుంటిని. కాని వ్యాసునిపేర వేరొక వ్యాస నామధేయుడీ యకృత్యము గావించెనని యెఱుంగక దైవ సముండగు వ్యాసనింద గావించి యుంటిని. తద్దోషపరిహార మార్గము నెఱిగింపుడు"ని వేడుకొనియెను. శివపంచాక్షరీ జపమువలన గాని గాయత్రీ యుపాసనముచే గాని సకల పాపములు పరిహరింపబడు ననియు, పశ్చాత్తాపము వలనను కొంతభాగము హరింపబడుననియు వీరంభొట్లయ్యవారు దెల్పి రాజలింగాచార్యునకు ముక్తిమార్గము నుపదేశించెను.

మరుదినంబున యచ్చోటికి స్వామిదర్శనార్థమై గోన్నా బత్తుల సాంబమూర్తి యను విశ్వబ్రాహ్మణుం డరుదెంచి యాతని రూపురేఖలకును తేజమునకు నబ్బురపడసాగెను. అపర పరమశివుని భంగి గన్పట్టుచున్న వీరంభొట్లయ్యవారిని తదేక దృష్టితో వీక్షించి వీక్షించి తుదకు "స్వామీ! తమరు పిన్నవయస్కులైనను మీయందు బ్రాహ్మతేజ ముట్టిపడుచున్నది. మిమ్ముగాంచినదాది నాయంద నిర్వచనీయంబగు నానందము గలుగుచున్నది. నన్ను జనులు గోన్నాబత్తుల సాంబమూర్తి యని వ్యవహరించుచుందురు. నాకేదియైనను సద్విషయము నెఱిగింపగోరుచున్నాడన"ని ప్రార్థించెను.



అంత వీరంభొట్లయ్య నామధేయుడగు వీరప్పయా ...ర్యులు కండ్లు మూసికొని జ్యోతి నొకనూరు దర్శించి సం... చెంచి సాంబమూర్తిని గాంచి యిటుల చెప్ప...ంగెను.

## శైవమతానుయాయులు

"నాయనా! విశ్వబ్రాహ్మణులు తొలుదొల్త ...స్థులై యుండిరి. వీరి యందు కొందరు శైవధర్మముల ...సికొని శైవమతస్థులైరి. అట్టితరి వారి నామధేయముల ...ను భక్తశబ్దములు కలుపంబడి గండే భక్తుడు, గోన్నా ..., తాళాభక్తుడు, బెన్నాభక్తుడు. మాచాభక్తు ...్యాది నామములతో వ్యవహరింపబడిరి. కొంతకాలము ... భక్తశబ్దము వికృతరూపమునంది తద్భవమగు 'బత్తు ...గా మారిపోవుటవలన వారి సంతతి వారిని గండే బత్తుల ...న్నాబత్తుల తాళాబత్తుల మొదలగు నింటిపేళ్ళతో జనులు ...వహరింప దొడంగిరి. నేటికిని విశ్వబ్రాహ్మణులయందు ...సంఖ్యాకులు శైవమతప్రవర్తకులై యుండిరి. శైవ ...ము ననుసరించి మృతి చెందినవారికి దహనసంస్కారము ...పక భూసమాధి చేయుట మనయందు గన్పట్టును అట ... దహనసంస్కారము చేయు స్మార్తులును గలరు."-అని ... మిన్నకుండెను. ఆ పలుకుల నాలకించిన సాంబమూర్తి ...దానందభరితుడై స్వామిచెంత సెలవు గైకొని వెడలి ...యెను.

## హరిహరపుర ప్రవేశము

శ్రీ శ్రీ వీరప్పయాచార్యులవారు కాషాయ వస్త్రములను ధరించి హస్తములయందు యోగదండము, కమండలమును మెడయందు రుద్రాక్షమాలను కలిగి శరీరమంతయు విభూతి నలదుకొని బ్రహ్మతేజముట్టిపడ ద్వాదశాక్షరి పఠించుచు పాదచారియై సిద్ధవటమువీడి సకలపుణ్యక్షేత్రములను సేవించుచు నాయాక్షేత్రములయందు తత్త్వబోధలను గావించుచు సమతావాదియై చరించుచు తుదకు హరిహరపురంబను నొక పట్టణము చేరి యటగల హరిహరాలయముల దర్శించి తదనంతరంబ యేతద్గ్రామపరిసరములందు నిర్జన ప్రదేశంబై యలరారు నొక చోటంగల సరోవర తీరంబు చేరి యచ్చోట నలరారు మహావటవృక్షచ్ఛాయ యందాసీనుండై ఏకాగ్ర చిత్తముతో తపము గావింపదొడంగెను. ఆస్తికులగు భక్త గణము వారాతని తపోనిష్ఠకు భంగము వాటిల్లక యుండు పగిది తగు చర్యలను గైకొని యథాశక్తి పుష్పము తోయము ఫలముల సమర్పించసాగిరి. వీరప్పయాచార్యులు మౌనముగా నుండదలంచి యెవ్వరితోడను భాషింపక యహర్నిశలు తపోనిష్ఠయందే కాలము గడుపజొచ్చెను.

## ఆనంద భైరవవర్మ మృగయావినోదము.

శ్రీ మహావిష్ణు భగవానుని సంకల్పానుసారము శివదేవుని యంశలయందొక యంశము కాశీరాజ్యమును పరిపాలించుచున్న రాజశేఖరుండగు విజయసింహునకు పుత్రునిగ



గో హత్య

జన్మించెను. అబ్బాలునకు రాజదంపతులు ఆనందవర్మయని నామకరణము గావించి యల్లారుముద్దుగ బెంచుచుండిరి కాశీ మహాక్షేత్రమునకు భైరవుడు క్షేత్రస్వామి యగుట జేసి యెడనెడ యా బాలుని భైరవ నామంబునను బిలువ జొచ్చిరి. అబ్బాలుడు దినదిన ప్రవర్ధమానుండై క్షత్రియోచిత విద్యలయందసమాన ప్రావీణ్యము నార్జించెను. క్షత్రియులకు మృగయావినోదము శాస్త్రవిహిత ధర్మంబగుటం జేసి యువరాజగు ఆనందవర్మ యెడనెడ సమీపారణ్యములకు మృగయావినోదమునకై బోచుండెడివాడు. అయ్యది కాల క్రమంబున వ్యసనముగా జొచ్చెను.

ఒకానొక దివసంబు ఆనందవర్మ సైన్యసమేతుండై కాశీనగర సమీపాటవులకు వేటకై వెడలి యందుగల సింహ శరభ శార్దూల మత్తగజాదులం బట్టి చంపుచు నవి పొందు మరణవేదనను జూచి సంతసించుచు, లేళ్లను, దుప్పులను తరుముచు నా యరణ్యంబెల్ల కలయదిరుగుచు విహరించుచుండ నొకతఱి అందుగల నొక సెలయేటి యొడ్డునంగల పచ్చిక యందు సాధుజంతువగు నొక గోమాత బాగుగ కసవు మేసి జలపానము చేయ సంకల్పించి సెలయేటి చెంతకేతెంచెను. ఆ ప్రాంతమునగల యొక పొదయందు వ్యాఘ్రరాజమొకటి యా గోవును చంపనెంచి సమయమునకై నిరీక్షించుచుండెను గోవుపై లంఘించుట కాయత్తమగుచున్న పెద్దపులి యానందవర్మ దృష్టిపథమునబడెను. అంత నాతడు దయార్ద్ర



[illegible]ండై గోవును రక్షింపవలయుననెడు సత్సంకల్ప[illegible]ంట బాణమును తొడగి యాతురతతో నా పులిపై [illegible]ంచి బాణమును విడచెను. దురదృష్టవశంబునను విధి [illegible]గుటచే తను గురితప్పిన యా శరము మనోవేగం [illegible] గోమాతకుందగుల నయ్యది 'యంబా' యని యఱ[illegible] పై వ్రాలి విలవిలదన్నుకొనుచు నసువుల బాసెను. [illegible]ని నాకర్ణించిన వ్యాఘ్రరాజము వెరగంది యర[illegible] లోనికి పారిపోయెను.

ఆనందవర్మ జరిగిన విధిచిత్రమునకు నిశ్చేష్టుండై [illegible]డవునకు ధైర్యము వహించి జరిగినదానికి చింతిం[illegible]వు చేతఁజేరి యయ్యది మరణించెనని గ్రహించి [illegible]దిలేక తద్దోషనివారణంబునకై యోచింపదొడంగెను.

మునొకతఱి రాజసభయందొక పండితుడు గోమహా[illegible]ను వర్ణించుచు గోహత్యచేకలుగు పాపమును గూర్చి [illegible]ది తీర్థయాత్రలవలన గోహత్యాదోషభంగము కాగల [illegible]కియుండుట స్ఫురణకువచ్చెను, అంత నతడు ధను[illegible]బుల త్యజించి కాషాయాంబరముల దాల్చి విధివిలా[illegible] గుందుచు సకల తీర్థయాత్రలు సేవించిగాని తిరిగి [illegible]నని పరివారమునకు వివరించి యయ్యది తన పితృ[illegible] దెలుపుడని కోరి వారలను పంపివైచి తానటనుం[illegible] తీర్థయాత్రలకు బయలుదేరెను.

కాషాయాంబరముల ధరించుటచేత తన వ్యవహారిక నామమును ఆనందభైరవయోగి యని దెల్పుకొనుచు సకల పుణ్యక్షేత్రములను సేవించుచు నందందుగల మునిశ్రేష్ఠులను దర్శించుచు వారొసంగినజ్ఞానోపదేశంబుల నాకలించుకొనుచు తిరిగి తిరిగి తుదకు హరిహరపురము చేరెను. అప్పురంబునఁ గల దేవళంబులను దర్శించి సరోవరతీరంబున గల వీరంభొట్లయ్యను గూర్చి కర్ణాకర్ణిగవిని యచ్చోటికేగి తపోనిమగ్నుండై యున్న వీరంభొట్లయ్యను గాంచి "ఈ యోగిపుంగవునియందు మహత్తర తేజముట్టిపడుచున్నయది. నేను ఇదివరకెందఱినో మునులను చూచియుంటినిగాని యిట్టి తేజోసంపద యేరియందును చూడలేదు. ఈ మహానుభావుని దర్శించినదాదిగ నామనంబేలకో ఆనందాబ్ధియందు నోలలాడుచున్నయది. ఈ పుణ్యపురుషుండైనను తరుణోపాయము చూపగలఁడేమో ప్రయత్నించెద"ననుకొని తపోభంగము గావించుట శ్రేయముగాదని యెఱింగిన వాఁడగుటంజేసి వీరంభొట్లయ్య చెంతఁజేరి నమస్కరించుచు నట్లే నిలువంబడి యుండెను.

## గోహత్యాదోష పరిహార మార్గము

వీరంభొట్లయ్యవారు తపోనిష్ఠనుండి బాహ్యప్రపంచమున కేతెంచి నేత్రములు విప్పి కట్టెదుటనున్న యానందభైరవయోగినిగాంచి "నాయనా! నీ వెవ్వరవు? నా చెంగ చేర కతంబేమి? నాకు నీయందేదోయొక దోషము గన్పట్టు



చున్నది. ఆ దోషమెట్లు నీకు ప్రాప్తించినది? సందేహింపక నీ నిజవృత్తాంతమును దెలుపుము"ని యడిగెను.

అంత ఆనందభైరవయోగి "మహాత్మా! నేను కాశీరాజ్యము నేలుచున్న విజయసింహభూపాలుని పుత్రుండను. క్షత్రియోచిత ధర్మంబు ననుసరించి మృగయా వినోదమునకేగుట నాకొక వ్యసనముగ మారినది. ఒకమారు వేటకై అడవికిపోయి జలపానము చేయుచున్న గోమాతపై నొక పులి లంఘించి చంపనుండుటను గాంచి గోవును సంరక్షింపబూని యా వ్యాఘ్రరాజముపై శరప్రయోగము గావించితిని. ఆ బాణము దురదృష్టవశమున గురితప్పి గోవునకు తగులుటంజేసి యయ్యది వెనువెంటనే మృతిచెందెను. ఇట్టి పగిది గోహత్యాపాతకము నన్ను చుట్టుకొనునని యెన్నడు నూహించియుండలేదు. తిరిగి రాచనగరు చేరుటకిష్టములేక గోహత్యాదోషనివారణార్థము తీర్థయాత్రల గావించుచు నేటికి తమ్ము దర్శింపగలిగితిని. మిమ్ములను గాంచిన దాది గోహత్యాదోషనివారణోపాయము బోధింప సమర్థులని నా యాత్మ ప్రేరేపించుచుండుటంజేసి తమచెంతనే నిలచియుంటిని. మీరు దయార్ద్రహృదయులై నాపై యనుగ్రహము నుంచి మత్కృత పాపపరిహార మార్గము తెలుప వేడుకొనుచున్నాను"-అని ప్రార్థించెను.

అంత వీరంభొట్లయ్యవారు దివ్యదృష్టిని జూచి యాతడు శివాంశా సంభూతుఁడని గ్రహించి "భైరవా! నీవు మానవ

శరీరము నందుండుటంజేసి స్వవిషయము నెఱుంగకయుంటివి. నీవు శంకరభగవానుని యంశలయం దుత్కృష్టంబగు నొక యంశచే తను, నేను విష్ణుభగవానుని యంశముచేతను జనన మందియుంటిమి. సర్వప్రాణులును భగవదాంశను చెందిన వియై యున్నను దానికిని మనకును గణింపనలవిగాని భేదంబు గలదు. బ్రహ్మదేవుని యంశలందొకటి భూలోకమునందవత రించి అన్నాజయ్య, బ్రహ్మానందులను నామంబులతో సన్యాసియై యుండెను. నన్ను ప్రజలు వీరంభొట్లనియు వీరప్ప యాచార్యులనియు వ్యవహరించుచుండిరి. మనము ముగ్గురము ధర్మసంస్థాపనార్థము జన్మించి యుంటిమి. నీవు శివాంశా సంభూతుండవైనను శరీరధారివి యగుటంజేసి లోకధర్మము ననుసరించి గోహత్యాపాపఫలము ననుభవింపక తప్పదు. ఇయ్యది నీ స్వయంకృతాపరాధము. ఈ యపరాధము వలన నీవు గోమాంసక భక్షకుల జాతియందుద్భవింపక తప్పదు. దానంజేసి నీవు తురుష్కుండవై జన్మించవలయును. తదనంతరంబ—నీవు తురుష్కుండవైనను నాకు శిష్యుండవై బ్రహ్మజ్ఞానమునుపొంది ప్రజల యజ్ఞానాంధకారమును తొలగించుచు ప్రఖ్యాతి నొందగలవు. అంత నీచే చేయంబడిన గోహత్యాపాతకము హరించబడును. మరియు గోహత్యా దోషపరిహారము గావించు నొక మహామంత్రరాజమును నీకుపదేశము గావింతును.” అని వచియించి యా మంత్రరాజమును బోధింప దొడంగెను.



“నాయనా! పంచాక్షరి పరమ పవిత్రమైనది. పంచాక్షరియందు స్థూలపంచాక్షరి, సూక్ష్మపంచాక్షరి, ప్రసాద పంచాక్షరి యిత్యాది నూటయెనిమిది భేదములు గలవు. వాని యందు నీకు అర్హమగు మంత్రరాజము నొసంగవలయును.

శ్లో॥ త్రిభిస్సంగుణ్యనామైవ మంత్ర వర్ణాంశ్చ యోజయేత్,
ద్వాదశేన హరేత్సమ్యక్ శేషం ఫలముదాహృతం॥

—అని చెప్పబడియున్నది. ప్రస్తుతము నీయొక్క వ్యావహారిక నామము ఆనందభైరవయోగియై యున్నది. నీ పేరునందుగల అక్షరముల సంఖ్య ఎనిమిదిని మూడుచే గుణించగా నిరువది నాలుగేర్పడినది. నీకు నేను ద్వాదశాక్షరిని ఉపదేశింపనెంచితిని కాన యిరువదినాలుగునకు మంత్రాక్షర సంఖ్య పండ్రెండు కలుపగా ముప్పదియారు యైనది. దానిని పండ్రెండుచే హరించగా శేషరహితమయ్యెను. దానంజేసి భాగసంఖ్యనే శేషముగా గొనవలయును గాన శేషసంఖ్య పండ్రెండగుచున్నది.

శ్లో॥ బాంధవా నవబాణైకా సేవకాద విషట్కరాః।
సుసిద్ధాస్త్వగ్ర రుద్రాశ్చ చతురష్టదశారయః

శ్లో॥ సిద్ధాస్తుబాంధవాః ప్రోక్తాస్సాధ్యాస్తు సేవకాస్మృతాః।
సుసిద్ధాః పోషకాజ్ఞేయా అరియోఘాతుకస్తథా॥

ఆ శేషము 9-5-1 సంఖ్యలయందొకటియగుచో నా మంత్రము సిద్ధమై బంధువుని వంటిదగును. 12-6-2 సంఖ్యలయందొకటియైన ఆ మంత్రరాజము సాధ్యమై సేవకునివంటి

దగును. 11-7-3 సంఖ్యలయందొకటియైన సుసిద్ధమై పోష కుని వంటిదగును. 10-6-4 ల యందొకటియైన అరియై (విరోధియై) ఘాతకునివంటిదగునని శాస్త్రప్రమాణము దెల్పుచున్నయది. నీ నామధేయమునకు అర్ణముచూడఁగా శేషము ద్వాదశాక్షరి మంత్రార్ధము పంౘెండు వచ్చుటంజేసి యయ్యది సాధ్యమై నీకు సేవకునివంటిదగును.

ఏమంత్రరాజమునైనను అంగన్యాస కరన్యాసయుక్తముగా చేయుటవలన సత్వరసిద్ధియగును. నేను చెప్పఁబోవు మంత్రరాజమును నాతో నుచ్చరింపుము.

అస్యశ్రీ వీరబ్రహ్మేంద్ర మహామంత్రస్య సిద్ధయోగీశ్వరో ఋషిః పంక్తిః ఛందః। పరంజ్యోతి విమలరూపిణీ పరమేశ్వరీ దేవతా। ఓం అంబీజం। ఓం హ్రీం శక్తిః। ఓం క్రీం కీలకమ్। మమధర్మార్థ కామమోక్ష చతుర్విధ పురుషార్ధ సిద్ధ్యర్ధం జపే వినియోగః॥

## అథ కరన్యాసః

ఓం. సదాశివాయ - అంగుష్టాభ్యాన్నమః।
నం. గంగాధరాయ - తర్జనీభ్యాన్నమః।
మం. మృత్యుంజయాయ - మధ్యమాభ్యాన్నమః।
శిం. శూలపాణయే - అనామికాభ్యాన్నమః।
వాం. పినాకపాణయే - కనిష్టికాభ్యాన్నమః।
యం. ఉమాపతయే - కరతలకర పృష్టాభ్యాన్నమః॥



## అథ హృదయాదిన్యాసః

ఓం. సదాశివాయ - హృదయాయ నమః
నం. గంగాధరాయ - శిరసేస్వాహా।
మం. మృత్యుంజయాయ - శిఖాయైవషట్।
శిం. శూలపాణయే - కవచాయహుం
వాం. పినాకపాణయే - నేత్రత్రయాయవౌషట్।
యం. ఉమాపతయే - అస్త్రాయఫట్
ఓం భూర్భువస్సువరో మితిదిగ్బంధః।

ఇట్లు అంగన్యాసకరన్యాసాదుల గావించి దిగ్బంధనము చేసి తదనంతరము మూలమంత్రమును యథాశక్తి జపియించి జపావసానంబున దిగ్విమోకము చెప్పవలయును. అంతియెగాక అక్షరలక్షలు జపము పూర్తియైన యనంతరము ఈ మహామంత్రమును జపించవచ్చును.'' అని దెల్పి మూల మంత్రమును ''ఓం హ్రీం క్లీం శ్రీం శివాయ బ్రహ్మణేనమః- అని యుపదేశించి యీ మంత్రరాజమును భక్తులకు గూడ బోధింపుమని యాదేశించి కాపీనగరమున కేగుమని దెల్పి దెల్పెను * అంత ఆనందభైరవయోగి పులకిత గాత్రుఁడై యాచార్యునకు సాష్టాంగవందనము లాచరించి యనేక విధంబుల బ్రస్తుతించి సెలవుగొని నిజనగరంబున కరిగెను.

---

* ఆనందభైరవయోగి శివాంశయగుటచే శ్రీ వీరబ్రహ్మంగారు రామతారకము నుపదేశించిరనియు; అతఁడు సిద్ధయ్యగా జన్మించి తన్ను జేరినపుడును రామతారకమునే

యొసంగిరనియు; మహాత్మునిగా జన్మించియు ఆతారకమంత్రము పఠించుచునే కాలము గడిపియుండెననియును గురుదేవులు శ్రీ వానపల్లి పెంటాచలముగారు చెప్పియుండిరి. బహుళప్రచారము నందును, జనవాణియందును పైవిధముగా మంత్రోపదేశము గావించినటుల యుండుటచే దానిని మార్పుచేయక జనవాణి ననుసరించియే వ్రాసియుంటిని. యదార్థము పాఠకుల మనసులకు బోధపడగలదని విశ్వసించుచుంటిని. శ్రీ వానపల్లి పెంటాచలముగారివద్ద నేను పతంజలి యోగ శాస్త్రము పఠించుచు సంగీతశాస్త్రాభ్యాసము చేసి యుంటిని.





# సేవా ప్రకరణము

# బనగానపల్లి ప్రవేశము

శ్రీ వీరప్పయాచార్యులు హరిహరపురము నందు తపము చాలించి యాత్రార్థియై బయల్వెడలి మార్గమధ్యము నందుగల వివిధ పుణ్యక్షేత్రంబుల సేవించుచు ప్రజలకు జ్ఞాన బోధ గావించుచు కొలది కాలమునకు కర్నూలు మండలము నందలి బనగానపల్లి చేరెను. ఆతఁడు విశ్రమించుటకు తగిన తావెందును గానక పట్టణమెల్ల దిరిగి దిరిగి తుదకు గరిమ రెడ్డి అచ్చమ్మ యను భక్తురాలి యింటి యరుఁగుపై నిద్రించెను.

అచ్చమాంబ సూర్యోదయాత్పూర్వము యథావిధిగా నిద్రనుండి మేల్కాంచి గృహప్రాంగణ పారిశుద్ధ్య నిమిత్తంబై వచ్చి యరుగుమీద జపనిష్ఠయందున్న వీరప్పయాచార్యులఁ గాంచి విస్మయమంది 'యీతఁడు జూడ పిచ్చివాని పగిది నున్నను ముఖమునందు బ్రహ్మతేజ ముట్టిపడుచున్నద'ని భావించి తన కార్యక్రమానంతరము బాహ్యదృష్టికి వచ్చి యున్న స్వామిని గాంచి యాతని కులగోత్రముల నడిగెను.

అంత వీరప్పయాచార్యులు 'మాతా! నా విషయము గూర్చి యింతదనుక ప్రశ్నించిన వారలెవ్వరును గన్పట్ట లేదు. దయార్ద్రహృదయురాలవై యడిగితివి గాన నా విషయములను జెప్పుట నా విధ్యుక్తధర్మము. నాకొక నివాసము అనునది లేదు. సకల జనపదంబులును నాకే చెందును.



నా కెవ్వరును దిక్కులేరు. నేను ఏకాకినగుటం జేసి దిక్కు లేనివారలగూర్చి యోచించుచు నట్టివారలకు సేవల గావించు చుందును. నేను తిరుగని ప్రదేశము లేదు. ప్రతిచోటను మీ వంటివారలకు సేవలు జేసి కాలము గడుపుచుందును" అని పలుకఁగ నాతనిని పిచ్చివానిగ భావించి "నాయనా! నీ వెవ్వరివైనను నా కవసరము లేదు. నీ కెవ్వరును దిక్కు లేని పక్షంబున నా యింట నుండినచో అన్నవస్త్రంబుల నొసంగుదును. కాని— యిందులకు ప్రతిఫలంబుగా నీవు మా గోవులను సమీపంబున గల పర్వత ప్రాన్తమునకు దోలుకొనిపోయి వానిని మేపుచు తిరిగి తోలుకొని వచ్చుచుండవలయును. ఇందులకు సమ్మతమగుచో మా యింట నుండుము"ని పలికెను. అంత వీరప్పయాచార్యులు సంతోషముతో వారియింట నుండుట కంగీకారమును దెలిపెను.

సిద్ధపురుషులును దైవాంశ సంభూతులును, బ్రహ్మజ్ఞాన సంపన్నులును నగువారు కాలిడుచోట సకలసంపదలు దినదినాభివృద్ధి నందుచుండును. వీరప్పయాచార్యులు అచ్చమాంబ గృహమున కాలిడినదాది యామె పట్టినదెల్ల పసిడిగా జొచ్చెను. ఆమెకు నిత్యమును శుభసూచకంబులగు స్వప్నంబులును శుభశకునంబులును కలుఁగజొచ్చెను. అంతనామె వీరప్పయాచార్యులను గూర్చి యోచించుచు 'నితఁడు నరుగుపై నాశీనుండై యున్నతఱి కులగోత్రములనడుగ నితఁ డొసంగిన సమాధానమునందు రెండు విధంబులగు నర్థంబులు

స్ఫురించుచున్నవి. ఏమిచేయుటకును తోచకున్నది. నేను ప్రతినిత్యము భగవంతుని ప్రార్థించు విధము ననుసరించి యతఁడే నా కష్టమైనట తిరుగుటకై ఇట్టి రూపమున వచ్చి యుండునను సందేహము కలుగుచున్నది." యని తలంచెను.

ప్రతి దినమునందు వీరప్పయాచార్యులు అచ్చమాంబకు చెందిన పశుగణమును బనగానపల్లి సమీపంబునఁగల కొండ చెంతకు తోలుకొనిపోయి వాని నొకచోట నిలిపి యా పశుగణము చుట్టును నొక గీటు గీచి యా సమీపము నందుగల మామిడిచెట్టు చెంతకుపోయి నిలువఁగ నా చెట్టు నేలకు తాకునట్లు వంగుచుండెను. స్వామి తనకు కావలసిన మామిడి పండ్లను కోసికొని భుజియించిన తదనంతరంబ యామామిడి చెట్టు ఎప్పటి విధముగ నిలువబడుచుండెను. గోవులు స్వామి గీచిన గీటుదాటక యందే నెమరువేయుచుండెను. ఆ పశువులకు వలయు నాహారము ఎప్పటికప్పుడు వాని వక్త్రమునందు సృష్టియగుచుండెను.

వీరప్పయాచార్యులట్టి పగిది నిత్యంబును మామిడి పండ్ల నారగించుచు నా సమీపంబునఁగల గుహాయందు జొచ్చి అందాసీనుండై తాళపత్రంబులపై ముండ్ల నుపయోగించుచు కాలజ్ఞానము వ్రాయదొడంగెను. అందు ప్రపంచము యొక్క భవిష్యత్తును లిఖింపదొడంగెను. అచ్చమాంబ వీరప్పయ్యకు నిత్యము నొసంగు అన్నపు మూటను నొక పాతరయందు బడవైచుచుండెను గాని భుజింప



డమ్యెను. నిత్యమును తాను వ్రాయుచున్న కాలజ్ఞానమును అచ్చమాంబ యింటిప్రక్కగల నొక పాతరయందు భద్రపరచుచు నయ్యది యెవ్వరికిని గన్పట్టకుండురీతి నొక రాతిబండను దానిపై మూతగా నుంచుచుండెను. అచ్చమాంబకు చెందిన గోగణము రప్పయాచార్యుల మాహాత్మ్యము వలన దినదినాభివృద్ధిని పొందుచు పుష్టిగనుండెను. తదితరుల పశుకాపరులు తమ పశువుల నెంతశ్రద్ధగ మేపుచుండినను నయ్యవి చియ్యబట్టవయ్యెను.

ఒక దివసంబునందా పట్టణవాసులాదారినిబోవుచు నొకచోట గుంపుగనున్న గోవులను గాంచి యాశ్చర్యపడి వాని చెంతకుపోయి చూచిరి. అవి యన్నియు కదలక నెమరువేయుచుండెను. పశులకాపరి గన్పట్టమిచే వానిని తోలుకొని పోవ యత్నింపసాగిరి. పశువుల మందచుట్టును గీయఁబడి యున్న గీటునుగాంచి యీ వలయరేఖయందేదో మాహాత్మ్య ముండి యుండునని తలంచుచు, దానిని పరిశీలింపనెంచి గీటు దాటి లోనికేగిరి. అంత వారలకు సర్వమును శూన్యంబై ధత్వము ప్రాప్తింప నెఱగంది వెలుపలకు వచ్చిరి. అట్లు వచ్చిన వెంటనే వారి కండ్లు ఎప్పటి యట్లు కనిపించసాగెను. ...ంద యెప్పటియటుల కదలక నెమరువేయుచునే ...ండెను. వారలయందొకఁడు పశువులను పరిశీలనగాజూచి ...వ్యవి యచ్చమాంబకు చెందినవని గురుతించ; ఈ వింత ...యము నామెకు తెలుప నిశ్చయించుకొనిరి. అచ్చమాంబ





యొక్క భక్తితత్త్వమును దానగుణమును నెరింగిన వారలగుటచే జాగుచేయక వెనువెంటనే ఆమె ఇంటికేగి "తల్లీ! దారియందు మీ పశువులను గాంచితిమి. అచట పశులకాపరి లేకపోవుటంజేసి వానిని తమ యింటికి తోలుకొనివచ్చుట శ్రేయంబని యెంచి యెంతయో యత్నించితిమి. వాని చుట్టును నొక గీటు గన్పట్టుచున్నది. గీటుదాటి లోనికేగ మాకు కండ్లు కనుపించవయ్యెను. దానికి వెలిగంది గీటుదాటి వెలికిరాగ, మాకు కండ్లు ఎప్పటియట్లు కనుపించ సాగినవి. తల్లీ! ఈ మాహాత్మ్యము నీవియేఅయియుండునని భావించి, అనాలోచితముగ వానిని తోలుకొనివచ్చుటకు మేము గావించిన విశ్వప్రయత్నములు సఫలీకృతము గానందున మీకు క్షమార్పణ చెప్పుకొను నిమిత్తము మీ యింటికరుదెంచితిమి. దయతో మమ్ము మన్నింప ప్రార్థించుచుంటిమ'ని పలికిరి. వారి పలుకులను వినిన అచ్చమాంబ యాశ్చర్యనిమగ్నయై "బిడ్డలారా! ఇందు మీ దోషమేమియును లేదు. అయ్యది నా మహాత్మ్యమునుగాదు. మా యింట పశులకాపరిగానున్న సిద్ధపురుషుని లీలయైయుండనోపు. మీకు తెలిపిన విషయము నాకెంతయు నాశ్చర్యమును కలిగించుచున్నది. నేని విషయమును స్వయంబుగ పరీక్షింతును కాన మీరు మీమీ నెలవుల కరుగుడ"ని దెలుపుచు వారలకు మామిడి పండ్లనొసంగి పంపించెను. వారు అచ్చమాంబ యందుగల

యతిథి యభ్యాగతుల సేవాప్రియత్వమునకును ధార్మికత్వము నకు నానందించుచు నామెను ప్రస్తుతించుచు వెడలిపోయిరి.

## అచ్చమాంబ దీనాలాపములు

అచ్చమాంబ జాగుచేయక వెను వెంటనే పశువులు మేపబడుచోటికరిగి చూచెను. తన పశువులన్నియు వారు చెప్పినభంగి గీటులోపలనే యుండెను. ఆ గీతను గాంచిన అచ్చమాంబకు రామాయణగాథ యందలి లక్ష్మణుని చర్య స్ఫురణకు వచ్చెను. ఆ వృత్తమును పరీక్షించుట నేరంబగు నని భావించి; యింటికివచ్చి చెప్పిన వారి మాటలు యదార్థం బులని గ్రహించి వీరప్పయ్య ఎచటనుండెనో చూడవలయు నని యా ప్రాన్తమంతయు గాలించి తుదకు అటగల కొండ గుహ చెంతకుబోయి చూడఁగ నా గుహ కాంతితో గన్ప ట్టెను. గుహనుండి వెదజల్లబడుచున్న తేజమున కచ్చెరువంది గుహలోనికి దృష్టి సారించి పరిశీలింప కాలజ్ఞానము వ్రాయు చున్న వీరప్పయాచార్యులు గన్పట్టెను. అంత నామె గుండె ఝల్లుమన వెఱగంది యాతనిని పలుకరించినచో నేప్రమా దము వాటిల్లునోయని భావించి యెప్పటియట్లు ఏమియు నెఱుంగనిదానిభఁగి గృహోన్ముఖురాలయ్యెను.

సాయంకాలసమయంబునకు వీరప్పయాచార్యులు తన కార్యక్రమమును ముగించుకొని ఆలమందతో నింటికి వచ్చెను. అతని రాకకై నిరీక్షించుచుండిన యచ్చమాంబ వీరప్పయాచార్యునకు వినయపూర్వకముగ వందన సహస్రము



లర్పించి "తండ్రీ! నా దోసగులను క్షమియించి నన్ను కాపా డుము. ఇంతదనుక నీవెవ్వరివో తెలిసికొనలేకపోయిన నా యజ్ఞానమునకును, నేను గావించిన యపరాధమునకును కినుక వహింపక క్షమింపుము"ని ప్రార్థింపగ "తల్లీ! నన్ను నీవు ప్రతిమాలందగు నపచారమేమియు చేసియుండలేదు. అనా థుఁడనని తెలిసిన వెను వెంటనే యోంచింపకయే నన్నాదరించి పోషించుచు ననలేని యుపకృతి గావించితివి. నిన్ను క్షమిం చుటకును రక్షించుటకును నేనెంతటివాఁడను. నీవు లక్ష్మి పుత్రివి. నీయొద్ద సేవకుఁడనై జీవించుచున్న నేను నిన్ను రక్షించుట యను మాట లోకధర్మమునకు విరుద్ధము. నీ పలు కులు నా కమితాశ్చర్య ప్రదములైయున్నవి." యని వచించెను.

అంత అచ్చమాంబ దీనవదనముతో "తండ్రీ! నీవు పలికినటుల నేను లక్ష్మిపుత్రినేనై యుండవచ్చును. తరుగని సంపదలను లక్ష్మిదేవి ప్రసాదించిన మాటవాస్తవమే! ఆ తల్లి యనుగ్రహమునకు పాత్రురాలనైన నేను తండ్రి యను గ్రహమును కూడ పొందవలయును. తండ్రి యనుగ్రహము చేసిచో అజ్ఞానము నశించి యాతనియందు లీనమగుట దుస్త గము. నేను నిత్యమును పూజామందిరమున సకలచరాచరము లందును వ్యాప్తి గాంచియున్న శ్రీమన్నారాయణుని నీవె వచ్చి నాకు జ్ఞానభిక్ష పెట్టుమని యర్థించుచుందును. లోక మార్గమునందు సనాతన కాలమునుండియు గురువులే శిష్యు

ంను వెదకికొనుచు వచ్చి వారియందుగల యజ్ఞానాంధకారమును పారద్రోలు చుందురు. అట్టి పగిది నీవును నా యజ్ఞానమును పారంద్రోలు నిమిత్తంబై ఈ రూపంబున వచ్చి యుండువని గ్రహింపనైతిని. అజ్ఞానినైన నన్నిఁకను పరిశోధించుట న్యాయముగాదు. ఈ జనన మరణ చక్రమునందు బంధింపబడి. దీనినుండి తప్పించుకొను విధము నెఱుంగక మాధురాలనై యున్న నాకు జ్ఞానభిక్షను ప్రసాదించి తరింపజేయుము"-- అని యనేక భంగుల వాపోవుచున్న యచ్చమాంబను గాంచి యామె అర్హత నెఱింగిన వాడగుటంజేసి "అమ్మా! నీవు నన్నింతగ ప్రార్థింప నవసరము లేదు. నీ కోరిక ననుసరించి తప్పక జ్ఞానోపదేశమును చేయ సంకల్పించియే యుంటిని ఇయ్యది యనువగు స్థలముగాదు. మనము రేపు యాగంటి క్షేత్రమునకు పోయినచో నచ్చోట నీకు జ్ఞానోపదేశము గావించి నీకుంగల సంశయంబులనెల్ల నివృత్తి గావింతును." అని పలికెను.

## యాగంటి క్షేత్ర దర్శనము

మరుదివసంబున సూర్యోదయాత్పూర్వంబ యచ్చమాంబ యాగంటి క్షేత్రమున కేగుటకై సంసిద్ధురాలై ప్రయాణ సన్నాహముల గావించెను. ఆమె భర్త వెంకటరెడ్డి రెండెడ్ల బండిని కట్టుటకు సంసిద్ధత జూపెను. అంత అచ్చమాంబ వీరప్పయాచార్యులను బండిపై కూర్చుండ నియోగించి తన భర్త బండిని తోలుచుండ వారుముగ్గురును యాగంటి



క్షేత్రమును చేరుకొని యాగంటీశ్వరుని సేవించిరి. తదనంతరము వారు చెంతనేగల జ్ఞానగిరి నధిరోహించి నిర్జన ప్రదేశంబున గూర్చుండిరి.

వేంకటరెడ్డి మిగుల ప్రేమతో తాను రహస్యముగా గొనివచ్చిన రెండు మామిడిపండ్లను స్వామి చేతియందుంచి వానిని భక్షింపగోరెను. స్వామి వానిని స్వీకరించి వానిని జూచుచు నేమియో గొణుగుకొని "బిడ్డలార! నేను చెప్పఁబోవు విషయములు మీకు సుబోధకములు గావలెను గాన ఈ పండ్లను చెరియొకటి భుజింపుడు"-అని పలికి వారిరువురకు వాని నొసంగెను. అంత అచ్చమాంబ "స్వామీ! తమరు ఆరగించకయె మేము వీనిని భుజించుట లోకధర్మముగాదు." అని పలుకుచు స్వామివంక జూచెను. స్వామి చేతియందు సగము తినిన మామిడి పండొకటి గన్పట్టెను. ఆశ్చర్యమానసయైయున్న యచ్చమాంబను గాంచి వెంకటరెడ్డి చిఱునగవుతో "మన మనసులోని భావములు చెప్పనవసరము లేదు. మన యూహలనన్నిటిని సర్వసాక్షియగు భగవంతుఁడెఱుంగును. నీ భావముల నెఱింగిన స్వామి మనకంటె ముందుగ రసాలమును భుజియించుచున్నటుల గన్పట్టుచుండిరి. మనము జ్ఞానార్థులమైయుంటిమి గాన సందేహములను విడచి స్వామి చెప్పినటుల చేయుట శాస్త్రవిహితము"ని పలికెను.

తదనంతరము వారిరువురును మౌనముగ నేరసాలమును భక్షించి పవిత్రసలిలములఁ గ్రోలి తృప్తులైరి. అనంతరము

వీరప్పయాచార్యులు అచ్చమాంబను గాంచి "తల్లీ! నీవు పరమ సాధ్వివి నీవు పూర్వజన్మంబున గావించిన సత్కర్మల ఫలితంబుగ నేను నీకు సేవకుండనైతిని. నీవు పతివ్రతవు గాన నన్ను తెలిసికొనగలిగితివి. ధన్యురాలవైతివి. నీ భక్తి విశేషముల కెంతయు నానందించుచుంటిని. వేంకటరెడ్డి పూర్వజన్మమునందు పరోపకారియై యనేక సత్కార్యములను గావించుటకు సహకరించియుంటివి. బిడ్డలారా! జీవితమునకు ధ్యేయము మోక్షప్రాప్తియైయున్నది. మోక్షము నాశించువారు పంచాక్షరీ మంత్రమును జపియించవలయును. పంచాక్షరియందుగల భేదముల ననుసరించి ఫలితము ప్రాప్తించుచుండును. మోక్షార్థులకు పంచాక్షరీ మహామంత్రములందు తమకు అర్హణమైన మంత్రమును గురుముఖమున పొందవలయును మీ యిరువుర నామధేయములును ననేక జన్మముల నుండి*మూడు వర్ణములతో కూడియుండుటవలన మీరు సుసిద్ధమగు షడాక్షరీ మహామంత్రమును జపియించవలయును 'ఓం నమశ్శివాయ' అను షడాక్షరీ మంత్రజపముచే మీకు తప్పక మోక్షము కలుగును. ఈ మహామంత్రము నందుగల ప్రతి బీజమునందును విశేషవిషయములు ఇమిడియున్నవి.

* వేంకటరెడ్డికి తల్లిదండ్రులు పెట్టినపేరు రాజయ్య, వాడుక పేరు వెంకయ్య (వెంకటరెడ్డి.)



'ఓం' అను శబ్దము నుండియె సకల చరాచరంబులు నుద్భవించినవి. ఈ ఓం కారము నుండియే ఆకాశమును, ఆకాశము నుండి వాయువును, వాయువు నుండి అగ్నియును, అగ్ని నుండి తేజమును, జలము నుండి పృథ్వియును, దాని నుండి ఔషధులును, ఓషధులవలన పంచభూతాత్మకంబగు సకల జలచర భూచర వాయుచరాదులైన ఎనుబది నాలుగు లక్షల రూపభేదంబులుగల ప్రాణులను యుద్భవించినవి. అట్టి ప్రాణికోటియందు మానవజన్మ ముత్కృష్టమైనది. ఈ జన్మమునందే జీవుడు తరించుటకు వలయు యత్నములను గావించవలయును. ఆత్మజ్ఞాన సంపన్నులు తమ సౌశీల్యాదులచే దైవసాన్నిధ్యమును పొందుచుందురు. అట్లు పొందుటకు మీకు గురుణోపాయము షడాక్షరీ మంత్రముతప్ప వేఱొండు మార్గము లేదు.

ఈ షడాక్షరీ మహామంత్రము యొక్క అర్థమును వివరింతును వినుడు. ఓం అనగా బ్రహ్మ విష్ణు మహేశ్వరాత్మకమును ఈ సృష్టికి మూలమునై యుండుట వలన ఓంకార శబ్దము నుండి పుట్టిన యీ ప్రపంచము; న-అనగా ఈ కాలమునందు; మ-అనగా ప్రకాశించుచుండెడు పరబ్రహ్మస్వరూపము కలదు. అట్టి పరబ్రహ్మస్వరూపమే శివం-శివం అనగా శాశ్వతమైనదని గ్రహింపవలయును. అని తెల్పి షడాక్షరీ మహామంత్రము నుపదేశించెను.

తదనంతరము అచ్చమాంబ ఉత్సాహముతో "స్వామీ! తమరు పర్వత బిలమునందు ఆసీనులై వ్రాయుచున్న గ్రంథరహస్యములను గూడ వివరింపగోరుచుంటి" నని యర్థింప వీరప్పయాచార్యులు నగుమోముతో "బిడ్డలార! నేనా గుహాయందు కూర్చుని కాలజ్ఞానమనెడు మహాగ్రంథమును వ్రాయుచుంటిని. అందు వ్రాయబడిన విషయంబులన్నియును దేవరహస్యంబులు. వానిని యజ్ఞానులు బోధపఱచుకొనజాలరు. తొల్లి వ్యాసమహర్షి యనంబడు బాదరాయణుండు భవిష్యత్పురాణమును రచియించి యుండెను. దానిని సమన్వయ పఱచుకొనందగు నాత్మశక్తి పండితులయందు సహితము సన్నగిల్లినది. అల్పజ్ఞానులు సహితము దేవరహస్యంబుల గ్రహించి సన్మార్గవర్తనులు కావలయును. విద్యావిహీనులు సహితము బోధపఱచుకొను విధంబున దేవరహస్యంబుల నన్నిటిని కాలజ్ఞాన గ్రంథరూపమున వ్రాయవలసివచ్చియున్నది. మీకా గ్రంథరహస్యములు చెప్పదలంచితిని గాన శ్రద్ధగ నాలింపుడు.

## కాలజ్ఞానబోధ

శ్లో॥ గజాననం భూత గణాది సేవితం
కపిత్థ ఫలసార భక్షణం ఉమాసుతం
శోక వినాశ కారణం నమామి
శ్రీ విఘ్నేశ్వర పాద పంకజమ్॥



శ్లో॥ కలౌ పాపిని సంప్రాప్తే। ధర్మభ్రష్టో భవిష్యతి।
యాతే త్వబ్ద సహస్రాణాం। పంచకే పాపినోజనాః॥

శ్లో॥ చండాలః ప్రచురం యాంతి। యాంతి బ్రహ్మతీక్ష్ణో బలం।
బుద్ధిభ్రంశో ద్విజాతీనాం। వేదకర్మాది సంక్షయః॥

శ్లో॥ ప్రభవ పార్థివ మధ్యే। బహుప్రళయం నిశ్చయం।
అనంతరే ఆనంద నందన మధ్యే రక్తపాతా।
రణరంగ భూమే భీబత్సే ప్రపంచ స్థితిః॥

శ్లో॥ కలౌ త్వబ్ద సహస్రాణి। యావత్పంచగ తానిచ।
ధర్మోనష్టః కర్మకషో జాతో భూద్వర్ణ సంకరః॥

శ్లో॥ బహూన్యదృష్ట పూర్వాణి శిల్పాని వివిధానిచ।
చతుర్దశాబ్ద దుర్భిక్షం మహామారి సముద్భవం॥

శ్లో॥ అసత్యం పక్షపాతంచ। నిర్మలాత్మంచ వంచకః।
జ్ఞానద్రోహీ శ్రుతిద్రోహీ। యేతే బ్రహ్మంచ పాతకః

శ్లో॥ శాస్త్రిణాం పార్థివానాంచ। శిష్టాచార వినాశనం।
సూర్యాది గ్రహగోళానాం। గతివైషమ్య సంభవంః॥

శ్లో॥ గంగా మహత్వ హానిశ్చ। శూద్రోపనయనాదికం।
కుండగోళక సంతానం। మద్యమాంస పరిగ్రహః।
శివకేశవ నిందాంచ। శ్రద్ధాదీనాం విపర్యయః।

శ్లో॥ ఆచార్య గురుధిక్కారం। పురోహిత వివర్జనం।
పరనిందా పరస్వత్వం। పరదారా పరిగ్రహః॥

శ్లో॥ స్త్రీణాం పునర్వివాహాశ్చ। శూద్రా సన్యాసలక్షణం।
దేవతా మహిమాలోపోః। వేదాధ్యయన లక్షణం॥

శ్లో॥ వర్ధతాం మంత్రతంత్రాణాం । మతవాద దురగ్రహః।
సముద్రయానం విప్రాణాం । కలిదోషాద్భవిష్యతి॥

శ్లో॥ హత పరద్విజాతినాం వేదశాస్త్ర సముద్భవం।
యస్సశైరణ మాత్రేణ సత్యం సత్యం నసంశయం।
అస్మాభి లిఖితమిదం నానాదేశాని లక్షణః॥
రామబ్రహ్మ నిర్గుణాకారం వీరబ్రహ్మర్కరవి।
తేజసం నాదబ్రహ్మమతి ప్రోక్తం శివం సుందరం॥

బిడ్డలారా! కలియుగంబున కలిపురుషుని మాయచే ధర్మమెల్లెడల నశించును. ధర్మదేవత మర్త్యలోకంబున పుణ్యస్థలంబులయందును తపోనిష్ఠాగరిష్ఠుల చెంతను మాత్రమే యుండగలదు. అసత్యము, స్వార్థపరత్వము, పక్షపాతము మొదలగు దుర్గుణములు ప్రజలయందు పెరుగును. "సత్యోత్థితా పితాభూమిః" భూమి నిలుచుటకు సత్యమే ఆధారమను మూల ధర్మమును విస్మరింతురు. జ్ఞానశూన్యులు, శ్రుతిద్రోహులు జన్మింతురు వేదధర్మములు ఉల్లంఘింపబడును. పంచమహా పాతకములు వృద్ధియగును శిష్టాచారము అదృశ్యములగును, సూర్యాది గ్రహంబులు గతులు తప్పును. నూతన గ్రహముల ప్రభావము భూమిపై ప్రసరించును. ప్రజలయందు పరస్పర కలహము లుద్భవించి యొకరినొకరు కొట్టుకొని చత్తురు. నదీమతల్లుల మహాత్మ్యము సన్నగిల్లును. శూద్రులు ఉపనయాదుల గావించుకొని స్మార్తకర్మల చేయించుటకు సిద్ధమగుదురు. శివకేశవులు నిందింపబడుదురు. హేతువాదము



నాస్తికత్వము విజృంభించును. పరదారాపహారణము పాపమను భీతి తొలంగును. స్త్రీలు పునర్వివాహముల గావించుకొందురు స్త్రీ స్వాతంత్ర్యము పేరిట యధర్మాచారములు పెరుగును. శూద్రులు సన్యాసలక్షణములు కలిగియుందురు. శూద్రుల యింటను, అంటరానివారి యింటను మహాఋషు లుద్భవించెదరు. దేవతల మహిమ సన్నగిల్లును. మంత్ర తంత్రములు పట్టుతప్పును. బ్రాహ్మణులు సముద్రయానము గావించి మాంసభక్షణము చేయుదురు. కర్మసిద్ధాంతము నందు విశ్వాసము తఱగి పోవును, వర్ణసంకరము కలుగును మహాభయంకరములగు కఱువులు ప్రాప్తించును. మహా మారులు చెలరేగును. ప్రజలు బలహీనులగుదురు. స్త్రీలు పురుషుల పగిది జలవిహారము గావింతురు. అట్టియెడ వారల నేత్రముల నుండి రక్తము స్రవించును. స్త్రీ పురుషులు వావి వరుసలను పాటించక విహరింతురు. నడురేయి సూర్యుండుదయించును. అప్పుడాకాశము ఎఱ్ఱనగును* ఇంద్రకీలాద్రి పర్వతమున (బెజవాడ కనకదుర్గ గుడి దగ్గఱ) తొమ్మిది మూరల స్త్రీ యుద్భవించి పాపుల తలలను కోయును. తొమ్మిది మూరలుగల ఆజానుబాహువులు వచ్చి శత్రునాశనము గావింతురు. పలనాడు ప్రాంతమున మహాకాళి చెలరేగి

* భవిష్యత్పురాణమునందు చెప్పబడిన ద్వాదశాదిత్యుల యందు రెండవ సూర్యుడు మన భూమికి దగ్గఱగ ప్రత్యక్షమై యుండనోపు.

పల్లెలు పట్టణములు ధ్వంసము చేయును. అనేక విచిత్రములు పుట్టును. రాజాధిరాజులు తమలో తాము కలహంబుల పెంచుకొని రణరంగమునకు రారు. (అనగా తమ స్వస్థానము నుండియే అణ్వస్త్రాదుల ప్రయోగించుటయై యుండును.) ఊరనూర నొక శక్తి వచ్చి నిశీధ సమయములందు మేకపోతువలే అరచును. దానం జేసి కొందరు నశించెదరు. శేషాచలము నుండి ధూమకేతువు పగిది నొక శక్తి వచ్చి మిట్టమధ్యాహ్నము ఆకాశము నుండి దుమికి పాతాళగంగకు స్నానంబునకై వెడలును. అంత మార్గమధ్యమునందనేకులు హడలి హతులగుదురు. అపుడు ఉత్తరమురిమి దక్షిణము మెరసి ఎండ వెన్నెలతో సమంబగును. బెంగుళూరునందు బహువింతయగు చోద్యము కలుగును. ఆ చోద్యమునకు ముందు శుద్ధవిదియ యందురుములతో పిడుగులు పడును. వాటినుండి నాలుగు నిలువుల ఆజానుబాహువులు వచ్చెదరు. వారి యడుగులు మన యడుగులతో నేడడుగులుండును. (నాలుగవ ప్రపంచ మహాయుద్ధకాలమున అమెరికా వారిచే ప్రయోగింపబడు బాంబులు పిడుగులును, వానిద్వారా పంపబడు మర మనుష్యులు ఆజానుబాహులును నై యుందురు.) అపుడు మానవుల కలు ఎవరి ప్రాణమును వారు చేతబట్టుకొని ఉత్తర ముఖముగా పోవుదురు. (ఢిల్లీకి పోవుటయై యుండవచ్చును.) ఇట్టి వింతలన్నియు నేను మరల వీరభోగ వసంతరాయలుగా నవతరించువరకును జరుగ గలవు. నా భక్తులైనవారిని రక్షించు



చుందును. నాయందు భక్తివిశ్వాసము ఉంచినవారికిని కాలజ్ఞానమును భక్తితో పూజించుచు పఠించువారికిని ఆపదలు కలుగజాలవు. కాలజ్ఞానమును పఠించువారలకు ఈప్సితార్థసిద్ధియగును. ఇవి యన్నియు పరమరహస్యములు. నీవు భక్తురాలవగుటం జేసి యీ రహస్యముల వివరించియుంటిని''- అని పలుకగా అచ్చమాంబయును వేంకటరెడ్డియును మిగుల సంతోషించిరి. వేంకటరెడ్డి యింటికి తిరిగి పోవుటకు సంకల్పించెను. స్వామి యాతని సంకల్పమును గ్రహించి బనగానపల్లి చేరుటకై సంసిద్ధుడయ్యెను. వారు ముగ్గురును మహాన [illegible] జ్ఞానగిరి నుండి దిగువకు విచ్చేసి తాము వచ్చిన బండిపై తిరుగుప్రయాణము గావించి గృహమునకు చేరుకొనిరి.

## ముచ్చట్లకొండ

ఉపదేశమును పొందిన వెంకటరెడ్డియును, అచ్చమాంబయును నియమనిష్ఠలతో జపతపములు గావింపదొడంగిరి. సంధ్యవేళలయందు వారు స్వామితో పట్టణపుతుదనుగల మెట్టకుపోయి కూర్చొని తమకు గలుగు సందేహములను దెల్పి నివృత్తిచేసికొనుచుండిరి. స్వామికి తెలియని విషయములు లేవు. అతనికి సకలశాస్త్రంబులును కరతలామలకంబులు. వారి ప్రశ్నములన్నిటికిని తగురీతి సుబోధకమగునటుల తెలుపుచుండెను. వీరప్పయాచార్యుల మాహాత్మ్యమును

గుఱించిన కొందఱు జిజ్ఞాసులు సహిత మచ్చటికేగి వారి బోధనలను విని యానందించుచుండిరి. అట్టి పగిది యచ్చట వేదాంతవిషయంబులను ముచ్చటించుకొను చుండుటవలన యా కొండకు ముచ్చట్లకొండయను వ్యవహారిక నామమేర్పడి స్థిరపడినది.

## మఠనిర్మాణము

వేంకటరెడ్డి మితభాషి. ఆతఁడెన్నడును స్వామిని నాకీ సందేహము కలిగినది యని యడుగలేదు. తనకు కలిగిన సందేహమును మనస్సునందే భావించఁగా స్వామి గ్రహించి యాతని సందేహమును తానే వివరించి సందేహనివృత్తి గావించుచుండెను. నిత్యమును స్వామి ముచ్చట్లకొండ కేగుచున్నను నిత్యానుష్ఠానమునకు భంగము వాటిల్లకుండు పగిది నొక మఠము వారి యింటనే కట్టించవలయునని వేంకటరెడ్డి సంకల్పించి యచ్చమాంబ తలంపు నెఱుంగగోరి యామెతో తన సంకల్పమును రహస్యముగా దెల్పెను. అచ్చమాంబ యానందమునకు మేర లేదు. తానెన్నడును స్వామి యనుష్ఠానమును గూర్చి యోచించియుండలేదు. తన భర్తయే తనకంటె సంస్కారవంతుఁడై ముందుచూపు కలిగియుండెనని యెఱింగి వల్లెయని పలికినది. వీరప్పయాచార్యుల నిమిత్తము ఒక ఏకాంత మఠమును వారు నిర్మించిరి. ఆ మఠమునందు వేదాంతచర్చలును తపోనిష్ఠలును యథావిధిగా సాగుచుండెను.



## అంధత్వహరణము

వీరప్పయాచార్యులు మఠమునువీడి యెచ్చటకును బోవడయ్యెను. అందే అహర్నిశలు జపతపములతో కాలము గడపుచుండెను. అట్టితరి అచ్చమాంబ యేకైక పుత్రుఁడనారోగ్యమునకు గురియయ్యెను. అచ్చమాంబయును వేంకటరెడ్డియును బాలున కనేక సేవలను గావించిరి. బాలుఁడారోగ్యవంతుడైనను వ్యాధికారణంబున అంధత్వము ప్రాప్తించెను.

తమ బిడ్డ గ్రుడ్డివాడైనందులకు ఆ దంపతులెంతయో దుఃఖించిరి. తమ బాలుఁడెల్ల వేళల బ్రహ్మానందముగా నుండ గోరి బ్రహ్మానందరెడ్డియను నామకరణము చేసియుండినను ఆ బ్రహ్మానందము బాలునకు దూరమగుటచే నేమిచేయుటకును దిక్కుతోచక తుదకు మఠమునందున్న స్వామికి సేవలు చేయు సమయమునందు "స్వామీ! మా దురదృష్టవశంబున మా పుత్రుఁడనారోగ్యమునకు గుఱియై నేడు తిరిగి యారోగ్యవంతుఁడైనను దృష్టిలోపము కలగినది. అతనికి కన్నులు కనిపించుటలేదు. మా తనయునకు దృష్టిని ప్రసాదింపుఁడని" ప్రార్థించెను.

అంత వీరప్పయాచార్యులామెకు కలిగిన కష్టమునకు కారణమారసి పూర్వజన్మ కర్మములను గుఱించి చెప్ప దొడంగెను.

# పూర్వజన్మ కర్మ ఫలితములు

శ్లో॥ రాజరోగీ భవేద్యస్తు దేవపూజన వర్జితః ॥

ఎవడు పూర్వజన్మమునందు నాస్తికుఁడై చరించునో వాఁడీ జన్మమునందు క్షయవ్యాధిచే పీడింపబడును.

శ్లో॥ కన్యాపత్యం భవేత్తస్య । వేదనిందా కృతాపురా ।
కన్యాఘాతీ పక్షపాతీ । తస్యభార్యా నజీవతి ॥

పూర్వజన్మమునందు వేదనింద చేసిన వానికి యీ జన్మమునందు కేవలము పుత్త్రికా సంతానమే కలుగును. పూర్వజన్మమునందు పసిపాపలను చంపినను పక్షపాతముగా ప్రవర్తించినను ఈ జన్మమున నట్టివాఁడు భార్యావియోగము ననుభవించును.

శ్లో॥ భ్రాతృహాయః పురాదేవి సజ్వరేణ ప్రపీడితః ।
ఘంటావాదిత్ర హారీచ కర్మరోగీ నరోభవేత్ ॥

పూర్వజన్మమునందు సోదరుల కపకృతి గావించినవాఁడు జ్వరపీడితుఁడగును. ఘంటా మృదంగాదులను అపహరించిన వాఁడు హస్తరోగమును పొందును.

శ్లో॥ భగినీ గమనం కృతంయైః పూర్వజన్మని ।
వేనపాపే నభో సజ్వరేణ ప్రపీడితః ॥

మ్లేచ్ఛులు తోబుట్టువులను పెండ్లిచేసికొందురు. తోబుట్టువుతో భోగించిన పాపము వలనను ఈ జన్మమునందు జ్వర పీడితులగుదురు.



శ్లో॥ మిత్రద్రోహీ బాలఘాతీ పశుఘాతీ తథైవచ ।
తత్ఫలేన అంతేవాసీ మృతవత్సశ్చరోగవాన్ ॥

పూర్వజన్మమునందు మిత్రద్రోహము శిశుహత్య పశుహత్య చేసిన వారికి సంతానము కలిగి నశించును. లేక రోగవంతులగుచుందురు.

శ్లో॥ కన్యాఘాతీ గర్భపాతీ ధనపుస్తకహారకః ।
జన్మాంధో జాయతే వత్సా నాత్రకార్య విచారణా ॥

పూర్వజన్మము నందు కన్యల జంపినవారును గర్భపాతము చేసికొనినవారును, ధనమును పుస్తకములను అపహరించినవారును ఈ జన్మమున తప్పక పుట్టు గ్రుడ్డివారగుదురు.

శ్లో॥ వస్త్రహారీ భూమిహారీ పరనిద్రాపహారకః ।
తేస పాపే నభో వత్సా దరిద్రో జాయతేనరః ॥

పూర్వజన్మము నందు వస్త్రములను భూమిని దొంగిలించినవారును, ఇతరులకు నిద్రాభంగము కలుగ జేసిన వారును ఈ జన్మము నందు దారిద్ర్యము ననుభవించెదరు.

శ్లో॥ గోత్రదారాపహారీచ దీర్ఘరోగీ భవేన్నరః ।
మహిషీ పుత్త్రిఘాతీచ కంపరోగీ ప్రజాయతే ॥

పూర్వజన్మము నందు తన గోత్రమువారి స్త్రీలను అపహరించినవాఁడు దీర్ఘరోగి యగును. బఱ్ఱెలను శిశువులను బాధించినవాఁడు కంపరోగమును పొందును.

శ్లో॥ నిర్బీజం వృషభం యావై ప్రకరోతి నరాధమః ।
షండ స్సంజాయతే వత్సా । మూత్ర కృచ్ఛ్రి భవేత్తతః ॥

పూర్వజన్మము నందు వృషభముల యండముల నలుగగొట్టినవాడు ఈ జన్మము నందు నపుంసకుడగుటయే గాక మూత్రకృచ్ఛ్రి రోగము గలవాడగును.

శ్లో॥ స్వర్ణ రౌప్యాప హారీచ నరోభవతి పుత్త్రిహా ।
దాసదాసీ హారో యస్తునరో భవతి కర్ణరుక్ ॥

పూర్వజన్మము నందు వెండి బంగారముల నపహరించినవాడు ఈ జన్మము నందు పుత్రచింతను పొందును. దాసదాసీజనముల బాధించుచో కర్ణరోగము ప్రాప్తించును.

శ్లో॥ పుష్పగంధాప హారీచ ముఖేతస్త ప్రగంధతా ।
ఘృతహారీ భవేత్కుష్ఠీ తస్మాచ్ఛిష్టః క్రిమిర్భవేత్ ॥

పూర్వజన్మము నందు పుష్పగంధాదులను దొంగిలించిన వానికి నోటియందు దుర్వాసన కలుగును నేతిని దొంగిలించుట వలన కుష్ఠురోగియు భ్రష్టుడును పురుగు జన్మమును పొందగలడు.

శ్లో॥ వృక్షగంధాపహారీచ కాక స్సంజాయతే నరః ।
వాపీ కూపాపహారీచ దద్రురోగీ భవేన్నరః ॥

పూర్వజన్మము నందు చెట్లను సుగంధ ద్రవ్యాదులను అపహరించినవాడు కాకియై పుట్టును. వాపీకూపములను భంగము గావించినవాడు దద్రురోగ పీడితుడగును.

శ్లో॥ కన్యకా గమనం యస్తు కరోతి హరతః పురా ।
తేన పాపే నభో వత్సా రోగవాన్ ధనవర్జితః ॥



బిడ్డా! పూర్వజన్మము నందు కన్యలతో భోగించిన నేరము వలన యీ జన్మము నందు రోగపీడితుడును ధనహీనుడును నగును.

శ్లో॥ అగమ్యాగమనం యస్తు వీరయోషాగమం తథా ।
కరోతి యోఽథ మస్తస్య శరీరం జ్వరపీడితమ్ ॥

భోగింపదగని వారను సంభోగించినవారును వీరపత్నుల పొందినవాడును ఈ జన్మము నందు జ్వరపీడితుడగును.

శ్లో॥ మద్యపీ మాంసభోగీచ మత్స్యభోగీచ తద్దైవచ ।
తేన పాప ప్రభావేన చర్మకారోహి జాయతే ॥

పూర్వజన్మము నందు మద్యపానము గావించినవారును, మత్స్యమాంస భక్షకులును ఈ జన్మము నందు చర్మకారకవృత్తిచేసి జీవించవలసి వచ్చును.

శ్లో॥ మయూర కుక్కుటానాంచ కచ్ఛపానాంచ బాధకః ।
వాతరోగీచ ఖంజశ్చ జన్మ జన్మ నపుంసకః ॥

పూర్వజన్మము నందు నెమళ్ళను కోళ్ళను, తాబేళ్ళను హింసించిన ప్రాణి ప్రతి జన్మము నందును వాతరోగియై పుట్టును. లేక కుంటివాడగును. లేక నపుంసకుడగుచుండును.

శ్లో॥ దేహయాత్రాపహారీచ కఫరోగీ భవేన్నరః ॥

దేహయాత్రాభంగము కలుగజేసినవాడు కఫరోగి యగును.

శ్లో॥ సారంగ గీత బంధీచ వనే దావాగ్నిదాహకః ।
అక్షిరోగీ నాసికాయాం వ్రణీ క్రిమి సమాకులః ॥

పక్షుల శబ్దార్థము బంధించిన వానికిని వనమునందు కార్చిచ్చు రగుల్కొలిపినవానికిని నేత్రరోగమును ముక్కులో వ్రణమును కలిగి పురుగులతో కూడియుండును.

నీ పుత్రుండు పూర్వజన్మమునందొక పక్షికి నేత్ర భంగము కావించియుండిన నేరమునకా శిక్ష విధింపబడి యున్నది.

గుడాపహారీ జ్వరీ సదా - బెల్లమును దొంగిలించిన వాడును జ్వరపీడితుడు కాకతప్పదు. రేపు నేను జపనిష్ఠ ముగించు సమయమునకు నీ కుమారుని తీసికొనిరమ్ము''-అని పలికెను. పూర్వజన్మ కృతం పాపం వ్యాధిరూపేణ పీడితే యను సూక్తి యదార్థమగుటంజేసి యా బాలునకట్టి భంగి యంధత్వము ప్రాప్తించినది. అచ్చమాంబ గురుని యాజ్ఞానుసారము తన పుత్రునిగొని మరుదినంబున స్వామిని దర్శించెను. అంత వీరప్పయాచార్యులు తన హస్తంబులచే బ్రహ్మానంద రెడ్డి నేత్రద్వయమును స్పృశించుచు ''బిడ్డా! నీ కండ్లు కొంత తడవు మూసికొని తదనంతరము తెరచి చూడుము''ని చెప్పెను

ఆ బాలుండా విధంబుగ కొంత తడవు కన్నుల మూసికొని యుండి స్వామి యాజ్ఞను పొంది కండ్లు తెరువగా వాని నేత్రములు ఎప్పటి భంగి గన్పట్ట జొచ్చెను. అంత నా బాలుండానందడోలికలయందూగుచు స్వామికి వందనము లాచరించి ''తమరు మహానుభావులు, నాకు తిరిగి దృష్టిని ప్రసాదించి




యుండిరి మిమ్ములను ఎట్లు స్తుతించవలయునో నే నెరుంగను. నాకిట్లు నేత్రభంగము కలుగుటకు కారణము తెలుపకోరుచుంటిన''ని ప్రార్థించెను.

అంత వీరప్పయాచార్యులా బాలుని గాంచి ''నాయనా! నీవు పూర్వజన్మంబున నొక పక్షి నేత్రములను పోగొట్టియుంటివి గాన యీ జన్మము నందు నేత్రభంగము కలిగినది. ఆ జన్మమునందే నీవనేక సత్కార్యముల గావించియుండుటంజేసి తత్ఫలితంబుగ నీకు మరల దృష్టి ప్రాప్తించినద''ని పలికెను. అంత అచ్చమాంబ సంతోషముతో స్వామికడ సెలవుగొని తన పుత్రునితో నింటికేగెను.

## చింతచెట్టు మహాత్మ్యము

వీరప్పయాచారి పశువుల కాపరియై యుండిన కాలమునందు రచియించిన కాలజ్ఞాన గ్రంథమును అచ్చమాంబ యింట సమీపమునంగల నొక పాతరయందు భద్రపఱచెను. ఆ పాతరపై నొక చింత చెట్టు యుద్భవించెను. ఆ చింత చెట్టు నేఁటికిని యచ్చట గన్పట్టుచున్నయది. సుమారు మూడువందల సంవత్సరముల నుండియు నా చెట్టు చెక్కు చెదరకయే యున్నది. అయ్యది సుమారు పదునారు మీటరుల ఎత్తు కలిగి రెండు శాఖలుగ చీలియున్నయది చెట్టు మొదలు సుమారొక మీటరు లావు (కైవారము) కలిగియుండును. దాని కాయల లోపల కాటుక దేరిన పగిది యుండుట జేసి యెవ్వరును వానిని తినుటలేదు. జగతియందే విపరీతములైనను



చింత చెట్టు



ప్రాప్తించుటకు ముందు ఆ చెట్టుయొక్క శాఖాద్వయ మధ్య భాగమునుండి రక్తమువలెనుండు నొక విధంబగు ద్రవము స్రవించ నారంభించును. చెట్టుయొక్క పూతయొక్క దినంబుననే రాలిపోవును. ఇట్టి దృష్టాంతరము లనేకములు నేటికిని యచ్చోట గన్పట్టు చుండుటంజేసి యావృక్షరాజమునకు ధూపదీప నైవేద్యములు జరిపించబడుచున్న యవి.

## అన్నాజయ్య ఆగమనము

వీరప్పయాచార్యులు బనగాన పల్లెయందు తనకై నిర్మించఁబడిన మఠమునందు కాలమును గడపుచు తన్ను దర్శింపవచ్చు భక్తగణంబులకెల్ల జ్ఞానోపదేశము గావించుచు అన్నాజయ్య రాకకై నిరీక్షించు చుండెను. ఇట్లుండ నొక దివసంబున బ్రహ్మశాసంభూతుండగు అన్నాజయ్య సకలపుణ్య క్షేత్రంబుల సేవింపుచు మార్గమధ్యంబునఁగల బనగానపల్లి చేరుకొని కర్ణాకర్ణిగ వీరప్పయాచార్యుల లీలలను విని యచ్చమాంబ యింటి కేతెంచెను. మఠమునందు కాలజ్ఞానము వ్రాయుచున్న సిద్ధపురుషుని చెంతకేగి యాతని తేజోవిలాసములకు నచ్చెరువంది సాష్టాంగవందన ప్రణామము లాచరించెను

అంత వీరప్పయాచార్యులు అన్నాజయ్యను ఆశీర్వదించి యాతని వివరంబుల నడిగెను. అంతనాతఁడు "స్వామీ! నేను జన్మముచేత బ్రాహ్మణుండను. మాతాపితలు నాకు

"అన్నాజయ్య" యను నామకరణము గావించి యుండిరి. నేను సంసార సుఖంబులకు విముఖుండనై బ్రహ్మజ్ఞానము నార్జింప సమకట్టి విశ్వప్రయత్నముల గావించుచుండుట జేసి జనులు నన్ను బ్రహ్మానందుఁడని వ్యవహరింప దొడంగిరి.

అంతవంత ఇమేదేహాః॥ (గీత 2-18)

—అని చెప్పబడి యుండుటవలన ఈ దేహముల నిత్యములనియు బుద్బుదప్రాయంబులని గ్రహించి యహర్నిశలును ముకుంద పాదారవిందముల సేవించుచు సన్యాసినై దేశాటనము చేయుచుంటిని.

శ్రద్ధావాన్ లభతే జ్ఞానం॥ (గీత 4-39)

—అని చెప్పబడి యుండుటవలన శ్రద్ధకలవానికి జ్ఞానము లభించునని విశ్వాసముతో ననేక పుణ్యపురుషుల దర్శించుచు వచ్చుచుంటిని. స్వామీ! నాయందు కృపజూపి యీ జనన మరణ ప్రవాహమునుండి విముక్తిని పొందు మార్గము జూపుడు. నా పూర్వజన్మ సుకృత విశేషంబున తమ దర్శన భాగ్యము ప్రాప్తించి ధన్యుడనైతినని విశ్వసించుచుంటిని. తాము వ్రాయుచున్న దివ్యగ్రంథముయొక్క వివరంబుల సహితము నెఱుంగ కుతూహల పడుచుంటిని. బ్రహ్మవిష్ణు మహేశ్వర రూపుఁడవగు గురుదేవా! నన్నుద్ధరింపుమ"ని ప్రార్థించెను.

అంత వీరప్పయాచార్యులు తన దివ్యదృష్టిచే నాతఁడు బ్రహ్మాంశా సంభూతుఁడని గుర్తించి ముదమంది—



"వత్సా! నేను వ్రాయుచున్న గ్రంథరాజము కాలజ్ఞానమని గ్రహింపుము. ఇందు ప్రపంచముయొక్క రీతులను వివరించుచుంటిని. ఇందలి రహస్యంబులు తెలిసికొనుటకు నీవు అర్హుఁడవని నేనెఱుంగుదును. కాలజ్ఞాన రహస్యముల నెఱుంగ గోరితివి గాన వానిని వివరించెదను. శ్రద్ధగా నాలింపుము"- అని కాలజ్ఞాన రహస్యంబుల వివరింప దొడంగెను.

## కాలజ్ఞాన రహస్యము

"ముందు నేను బ్రహ్మలోకమునందు దెబ్బదిరెండు బ్రహ్మకల్పములు రాజ్యపాలనము గావించి యుంటిని. అందుండి రజితాద్రికిం బోయి యేబది మూఁడు బ్రహ్మకల్పము లుంటిని. అందుండి వైకుంఠమునకుం బోయి మూఁడు వేల యోజనముల పొడవున కూర్మసింహాసనంబు గావించి యచ్చట ముప్పది మూఁడు బ్రహ్మకల్పములు రాజ్యపాలనము చేసి వైకుంఠములో తిరుగ మాధవస్వామి సేవ ఇన్నాట తొంబది ఏడు బ్రహ్మకల్పంబులు చేయఁగా మాధవస్వామి చతుర్విధ ముక్తుల నిచ్చెను. ఆ మీఁదట వైకుంఠములో పది వర్షము లుండి బనగాని పల్లెకు ఆదికాలమునందు భూప్రదక్షిణంబు నూటయేబది మారులు గావించి, సిద్ధాంత శిరోమణియైన ఆనందాశ్రమములందు సకలవిద్యల నభ్యసించి నూటముప్పది యేండ్లు "సోఽహం, సోఽహం' అను యోగశాస్త్రమునందు పందొమ్మిది వేల గ్రంథముల నభ్యసించి, కాలమృత్యువు

కడజేసి ఆ యోగంబుచే దివ్యశరీరినై మూఁడు వేల మున్నూట ముప్పది మూడు బ్రహ్మకల్పములుంటిని. అది మొదలవతార మూర్తినై ప్రథమావతారంబున ఆనందాశ్రమమునందు శిష్యుండనై తొమ్మన్నూట తొంబదికోట్ల యేడు వేల ఆర్నూట అరువదియారు బ్రహ్మకల్పము లుంటిని. రెండవ యవతారంబున ఆనందాశ్రమమునందు శిష్యుండనై అయిదు బ్రహ్మకల్పము లుంటిని. తిరుగ మూఁడవ యవతారము నెత్తి యానందాశ్రమమునందు అంతేవాసినై పదునెనిమిది యేండ్లుంటిని. నాలుగవ యవతారము నెత్తి ఆనందాశ్రమమునందు శిష్యుండనై వెయ్యినూట డెబ్బది బ్రహ్మకల్పములుంటిని. ఆ మీదట నైదవ యవతారమును ధరించి యానందాశ్రమమునందు శిష్యుండనైనాలుగు ఖర్వముల మున్నూట యేబది బ్రహ్మకల్పము లుంటిని. ఆరవ యవతారము నెత్తి తిరుగ ఆనందాశ్రమమునందు శిష్యుండనై డెబ్బదియేడుకోట్ల ఇన్నూటముప్పదియేడు బ్రహ్మకల్పములుంటిని. అటు తరువాత వేడవ యవతారమును దాల్చి యానందాశ్రమంబునందు శిష్యుండనై ఆర్నూట ముప్పదియైదు బ్రహ్మకల్పము లుంటిని. పునః—ఎనిమిదవ యవతారము నెత్తి యానందాశ్రమమునందు శిష్యుండనై రెండులక్షల యిరువది వేల అరువది బ్రహ్మకల్పము లుంటిని. తొమ్మిదవ యవతారంబునను ఆనందాశ్రమమునందు శిష్యుండనై యక్షేంద్రునకు కుమారుండనై డెబ్బది మూడుకోట్ల ముప్పదియారు లక్షల ముప్పది



వేల మున్నూట అరువది బ్రహ్మకల్పములుంటిని. ఆ మీద పదియవ యవతారమును దాల్చి ఆనందాశ్రమమునందు శిష్యుండనై డెబ్బదిమూడుకోట్ల ముప్పదియారు లక్షలును; కనిగిరి నివాసుండనై యేడులక్షల ఆరున్నూట అరువదియైదు బ్రహ్మకల్పములుంటిని. తిరుగ పదునొకండవ యవతారినై ఆనందాశ్రమమునందు శిష్యుండనై ఇరువదియైదేండ్లు తపము గావించిన తదనంతరం మనుష్యావతారినై వికారినామ సంవత్సర ఆషాఢశుద్ధ త్రయోదశీ దివసంబున మనుష్యావతారమును విడచి; అంత ఆది ఆరభ్యం యేండ్లు ముప్పదిరెండగు వెనుక తిరుగ శ్రీ వీరభోగ వసంతరాయులనకు సింహాసనము [illegible] నిర్ణయింపబడును కనుక నందిమండల క్షేత్రమునందు పరబ్రహ్మవంశమునం దుద్భవించి ప్రఖ్యాతి చెందుగాను. దానంజేసి రాయపట్టణపు వివరము విశదపరచెదను.

శాలివాహన శక వర్షంబులు వెయ్యి ఇన్నూట [illegible] యెనిమిదియగు ధాత నామ సంవత్సర వైశాఖ శుద్ధ [illegible] తిధిని పుష్యమీ నక్షత్రయుక్త సింహలగ్నమునందు ([illegible]. శ. 1336) విద్యానగర రాజ్య నిర్మాణమునకు శంకుస్థాపనము జరిగియుండెను (శా.శ. 1258) హరిహరరాయలు [illegible] నెనిమిదేండ్లు పరిపాలించెను స్వభాను సంవత్సర [illegible] మాసమునందు విజయనగర నిర్మాణము పూర్తియయ్యెను. అచ్చట హరిహరరాయలును బుక్కరాయలును, [illegible]ను చేరియొక సప్తవర్షంబుల వంతున పదునాలుగు

వత్సరంబులు పాలించిరి. బుక్కరాయుల పరిపాలనా కాలము ఇరువదితొమ్మిది వత్సరముల యెనిమిది నెలలు. రెండవ హరిహర రాయలు ఇరువది రెండు వత్సరంబులును; విజయ బుక్కరాయలు పదునేడు వత్సరములును; పల్లైబుక్కరాయలు పదునారేండ్లును; గండదేవరాయలు ఇరువదియొక సంవత్సరంబును; రాజశేఖర రాయలారేండ్లును; విజయ బుక్కరాయలు పది నెలలును; ప్రౌఢ దేవరాయలు ఇరువదియొక సంవత్సరంబులును; విరూపాక్ష రాయలు నాలుగు వత్సరంబులును; మల్లిఖార్జునరాయలు పది సంవత్సరంబులును; రామచంద్రరాయలొక వత్సరంబును; రెండవ హరిహర రాయలు పండ్రెండు సంవత్సరంబులును; మొత్తము పదముగ్గురు ప్రభువులును నూటయేబదియైదు యేండ్లు పాలించిరి.

తదనంతరము సాళువవంశము వారు పాలింపదొడంగిరి. సాళువ నరసింగరాయలు అయిదు వత్సరములు పాలించెను. అతని కుమారుని ముందుంచుకొని నరసరాయలు పదమూడు వత్సరములు పాలించెను. నరసనాయకుని తరువాత నాతని నందనుడు వీరనరసింహరాయలు (క్రీ. శ. 1505) సింహాసన మధిష్ఠించి యిరువదియొక్క సంవత్సరములు పాలించెను. (శ్రీ కృష్ణ దేవరాయల గురించి చెప్పబడలేదు.) శోభకృతు నామసంవత్సర జ్యేష్ఠమాస మారభ్య సదాశివరాయలును ముందుంచుకొని రామరాయలు (అళియ రామరాయలు) ఇరువది రెండు సంవత్సరములు పాలించెను. రామరాజుతో



(క్రీ.శ. 1565) విజయనగర సామ్రాజ్య మంతరించెను. కనుక అవాంతర మేడు వత్సరములు. అటు తరువాత ప్రమోదూత నామ సంవత్సరమున పెనుగొండకు పోయి పట్టముగట్టుకొని పది నెలలు పాలించెను. అతని కుమారుడు శ్రీరంగరాయలు ఆంగీరసనామ సంవత్సర ఆషాఢశుద్ధ పంచమి నుండి పదునాలుగేండ్లు పాలించెను. వేంకటపతి రాయలు పార్థివనామ సంవత్సర మాఘమాసమునుండి యిరువది ఎనిమిది సంవత్సరముల ఎనిమిది మాసముల పదునేను దినంబులు పాలించెను. తదనంతరము సోమవంశము వారికి పట్నములు లేవు. కనుక పట్నాలు కట్టుకొనకయే చిక్కరాయలు నాలుగు నెలలు పాలించెను. రామదేవ రాయలు పదునేను వత్సరములు పాలించెను. తదనంతరం సోమవంశం వారికి పట్టణములు లేవు. కనుక అవాంతరం యేండ్లుగడచిన వెనుక బహుధాన్య నామ సంవత్సరమునకును నందననామ సంవత్సరమునకును మధ్యకాలమునందుకలుగు ఉత్పాతముల చెప్పుచుంటిమి(పర్వతాన మల్లిఖార్జుని) శ్రీశైల మల్లిఖార్జుని దేవాలయమునందు పొగమంటలు ద్భవించును. దేవాలయముల యందలి మూర్తి వంతాలు వచ్చి యూరూర నాట్యమాడును. దోషకారులకు చింతలు కలుగును. శ్రీశైల మల్లిఖార్జునుడు సాక్షాత్కరించి ప్రజలతో మాటలాడి పోవును. వీరవసంతరాయలు రాగలడు. అంపవర్షము కురియును. కంచికామాక్షి యుగ్రత వలన దక్షిణదేశమునందలి దొరలును శిశువులును ప్రజలును నాశన మగుదురు.

దేశ దేశములకు దేవతాపంపుల వివరము :- కర్ణాటక దేశమునకు కాళి పంపబడును. తురకారణ్య దేశమునకు (తెలంగాణాయై యుండును.) దుర్గ పంపబడును. అరవ దేశమునకు అర్క సోముడు పంపబడును. మొరస రాజ్యము (?) నకు భద్రకాళి పంపబడును. సందుల గొందుల దేశాలకు భైరవుని పంపబడును. ఆమీదట అష్టదిక్కులయందు బాలలు మొదలుగాగల వారికి నల్ల గాలి బోసి (హైడ్రోజన్ బాంబు వల్ల కలుగు గాలియై యుండును) నడినెత్తి వ్రక్కలై గండమాలపుండ్లు ఊచపుండ్లు అబ్బలు బొబ్బలు ఆసనమున పుండ్లు పుట్టి మరణింతురు. చిత్రవిచిత్ర వ్యాధులతో ఉట్టిపడునటుల ప్రజలు కూర్చుండిన చోటునందే మరణింతురు. ఆకాశమునందు నాలుగు చుక్కలుద్భవించును. అప్పుడో తమకు ప్రాణములు లేవని వ్యథ చెంది కొందరు మరణించెదరు. తదనంతరము ఆకాశమునందు ధ్వని కలుగును. ఆ ధ్వని నాకర్ణించి కొందఱుసువుల బాయుదురు. పశువులు మేకలు గొఱ్ఱెలు ఆకాశమును జూచి అహాయని యరచును భో, భో, భో యని భూదేవి పలుకును (భూకంపములు కలుగుటయై యుండును) అందువలన కొందఱు మడిసెదరు. జలములో నున్న జంతువులు తాము మరణించుచుంటిమని పలుకుచు వచ్చును. భూమిపైగల దుష్టులెల్లయును అంతరించెదరు. (పర్వతమునకు) శ్రీశైల పర్వతమునకొక మొసలి వచ్చి ఎనిమిది దినములుండి భ్రమరాంబ గుడియందు మేకవలె



నఱచి మాయమగును. శ్రీశైల శిఖరమునందు నిప్పులు రాలును. తేజమే తేజమే అను వాక్యములు పుట్టును. (ఆ కాంతిని గూర్చి ప్రజలు చెప్పుకొనగలరని భావము) ఊరూర ప్రజలు రచ్చకొట్టాల యొద్ద మొత్తుకొందురు. శక్తి బెబ్బులివలె యరచును. బసవేశ్వరుని కంటినుండియు మహాదేవుని కంటినుండియు నీరు కారును. బసవేశ్వరుడు కటకటా! యని అంకెవేయును. ధణాంధణాం యని కాలు దువ్వును. సూర్యమండలమున వాక్కు వాక్కు యను శబ్దముద్భవించును. ఆకాశమున ధర్మదేవత వా చెరచును. మహాదేవుని కన్నుల నిప్పులు రాలును. జడలు ఎగసి ఎగసి ఆడును. త్రిశూల ఢమరుకాదులు కదలును. పర్వతము మీదను ఉట్లకంభము మీదను ప్రతిమమాటలాడును భ్రమరాంబ ముందుగల బసవేశ్వరుడు తోక విదళించుకొనుటయే గుఱుతగును. గుగ్గిళ్ళరాయడు వేలూరి ఏనుగుచే చంపబడును. తిరుపతి వేంకటేశ్వరుని దేవాలయమునందు మ్లేచ్ఛులు ఆటపాటలనాడుదురు. కపిధ్వజము కదలును ఘుం అను శబ్దము పుట్టును. నానాదిక్కులను పంపులు (క్షుద్రదేవతలు) ఎగసి ఎగసి యాడును. తిరువళ్ళూరి వీరరాఘవస్వామి తిరుమేనిం పవిత్ర శరీరమున) చమటలు పుట్టును లక్ష్మీదేవికి కన్నుల నీరు గారును వినాయకుడుం దూరూర వేదమంత్రముల చదువును. నదులయందు స్త్రీలు జోలలు పాడుదురు. (Boat houses) అయి ఉండును.) స్త్రీల కన్నుల నెత్తురు కారును. ఊరూర

బెబ్బులులు మనుష్యుల చంపి తినుచును. దుర్గస్థలాధిపతులు తురకలకు భయపడి గొర్రెల పగిది నుందురు. సామవేద ఘోషలచే ఆబాల గోపాలము వీరభోగ వసంతరాయల దివ్య చరిత్రమును పాడుచుండ పువ్వుల వాన కురియును. ఆ మీదట అమావాస్యయందు చంద్రోదయంబగును. రాత్రి సమయములయందు భూమి కదలును. ఆకాశము ఎర్రనగును. ఆకాశమునందు భుగుల్లు భుగుల్లు మను శబ్దముత్పత్తియగును. కేశవనామంబులందఱి కర్ణంబులకు సోకును. గ్రామాంతరముల పట్టణముల లక్ష్మీదేవి వెడలును. నెత్తురువాన కురియును. పట్టణములయందు లక్ష్మీదేవి యుద్భవించును. వీరయోగి వచ్చుచున్నాడని భూమి పలుకును. చతుర్వేదములును తనలో తాను చదువును. ఆ మీదట ఆకాశమునుండి అంతరంగోదకము కురియును. సముద్రము ఉప్పొంగును. వాద్యఘోష వినిపించును. మహానంది యందు పదునేను దినంబులుండి భూమిపై ప్రకాశించెదము. తదనంతరము తత్పూర్వమందు (వేదకాలమందు) ధర్మమెట్లు నడచెనో ఆ తీరున ధర్మమును నడిపించెదము. నానా వర్ణాదులయందు సజ్జనులగు వారిని సంరక్షింతుము. ఇది తప్పరాదు. ధర్మము నిజముగుచో నియ్యది ప్రమాణంబగును. భూత భవిష్యద్వర్తమాన కాలంబులకు నానా దేశంబులకు వ్రాయంబడిన మూడులక్షల ముప్పదిరెండు వేల గ్రంథములు (గ్రంథములనగా శ్లోకములని భావము) వీరభోగవసంతరాయలు రాజ్యము చేయునది



నూటయెనిమిది వత్సరంబులు. వారి సంతతివారు రాజ్యపాలన చేయు కాలము వేయి వత్సరములగును.''

అని వీరప్పయాచార్యులు కాలజ్ఞాన రహస్యమును వివరింపగా అన్నాజయ్యయును, అచట నున్న ఆనందాశ్రమ వాసులును సంతోషచిత్తులైరి.

తదనంతరంబ భక్తులను వీడ్కొలిపి యేకాంతమందు అన్నాజయ్యను జూచి ''నాయనా! నీవు సామాన్యుండవుగావు. భూలోకము నుద్ధరింప నవతరించిన బ్రహ్మాంశా సంభూతుండవు. నేను నారాయణాంశా సంభూతుండను. శంకరాంశ మానందభైరవయోగియై జనన మంది జ్ఞానబోధగావించుచుండెను. నేను కొలది కాలమునందు ఈ వీరప్పయాచార్యుల నామధేయమును త్యజించి వీరబ్రహ్మమను పేర వ్యవహరింపబడగలను దానంజేసి నేను జెప్పిన భవిష్యత్తును మరువక యీ మఠమునందు అచ్చమాంబ కుటుంబ సభ్యులతో గలిసి ప్రజలకు జ్ఞానభిక్ష ప్రసాదించుచుండుము'' అని వచియించి యాతనికి మంత్రోపదేశము గావించెను. అంత అన్నాజయ్య మిగుల సంతృప్తినొంది స్వామిని పలువిధంబుల ప్రస్తుతించెను.

అచ్చమాంబ విరాగినియై లోకవ్యవహారంబులనెల్ల పరిత్యజించి జపతపంబులతో కాలము గడుపసాగెను. బ్రహ్మ

నందరెడ్డికి పోయిన నేత్రములు తిరిగి వచ్చెనను సద్విషయము ఆబాలగోపాలమునకు తెలియుటం జేసి యావింతను కనులార గాంచనెంచిన ప్రజావాహిని బ్రహ్మానందరెడ్డిని జూచి స్వాములవారిని దర్శించి ఫలపుష్పాది కానుకలను భక్తిప్రపత్తులతో సమర్పించుకొని యాశీర్వాదములను పొందుచుండిరి.

అచ్చోటికి విచ్చేయువారలెల్లరును శ్రీ వీర బ్రహ్మ కవచమును పొందుచు, దాని క్రమంబునందలి రహస్యంబుల తెలిసికొని; దాని నాచరించుచు; ప్రజలు తమయందుగల హిందూ మహమ్మదీయ భేదములను విస్మరించి సోదరులవలే మెలంగుచు; దుష్టవర్తనమునకు స్వస్తి జెప్పి శాంతి శమ దమాది సద్గుణసంపత్తిని వృద్ధిపొందించుకొనుచుండిరి.

## శ్రీ వీరబ్రహ్మ కవచము

శ్లో॥ గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరంబ్రహ్మ తస్మై శ్రీగురవేనమః ।
అఖండ మండలాకారం వ్యాప్తంయేన చరాచరమ్ ।
తత్పదం దర్శనం యోగం తస్మై శ్రీగురవేనమః ।

అస్య శ్రీ వీరబ్రహ్మస్తోత్రస్య । మహామంత్రస్య । సిద్ధయోగీశ్వరోఋషిః । ముక్తిశ్ఛందః । పరంజ్యోతి స్వరూపిణీ దేవతా । ఓం బీజం । హ్రీంశక్తిః । హూంకీలకం । మమ ధర్మార్థ కామమోక్ష చతుర్విధ ఫల పురుషార్థ ప్రసాద సిద్ధ్యర్థే జపేవినియోగః ।



ఓం - అంగుష్ఠాభ్యాంనమః । హ్రీంతర్జనీభ్యాంనమః । క్లీం మధ్యమాభ్యాం నమః । శివాయ అనామికాభ్యాం నమః । వీరబ్రహ్మణే కనిష్ఠికాభ్యాం నమః । హ్రీం క్లీం శివాయ వీరబ్రహ్మణే కరతలకర పృష్ఠాభ్యాం నమః । ఐం హృదయాయ నమః । ఓం సర్వశక్తి దామోదరి హృదయాయ నమః । హ్రీం-నిత్యం-తృప్తి దామోదర నేత్రత్రయాయై వౌషట్ । ఓం-హ్రీం-క్లీం-వీరబ్రహ్మణే నమః । అనంతశక్తి సహితేన అస్త్రాయఫట్ । భూర్భువస్సువః । ఓం ఇతి దిగ్బంధః ।

## ధ్యానమ్

వీరబ్రహ్మ లలితం । వీరప్రభావం । సురమునిసహితం । సూర్యఖండాంశుధారిం । రిపు గణహారిం । సద్భక్తరక్షాత్రి నేత్రం । పశివగురులోలం । భద్రకాళీ సమేతం ॥

భస్మం జ్యోతి స్వరూపేణ వీరబ్రహ్మస్వరూపిణమ్ ।
షడ్వింశతి తత్స్వరూపం తస్మై శ్రీ గురవేనమః ।
ఓం-హ్రీం-క్లీం-శివాయ-వీరబ్రహ్మణేనమః
ఓం పృథివీతత్త్వాత్మనే-గంధం సమర్పయామి ।
అక్షతాన్ సమర్పయామి ।

| | |
|---|---|
| ఓం వీరాయ నమః | ఓం వీరేంద్రాయ నమః |
| ఓం వీరాసనాయ నమః | ఓం వేదవేద్యాయ నమః |
| ఓం వీరబ్రహ్మణే నమః | ఓం వేదాంతవేద్యాయనమః |
| ఓం వీరాధివీరాయ నమః | ఓం వేదగోచరాయ నమః |

ఓం వీరాగ్రగణ్యాయ నమః
ఓం ఆది మధ్యాంతరహితాయ నమః
ఓం సూర్యమండలు మధ్యవర్తినే నమః
ఓం సూర్యనారాయణాయ నమః
ఓం కపర్దినే నమః
ఓం అనంతాయ నమః
ఓం ఆశ్రిత పారిజాతాయ నమః
ఓం లక్ష్మీవల్లభాయ నమః
ఓం సృష్టి స్థితిలయ హేతుర్భూతాత్మకాయ నమః
ఓం శివాయ నమః
ఓం మహేశ్వరాయ నమః

ఓం సర్వవ్యాపినే నమః
ఓం సర్వతీర్థగోచరాయ నమః
ఓం శరభవే నమః
ఓం శశిశేఖరాయ నమః
ఓం చతుర్విధ మోక్షఫల ప్రదాయ నమః
ఓం పినాకినే నమః
ఓం వాసుదేవాయ నమః
ఓం విరూపాక్షాయ నమః
ఓం అభేద్యాయ నమః
ఓం మహాలక్ష్మీ ప్రదాయ నమః
ఓం నీలలోహితాయ నమః
ఓం వీరాచార్యాయ నమః
ఓం శ్రీ గురవే నమః

అం-ఆకాశతత్వాత్మనే । పుష్పాణి పూజయామి ।
యం-వాయుతత్వాత్మనే । ధూపమాఘ్రాపయామి ।
రం-తేజస్తత్వాత్మనే । దీపం సమర్పయామి ।
వం-వరుణతత్వాత్మనే । అమృతం సమర్పయామి ।
సం-సర్వాత్మనే । షోడశోపచార పూజాం సమర్పయామి ।

-అని లమిత్యాది పూజల గావించుచు మూలమంత్రమును జపించుచు ఆశ్రమవాసులు కాలముగడపుచుండిరి. ఇట్టి



పగిది విడువక నూటపండ్రెండు దినములు పూజించిన వారెల్ల మంత్రసిద్ధిని పొందునటుల శ్రీ స్వాములవారనుగ్రహించి యుండిరి.

## నవాబు ఆహ్వానము

ఈ వార్త తుదకు బనగానపల్లి నవాబునకు సహితము తెలిసెను. అంత నతఁడు తన పాలనయందు నిజముగ నంతటి మహితాత్ముఁడుండెనాయని సంభ్రమాశ్చర్యంబుల మునింగి యాతని దర్శనభాగ్యమును పొందనెంచి స్వామిని దర్బారునకు గొనిరండని సేవకుల కాజ్ఞ నిచ్చెను. వారు నవాబు యొక్క యాజ్ఞానువర్తులై మఠమునకేగి వీరప్పయాచార్యుల జూచి "స్వామీ! తమ మాహాత్మ్యమును వినిన మా ప్రభువు తమ దర్శనభాగ్యమును కాంక్షించుచుండిరి. కాన దయతో నొకమాఱు దర్బారునకు దయచేయుడ"ని ప్రార్థించిరి.

అంత స్వాములవారు "బిడ్డలారా! నా చెంత నెట్టి మాహాత్మ్యంబును లేదు. సర్వమును మానవుల పూర్వజన్మ సుకృత దుష్కృతంబుల ననుసరించియే ప్రాప్తించుచుండును. నన్నారకరమ్మనుట భావ్యము కాదు. అయినను మీ ప్రభువు శాంతస్వభావుండను. సుగుణసంపత్తి గలవాఁడును నగుటంజేసి రేపు ఉదయము దర్శనము నొసఁగుదున"ని పలికెను. అంత వారు నవాబు చెంతకేగి యా విషయంబును విన్నవించుకొనిరి. డోలాయచిత్తుండై యున్న నవాబు వారలఁ

గాంచి "ఓయీ ! రమ్మని పిలిపించుటకు ఏమైన నాగ్రహించెనా ?" యని యడిగెను. వారట్లు జరుగ లేదని విన్నవించిరి.

మరుదివసంబున పాలకీదొకదానిని బాగుగ నలంకరింప జేయించి స్వామిని యందు గూర్చుండబెట్టుకొని తీసికొని రండని నవాబు యాజ్ఞాపించెను. వారా పల్లకీయందు వీరప్ప యాచార్యుని గూర్చుండ నియోగించి దర్బారునకు గొంపోయిరి. ప్రజలు స్వాములవారిని దర్శింప కుతూహలంబున వీధులయందు నిలువంబడి దర్శన ప్రాప్తిని పొందగలిగిరి. నవాబు స్వాములవారికెట్టి యిక్కట్టుల కలిగించునోయని ప్రజలాందోళన చెందసాగిరి.

దర్బారునందు స్వామి ప్రవేశించుట గమనించిన నవాబు సింహాసనము డిగ్గి స్వామి కెదురేగి గౌరవముగ గొంపోయి యుచితాసనమున కూర్చుండ నియోగించి సలాములు గావించి కుశలప్రశ్నలనడిగి "స్వామీ ! తమ దర్శన భాగ్యమున నేడు మాకొక సుదినము. తమరు విశేషజ్ఞాన సంపన్నులని విని యానందించితిమి మీవంటి మహాత్ములు మా నగరము నందుండుట చూడ మా పూర్వజన్మ సుకృత ఫలంబై యుండనోపు. మీవంటి మహానుభావులకు మేము చేయుందగు సహాయంబేమిగలదు ? మీ యొక్క కరస్పర్శన మాత్రంబుచేతనే బ్రహ్మానందరెడ్డికి యంధత్వము తొలంగి దృష్టి లభించుటచేతను, నిరంతరము మారాజ్యము నందలి ప్రజలకు జ్ఞానోపదేశము గావించు చున్నారనియు వినుట



చేతను మిమ్ము దర్శింపవలయునను కుతూహలము బలవత్తరమైనది. మీవంటివారి సేవయే మాకు సర్వవిధంబుల శ్రేయోదాయకము. మా కోర్కెను సఫలీకృతము గావించిన మీకు అనేక కృతజ్ఞతాభివందనముల నర్పించు చుంటిమి. దయతో నీ దినంబున మా మహలునందు మేము ఏర్పాటు గావించిన మా యాతిథ్యమును స్వీకరించి మమ్మానందింప జేయ ప్రార్థించు చుంటిమి" అని పలుక వీరప్పయాచార్యులు సంతసమున "నాయనా ! మాయందు నీకుంగల భక్తిశ్రద్ధలకు మిగుల ముదమందితిమి. నీ కోరిక ననుసరించి యట్లే ఆతిథ్యమును స్వీకరింతుమ"ని పలికెను.

నవాబు స్వామి శక్తిసామర్థ్యముల నెరుంగగోరి మాంసాహారమును సిద్ధముచేయించి యొక బంగరు పళ్లెరము నందుంచి దానిపై నొకపట్టువస్త్రమునుగప్పి స్వామి యెదుట నుంచెను. అంత స్వామి తన ఘ్రాణశక్తిచే నయ్యది మాంసాహారముగా గుఱుతించి మారుమాటాడక నవాబును గాంచి "నాయనా ! నీవు నన్ను పరీక్షింపనెంచియుంటివి నీవు ఇస్లాము మతమునకు చెందినవాడవగుటంజేసి నీ మత ధర్మము ననుసరించి వంటకములను జేయించియుందువు. మానవులు చేయు అతిథిమర్యాదలు ధర్మశాస్త్రము ననుసరించి యతిథుల యలవాటులకు సరిపడునటుల యుండవలయును. అటుల నిర్వర్తింపగలిగిన సమయములయందే వారు తృప్తి నొందగలరు.

శ్లో॥ అపూజితో౽తిథిర్యస్య గృహాత్యాతి వినిశ్వసన్ ।
గచ్ఛంతి విముఖాః తస్య పితృభిః సహదేవతాః ॥

—అని ధర్మశాస్త్రము ఘోషించుచున్నది. ఎవని యింటినుండి యతిథి పూజింపఁబడక నిట్టూర్పులు విడచుచు వెడలిపోవునో, అట్టి గృహస్థుని యింటినుండి యా అతిథితో పితృదేవతలు, దేవతలు విముఖులై వెడలిపోవుదురు. దానం జేసి-యింటికి వచ్చిన యతిథిని సగౌరవముగా తృప్తి గావించి పంపవలయును.

మీ మత ధర్మములు సహితము నేడు విపరీతార్థములకు గురియగుట జూడ చాల చింత గలుగుచున్నది. నీ మతమును గూర్చియును ముఖ్య విషయములు వివరింతును వినుము.

## ఇస్లాము మత వివరణము

ఇస్లామనగా శాంతి యనియును, దేవుని యాజ్ఞను తల దాల్చుట యనియును అర్థము. మహమ్మదు ప్రవక్తకు భగవంతునిచే చెప్పబడిన విషయ సంకలనమే ఖురాను గ్రంథమయ్యెను. ఇమామ్, ఇబాదత్ ఇమానాన్ అను సిద్ధాంతములు ఖురాను నందున్నవి. ఈ సిద్ధాంతములు మూడిటి యందే ఇస్లాము మతము యొక్క ప్రాథమిక విషయము లిమిడియున్నవి. ఇమామ్ అను సూత్రము దేవుడొక్కడే యని బోధించును. ఇబాదత్ నందైదు సూత్రము లిమిడియున్నవి. దేవుఁడొక్కఁడే యని నమ్మి మహమ్మదు ప్రవక్త యందు విశ్వాసము కలిగియుండవలెయును. ప్రతి దినమును యైదు మారులు దైవప్రార్థన చేయవలయును. జకాత్ కావించవలయును. జకాత్ అనఁగా తనకున్న ధనమునందు నూటికి రెండున్నరపాళ్ళవంతున సంవత్సరమున కొకమారు రంజాన్ నెలయందు దానము చేయవలయును. రంజాన్ మాసమున ఉపవాసము లుండవలయును. మక్కా యాత్ర గావించవలయును అనెడు అయిదు సూత్రములు ఇబాదత్ యగును. వ్యక్తిగతముగను, సాంఘికముగను మానవు లాచరింపవలసిన నైతిక విధానమును ఇమానాన్ బోధించును.

మీ ముస్లిములు సున్ని వారనియు షియా వారనియు రెండు తెగలుగ నుండిరి. మీ యందు సత్వాస (సీమంతము) ఛట్టీ (నామకరణము) ఛిల్లా (నలువదవ దినమున తల్లికి నీరు పోయుట) వంటి వేడుకలు జరుపుకొనుచుందురు మీ మతము పైనను పరమతముల ప్రభావము కలిగినది ఖురాను అంగీకరించని యాచార వ్యవహారములు నిషిద్ధముగా జూచు సనాతన వాదులును గలరు. అట్టి వారిని మీరు వహాబీలని యందురు. ప్రపంచము నందుగల ఏమతమైనను నాస్తిక మతము వినా చెప్పునది యొకటియే. భగవంతుని లీలావిలాసములను మానవులు గురితించునటుల చేయుటయే దాని ఖ్యము లక్షణము. "నదీనాం సాగరోగతిః" నదులన్నిటికిని సముద్రమే గతియగు భంగి తుదకు మతము లన్నియును భగవంతుని యందు లీనము కావలసియే యుండును.

(ఆ. వె.) మతులు భిన్నమైన మతములు భిన్నమౌ ।
విసిగికొనుటయేల - వెఱ్ఱిగాని ।
లోకమెల్ల తుదకు లోకేశు సేవించు ।
తగవులాటలేల - దాని కొఱకు ॥

ఇస్లాము మతము నందు దైవభక్తి లేకుండుట నిషేధింప బడినది. రెండవది నిషా పానీయముల సేవించరాదు. మూడవది పంది మాంసమును వాడకూడదు. నాలుగవది మతగ్రంథములయందు నమ్మకము లేకుండ యుండకూడదు. అయిదవది ప్రవక్తలయందు నిరసనబుద్ధి కలిగియుండకూడదు. ఆరవది మత విధులు నాల్గిటియందును శాధ్యత లేకుండగ నుండరాదు ఏడవది విగ్రహారాధనము సహించుట కూడదు. ఈ సప్తవిధ నిషేధములను మీరు పాటించు చుందురుకదా! అట్లే మా మతము నందును మాకు కొన్ని నిషేధములు గలవు.

'అహింసా పరమోధర్మః' అహింసకు మించిన ధర్మము మాకు లేదు కోటి ప్రాణులను చంపి భుజించుట మేమంగీకరించము. మీకు పంది నిషేధము రీతిని మాకు మాంసాహారము నిషేధము.

మీకు ఆరు విధంబులగు నమ్మకములు గలవు. 1. నిజమగు అల్లా తప్ప వేరు దేవుడు లేడని నమ్మెదురు. 2. మహా దూతలు నల్వురును, సామాన్య దూతలును, సైతానును, మనుష్యుల పాపపుణ్యముల గనిపెట్టుచుందురనియును, సాక్షి



దూతలును గలరని నమ్ముచుందురు. 3. మత గ్రంథములగు ఖురాన్ షరీఫు నందును, హదీత్ గ్రంథముల యందును ఇజ్జీహాదు గ్రంథముల యందును క్వియాన్ గ్రంథముల యందును విశ్వాసము కలిగియుందురు. 4. రెండు లక్షల యిరువది నాలుగు వేల నబీలు (మత ప్రవక్తలు) ప్రవచించిన వానియందు మీకు గాఢనమ్మకము కలదు. అందు ముఖ్యుడగు మహ్మదు కడపటి వాడని మీరు తలంచు చుండిరి. 5 ఏడు స్వర్గలోకములు ఏడు నరకలోకములు కలవనియు మనుష్యుల పాపపుణ్యములను తీర్మానపు దివసంబున త్రాసునందుంచి తూచెదరనియును, ఆ తరి మహ్మదు ప్రవక్త కాంచి రక్షించుననియు విశ్వసించెదరు, 6 లోకమున ప్రాణులకు ఆదినుండి అంత్యమువరకు నజీబ్ (విధివ్రాత) ప్రకారము కష్టసుఖములు, మంచిచెడ్డలు, భోగభాగ్యములు నడచుచుండుననియును దానిని తప్పింప నేరును కర్తలుగారని విశ్వసించెదరు."

## స్వామి మహాత్మ్యము

ఇట్టి పగిది ఇస్లాము మతమును గురించి యుపన్యసించి వీరప్పయాచార్యులు మిన్నకుండెను. ఆతని జ్ఞానసంపత్తికి నవాబు మిగుల నాశ్చర్యపడుచు "స్వామీ! మా మత విషయములనేకములు మాకు తెలియని సంగతులను కూడ తమరు వివరించుట యెంతో ఆశ్చర్యమును కలిగించుచున్నది,

మీరు దివ్యజ్ఞాన సంపన్నులగుట వలన సర్వము నెఱుంగుదుర''ని ప్రస్తుతించెను. అంతస్వామి భోజనము చేయుటకు సంసిద్ధుఁడై ఆహారముపై కప్పియున్న పట్టు వస్త్రమును తొలగించెను. అందుగల మాంసాహారమంతయు పుష్పముల పగిది మారిపోయెను. ఆ దృశ్యమును గాంచిన నవాబు సిగ్గుచెంది తానొనరించిన యపరాధమునకు స్వామి యెట్టి శిక్ష విధించునోయని వెఱగంది తడబడుచు స్వామి పాదములపై వ్రాలి ''తండ్రీ! అజ్ఞానవశమున నాచే చేయుంబడిన యపరాధమును మన్నించి నాకు జ్ఞానభిక్ష పెట్టుము. మీవంటి మహాత్ములుండుటం జేసియే జగమునందింకను న్యాయధర్మములు గన్పట్టుచున్న యవి. మా రాజ్యంబున మీ యిచ్చవచ్చినటుల నిరభ్యంతరముగ సంచరింప వచ్చును. మా వలన తమకెప్పుడే పనికావలసినను శిరసావహించి నెరవేర్పగలము'' అని ప్రార్థించెను. ఆతని దీనాలాపంబుల నాలించిన స్వామి యభయహస్తము నిచ్చి జ్ఞానోపదేశము గావించెను. మరుదినమున కాలజ్ఞాన రహస్యముల చెప్పదొడంగెను.

## కాలజ్ఞానము

''బిడ్డా! కాలజ్ఞాన గ్రంథమును చదివినను వినినను సకల పాపములు హరింపఁబడుటయె గాక సకల సంపదలు కలుగును. అష్టకష్టంబులు తొలఁగి సుఖప్రాప్తి యగును. అట్టి మాహాత్మ్యముగల కాలజ్ఞాన రహస్యంబుల వివరించు



చుంటిని వినుము''— అని నవాబునకు కాలజ్ఞాన రహస్యంబుల బోధింప దొడగొనెను.

''ప్లవంగాబ్దే తుద్విత్రి అగ్రహాః సూర్యచంద్ర క్రమాత్ యామ్యే సూర్యగ్రహణే కృష్ణవేణి వద్దసికిం। విందృదృశ్యో భవేత్నతః యామ్నే తస్యగ్రహణాః సర్వదేశానాది నాదృశ్యం॥ ప్లవంగనామ సంవత్సరమునందు రెండు సూర్యగ్రహణంబులును మూడు చంద్రగ్రహణంబులును కలుగును. వీనియందొక సూర్యగ్రహణము అన్ని దేశంబులకును గన్పట్టును. తక్కిన నాలుగు గ్రహణంబులును కొన్ని దేశములకు మాత్రమే కనిపించును.

జనానం సర్వదేశానాం సౌంజ్ఞార్థం గురుమహేనయం
అయమంధిత్య మధ్యాంతు సాదృశ్యం కంకణాకృతిః
ఆశేతు శేషాద్రి యోర్మద్యే కాంచే శ్రీరంగదేశయోః
భిన్నకంకణాకార ముచ్ఛతిః తస్యాదినచీగి దిగ్భాగే
కాశీవింధ్యాద్రి యోరసింహిఅస్య శ్రీశైలదేశేకంకణాకార ముచ్ఛతి॥

(ఇందలి భాషాదోషములు (వ్రాయసగాండ్రు నకలు చేయునపుడేర్పడి యుండును. వానిని సవరించలేదు)

సేతు తిరుపతి కంచి శ్రీరంగము కుంభకోణము, గోదావరి కృష్ణవేణి యీ దేశములయందు చిన్నకంకణాకారము నర్మదా శ్రీశైలము కాశి వింధ్య దేశములయందు కంకణాకారము పూర్తిగను సూర్యగ్రహణము కలుగును. అనగా సూర్యగ్రహణము సంపూర్ణముగా కలిగి చుట్టును కంకణా

కార వలయమును మధ్య నీలమేఘచ్ఛాయ గలిగి శ్రీ మహావిష్ణువు కొంతమంది సద్భక్తులకు మాత్రము దర్శన భాగ్యము కలిగించును. భగవంతుని తేజము అద్భుతముగా నుండును. ఉదయాద్రిని దృశ్యతిః। పగలు నక్షత్రములు గన్పట్టును. ఆదినముననే అమావాస్యయైనను చంద్రోదయం బగును. తదాది సద్భక్తులకు జ్ఞానాభివృద్ధి కలుగును. కీలకనామ సంవత్సరము గడచిన ఏబది రెండు వత్సరములకు సరియగు వికారి నామ సంవత్సరంబున (ధూమకేవదృశ్యతిః క్షామదాంబరః) తోకచుక్కలు పుట్టును. క్షామము కలుగును. అనావృష్టి కలిగి జలములింకును. బిడ్డలు కష్టపడుదురు. తిరిగి రెండు సంవత్సరంబులకు ప్లవంగయందు నాలుగు గ్రహణంబులు కలిగి పగలు నక్షత్రములు కనబడును. తదాది సద్భక్తుల యందు జ్ఞానాభివృద్ధి యగును. తిరిగి పదమూడు సంవత్సరములకు ఆనంద సంవత్సరము వచ్చును. ఆనందనందనలకు మధ్యకాలంబున కలికి భగవానుఁ డుదయించును. ఇట్లు కలియుగాంతము వరకనేక వింతలు జరుగుచునే యుండును. మరియు నీ పట్టణంబున నొక విచిత్రము జరుగగలదు. భక్తురాలగు గరిమరెడ్డి యచ్చమాంబ వంశము నిర్వంశమగును. ఆమె పశువులన్నియు నశించును. నేను వ్రాసిన కాలజ్ఞానమః తయు నామె యింటి ప్రక్కగల నొక పాతరయందుంచితిని. ఆ పాతరపై నేడొక చిన్న చింత మొక్క యుద్భవించి యున్నది. అయ్యది ద్విశాఖలతో దినదినాభివృద్ధిని పొందును.



ఈ కలియుగంబున నేను వీరభోగ వసంతరాయుఁడనై అవతరించుటకు ముందు ఆ చింత చెట్టునకు చేమంతి పూలు పూయును. ఈ పట్టణము ప్రక్క ప్రవహించుచున్న జుర్రేరు పొంగి యీ బనగానపల్లి చాలవఱకు నష్టమగును. అచ్చమాంబ కట్టించిన మఠమునందలి లింగమునకు కలిగయు మున్నంత కాలము నిత్యపూజలు జరుగుచుండును. ఇట్లు ఈ కలియుగంబునందనేక యుత్పాతములు కలుగనున్నవి.''—అని పలికెను. అంత నవాబు ఆ మఠము నందలి ఈశ్వరునకు నైవేద్య దీపారాధనల కొఱకు కొంత భూమిని యీనాముగా దానము నిచ్చెను.

═══

# రాజయోగ ప్రకరణము



## పోలేరమ్మ కథనము

కొలది కాలము గడచిన పిదప వీరప్పయాచార్యులు ఎవరికిని చెప్పక యొకనాటిరేయి పాదచారియై బయల్వెడలి తుదకు కడప మండలమునగల బద్వేలు తాలూకా యందలి 'కంది మల్లయ్యపల్లె' అను గ్రామమునకు చేరెను. అచ్చట తన నామధేయము 'పోతులూరి వీరబ్రహ్మము' అని చెప్పుకొనుచు వడ్రంగమును జీవనాధారవృత్తి స్వీకరించి కాలము గడుపుచుండెను. అతండెల్లప్పుడును ఏదియో ఆధ్యాత్మిక ప్రసంగము చేయుచు కాలము గడపుచుండెను. అతడు పని చేసినయట్లు గన్పట్టకపోయినను ఎవరి పరికరములను వారికి మరునాటి యుదయమున నిచ్చుచుండెను. అతని శక్తి సామర్థ్యములను గ్రహింపజాలని జానపదు లాతనిని వెఱ్ఱి బ్రహ్మమని పిలువసాగిరి.

ఆ గ్రామదేవత యగు పోలేరమ్మకు గ్రామపెద్దలు జాతర చేయ సంకల్పించిరి. ఆ జాతరకగు వ్యయమును గ్రామస్థు లెల్లరును యథాశక్తి భరించుచుండుటాచారముగా నుండెను. గ్రామ పెద్దలు ధనమును ప్రోగుచేయు నిమిత్తము ప్రతియొక్కరి గృహంబున కేగుచు వీరబ్రహ్మముగారి యొద్దకు వచ్చి యథాశక్తి ధనము నొసంగుమని యడిగిరి. అతండు తాను బీదవాండననియు, ఆర్థిక సహాయంబేమియు చేయజాలననియు పలికెను. అంత గ్రామ పెద్దలు కోపించి యథాశక్తి ధనము నొసంగి తీరవలయునని గద్దించిరి. అంత

బ్రహ్మముగారు 'సరే! అటులనే కానిండు. ఈ దినంబున నాయొద్ద పైకము లేదు. రేపు చూడవచ్చున'ని వారల సాగనంపెను.

మరుదినంబున వీరబ్రహ్మము పొగాకు చుట్టను చుట్టుకొని పోలేరమ్మ గుడిచెంతనుండి పోవుచుండెను. ఆ సమయమునందు జాతర యింకను జరుగుచుండెను. అచ్చటగల గ్రామ పెద్దలు ఆ దారినిపోవుచున్న వీరబ్రహ్మమును పిలచి "ఏమయ్యా! జాతరకు నీ వంతు సొమ్ము ఈ దినమున నిచ్చెదనని పలికియుంటివి తెచ్చియుంటివా?" అని యడిగిరి. అంత వీరబ్రహ్మము "చూతమని చెప్పియుంటినికదా! తొందఱ పడనేల? ముందు చుట్ట కాల్చుకొనవలయును. కొంచెము నిప్పును ప్రసాదింపు"డని యడిగెను. అంత వారు కోపించి నీకు చుట్ట కాల్చుకొనుటకు మేము నిప్పు నొసంగవలయునా? మేము సంపన్నులముకదా! గౌరవమర్యాదలను గమనించక యిటుల నడుగవచ్చునా?-అందుచేతనే నిన్ను అందఱును పిచ్చివాడనుచున్నారు ఎవరిని ఏమి యడుగవలయునో గమనించి యడుగుము"ని గద్దించిరి. అంత వీరబ్రహ్మము తనలోతాను నవ్వుకొనుచు వారి యెదుటనే నిలువంబడి చుట్ట చేతితో పట్టుకొని పైకి చూచుచు "ఓ పోలేరమ్మా! చుట్ట కాల్చుకొనుటకు కొంచెము నిప్పు తెమ్మ!" అని అడిగెను. అంత పోలేరమ్మ నిప్పుగల కంచు పాత్రను తీసికొని వచ్చెను. ప్రజలకు నిప్పుగల కంచుపాత్ర



పోలేరమ్మ నిప్పు తెచ్చి యిచ్చుట

వచ్చుచుండుట గన్పట్టు చుండెను గాని పోలేరమ్మ గన్పట్టుట లేదు. స్వామివారా నిప్పుతీసికొని చుట్ట కాల్చుకొని "పోలేరమ్మా! ఇక నీ కంచు పాత్రను తీసికొని వెళ్ళుమని" చెప్పఁగ అమ్మవారు దానిని గొంపోయి యథాస్థలము నుంచెను. అటగలవారలెల్లరును ఆ దృశ్యమును గాంచి యచ్చెరువునొంది వీరబ్రహ్మమునకు వినయపూర్వకంబుగా వందనము లాచరించుచు "స్వామీ! మా తప్పులను క్షమించుము. నీవు సామాన్యుండవని భావించితిమి."-అని వేడుకొన జొచ్చిరి. అంత నాతఁడు జాలినొంది "బిడ్డలారా! మీకు జ్ఞానోదయము కలిగించవలయునను సంకల్పము కలిగి యిచ్చుటకు వచ్చియుంటిని. మీకు జ్ఞానోదయమగుటయె నాకు ఆనందకరము. నేనెవరినో ఎఱుంగుట ఎవ్వరికిని సాధ్యము కాదు. నేను భక్తులకు దాసుండను. భక్తియందు మహత్తరశక్తి కలదు. భక్తితో సమానంబగునది ముల్లోకములయందును గానరాదు. భక్తియనునది భగవంతుని యందు గాఢానురాగము కలవారలకు మాత్రమే ప్రాప్తించును. ఇతరులయందు భక్తిలక్షణములు గన్పట్టవు. నూటికి కోటికి యొకఁడు మోక్షార్థియగును. మోక్షార్థులందఱిలో నెక్కడనో ఒక మహాపురుషుడు మాత్రమే భక్తిగా నుండ గలుగును. అట్టి భక్తిగలవారలనేకులలో నొక్కఁడు మాత్రమే బ్రహ్మజ్ఞానము నొంది మోక్షార్హుఁడగును. ఒక భక్తిమార్గమునందే మోక్షము కరతలామలకముగ నుండును దానం



జేసి యో బిడ్డలారా! ప్రాపంచిక విషయములలో చిక్కుకొనక మీ మనస్సులను భక్తి మార్గమునకు త్రిప్పి మోక్షమును పొంద యత్నింపుడు"-అని పలుకగా నొకండు భక్తి యనఁగా నేమి యని యడిగెను.

## భక్తి పంచకము

అంత వీరబ్రహ్మము "నాయనా! భక్తి యనఁగా నొక విషయముపై శ్రద్ధయు నేకాగ్రతయు కలిగియుండుట భక్తియగును. నీ తండ్రియందు గౌరవము భక్తిచూపినచో దానిని పితృభక్తి యని యందురు. అట్లే రాజునందు విశ్వాస గౌరవములు కలిగియున్నచో రాజభక్తి యనియు, గురుని యందు కలిగియున్నచో గురుభక్తి యనియు, దేశమునందు కలిగియుండుచో దేశభక్తి యనియు, దైవమునందుండుచో దైవభక్తి యనియు నందురు. వీటికి భక్తి పంచకమని పేరు కలదు. ఇందు దైవభక్తి శ్రవణ-కీర్తన-స్మరణ-పాదసేవ-అర్చన-వందన-దాస్య-సఖ్య-ఆత్మనివేదన మనియెడు నవవిధంబులగును. పురాణాదులను వినుట శ్రవణ మనబడును. భజనలు చేయుట నామ సంకీర్తనము చేయుట కీర్తన మనఁబడును భగవంతుని సదా స్మరించు చుండుట స్మరణ మనఁబడును. తీర్థములను సేవించుట పాదసేవయనఁబడును. భగవంతుని పూజించుట యర్చనమగును. వానికి నమస్కారము చేయుట వందన మనఁబడును. దేవునకు ఉపచారములను

సలుపుట దాస్యమనియు, ప్రేమాసక్తులను కలిగి స్నేహితుని వలె నుండుట సఖ్యమనియు; అన్యథాశరణం నాస్తి యని సర్వమును భగవంతునకు సమర్పించి నిష్కామ కర్మయోగి యగుచో నద్దానిని యాత్మనివేదనమనియు నందురు. భక్తి యందు ఈ తొమ్మిది సోపానములను క్రమముగ నధిరోహించినవారు తుదను మోక్షమును పొందగలరు.''-అని బోధించగ ఆ పల్లెవాసులందఱును బ్రహ్మముగారి బోధనలకు ఆశ్చర్యపడి మిగుల భక్తిప్రపత్తులతో వర్తింపఁదొడంగిరి.

## గోవిందమ్మ జననము

అలనాడు పోతులూరు గ్రామప్రాంతమునందు గ్రామములంతగ లేవు. ఒకటి కొకటి కడుదూరముగ నుండెను. ఆ కాలము నందు పోతులూరు గ్రామమునందు విశ్వబ్రాహ్మణ కుటుంబములు పదునెనిమిది యుండెను. నీటివసతికై లోతగు రెండు బావులు కలవు. కాని లోనికి దిగుట నీటితో పైకెక్క వచ్చుట మిగుల శ్రమకరంబగును. ఆ ప్రాంతమునందు ముడిమాల పెద్దకొమ్మర్ల మొదలగు కుగ్రామములు గలవు.

పెద్దకొమ్మర్లయందు సదాచార సంపన్నుండును, శివారాధనాతత్పరుండును శిల్పి బ్రాహ్మణుండునునగు శివకోటయ్య నివసించుచుండెను. అతఁడు కామాక్షి నర్చించుచు కుల వృత్తి వలన జీవించుచుండెను. అతని జీవితము తృప్తికరముగా గడచిపోవుచుండినను సంతాన రహితుండగుటంజేసి



యెడనెడ సంతానార్థియై వ్యథచెందుచుండెను. అతని తపఃఫలంబున స్వప్నమునందు కామాక్షీదేవి గన్పట్టి ''వత్సా! నీ భక్తిశ్రద్ధలకు కడుంగడు సంతసించుచుంటిని. పూర్వకృతము ననుసరించి నీకీ జన్మమునందు పురుష సంతానము కలుగఁదగు యోగ్యత లేకుండెను. నీవు చిరకాలము నుండి నన్నారాధించుచుండుటంజేసి నీకు లక్ష్మీదేవి యంశ యొకటి పుత్రికయై జన్మించగలదు''—అని పలికి యదృశ్యంబయ్యెను. అతఁడు వెనువెంటనే మేల్కాంచి యయ్యది స్వప్నంబని గుఱుతించి నిద్రించుచున్న తన ధర్మపత్నిని మేల్కొలిపి తనకు కలయందు కామాక్షి తెలిపిన వివరములన్నియును వివరించెను. అంత నామె మిగుల ముదమునంది యప్పరమేశ్వరి యందు ద్విగుణీకృతంబగు భక్తిశ్రద్ధలను పొందెను.

కొంతకాలమున కామె గర్భవతియై పదియవమాసమునందొక సుముహూర్తంబున బాలికను ప్రసవించెను. శ్రీ కామాక్షీ వరప్రసాదలబ్ధ యగు నా బాలికకు గోవిందమ్మ యను నామకరణంబును గావించి మిగుల గారాబముగా పెంచుచుండిరి.

గోవిందమ్మ తల్లిదండ్రుల ఆచారసంపత్తిని యనుసరించుచు వినయవిధేయతలను, ఈశ్వరారాధనమును సకల సద్గుణములను పెంపొందించుకొనుచు దినదినప్రవర్ధమానయై వర్ధి

ల్లుచుండెను. గోవిందమ్మకు పదియవ సంవత్సరము ప్రాప్తించెను.

శ్లో॥ స్త్రీణామష్టమవర్షతస్త్రిషునృణాం తీర్ణవ్రతనామయు ।
ష్వబ్దేష్వత్రిచరాధమాఘయుగయోత్మార్గే వివాహశ్శుభః ॥
జ్యేష్ఠంపూర్వాజయోస్త్ర్యజేద్ధిమరుచిజ్ఞేజ్యోవఖేటాన్వితం ।
యున్మాసాది జనుర్భవం ప్రథమకేగర్భేత్యజేన్నామనుజే ॥

—అను శాస్త్రప్రమాణము ననుసరించి స్త్రీలకు ఎనిమిది, తొమ్మిది, పది సంవత్సరంబుల వయసునందు వివాహము గావింపవలయును.

శ్లో॥ చతుర్థాద్వత్సరాదూర్ధ్వం యావన్నదశమాత్యయః ।
తావద్వివాహః కన్యాయాః పిత్రాకార్యః ప్రయత్నతః ॥

—బాలికకు నాలుగవ వత్సరమాదిగ పదియవ వత్సర పర్యంతము వివాహంబునకు శుభప్రదంబని బ్రహ్మపురాణంబున గౌతమీ మాహాత్మ్యంబున భానుతీర్థ వర్ణనమున విష్ణిభాను సంవా మునందు వచియింపబడియుండెను. ఇందు గల వచనద్వయ విరోధము బ్రహ్మపురాణవాక్యము శూద్ర విషయంబనియు ఇతరవిషయము బ్రాహ్మణ విషయంబనియు పరిహారము చెప్పబడియున్నది. ఏడవ సంవత్సరము విషతు వత్సరమగుటంజేసి నారదాదులు నిషేధించియుండిరి. దానంజేసి యెల్లఱకును ననుకూలంబుగ నెనిమిది మొదలుకొని పదియని వివరింపఁబడియుండెను. మరియు నొకప్పుడుసద్వరాలాభ కాలమున పదికిపైన సమవత్సరములయందును చేయుందగు



నని గ్రంథాంతరమునందు గలదు. ఈ ధర్మసూత్రంబుల నెల్ల పఠియించియుండిన శివకోటయ్య గోవిందమ్మకు వివాహ ప్రయత్నంబుల చేయదొడంగెను.

ఎన్ని సంబంధములు గొనివచ్చినను వారలయందే దియో లోపమును జూపి తనకా వరుండు వలదని గోవిందమ్మ నిరాకరించుచుండెను. అంత శివకోటయ్య విసిగివేసారి "అమ్మా! నీవీవిధంబుగ వచ్చిన సంబంధములనెల్ల తిరస్కరించుట శ్రేయముగాదు. నీ యభిప్రాయమును స్పష్టముగ వివరించినచో నట్టివరుని గొనివచ్చుటకు యత్నించెద" నని పలికెను. అంత గోవిందమ్మ "తండ్రీ! నాకై మీరు శ్రమ చెందవలదు. పూర్వజన్మమునందు చేసికొనిన పుణ్యము ననుసరించి పురుషుఁడు లభించును. నా మనోహరుఁడు సకల సద్గుణసంపన్నుఁడును, భక్తవరుఁడును, బ్రహ్మజ్ఞానియునై యుండును. ఎన్నటికైనను నా నాథుఁడు రాకమానఁడు" —అని పలికి తండ్రిని యూరడించెను.

## పెద్దకొమ్మర్ల ప్రవేశము

వీరబ్రహ్మము కందిమల్లయ్యపల్లె యందు కొంత కాలము నివసించి తదనంతరము పరిసర గ్రామంబుల పర్యటించుచు తుదకు పెదకొమ్మర్ల ప్రవేశించెను ఆ గ్రామాంతమునందొక పురాతన శివాలయము గలదు. అందతఁడు నిత్యమును తపస్సు చేసికొనుచు ప్రశాంతముగ కాలము గడుప

జొచ్చెను ప్రతినిత్యము స్నానమునకై శివకోటయ్య ఇంటి నుండి పోవుచుండెను. గోవిందమ్మ వీరబ్రహ్మేంద్రుని జూచుట తటస్థించెను. ఆతని ముఖతేజము గోవిందమ్మను ఆకర్షించుటంజేసి యామె మనస్సు ఆతనియందు లగ్నమయ్యెను.

అంత నొక దివసంబున గోవిందమ్మ తన తల్లిదండ్రులతో నా దివ్యపురుషుని రూపలావణ్యంబులను వర్ణించి యాతనిని దక్క నొరుల పరిణయంబాడజాలనని పలికెను. ఆ పలుకులు ములుకులు సగిది తోప శివకోటయ్య మిగుల చింతించి "తల్లీ! వివాహము నూరు వత్సరముల పంటయని పెద్దలు పలుకుచుందురు. నీవు చూడ సన్యాసిని వరియించుట మాకాశ్చర్య మగుచున్నది. ఏమందువా- జీవితమునందు సుఖసంతోషంబుల ననుభవించుటకు వలయు సాధనసంపత్తి గల యువకులను వివాహము చేసికొనుటకు కన్య లువ్విళ్లూరుచుందురు. నీ తలంపులు తద్భిన్నంబుగా గన్పట్టుచున్నవి. అతడుచూడ సన్యాసియగుటంజేసి తినుటకు తిండియు కట్టుటకు బట్టయు నివసించుటకు గృహంబును లేనివాడని స్పష్టంబగుచున్నయది. సంబంధ బాంధవ్యములు కులగోత్రంబుల జూచియు తమతో సరితూగ గలవారితో నందుకొనవలయును. అట్లు గావింపకుండినచో సంఘమునందు పలువిధంబులగు పరిహాసంబులకు గురికాక తప్పదు."- అని పలుక గోవిందమ్మ తన నిశ్చయమును మార్చుకొనంజాలక "తండ్రీ! పర్వతరాజ పుత్రికయగు పార్వతి పరమేశ్వరునియందు ఏ



సంపదలను గాంచి వివాహము చేసికొన వలయునని నిశ్చయించుకొనెను? సంపదలు క్షణభంగురములు. నారికేళము నందలి సలిలము భంగి దృశ్యాదృశ్యము లగుచుండును. వధువు యొక్క యోగ్యత ననుసరించి యెంతటి సంపన్నుండైనను దరిద్రుండగును. దరిద్రుండు భాగ్యవంతుడును గావచ్చును. దానంజేసియే పుట్టినవేళ మెట్టినవేళయని పలుకుచుందురు"-అని పలికెను.

శివకోటయ్య భగవదాంశా సంభూతుండగు శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామిని సాధారణ సాధు పుంగవునిగా భావించి తన పుత్రిక నొసంగుట కంగీకరింపక భగవంతునిపై భారము నిడి కాలము గడుపజొచ్చెను.

## ప్రాణదానము

ఇట్లుండ నొక దివసంబు నందా గ్రామవాసి యగు రెడ్డి యొకడనారోగ్య కారణవశంబున పరమపదించెను. వానిని స్మశానవాటికకు శివాలయము ముందు నుండి గొనిపోవుచుండిరి. శ్రీ వీరబ్రహ్మేంద్రస్వాములవారద్దానిని గాంచి శవవాహకులను జూచి "ఓ బిడ్డలారా! బ్రతికియున్నవానికి దహనక్రియల జరుప నిశ్చయించుట న్యాయముగాదు." అని పలికెను. వారలీతడెవ్వడో పిచ్చివాడని బహిరంగముగా పరిహాసింప దొడంగిరి. అంత స్వాములవారు వారిని గాంచి "ఓయీ! నేను పిచ్చివాడనో లేక మీరెల్లరును ఉన్మా

దులో కొన్ని విఘటికల యనంతరము తెలియఁ గలదు. స్మశానవాటికకు పోయిన తదనంతరము కట్లు విప్పిన వెంటనే అతఁడు లేచి కూర్చుండున''ని పలుకుచు శివాలయములోని కేగెను.

రెడ్డి బంధువులు స్మశానమును జేరి దహనక్రియలకు వలయు నేర్పాటుల నొనరించి కట్టు యొక్క కట్లను విప్పిరి. అంత రెడ్డి సజీవుఁడై లేచి కూర్చుండెను. వారందఱును మిగుల యానందించి వానిని గృహంబునకు జేర్చిరి. స్వాములవారి శక్తికి వారెల్లఱును మిగుల నాశ్చర్యపడుచు శివాలయము చెంతకు ఏతెంచి స్వామిని దర్శించి తమ యనుగ్రహవశంబున మరణించిన రెడ్డి పునర్జీవుతుండయ్యెనని విన్నవించి పలుభంగుల బ్రస్తుతించిరి. రెడ్డికి జరిగిన ప్రాణదానము గ్రామవాసు లెల్లఱకు తెలియుంజేసి వారెల్లఱును నొకరివెంబడి నొకరు శివాలయంబునకు విచ్చేసి శ్రీ వీరబ్రహ్మేంద్రస్వాములవారిని సందర్శించి యాశీర్వచనంబుల నొంది వెడలుచుండిరి.

ఆ పల్లెయందుగల కొందఱు మిథ్యావాదులు (తుంటరులు) అయ్యది తాంత్రికముగ భావించి స్వామిని హేళన గావింప జొచ్చిరి. వారియందు స్వామి యొక్క తంత్రమును బహిరంగపఱచ దలంపు కలుగుటంజేసి యొక నాటకము నాడ పథకమును సిద్ధపఱచిరి. వారలయందొకనిని మరణించిన వాని పగిది నటింప నియోగించి వానిని వెదురు కఱ్ఱలపై



పరుండజేసి యేడు కట్లనుకట్టి దొంగ యేడ్పుల నభినయించుచు శివాలయము ముందు నుండి గొంపోవుచుండిరి. బ్రహ్మంగారు ఆ మిథ్యావాదులు తన్ను పరిహాసింప సమకట్టి యట్టి పగిది నటన గావించుచుండిరని గ్రహించి యీ విషయంబును పూజారియగు రామబ్రహ్మమునకు దెల్పెను. అంతలో నా తుంటరులు స్వామి చెంతజేరి ''స్వామీ! ఈతఁడు పూర్వజన్మ దుష్కృత ఫలితంబుగ నొక దీర్ఘవ్యాధిచే పీడింపబడి తుదకు మమ్మెల్లఱ దుఃఖసాగరము నందు ముంచి నేఁడు అకస్మాత్తుగ పరమపదించెను. ఇతఁడు పరులను హేళనజేసి యెఱుంగని యమాయకుఁడును పరోపకారియును సత్యవచనుండునునై యుండెను. మొన్న మీరు చనిపోయిన రెడ్డిని బ్రతికించి యుండిరని గ్రామవాసు లెల్లరును జెప్పుకొనుచుండఁగా వినియుంటిమి. కాన తమరు దయతో వీనిని సహితము బ్రతికించినచో వీనివలన మా గ్రామమునం దార్ష ధర్మము వృద్ధి కాగలద''ని వినయపూర్వకముగా నర్థించిరి.

అంత వీరబ్రహ్మముగారు వారలతో ''నాయనలారా! చనిపోయిన వారలు తిరిగి జీవించుట దుస్తరము. మరణించిన వారలనెల్ల పునర్జీవితులుగా నొనరించు శక్తిసామర్థ్యంబులు నాయందు గలవని మీరలెట్లు నిశ్చయించుకొని యుండిరో నిర్ణయింప జాలకుంటిని. మరణించిన వారలకు ప్రాణదానము నొనరించఁగల శక్తిసామర్థ్యములు దైవాంశా సంభూతుల యందు మాత్రమే గన్పట్టును. దానంజేసి వీనిని గొంపోయి

దహన సంస్కారముల నెఱపుడ"ని మిన్నకుండెను. అంతట వారలు వీరబ్రహ్మేంద్ర స్వాములవారిని పరిహాసము గావించుచు వెనుకకు మరలి యొక వీధియందు వానిని డించి కట్లను విప్పి నాటకము ముగిసినది గాన లెమ్మని తట్టిరి. మరణించిన వాని పగిది నటించుట కంగీకరించిన యా యువకుఁడు నిజంబుగ మరణించియే యుండెను. అంత నామిథ్యావాదులు ఈ యపవాదెవరిపై సోకునోయను భయమునంది శవమును విడచి పారిపోయిరి.

ఆ యనాథ శవమును గూర్చి జనులు చెప్పుకొనగడంగిరి. ఈ వింత విషయము మరణించి యనాథునివలె పడియున్న వాని బంధుమిత్రులకు తెలియుటంజేసి వారలెల్లరును దుఃఖసాగరమున మునింగి యిట్టి యాపదనుండి రక్షింపగలవారలెవ్వరును లేరని గ్రహించి జాగుసేయక వీరబ్రహ్మేంద్ర స్వాములవారి చెంతజేరి వందన సహస్రము లర్పించి "స్వామీ! హాస్యమునకై మిమ్ముల నవమానింప పూనుకొనిన యకృత్యముచే మా బిడ్డ మరణించెను. దుర్జన సహవాస మిట్టి యాపదలను తెచ్చుటయందు వింతలేదు. సహజముగా మా బిడ్డ యితరుల నెక్కసక్కెము గావించు గుణము లేనివాఁడు. మిమ్ముల నధిక్షేపించుట కియ్యకొనని వాఁడగుటంజేసి స్నేహధర్మము ననుసరించి స్నేహితుల మాటను కాదనలేక చచ్చినవాని పగిది నటించుట కంగీకరించి యుండును. తమ శక్తిసామర్థ్యంబుల నెఱుంగక యొనరించిన యీ యపరాధమును మన్నించి రక్షించుదనుక మీ పాదములను విడువజాలము"ని యేడ్వదొడంగిరి.



అంత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారు దయార్ద్ర హృదయులై వారి విన్నపము యదార్థమగుటంజేసి వారల కభయప్రదానము గావించి చనిపోయినవాని చెవియందు పంచాక్షరీ మహామంత్రము నూదినచో నతఁడు లేచి కూర్చుండ గలడని తెలుప వారలయందొకఁడు రయంబున బోయి వాని చెవియందా మంత్రమును పఠించెను. మరణించిన యువకుఁడు నిదుర మేల్కాంచిన వాని భంగి లేచి కూర్చుండి యాతని చుట్టును గుమిగూడి యున్న గ్రామస్థుల గాంచి సిగ్గును ఆశ్చర్యమును ముప్పిరిగొన జరిగిన యదంతవెల్ల వారి వలన నెఱింగి పరుగున శివాలయమున కేగి స్వామి పాదములపై వ్రాలి ప్రస్తుతింప తొడంగెను. వీరబ్రహ్మేంద్ర స్వాములవారి యా నిగ్రహానుగ్రహ సామర్థ్యంబునకు జనులు మిగుల నచ్చెరువందుచు వినయ విధేయతలతో మెలంగఁ జొచ్చిరి.

## కాలజ్ఞానబోధ

అంత స్వాములవారు పెదకొమర్ల గ్రామవాసులకు కాలజ్ఞానమును వివరింప సంకల్పించి "నాయనలారా! నన్ను మీరు తాంత్రికునిగ భావించియుండుటచే మీపై నాకెట్టి కోపమును లేదు. అజ్ఞాన వశంబున మానవులనేక విధంబులగు

దుష్కృత్యముల నిర్వహించు చుందురు. అట్టి వారలకు జ్ఞాన మార్గము నుపదేశించి ధర్మమును పునరుద్ధరించుటయే నా కర్తవ్యము. నేను మీకు కాలజ్ఞాన రహస్యంబుల వివరింప సంకల్పించితిని. కాలజ్ఞానమును నిత్యమును పారాయణము చేయుచు పూజించుచు నన్ను తలంచుకొనువారు ఇహపర సుఖంబుల రెంటిని పొందగలరు.

శ్రీ మద్రాజాధి రాజరాజ పరమేశ్వర రాజ చూడా మణి పంచరాజ బహురాజ పరమరాజ రాజోత్తమ చరాచర నారాయణ నామక ఆత్రేయ గోత్ర పవిత్ర సోమ వంశోద్భవ కేత నామకులైన వేంకట నామ పుత్ర జగన్నాధు రత్నాకర కనకగిరి నివాసులై అంగీరస నామ సంవత్సర చైత్ర శుద్ధ నవమీ గురి గురి। ముద్దు గురి। బాల గురి। ఈ భూదేవి ఆకాశవాణి అమర సోమ సూర్యులు ఈ జగన్నాధు ఈ జగత్రయమెల్ల ఈ కుమారుని కీర్తి నిచ్చితిమి. మనస్సులో శంకల రంగ వర్ణ బ్రహ్మము మీద జగదేక నాథా। సర్వేశా చక్రధర్మాత్మా। రాజేంద్రు రంగని మహిమ। లక్ష్మీకళత్ర కారుణ్యం। మీద దినదినము కని పించితిమి। మహిమాత్మము శ్రీ రంగ జయకుమారా! శ్రీ వీరాత్మా జయ జయ ధర్మజపుత్రా। జయ జయ కస్తూరి శ్రీరంగా। మానవనాథా వేంకటేశా। జయ జయ। ఆచంద్ర సూర్యకాంతులుగా రంగరాజను వార్త పట్టాభి షేకంబు। పరమ పున్నమ మీద వంగని మహిమ తెలి



యంగ లేరు। ధర్మజుని పుట్టుక ఎరుంగలేరు। తూర్పున గురు మకరమందు శీఘ్రం శీఘ్రం। సంభ్రమమస్తు। ఐశ్వర్య మస్తు। ఆరోగ్య మస్తు। బ్రహ్మాండ మేకో అనంత మస్తు। కావేటి రంగప్ప కట్టడి చేయును। ఆ మీదట వార్తలు దిక్కు దిక్కులకు వచ్చును. కుమారుడు వీరధర్మజ హస్త మహిమ జీర్ణ దేహంబు హేమ వర్ణ బు దివ్య దేహమిచ్చెను. వాకుడాకులతో వన్నెయిచ్చె। చామరాందోళిక చక్రాంకి తము మీదయే వేదమునైన యెత్తి చదువ నా కుమారుండు వీరధర్మజ మను వివరము-పాపాలకు పరిహారము పకపక నవ్వును వాలుట్ల రంగనాయకులు పసిబాలురతో మాటలాడి పోవును శ్రీరామా। నిన్న నేను రంగని వద్దకు రావుగా రమ్మంటిని. అయ్యయ్యో। వద్దటినా నీకు అది భావ్యము కాదంటిని. రంగేశుని రంగని మహిమ రాజ్యాలవారు నన్ను కొలచెదరు అన్ని నామములను నా కుమారునకే యిచ్చి తిమి. నేను త్తరము నుంచి ఉద్భవమై పండ్రెండు ఏండ్లు అజ్ఞాత వాసము చేసి ఆటుమీద ఉపవాసంబులచే స్రుక్కి జీర్ణ దేహము మీద మరుగు కొండలు మూడు దాటి సూర్యమండలమునకు వచ్చి సూర్యమండల వృషభ నందీశ్వరునిమీద శ్రీరాములు వస్తూయున్నాడు. నేను భాగవతము వెంటనే తెస్తూ యున్నాను. నేను కావేటి రంగప్ప మహిమచే దారిద్ర్యం నాశనం చేయ ప్రొద్దు। కావేటి రంగప్ప మహిమచే సకు టుంబము పదునొకండవనాటి యవతారము మీద ఓం కాని

టిలో నుండెను రంగ జయ దేవా । ఓం బ్రహ్మచరితా । ఓం రాజరాజాత్మ । ఓం రంగ నాథాత్మ । ఓం ఆది వేంకటపుత । ఆది సూర్య సమన్విత లోకానికెల్లా సూర్యుడొక్కడే మా కుమారుడు. లోకమెల్ల ఏలువాడొక్కడే! కావేటిరంగని మహిమ కైలాసము నుంచి యిరువది నాలుగు ఏండ్లుండును. ఇరువదియైదవ ఏట మా వద్దకు వచ్చును. సన్యాసి వేషంబు సంతోషంబుమీద సాక్షాత్ రామ ధర్మజమూర్తి ఉద్భవము. సర్వాత్మ సర్వే సర్వనాటకధారి సదోపవాసములు విడిపించి భోజనము చేయ కట్టడి చేసితిమి. తెల్లకోకలు తిరుమణి త్రిచూర్ణముతో కట్టడి చేసితిమి. అపుడు నా మహిమ చూపుదును. ఆ లోజన్మ ప్రకృతి షణ్మతములకు భేదము లేని పలుకులో పలికే విరాట్టు అతడె నేను. నేనే తాను. వేంకటనాథుని ఆడిపాడుదురు. మాయ వేషధరుల సాంగత్యములు పదులు రెండు పంచకాలు రెండు ప్రకాశార్థగీత నా భక్తులే శ్రేష్ఠము. బ్రహ్మచారి ఆశ్రమమే శాశ్వతము ఇది అప్రమేయము చేసినవారు దురితాకు దుల్లినటుల దుల్లుదురు. నా మహిమ యెఱుగని ద్రోహులెల్ల చీమల పుట్టలు మడచినట్లు మడచెదరు. నా వచన శాపమున పోవుదురు నా స్మరణ జేసిన మానవుడు నా భక్తులే శ్రేష్ఠమని నాయకుడు శివుడు మెచ్చెను. కాళ కులములో పుట్టును. ఆ తీరు మునులెల్ల వారికి అరచేత కంకణము అమరగట్టితిమి. నళపింగళ నాతో ఇష్టము చేసి యుండును. కనుక ఆంగీరస సంవత్సరమే గురి



గురి సగురి ముద్దుగురి బాలగురి. ప్రజోత్పత్తి సంవత్సరము బ్రహ్మ. బ్రహ్మము మీద సోమసూర్యాగ్నులు రాజాత్మ రంగేశు పాదమాన । త్రిభువనములెల్ల జయ జయ ధ్వనిచేత సిద్ధాంత మెల్లకనబడ దెలిపితిమి. అచ్యుత! అనంతరంగా! ధూర్తులమీద శ్రీరంగరాజా నృపత్వము శ్రీరంగ దేవా । శ్రీరంగనాథేశా । రంగనిపాదమేసాక్షి । వ్రాసినదంత తథ్యం కాపు. వేంకటనాథు కృతార్థపూజ వేడ్కతోను ఆమీద నాపేరు ఆదికేశవుడంటిని. దేవదేవో రంగ పంచశక్తులతో భూమండలము కరిష్యే." *

-అని కాలజ్ఞానబోధ గావించిరి. జనులు మిగుల యానందించిరి.

---

* ఈ కాలజ్ఞానము భక్తురాలగు కీర్తిశేషులు వానపల్లి గంగమ్మగారు పఠించిన విధముగనే వ్రాయబడినది. భాషాదోషములు సవరింపలేదు. దీనిని చదువగా చదువుగా భావములు బోధపడగలవు.

ఉదా :- భోజనము చేయ కట్టడి సేసితిమి=సత్యాగ్రహము చేయ నిర్ణయము.

తెల్లకోకలు=ఖద్దరు వస్త్రములు.

వేంకటనాథుని ఆడిపాడుదురు = తిరుపతిదేవుని భక్తి హెచ్చును.

## స్వప్న వృత్తాంతము

శాంత స్వభావుండును సదాచారసంపన్నుండునునగు శివకోటయ్య వీరబ్రహ్మేంద్రస్వాములవారి మాహాత్మ్యమును వినియుండియు నాతని దర్శింప యత్నింపలేదు. అతనిని దర్శించు నెడ నాతని పుత్రిక యొక్క దృఢసంకల్పము స్మరణకువచ్చి దుఃఖకారణమగునని వెఱగంది యా విషయమును మఱచుట కహర్నిశలును యత్నించుచుండెను. అయ్యది గ్రహించిన శ్రీ వీరబ్రహ్మేంద్రస్వాముల వారొక నాటిరేయి శివకోటయ్యకు స్వప్నము నందొక జ్యోతివలె గన్పట్టి "నీ పుత్రికను శివాలయము నందు వసించుచున్న భగవదంశా సంభూతుండగు వీరబ్రహ్మమున కిచ్చి యుద్వాహము గావింపుము. నియతం కురు కర్మత్వం-నీకు విధింపబడిన పనిని నీవు చేయుము. అట్లు చేయనిచో నీ బిడ్డ ప్రాణత్యాగము గావించును. ఆలస్యం అమృతం విషం-జాగు చేయుట వలన అమృతము సహితము విషముగా మారగలద"ని హెచ్చరించి యదృశ్యం బయ్యెను.

ఆ రేయి శివకోటయ్య ధర్మపత్నికి సహితము కల యందొక యెఱుకలసాని రూపంబున సోది పలుకవచ్చి 'నీ కుమార్తెకు వరుఁడు ఈ గ్రామము నందలి శివాలయము నందె గలడు. అతఁడు సామాన్యుఁడుగాడు. నారాయణాంశా సంభూతుఁడు.' అని తెలిపియుండెను. మరునాడుదయము



నందా దంపతులు తమ తమ స్వప్నవృత్తాంతములను ముచ్చటించుకొని యాశ్చర్యపడిరి. తమ కుమార్తెయును ఎడనెడ వారికి శ్రీ వీరబ్రహ్మేంద్రస్వాములవారి మాహాత్మ్యమును వివరించుచు వారలయందు మానసిక పరివర్తనము గావింప యత్నించుచుండెను. ఆమె ప్రయత్నమా స్వప్నవృత్తాంతముతో సఫలీకృత మయ్యెను.

శివకోటయ్య భార్య తన భర్తను శివాలయంబున కేగి స్వామిని భోజనమునకై ఆహ్వానింప కోరెను. అంత శివకోటయ్య తారాబల చంద్రబలములు చూచుకొని నాడు సాధనతార యగుటంజేసి ధైర్యము వహించి స్వామి చెంత కేగెను. స్వామి జపనిష్ఠ యందుండుట వలన యాతనిని పలుకరించుచో ప్రమాదము సంభవించునని యెఱింగినవాఁడగుటంజేసి యచ్చటనే ఆసీనుఁడై యుండెను.

## ఆతిథ్యాహ్వానము

శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారు జపము ముగించి బాహ్యదృష్టికి వచ్చిరి. అంత శివకోటయ్య కుశల ప్రశ్నంబుఁ గావించి "స్వామీ! తమకులంబేది? మీ పేరేమి? మీరే గ్రామంబున యుద్భవించిరి? జననీ జనకులెవ్వరు? మీరు సర్వసంగ పరిత్యాగులై ఈ శివాలయము నందుండ కతంబేమి?" యని యడుగ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారు చిఱునగవు లొలికించుచు కోటయ్య యాగమనము

నతు కారణమును దివ్యదృష్టిచే నెఱింగి "ఇట్టి ప్రశ్నలన్నియు నీ ప్రకృతి దేహంబునకు సంబంధించినవి కాని జీవాత్మకు జెందనేరవు. నీవడిగిన ప్రశ్నలయందు నాకెట్టి ప్రయోజనమును లేదు. నేను ఏకాకిని. నా కెవ్వరును లేరు. ఈ విశ్వమే నా కుటుంబము. ఇందలి రహస్యము సులభముగ బోధపడదు. ప్రకృతి దేహమునకు సంబంధించి నీవడిగిన ప్రశ్నములకు తగు సమాధానంబుల నొసంగుట నా విధ్యుక్తధర్మము. నేను విశ్వబ్రాహ్మణ వంశమున జన్మించియుంటిని. నన్ను వీరబ్రహ్మమని వ్యవహరించు చుందురు నా స్వగ్రామము కంది మల్లయ పల్లె. నేను శివాలయంబుననేగాక భక్తలెచ్చోట నుందురో యచ్చోట నివసించు చుందును. నా నివాసమునకు స్థలనిర్దేశము లేదు." అని వివరించెను. అంత శివకోటయ్య స్వకులాభిమానమును వహించి యానందముతో "మహాత్మా! మేమును విశ్వబ్రాహ్మణ వంశజులమై యుంటిమి. ఈ దివసంబున మా గృహంబునకు విచ్చేసి మాచే నొసంగబడు నాతిథ్యమును స్వీకరించి మమ్ము కృతార్థుల కావింప కోరుచుంటిని." అనెను. అంత వీర బ్రహ్మముగారు "అయ్యా! మీ యింటికి వచ్చుటకు నాకెట్టి యభ్యంతరమును లేదు. కాని యీ పూటకు సరిపడు రాగి సంగటి నా చెంత కలదు. మీ కంగీకారమగుచో మీ పంక్తిని కూర్చుండి దానినే భుజింపగలవ"ని పలుక శివకోటయ్య చేయునది లేక శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారి యిష్టాను



సారము చేయుటకు నంగీకరించి తన గృహంబునకు తోడ్కొని పోయెను.

## మాహాత్మ్య ప్రదర్శనము

శివకోటయ్య శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారికి యథోచితముగ నతిథిమర్యాదల గావించి యుచితాసనమున కూర్చుండ నియోగించి సంభాషింప దొడంగెను. వారి సంభాషణము నందు సందర్భవశమున శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారు నందికొండ యందలి పాపాఘ్ని మఠాధ్యక్షులగు యెనమదల వీరభోజయాచార్యులకును వారి ధర్మపత్ని వీరపాపమాంబకును దత్తపుత్రులని గ్రహించెను. తదనంతరమా శివకోటయ్య స్వాములవారిని భోజనార్థము లెండని కోరంగ "అయ్యా! నాయొద్ద నీ పూటకు సరిపడు రాగి సంకటి కలదని చెప్పియుంటిని. ఈ సంకటి ముద్దను నా విస్తరయందు వడ్డనచేయు నేర్పాటుచేయుడ"ని పలికి రాగి సంకటి మూట నొసంగ దాని నాతఁడు తన ధర్మపత్ని కొసంగెను. తదనంతరమా స్వామి పాదప్రక్షాళనము గావించుకొని భోజనార్థియై శివకోటయ్యతో సహపంక్తి యందు ఆశీనుండై అతనితో భాషింపుచు నిట్లు పలికెను.

శ్లో॥ అప్యేక పంక్త్యా నాశ్నీయాద్బ్రాహ్మణైస్స్వజనైరపి ।
కోహి జానాతి కింకస్య ప్రచ్ఛన్నం పాతకం భవేత్ ॥

శ్లో॥ ఏకపంక్త్యుప విష్టానాం దుష్కృతం యద్దురాత్మనాం।
సర్వేషాం తత్సమం తావద్యావ త్వం క్తిర్నభిద్యతే ॥
(పరా. మాధ. బృహస్పతిః)

బ్రహ్మజ్ఞానమును పొందినవాఁడు స్వబంధువుఁతోడ నైనను ఏకపంక్తి యందు కూర్చొని భుజింప గూడదు. ప్రచ్ఛన్నముగ నెవ్వఁడే పాతకము నొనర్చెనో ఎవఁడెఱుంగును ? సర్వసాక్షియగు భగవంతునకు మాత్రమే యా పాప విషయము తెలియగలదు. ఒక పంక్తియందు కూర్చొని యున్న దురాత్ముల యొక్క పాపము అంతయు పంక్తి భేదము లేనంత వఱకు అందఱకు సమానమగును. కనుక——

శ్లో॥ ఉదకంచ తృణం భస్మద్వారం పంథా స్తథైవచ।
ఏభిర న్తరితం కృత్వాపంక్తి దోషోన విద్యతే ॥
(పరా. మాధ, యమః)

అన్యోన్యము ఉదకమో తృణమో భస్మమో ద్వారమో లేక మార్గమో వ్యవధానమున్నచో పంక్తి దోషము కలుగదు.

దానంజేసి నేనితరుల ప్రక్క నాసీనుండనై భుజింప రాదు. నీవు సత్కర్మానుష్ఠానము నెఱపువాఁడవును, పాపభీతి గలవాఁడవు నగుటంజేసి నీతోసహా పంక్తి యందు కూర్చుండుట కంగీకరించి యుంటిని. నాకిచట తృణముతోగాని, సలిలముతోగాని, విభూతితోగాని పనిలేదు.'' అని తెలిపిన తదనంతరము గోవిందమ్మ తల్లి శివకోటయ్యకు భోజనము



వడ్డించెను. స్వామి వారికి వారు తెచ్చిన సంకటి ముద్దను వడ్డించు నిమిత్తము వారి మూటను విప్పిచూడఁగ నందు కమ్మని సువాసనల వెదజల్లుచు అప్పుడే పచనము గావించిన పంచభక్ష్య పరమాన్నములు గన్పట్టెను. ఆమె ఆ పదార్థముల నన్నింటిని రజిత పళ్లెరము నందుంచుకొనివచ్చి భర్తకు చూపెను. ఆ దంపతులిరువురకు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారి శక్తికి యమితానందమును ఆశ్చర్యమును కలుగజేసినవి.

భోజనానంతరము శివకోటయ్య స్వాముల వారిని "స్వామీ ! తమ యమృత హస్తముతో మాకు తీర్థమును ప్రసాదింపుడు"-అని కోరి వారొసంగిన తీర్థమును కన్నుల కద్దుకొని స్వీకరించిరి. తదనంతరము గోవిందమ్మను స్వాముల వారి చెంతకు గొనివచ్చి "చిరంజీవీ ! స్వామికి నమస్కరించి వారొసంగు తీర్థంబును పుచ్చుకొనుము''ని పలికిరి. అంత గోవిందమ్మ సిగ్గుతో తల వంచుకొని ముఖమున చిఱునగవు తాండవింప స్వామి చెంత నమస్కరించుచు నిలువబడెను. స్వాముల వారామెను దీవించి తీర్థప్రసాదము నొసంగి "సౌభాగ్యవతీ ! నీవు సామాన్య వనితవుకావు కామాక్షీ వరప్రసాదినివి. లోకోద్ధరణ కార్యభారము నీపై గలదు అట్టి నీవు సామాన్యయువతుల భంగి సిగ్గు చెందుట భావ్యము కాదు''-అని పలికి తదనంతర మా కుటుంబ సభ్యులకు కాల జ్ఞాన రహస్యంబుల బోధించి శివాలయంబునకు వెడలెను

## వివాహము

ఒక సుముహూర్తంబున శివకోటయ్య స్వామి చెంత కేగి తమ పుత్రికను వివాహము చేసికొనుడని యాచించెను. అంత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారు తలయూచి "అలనాడు మీ యింట రాగి సంకటిని భుజించి యుంటిని. వివాహాత్పూర్వము సంబంధ బాంధవ్యములను కలుపుకొన నెంచినవారు భోజనము గావించుట యాంధ్రుల సంప్రదాయము. కాకపోవుటంజేసి గతికిన యతుకదను నానుడి ప్రసిద్ధమయ్యెను. మీ కోరిక నే నెఱుంగుదును. గోవిందమ్మ నాకు ధర్మపత్ని యగునని యెఱింగినవాఁడ నగుటంజేసి యీ గ్రామంబున చరింప దొడంగితిని. వివాహంబు నా కెట్టి యభ్యంతరమును లేదు" అని పలికి యొక ముహూర్తమును గురుబలయుతముగ నిర్ణయించి వ్రాసి శివకోటయ్యకు ఇచ్చెను. శివకోటయ్య వల్లెయని యింటికి వచ్చి సిద్ధాంత గ్రన్థమున దగ్గఱ నుంచుకొని ముహూర్తబలమును పరిశీలించి యా ముహూర్తమునకు పుట్టిన బలసంపదకు అచ్చెరువునంది వివాహ ప్రయత్నముల నొనరించి సకలబంధుమిత్ర వర్గంబునకును ఆహ్వాన పత్రికల నంపెను.

ఆ సుహూర్తంబున సకల జనుల సమక్షంబున కన్యాదానము గావించెను. స్వామి మాహాత్మ్యమును గుఱితించిన యా గ్రామవాసులెల్లరును యథోచితంబుగ కానుకలను సమర్పించిరి. తదనంతరము శివకోటయ్య తన తనయను గాంచి "తల్లీ! నీకతంబున లోకపూజ్యుండగు మహాత్ముండు



నాకు అల్లుడయ్యెను. మా వంశము తరించినది. ఇక నీవు ఆ విభుని యడుగు జాడలయందు నడచుకొనుచు పుట్టినింటికి మెట్టినింటికి కీర్తి ప్రతిష్ఠల నార్జింపుము. పుత్రపౌత్రాభివృద్ధిని పొందుమ"ని దీవించి యల్లునకు ఒప్పగించెను. శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారు అత్తవారి యింటియందు మూడు మాసములుండి తదనంతరము స్వగ్రామమున కేగ సంకల్పించెను.

అత్త వారింటి కేగనున్న గోవిందమ్మను గాంచి యామె తల్లిదండ్రులు పొంగిపొరలుచు వచ్చుచున్న దుఃఖము నాపుకొనుచు ఆమెకు పతివ్రతా ధర్మములను బోధింప సంకల్పించి—

"చిరంజీవీ! సౌభాగ్యవతీ! మా పలుకులను శ్రద్ధగా నాలింపుము. నీ భర్త పురాణపురుషుఁడు. అతనిని భక్తి శ్రద్ధలతో సేవించి పుట్టినింటికి మెట్టినింటికి కీర్తి తెమ్ము. భర్త యనుమతి లేక ఎట్టి కార్యమును చేయకుము. అతిథి అభ్యాగతులను ఆదరింపుము. సేవకులను నీచముగా జూడకుము. సర్వసాక్షి యగు నీ భర్త చెంత నీ కెట్టి లోపమును గలుగనేరదు." అని బోధించి తమ బిడ్డను కౌగలించుకొని నేత్రజలమును గోవిందమ్మ చూచిన బాధ పడునని భావించి రహస్యముగా కండ్లనత్తుకొనిరి. ఇంతలో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారచ్చోటికి విచ్చేసి యత్తమామల యనుజ్ఞను

గైకొని తన భార్యను వెంటనిడుకొని తన స్వగ్రామంబగు కందిమల్లయ్యపల్లెకు ఏతెంచెను.

## తీర్థయాత్రాచరణము

శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారి మాహాత్మ్యము నెఱింగిన కందిమల్లయ్యపల్లె గ్రామవాసులు వారి రాకకు మిగుల సంతసించి వారికి వలయు సదుపాయములను గావించిరి. స్వాములవారు వారిచెంత కేతెంచు భక్తగణమునకు జ్ఞానభిక్ష ప్రసాదించుచు కాలము గడపుచుండెను.

కొంతకాలము గడచిన యనంతరము గోవిందమ్మకు సకల తీర్థములను సేవించ వలయునను సంకల్ప ముదయించెను. ఆమె తనకు కలిగిన సత్సంకల్పమును భర్త కెరిగించగ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారును మిగుల సంతసించి వల్లె యనిరి. గోవిందమ్మగారిని వెంటనిడుకొని యాత్రార్థులై పోవుటకు వలయు సన్నాహముల గావించుచుండెను. స్వాములవారు పత్నీ సమేతంబుగ యాత్రల కేగనున్నారనియెడు సద్విషయమును గ్రామస్థులందఱు నెఱింగిరి. స్వాములవారితో వెడలినచో సకల తీర్థములను తృప్తికరముగ సందర్శించి ఆయా క్షేత్ర మాహాత్మ్యములను స్వాములవారి ముఖంబున వినందగు అవకాశము కలుగునని తలంచిన కొందఱు భక్తులు స్వాములవారి ననుమతిని పొంది వారితో ప్రయాణమైరి.



శ్రీ వీరబ్రహ్మేంద్రస్వాములవారు భక్తులను తన ధర్మపత్నిని వెంటనిడుకొని మహారణ్యంబులంబడి పోవుచు మార్గమధ్యంబునంగల యాశ్రమములయందు మార్గాయాసమును దీర్చికొనుచు మునిపుంగవులతో సంభాషించుచు నందుగల వింతలను విశేషంబులను గోవిందమ్మకును భక్తులకును జూపుచు తుదకు కాశీనగరము చేరుకొనిరి. స్వాములవారి యాగమన వార్త ఆనందభైరవ యోగికి తెలియుటం జేసి యాతఁడు శిష్యసమేతంబుగ స్వాములవారి విడిదిగృహంబునకు విచ్చేసి సాష్టాంగ వందనము లాచరించి యాశీర్వచనముల నొందెను. తదనంతరము స్వాములవారు ఆనందభైరవ యోగిని కుశలప్రశ్నంబుల నడిగి తదనంతరంబ "బిడ్డా! నీవు శరీరమును త్యాగము చేయు కాలము సమీపించినది. నీవు గోహత్యా దోషపరిహారమునకై నేనొసంగిన మంత్రరాజమును నిర్మలచిత్తముతో జపించుచు జనులకు జ్ఞానభిక్ష ప్రసాదించుచుండుట నాకెంతయు ముదమును గూర్చుచున్నది. నీవు గోహత్య జేయుటవలన గోమాంస భక్షకుల యింట నుద్భవించవలసి యున్నది. నీవు ముడుమాల యను పల్లెయందు మహ్మదీయుల యింట యుద్భవించి నాకు శిష్యుండవు కాగలవు." అని పలికెను. సద్గురుని పలుకులకు శిష్యుం డపరిమితానందము నంది యాధ్యాత్మిక విషయ సంభాషణమునకు గడంగెను. సంభాషణా వశంబున కాశీయందలి పండిత ప్రకాండులెల్లరును పతంజలి వర్ధంతిని జరుపుచుండిరని విన్న

వించి యా సభకు విచ్చేయుడని ప్రార్థించెను. అంత స్వాములవారు "నాయనా! నా సోదరుని వర్ధంతికి నేను రాకుండుట న్యాయముకాదు. నీ కోరిక ననుసరించి శిష్య సమేతముగా రాగలన"ని యభయము నొసంగి యాశీర్వదించి పంపెను.

మఱుదినమున శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారు పత్నీసమేతంబుగ నచోటి కేగెను. మందరమెల్ల పండితులతో కలకల లాడుచుండెను. కార్యనిర్వాహక వర్గమువారు సతీసమేతుండగు స్వాములవారికెదురేగి దోడ్తెచ్చి యుచితాసనంబుల గూర్చుండ నియోగించిరి.

సభ జయప్రదముగ జరుగుచుండ సభాధ్యక్షుండగు జయరాం ఝా స్వాములవారిని పతంజలిని గూర్చి యుపన్యసింప గోరెను. అంత స్వాములవారు చిరునగవు లొలకించుచు వేదికపై కేతెంచి గీర్వాణ (సంస్కృత) భాషయందుపన్యసింప దొడంగెను.

## పతంజలి మహర్షి

శ్లో॥ హరితల్ప హరాంఘ్రి నూపురజ్మా।
ధర సౌమిత్రి బలాత్రి పుత్రజన్మా॥

శ్రీమన్నారాయణుని తల్పమును, పరమశివుని యంఘ్రినూపురమును, భూభారమును మోయువాడును, కోదండరామచంద్రుని సోదరుండగు[illegible], శ్రీకృష్ణుని సోదరుండగు బల



రాముడును నగు ఆదిశేషుడు అత్రిసంతతి యందలి ఆత్రేయునకు గొనికాదేవికి పుత్రుడుగా నవతరించెను. అతడే పతంజలి నామధేయుడై మనోవాక్కాయముల పరిశుద్ధికై మూడు మహాగ్రంథములను రచించి యుండెను. అందు పతంజలి యోగసూత్రములచే మనశ్శుద్ధియును, వ్యాకరణ మహాభాష్యముచే వాక్శుద్ధియును, చరక సంహిత యనెడు ఆయుర్వేద వైద్యగ్రంథముచే కాయశుద్ధియు పొందగలరు.

పతంజలి మహర్షి ప్రథమమున తన వ్యాకరణ విధానము నుపదేశింప దలంచి మునికుమారుల రావించియుండెను. వ్యాకరణము నధ్యయనము చేయదలంచి వేయిమంది యరుదెంచిరి.

విష్ణుదేవుడు గుణపతి యను బ్రాహ్మణ దంపతులకు సుఖదేవర్షి యాశ్రమ సమీపమున భూపాలగ్రామమున జన్మించిన సుఖదత్తుడు సకల శాస్త్రములను చదివి గౌడదేశమున కేగి జిష్ణుదేవుండను తపస్వి గుహాముఖంబున తపంబొనర్చి యాముని సత్తమునిచే మంత్రోపదేశమును పొందెను. తపస్సిద్ధి గల్గింప గౌడపాదుడను పేరు ప్రసిద్ధమయ్యెను. ఈయన శ్రీచక్రమున పరదేవతారాధన మొనర్చుచు సుభగోదయమను శాక్తేయగ్రంథమును రచించెను. మాండూక్యోపనిషత్తునకు కారికలు రచియించెను. గంగోత్తరికి పశ్చిమ దిశగా నున్న పర్వతముపై [illegible]చరించుచు సిద్ధిచెందుట వలన యా పర్వతమును



పతంజలి మహర్షి



మనము గౌడపాద పర్వతమని వ్యవహారించు చున్నారము. ఆ గౌడపాదులును వ్యాకరణ జిజ్ఞాసచే పతంజలి మహర్షి పిలువంగా వచ్చిన వేయిశిష్యుల యందు నొక్కడయ్యెను.

పతంజలి వారలను గూర్చుండ నియమించి తన యుపదేశము ముగియువరకు నందెవ్వరును. నా తావువిడువ రాదనియు, విడచిన వారికి బ్రహ్మరాక్షసత్వము ప్రాప్తించు ననియు శాసించెను. మనుష్యరూపమున నొక నోటితో బోధించుట దుస్తరమని భావించి శిష్యుల కెదురుగ నొక తెర నేర్పాటు గావించి యా తెరలోని కేగి తన పూర్వాకారమగు సర్పరూపంబున వేయి జిహ్వలతో నుపదేశింప ప్రారంభించెను. గురుడట్లు ఎట్లు చెప్పగలుగు చుండెనా యను సందియము కల విద్యార్థులయందొక యవివేకి తెర తొలగించి చూచెను. నిజరూపమున నున్న పతంజలియొక్క వేయి విషజ్వాలా వాయువులు శిష్యబృందముపై వ్యాపింప గౌడపాదుడు తప్పించుకొనంగా మిగిలిన వారలెల్లరు మరణించిరి. ఆదిశేషుండగు పతంజలి జరిగిన దానికి మిగుల చింతించి యేమిచేయుటకును తోచక తప్పించుకొని బయటపడిన మునికుమారుని రావించి యాతనిని పరీక్షించెను. అతనికి వ్యాకరణ జ్ఞానమంతయు కలిగినందులకై మిగుల సంతసించి [illegible] గౌడపాదుడని యెఱింగి తదనంతరము 'వత్సా! [illegible] నా యాజ్ఞ మీరి తప్పించుకొని పోయితివి గాన నీవిక బ్రహ్మరాక్షసత్వమును పొంది నర్మదాతీరమున ఉత్తర

దక్షిణంబుల కరుగు పెద్ద బాట ప్రక్కగల రావిచెట్టుపై వసించుచు దారి నేగు వారల కగపడక యే పక్ ధాతువునకు ఇష్టజేర్చిన నేమగునని ప్రశ్నించు చుండుము. నా బోధ నెరుంగని వారికయ్యది వక్తం అని తోచుచుండును. తాన యట్లు చెప్పుచుందురు. నేనిక ప్రయత్నము లారంభించి చంద్రవర్మ యను బ్రాహ్మణ బాలునిగ నుద్భవించి యా మార్గంబున నీచెంత కేతెంచినపుడు "పక్వమ్" అను జవాబు నొసంగుదును. అంత నీ బ్రహ్మరాక్షసత్వము తొలంగునని పలికెను. ఈ సందర్భమునందు వ్యాకరణ శాస్త్రమగు సిద్ధాంత కౌముది యందలి 'పకోవః' అను పాణిని సూత్రము మేరకు అట్టి రూపము 'పక్వం' అని యగును గాని 'పక్తం' కానేరదని మనస్సునందుంచుకొన వలయును.

గౌడపాదుండు గురుని యాజ్ఞ ననుసరించి బ్రహ్మరాక్షసియై నర్మదా నదీతీరమున గల యా రావిచెట్టుపై వాసము చేయుచు నా త్రోవ పోవువారల నెల్ల ప్రశ్నించు చుండెను. చిరకాలమునకు చంద్రవర్మ యా మార్గమున బోవుచు గౌడపాద బ్రహ్మరాసునకు 'పక్వమ్' అని సమాధానము నొసంగెను. గౌడపాదుడు తన శాపవిముక్తికి కాలమాసన్నమైనదని గ్రహించి యా చంద్రవర్మను చెట్టుపైకి రావించి వ్రాయ నియమించి తాను చెప్పదొడంగెను. చంద్రవర్మ రావియాకులపై తొమ్మిది దినములాతఁడు చెప్పినదంతయు వ్రాసెను. అయ్యదియే పతంజలికృత మహాభాష్య



మను పేర ప్రసిద్ధమైనది. ఈ చంద్రవర్మ ఆదిశేషుండగు పతంజలి యవతారమని వేఱుగ జెప్పబని లేదు.

చంద్రవర్మ వ్యాకరణ మహాభాష్యమును గౌడపాదుని నుడువుల మేరకు తీసికొనివచ్చుతఱి మార్గమధ్యమున నొక మేక యందు కొంతభాగము తినివేసెను. తక్కినది మాత్రమే యిప్పుడున్న వ్యాకరణ భాష్యముగ నున్నది. మేక తినివేసిన భాగమునకు అజభక్షిత భాష్యమను పేరు గలిగినది. దానం జేసియే నేటికిని నష్టపడి తిరుగరానిదానికి అజభక్షిత భాష్యమను నానుడి వాడుచుందుము.

ఆ చంద్రవర్మ గృహస్థాశ్రమమును స్వీకరింపగోరి ముగ్గురు కన్యలను పెండ్లియాడెను. ఆ ముగ్గురకు ముగ్గురు కుమారులు కలిగిన యనంతరము సన్యాసము స్వీకరించి గోవిందభగవత్పాదుడు లేక గోవిందముని యనబరగి అద్వైతమత స్థాపకుడగు శంకరాచార్యులకు గురుండై తుర్యాశ్రమమును నొసంగెను. దానంజేసియే శంకరభగవత్పాదుల పరంగన యను గ్రంథమున 'జయగోవిందముని స్వచంద్రనామా' యని కీర్తింపబడి యుండెను.

ఆధ్యాత్మికముగను, శారీరకముగను, భాషాపరముగను మానవులభివృద్ధిచెంద యత్నించిన పతంజలి మహర్షి పద్ధతిని జరుపుచున్న మీ యందఱకును ఆశీస్సులు. మీయందఱును భాషాపరముగ పండితులగుటంజేసియే తద్విషయ

ముసే ప్రస్తావించియుంటిమి గాని తదితర యోగశాస్త్ర వైద్యశాస్త్రములపై ప్రసంగింపక నింతటితో ముగింతున"-ని తమ యుపన్యాసమును ముగించిరి. తదనంతరము కొందఱు పండితులుపన్యసించుచు శ్రీ స్వాములవారిని పొగడుచు సభను జయప్రదము గావించిరి.

## స్వగ్రామ ప్రవేశము

సభముగిసిన యనంతరము పండితు లొకరి వెంబడి మరియొకరు స్వామిని దర్శించి యాశీర్వచనములను పొందిరి. స్వాములవారటనుండి గయ ప్రయాగ హరిద్వారము బ్రహ్మకపాలము మొదలగు దివ్యక్షేత్రంబుల దర్శించి దక్షిణాభిముఖులై దక్షిణదేశమునందుగల సకల పుణ్యక్షేత్రములను సందర్శించి కతిపయ దినంబులకు కందిమల్లయ్యపల్లి చేరిరి. వారు గ్రామమునకుచేరు సమయంబునకు గ్రామవాసులెల్లఱును కలిసి యొక మఠమును నిర్మించి యుండిరి. శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారు భక్తులకోరిక ననుసరించి యొక సుముహూర్తంబున ధర్మపత్నీ సమేతంబుగ మఠమునందు ప్రవేశించిరి.

## పుత్రలాభము

కొంతకాలమునకు గోవిందమాంబ గర్భవతియై తొమ్మిదవ మాసమునందు ఒక పుత్రుని ప్రసవించెను. ఆ బిడ్డకు



సిద్ధలింగయ్య అను నామకరణము గావించిరి. సిద్ధలింగయ్య తరువాత ఆ పుణ్యదంపతులకు గోవిందయ్య పోతులూరయ్య, ఓంకారయ్య అనెడు సుపుత్రులును వీరనారాయణమ్మ యను సుపుత్రికయును కలిగిరి.

శివకోటయ్యగారికి పురుషసంతానము లేకపోవుట వలన యల్లుని చెంతకేతెంచి యాతని పుత్రులయందొకరిని తనకు దత్తత నొసంగుమని కోరెను. అంత గోవిందమ్మయును స్వాములవారును కొంచెము యోచించి తమ జ్యేష్ఠ పుత్రుండగు సిద్ధలింగయ్యను దత్తత గావించిరి.

స్వాములవారి పుత్రికా పుత్రులు దినదినాభివృద్ధిని పొందుచు తల్లిదండ్రుల బోధనలను వినుచు విజ్ఞానవంతులైరి. వారలకు యుక్తవయసు ప్రాప్తించిన వెంటనే కోమలపేట యందు గరెమ్మయను వధువును గోవిందయాచార్యునకును, ఉత్పలమర యను గ్రామంబున పాపమ్మ యను వధువును శివరామయ్యకును నిర్ణయించి వివాహములు గావించిరి. తదనంతరము కోమలపేట యందు పార్వతమ్మ యను వధువును పోతులూరయ్యకు నిశ్చయించి వివాహము గావించిరి. అనంతర వత్సరము నందు ఓంకారస్వామికిని వివాహము జరిగెను. తదనంతరము పడమట దేశము నుండి విచ్చేసిన సకల విద్యావేత్తయగు తిరుమలాచార్యస్వామికి శ్రీ వీరనారాయణమ్మ నొసంగి యుద్వాహము గావించిరి. ఆ పుణ్యదంపతులు తమ

బిడ్డలకు వివాహాదుల గావించి తమకు విధింపబడిన ప్రాపంచిక ధర్మమును నిర్వర్తించి యానందించిరి. నిత్యమును మఠమునకు విచ్చేయు భక్తగణంబునకు జ్ఞానభిక్ష ప్రసాదింపుచు కాలము గడుప జొచ్చిరి.

## సిద్ధయ్య జన్మ కథనము

కందిమల్లయ్యపల్లెకు సుమారు పదునైదు కిలోమీటరుల దూరమునందుగల ముడిమాల యను గ్రామమునందు దూదేకుల కులమునకు* చెందిన 'షేక్ పీరుసాహేబు' అనునొక యుత్తమపురుషుడు కలడు. అతని భార్యయగు ఆదంబియును వినయవిధేయతలుగల గృహిణియై యలరారుచుండెను. ఆ పుణ్యదంపతులకు సంతానము కలుగలేదు. వారు సంతానార్థులై ఇస్లాము మతానుసారముగ చేయందగు వ్రతముల నాచరించుచు అల్లాను అనేకవిధంబుల స్తుతించుచు వారింటికి కరుదెంచు ఫకీరుల కన్నవస్త్రాదుల నొసంగి సంతృప్తిపఱచి దీవనల పొందుచుండిరి.

*దూదేకులవారు :- వీరు తరచుగ మహమ్మదీయ మతస్థులుగా గానంబడుచుందురు. కొందఱు మహమ్మదీయుల పండుగలను మాత్రమేగాక హిందువుల పండుగలనుకూడ రహస్యముగ నాచరింతురు. వీరి ప్రధానస్థానము పెన్గొండ యని చెప్పబడుచున్నది. అట వీరికొక మసీదు కలదు తొలుత హిందువులుగ నుండి పిదప నీమతస్వీకరణము గావించిరి.



పలువురు దూదినేకి పఱుపులను టెక్కెలను కుట్టుట వృత్తి కలిగియుందురు. మంగళవాద్యములయందును ప్రవీణులు గన్పట్టుచుందురు. పారశీక దేశమునందు సీస్థాన్ సీమ నేలుచుండిన ఫక్రుద్దీన్ కారణాంతరములచే రాజ్యభ్రష్టుండై ఫకీరై భక్తుండై తిరుచునాపల్లి యందలి టబ్రీకలమ్ అను భక్తునకు శిష్యుండై గుర్వాజ్ఞమేరకొక దంతకాష్టమును (పందుంపుల్ల) పెన్గొండకడ నాటి యది చిగుర్పనట మసీదు గట్టించెననియు, నాతని శిష్యులే దూదేకులసాయిబులనియు జనశ్రుతి గలదు.

సిద్ధయ్యను ఆ ప్రాంతమువారు సిద్దప్ప అందురు.

కొంతకాలమునకు దైవానుగ్రహవశంబున వారికొక కుమారుడు కలిగెను. చిరకాలమునకు కలిగిన యాబిడ్డకు సిద్ధయ్య యనుపేరు పెట్టిరి. ఆ బాలుడు జన్మించినదాదిగ పీరుసాహేబునకు పలువిధంబులగు అభివృద్ధి గన్పట్టెను. వారు సిద్ధయ్యను కడుంగడు ప్రేమతో పెంచుచు నైదవ సంవత్సరమునం దక్షరాభ్యాసము గావించిరి.

ఆ గ్రామమునందు రామయ్యపంతులను పండితుండొకడు కలడు. అతడొక వీధియరుగుపై బాలలను జేర్చి విద్యాబోధనము గావించుచుండెను. సిద్ధయ్యను పీరుసాహేబు రామయ్యపంతులు చెంత విడిచెను. ప్రతి జీవియందును సంస్కారము అంతర్గతముగ నణగియుండును. దాని నుపాధ్యాయుడు బహిర్గతము గావింప యత్నించుచుండును

మేధావియును సకలసద్గుణసంపన్నుండు నగు నుపాధ్యాయుని చెంత విద్య నభ్యసించిన విద్యార్థు లున్నతి పొందగలరు. అట్టి యుపాధ్యాయుఁడు ప్రాప్తించుటయును పురాకృత సుకృతము ననుసరించియె ప్రాప్తించుచుండును రామయ్య బాలురకు పాఠములను బోధించుచు సందర్భాను సారముగ ననేక విషయములను నెఱిగించుచుండెను. పూర్వజన్మసుకృత సంపన్నుడైన సిద్ధయ్య మహమ్మదీయ కుటుంబమునందు జన్మించినను రామయ్య బోధనలవలన మాంసాహార భక్షణమును విసర్జించెను. పూర్వజన్మకృతము ననుసరించి యాతనియందు వినయవిధేయతలు, భూతదయ, అహింస, శాంత శమదమాది సద్గుణంబులును ప్రాప్తించెను. రామయ్య ప్రభావము సిద్ధయ్యపై మిక్కుటముగ నుండెను. అతని బోధనల ననుసరించి సిద్ధయ్య అహర్నిశలును భగవన్నామోచ్ఛారణమునందే కాలము గడుపుచుండెను.

సిద్ధయ్యకు పదునాలుగు వత్సరములు నిండెను. రామయ్య యొకదినమునందు యోగవిద్యనుగూర్చి బోధించుచు సద్గతిని పొందుటకు అర్హుడగు గురువు పూర్వజన్మ సుకృతముననగాని లభించదని పలికెను. అంత సిద్ధయ్య గురు శిష్య ధర్మములనుగూర్చి ప్రశ్నింపఁగ రామయ్య ఇటుల చెప్పదొడంగెను.



## గురుశిష్య ధర్మములు

(క) గురుఁడనఁగా పరమాత్ముఁడు
పరగంగా శిష్యుఁడనగ బటుజీవుడగున్
గురుశిష్య జీవసంపద
గురు తరముగ గూర్చునతఁడు గురువగువేమా ।

శ్లో॥ గుకారశ్చ గుణాతీతో రూపాతీతో రుకారకః ।
గుణరూప విహీన త్వాద్గురు రిత్యభి ధీయతే ॥

శ్లో॥ గుకారశ్చాంధకారస్తు రుకారస్తన్నిదోధకృత్ ।
అంధకార వినాశిత్వాద్గురు రిత్యభిధీయతే ॥

శ్లో॥ గురవో బహవస్సంతి శిష్య విత్తాపహారకాః ।
తమేకం దుర్లభం మన్యే శిష్య హృత్తాపహారకం ॥

ఆ. వె. కల్లగురుఁడు గట్టు నెల్ల కర్మంబులు
మధ్య గురుఁడు గట్టు మంత్రచయము
ఉత్తముండు గట్టు యోగ సామ్రాజ్యంబు
విశ్వదాభిరామ వినరవేమా ॥

ఇత్యాదిగా గల గురుశిష్య ధర్మములనేకము వివరించెను.

అంత సిద్ధయ్య అట్టి సద్గురుండు తన కెచ్చట లభించు నని యడుగఁగా తాను పరిశీలించిన వారలయందు శ్రీ వీరబ్రహ్మేంద్రస్వాములవారట్టి సమర్థులనియు నాతఁడు కందిమల్లయ్యపల్లె గ్రామంబునగల మఠమునందుండెననియు తెల్పెను.

## సిద్ధయ్య ఆగమనము

శ్రీ వీరబ్రహ్మేంద్రస్వాములవారి మహాత్మ్యమును రామన్న పంతులవారివలన విని ఉండుటంజేసి వేదాంతజిజ్ఞాసామానసోద్రేకంబుచే సిద్ధయ్య తన తల్లిదండ్రులకు దెలుపకయే ఒకనాటి రేయి గృహపరిత్యాగము గావించి స్వామిని దర్శింపవలయునను దృఢసంకల్పముతో కందిమల్లయ్యపల్లె చేరెను.

అయ్యది కుగ్రామ మగుటంజేసియు మఠవిషయ మెల్లరకు తెలిసియుండుటజేసియు సిద్ధయ్య ప్రయాసారహితంబుగ మఠమును చేరుకొని రామయ్య చెప్పిన ఆర్ష ధర్మములను స్మరణకు దెచ్చుకొనుచు సింహద్వారముకడ సాష్టాంగ దండ ప్రమాణముల గావించి మొదట కుడిపాదమునుంచి లోనికిం జని యందు తపోనిష్ఠాగరిష్ఠులైయున్న అనేక భక్తులనుగాంచి ఆనందాబ్ధియందు మునింగి తన యదృష్టమునకు కడుంగడు సంతసించి యా భక్తగణమునకు మధ్యభాగమున వ్యాఘ్రాజినమునందు ఆసీనుండై తపోనిష్ఠయందున్న శ్రీవీరబ్రహ్మేంద్రస్వాములవారిని గాంచి సంతోషముతో వారి పాదములపై వ్రాలి సాష్టాంగదండప్రమాణము లాచరించెను. ఆనందభైరవయోగి యాగమనమున కెదురుజూచుచున్న శ్రీ వీరబ్రహ్మేంద్రస్వాములు వానిరాకను గమనించి జపము చాలించి సిద్ధయ్యను తేరిపారం జూచెను. అంత సిద్ధయ్య



పులకితగాత్రుండై గద్గద స్వరంబుతో భక్తిశ్రద్ధలుట్టిపడ స్వామి నిటుల ప్రస్తుతింప దొడంగెను,

## గురుస్తుతి

శ్లో॥ గురుర్బ్రహ్మా గురుర్విష్ణు ర్గురుర్దేవో మహేశ్వరః ।
గురురేకం పరబ్రహ్మ తస్మై శ్రీగురవే నమః ॥

శ్లో॥ అజ్ఞాన తిమిరాంధస్య జ్ఞానాంజన శలాకయా ।
చక్షురున్మీలితం యేన తస్మై శ్రీగురవే నమః ॥

శ్లో॥ అనేకజన్మ సంప్రాప్త కర్మధర్మ విదాహినే ।
జ్ఞానానం ప్రభావేనా తస్మై శ్రీగురవే నమః ॥

శా॥ మాయాకారవృతిన్ కుటుంబశిఖ తన్మధ్యంబున జిక్కి తిం
బాయంజాలక తాపకీలల భవత్పాదాబ్జ సచ్ఛాయకున్
డాయంజేర్చి కృపామృతంబు మెయినిండం జల్లి పాలింపుకో
కాయామోగ్రని కంజముల్నరికి వ్యాఖ్యార్థాసిచే దేశికా॥

ఓ అనంతకోటి బ్రహ్మాండనాయకా! ఆదిమధ్యాంతరహితా! భక్తవరదా! సంపూర్ణావతారా! నాదబిందుకళాధరా! అమనస్కయోగ నిష్ఠాగరిష్ఠా! అఖండమండలాకారా! సచ్చిదానంద స్వరూపా! ప్రకృత్యాంబ గర్భశుక్తి ముక్తాఫలావతారా! శ్రీమద్విరాడ్విశ్వకర్మ వంశోద్భవా! అజ్ఞానాంధకారమున మార్గంబు నెఱుంగనేరక పరితపించుచున్న నన్ను శిష్యునిగ పరిగ్రహించి కాపాడవే!"—అని ప్రార్థించెను.

ఆతని దీనాలాపముల నాలించినస్వామి "ఈప్సితార్థసిద్ధిరస్తు!" అని యాశీర్వదించి కూర్చుండ నియోగించెను.

## మతభేద ప్రభావము

సిద్ధయ్య ఇస్లాముమతమునకు చెందినవాఁడని స్వాముల వారి కుమారులగు గోవిందయ్య పోతులూరయ్య తెలిసికొనిరి అతఁడు మహమ్మదీయుఁడైనను హైందవ సంప్రదాయ బద్ధుఁడుగ నుండుటజూచి మిగుల నాశ్చర్యచకితులైరి. ఆతని వలన మతమునకు అపకీర్తి ప్రాప్తించునని వెఱగంది యాతని నెటులైనను మతమునుండి తొలగించవలయునని సంకల్పించి సామ దాన భేద దండోపాయముల యందు బలవత్తరమగు దండోపాయమును వహింప నెంచి సిద్ధయ్యను మతమునుండి గెంటి వేయుటకు ప్రయత్నించిరి.

సిద్ధయ్య, వారు పలుకుచున్న దుర్భాషలను సహనముతో వినుచు చేయునది లేక "నాయనలారా! యదార్థమును ఆలోచింపుడు జాతిభేదములు శరీరమునకే గాని ఆత్మకు లేవు. హీనకులజుండైన వాల్మీకి యొక ముని ప్రభావ వశంబున తరించెను. మాతంగ కన్యను పరిణయ మాడిన వశిష్ఠుడు బ్రహ్మర్షియయ్యెను. చిన్నవిషయము నొకటి దానిని విన్నవింతును. దయతో నాలింపుడు.

భారత యుద్ధానంతరము కలియుగ ప్రవేశమయ్యెనని తమరెఱుంగనిది కాదు. కలియుగంబున రాజ్యములను పరిపా



లించు రాజులయందు విజ్ఞానము పాండిత్యము లోపించుట వలన స్వార్థపరులగు పండితుల చేతులయందు వారు కీలుబొమ్మలైరి. ధర్మశాస్త్రములు మరుగు పఱచఁబడినవి, ఆపస్తంబ సూత్రములయందు.

శ్లో॥ ధర్మచర్యయాజ ఘన్యోవర్ణః పూర్వం పూర్వం
వర్ణమాపద్యతే జాతి పరివృత్తౌ॥

అని చెప్పబడియున్నది. ధర్మము నాచరించుట వలన నీచకులస్థులు పరమోత్తమ వర్ణములను పొందుదురు. ఏవర్ణమున కెవడు యోగ్యుడో వానికులమునందే గణించ వలయును.

శ్లో॥ అధర్మ చర్యయా పూర్వోవర్ణోజఘన్యం
జఘన్యం వర్ణమాపద్యతే జాతిపరివృత్తౌ॥

అధర్మము నాచరించుటవలన పరమోత్తమ వర్ణముల వారు పరమనీచకులమును పొందుదురు. వారిని ఆ నీచకులమునందే గణించ వలయునని చెప్పబడియున్నది. దీనిని బట్టి ప్రభువు తన సన్నిధానమునందు పండితుల సమక్షమున పరీక్షించి వారివారి గుణకర్మములకు తగినవర్ణములను నిర్ణయించవలయును. ఆ నిర్ణయముతో వ్యక్తికి తగువర్ణమేర్పడుచుండును. అందువలననే మను ధర్మశాస్త్రమునందు.

శ్లో॥ శూద్రో బ్రాహ్మణతామేతి। బ్రాహ్మణశ్చైతి శూద్రతామ్।
క్షత్రియోజ్ఞాతమేవంతు। విద్యాద్వైశ్యాత్త థైవచ॥
(10-16)

ఆతని దీనాలాపముల నాలించినస్వామి "ఈప్సితార్థసిద్ధిరస్తు!" అని యాశీర్వదించి కూర్చుండ నియోగించెను.

## మతభేద ప్రభావము

సిద్ధయ్య ఇస్లాముమతమునకు చెందినవాఁడని స్వాముల వారి కుమారులగు గోవిందయ్య పోతులూరయ్య తెలిసికొనిరి అతఁడు మహమ్మదీయుఁడైనను హైందవ సంప్రదాయ బద్ధుఁడుగ నుండుటజూచి మిగుల నాశ్చర్యచకితులైరి. ఆతని వలన మతమునకు అపకీర్తిప్రాప్తించునని వెఱగంది యాతని నెటులైనను మతమునుండి తొలగించవలయునని సంకల్పించి సామ దాన భేద దండోపాయముల యందు బలవత్తరమగు దండోపాయమును వహింపనెంచి సిద్ధయ్యను మతమునుండి గెంటివేయుటకు ప్రయత్నించిరి.

సిద్ధయ్య, వారు పలుకుచున్న దుర్భాషలను సహనముతో వినుచుచేయునదిలేక "నాయనలారా! యదార్థమును ఆలోచింపుడు జాతిభేదములు శరీరమునకే గాని ఆత్మకులేవు. హీనకులజుండైన వాల్మీకి యొక ముని ప్రభావ వశంబున తరించెను. మాతంగ కన్యను పరిణయ మాడిన వశిష్ఠుడు బ్రహ్మర్షి యయ్యెను. చిన్నవిషయము నొకటి దానిని విన్నవింతును. దయతో నాలింపుడు.

భారత యుద్ధానంతరము కలియుగ ప్రవేశమయ్యెనని తమ కెఱుంగనిది కాదు. కలియుగంబున రాజ్యములను పరిపా



లించు రాజులయందు విజ్ఞానము పాండిత్యము లోపించుట వలన స్వార్థపరులగు పండితుల చేతులయందు వారు కీలుబొమ్మలైరి. ధర్మశాస్త్రములు మరుగు పఱచఁబడినవి, ఆపస్తంబ సూత్రములయందు.

శ్లో॥ ధర్మచర్యయాజ ఘన్యోవర్ణః పూర్వం పూర్వం
వర్ణమాపద్యతే జాతి పరివృత్తౌ॥

అని చెప్పబడియున్నది. ధర్మము నాచరించుట వలన నీచకులస్థులు పరమోత్తమ వర్ణములను పొందుదురు. ఏవర్ణమున కెవడు యోగ్యుడో వానికులమునందే గణించ వలయును.

శ్లో॥ అధర్మ చర్యయా పూర్వోవర్ణోజఘన్యం
జఘన్యం వర్ణమాపద్యతే జాతిపరివృత్తౌ॥

అధర్మము నాచరించుటవలన పరమోత్తమ వర్ణముల వారు పరమనీచకులమును పొందుదురు. వారిని ఆ నీచకులమునందే గణించ వలయునని చెప్పబడియున్నది. దీనిని బట్టి ప్రభువు తన సన్నిధానమునందు పండితుల సమక్షమున పరీక్షించి వారివారి గుణకర్మములకు తగినవర్ణములను నిర్ణయించ వలయును. ఆ నిర్ణయముతో వ్యక్తికి తగువర్ణమేర్పడు చుండును. అందువలననే మను ధర్మశాస్త్రమునందు,

శ్లో॥ శూద్రో బ్రాహ్మణతామేతి। బ్రాహ్మణశ్చైతి శూద్రతామ్।
క్షత్రియోజ్ఞాతమేవంతు। విద్యాద్వైశ్యాత్త థైవచ॥
(10-16)

అని చెప్పంబడి యున్నయది. అనఁగా శూద్రులయింట పుట్టినను బ్రాహ్మణ క్షత్రియ వైశ్యులవంటి గుణకర్మ స్వభావములు కలిగియున్నవారు, బ్రాహ్మణ గుణములు కలిగియున్న బ్రాహ్మణుఁడగును. క్షత్రియ గుణములు కలవాఁడు క్షత్రియుఁడగును. వైశ్యగుణములు గలవాఁడు వైశ్యుఁడగును ఆ విధంబుగనే బ్రాహ్మణులయింట పుట్టినను వైశ్యులయింట జన్మించినను శూద్రునకు విధింపఁబడిన గుణకర్మ స్వభావములు కలిగియున్నవాఁడు శూద్రుఁడే యగును. అందుచే ఏ వర్ణమునందు జన్మించినను జన్మముతో వచ్చిన కులము గాక గుణకర్మములను బట్టి కులము మతము ఏర్పడుచుండును ఇట్టి కుల నిర్ణయ విధానము బ్రాహ్మణముల కాలము నాటికే యంతరించిపోయినది. దానంజేసి కులమత భేదములను పాటించుట యజ్ఞానుల లక్షణమగును. స్వాములారా! కోపింపకుడు.

కం॥ మత మనఁగా బ్రతిబింబము
మతుల కదియె తరచిజూడ మనసంబయ్యెన్
గతియగు నదులకు సంద్రము
మతమునకై వాదులేల- మల్లీనాథా!

కం॥ మతి దప్పినవారలు దమ
మతమే మతమంచు బల్క- మానము మేతా
మతి దప్పిన వారల కిల
మతధర్మంబేల తెలియు- మల్లీనాథా!



కం॥. మతసహానము విడనాడిన
పతనము దప్పదు మతముల- బరికింపంగా
సతతము సర్వము సమమను
మతమే మత మనఁగఁ జెల్లు- మల్లీనాథా!

కం॥ కులము లనేక విధంబులఁ
గలిగించిరి బుద్ధిచేత గాతివ్యమునన్
కులమే సంఘ వినాశము
మలిమాటల బలుక నేల- మల్లీనాథా!

దానంజేసి మీరలు పెద్దమనసుజేసి సమతాభావాన్వితులై నన్ను మీ సోదరులయం దొకనిగా భావించి రక్షింపుఁ" డని కోరెను.

కాని- వారలాతని ప్రార్థలను వినక "ఓరీ! నీవు మూర్ఖుఁడ వగుటవలన మేము చెప్పుదానిని బోధపఱచుకొనక వదరుచుంటివి. నీవు మతమునందుండిన యెడల మతము అనాచారమైపోవునని జనులు చెప్పకొనుచుండిరి. నీవలన మాకును మామతమునకును అపకీర్తి కలుగుచున్నది. కనుక నీవు ఇటనుండి వెంటనే వెడలిపొమ్ము. మనుష్యున కొకమాట గొడ్డున కొకదెబ్బ యని పెద్దలు చెప్పుదురు. మా మాటను నీవు లక్ష్యము చేయకపోవుటవలన నీవు మనుష్యులయందు గణనకు రానేరవు. నీవు పశుతుల్యుండ వగుటం జేసి దండించి వెడలగొట్టుటయే మార్గమని తోచుచున్నది" అని పలుకుచు వారిరువురును సిద్ధయ్యను దండింపసాగిరి.

నిరాశ్రయుండగు సిద్ధయ్య కడసారి స్వాములవారినే యడిగిచూచుట శ్రేయంబని భావించి గురుని చెంతకేగి యాతని పాదములపై బడి "తండ్రీ! ఈ ప్రపంచము మిథ్య యని యెఱింగి నీపాదసేవ చేసి తరింపవచ్చునని నీచెంత చేరితిని నీపాదసేవ వినాయన్యమును కాంక్షించుటలేదు. చిన్నస్వాము లిరువురును నేనిందుండ నర్హుడగానని పొమ్మనుచు వేధించుచుండిరి. వారికి జ్ఞానోదయముచు కలిగించి నన్ను గ్రహింపుము"ని ప్రార్థించుచున్నసిద్ధయ్యను శ్రీవీరబ్రహ్మేంద్రస్వాములవారు గాంచి యాతని యందు గల నిశ్చల భక్తితత్త్వమును గమనించియాతనికి యభయ ప్రదానముగావించి తన తనయులను పిలిపించి "బిడ్డలారా! కులమత భేదములను పాటించుట యజ్ఞానుల లక్షణము కులంబేదియైనను మతంబేదియైనను జ్ఞానము ప్రధానము. అందఱును మూత్రపురీష సంభూతమయిన రజస్సంభూతులేయని మీకు తెలియును. మహాభారతము నందలి యనుశాసనిక పర్వాంతర్గత యుమామహేశ్వర సంవాదమునందు,

శ్లో॥ నయోనిర్నాపి సంస్కారో। నశ్రుతంనచ సంతతిః।
కారణాని ద్విజత్వస్య। వృత్తమేవతకారణమ్।
సర్వోయం బ్రాహ్మణోలోకే। వృత్తేన చ విధీయతే।
వృత్తేస్థిరస్తు శూద్రోపి। బ్రాహ్మణత్వం నియచ్ఛసి॥

అని వేదధర్మము పునరుద్ఘాటించఁ బడియున్నయది. అనఁగా 'మంచి పనుల నొనరించుటచే శూద్రుఁడు బ్రాహ్మణత్వమును పొందును. వైశ్యుఁడు బ్రాహ్మణుఁడుగావచ్చును, క్షత్రియుఁడునుగా వచ్చును, శూద్రుఁడునుగా వచ్చును. దానంజేసి గుణకర్మ స్వభావముల ననుసరించి వర్ణము స్థిరపడు చుండును. పుట్టుక ఉపనయనాది సంస్కారములు ద్విజత్వమునకు కారణములు కానేరవు. సత్ప్రవర్తనయే కారణము. కాన సద్వృత్తిచే బ్రాహ్మణత్వము కలుగును. సద్వృత్తి యందున్న శూద్రుఁడు బ్రాహ్మణత్వమును పొందును.

"న విశేషోస్తి వర్ణానాం సర్వం బ్రహ్మమిదంజగత"

కులములలో విశేషమేమియును లేదు. ఈ జగమంతా బ్రహ్మస్వరూపమే! మనయందు కులభేదములు జీర్ణించినపగిది మానవ సంఘమునందును మతభేదములు నాటుకొనియున్నవి. కులభేదము లెటుల వేద విహితములు గానేరవో ఆ విధంబుననే మతభేదంబులును నషిద్ధములు. మీరు ఇంతకాలము నుండియు ననేకశాస్త్రముల పఠియించుచునే యుండిరి కాని ఆచరణ యందుంచక పోవుట దురదృష్టకరము. ఈ మఠము సమతావాదులకు నిలయంబని మరువరాదు.

"కింకులేనా విశాలేన శీలమే వాత్రకారణమ్"

గొప్ప కులమునందు పుట్టినను శీలము మంచిదియైయుండవలయును. దానంజేసి కులాతిశయమును మతాడిశయమును పాటించక సిద్ధయ్యను మీతో సమానముగా జూచుకొనుఁడు. జీవితము బుద్బుద ప్రాయమైనది. అట్టి అశాశ్వ

తంబగు శరీరముపై అభిమానమును పెంచుకొని సర్వమును శాశ్వతంబని భావించుటయే యజ్ఞానంబగును.

శ్లో॥ కామః క్రోధశ్చలోభశ్చ దేహేతిష్ఠంతి తస్కరాః।
జ్ఞానరత్నాప హారాయతస్మాజ్జాగ్రత జాగ్రతః॥

కామక్రోధ లోభమోహమద మాత్సర్యంబు లనెడు అరిషడ్వర్గంబులకు దాసులై యుండుట ప్రమాదకరము. కాన జాగ్రత వహించి జీవితకాలమును కాలమును నిరుప యోగముగ వ్యర్థముగా నింపక ముక్తిమార్గమున నడచుట శ్రేయము ఇతరులను నిందుంచుటచేత వాచిక పాపంబును దండించుట చేత కాయక పాపంబును ఇతరులను గూర్చి చెడుగా నాలోచించుట వలన మానసిక పాపంబును ప్రాప్తించగలవు. అ పాపముల ఫలితంబుగ జీవజ అండజ ఉద్భిజ స్వేదజాది పలు జన్మములు పొందవలసి వచ్చుచుండును. అట్లు జనన మరణ ప్రవాహంబున చిక్కుకొనక తప్పించుకొన యత్నించువాడె యోగ్యుండని యెఱుంగుడు" అని బోధింప వారు సిగ్గుచెంది నాటినుండియు సిద్ధయ్యను తమ సోదరునిగ భావించ మెలంగ జొచ్చిరి.

## పుత్రాన్వేషణము

ముదిమాలయందు షేక్ పీరుసాహేబు తన పుత్రుండగు సిద్ధయ్య గన్పట్టమింజేసి దిగులొంది యూరంతయు వెదికెను. ఎందైన ప్రమాదవశంబున పడి మరణించె నేమో



గుని నూతులను చెఱువులను కూడ పరిశోధించెను. ఎందు వెదకినను సిద్ధయ్య గన్పటక పోవుటంజేసి వెదకి వెదకి విసిగి తీసారి యిక లాభము లేదని నిరాశ చేసికొనెను. సిద్ధయ్య తల్లియైన ఆదంబి పుత్రవియోగమును భరింపజాలక మిగుల పరితపించుచు నిద్రాహారములను ముట్టదయ్యెను. అట్టి స్థితి యుండు ఒక సాధువు అచ్చోటికివచ్చి వారి విచారకారణ మడుగ పీరుసాహేబు తన దురదృష్టము నెల్ల వివరించెను. అంత నా సాధువు "అయ్యా! విచారింపకుడు. సిద్ధయ్య యను పేరుగల నొక బాలుడు కందిమల్లయ్యపల్లె యందు గల వీరబ్రహ్మంగారి మఠము నందు వారికి సేవలు జేయుచుండ చూచియుంటిని. అతడా మఠము నందుండుట యోగ్యుడు గాడని స్వాములవారి పుత్రులు దండించుటయును స్వాములవారు తమ పుత్రులకు మత భేదములు కూడవని బోధించుటయును, తదనంతరము వారెల్లఱును సిద్ధయ్యను ఆదరించుటయును నేను కనులార గాంచియుంటిని. సిద్ధయ్యను వారు మిగుల ప్రేమతో చూచుచుండిరి." అని పలికి వెడలి పోయెను.

అంత పీరుసాహేబు కందిమల్లయ్యపల్లెకు బోయి సిద్ధయ్యను తీసికొని వచ్చెదననియును ధైర్యముగ నుండు మని యను భార్యకు ధైర్యము చెప్పి కందిమల్లయ్యపల్లెకు వెడలెను.

పీరుసాహేబు బ్రహ్మంగారి మఠము లోనికిపోయి అందు బ్రహ్మంగారి పాదముల నొత్తుచున్న కుమారుని గాంచి

మిగుల సంతసించి వాని చెంతకు చేరి కౌగలించుకొని కంట తడిపెట్టుచు—

"సిద్ధా! ఇచ్చటి కెటుల రాగలిగితివి? నీ కొఱకు మీ యమ్మ బెంగపెట్టుకొని నిద్రాహారములను వర్జించినది. మనమిక్కడ యొక్క క్షణమైనను జాగుచేయుట శ్రేయము కాదు. మనకై మీ యమ్మ ఎదురు చూచు చుండును. ఇక మనము ఇంటికేగుదమ"ని పలుక సిద్ధయ్య నవ్వుచు-" బాబా!

శ్లో॥ మాతానాస్తి పితానాస్తి। నాస్తి బంధు సహోదరాః।
అర్థంనాస్తి గృహంనాస్తి। తస్మాజ్జాగ్రత జాగ్రతః॥

తల్లి తండ్రి బంధు సహోదరులు సంపదలు గృహము మొదలగు విషయంబులెల్ల మిథ్యయగుట వలన జాగ్రత్త వహించవలయును. నాకు తల్లి యెవరు? తండ్రి యెవరు! నేను మరల యింటికి వచ్చుటకై ఇటకు రాలేదు.

శ్లో॥ ఋణానుబంధ రూపేణ। పశుపత్ని సుతాలయాః।
ఋణక్షయే క్షయం యాంతి। కాతత్ర పరివేదనా॥

పూర్వజన్మ కృతములగు ఋణముల ననుసరించియే పశుసంపద భార్యాబిడ్డలు మొదలగు ప్రాపంచిక విషయము లన్నియు ప్రాప్తించు చుండును. ఋణములు తీరిపోవుచుండగా దానికొరకై చింతించనేల!

వీరు :- పిచ్చితండ్రీ! నీ మాటలు నాకు చాలవింతగ గన్పట్టుచున్నవి. నీ కింతటి వేదాంతజ్ఞాన మెటుల ప్రాప్తించి



నది? నీవు చెప్పినవన్నియు యదార్థములేయని స్వానుభవమున నింత కాలమునకు తెలిసికొన గలిగినది. నేనొక్కడనే యని భావించు చుంటిని. ఎట్టి యనుభవమును లేని బాలుండవగు నీకీ విషయము లెట్లు తెలిసినవి? ఇక్కడనే యుండి ఏమి చేయగోరుచుంటివి?

సిద్ధయ్య :- తండ్రీ! నే నిచ్చట స్వాములవారి చెంత విద్య నేర్చుకొన దలంచి వచ్చియుంటిని.

వీరు :- బిడ్డా! మన గ్రామంబున మహాపండితుండగు రామన్న పంతులుగారు కలరు. వారికి తెలియని విద్య లేవియును లేవు బారరువది కళల యందును పండితులని వినుచుందుము. అంతియేగాక వారు ఆరు శాస్త్రముల యందును పండితులని బ్రాహ్మణులు చెప్పుకొనుచుండగ విని యుంటిమి. మన నవాబుగారు దర్బారునకు రమ్మని కోరగా తిరస్కరించిన ధైర్యశాలికదా! నిన్ను వారి కప్పగించు సమయంబున బ్రాహ్మణులందఱును తురక వానికి విద్య చెప్పిచో నిన్ను కులము నుండి వెలివేయుదుమని రామన్నపంతులుగారిని బెదిరించిరి. అపుడు నేను నవాబుగారితో మొఱపెట్టుకొనగ ఆ బ్రాహ్మణులందఱిని పిలిపించి చీవాట్లుపెట్టి రామన్నపంతులుగారి జోలికి పోరాదని హుకుం జారీ చేసియుండిరి. సమతావాదులగు విశాల హృదయముగల వారనునగు పంతులుగారి కంటె లేని విద్య యిక్కడ ఏమి గలదు?

సిద్ధయ్య :- తండ్రీ! విద్యయందు రెండు రకములు గలవు. మనము విద్యగా భావించు నరువది నాలుగు కళలును సకల శాస్త్రములును అవిద్య యగును. వానినెల్ల రామన్న పంతులుగారు మర్మము లేకుండగ బోధించిరి. అవిద్యకు భిన్న మగునది బ్రహ్మ విద్యయని యొకటి కలదు. దానిని సామాన్యులు అభ్యసింప జాలరు. బ్రహ్మ విద్యను బోధించు సద్గురుఁడు లభించుటయును దుర్లభమే యగును. శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వాములవారి వంటి గురువులు లభించుట నా పూర్వజన్మ సకృతఫలమని తలంచు చుంటిని. రామన్న పంతులుగారు బ్రహ్మవిద్యను బోధింప శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారు సమర్థులని నాకు మార్గము చూపిరి.

వీరు :- బిడ్డా! బ్రహ్మ విద్య యనఁగా నేమి?

సిద్ధయ్య :- మన ప్రాణమును జీవుఁడందురు. శరీరమునకును జీవునకునుగల సంబంధమును; జీవాత్మకును పరమాత్మకునుగల సంబంధమును తెలియజేయు విద్య బ్రహ్మ విద్య యగునని రామన్నపంతులుగారు చెప్పియుండిరి.

వీరు :- బాలుండవగు నీకు ఇంత వైరాగ్యము కలుగుట యదృష్టమే! కాని-మన మత ధర్మమును విడచుట వలన నేను నలుగురియందును చిన్నతనమును పొందవలయును. మా కిష్టములేని పనిని నీవు చేయుట వలన ప్రయోజనమేమి కలదు?



సిద్ధయ్య :- తండ్రీ! తండ్రి, కుమారుఁడు అను భేదము శరీరమునకేగాని జీవునకు లేవు. ఏ మతము నందైనను దేవుఁ డొక్కడే! నేనెన్నియో జన్మముల నెత్తియుందును. ఆ జన్మములందు కలిగిన తల్లిదండ్రు లెల్లరును నాకు తల్లిదండ్రులు లేమై యుండిరా? అందఱిని రక్షించువాఁడు దేవుఁడొక్కడే! నీవు మాయ యందు తగిలి యట్లు మాటలాడు చున్నావు.

వీరు :- నాయనా! నీవు చెప్పు మాటలు నిజములే యైనను మన కాచరణీయములు గావు. చక్కగ ఇంటికివచ్చి పెండ్లి చేసికొని మన మత ధర్మములను పాటించినచో సూక్ష్మములో మోక్షము కలుగును.

సిద్ధయ్య :- తండ్రీ! నీ యందింకను మాయా ప్రభావము తొలంగలేదు. విరాగినైన నాకు వివాహము చేసి సంసారసాగరమున ముంచ యత్నించు చుంటివి. సంసార సౌఖ్యము క్షణికము. నేను కోరునది శాశ్వత సౌఖ్యము అది పొందుటకు నేను అనుసరించినదియే ఉత్తమ మార్గము.

శ్లో॥ అనిత్యాని శరీరాణి విభవోనైవ శాశ్వతః ।
నిత్యం సన్నిహితో మృత్యుః కర్తవ్యం ధర్మసంగ్రహః ॥

ఈ శరీరము అనిత్యమైనది. మనలను మృత్యువు వెంటాడుచున్నది. కాబట్టి ధర్మమార్గము ననుసరించుటయే కర్తవ్యమై యున్నది.

శ్లో॥ సత్యం మాతాపితాజ్ఞానం ధర్మోభ్రాతృ దయాసఖీ ।
శాంతి పత్నిక్షమా పుత్రష్షడైతే మమబాంధవాః ॥

నాయందలి సత్యమే నాకు తల్లి, జ్ఞానమే తండ్రి, ధర్మమే సోదరులు. దయయే సఖులు, శాంత గుణమే భార్య, క్షమాగుణమే పుత్రులు, ఈ ఆరుగురే నాకు బంధువులై యున్నారు తండ్రీ !

శ్లో॥ సత్సంగత్వే నిస్సంగత్వం నిస్సంగత్వే నిర్మోహత్వం ।
నిర్మోహత్వే నిశ్చలతత్వం నిశ్చలతత్వే జీవన్ముక్తిః ॥

సత్పురుషులగు జ్ఞానులతోడి సహవాసము గావించి ప్రపంచము యొక్క నిజమును తెలిసికొంటిమేని కళత్ర పుత్రమిత్రాదుల యందుగల మోహము వదలిపోవును. మోహము వదలిన తరువాత పరమాత్మ తత్త్వజ్ఞానము కలుగును. అట్లు పరమాత్మ తత్త్వజ్ఞానము కలుగగనే పరబ్రహ్మ స్వరూపులమై మోక్షమును పొందుదుము. కాన- మీరిరువురును నాకై చింతింపక దేవుని తలంచుకొనుచు కాలము గడుపుడు. బాబా! నా మనోనిశ్చయము మారదు. కాన నన్నాశీర్వదించి యింటికి పోయిరమ్ము నీమాట కెన్నడును ఎదురాడి ఎఱుగను. కాని జన్మ రాహిత్యమును కోరుటవలన యిట్లు పలుకవలసి వచ్చినది. తల్లిగారికి నా వినయ పూర్వక నమస్కారములను తెల్పుము''- అని పలుక పీరుసాహేబు దుఃఖము నాపుకొనజాలక మూర్ఛిల్లి కొంత వడికి తెలివినొంది దుఃఖమును దిగమ్రింగి గుండెరాయి జేసికొని సిద్ధయ్యను వీరబ్రహ్మముగారి కొప్పగించి ''మీ బిడ్డలలో నొకనిగ మా సిద్ధయ్యను చూచుకొనుడు'' అని కోరి



సెలవు తీసికొని స్వగ్రామంబునకేగి జరిగిన విషయమును ఆదంబికిని రామన్నపంతులుగారికిని విన్నవించెను. రామన్న పంతులు తాను కృతార్థుడనైతినని మిగుల యానందించెను. దుఃఖించుచున్న ఆదంబికి యిరువురును ధైర్యము చెప్పి సిద్ధయ్య కేమియును ప్రమాదము లేదనియు చదువుకొనుచున్నాడనియు నూరడించిరి. బిడ్డను చూడవలయునను సంకల్పము కలిగినపుడెల్ల నా దంపతులిరువురును కందిమల్లయ్య పల్లెకువచ్చి సిద్ధయ్యను కనులారగాంచి తృప్తిగ తిరిగి పోవుచుండిరి. ఎడనెడ రామన్న పంతులుగారును వారిని యనుసరించుచు స్వామి దీవనలను పొందుచుండెను.

## స్థిరసంకల్ప పరిశీలనము

సిద్ధయ్య యథావిధిగా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారికి సేవలను జేయుచుండెను. మఠమునకు విచ్చేయు భక్తగణముల కుపదేశించు జ్ఞాన బోధనలను శ్రద్ధగ వినుచు కాలమును గడపుచుండెను. కాని - శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారు సిద్ధయ్యకు ఏ విధంబగు జ్ఞానబోధయును గావింపలేదు. తుదకు ఒకదినంబున సిద్ధయ్య ధైర్యము వహించి ''స్వామీ ! నాయందనుగ్రహమును జూపి ముక్తి మార్గమును దెలిపి నన్ను తరింపజేయుడు''-అని ప్రార్థించెను.

అంత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారు సిద్ధయ్యను గాంచి '[illegible]నా ! మాతృదేవోభవ-పితృదేవోభవ-గురుదేవో

భవ యను నుపనిషద్వాక్యములను నీ వెఱుంగుదువు. తల్లి మొదటి దైవము. తండ్రి రెండవ దైవము ఆచార్యుఁడు మూఁడవ దైవము. దానంజేసి తల్లిదండ్రులను పూజింపవలయును. వారల యానతిని శిరసావహించి ప్రవర్తించ వలయును. నీవు తద్భిన్నంబుగ మాతాపితల పలుకులను పెడచెవిఁబెట్టి వారి దీనాలాపముల నాలాపముల నాలింపవైతివి. నీ తండ్రి నీవు జాతిభ్రష్టుఁడ వైతివని పరితపించి నిన్ను తిరిగి యింటికి రమ్మని యనేక విధంబుల ప్రార్థించినను వాని మాటను త్రోసిపుచ్చితివి. అట్టియెడ గురుని యాజ్ఞను సహితము మీరఁగలుగు ధైర్యసాహసములు నీయందు గన్పట్టుచున్నవి. నీవు తిరిగి యింటికిపోయి నీ తల్లిదండ్రులకు సమ్మతమగు కన్యను పరిణయమాడి సుఖముగ నుండుము. లేనిచో నిన్ను మతభ్రష్టుని గావించితినను నపకీర్తి మాకు ప్రాప్తించును. వర్తమానము నందు పాలకులగు మహమ్మదీయులును మాపై నలుక వహించి మమ్ములను హింసింప సాహసింతురు. వీని నన్నియు నోచించియే గోవిందయ్య పోతులూరయ్య నిన్ను ఉండనీయరాదని యత్నించి యుండిరి. పండితుఁడవైన నీ హృదయమునకు సంకటము కలిగించరాదని యలనాఁడు నా బిడ్డలకు మతభేద ప్రభావమును గూర్చి బోధించి సమాధానపఱచియుంటిని. కాలక్రమంబున నీ మనస్సునందు పరివర్తనము కలుగునని యింతదనుక వేచియుంటిని అదియునుగాక ఆత్మస్వరూపమును తెలిసికొనుట దుస్తరము. సర్వసంగ



పరిత్యాగులై ఘోరారణ్యమధ్యమందు వాయుభక్షకులై ఘోరతపమాచరించు వారలకు సహితము పరమాత్మ స్వరూపము నెఱుంగుట బహుదుస్తరమైయుండ యల్పవయస్కుండవగు నీకియ్యది సాధ్యము గాదని వేరుగ జెప్పంబనిలేదు. ఇప్పటికైనను యదార్థమును గుఱితించి నేడిటకు రానున్న నీ తల్లిదండ్రులతో తిరిగి వెడలుము'' ని పలికెను.

అంత సిద్ధయ్య తన తల్లిదండ్రు లాదివసంబున రానున్నారను విషయమును స్వామి దివ్యదృష్టిని జూచియుండునని గ్రహించి యట్టి శక్తిని తానును పొందవలయునను సంకల్పమును పొందెను. దానంజేసి సిద్ధయ్య కొన్ని క్షణములు మౌనముగా నుండి యోచించుచు కన్నీరు స్రవించుచుండ ''స్వామీ! నా తత్త్వము తెలిసియుండియును నన్ను పరిశోధించుచుండిరి. నా పూర్వజన్మ సుకృతఫల విశేషంబున విరాగిని కాఁగలిగితిని ప్రకృతి సంబంధములగు తల్లి తండ్రి బంధువులు మొదలగు వారలపై నుండెడు అనుబంధములనెల్ల త్రెంచుకొన కలిగితిని. గురునకు మించిన దైవము లేడని శాస్త్రములు ఘోషించు [illegible] గురుని దయకు పాత్రుఁడు కాని పురుషుఁడు జీవన్మృతుడగును. అట్టివాఁడు బ్రతికియుండినను మరణించినవానితో సమంబని నా ప్రథమ గురుదేవులు రామన్నపంతులుగారు చెప్పియుండిరి. దానంజేసి నేను తమ యనుగ్రహమును పొందజాలనిచో ఆత్మత్యాగము చేసి

కొందును. కాని తిరిగి ప్రాపంచికమగు తల్లిదండ్రులతో వెడలజాలనని మీ పాదసాక్షిగ దృఢచిత్తముతో చెప్పుచుంటిని. మీ పాదసేవ ప్రాప్తించుటచే నెంతయో సంతసించు చుంటిని కాని తమకు నాపై యనుగ్రహము కలుగక పోవుట నా దురదృష్టమని తెలియుచున్నది. నా తప్పులను మన్నించి జ్ఞానభిక్షను ప్రసాదింపుడ''-ని స్వాములవారి పాదములపై బడి విలపింప దొడంగెను.

సిద్ధయ్య దృఢసంకల్పమును పరిశీలించిన శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారు సిద్ధయ్యను లేవనెత్తి ''నాయనా! చింతింపకుము. శిష్యాపాపం గురోరపి-శిష్యుఁడు గావించిన పాపఫలంబులను గురువుకూడ యనుభవింపవలసివచ్చును. దానంజేసి శిష్యునిగ పరిగ్రహించుటకు ముందు వాని మంచి చెడ్డలను పరిశీలించుట సంప్రదాయ మగుటంజేసి నేనును సంప్రదాయ బద్ధుఁడనై నీ మనోనిశ్చలతను పరిశోధించి యుంటిని''-అని పలుకునంతలో సిద్ధయ్య తల్లిదండ్రులును రామయ్య పంతులును విచ్చేసి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారికి వందనము లాచరించి దీవనలను పొంది స్వామి యనుమతిచే వారి సన్నిధానము నందాశీనులైరి.

## సిద్ధయ్య పూర్వజన్మ వృత్తాంతము

తదనంతరము శ్రీ స్వాములవారు కొన్ని క్షణంబులు మౌనముద్ర వహించి సిద్ధయ్యను జూచి ''సిద్ధా! నీ పూర్వ



జన్మ వృత్తాంతమును చెప్పెదను వినుము. ఇయ్యది దేవరహస్యము. ఈ కలియుగంబున కలిప్రభావముచే భూభారము దినదినాభివృద్ధిగా జొచ్చినది. ప్రజలు స్వార్థపరులై వేద ధర్మములకు విపరీతార్థములను కల్పించి చేయరాని దుష్కృత్యంబుల గావించు చుండిరి. దానంజేసి-జనులయందు జ్ఞానోదయ మవసరమయ్యెను. ఆ కార్య నిర్వహణకై శ్రీ మహావిష్ణువు యొక్క యాజ్ఞచే ఆతని యంశలయందొకటి నేనుగను; బ్రహ్మదేవుని యంశలయందొకటి బ్రహ్మానందుడన బడుచున్న అన్నాజయ్యగను, జన్మించఁగా శంకరుని యంశల యందొక యంశ కాశీపురంబున విజయసింహవర్మకు తనూజుండై యుద్భవించెను. అతనికి ఆనందవర్మయని నామకరణము జేసిరి. ఆనందవర్మ క్షత్రియోచిత విద్యలందారితేరి వనవిహారంబునకై వెడలి విధివశంబున గోహత్యను జేసి తద్దోషని వారణార్థంబై తీర్థయాత్రల గావించుచు తుదకు నన్నుజేరి యుపదేశమును పొ[illegible] గోహత్య గావించినవారు గోమాంస భక్షకులయింట జన్మించవలయును గాన ఆ శరీరమును విడచి తదనంతరము మహమ్మదీయ కుటుంబమున సిద్ధయ్యగా నుద్భవించ వలసివచ్చెను. పూర్వజన్మ సంస్కారము ననుసరించి మాంసాహారమును విసర్జించి తిరిగి విరాగివై విధినిర్ణయము ననుసరించి నా చెంత జేరితివి.

ఇకనీవు నా వలన బ్రహ్మజ్ఞాన సంపన్నుండవై పలు మాహాత్మ్యంబులను ప్రజలకు జూపుచు వారలకు జ్ఞానభిక్ష ప్రసాదించ గలవు.

## సిద్ధయ్య పునర్జన్మ వృత్తాంతము

కాలాంతరమున తనువును త్యజించి యుత్తర దేశంబున వైశ్యులయింట నుద్భవించగలవు. ఈ జన్మవాసనల ననుస రించి హిందూ మహ్మదీయ సఖ్యతకు యత్నించ గలవు. ప్రపంచ జనులెల్లరు నీకు నివాళుల నెత్తుదురు. గతజన్మంబున బాణప్రయోగంబుచే నీచే జంపబడిన గోవు మానవ జన్మము పొంది మారణాయుధముచే నిన్ను వధించంగా ఋణ విముక్తిని పొంది శ్రీరామ నామోచ్చారణమును గావించుచు దేహత్యాగమును గావించెదవు

---

గాంధీ మహాత్ముడు

శివగోవింద గోవిందా !!
హరిగోవింద గోవిందా !!

ఉత్తర దేశమున వైశ్య కులము నందు
ఉత్తమ గంధుడొకఁడు బుట్టేనయా
హత్తుగ నన్ని దేశముల వారంత
సత్తుగ పూజలు జేతురయా ॥శివ॥

లోకమంతయు నేకంబుగా జేయు
యేకు పట్టెడువాడు వచ్చేనయా
ప్రాకటంబుగాను లోకంబులో తాను
మేకై నిలచి జనుల మేలెంచునయా ॥శివ॥

అంత ప్రహ్లాదమైన పనికాగలదు." అని శ్రీ వీర బ్రహ్మేంద్రస్వాములవారు గోవిందవాక్యములను గానము చేసి పలికిరి. అట నున్నవారెల్లరును మిగుల సంతసించిరి. పీరుసాహేబు, ఆదంబి, రామన్నపంతులుగారును సిద్ధయ్య పూర్వజన్మ వృత్తాంతమునకును పరజన్మ కథనమునకును మిగుల సంతసించి స్వాములవారి యాజ్ఞచే మఠమునందు శివపూజ (భోజనము) గావించి సెలవుతీసికొని స్వగ్రామమున కేగిరి.


# ఉపదేశప్రకరణము

## అనుగ్రహము

అలనాటిరేయి యేకాంతముగ సేవల నొనరించుచున్న సిద్ధయ్యనుగాంచి శ్రీ వీరబ్రహ్మేంద్రస్వాములవారు "నాయనా! నీవు ఆత్మసాక్షాత్కారమును పొందకోరుచుంటివి. దానంజేసి ఆత్మసాక్షాత్కారమును పొందుటకు ముందుగ ననేక విషయముల నెఱుంగవలయును * నీకు బ్రహ్మోపదేశము గావించనుంటిని. గాన ఉపదేశమును పొందు మంత్రరాజమును జపించుటకొఱకు జపవిధానమును, జపమునందలి భేదములను, జపస్థాన ఫలంబులను, జపదిశల ఫలితములను, జపాసనఫలములను వివరింతును. గాన సావధానుండవై విని వాని యందుత్తమమగు మార్గంబులను అనుసరించి కృతార్థుడవుకమ్ము.

---

* ఈ ఉపదేశ ప్రకరణమునందలి సకల వేదాంత విషయములను నేను వీణ వాయులీనము లభ్యసించు సమయమునందే బ్రహ్మశ్రీ వేదమూర్తులైన వానపల్లి పెంటాచలముగారినుండి తెలిసికొనియుంటిని. వారి యుపదేశములను గ్రహించి, అవి యోగశాస్త్రసంబంధములే యగుటచే నీప్రకరణమునందు వానిని వివరించ యత్నించియుంటిని.




బ్రహ్మశ్రీ వేదమూర్తులైన శ్రీ వానపల్లి పెంటాచలంగారు
జననం : 5-0-1918 — నిర్యాణము : 6-1-1961
శ్రీ H.V. రామ్‌గోపాల్‌గారువ్రాసిన రేఖాచిత్రమునకు పై చిత్రము అనుకరణము

## జప విధాన వివరణము

శ్లో॥ ప్రవాళముక్తా స్ఫటికై ర్జస్త్వాకోటి ఫలప్రదమ్ ।
తులసీ మణిసు చైవ ఫలితం చాక్షయం భవేత్ ।
రుద్రాక్ష మణినా చైవ ఫలితం చాక్షయం భవేత్ ॥

పగడపుమాలచే గాని ముత్యపుమాలచే గాని స్ఫటికపుమాలచే గాని చేయు జపము కోటిఫలప్రదమును; తులసిమాలచేగాని రుద్రాక్షమాలచేగాని చేయుజపము అపరిమితమగు ఫలమును ప్రసాదించును.

శ్లో॥ అష్టోత్తర శతం కార్యాచతుః పంచాశదేవవా ।
సప్తవింశతి మానావా తతో హీనాధమాస్మృతాః ॥

జపమాలయందుగల రుద్రాక్ష మొదలగుపూసలు ఏవియైనను ఒకేరకమునకు చెందినవి నూటయెనిమిదిగాని ఏబదినాలుగుగాని, యిరువదియేడుగాని యుండవలయును. అంతకు తక్కువయగుచో ఫలితము కలుగనేరదు.

శ్లో॥ మోక్షార్థీ వంచవింశత్యా ధనార్థీ త్రింశతా జపేత్ ।
పుత్రార్థీ పంచవింశత్యా పంచదశ్యాభి చారకే ।
సప్తవింశతి రుద్రాక్షమాల యాదేహ సంస్థయా ।
యయత్కరోతినరః పుణ్యం సర్వం కోటిగుణం భవేత్ ॥

కాని — మోక్షమును పొందగోరినచో నిరువదియైదును, ధనమును కోరుకొనుపక్షమున ముప్పదియును, పుత్రులను పొందగోరునెడ నిరువదియైదును, అభిచారికాప్రయోగమును చేయదలంచినచో పదునైదును రుద్రాక్షా



దులుగల మాలతో జపము చేసినచో ఫలించును. తన దేహమునందున్న యిరువదియేడు రుద్రాక్షాదులుగల మాలతో నెవడు జపముగావించునో వాఁడు చేయుజపముచే ప్రాప్తించు పుణ్యము కోటిరెట్లు అధికమగును.

శ్లో॥ ప్రాగ్దిశాభిముఖః కామ్యం । దక్షిణే క్రూరకర్మచ ।
ప్రతీచ్యాం వశ్య కర్మాణి । మోక్ష ఉత్తరతో భవేత్॥

కోరికలు నేర వేరునిమిత్తము జపము చేయువారలు తూర్పుముఖముగను, ప్రయోగాది అభిచారికామంత్రముల పఠియించువారలు దక్షిణాభిముఖముగను, రాజాది వశ్యార్థము మంత్రజపము చేయునరులు పశ్చిమ ముఖముగను, మోక్షకాములుత్తరముఖముగను కూర్చుండి జపము చేసికొనవలయును.

శ్లో॥ అంగుష్ఠాఽనామికాభ్యాంచ జపే దుత్తమకర్మణి ।
మధ్యమాంగుష్ట సంయోగా జపే దాకర్ష సిద్ధయే ॥
తర్జన్యంగుష్ట సంయోగాద్విద్యా దుచ్చాటనే తథా ।
కనిష్ఠికాంగుష్ఠికాభ్యా జపేన్మారణకర్మణి ॥

బొటనవ్రేలు [illegible] వ్రేలితో జపమాల త్రిప్పుచు ఉత్తమకార్యములయందు జపము చేయవలయును. గ్రహాకర్షణకొరకు బొటనవ్రేలితోడను నడిమివ్రేలగు పెద్దవ్రేలితోడను జపమాల త్రిప్పుచు జపము గావించవలయును. గ్రహోచ్ఛాటనము చేయునపుడు బొటనవ్రేలితోడను చూపుడువ్రేలితోడను జపమా[illegible] త్రిప్పుచు జపమునొనరించవలయును. గ్రహ[illegible]రణము[illegible] చేయుజపమును బొటన

వ్రేలితోడను, చిటికెనవ్రేలితోడను జపమాల త్రిప్పుచు జపము చేయవలయును.

## జపమునందలి భేదములు

ధ్వనిసహితముగా నెల్లరకు వినఁబడునటుల మంత్రము నుచ్చరించుచో నయ్యది వాచిక మనఁబడును. పెదవుఁను మాత్రము కదల్పుచు నిశ్శబ్దముగా జేయుజపమును ఉపాంశు అందురు. పెదవులను సహితము కదల్పక మనస్సునందే చేయు జపమును మానసికమని వ్యవహరించబడును. ఈ త్రివిధ జపములయందు వాచిక జపమువలన కలుగు ఫలముకన్న వేయిరెట్లు ఫలము ఉపాంశుజపముచేతను, ఉపాంశు జపముచే కలుగు ఫలితమునకన్న వేయిరెట్లుఫలము మానసిక జపముచేతను ప్రాప్తించును దానంజేసి మానసికజప ముత్త మమనియును, ఉపాంశుజపము మధ్యమమనియు, వాచిక మధమ మనియు నెఱుంగుము.

## జపస్థానముల ఫలములు

శ్లో॥ అథకామ్య జపస్థానం కథయామి వరాననే ।
సాగరాంతే సరిత్తీరే తీర్థే హరిహరాలయే ॥
శక్తిదేవాలయే గోష్ఠే సర్వదేవాలయే శుభే ।
వటస్య ధాత్ర్యామూలేవా మఠే బృందావనే తథా ॥
పవిత్రే నిర్మలే దేశే జపానుష్ఠానతోపి వా ।
నిర్వేదనేన మౌనేన జపం స్తోత్రం సమారభేత్ ॥

—అని చెప్పబడియుండుట వలన సముద్రతీరము నందును. నదీతీరమందును, పుణ్యభూమియందును, కేవ లాత్మస్వరూపుఁడైన సద్గురుని యాలయమందును చైతన్య స్వరూపులైన పెద్దల యొక్క గృహముల యందును ఆత్మ జ్ఞానులు వసియించెడు శుభములగు సమస్త గృహముల యందును, మఱ్ఱిచెట్టు యొక్కయు, నుసిరిక చెట్టు క మూలము నందును, యతుల మఠము నందును, బృందా వనము నందును నిర్మలమైన పవిత్ర ప్రదేశముల యందును జపస్తోత్రాదులను గావించవలయును.

శ్లో॥ జాప్యేన జయ మాప్నోతి జపసిద్ధి ఫలంతథా ।
హీనం కర్మత్యజేత్సర్వం గర్హితస్థాన మేవచ ॥

జనుఁడీ పూర్వము చెప్పిన స్థానముల యందు జపము చేయుటచేత జయమును జపసిద్ధి వలన కలుఁగు ఫలమును పొందుచుండెను. నీ చకర్మలను నింద్యస్థానములను విడచిపెట్ట వలయును.

శ్లో॥ శ్మశానభయ భూమౌనా వటమూలే చ కాననే ।
సిద్ధ్యంతి కా... వృక్షస్య సన్నిధౌ ॥

స్మశానము నందలి భయంకరమైన ప్రదేశము నందును. వటవృక్షము యొక్క మొదటి యందును అడవి యందును జముపాల వృక్షము యొక్క మొదటి యందును మామిడిచెట్టు సమీపము నందును జపము చేయుట వలన సకల కార్యములు సిద్ధించును.

## జపదిశల ఫలములు

శ్లో॥ ఆజ్ఞేయ్యాం కర్షణం చైవ వాయువ్యాం శత్రునాశనమ్ ।
నైరుత్యాం దర్శనం చైవ ఈశాన్యాం జ్ఞానమేవచ ॥
ఉదఙ్ముఖ శ్శాంతి జాప్యే వశ్యే పూర్వముఖస్థదా ।
యామ్యేతం మారణం ప్రోక్తం పశ్చిమే ధనాగమం ॥
మోహనం సర్వభూతానాం బంధమోక్షకరం పరం ।
దేవరాజ ప్రియకరం రాజానం వశమానయేత్ ॥

జపమును ఆగ్నేయ ముఖముగా జేసిన శత్రువునకు బాధకలుగును. వాయువ్య ముఖముగానైన శత్రునాశనమగును. నైఋతి ముఖముగా జపము చేయుటవలన మంత్ర దేవతా దర్శనమగును. ఈశాన్య ముఖముగా జపము చేయుటచే పరబ్రహ్మ జ్ఞానము కలుగును. ఉత్తరాభి ముఖముగా నిర్వర్తించిన శాంతగుణము ప్రాప్తించును. తూర్పు ముఖముగా జేసిన జనవశ్యము కలుగును. దక్షిణ ముఖముగా చేయుట వలన శత్రుమారణము సంభవించును. పశ్చిమ ముఖముగా చేయుటవలన ధనాగమము కలుగును.

## జపాసనముల పలములు

శ్లో॥ శుక్లం సర్వత్ర వైప్రోక్తం వశ్యే రక్తాసనం ప్రియే ।
పద్మాసనే జపేన్నిత్యం శాంతి వశ్యకరం పరం ।
వస్త్రాసనేచ దారిద్ర్యం పాషాణే రోగసంభవః ।
మేదిన్యాం దుఃఖ మాప్నోతికాష్టే భవతి నిష్ఫలం ।



కృష్ణాజినే జ్ఞానసిద్ధిర్మోక్ష శ్రీర్వ్యాఘ్ర చర్మణి ।
కుశాసనే జ్ఞానసిద్ధిః శర్వసిద్ధిస్తు కంబళే ॥

జపము చేసికొనుటకు తెల్లని ఆసనము ప్రశస్తమైనది ఎఱ్ఱని ఆసనము జనస్వాధీనము నొసంగును. పద్మాసనము శాంతముగా మిక్కిలి జనమును స్వాధినము గావించును. వస్త్రాసనము దారిద్ర్యతకు గుఱిచేయును. రాతియందు కూర్చుండి జపము చేయుట వలన రోగము కలుగును. భూమిపై ఆసనము లేకుండగ జపము చేసిన దుఃఖములు ప్రాప్తించును. కొయ్యతో చేయబడిన పీటపై కూర్చుండి జపము చేయుట నిష్ఫలము కృష్ణాజినమందు జ్ఞానసిద్ధి కలుగును. పులి చర్మముపై జపము చేయుటవలన మోక్షము ప్రాప్తించును. దర్భాసనము వలన జ్ఞానప్రాప్తి యగును. కంబళియందు కూర్చొని జపము చేయుటవలన సర్వమును సిద్ధించును.

శ్లో॥ భూమ్యంత దుఃఖసంభూతం దరిద్రం దారుకాసనమ్ ।
పాషాణే [illegible] మంత్రసిద్ధిః కుశాసనే ॥

-అనియును చెప్పఁబడి యుండుట వలన దర్భాసనము వలన జ్ఞానప్రాప్తియేగాక మంత్ర సిద్ధియును కలుగ గలదు.

శ్లో॥ తృణాసనే యశోహానిః । పల్లవే చిత్త విభ్రమం ।
రక్తకంబళ వశ్యార్థం । శ్వేత కంబళ సంపదం ।

తృణాసన మనఁగా గడ్డిపై కూర్చొనుట. దాని వలన యశోహాని (కీర్తినష్టము) కలుగ గలదు. చిగురుటాకులపై

కూర్చుండి జపము చేయుట వలన చిత్తవిభ్రమ మేర్పడును. ఎఱ్ఱని కంబళిపై జపము వశ్యమును, తెల్లని కంబళిపై జపము సంపదలను కలుగ జేయును.

శ్లో॥ పీతాసనం మోహనేతు హ్యసితం చాభిచారికే ।
జ్ఞేయ శుక్లంచ శాంత్యర్థం వశ్యేర క్తం ప్రకీర్తితమ్ ॥

పచ్చని ఆసనముపై కూర్చుండి జపము చేయుటవలన జగత్తును మోహపరచు శక్తి కలుగును. పరులను హింసించుటకు నల్లని ఆసనమును వాడవలయును. శాంతికొఱకు తెల్లని ఆసనమును, జనవశ్యమునకు ఎఱ్ఱని ఆసనమును, జపార్థము వినియోగించ వలయును.

ఇక సాంఖ్యశాస్త్రోత్పత్తిను గూర్చి వివరింతును. శ్రద్ధాళువువై వినుము.

## సాంఖ్యశాస్త్రోత్పత్తి

తొల్లి పరమేశ్వరుండగు శివుండు తన శక్తియగు పార్వతీదేవికీ విజ్ఞానమును ప్రసాదించియుండెను. ఆదిని శ్వేతయోగి యనుపేరంబరగిన మహాభక్తుండిద్దానిని శాస్త్రరూపమున రచియించియుండెను. ఈ శ్వేతకేతుని మొదలు లకులీశుండను వానివఱకు యోగాచార్యులై తరియించిరి. వీరికి నూటపండ్రెండుగురు శిష్యులుగలరు. పిదప జిరకాల మునకుఁ బతంజలి యోగశాస్త్రమును సూత్రములుగ రచించెను. శ్వేతకేతుకృత స్వరచింతామణియును గలదు ఇందు ముఖ్యసాధన మంతశ్శుద్ధికిఁగాను వాయుధారణము చెప్పఁబడినది. మఱియు నీవాయుధారణమున యమ నియమ ఆసన ప్రాణాయామ ప్రత్యాహార ధ్యాన ధారణ సమాధి యనంబడు అష్టాంగయోగములు గలవు. పిదపకాలమున దీనికి సాంఖ్యశాస్త్రమనియు పేరుగలిగెను.

సాంఖ్యము సేశ్వరసాంఖ్యమనియు నిరీశ్వరసాంఖ్యమనియు ద్వివిధము. నిరీశ్వరసాంఖ్యమునందు దేవుఁడు లేడను వాదప్రధానము. సేశ్వరసాంఖ్యమున నీశ్వరుఁడు ఆత్మ ప్రకృతి యనంబడిన ప్రతిపదార్థములు ప్రధానంబులు. అందీశ్వరుడు ప్రకృతిసంయోగమునఁ జలింపక యుండుననియు, ఆత్మకుఁ బ్రకృతిసంయోగము గలుఁగనే సకలవేదనలపాలగుననియు. నావేదనలం జయించి మహానందసుఖముఁ జెందవలెననిన నష్టాంగయోగము లభ్యసింపవలయుననియు నెఱుంగదగును.

సకలప్రా[illegible]ము ముఖ్యకారణమై యున్నది. నాభిచుట్టును మొలకవలె బైలుదేఱుచు డెబ్బదిరెండు వేల నాడులు దేహమంతటను వ్యాపించియుండును. వీనిమూలంబున సకలేంద్రియములకును సంబంధమేర్పడి యున్నది. మఱియు నాభికి దిగువ కుండలిస్థానమున సర్పాకృతిగ నొక నాడియును, క్రిందుగ పదినాడులును, మీదుగ పదినాడులును నుండును. సూక్ష్మముఖములగు నా నాడులమధ్య నొక

చక్రంబున నిడ, పింగళ, సుషుమ్న యనంబడు ముఖ్య నాడులు మూడుగలవు.

ఎడమ ముక్కుగుండ 'ఇడా' నాడియు, దక్షిణనాసికా రంధ్రమున పింగళానాడియు నీరెంటికి నడుమ సుషుమ్న నాడియు గలవు. నాడులయందు ఇడానాడి, పింగళనాడి, సుషమ్న నాడి, గాంధారినాడి, హస్తినాడి, జిహ్వానాడి, పూషలము, భూషితము, కుహూక, శంఖిని, శారద యనియెడి దశ విధనాడులును ప్రధానంబులు. వీనియందు 'ఇడా' నాడియు 'పింగళా' నాడియు నెల్లపుడును వాయువును వహించి యుండును.

సుషుమ్నానాడి బ్రహ్మరంధ్రమున కాలమార్గముచే నుండును. పూషలమును భూషితమును నేత్రములయందుండును. గాంధారినాడియు హస్తిజిహ్వాయు కర్ణరంధ్రముల యందుండును. కుహూక గుదరంధ్రముననను, శంఖిని లింగ ద్వారంబునను, శారదానాడి నోటియందు నుండును

ఎడమ ముక్కురంధ్రముగుండ వెడలు గాలి (ఊపిరి లేక శ్వాస)కిఁ జంద్రనాడి యనియు, చంద్రస్వరమనియు, చంద్రుడనియు, ఇడానాడియనియు నందురు ఇది స్థిరమనియు శైత్యలక్షణముగలది యనియు నెరుంగుము. ఈ చంద్రస్వరము నడచుతరి దూర దేశయాత్ర సల్పుట శ్రేయస్కరము. మరియు నిందు స్థిరకర్మలు. ప్రయాణములు, రాజదర్శనము, సంధి యోగాభ్యాసము, ఔషధములు చేయుట, శుభ కార్యములు, విషచికిత్సలు. గృహప్రవేశము, విత్తులునాటుట, దేవతా ప్రతిష్ఠ మొదలగువానిని ప్రారంభించిన శుభప్రదమగును.



కుడి ముక్కురంధ్రముగుండా వెడలుగాలికి సూర్య నాడి యనియు పింగళయనియు, సూర్యస్వరమనియు, సూర్యుఁడనియు నందురు. ఇయ్యది చరమును ఉష్ణలక్షణము గలది యనియు నెఱుంగుము. ఇదినడచుతఱి దీక్షాప్రారంభము, విద్యారంభము, వర్తకము. శస్త్రవిద్యాభ్యాసము. వ్రాత, చిత్రరచనము, భోజనము, స్నానము మొదలగువానిని మొదలిడుట శ్రేయము.

ఇడ పింగలలకు నడుమ సుషుమ్న యనంబడు నాడి యగును. దీనికి యుభయమను పేరునుగలదు.

నేటినుండి నేను చెప్పబోవువిధమును పాటించుచు నిత్యమును నిద్రనుండి మేల్కాంచుచుండుము.

ఆది, మంగళ గురు, శని వారములు సూర్యునియొక్క దినములగుటవలన స[illegible]ల్కాంచి భూమిపై పాదము నిరు నపుడు సూర్యస్వరము నడచుచుండవలయును. సోమ, బుధ, శుక్రవారములు చంద్రుని దినములగుటవలన చంద్రనాడి యాడుచుండవలయును. అట్లు నడచు దినములయందెట్టి కష్ట నష్టములును మానవులకు కలుగనేరవు. తద్భిన్నముగా స్వర ముండనచో కలహములు, దేహమునకుశ్రమ, అకాలభోజన మిత్యాది దుష్ఫలితములను పొందును. కాన- నియతస్వరము

తిరుగువఱకు భూమిపై పాదమూనరాదు. స్వరము తిరుగుట దుర్లభమును కాలాతీతమును నగుపక్షంబున దీనికి శాంతివిధానము కలదు. దానిని వివరింతును వినుము.

సూర్యదినంబున చంద్రుడు నడచినచో తూర్పు ముఖముగాకాని ఉత్తరముఖముగాకాని యెడమ పాదమును ముందుబెట్టి మూడు అడుగులు నడచుచో చంద్రబలము ప్రాప్తించును. చంద్ర దివసములయందు సూర్యనాడి నడచుచుండ పక్షంబున దక్షిణాభిముఖముగాకాని పశ్చిమాభిముఖముగాకాని కుడిపాదము ముందుబెట్టి మూడు అడుగులు నడచినచో సూర్యబల మేర్పడును. ఇట్లాచరించుట వలన కలుగబోవు కష్టనిష్ఠులములు కొంతవఱకు శాంతించబడును.

పూర్ణిమ మఱునాడు కలుగు బహుళపాడ్యమి దినమునందు నిద్రనుండి లేచునట్టి వేళయందు సూర్యస్వరము నడచుచుండినచో ఆ పక్షమంతయును జయప్రదముగా గడచిపోవును. అమావాస్య మరుదినమగు శుద్ధపాడ్యమి దినంబునను విదియ తదియల యందును సూర్యనాడి యుండిన పక్షమున ఆ నెల యంతయు విజయవంతముగ నడచును. ఈ దినములయందు వారస్వరముతో నిమిత్తము లేదని తెలియందగును.

చాన్ద్రమాన పద్ధతి యందు సంవత్సరారంభము నందు నిద్రలేచువేళకు చైత్రశుద్ధ పాడ్యమి, విదియ, తదియ లందు



చంద్రస్వరము ఉండవలయును. అటులయుండు పక్షంబున దినమునకు నాలుగు మాసములు వంతున యావత్సర మంతయును శుభప్రదముగా గడచిపోవును.

పాడ్యమి యందు చంద్రస్వరము లేనిచో హానియును; విదియ యందు లేనిచో ధననాశనమును; తదియ యందు లేనిచో మనోభీతియును ప్రాప్తించును చవితి యందు వారస్వరము లేకున్న మిత్ర విరోధము కలుగును. అట్లే చైత్ర శుద్ధ పంచమి యందు వారస్వరము లేనిచో ఆత్మబంధు నాశనమును, షష్ఠి యందు లేకుండిన స్థానభ్రష్టత్వమును పట్టును. చైత్ర శుద్ధ సప్తమి యందు వారస్వరము లేకుండినచో రాబోవు చైత్ర శుద్ధ అష్టమిని చూచునట్టి యవకాశము లేకుండగ యీ మధ్యకాలమునందే మారకము (మరణము) ప్రాప్తించ గలదు.

ఎటకేగియు బోవు సమయము నందు సూర్యస్వరము నడచుచుండిన కుడికాలు ముందు బెట్టియును, చంద్రస్వర మూకుచుండిన యెడమ కాలు ముందుబెట్టియు నడువవలయును చంద్రస్వరము నందు తూర్పు ఉత్తర దిక్కులకును సూర్యస్వరము నందు దక్షిణము పడమర దిక్కులకును ప్రయాణము చేయుట శ్రేయముగాదు

చంద్రస్వరము మొదటి గడియ* భూతత్త్వమును, రెండవ గడియ జలతత్త్వమును మూడవ గడియ తేజోతత్త్వమును నాలుగవ గడియ వాయుతత్త్వమును, అయిదవ గడియ ఆకాశతత్త్వమును పొందును. ఈ చంద్రస్వరంబున పృధివీతత్త్వమునకు బుధుండును, జలతత్త్వంబునకు చంద్రుడును, తేజోతత్త్వంబునకు శుక్రుండును, వాయుతత్త్వంబునకు గురుండును ఆకాశతత్త్వంబునకు కేతువును అధిపతులగుచుందురు.

సూర్యస్వరమునకు మొదటి గడియ వాయుతత్త్వమును, రెండవ గడియ తేజోతత్త్వమును, మూడవ గడియ పృధ్వీతత్త్వమును. నాలుగవ గడియ జలతత్త్వమును, అయిదవ గడియ ఆకాశతత్త్వమును పొందును. ఈ సూర్యస్వరంబున పృధివికి సూర్యుడును, జలమునకు శనియును, తేజమునకు కుజుడును, వాయువునకు రాహువును, ఆకాశ తత్త్వమునకు కేతువును అధిపతులగుదురు.

---

* గడియకు ఇరువది నాలుగు నిమిషములు. ఘటిక యనుటకు మారు గడియ యను పదము భాషాపరముగ దోషమైనను వాడుక ననుసరించియే పెద్దలు వాడిన రీతినే వాడితిమి.



నాయనా! గడ్డము, రొమ్ము వీనియందు ఒక యంగుళ ప్రమాణము దృష్టి నిలుపవలయును. ఎడమముక్కు, కుడిముక్కు మధ్యము నుండి గడ్డమున సరిగా దృష్టిని నిలిపి చూచినచో నది హనుమంత నాడియగును. ముక్కునడుమ ఊర్ధ్వ, దిగువను అప్పుమీద జేడస్సు. అడ్డముగ వాయువు, ముక్కును అంటీ అంటక ఆకాశము సంచరించును. ఇదియే హనుమంత నాడీ క్రమమని యెఱుంగుము

పృథివీ తత్త్వము కొంచెము ఉష్ణము స్థిరమైన గుణము గలది శూద్రజాతి, పసుపు తెలుపు కలిసిన ఛాయ గలదై నాలుగు మూలలును పండ్రెండు అంగుళముల ప్రమాణములు గలదై నాసికా మధ్యమున నడచుచుండును. ఈ తత్త్వమున కృషికర్మములు చేయ సిద్ధించును. స్థిరమైన కార్యములు, శుభకార్యములు, గృహ నిర్మాణము, ఉద్యాన వనాదులు నిర్మించుటకు శుభప్రదము. యుద్ధకాలమునందు రాజునకు పృథివీతత్త్వమగుచో జయము ప్రాప్తించును. ఈ దృష్టి పగవానికి భయము, భంగమును, స్థలమందున్న వానికి జయమును గలుగును.

అప్పు తత్త్వము అతిశైత్యము గలది. వైశ్యజాతి, అర్ధచంద్రాకృతి, తెలుపు వర్ణము, వగరుగలదై పదునాఱంగుళములు ప్రమాణము కలిగి ముక్కుక్రింద నంటి చరించును. దీనియందు శాంతికర్మములు చేయందగును. ఈ

తత్త్వము నడచువేళ ప్రశ్న చేయ శుభము గలుగుచు మనస్సున చింతించిన సకలకార్యములును అగును. వివాహము నందు మంగళకరము, యాత్ర యందును, పట్టబంధమునందును జయము నొసంగును. నడబావి గుంటలు, చెఱువులు, కూటము, పూలతోటలు, ఇండ్లు వీనిని కట్టించుట మొదలగు కార్యములను ఈ తత్త్వమున సేయ శుభము మనుష్యుల యొక్క అభిషేకమునందును, పట్టణ గ్రామముల యందు ప్రవేశించుటకును, ఓడ యెక్కి దీపులకు బోవను, యుద్ధమందును విత్తులు చల్లుట కిత్యాది కార్యములకు ఈ తత్త్వము శుభము. దేవతా ప్రతిష్ఠ, యజ్ఞము, శాంతిక పౌష్టికములు, మొదలగునవి యీ తత్త్వమునందు జేయువలయును.

అగ్ని తత్త్వము మిక్కిలి యుష్ణము, క్షత్రియ జాతి, త్రికోణము: రక్తవర్ణము (స్వాదు) కారము కలదై ఎనిమిది యంగుళముల ప్రమాణము గలిగి ముక్కుకు పైన సంచరించును. ఇందు శ్రౌత కర్మలు చేయందగును. ఈ తత్త్వముకు శుభకార్యములకు హాని, మరణము, వ్యాధి కలుగును. కార్యములు చెడును, విత్తులు మొలవనేరవు. వివాహము చేయ విధవయగును. మృతి నొందును. బావులు, గుంటలు, చెరువులు త్రవ్విన జలనేరదు. యుద్ధము చేయ మృతి గలుగును. యాత్రకేగ తిరిగి రానేరడు. కొంచెము శుభకర్మములు చేసినను భంగము కలుగును.



వాయుతత్త్వం కొంచెము శైత్యముగలది. మిశ్రజాతి, పులుపు, షట్కోణమండలము నీలవర్ణముగలదై నాలుగు అంగుళముల ప్రమాణముగలదై ముక్కులో నడ్డముగ సంచరించును. ఇది పరుగిడి చేయుదగిన కార్యములకు మంచిది. ఈ తత్త్వమునందు ప్రాణము సంచరించునపుడు చరములగు సకల కార్యములను చేయదగినవి. నూతనముగా నెక్కెడి పల్లకీలు, మంచిబండ్లు, ఎద్దులు, గుఱ్ఱములు, ఒంటెలు, ఏనుగులు మొదలయిన వాహనముల నెక్కుటకీ తత్త్వము మంచిది. ఉచ్చాటనము, మోహనము, విద్వేషణము, ఆకర్షణము, యుద్ధయాత్ర వివాహము మొదలగు కార్యములీతత్త్వమున సిద్ధింపనేరవు.

ఆకాశతత్త్వము దేవజాతి, ప్రమాణము, ఆకారము, రసము లేనిదై ముక్కులోపల సంచరించును. ఇందు జపధ్యానములు జేసిన ఫలించును. సకల తత్త్వములకును సమానమయిన యీ తత్త్వము అకల్మషమైన ఈశ్వర స్వరూపమగుటచే శుభాశుభములు లాభనష్టములు లేనిదిగనుండును. దృఢచిత్తులగు యోగిజనులయొక్క యోగమునకు పరమయోగము నిచ్చును. దేవపూజ, దానము, ప్రతిష్ఠ, మంత్రోపదేశము, తర్పణము మొదలగునవి చేయ సిద్ధించును. మరియు నీతత్త్వమునందు మోక్షమార్గోపదేశము పొందుట, శిల్పశాస్త్రము నభ్యసించుటవలన నయ్యదిసులభముగా సిద్ధించును.

మాసాదియందు సూర్యస్వరము నాలుగు జాములు అఖండముగా నడచిన వారికి మరణము కలుగును. నాలుగు జాములు సూర్యస్వరము అతిభారమై నడచిన నాలుగు సంవత్సరము లాయువు. ఒక దినము నడచిన మూడు సంవత్సరములు. రెండు దినములు నడచిన రెండు సంవత్సరములు, మూడు దినములు నడచిన ఆరు నెలలు; నాలుగు దినములు నడచిన నాలుగు నెలలు; అయిదు దినములు నడచిన మూడు నెలలు; పది దినములు నడచిన ఒక నెల; పదునాలుగు దినములు నడచిన ఒక పక్షము; ఒక నెల నడచిన ఒకదినము బ్రతుకును.

చంద్రస్వరము అతిభారముగా అయిదు దినములు నడచిన ఒక సంపత్సరము రోగముతో బ్రతుకును. పదునైదు దినములు చంద్రస్వర మొడతెగక నడచిన ఆరు నెలలు వరకును; ఇరువది దినములు నడచిన ఒక నెల వరకును వ్యాధిపీడ కలుగును. ఒక దినమంతయు విడువక చంద్రస్వరము నడచిన నా దినముననే మరణము కలుగును. ఇట్లు సూర్యచంద్రులు అతిచారమును పొందిన యెడల సూర్యునివలన మరణమును చంద్రునివలన వ్యాధిపీడయు కలుగునని తెలియవలయును. ఈరీతిని విఘ్నరూపముగా వచ్చెడి కాలమును ఔషధసేవనము, దానములు, జపములు, హోమములు, శివపూజ మొదలగునవి చేయుటచే శాంతిగలిగి యపమృత్యు దోషము తొలంగును.



సూర్యనాడి ఒక యహోరాత్రము విడువక నడచిన రోగము విస్తరించిన నెలరోజులకు మరణము ప్రాప్తించును. సూర్యస్వరము పదునాలుగు దినములు ఏకతీరున రాత్రిపగలును నడచిన పదునైదవ దినమున నిశ్చయముగా మరణము కలుగును.

చంద్రస్వరము రాత్రింబగలు అయిదు దినములు నడచిన ఆవత్సరమే మరణము ప్రాప్తించును. అథవా మహారోగము కలుగును పది దినములు నడచిన ఆరు నెలలకు మహాహానియును విఘ్నములును ప్రాప్తించును. ఇరువది దినములు నడచిన మూడు నెలకు మహాహానితో మరణము ప్రాప్తించును; ముప్పది దినములు నడచిన ముప్పదియవ దివసంబున మరణప్రాప్తియగును. ఇందులకు శాంతి యొనరించుకొనిన మరణమునుండి తప్పించుకొనవచ్చును.” అని వివరించెను.

నాటినుండియు సిద్ద[illegible]యానతి ననుసరించి స్వరజ్ఞానముతో ప్రవర్తింప సాగెను. కొన్ని దినములు గడచిన యనంతరము సిద్దయ్య శ్రీ వీరబ్రహ్మేంద్రస్వాముల వారికి యేకాంత సేవజేయుచు “స్వామీ! యోగమనఁగా నేమి?” యని ప్రశ్నింప సద్గురుఁడు యోగవిషయమును సమాధి లక్షణాదులను వివరింప దొడంగెను.

## యోగవిషయము

యోగమనఁగా ప్రత్యగాత్మకును, పరమాత్మకును, ఘటాకాశ మహాకాశములకువలె నైక్యసంబంధము కలు

గుట. అనఁగా మనస్సు ననేకరీతుల సంచరింపనీయక తన యందే మగ్నము చేసికొనుట. ఇంద్రియములను వశ పరచుకొని చిత్తము నీశ్వరునియందు లయింపజేయుటయే యోగము.

మనము దేనితో సమస్త పదార్థములను జూచు చుందుమో యట్టి నేత్రద్వయము యొక్క చూపునకు బహిర్వ్యాప్తి లేకుండ దనను దాను జూచుకొనుట, నేర్పిన నది వరకు గనబడు వస్తువులెల్లను నగపడవు. దీనికే యంతర్ముఖవ్యాప్తి యని జెప్పుదురు. అట్లు చూపెచ్చట లీనమగునో యచ్చటనే మనస్సు సహితము లీనమగును. చూపును మనస్సు నెచ్చట లీనమగునో నచ్చటనే సోహంస్వరూపముగ నుండెడు వాయువును లీనమగును. అచ్చటనే మనోమారుతములు లయమగు చున్నయవి.

యోగాభ్యాసము జేయదలంపు గలవారు గుహల యందుగాని లేక జనసంచారమును, దుర్వాసనయు, నల్లులు, దోమలు చీమలు మిట్ట పల్లములును లేక విశాలమైయుండు సమభూమియందు డెత్తుకొనక యుండునట్లు పులి చర్మము నైనను, కృష్ణాజినము (జింకచర్మము) నైనను, దర్భాసనము నైనను వేసికొని దానిమీద స్థిరచిత్తముతో పద్మాసనమును నడుము, మెడ, తల నిక్కించి యేతలంపును లేక గూర్చుండి యోగాభ్యాసము జేయవలయును. కోపమును దూరముగా విడువ వలయును. ఉప్పు కారము మొదలగు తామస పదా



ర్థములను దినక పాలు నేయి చక్కెర మొదలుగాగల సాత్విక మధుర పదార్థములనే దినవలయును. మితాహారమును మితనిద్రయు నుండవలయును. దానంజేసి "మితం శయానః భుంజానోమితం" అని చెప్పంబడి యున్నయది. ప్రథమములో బద్మాసనము వేసికొని యొక గంటసేపు గదలక కూర్చుండి యుండుట కభ్యాసము జేయవలయును.

## ఆహార వివరము

తేనె, పాలు, నెయ్యి, మినుములు, గోధుములు, పెసలు మొదలగునవి సాత్వికాహారములగును ఇవి ఆయుశ్వృద్ధిని, శరీర శక్తిని, ఆరోగ్యమ [illegible] ను, సప్తధాతు వృద్ధిని జ్ఞానమును గలిగించును.

కారము, పులుపు, ఉప్పు, వేడిమి, వగరు, చేదు మొదలగునవి రాజసాహారములు. ఇయ్యవి కామక్రోధాదులను ప్రబలజేయును.

జాములు గడచినదియు, రసహీనమైనదియు, దుర్గంధము గలదియు, చలిదియు, ఎంగిలియు, అపవిత్రతగల పదార్థములును తామసాహారములగును.

భోజనానంతరము యోగాభ్యాసము చేయతగదు. తెల్లవారు ఝామున నాలుగుగంటల వేళయే దీనికి ప్రశస్తమగు కాలము.

## యోగభేదములు

యోగములు నాలుగు విధంబులు 1 మంత్రయోగము 2 లయయోగములు 3 హఠయోగము 4 రాజయోగము.

పద్మాసనము వేసికొని కన్నులు మూసి దృష్టి నాసికాగ్రమందు నిల్పి యిష్టదేవతను ధ్యానించు మంత్రయోగము నాఁబడు.

దిగువనాసికను జూచుచు తర్జనీ రెండువ్రేళ్ళచేత రెండు కర్ణరంధ్రములు మూసి గజ్జెలు, ఘంట, శంఖము, వీణ, తాళము, పిల్లనగ్రోవి, మద్దెల, భేరీమృదంగము, మేఘనాద మనియెడు దశవిధనాదములను వినుచు మేఘనాదమునందు మనస్సును లీనము చేయుటలయ యోగమనంబడును.

రెండు చెవులు, రెండు కండ్లు, ముక్కురంధ్రములు రెండు మూసి వాయువును రేచకపూరక కుంభకాదులచేతను సాధించి సుషుమ్న ద్వారా సహస్రారము చేర్చు షణ్ముఖీ ముద్రాదుల యభ్యాసము హఠయోగమనబడును.

రాజయోగమునందు సాంఖ్యము, తారకము, అమనస్కమను మూఁడు భేదములు కలవు.

సాంఖ్యయోగము:- సంఖ్యయే సాంఖ్యము. సంఖ్య యనఁగా లెక్క. అనఁగా జ్ఞానేంద్రియ కర్మేంద్రియ ప్రాణ పంచకములను అంతఃకరణ చతుష్టయమును అనెడు చతుర్వింశతి తత్త్వములును ప్రకృతి యనియును పంచవింశతి తత్త్వాత్మకు జీవుఁడనియును, షడ్వింశ తత్త్వాత్మకుండు ఈశ్వ



రుఁడనియు; ఈ జీవేశ్వర సమ్మేళనమే సప్తవింశతి తత్త్వాత్మక పరబ్రహ్మమనియును, ఆ పరబ్రహ్మయే నేనని యద్వైతముగా అనుసంధానము చేయుటయే సాంఖ్యయోగము.

తారకయోగము:- జనన మరణము లనెడి యలలు గల సంసారమను సముద్రమును దాటించునదియును, బ్రహ్మ విష్ణు రుద్రాదులచేత పొగడదగినదియును, బ్రహ్మహత్యాది మహాపాపములను నశింపజేయునదియును, కామక్రోధలోభ మోహమద మత్సరడంభాది దుర్గుణంబులను సంహరించునదియును, నేను జీవుడనెడి యజ్ఞానమును తొలగించునదియును, పరబ్రహ్మము నేననెడు దివ్యజ్ఞానము [illegible]గెనని రతిశయానందమును వర్ధిల్లజేయునదియును, వేదముల కడపటి భాగమయిన జ్ఞానకాండముచేత విచారింపదగినదియు తారకయోగమగును.

## పంచముద్రలు

క. వరుసన్ ఖేచరి యన భూచరియన
మధ్యమ యనంగ షణ్ముఖి యనఁగా
వరశాంభవి యన గలవి
ధరలోపల ముద్రలైదు తారకమునకున్॥

తారక యోగమునకు ఖేచరీ, భూచరీ, మధ్యమ, షణ్ముఖీ, శాంభవి యనెడు పంచముద్రలు గలవు.

కన్నులు మూసియైనను మూయకయైనను ఉండి చూపును త్రిప్పి కనుబొమ నడుమను నిలిపి మీది దిక్కున

నున్న చిదాకాశమును చూచుట ఖేచరీముద్రయగును. కన్నులను కదలింపక తనముక్కు కొనను మక్కువతో జూచుట భూచరీ ముద్రయగును. కన్నులు సగము మూసి ముక్కు నడుమను గ్రక్కన చూపులు నిలిపిమీద నున్న నుదురును ఎదురుగ జూచుట మధ్య లక్ష్య ముద్రయగును. చెవులను కన్నులను నాసికా రంధ్రములను మూసి బహిర్ముఖమైన దృష్టిని మనస్సును అంతర్ముఖము చేసి కనుబొమల నడుమ నిలిపి నాదబిందు కళలను జూచుట షణ్ముఖీ ముద్రయగును.

శ్లో॥ అంతర్లక్ష్యం బహిర్దృష్టిర్నిమేషోన్మేష వర్జితా।
ఏషాసా శాంభవీ ముద్రా సర్వతంత్రేషు గోపితా॥

ప్రాణాది దశవాయువులను మనస్సు మొదలయిన పదునాలుగింద్రియములను జయించి కన్నులను తెరచికొని చూపులను చిదాకాశమున నిలిపి అక్కడి వింతలను జక్కగ జూచి చొక్కుట శాంభవీ ముద్ర నాఁబడు.

శాంభవీ ముద్రకు లక్ష్యములు మూడు విధములు. అవి యెట్టియన కనులు మూసి నాసికాగ్రమందు దృష్టిని నిల్పుట అమావాస్య లక్ష్యమనియు, వెలుపల అర్ధభాగము నాసికాగ్రమందర్ధ భాగము దృష్టి నిల్పుట పాడ్యమీ లక్ష్యమనియు; నేత్రములు క్రిందుమీ[illegible] నిక్కబెట్టి నాసికాగ్రమందు దృష్టి నిలుపుట పౌర్ణ[illegible]లక్ష్యమనియు నెఱుంగ వలయును.



ఉపవాసికిని, తిండిబోతుకు, నిద్రబోతుకు, నిద్రబోవని వానికి యోగలక్ష్యములు అగోచరములు. మితభోక్తకు మితనిద్రగలవానికి యోగలక్ష్యములు గోచరములగును. అంతర్లక్ష్యముచే పరమకళయందు మనస్సునుజేర్చి రెండు జాములు నిష్టసలుపవలయును. పంచ ముద్రలచే ఓంకారమందలి దశవిధనాదములను, చిద్బిందువును చిత్కళను ఆలింప దర్శింపవచ్చును. నాదబిందు [illegible] దర్శించుటచే నిరతిశయానందము గలుగును. నాదబిందు కళలను వీక్షించుటచే మనస్సులయించి సచ్చిదానంద నిత్యనిర్మల పరబ్రహ్మమై యుండును. నాదబిందు కళాదర్శనమును పొందక మనోచాంచల్యము తొలగదు. రాజయోగముచేత మానవేంద్రియములు వశమగును. నాదబిందుకళల యొక్క అనుభవానందముచే మనస్సు స్వాధీనమగును. హృదయమందు ప్రణవనాదమును వినక మనస్సు నిలువదు. కనులు రెండు మూసి భ్రూమధ్యమందు దృష్టినిలిపి చిత్కళను గాంచవలయును. మనస్సునందే పంచాకాశములను గనవలయును.

## పంచాకాశములు

హృదయాకాశమునందు గుణరహితాకాశము, పరాకాశము, మహాకాశము, తత్వాకాశము, సూర్యాకాశమన నెడు పంచాకాశముల నవలోకింప వలయును. పంచాకాశంబుల మధ్యను వెలింగెడు చిత్కళను తెలియవలయును. ఈ పంచాకాశ మధ్యమందు చిత్కళలు పలువిధ దీప్తులవలె

ప్రకాశించును. అయ్యది కోటిసూర్యకాంతుల వెదజల్లు చుండును. భ్రూమధ్య ఉదయాచలము మీద జ్ఞానసూర్యు డుదయించిన తదనంతరంబ తానైయ్యే వెలుంగును. ఫాలము నను దృష్టిచే జాగ్రత్స్వప్న సుషుప్తులనియెడు త్రిపురమును దహించి మోక్షస్వరూపియగును. హృదయాకాశ మధ్య మందు అగ్నిమండలము పుణ్యపాప మిశ్రకర్మములు భస్మము చేయును. ప్రణవ మాత్రముచే మనస్సంబంధములైన విష యములను దహించి బ్రహ్మనంద రసమును పానము చేయ వలయును. చంద్రసూర్యాగ్ని త్రివిధ మండలములకు నుత్పత్తి స్థానమైన హిరణ్మయ మండలము దృశ్యమగును. సూర్య చంద్ర అగ్ని మండలముల పగిది హిరణ్మయ మండలము ప్రకాశించు చుండును. అది ఆపోజ్యోతియై ప్రకాశించును. ఆ మహాతేజస్సు భ్రూమధ్యము మీదుగ గనపడును.

భ్రూమధ్యయందు హృదయాకాశంబున గనిపించు వియన్మండల, తమోమండల, మేఘమండల, విద్యున్మండల, తారామండల, జ్యోతిర్మండల, సూర్యమండల, చంద్రమండల, వహ్నిమండల, హిరణ్మయ మండలంబులను దశమండలంబులు దశవిధ నాదంబులు గని విని నిర్వికల్పనిష్టను బొందవలయును. నిర్వికల్పనిష్టచే మనః శ్చలనముడుగక నిశ్చలత గలుగదు. హంసతత్వము తెలిసిన ప్రాణవాయువు బుద్ధి మనస్సు కదలక యుండును. హంసచక్రము మనస్సునకు పరబ్రహ్మమునందు కూటమిచేత శోభిల్లుచుండును. స్థూల శరీరము యొక్కయు



ప్రాణవాయువు యొక్కయు అగ్ర భాగమందున్నట్టి బుద్ధియే బిందువు. బిందువందు తేజరిల్లెడు పరమాత్మ యొక్క ప్రతి ఛాయయగు జీవుండే కళ. ప్రాణాది వాయువుల యొక్క ధ్వనియే ఓంకారనాదము.

(ఆ. వె.) జ్ఞానముద్రచేత గాన వచ్చెడు తళుకు
నరిది మదిని శ్రేష్ఠమనుచు మునులు
పలికిరిదియు తెలియ పరమార్థమగునయా
విశ్వదాభిరామ వినరవేమ॥

జ్ఞానము చేత పరమాత్మ జ్యోతిని కనుగొనవలయును. అదే విశేషమని యోగవేత్తలు దెలిపియుండిరి కాన పరం జ్యోతిని తెలిసిన యెడల పరమార్థము కల్గును.

(ఆ. వె.) బిందుమీద నిలచి ప్రియముగా నాధంబు
గళను గూర్చుకున్న ఘనుఁడుగాడు
ఎన్నిపాట్లు బడిన నెట్లబ్బు మోక్షంబు
విశ్వదాభిరామ వినరవేమ॥

బిందువునందు నాదమును కళను ఐక్యపఱచవలయును. ఇట్లు చేయువాఁడే యోగి యగును. ఇట్టి పగిది బిందువులో నాదమును కళను ఐక్యము చేయనివాఁడు ఎన్ని విధముల ప్రయాసల పొందినను వానికి మోక్షము కలుగనేరదు

నాదమే అకారము, త్వంపదము, జాగ్రత, బ్రహ్మ యనియు బిందువే ఉకారము, తత్పదము, స్వప్నము, విష్ణు వనియు; కళయే మకారము, అసిపదము, సుషుప్తి, శివు

డనియు నెఱింగి బ్రహ్మమే నేనైతిననియెడు భావము కలుగవలయును.

ప్రణవ వాచ్యమైన పరబ్రహ్మము ఆధారచక్రము మొదలు సహస్రార చక్రము వరకు నిండియుండును. నాదలయ స్థానము సుషుమ్న దేశము. ప్రాణవాయువు మనస్సు బ్రహ్మమందైక్య మగును. రేచకపూరక కుంభములచే మనస్సుతోడ జీవహంస సంచరించును. ప్రణవాంగమైన జీవహంస మనోమారుతములతోడ చేరి ఆరు చక్రములయందు దివారాత్రులయందు నిరువదియొక్క వేల యారు నూరు మారులు సంచరించును. ఉచ్ఛ్వాస నిశ్వాస వాయువులు కుడి యెడమ నాడులయందు సంచరించును. మనస్సా వాయువులను జూచుచు సర్వకాలము మధ్యమార్గమగు సుషుమ్న నాళమును జెంది సంచరించును. అంత ఇడ పింగళ నాడులకు పరమై సుషుమ్ననాడి నాళము దీపించును. అందు హంసుండును పరబ్రహ్మము ప్రకాశించును. జీవేశ్వరులు పరబ్రహ్మము నందైక్యమగునపుడు తన రూపముగా జేయును. జీవుడే బిందువనియు, జ్యోతియే నాదమనియు నెఱుంగుము. జీవశివసంగమే కళ. కళ తాన తానై వెలిగెడి పరబ్రహ్మమందు ఐక్యమందును. నాదబిందుకళలు పరబ్రహ్మము నందు మిళితములు. అఖండ పరిపూర్ణ సచ్చిదానంద పరబ్రహ్మమై వెలుగును. హంసనాద బిందుకళలతో మనః ప్రాణంబుల యందుగల యవస్థ తురీయంబనియును,



ఉన్మని యనియు, అమనస్కంబనియు నిర్వికల్ప సమాధి యగును.

తారకయోగసిద్ధి అనుదినము రెండు జాములలవాటు జేసిన నిశ్చల చిత్తవృత్తిగల నరునకు ఆరు మాసముల యందును మందప్రజ్ఞునకు వత్సర కాలమునందును మూఢాత్మునకు పండ్రెండు సంవత్సరములకు సిద్ధించును. రోగము, బడలిక, సందేహము, అజాగ్రత, సోమరితనము, విషయలోలత్వము, స్థిరరహితము, బాధ, హీనత్వము, జాడ్యము, ఆయాసము, దగ్గు మొదలగునవి సమాధికి విఘ్నకారులుగాన మున్ముందుగా ప్రతిబంధములను నివర్తి జేసికొని సమాధి నిష్ఠలకు బోవలయును.

## సమాధి లక్షణము

ఆ. వె. యోగశాస్త్ర మెరుగ యోగీశ్వరుడుకాడు
సాధనంబుచే సమాధి గలుగు
వా సమాధి వలన నలవడు మోక్షంబు
విశ్వదాభిరామ వినరవేమ ॥

మంత్రలయ హఠ రాజయోగంబులను బోధించునట్టి యోగశాస్త్రములను చదివినంత మాత్రముచేత యోగీశ్వరుండు కాజాలడు. సాధన చతుష్టయ సంపత్తి కలిగినమీద సమాధిస్థితి కలుగును. ఆ సమాధి వలన ముక్తి లభించగలదు.

సమాధి 1 సవితర్క 2 సవిచార 3 సానంద 4 సాస్మితమని చతుర్విధంబులు ప్రసిద్ధములై యున్నవి. దేనిచే సంశయ విపర్యములు లేక ధ్యానించు వస్తువు యొక్క విశిష్ట స్వరూపము విశేషముగా తెలియబడుచున్నదో అయ్యది సంప్రజ్ఞాత సమాధి యనంబడు. సమాధి యనఁగా భావన, భావన యనఁగా నితర విషయములను పరిహరించి భావింపదగిన వస్తువును మాత్రమే అప్పటప్పటికి చిత్తము నందు నిల్పుట యగును. అనఁగా భావింపఁదగిన వస్తువునకు వ్యతిరేకంబులగు చిత్తము నందు కలిగెడు వృత్తులను నిగ్రహించుట యని భావము. ఆ భావనకు గుఱియైన వస్తువు భావ్యమనఁబడును. అనఁగా భావింప బడునదియే భావ్యము. ఈ భావ్యములు రెండు విధములు. మొదటిది ఈశ్వరుఁడు. రెండవది యిరువదియైదు తత్త్వములునై యున్నది.

అజడ తత్త్వములు జడతత్త్వములు నని తత్త్వములు రెండు రకములు. అజడ తత్త్వములు చిన్మాత్రుండైన పురుషుఁడు, జడతత్త్వములు స్థూల సూక్ష్మ కారణ భేదములు వలన నిరువదినాలుగు విధములు.

పృథివి, అప్పు, తేజస్సు, వాయువు, ఆకాశము అను పంచ మహాభూతంబులును; త్వక్కు, చక్షు, శ్రోత్రము, జిహ్వా, నాసిక యను పంచ జ్ఞానేంద్రియములును; వాక్కు, పాణి, పాదము వాయువు, ఉపస్థ యను పంచ కర్మేంద్రియములను; ఈ పదునైదును స్థూలభూతములు, శబ్దము,



స్పర్శము, రూపము, రసము, గంధము, అను పంచ తన్మాత్రలును; మనసు, బుద్ధి, అహంకారము, ప్రకృతి అను అంతః కరణ చతుష్టయమును; ఇవి తొమ్మిదియును సూక్ష్మ విషయములు. ఈ యిరువది నాలుగును జడతత్త్వములగును.

సవితర్క సమాధి లక్షణము :- స్థూలభూతములను గుఱిచేసికొని వీనియొక్క శబ్దార్థ జ్ఞానశోధన భేదము చేత లేం యందు దేనివలన నేది పుట్టినదను కార్యకారణ భావములను విమర్శించు చుండుట సవితర్క సమాధి యనంబడును. అనఁగా స్థూలములగు భూతంబులను ఇంద్రియంబులను విషయములుగా జేసికొని - యిది ముందు-ఇది వెనుక-అను జ్ఞానముతోడను; దీనికిది పేరు-ఇది శబ్దము-ఇది అర్థము అను జ్ఞానము చేతను చేయునట్టి భావనయే సవితర్కమగును. మొట్టమొదట వింటితో గుఱివేయ నభ్యసించువాఁడు గొప్పవై కనఁబడునట్టి గుఱిని వేయనేర్చుకొనిన తరువాత సూక్ష్మమైన గుఱినివేయ నభ్యసించును. అట్టి పగిది యోగాభ్యాసి మొదట స్థూలాకారమైన వస్తువును అనఁగా విష్ణువు బ్రహ్మ శివుడు మొదలగు వారి ఆకారములను భావనజేయుచు తదనంతరము సూక్ష్మాకారమైన వస్తువును గూర్చి భావన చేయవలయును.

సవిచారము :- పంచతన్మాత్రలు మొదలగు సూక్ష్మ విషయములను గుఱిచేసికొని ఇవి ఏ కాలము నందు ఏ స్థలము

నందు ఏ స్వరూపమైన ధర్మముగా కలిగెనను ఏర్పాటులతో భావించియుండుట సవిచార సమాధి యగును. ఇట్లు భావింపమి నిర్విచార మనఁబడును.

సానందము :- చిత్తము నందు రజస్తమోగుణములు నిశ్శేషముగా నశించిపోక కొంచెము మిగిలియుండు కాలము నందా చిత్తము నందుండు అతః కరణసత్వము (సత్వగుణము)ను భావించు చుండుట సానంద సమాధి యగును. సత్వము ముఖ్యప్రకాశ రూపమైనది కావున సానంద మనబడెను. ఈ సానంద సమాధి యందు రజస్తమోగుణముల శేషము నశించిపోఁగా తాను భావించునట్టి సత్వగుణము వృద్ధియగు చుండుటంబట్టి ఆనందము కలుగుచున్నది. ఇంద్రియములనెడు స్థూల విషయములను గూర్చినది సానందము. ఈ సానంద సమాధిని చక్కగా నభ్యసించి ప్రధానము పురుషుఁడు అను తత్వముల తెలివి లేశమాత్రమును లేనివారు విదేహులనఁబడుదురు.

సాస్మితము :- రజస్తమోగుణములతో సంబంధించకయుండు చిత్తము నందు శుద్ధ సత్వమును మాత్రము భావించి యుండుటచేత సత్వగుణము క్రమక్రమముగా నశించిపోవుట వలనను, చిత్తమందలి చైతన్యశక్తి క్రమక్రమముగా వృద్ధియగుచుండుట వలనను, చైతన్యశక్తి మాత్రమే మిగిలియుండును గాన సాస్మిత సమాధి యనబడుచున్నది.



అస్మిత యనఁగా బహిర్ముఖమందు అజ్ఞానముచే కలుగు క్లేశరూపకమైన అస్మితయని గ్రహింపక అంతర్ముఖమందు కలుగు ఆనంద (అక్లేశ) రూపకమైన అస్మిత యని గ్రహింపవలయును. అస్మిత వలన ఇంద్రియవ [illegible]గును. కావున ఇంద్రియములకు అస్మితయె సూక్ష్మ[illegible]పము.

ఆత్మతోఁగూడ బుద్ధికి ఐక్యమును తెలియపఱచునట్టి జ్ఞానము అస్మిత యగును. దీనియందు గ్రహీతయగు నాత్మయు చేరియుండుటచే నిది గ్రహీతృ విషయమని గ్రహింప వలయును. అహంకారమునకును అస్మితకును భేదము ఏమనఁగా అంతఃకరణము నేనను జ్ఞానముతో నే విషయములను గ్రహించుట యహంకారమగును. అంతఃకరణము అంతర్ముఖమైనపుడు సత్తు (స్థితి) మాత్రము తోఁచుట అస్మిత యగును.

ఈ సాస్మిత సమాధి వలన కలుగు సంతోషముతో తృప్తిని బొంది పరమాత్మను కనుగొననివారి పలంపు దానికి కారణమైన ప్రకృతియందు లయమును బొందును. కావున వారు ప్రకృతిలయులనఁ బడుదురు.

ఇందు సవితర్క సవిచారములను రెండు సమాధులు గ్రాహ్య సమాపత్తి యనియును, సానందము గ్రహణ సమాపత్తియనియు, సాస్మితము గ్రహీతృ సమాపత్తి యనియు చెప్పబడును.

ఈ నాలుగు విధముల సమాధులయందును, సవితర్కమును విడిచినచో సవిచారమును, సవిచారమును విడిచినచో సానందమును, సానందమును వదలినచో సాస్మితమును కలుగును. ఈ సమాధులు నాలుగింటికిని సాలంబనా సమాధి యనియును సంప్రజ్ఞాత సమాధి యనియును నామములు గలవు. ఇందు సవితర్క సవిచారములు రెండును సబీజ సమాధి యని పేర్కొనంబడును. సబీజ సమాధి యనఁగా చిత్తము అన్యపదార్థముల నాశ్రయించుకొని యుండుటయని యెఱుంగుము.

ఇక - ఉత్తమంబగు రాజరాజేశ్వరీ యోగమును గూర్చి వివరింతును. వినుము.

## రాజరాజేశ్వరీ యోగము

శ్లో॥ 1. శ్రీ రాజయోగ సామ్రాజ్యం । నిర్వికల్ప విరాజితమ్ ।
తస్యానుభవ సిద్ధ్యర్థం । గురుసేవాకరోతియః ॥

2. రాత్రౌ వివిక్త దేశేన । దీపం సంస్థాప యత్నతః ।
గురూపదిష్ట మార్గేణ । మనసాలోకయేన్మునిః ॥

3. చక్షుర్మధ్యేస్థితం గుహ్యం । అంగుష్ఠే పర్వమాత్రకమ్ ।
తదర్థం చాపి పర్వార్థం । తస్యాగ్రే సూక్ష్మకం ధ్రువమ్ ॥

4. గుహ్యాద్గుహ్యతరం గుహ్యం । చక్షుస్థానేషు తిష్ఠతి ।
తన్మూర్తిర్లక్షతే దృశ్యం । ఆపాదతల మస్తకమ్ ॥



5. అచలం నిర్మలం శాంతం । కాయస్థం తేజఉచ్యతే ।
అమలం నిర్మలం దేవం । శూన్యావ్యాపి నిరంజనమ్ ॥

6 తజ్జ్యోతి విమలస్థానే । జ్ఞేయం ప్రత్యక్ష గోచరమ్ ।
పద్మగర్భం చతుష్టంచ । తత్సమో నాత్రసంశయః ॥

7. రక్తం శ్వేతం తథా కృష్ణం । నీలపీతాది శోభితమ్ ।
తన్మధ్యే దర్శనం యేన । తజ్జ్యోతి బ్రహ్మకేవలమ్ ॥

8. భ్రువోస్థానే అధః పద్మం । ద్విదళంతత్ర శోభితమ్ ।
హంక్షం ద్వ్యక్షర సంయుక్తం । వర్తతే వాయుమండలమ్॥

9. తన్మధ్య మంతర్జ్యోతిసా । ద్బిందురూపం విరాజిత।
నీలతోయద మధ్యస్థా । విద్యులేఖేవ భాస్వరా॥

10. నీవార శూకవత్తన్వీ । పీతాభాస్య త్వణూపమ।
తస్యాశ్శిఖాయా మధ్యేతు । పరమాత్మా వ్యవస్థితః॥

11. నబ్రహ్మః నశివః నహరిస్సేంద్ర స్సూక్ష్మతః పరమస్సస్వరాట్
గురోర్ముఖేన జ్ఞాతవ్యం । అన్యథానోపలభ్యతే॥

12. కోటిసూర్యప్రతీకాశం । చంద్రకోటి సుశీతలమ్।
యథావేదేన శాస్త్రేణ । తథాపశ్యన్తి సూరయః॥

13. ఆత్మజ్యోతి ప్రభావేన । సోమసూర్యాగ్ని భాసతి।
అంతర్బహిశ్చ తత్సర్వం । వ్యాప్యతే సకలం జగత్॥

14. యథోక్త ద్విదళాకారం । చక్షుర్నామేతి కథ్యతే।
తన్మధ్యే సర్వసారంచ । దర్శయిత్వా మహామునిః।

15. పశ్చాత్ర్పారబ్ధరోగేషు । సదేహాన్త మవాప్నుయాత్।
సర్వేంద్రియ సమాయుక్తం । సర్వదోష మవాప్నుయాత్॥

16. చిదాత్మా సర్వదేహేషు । వ్యాప్యతే జ్యోతిరూపకమ్।
తజ్జ్యోతి చక్షురగ్రేచ । గురునేత్రేచ పశ్యతి॥

17. సముక్తో సర్వలోకేషు । వేదవేదాన్త నిశ్చితమ్।
మహత్వాత్సర్వ శాస్త్రాణి । పార్వత్యాచ ప్రతిష్ఠితమ్॥

18. కాశీపుర నివాసస్థో । విశ్వనాథోజగద్గురుః।
దేహాంతేచో పదిశ్చేతు । తత్క్షణే కర్ణ సంపుటే॥

19. రాజరాజేశ్వరీ యోగం । శేషమార్గం ప్రశస్యతే।
యః పఠేత్సతతం భక్త్యాః । సముక్తోసంశయః॥

భూచక్రమును అండాండమనియు; పర్వతములు నదులు జీవజంతు తతులను పిండాండమనియు; ఆకాశమును బ్రహ్మాండమనియు నందురు. వీనిని స్థూల అండపిండ బ్రహ్మాండములని యెఱుంగుము.

సూక్ష్మ అండపిండ బ్రహ్మాండములు వేఱుగా నున్నవి. కనుగ్రుడ్డు అండాండమును; బిందువు - అనఁగా కంటిలోని పాప పిండాండమనియు; పాపనడువ వెలుగు కళ బ్రహ్మాండమనియు గ్రహింపుము.

అట్టి పగిది పంచభూతములను నేత్రలందే గ్రహింపవలయును. కనుచుట్టును నుండు ఎఱుపు పృథ్వియును; తెలుపు అప్పును; నలుపు అగ్నియును; నలుపులోని నీలము వాయువును; నీలములోని కళ ఆకాశమును నగును. ఈ కళయందలి నిష్కళమే తానైన బ్రహ్మమని గుర్తింపుము.



కంటియందలి నల్లని గ్రుడ్డు గంగయు; నీలమనెడి కుండలి యమునయు; పాపనడువ వెలుంగు కళ సరస్వతియు నగును. ఈ త్రివేణులయందు పాపనడుమ వెలుంగు కళయే విద్యుల్లేఖ. ఇదియే నీవారశూకము, అపోజ్యోతి, విరాడ్రూపము, స్వరూపాద్రూపము. ముక్తికాంత, గురుస్వరూపము, పరబ్రహ్మమునై యున్నది.

త్రిమూర్త్యాదులును ప్రణవమంత్రార్థములై కంటియందే గలరు. కంటి యందలి ఎఱుపు బ్రహ్మస్వరూపమును అకార వాచ్యమునునై యున్నది. తెలుపు విష్ణుస్వరూపమును ఉకార వాచ్యమునునై యున్నది. నలుపు రుద్రస్వరూపమును మకార వాచ్యమునునై యున్నది. అకార ఉకార మకారములు 'ఓమ్' అగుచున్నది. నలుపులోని నీలమే ఓంకారసునాదము. ఆ ఓంకారమునకు పరమైన నిశ్శబ్ద నిష్కళయే తానైన పరబ్రహ్మము. ఇదియే హృదయకమలము. ఇచ్చటనే నిద్ర సంగము మొదలగునవి కలుగుచున్నవి.

ఎఱుపు క్రియాశక్తి యనియు; తెలుపు జానశక్తి యనియు; నలుపు యిచ్ఛాశక్తి యనియు; సునీలము ఆదిశక్తి యనియు; సునీల మందలి కళ పరాశక్తి యనియు పంచశక్తుల నెఱుంగుము. నీలమందలి కళలోని నిష్కళయే తానైన పరబ్రహ్మమగును.

ఎఱుపు రేచకమును; తెలుపు పూరకమును; నలుపు కుంభకమును; నీలము సూచకమును; నీలమందలి కళ సూచనమునగును; ఈ కళయందలి నిష్కళయే తానైన పరబ్రహ్మము.

నలుపు అగ్నిమండల మనియు, సునీలము చంద్రమండల మనియు; కళ సూర్యమండల మనియు మండలత్రయము నెరుంగుము. ఈ కళయందలి నిష్కళయే ఎఱుక, మఱపు తెలిసికొను నట్టి తత్త్వ స్వరూపము.

కళ సత్తుగును. బిందువు చిత్తు అగును. నిష్కళ ఆనందమగును. సత్ + చిత్ + ఆనందము = సచ్చిదానంద మగును. ఎదుట కనంబడు నట్టి వస్తువులన్నియును అనగా ప్రపంచ మంతయును మిథ్యయని తెలిసి నిష్కళ జ్యోతి స్వరూపమే తానై యుండుట ఆనంద మగును.

స్వప్రకాశమైన తేజస్సు తత్పదమనియు; జీవత్వమైన బిందువు త్వంపదమనియు కళయందు మనస్సును స్థిరపఱచి నిష్కళ తానగుట అసి పదమనియు నందురు.

నీలము నాదమనియు; సునీలము బిందువనియు; నీలమందలి సత్కాంతి కళయనియు నాదబిందు కళ గుఱుతింపుము. ఈ కళ యందలి నిష్కళయే తానైన పరబ్రహ్మము.

నలుపు ఇడానాడియును; సునీలము పింగళానాడియు నగును. సునీలము నడుమ వరిముల్లువంటి సూక్ష్మరంధ్రమున



జగద్వ్యాపకమై వెలుగు లోపల ప్రకాశించు చున్నది. భ్రూమధ్యము సుషుమ్నా నాడియగును. దీనికి మధ్యనాళ మనియు, బ్రహ్మరంధ్రమనియు, మేరుశిరమనియు, ఆపోజ్యోతి యనియు పేరులు గలవు. దీనిని ఆత్మయందు కనవలయును.

ఎరుపు సాలోక్యమనియు; తెలుపు సామీప్యమనియు నీలము సారూప్యమనియు; సునీలము సాయుజ్యమనియు; కళ స్వాధిష్ఠానమనియు గుర్తింపుము. ఈ కళలోని నిష్కళయే విదేహకైవల్యము.

తానైన ఆత్మస్థానము ఆధార చక్రమగును. దీనికి గణపతి యధిదేవత ఎరుపు స్వాధిష్ఠాన చక్రము. దీనిని బ్రహ్మ యధిదేవత. తెలుపు మణిపూరకము. దీనిని విష్ణువు అధిదేవత. నీలము అనాహతము. దీనిని రుద్రుడధి దేవత. తామసగుణమని యెఱుంగుము. బిందువు విశుద్ధమగును. జీవుని స్థానమును మనోగుణమునై యున్నది. కళ ఆజ్ఞేయము, పరమాత్మ. జీవగుణము. ఇందలి నిష్కళయే తానైన పరబ్రహ్మము. ఇదియే అంతరాత్మ. ఇందలి కిరణములే సహస్రారము. ఈ సహస్రారమునకు గురుస్వామి యధిదేవత యని యెరుంగుము.

నీలములోని కర్బుర వర్ణము, ధూమ్రవర్ణము, తామ్ర వర్ణము; ఈ మూడును శూన్యచక్రములగును.

ఎరుపు, ఎరుపులో తెలుపు; తెలుపు, తెలుపులో నలుపు; నలుపు, నలుపులోని కపిల వర్ణము, సునీలము, స్ఫటి

కము లేక దీప్తి అష్టతనువులగును. ఇదియే అష్టదళకమలము.

ఎరుపులో తెలుపు, తెలుపులో నలుపు, నలుపులోని తామ్రవర్ణము ఈ మూఁడును బాహ్య త్రిపుటులు.

సునీలము, స్ఫటికము, దీప్తి ఈ మూఁడును అంతర త్రిపుటులు. ఈ చెప్పిన వానినంతయు నెఱింగి రాత్రియందు ఏకాంతమున దీపమునందు నాసికాగ్రమున దృష్టిని నిల్పి కన్నులు మూయక అర్ధనిమీలిత నేత్రములతో చూచుట వలన కలుగునట్టి ప్రకాశమే పరబ్రహ్మ స్వరూపము అనఁగా ఇటుల చూచినమీద కనులుమూసిన యెడల స్వస్వరూపము కనఁబడును. ఇట్టి కళయందలి నిష్కళను ధ్యానించుటయే పరబ్రహ్మ సాక్షాత్కారము. ఇయ్యది రాజరాజేశ్వరీ యోగమనియును, పార్వతీదేవి ఉపదేశించినదనియు నెఱుంగుము. ఇట్లు అమనస్క మగుటకు మహత్తరమగు కృషి యత్యవసరము.” అని పలికెను.

అంత సిద్దయ్య పులకిత గాత్రుండై స్వామి పాదంబుల నొత్తుచు “తండ్రీ! అమనస్క మనగా నేమియో వివరింప కోరుచుంటిన” ని ప్రార్థింప దయార్ద్రహృదయుండగు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారు అమనస్క యోగమును గూర్చి వివరింప దలంచి “నాయనా! నీ సంకల్పముల నెల్ల నే నెఱుంగుదును. నీవు కోరనవసరము లేకయే సందర్భాను సారముగ సకల విషయముల నుపదేశింతును. నీవు కోరితివి గాన యమనస్క యోగమును గూర్చి వివరింతును వినుము.



## అమనస్క యోగము

అమనస్క మనఁగా మనోలయము. అనఁగా మనసు లేకుండుట. మనసు లేకుండుట యనఁగా సర్వకాల సర్వావస్థలయందు మనసు పరబ్రహ్మమం దైక్యమగుట. అట్లు మనసునకు వృత్తిరహితము కావలయును గాని పశువులవలె కందమూలాదులను భక్షించినను, సర్పములభంగి వాయు భక్షణము గావించినను, గానుగను చుట్టివచ్చు ఎద్దువలె నిత్యమును దేవాలయములయందు ప్రదక్షిణము జేసినను; తాబేలువలె విషయములలోబడనివ్వక ఇంద్రియంబుల నిలిపినను, గబ్బిలములవలె తలక్రిందుగ తపము చేసినను, పందికొక్కులవలె గుహలలో యుండినను, మఱ్ఱియూడలవలె జడలు దాల్చినను ముక్తి లేదు. అమనస్కంబుగాదు. అమనస్కంబుగా నిది పరబ్రహ్మమం దైక్యము గానేరదు.

హంస నాదబిందుకళలతో మనఃప్రాణంబు లయంబగు యవస్థ తురీయంబనియు, ఉన్మని యనియు, అమనస్కంబనియు, నిర్వికల్ప సమాధి యనియు జెప్పంబడును.

రేచక పూరకాత్మకమైన హంస మంత్రమును రాత్రింబగలు ధ్యానింపఁగా బుద్ధికదలకుండును. ప్రణవనాదములు వినఁగా చివర ఘంటానాదము వినఁబడును. లక్ష్యముచే స్వయంజ్యోతి కనఁబడును. రెండుజాములు నాదబిందుకళలను ధ్యానింప తన్మయత్వంబు గలుగును. మనస్సు నంచును. ఇదియే అమనస్కము.

సాంఖ్య తారక యోగోపాసకులకు మనశ్శుద్ధియు పరబ్రహ్మ స్వరూప నిర్ణయమును లభించినట్లు అమనస్క నిష్ఠ గలవారికి నిరతిశయ బ్రహ్మానందము గలుగును.

కొట్టబడకయే మ్రోగుచుండెడు ననాహతమందు శబ్దము పుట్టును. ధ్వనియుండుటవలన శబ్దము కలుగును. ధ్వనియందు వెలుఁగును, ఆ వెలుఁగునందు మనస్సునుగలవు. మనోలీనమైనచో ముక్తి కలుగును. దీనినే యమనస్కమనియు నందురు.

శ్లో॥ ద్రష్టృ దర్శన దృశ్యానాం విరామో యత్రవాభవేత్।
దృష్టిస్తత్రైవ కర్తవ్యం ననాసాగ్రవ లోకనం॥
ద్రిష్టృ దర్శన దృశ్యా విరామ మెచట
నగు నచట దృష్టి నిలుపంగ నగునుగాని
చెదరి నాసాగ్రమున జూపు జేర్పదగదు
కోరి యమనస్క రాజయోగులకు వతా ॥

చూచువాడు, చూపు, చూడబడునది యను మూఁడును విశ్రాంతిని బొందు స్థలము. అనఁగా రహితమగు తావుననే మనసు నిల్పవలెనుగాని భ్రూమధ్య మందు నిలుప గూడదు. అభ్యాసకులు భ్రూమధ్యమందే నిలుపునది క్రమ క్రమముగా నిలకడ చిక్కిన తరువాత నియమ స్థలమును వదలి పరబ్రహ్మమునందే నిలుపబడును; ఇదియే అమనస్క రాజయోగ లక్షణము.



శ్లో॥ పిండం కుండలినీ శక్తిః పదం హంస ముదాహృతం।
రూపం బిందురితి జ్ఞేయం రూపాతీతం నిరంజనం॥

అచల మన్నను, పరిపూర్ణ మన్నను సచ్చిదానంద మన్నను పరబ్రహ్మమన్నను మాటల భేదమేకాని యన్య మేమియును లేదు. నిర్గుణ సాక్షాత్కార పరబ్రహ్మ స్వరూపమునకే అచల మనియు పరిపూర్ణ మనియు, సచ్చిదానంద మనియు, పరబ్రహ్మమనియు జెప్పుచుందుము.

## హంస విషయము

మూలాధారంబు కంటె రెండంగుళముల మీదను, స్వాధిష్ఠానంబునకు రెండంగుళముల దిగువను కుక్కుటాండంబువలె నాడీచక్రము గలదు. దానియందు డెబ్బది రెండు వేల నాడులు పుట్టి శరీరంబున వ్యాపించుకొని యుండును. వానియందు పదినాడులు ముఖ్యంబులైనను ఇడ, పింగళ సుషుమ్న యనెడు మూఁడు నాడులును అతి ముఖ్యంబులు.

హంస యనఁగా ఉచ్ఛ్వాస నిశ్వాసంబులు. దీనికే ప్రాణమనియు చెప్పుదురు. హకార బిందు సకారములే హంస. హకారము శివబీజము. సకారము శక్తిబీజము. ఈ రెంటియొక్క సంయోగమే బిందువు. హకారమే సూర్యనాడి లేక పింగల యని చెప్పబడును. సకారమే చంద్రనాడి లేక ఇడ యని తెలియందగును. మధ్య నుండెడు బిందువునకే తేజోనాడి యనియు సుషుమ్న యనియు చెప్పంబడును. సకా

రము శక్తిబీజము గనుక బుద్ధి సకారమువై పుననదిరిగినపుడు ప్రపంచ విషయ జ్ఞానమును; హాకారమువై పున దిరిగినపుడు నిర్విషయ జ్ఞానమును కలుఁగును. ఈ మూఁడే నాద బిందు కళలు. ఈ హంస ప్రాణవాయు రూపమున ప్రత్యక్షముగ కనఁబడును. ప్రాణము అనఁగా లోపలికిపోయి వెలుపలికి వచ్చుశ్వాసము. ఒక ప్రాణప్రమాణము పది లిప్తలకాలము గాన ఒక విఘటికకారు ప్రాణములు నడచును. ఇట్లు గణించగా నొక దినంబునకు 21; 600 ప్రాణంబులగును.

ఈ హంస మూలాధార స్వాధిష్ఠాన మణిపూరక నాహత విశుద్ధ యాజ్ఞేయంబులను షడాధారంబుల జుట్టి తిరుగుచుండును. ఆరోహణ అవరోహణములే సోహము కనుక నాదబ్రహ్మమును లేపి యానందించవలయును. రేచకపూరకములే ఆరోహణావరోహంబు లని యెఱుంగుము. త్రివేణి సంగమము త్రికూటము, శృంగాటము, చతుష్పదము. ఇదె ఆజ్ఞాచక్రము,భ్రూ మధ్యమము. దీనికి పదిరెండు అంగుళముల మీద బ్రహ్మరంధ్రము. ఇదియే ద్వాదశాంతము. దీనియందు వేయిదళములుగల సహస్రాకారచక్రము గలదు. అది నూటయిరువదిరైయెదు చిన్నరేకులు గల ఎనిమిది పెద్ద రేకులతో నుండును. ఇదియే అష్టదళ పద్మము. దీని మధ్యమంతు శివ బీజమైన హాకారము, శక్తి బీజమైన సకారము ఈ రెంటి నడుమ త్రాసు ముంటివలె శివశక్తుల యైక్యస్థానము. దీనిని తెలిసి అతుము నుంచినవారలే పరమహంస లగుదురు. వారే



అవధూతలును .జీవన్ముక్తులును అని గ్రహింపుము. అకార బిందు సకారములే నాదబిందుకళలు, సోమసూర్యాగ్ని మండలములును నగును. హాకారబిందు సకారములు తమ్ము నమ్మినవారి సంసార బంధంబు హరించునవి గావున హంస యనంబడెను.

## అక్షి విషయము

'సర్వేంద్రియాణాం నయనం ప్రధానం'-సకల యవయవములలోను నయనము ప్రధానమై యున్నది. దీనిని నేత్ర మనియు, అక్షి యనియు పర్యాయ పదముల ప్రయోగించి వ్యవహరించుచుందుము.

నేత్రమునకు మధ్య గోప్యముగ అంగుష్ఠ మాత్ర పురుషుఁడగు పరమాత్మ యుండును. నేత్ర స్థానముసందుండెడు నల్లని గ్రుడ్డునకు నల్లకలువ యని యందురు. అందు మధ్య నివ్వారిధాన్యపు ముల్లువలె అతి సూక్ష్మంబగు రంధ్రము గలదు. అందు విద్యుల్లేఖ యనెడు మెఱుపుతీగ ప్రకాశించుచుండును. అదియే కళ. నిష్కళయే పరమాత్మ స్వరూపము. ఆ నేత్ర స్థానమే పరమాత్మ స్థానము. ఈ కళయే ముక్తికాంతయనియు, జ్యోతి యనియు, స్వప్రకాశ మనియు నెఱుంగుము. ఈ స్వప్రకాశముచేతనే సూర్యునకు ప్రకాశము కలిగినది. సూర్యుని వలన చంద్రునకు ప్రకాశము కలిగినది. కావున వెలుఁగునకు కారణము కళయే యని గ్రహింపుము. ఇది యహిరణ్మయకోశము.

సూర్యుని కాంతి తెలుపై యున్నది. అది శుద్ధ సత్త్వ ప్రధానము. సూర్యకాంతి ప్రత్యక్షముగ తెలుపు రంగు గలదైనను నిజముగ చూడఁగా వివిధ రంగుల సమ్మేళనమని తెలియును. సూర్యకాంతి ముక్కోణపు అద్దముచే భాగించఁబడి వివిధ రంగులగు విధంబున నేత్రస్థానము నందును రెండు రంగులు గలవు.

అద్దమును దెచ్చి అందులో ప్రతిబింబమును పరావర్తింప జేసిచూచుచో ఎఱుపు, నారింజపండు వర్ణము(ఎఱుపు పసుపు కలిపిన రంగు) పసుపుపచ్చ, ఆకుపచ్చ, నీలవర్ణము, సునీలము ఇంద్రనీలమను ఏడు రంగులు గన్పట్టును. ఇంద్రధనస్సును చూచినచో వానిని గమనించగలము. ఈ యేడు వర్ణములును మన నేత్రముల నుండియే కలిగినవి. నల్ల గ్రుడ్డు నీలవర్ణము కలిగియున్నది. పాప సునీల వర్ణయుతము. మన శరీరము నందలి సప్తచక్రంబులును ఈ ఏడు రంగులను కలిగి యున్నవి. అందలి కళయే సుషుమ్న యనియు; నిష్కళయే పరబ్రహ్మ స్వరూప మనియు నెఱుంగుము. ఇందలి 2, 3, 4 రంగులు కలిసి తెలుపుగా నెన్నబడును.

ఎఱుపు :- తెల్ల గ్రుడ్డు చుట్టును ఉండును. పృధ్వీ తత్వము, క్రియాశక్తి; అధి దేవత బ్రహ్మ, అకారం మాతృక, అన్నమయకోశము, సద్యోజాత ముఖమునై యున్నది.



తెలుపు :- తెల్లగ్రుడ్డు - ఆపోతత్త్వము, జ్ఞానశక్తి, అధి దేవత విష్ణువు, ఉకారముమాతృక, ప్రాణమయకోశము, వామదేవ ముఖమునై యున్నది.

నలుపు :- తెల్లగ్రుడ్డు మధ్యనుండు నల్లగ్రుడ్డు. తేజోతత్త్వము, ఇచ్ఛాశక్తి రుద్రు డధిదేవత, మకారము మాతృక, మనోమయకోశము, తత్పురుష ముఖమునై యున్నది.

సునీలము:- నల్లనిగ్రుడ్డు మధ్యనుండు నీలవర్ణపు పాప. వాయుతత్త్వము, ఆదిశక్తి, ఈశ్వరుఁ డధిదేవత, అర్ధమాతృక, విజ్ఞానమయకోశము, అఘోరముఖమునై యున్నది.

ఇంద్రనీలము :- పాప మధ్యను వెలుఁగు కళ. ఆకాశతత్త్వము, పరాశక్తి, సదాశివుఁ డధిదేవత, ఓంకారము, మాతృక, ఆనందమయకోశము, ఈశానముఖమునై యున్నది.

ఈ యైదు రంగు లైదు చక్రంబులనియు, బిందువే ఆజ్ఞాచక్రమనియు, కళయే సహస్రార మనియు, నిష్కళయే పరబ్రహ్మ స్వరూపం బనియు నెఱుంగుము.

నల్లని గ్రుడ్డునకు అండాండమనియు, గంగ యనియు, చంద్రమండలమనియు, నాదమనియు, ఇడ యనియు, కామాక్షి యనియు, స్థూలదేహమనియు, జాగ్రదవస్థయనియు, తమోగుణంబనియు; పాపకు పిండాండమనియు; యమున యనియు, నీలతోయదమనియు, సూర్యమండల మనియు, బిందువనియు

పింగళ యనియు, మీనాక్షియనియు, సూక్ష్మ శరీరంబనియు, స్వప్నావస్థ యనియు, రాజసగుణ మనియు; పాపమధ్య వెలింగెడు కళకు బ్రహ్మాండమనియు, సరస్వతి యనియు, విద్యుల్లేఖ యనియు అగ్నిమండల మనియు, కళ యనియు సుషుమ్న మనియు, విశాలాక్షి యనియు, కారణదేహమనియు, మహాకారణమనియు, సుషుప్త్యవస్థయనియు, తుర్యావస్థయనియు, సాత్త్విక గుణమనియు నెఱుంగుము. ఈకళ యందలి నిష్కళయే పరబ్రహ్మ స్వరూపము.

పృథివ్యాప స్తేజో వాయు రాకాశముల నెడు పంచభూతములును, క్రియా, జ్ఞాన, ఇచ్ఛా, ఆది, పరా యనెడు పంచశక్తులును; బ్రహ్మ, విష్ణు, రుద్ర, ఈశ్వర, సదాశివు లనియెడు పంచ దైవతమును; అకార, ఉకార, మకార, అర్ధమాత్రిక, ఓంకారము లనియెడు పంచమాతృకలును; అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ, ఆనందమయములనియెడు పంచకోశములును; అండాండ, పిండాండ, బ్రహ్మాండములను అండత్రయమును; గంగా, యమున, సరస్వతులనియెడు వేణీత్రయమును; సూర్య, చంద్ర, అగ్ని మండలములను మండలత్రయంబును; నాదబిందుకళలును; ఇడ పింగళ సుషుమ్నలును; కామాక్షి, మీనాక్షి, విశాలాక్షి యనియెడు అక్షరత్రయంబును; సత్త్వరజస్తమోగుణంబులును; మూలాధారాది సప్తచక్రంబులును; స్థూల, సూక్ష్మకారణ శరీరంబులును; జాగ్రత స్వప్న సుషుప్తు లనియెడు అవస్థాత్రయంబును;



నేత్రస్థానమునందే నిరూపింపబడియెను. సమస్త వృత్తులును నేత్రస్థానమునందే పుట్టును, నిద్రయును, సంగమ మందు కోరికయును అచ్చటనే కలుగును. అతి సూక్ష్మములగు అణువులకంటె అణువును, అతి స్థూలమైన మహత్తు కంటె మహత్తును యగు పరమాత్మ, బుద్ధి గుహాయందుండును. నేత్రము నందలి పాపకు మధ్యను అతి సూక్ష్మ మగు రంధ్రమున్నది. ఇచ్చటి నుండియే నాడులు కపాలమునకు పోవును. ఆ రంధ్ర మధ్యమందు ముక్తికాంత యున్నది. ఈ నాళమే నడినాళ మనియు, బ్రహ్మ రంధ్రమనియు, మేరుశిఖరమనియు, సుషుమ్ననాళమనియు నెఱుంగుము. అందుండెడు ముక్తికాంతకే కళ యనియు, ఆపోజ్యోతి యనియు జెప్పుదురు. కాన మనస్సును వృత్తిరహితముజేసి యనుభవజ్ఞులు గావలయును.” అని పలికెను.

తదనంతరము మఱియొక దివసంబున సిద్ధయ్య సంకల్పమును గురితించి చక్రవిషయమును బోధింప గడంగెను. అట్టితఱి కక్కయ్య యను మాదిగ స్వామివారి మహాత్మ్యమును విని దర్శింపగోరి యచ్చోటికి కేతెంచెను. అతనికి మఠమునందు ప్రవేశించు అర్హత లేకపోవుటచే గోడచెంత నిలచి యాలోచింపసాగెను. ఇంతలో స్వామివారి పలుకులు వినబడుచుండ వానిని శ్రద్ధగ నాలింపసాగెను.

## చక్రవిషయము

"నాయనా! ప్రత్యక్షముగ గనఁబడెడు మన స్థూల దేహమందు మూలాధారము నుండి కపాల కుహరమువరకు వీణా దండమువలె నొక వెన్నముక యుండును. అనఁగా శరీరము యొక్క వెనుకభాగమున 'వీణాదండమువలె శిరస్సు పర్యంతమును, వెన్నముక గలదు. దానికి బ్రహ్మదండి యని పేరు.

వెన్నముక మధ్యను గొట్టమువలె సూక్ష్మరూపముగ నుండు రంధ్రమును బ్రహ్మనాడి యని యందురు. ఆ నాడి ఇడ పింగళ నాడులకు మధ్యనుండినదై సుషుమ్న యను పేర బరగుచున్నది ఈ సుషుమ్నయే బ్రహ్మాత్మైక్య ప్రతిపాదకమైనది గనుక బ్రహ్మనాడి యని చెప్పంబడును. ఈసుషుమ్నకంతర్గతముగా కుండలినీశక్తి గలదు.

ఈ వీణా దండమునకు వీణకు మెట్లు వలెనే యొకటి మీద నొకటిగా ముప్పది మూఁడు పూస లుండును. అందు మొదటి ఏడిటిని మెడపూసలని, కడమ నిరువదారింటిని వెన్ను పూస లనియు చెప్పుచుందుము. ఈ వెన్నముకకే బ్రహ్మదండి మేరువనను పేర్లు గలవు. ఈ పూసల నడుమ నాళముండును. అదియే సుషుమ్న నాళ మని తెలియందగును. ఈ నాళము గుండు సుషుమ్న అధోముఖముగ మూలాధారమునకు వచ్చి మనస్సును విషయములకు పోవునటుల జేసి తాను



తిరుగ యూర్ధ్వముఖముగా వ్యాపించుచు వెన్నుపూసలను మెడపూసలను దాటి పెద్ద నాళముతో కలియును. ఈ పెద్ద నాళమునకే బ్రహ్మరంధ్రమని పేరు. ఈ సుషుమ్న సర్పాకారముగా నున్నందున వెన్నుపామని చెప్పుదురు. ఈ సుషుమ్న కడు కోమలమైనదియు, బహు మృదువైనదియు కావుననే యపాయమును కలుగకుండ శిరస్సు నందలి కపాల కుహరమనెడు దట్టమగు ఎముకల పెట్టెయందిముడ్చబడి అతి జాగ్రత్తతో కాపాడవలసి వచ్చెను ఈసుషుమ్న యుండెడు స్థానము బ్రహ్మరంధ్రము. ఇదియే ప్రాణాధారము.

శరీరమున నుండు ముఖ్యములగు నూరు నాడులయందొక్కొక్క దానికి నూరు వంతున శాఖానాడులును; అందొక్కొక్క శాఖానాడికి డెబ్బదిరెండు వేల సూక్ష్మ నాడులును గలవు. నాడు లనేకముగా కలవు. అందు ముఖ్యములగు పదింటిలో అతి ముఖ్యములగునవి మూఁడు నాడులని యెరుంగుము. అనగా సుషుమ్న - అతి కోమలమును సుకుమారమునై ఇడ పింగళ లను నాడులతో మూలాధారము నుండి యూర్ధ్వముఖగా పోయి కుండలిశక్తి యను పేరుతో గపాల కుహరమున ప్రవేశించి యచట నుండి నాలుకలోనికి చేరి సరస్వతి యను పేరిట ప్రసిద్ధమగుచున్నది. ఈ సుషుమ్న పశ్చిమాభిముఖమై భ్రూ మధ్యమందు ఇడ పింగళనాడులతో కలసి యుండును. ఆ స్థానమే త్రివేణీ సంగమ మనియు, త్రికూట మనియును, అజ్ఞాచక్ర మనియును చెప్పఁబడును.

సుషుమ్న తెల్లని రంగు గలది. కాన శుక్ల నాడియని; పర బ్రహ్మమును గురించిన జ్ఞానమునకు సాధకము కావున బ్రహ్మ నాడియని చెప్పఁబడును.

ఇడ:- ఎడమ ముక్కునుండి వాసనలను గ్రహించును. ఇదియే చంద్రనాడి. ఈ నాడి ముక్కునుండి కపాలముదనుక పోవును. కావున వాసనలను గ్రహింపచేయును.

పింగళ :- కుడి ముక్కునుండి వాసనల గ్రహించును. ఇదియే సూర్యనాడి. ఈ నాడియును ముక్కునుండి కపాలముదనుక పోవును. కనుక ఇదియును వాసనలను గ్రహింపచేయును. ఈ ఇడ, పింగళ నాడులు సుషుమ్నతో కూడ అధారచక్రము నుండి ఊర్ధ్వముఖముగా పోయి భ్రూ మధ్యమందు జేరి గంగ యమున యనుపేర్లు గలవి యగును. వీనివలననే ప్రాణవాయువునకు సంచారము కలుగును. గంగ యమున సరస్వతులు కలియు స్థానము కనుక భ్రూమధ్యము నకు త్రివేణీ సంగమము అను పేరు కలిగెను.

చెవులు కండ్లు ముక్కు నాలుక వీనినుండి ఏడునాడులు మేధస్సు (మెదడు) నందు సుషుమ్నతో కలియును. ఆ స్థానమునే బ్రహ్మరంధ్రమని సప్తపథ యనియు చెప్పుదురు. అచ్చటనే సహస్రార ముండును. శ్రోత్ర చక్షుర్జిహ్వాఘ్రాణముల నుండి పోవు నాడులు కలియు స్థానముకనుక దీనినే చతుష్పద మనియు (శృంగాటకము) చెప్పుదురు.



బ్రహ్మరంధ్రము:- భూపతనమైనతోడనే బిడ్డలకు నడ నెత్తిని మృదువైన గుంట (భూపతనమైనది మొదలు బిడ్డలకు మాడున జమురుబెట్టి పసుపుగాచుట ఆచారమని సర్వత్రి తెలిసిన విషయమే ఇట్లు దినదినమును జమురు రాయరాయ ఆ గుంట పూడి కనపడకుండును. (పండ్రెండు సంవత్సరములకు ఎముకలన్నియును నతుకుకొని తల గట్టిపడును) యొకటి యుండును. ఆ గుంటకు దిగువ తట్టున నొక కమల ముండును. దీనినే సహస్రారకము లని పేరు. ఈ కమలమునకే బ్రహ్మరంధ్ర మనియు ఈ కమలముయొక్క మధ్యనుండెడు నాళమునకే సుషుమ్న నాళ మనియు పేర్లు శిశువు గర్భములో నున్నపుడు యీ కమలము వికసించి యుండును. ఆ కారణముననే గర్భములోని బిడ్డలకు ఏడవ మాసము మొదలు భూపతనము వరకు జ్ఞానము మెండుగ నుండును. భూపతనమైనతోడనే యజ్ఞాన మనెడు మాయ యావరించి యీ కమలము ముకుళించుకొనిపోవును. మూలాధారంబునకు ఎనిమిది యంగుళముల మీద సుషుమ్నానాళము ననుసరించి నాడీచక్రము గలదు.

ఆ నాడీచక్రము నుండి కుహూ నాడి, సినీవాలీ నాడి, రక్తావాహ్వయ నాడి, యను మూడు నాడులు అధోముఖ వ్యాపనముగలవై ఉండును. ఆ నాడీచక్రము నుండి యనేక నాడు లూర్ధ్వముఖ వ్యాపనముగలవై యుండును నాడులకు గూడలిస్థానమై వానిలో కొన్నిటి నధోముఖముగను కొన్నిటి

నూర్ధ్వముఖముగను వ్యాపింపజేయు మధ్యమస్థానము గనుక నాడీచక్రమని చెప్పంబడును. రొమ్మెముకకును వీణాదండము నకును మధ్యను అధోముఖముగ వ్రేలాడు మాంసపిండమునే హృదయ మని చెప్పుదురు. ఇదయే హృత్పుండరీకము. ఇందు జీవాత్మ యుండును. మేధస్సునుండియే సుషుమ్న నాళద్వార మున నిక్కడికి నాడులు వచ్చును. మరియు యీ సుషుమ్న మూలాధారమునుండి తిరిగి వెళ్ళునపుడు తనతోడ నుండెడు ఇడ, పింగళ, యను నిరుచేడితుల నిరుప్రక్కల నిడుకొని నూరు నాడులతో ననాహతమునకు వచ్చి యీ నారునాడుల నక్కడ విడచి యూర్ధ్వముఖ వ్యాపినియై శిరస్సునకు పోవును. మరియు పసిబిడ్డలు గర్భమునందున్న కాలమునందు తల్లి భుజించిన అన్నపానాదుల రసమును తమ నాభియందు డెడు తీగగుండా గ్రహించి యందువలన వృద్ధి నొందుదురు. భూప తనమైన తోడ్తోడనే (వెను వెంటనే) ఆ తీగను కోయుదురు. గర్భమునందున్న కాలమునందు వాగింద్రియ వ్యాపారము లేదు. నోటితో తినుటయును లేదు. ఈ తీగయే రసగ్రహణ మున కాధారము. ఈ నాభినాళమును నవద్వారములకంటె మించిన యొక ద్వారమని చెప్పుదురు.

వీణకు తీగలవలె యీ వీణాదండమునకు గుదస్థానము నుండి కపాలమువరకు నొకటి మీద నొకటిగ మూలాధా రము, స్వాధిష్ఠానము, మణిపూరకము, అనాహతము, విశు ద్ధము, ఆజ్ఞేయము సహస్రారము అనెడు సప్త (7) చక్రములు



కలవు. అందు మొదటి యారును షట్కమలములని యనం బడును.


సుషుమ్న నాడి యీ యారు కమలములగుండ సంచ రించును. కనుక యీ ఆరు కమలములకును సుషుమ్న నాళము నందలి నాడులతో సంబంధము కలదు.

## షట్కమలములు

శ్లో॥ మూలాధారం గుదస్థానం । స్వాధిష్ఠానంతు మేహనం।
నాభిస్తు మణిపూరాఖ్యం । హృదయాబ్జ మనాహతం
తాలుమూలం విశుద్ధాఖ్య । మాజ్ఞాఖ్యం నిటలాంబుజం।
సహస్రారం బ్రహ్మరంధ్ర । మిత్యాగమ విదోవిదుః॥

### 1. మూలాధారము

గుదస్థానమందు నాలుగు దళములు గల కమలముం డును. ఆ నాలుగు దళంబులను వ-శ-ష-స యనెడు బీజ యుక్తంబులు. ఈ కమలమున కధిపతి యగు గణపతికి అజపా గాయత్రీ మంత్రజపమున ఆరువందలు హంసలు సమర్పింపఁ బడును. ఇది పృథివికి స్థానము గాన దీనికిని ముక్కునకును సంబంధము గలదు. ఇయ్యది మలవిసర్జనమునకు గారణంబై యున్నయది. అపరంజి వన్నె కలిగిన యీ దళములు ఘ్రాణ కారణంబు గలిగి క్రమంబుగా సుగంధ, దుర్గంధ, సుగంధ మిశ్ర దుర్గంధ, దుర్గంధమిశ్ర సుగంధములు విషయంబులుగా నున్నవి.




షట్చక్రములు



## ౨. స్వాధిష్ఠానము

మూత్ర ద్వారమందు ఆరు దళములు గల కమలముండును. ఈ యారు దళంబులును బ-భ-మ-య-ర-ల యనెడు బీజయుక్తంబులు. ఈ కమలంబున కధిపతి యగు సరస్వతితో గూడియుండు బ్రహ్మదేవునకు అజపా గాయత్రీ మంత్రము ఆరు వేల హంసలు సమర్పింపబడును. ఇది జలమునకు స్థానముగాన దీనికిని నాలుకకును సంబంధము గలదు. ఇది మూత్ర విసర్జనకు శుక్లశోణితముల విసర్జనమునకును గారణ బై యున్నది. శ్వేత (తెల్లని) వర్ణయుక్తంబై నీ యారు దళంబులును క్రమంబుగా వగరు, తీపి-కప్పు-కారము-చేదు-పులుపు విషయంబులుగా నున్నవి.

మణిపూరకము :- నాభియందు పది దళములుగల కమలముండును. ఈ పది దళంబులును డ-ఢ-ణ-త-థ-ద-ధ న-ప-ఫ-యనెడు బీజయుక్తంబులు. ఈ కమలంబున కధిపతి యగు లక్ష్మితో కూడియుండు విష్ణుదేవునకు నజపా గాయత్రీ మంత్రజపంబున ఆరువేల హంసలు సమర్పించబడును. ఇది అగ్నికి స్థానముగాన దీనికిని కన్నులకును సంబంధముగలదు. ఇందలి యగ్ని భుజించిన సమస్త పదార్థములను జీర్ణము జేయును. ఇదియే చిత్తమునకు స్థానముగా నున్నది. రక్త వర్ణయుతంబులగు నీ దశ దళంబులును క్రమంబుగా తెలుపు నలుపు పసుపు ఆకుపచ్చ ఎఱుపు మిశ్రము లావు సన్నము పొట్టి పొడుగు విషయంబులుగా నున్నయవి.

అనాహతము :- వక్షస్థలమందు ఱొమ్ముముకకును వీణాదండమునకును మధ్యనుండెడు హృత్పద్మము. ఇయ్యది పండ్రెండు దళంబులు కలిగియుండును. ఈ పండ్రెండు దళంబులను క-ఖ-గ-ఘ-ఙ-చ-ఛ-జ-ఝ-ఞ-ట-ఠ-యనియెడు బీజయుక్తంబులు. ఈ కమలమున కధిపతియగు పార్వతితో గూడియుండు రుద్రునకు అజపా గాయత్రీ మంత్రజపమున ఆరువేల హంసలు సమర్పింపబడును ఇయ్యది వాయువునకు, స్థానము గావున దీనికిని త్వగింద్రియమునకును సంబంధము గలదు. ఇదియె ప్రాణవాయు సంచారమునకును అహంకారమునకును స్థానంబు. ఇది ఆకుపచ్చ వర్ణయుతంబై శీత-ఉష్ణ శీతమిశ్రోష్ణ-ఉష్ణమిశ్రశీత-మృదు-కఠిన స్పర్శంబు లారును అల్పఅధికంబులచేత పండ్రెడు దళంబులు నొప్పారుచుండును.

కంఠమునకు గ్రిందుగను బొడ్డునకు జానెడు మీదుగ నుండి యధోముఖముగ వ్రేలాడు మాంసపిండమగు హృత్పద్మమునందు పరమాత్మయుండెడివి. కొట్టబడకయే మ్రోగుచుండెడు ననాహతమందు శబ్దము పుట్టును. ధ్వనియుండుట వలన శబ్దము కలుగును. ధ్వనియందు వెలుగును, ఆ వెలుగునందు మనస్సునున్నవి. మనోలీనమైనచో ముక్తి కలుగును. దీనినే యమనస్కమనియు నందురు.

మనస్సును స్వాధీనము చేసికొనుటకు మున్ముందుగ ననాహతమందు దృష్టి నిలిపినచో శబ్దమంతయునణగి ప్రణవ నాదమనెడు ఓంకారము వినంబడును. అటుల అభ్యాసము



చేయంగా చేయగ ప్రణవనాదము తగ్గి స్వప్రకాశము కనంబడును. దానినే ఆత్మజ్యోతియని చెప్పుదురు. పిమ్మట హిరణ్మయ కోశమగు మనస్సుయొక్క నిజమగు స్వరూపము తెలియును. అప్పటికిని స్వాతికాహంకారముండును. మనసు పరబ్రహ్మమును చూడలేకపోయినను, పరబ్రహ్మమందైక్యమగును. చక్రమందు గొట్టబడకయే దశవిధ ప్రణవ నాదములు మ్రోగుచుండును కాన అనాహత చక్రమని చెప్పబడుచున్నది. ఈనాదానుభవము యోగాభ్యాసముగల వారికే తెలియును. నాదమనగా మూలాధారమునుండి హృదయమును బుట్టిన సంగీతధ్వని కుండలీయోగముచేత నాదబ్రహ్మమును లేపి ఆనందమును చెందవలయును.

విశుద్ధము :- కంఠస్థానమందు బదియారు దళములు గల కమలముండును. అ-ఆ-ఇ-ఈ-ఉ-ఊ-ఋ-ౠ-ఌ-ౡ-ఏ-ఐ-ఓ-ఔ-అం-అః అనెడి పదునారును బీజములు. ఈ కమలమునకు అధిపతియగు ఈశ్వరునకు నజపా గాయత్రీ మంత్రజపమున వేయిహంసలు సమర్పింపబడును. ఇది యాకాశ హంశముగాన చెవులతో సంబంధము కలిగియుండును. ఇదియే మనస్సునకు స్థానము. సమస్తభూతములయందుండెడు ఆత్మసహస్రారమందుండి విశుద్ధ చక్రంబునందలి పదియారు దళంబులను వీక్షించుచుండును. (నీలవర్ణము) అకారాది షోడశ స్వరూప శబ్దంబులే షోడశదళంబులు విషయంబులుగా నున్నయవి.

ఆజ్ఞాచక్రము :- భ్రూమధ్యమందు రెండు దళములు గల కమలముండును. హాంక్షం అను సవిబీజములు. ఈకమలమున కధిపతియగు సదాశివునకు నజపా గాయత్రీమంత్ర జపమున వేయిహంసలు సమర్పింపఁబడును. ఇది బుద్ధికిస్థానము. మనస్సునకు కంఠము స్థానమైనను సకలేంద్రియ వ్యాపారములు చేయుటయందును ఆజ్ఞాచక్రమునకు వచ్చును. కనుక మనస్సునకు విషయములుగల సంకల్ప వికల్పములే ఈచక్రమునకు రెండుదళములని చెప్పఁబడును. (మాణిక్యవర్ణము.) సంకల్ప వికల్పములు రెండుదళంబులు విషయంబులుగా నున్నవి.

మొదటి అయిదు చక్రములయందు హఠయోగులు క్రమముగ మనస్సునిలిపి వాయునిరోధము చేసి యభ్యసించెదరు. రాజయోగులు ఆజ్ఞా సహస్రార చక్రములయందే యభ్యాసము చేసెదరు. ఇదియే ముక్తికాంతకు స్థానము. ఇచ్చట ముక్తికాంత లేక జ్ఞానకాంతతో సంయోగమే జీవన్ముక్తి. ఇదియే జీవేశ్వరైక్యము. దీనినే త్రినేత్రమనియు చెప్పుదురు

కుండలీశక్తి రూపమైన బిందుతత్వ జగద్వ్యాపార వృత్తి కలిగినపుడు నిలువ ఆధారమైనందున మూలాధారమనియు, ప్రభావముచూప తనచేత అధిష్ఠింపబడుటవలన స్వాధిష్ఠానమనియు, సాధకుఁడు తన్ను నారాధించు సమయమున మణిమయంబులై మ్రోగుచుండు అందెలు కడియ



ములు కిరీటము భుజకీర్తులు మొదలగు నగలచేత తన శరీరము నిండించెడి స్థానమగుటవలన మణిపూరకమనియు; సాధకుఁడు పూజాకాలమందు విఘ్నకారులగు దుష్టభూత భేతాళ రాక్షసాదుల పోకకు మంగళవాద్యములు చేయుట ప్రసిద్ధము. కనుక సాధకునకు సహాయముగ కొట్టకనే ఢిణి, ఢిణి ఢిణి, ఘట శంఖ వీణ తాళ వేణు భేరి మృదంగ మేఘ ధ్వనులు కలుగుచుండుట వలన అనాహతమనియు; సాధకుఁడు శుద్ధస్ఫటికాకృతిగ తన్ను ధ్యానించు చోటగుట చేత విశుద్ధమనియు; తన యాజ్ఞ చెల్లించు స్థలమగుట వలన యాజ్ఞా చక్రమనియు షట్చక్రములకు పేరు గలిగెను.

సహస్రారము :- ఈ కమల మాజ్ఞాచక్రమునకు మీదుగ కపాలకుహరమందుండును. ఈ కమలమున ఎనిమిది దళములు కలవు. ఒక్కొక్క దళమునందు నూట యిరువది యైదు రేకులు. అట్లు కమలమునకు వేయి రేకులు కలిగి యుండును. ఈ చక్రాధిపతియగు పరమాత్మకు అజపా గాయత్రీ మంత్ర జపమున వేయి హంసలు సమర్పింపబడును. ఎనిమిది దళములు కలిగియుండుటచేత అష్టదళ పద్మమనియు; వేయి రేకులు కలిగియుండుటచేత సహస్రారమనియు చెప్పంబడును. దవుడలమధ్యను స్తనములవలెనే వ్రేలాడు మాంస ఖండముండును. అది కపాల కుహరమును జీల్చుకొని వెలుపలికివచ్చి వేరుగ కనపడుచున్నది. ఇదియే బ్రహ్మస్వరూప

ప్రాప్తికి మార్గము. దీనినే కొండనాలుక యని వ్యవహరించెదరు.

## పంచాక్షరీ స్థానములు

న కారము—పృథ్వీతత్త్వము—ఆధార చక్రము.
మ కారము—ఆపోతత్త్వము—స్వాధిష్ఠాన చక్రము.
శి కారము—అగ్నితత్త్వము—మణిపూర చక్రము.
వా కారము—వాయుతత్త్వము—అనాహతచక్రము.
య కారము—ఆకాశతత్త్వము—విశుద్ధచక్రము.
ఓం కారము—ఆజ్ఞాచక్రము.

ఈ అన్నిటి సంపుటీకరణము సహస్రారము.

## పరమాత్మ స్థానములు

పరమాత్మ మనస్థూలశరీరమునందు అోమ్మెముకకును వీణాదండమునకును మధ్య వ్రేలాడు మాంసఖండమందుండును సూక్ష్మశరీరమున నేత్రస్థానమందును; కారణ శరీరమందు దౌడలమధ్య వ్రేలాడు మాంసఖండమందును; మహాకారణ శరీరమందు కపాల కుహరమందలి సహస్రార చక్రమందును శరీర రహితమందు సర్వవ్యాపకమై యంతర్బాహ్యముల యందు సర్వత్రా నిండి నిబిడీకృతమై యుండును.

తాలువులమధ్య వ్రేలాడు మృదువగు మాంసఖండము, నుండి యోగానుభవముగలవారలకు అమృతము (సుధ) స్రవించుచుండును. ఆ సుధాపానమందలి నిరంతర సుఖము



యోగులకే తెలియగలదు. కాన యియ్యది పరమాత్మస్థానమని యెఱుంగుము.

ఆజ్ఞాచక్రమునకు మీద పండ్రెండంగుళముల దూరమున సహస్రార చక్రముండుటచే నిది ద్వాదశాంతమని చెప్పబడును. ఆజ్ఞాచక్రమునకు పైన నొక యంగుళమువరకు శక్తియని దానిపైన మూడంగుళములవరకు వ్యాపినియనియు ఆపల నాలుగంగుళములవరకు సమనయనియు; ఆ మీద నాలుగంగుళములవరకు నున్మనియనియు సుషుమ్నకు పేరులు.

ఈ యష్టదళ పద్మమునందు హంస :-

తూర్పుదళముమీద వ్రాలిన :- పుణ్యమతియై పుణ్యకర్మముల చేయదలంపును;

ఆగ్నేయదళముమీద వ్రాలిన :- నిద్రాలస్యములు సోమరితనమును;

దక్షిణదళముమీద వ్రాలిన :- క్రూరకృత్యముల నొనరించవలెననియు;

నైఋతి దళముమీద వ్రాలిన :- పాపకర్మములను జేయదలంపును;

పశ్చిమ దళముమీద వ్రాలిన :- ఆటపాటలయందు దలంపును;

వాయువ్యదళముమీద వ్రాలిన :- గమనాగమనంబులు చేయదలంపును;

ఉత్తరదళముమీద ప్రవాలిన:- సంభోగముల యందిచ్ఛయును; వివిధ పదార్థముల ననుభవింప కోరికయును;

ఈశాన్యదళముమీద ప్రవాలిన :- అన్నదానము, ద్రవ్యదానము, భూదానము మొదలుగాగల దానములచేయ వలయుననెడు తలంపును కలుగును.

వైరాగ్యము, పరమోపశాంతి, శమదమోపరతి, శ్రద్ధాసమాధానము లాదిగాగల సత్వగుణంబులు కమల మధ్యమందుండి నపుడును కలుగును. కమలము యొక్క యగ్రమున-అనగా కేసరములయందుండిన జాగ్రదవస్థయును ఆ కేశరములమధ్య గంగుద్దుపైనుండిన స్వప్నావస్థయును; పద్మనాళమున దిగిన సుషుప్త్యవస్థయును కలుగును.

ఈ పద్మమును విడుచుటయే తురీయ్యము. ఇదియే సన్యాసము. అట్లుగాన మనస్సు నూర్ధ్వముఖ వ్యాపనము జేసి మెల్లన మూలాధారంబు దాటుటవలన పృథివీతత్వంబు జయమగును పిమ్మట స్వాధిష్ఠాన కమలకంబునకెక్కి యొక నిమిషముండి యంత నదియు నతిక్రమించుటవలన జలతత్త్వం జయంబగును. అనంతరము మణిపూరక కమలంబున ప్రవేశించి యందుండెడు సమానవాయువును గూడి యాకమలము దాటుటవలన తేజోతత్త్వంబు జయంబగును. అంత ననాహత కమలంబుజేరి యందలి ప్రాణవాయువును గలిసి యా కమలమును దాటుటవలన వాయుతత్త్వంబు జయంబగును. విశుద్ధకమలంబుం జేరి యందలియు దానవాయువును గలసి



యా కమలమును దాటుటవలన నాకాశతత్త్వమ్ము జయం బగును. ఆ పిమ్మట నాజ్ఞాచక్రంబు జేరి యందు స్థిరముగా నిలచి మధ్యాహ్నమునందలి సూర్యునివలెనే నివాతస్థానంబు (గాలి లేనిచోట) నందుండెడి దీపంబుల బోలియుండి యదియు నతిక్రమించుటవలన మనస్తత్వంబు జయంబగును. అందుండి మెల్లన జంద్రమండలంబు దాటుటవలన సహస్రారకమల వాసుండును గురుస్వరూపుండునగును. నాదబిందుకళల నతిక్రమించి సహస్రారకమలమందు జేరి సుఖాసీనుండై యణిమాద్యష్ట సిద్ధులును, దూరశ్రవణ ఆకాశగమనముల సిద్ధియును గలిగి నిగ్రహానుగ్రహ సామర్ధ్యముకలిగి త్రికాలజ్ఞానియై సమస్తలోకముల యందలి సమస్త వ్యాపారములను కరతలామలకముగా గొనుచు సర్వజ్ఞుడై యుండును. ఇది సమస్త యోగములకు రాజయోగమని చెప్పబడును. సుషుమ్న నాడి మధ్యమందు మెరపుతీగయున్నది. ఆ మెరపు తీగయందలి కాంతికే కళయనియు, ఆ కళలోని నిష్కళయే బ్రహ్మ స్వరూపమనియు నెఱుంగుము.

## కక్కయ్య కథ

అన్నది

సిద్ధయ్య మి చేత శ్రీ వీరబ్రహ్మేంద్రస్వాములవారు దెలుపగ

నుండి విను మ్ముద్రను గుల సంతసించెను. ఇది యంతయు గోడచాటు

అనుకొంటిని. గారిని నక్కయ్య "దేవుడెక్కడనో ఉన్నాడని

ఈ శరీరమునందే అన్ని తత్త్వములును

అందఱు దేవతలును గలరని స్వాములవారి దయవలన తెలిసికొన గలిగితిని. ఆ దేవతలనిప్పుడే చూడవలయున''ని భావించుకొనుచు వెంటనే యింటికేగెను. ఆ సమయమున కాతని భార్య గాఢనిద్రయందుండెను. కక్కయ్య ముందు వెనుకలాలోచింపకయే పదునగు కత్తిని గైకొని యాతని భార్య గర్భమును చీల్చి చూచెను. అందు శ్రీ స్వాములవారు దెల్పిన విధంబుగ షట్చక్రంబులును వాని యధిదేవతలను గనపట్టనందున మిగుల దుఃఖింపసాగి బ్రహ్మంగారు తన్ను మోసగించెనని తలంచుచు దేవుని ప్రార్థించుచు నిద్రపోవక యారాత్రి యంతయు గడిపెను. కక్కయ్య చేసిన పని ఆ పల్లెవాసులందఱకును తెలిసెను. శ్రీ స్వాములవారు పోలేరమ్మచే నిప్పు తెప్పించుకొనుట కన్నులార గాంచియున్నవారలగుటంజేసి యాతనికి ధైర్యము చెప్పి శ్రీ స్వామి చెంతకేగి జరిగిన విషయమును విన్నవించుకొనిరి.

శ్రీ స్వాములవారు కక్కయ్య మూఢభక్తికి మిక్కిల సంతసించి దివ్యదృష్టిని జూచి 'పూర్వజన్మమునందు సత్కర్మల సద్గుణ సంపత్తితోడను, సదాచారముతోడను, సత్క...హించి నాచరించిన విప్రుడొకడు అస్పృశ్యతాభావము ...టయు' చరించి మరణించుటయు. నాతడస్పృశ్యుడై ...ని పచ్చిన నెఱింగి యాతనిని తరింపజేయ నిశ్చయించుకొ... వారి వెంబడి కక్కయ్య యింటికేగెను.



శ్రీ స్వాములవారి రాకను గమనించిన కక్కయ్య దుఃఖము నాపుకొనజాలక బాలకుని పగిది బిగ్గరగ నేడ్వ దొడంగెను. అంత శ్రీ స్వాములవారు నాతని నోదార్చి "నాయనా! నీ దృఢచిత్తమునకును మూఢభక్తికిని మిగుల సంతసించుచుంటిని. నేను నీ భార్యను చంపి మూలాధారాది చక్రములను వాని యధిదేవతలను చూడమని చెప్పియుండలేదు. నీ శరీరమునందుగల వానిని చూడ యత్నించవలయును గాని యిట్టి పగిది స్త్రీ హత్య గావించుట పాపమని గుర్తింపజాలవైతివి. నీవు విశ్వసించిన చక్రాదులను వాని యధి దేవతలను చూపుచుంటిని చూడుము''ని కక్కయ్యకును సిద్ధయ్యకును చూపవారమితానందమునొంది శ్రీ స్వాములవారి కనేక వందనముల సమర్పించి ధన్యులైరి. అంత కక్కయ్య "స్వామీ! దేవతల దివ్యదర్శనము చేయించి నన్ను ధన్యుని గావించితిరి. కాని ఆపదానిని చంపిన పాపము ఎట్లుపోవునో చెప్పుడ''ని ప్రార్థించెను. అంత శ్రీస్వాములవారు చిఱునగవుతో "నాయనా! నీవిపుడు బ్రహ్మజ్ఞానివైతివి. బ్రహ్మజ్ఞానుల కెట్టిపాతకములును అంటనేరవు. నీభార్య మరణించెనని భావించుచుంటివి. ఆమె మరణించలేదు. గాఢ నిద్ర దున్నది'' అని పలుకుచు తన కమండలము... మును చేతియందుంచుకొని యామెపై ప్రో... నామె నిద్రనుండి మేల్కాంచిన భంగిలే... బ్రహ్మంగారిని గాంచి వారి యొక్క ముఖ...

దగుటచే తడబడుచు సాష్టాంగ దండప్రమాణము లాచరించి" హీనులమగు మమ్ము పావనము గావించుటకే మా యింటికి వచ్చియుందురు. మీరాక వలన తరించితిమి. నిద్రయందు మీరాకను గుర్తించలేక యపరాధము గావించితిని ఈ తప్పును కాయుడ''ని వేడుకొనంగ స్వాములవారామె సుగుణ సంపత్తికిని వినయవిధేయతలకును ముదమంది "తల్లీ! నీవు మహాసాధ్వివి. నీచకులమునందు జన్మించితినని భావింపకుము.

శ్లో॥ జన్మనా జాయతే శూద్రః ॥

పుట్టుకయందు ప్రతివారును శూద్రులేయగుదురు.

శ్లో॥ నవిశేషోఽస్తి వర్ణానాం సర్వం బ్రహ్మమిదం జగత్ ॥

వర్ణములలో విశేషమేమియును లేదు. ఈ ప్రపంచ మంతయును పూర్వకాలమునందు బ్రహ్మమయముగనే సృష్టింపబడి కర్మచేత వర్ణత్వమును పొందినది.

శ్లో॥ యథాకృతయుగే పూర్వమేకవర్ణమ భూత్కిల ॥
తథా కలియుగస్యాంతే శూద్రీభూతాః ప్రజాస్తథా ।
(మత్స్యపురాణము)

కృతయుగమునందు పూర్వమెట్లేక వర్ణము వర్ధిల్లెనో అట్లే మరల కలియుగాంతమున ప్రజలెల్లరు నొకే వర్ణముగా నగుదురు.

తల్లీ! మీరు మతంగ సంతతివారు అగుటవలన 'మతంగాపత్యం మాతంగః' అని చెప్పబడిఉన్నది.



శ్లో॥ అంత్యజాతిః ద్విజాతిశ్చ ఏకఏవసహోదరాః ।
ఏకయోని ప్రసూతత్వాత్ ఏకశాఖేన జాయతే ॥

మనుజులందఱును మనుబ్రహ్మకు పుట్టినందున ఏకజాతి సహోదరులే యగుచున్నారు.

శ్లో॥ "మనోర్జాతాః మనుజాః మనుష్యాః"—

సర్వవర్ణములును మానవులే యగుటచేత సహోదరులే యగుచున్నారు. నీవు హీనకులజవని దుఃఖపరాకు.

శ్లో॥ అస్తువేద విశ్వాసరహితో ధర్మాపరాఙ్ముఖః తన్నానుష్ఠతి
సజన్మనా బ్రాహ్మణోపి కర్మచండాలో భవేత్ ॥

వేదమునందు విశ్వాసము లేక అందలి ధర్మములయందు విముఖుడయి, వాని ననుష్ఠింపక యుండువాడు పుట్టుకచేత బ్రాహ్మణుడైనను కర్మవలన చండాలుడే యగును.

శ్లో॥ యోమాతరం వాపితరం జీర్ణికంగతయోన్వనం ।
భహూసన్తో నభరతి తం జజ్ఞా బసలోఇతి ॥

తల్లిని గాని, తండ్రిని గాని ముదుసలులపై ననయుచున్నపుడు శక్తి యున్నను పోషింపనివాడు చండాలుండగును. కాని-నీ వెట్లు చండాలివి యగుదువు?

శ్లో॥ యో చత్తానం సముక్కంం సేపరం చ మవజానాతి ।
నిహనో సేన మానేన త జజ్ఞా బసలో ఇతి ॥

గౌరవము పొందవలయునని యితరులను దూషించువాడును, తన్నుతాను గుర్తించుకొనక గర్వించువాడును చండాలురగుదురు గాని నీ వెట్లు చండాలివియగుదువు?

కులము కంటె గుణమే ప్రధానము. అరుంధతి మీ కులము నందే యుద్భవించలేదా? తల్లీ నీవును అరుంధతి వగిది పతివ్రతవు. కావుననే మేము మీ యింటికి రాగలిగితిమి. నీభర్త మహాభక్తుఁడు. మీరు హరినామస్మరణ చేసికొనుచు సుఖముగ నుండుడు. మీకు మా మఠమునందు ప్రవేశించు అర్హత నిచ్చుచున్నాను. మీ రెప్పుడేని సందేహములు కలిగినచో వచ్చి శంకానివృత్తిని పొందవచ్చును." అని అభయము నొసఁగి యా దంపతుల నాశీర్వదించి శిష్యసమేతముగ మఠంబున కరిగెను.

తదనంతరము మఱియొక దివసంబున శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారు సిద్దయ్య సంకల్పమును గుఱుతించి ఛాయా పురుష యోగమును గూర్చి బోధింపదలంచి, భక్తిశ్రద్ధలతో సేవల గావించుచున్న సిద్దయ్యను జూచి "వత్సా! ఈ దినమున నీకు ఛాయా పురుష దర్శనమును గూర్చి వివరింప సంకల్పించితి. శ్రద్ధాళువువై విని యద్దానిని యభ్యసింపుము.

## ఛాయా పురుష యోగము

ఆకాశమునందు స్వశరీరమును జూచుట ఛాయాపురుష దర్శన యోగమనంబడును. ఇయ్యది చిరకాలము నుండియు యోగులు, మహారాజులు అను భేదములేక ఎల్లరును దర్శించి భవిష్యత్కాలజ్ఞానమును పొందుచుండిరి.



యోగప్రదీపిక పంచమ పటలమునందు దీని వివరములు వర్ణితములు. ఇయ్యది [illegible]రను శివునిచే చెప్పఁబడిన యోగమని యెఱుఁగుము

శివ ఉవాచ—

శ్లో॥ నిరభ్రం గగనం దేవీ । యదా భవతి నిర్మలం॥
తదా ఛాయాముఖో భూత్వా । నిశ్చల ప్రయతో ధియా॥

॥ స్వచ్ఛాయాకల్ప మాలోక్య । స్వగురూక్తక్రమేణవై ।
సమ్ముఖం గగనం పశ్యే । న్నిమిషేషత్స్వైకధీః॥

॥ శుద్ధస్ఫటిక సంకాశః । పురుషస్తత్ర దృశ్యతే,
నదృశ్యతే యదాతత్ర । పునస్తద్వత్పరీక్షయేత్,

॥ బహుధా దర్శనేనైవ । సాక్షాత్కారో భవేద్ధ్రువం,
కస్యచిద్భాగ్యతో దృశ్యో । యది బింబోఽక్షి గోచరః॥

॥ భవత్యేవ న సందేహో । గురువిశ్వాసతః శివే,
గురుం సమభ్యర్చయిత్వా । పశ్యేచ్ఛాయాం సమాహితః॥

॥ తదాషణ్మాస పర్యంతం । మృత్యుస్తస్య న విద్యతే,
శిరోహీనం యదాపశ్యేత్ । షణ్మాసాభ్యంతరే మృతిః।

॥ యదాపాదౌ నదృశ్యేతే । భార్యాహానిర్న సంశయః।
ఏతద్ జ్ఞాత్వా సుధీ సమ్యక్ । గంగాతీరం సమాశ్రయేత్॥

॥ యోగాభ్యాసేన సతతం । ప్రాణాయామేన సంస్కృతః।
యథావాసత్సమీపస్థో । లక్షం మృత్యుంజయం జపేత్॥

శ్లో॥ యదితం మలినం పశ్యేత్ । జ్వరపీడా భవేత్తథా।
తస్యశాంతిం ప్రకుర్వీత । శిరసేహ సమాహిత॥

శ్లో॥ రక్తవర్ణం యదాపశ్యే । దైశ్వర్యం భవతి ధ్రువం ।
మధ్యచ్ఛిద్రం యదాపశ్యేత్ । శతుఘాతో భవేత్తదా॥

నాయనా! నాసికాగ్రమున దృష్టినిలిపి శిరస్సుపై కొత్తి నిర్మలముగ నుండు ఆకాశమును చూచుట యభ్యసింపవలయును. అట్లు అభ్యసించువారలకు ఛాయా పురుషుడు గానవగును. ఛాయాపురుషుడు కృశించిన శరీరము గలవాడగుచో ధననష్టమును, బలిసియుండుచో ధనలాభమును, పీతవర్ణముగ గన్పట్టిన జయమును; నీలవర్ణమగుచో మృత్యువును; ఎఱుపు రంగుగానైన రాజ్యలాభమును కలుగును శిరము లేనట్లు గన్పట్టిన యారు మాసములలో మరణము సంభవించును. శరీరమున తూట్లు పడినటుల గాన్పించిన క్షామంబును, తేజోవంతముగ నుండిన సుభిక్షంబును, హస్తరహితముగ గన్పట్టిన సంతాన నష్టమును అంగవిహీనముగ నుండిన కళత్ర వియోగమును ప్రాప్తించునని గ్రహింపవలయును. ఈ ఛాయా పురుష యోగము నభ్యసించుటవలన భూతభవిష్యద్వర్తమానములు కరతలామలకంబులగును"- అని బోధించిరి. సిద్ధయ్య మిగుల యానందించి మఱుదినము నుండియు ఛాయా పురుష దర్శనాభిలాషియై ఆ యోగము నభ్యసింపుచు గురునివలన శంకానివృత్తి పొందుచుండెను.



# సంచార ప్రకరణము

## ఉత్తరదేశ సంచారము

శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారు దూరప్రాంతపు శిష్యవర్గము వారి కోరిక ననుసరించి యుత్తరాది గ్రామముల యందు సంచారము చేయ సంకల్పించి నొక శుభముహూర్తంబున గురుపీఠమును గైకొని సిద్దయ్య మొదలుగాగల శిష్యవర్గముతో బయలుదేరి మల్లెపల్లి, పోరుమామిళ్ళ, కలసపాడు, గిద్దలూరు, కంభం, దొనకొండ, మార్కాపురము, దర్శి, వినుకొండ, నర్సరావుపేట. తెనాలి, గుంటూరు, మంగళగిరి మీదుగ విజయవాడ చేరెను. ప్రతి గ్రామము నందును భక్తులొసంగు భిక్షను గైకొనుచు వారి సందేహములకు సమాధానముల నొసంగుచు, జ్ఞానభిక్షను ప్రసాదించుచుండెను. వారు విజయవాడయందు అయిదు దినములుండి యింద్రకీలాద్రిపై నెలకొని యున్న కనకదుర్గను దర్శించి యా దేవికి ధూపదీప నైవేద్యాదుల నొసంగి యటనుండి బయలుదేరి ఏలూరు, తాడేపల్లిగూడెం, కొవ్వూరు, రాజమహేంద్రవరము మున్నగు చోటులందు విడిది చేయుచు పయనము సాగించుచుండెను.

శ్రీ వీరబ్రహ్మేంద్రస్వాములవారి గురుపీఠము వచ్చుచున్న సంగతిని తెలిసికొనిన పరిసర గ్రామవాసులు మంగళవాద్యములతో నెదురేగి యాహ్వాన పత్రిక లొసంగి పిలుచుకొని పోయి తగిన విడిదిని యేర్పాటు చేయుచుండిరి. రాజమహేంద్రవరము (రాజమండ్రి) నుండి కూనవరము భద్రా



చలం, ఎల్లందు, పాకాల, వరంగల్లు, జనగాము, భువనగిరి మీదుగ సికిందరాబాదు చేరుకొనిరి. స్వాములవారు సికిందరాబాదు విచ్చేసిరని యెరింగిన హైదరాబాదు నందుగల విశ్వబ్రాహ్మణ సంఘము వారు మిగుల యానందించి మేళతాళములతో శ్రీ స్వాములవారి చెంతకేగి సన్మానపత్రంబు లొసంగి పూజించి యలంకరింపబడిన పల్లకియందు స్వామిని కూర్చుండజేసి నగరమునందలి వీధులయందు నూరేగించుచు కొనివచ్చి యొక విశ్వబ్రాహ్మణుని యింట విడిది చేయించి, శ్రీవారొసంగిన తీర్థప్రసాదంబుల స్వీకరించి సంతృప్తులైరి.

శ్రీ స్వాములవారి మాహాత్మ్యములను వినని యనారోగ్యవంతులు స్వామివారిని దర్శించి యారోగ్యవంతులగుచుండిరి. పిశాచములతో బాధింపబడుచున్న స్త్రీ పురుషులు పీఠము చెంతకు వచ్చిన వెంటనే స్పృహదప్పి పడిపోవగ స్వాములవారు వెండిబెత్తముతో వారి శిరమును స్పృశింప వారు స్వస్థత పొందుచుండిరి శ్రీ స్వాములవారి దివ్యశక్తి సంపదను గూర్చి యా నగరమునందలి యాబాల గోపాలము కథలుగా చెప్పుకొనసాగిరి. నగరమంతయు కోలాహలముగ నుండుటకుఁగల కారణమును తెలిసికొనిన హైదరాబాదు నవాబు శ్రీ స్వాములవారిని చూడ సంకల్పించి యుచిత మర్యాదలతో స్వామిని గొనిరండని సేవకులకు చెప్పి వారితో నొక మేనాకు పంపించెను.

## హైదరాబాదు నవాబు ఆహ్వానము.

శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారు తమ విడిదియందు ప్రజలకు జ్ఞానోపదేశంబుల గావించుచున్న సమయంబున హైదరాబాదు నవాబుయొక్క పరివారము వచ్చి స్వామి వారిని దర్శించి వినయముతో వందన సమర్పణము గావించి యాశీస్సులను పొంది తదనంతరము "స్వామీ! తమదర్శన భాగ్యమును కోరిన మా నవాబుగారు మిమ్ముల నాహ్వానించుచు పల్లకీ నంపియుండిరి. దయతో నొకమారు విచ్చేయుఁడ"ని ప్రార్థించి; ఆ పల్లకిపై శ్రీ స్వాములవారిని గొని పోయిరి.

శ్రీ స్వాములవారి రాక పరిచారకులవలన నెఱింగిన నవాబు స్వాములవారికి యెదురేగి సలాములు సమర్పించి దర్బారునకు గొనిపోయి యుచితాసనమున గూర్చుండ నియోగించి చెంత నిలువంబడి వినయపూర్వకముగ "స్వామి! తమ యాగమనముచే మేమును మా ప్రజలును ధన్యులమైతిమి. మీ రాకవలన మా వంశమంతయును పావనమయ్యెను. మహిమాన్వితులగు మీవంటివారి యాశీర్వచన ప్రభావము మా కత్యవసరము. గాన మమ్ము ఆశీర్వదించి కృతార్థుల జేయుఁడ"ని ప్రార్థించెను.

నవాబు ప్రార్థనమును వినిన శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారు నవాబును గాంచి "నాయనా! నీవు యోగ్యుండవగుటచే మమ్ము చూడవలెనను సత్సంకల్పము



నీకు కలిగినది. పూర్వజన్మ సుకృత విశేషంబున విశాలంబగు రాజ్యంబున ప్రజానుకూలముగ పరిపాలించుచుంటివి. 'నావిష్ణుః పృథివీపతిః' అను శాస్త్ర ప్రమాణానుసారము నీవు విష్ణ్వాంశ సంభూతుఁడవు. భగవంతుఁ డందఱియందును ఆత్మస్వరూపముతో వెలుఁగుచుండును. దానంజేసి ప్రపంచము నందంతటను పరబ్రహ్మము వ్యాపించియుండెననియు, ప్రతీ ప్రాణియు బ్రహ్మస్వరూపంబేనని గుఱుతించి సన్మార్గ వర్తనమున ప్రజలను కన్న బిడ్డలవలె పాలించుచుండుము." అని పలికి దైవారాధనకు సమయం బగుటంజేసి ధూప దీప నైవేద్యాదులకు వలయు సంబారములను కోరెను.

## మహాత్మ్య ప్రదర్శనము.

నవాబు వలయు ఏర్పాటులను గావించెను. ఇంతలో నవాబునకు స్వామిని పరీక్షింపవలయునను సంకల్పము కలిగెను. అతని సంకల్పమును గ్రహించి స్వాములవారు "నాయనా! నన్ను నీవు పరీక్షింప నెంచుచుంటివి. నీవు ఏమి యూహించినను అదినాకు తెలియుచుండును. నీ సంకల్పము ననుసరించియె ఘృతమునకు మాఱుగ మంచినీరు తెప్పించుము. ఆ నీటితో దీపమును వెలిగించవచ్చును." అని పలికెను. అంత నవాబు ఆశ్చర్య మానసుండై మాఱు పలుకక మంచినీరు తెప్పించెను. వెంటనే "నాయనా! ఈ దినమున దీపారాధనము నీవు చేయుటకు సంకల్పించి యుం

టెని. అందుచే నీకు నచ్చిన ప్రమిదయందు ఆనీరుపోసి వత్తిని వేసి వెలిగించుము.'' అని పలుక నవాబు విస్తుపోవుచు 'ఈ మహానుభావునకు భూత భవిష్య ద్వర్తమానములు కరతలామలకములు. నా మనస్సులోని మాటలనెల్ల నితఁడే ముందుగ జెప్పుచున్నాడు. చెప్పినపగిది నీటితో దీపము వెలుంగుట ఎట్లుండునో చూచెదగాక!' అనుకొని యొక క్రొత్త ప్రమిదయందు నూనెకు మారుగ నీరుపోసి వత్తిని వేసి వెలిగించెను. అంత నా దీపము అచటనున్న దీపములన్నిటికంటె ప్రకాశవంతముగ వెలుఁగసాగ నవాబు మిగుల నాశ్చర్యమును పొంది స్వాములవారిని, స్వాములవారికి సేవలనొనరించుచున్న సిద్ధయ్యను ఘనముగా సన్మానించి. వారొసంగిన తీర్థ ప్రసాదములను స్వీకరించి ''స్వామీ! మీరు సామాన్యమానవులుగారు. మీరెరుంగని విషయములుండవు. కాన నా రాజ్యముయొక్క భవిష్యత్తును వివరింపుడ''ని కోరెను.

## కాలజ్ఞానబోధ

అంత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారు ముందు జరుగబోవు విషయములను కాలజ్ఞానమను పేర నొక గ్రంథముగా వ్రాసియుంటి ననియు; అందు నీరాజ్యమునకు సంబంధించిన ప్రసక్తియును కలదనియు; దానిని తెలిపెద వినుమనియును కాలజ్ఞానమును వివరింపసాగెను.



శ్రీ మద్రాజాధి రాజపరమ రాజేశ్వర రాజచూడామణి పంచరాజ పరమ రాజోత్తమ చరాచర జగత్ సంతానముచ్చారణ సంకల్ప నిర్గుణ నిర్వికల్ప బహుగుణ ప్రకల్పిత ప్రకృతిరూప సహస్రరూప సర్వరూప సదానంద స్వరూపులైన । అంతర్యోగ బహిర్యోగ ప్రత్యుతియోగ పరమయోగ ప్రపంచయోగ నియోగులైన । విద్యాత్మ వేదాత్మ వివిధాత్మ విచిత్రాత్మ జీవాత్మ నిర్జీవాత్మ పూర్ణాత్మ శతాత్మ అనంతాది సర్వాత్మ నాయకులైన । కుటిల సాగర గుణసాగర అగ్నిసాగర సోమసాగర సూర్యసాగర సర్వసాగర మహాసాగర అర్థవంతులైన ప్రణవాక్షర వాలఃశీల విశాల కులగోత్ర మిత్ర అమిత్ర చిత్ర విచిత్ర వీరపురుషాఖ్యాతి ఖ్యాత నామకులైన । త్రితాండయోగ అజాండయోగ సర్వాండయోగ వీరశక్తుండ । వియోపురుష కతత్పురుష నిరుపమ పరమపురుష నిర్వికార నిరంజన నిగమవేద్య సఖలాంతరవాస నిష్కళంక నిర్వాణ, నిర్వికల్ప వికల్ప వినోద నాదమోదితులైన। మహితహార దురితహార తామసహార దైత్యహార గుణహార అజహార అండజహార హారణమేకో నారాయణ మామక నామక వంశోత్తమ తేజ వీరభోజ రాజ మహారాజ రాజ ముఖాంతరాది దశావతార విహార ప్రకాశ అనంతావతార ప్రకాశ అత్యంత విహార వీరనారసింహ ఖండాగ్ర శేఖర భీమప్రతాప అఖండనాయకులైన । దివ్యగణ దేవగణ మునిగణ శక్తిగణ సౌమ్యగణ అవతార

గణ అఖిలగణ అఖిల శక్తిగణ పరమగణ సుగుణ సంపన్నులైన । అనంత వేదరహస్య జ్ఞాత విఖ్యాత చరిత్ర పవిత్రాంగ సత్య స్వరూపులైన । నిత్యానంద కృతిమావతార విహార । అత్యంగోప గూఢజన్మప్రకాశ కారణజన్మ కార్యాంగధార్య ఆర్య సేవాధురీణులైన । అంతరంగ ఆత్మసంగ బహుప్రకాశ ప్రపంచక సంగ నిస్సంగ నిఖిల నిస్సంగ సంగ మధ్యాంస హంసావతార వీరపురుషాంతరంగ శ్రీ గురువే నమః ।

ఆనంద కందళిత హృదయారవిందులైన అలజాపురి ప్రతినామక దురిత పురవాసులైన భూసురోత్తమ మర్త్య ధర్మప్రవర్తక మహారాజోత్తమునకు । మమ సమాగమ మహాత్మ్య మనోలయ జననలయ స్థాన సంప్రాప్త ఫల సఫలంబగు ఫలమానటుల ఆశీర్వాదములు.

మీకు యేకాదశేంద్రియం వ్యాపారవారం పరివాసంబగు దివసంబు గల్గును. గజిబిజియగును. ఘనసమ్మోహములు కలకబారును. కంఠగత వాత ఘాతుకమైన శాక పుట్టును. కల్మషంబులు కాయంబుతోడనే కరగును. గ్రహగతులు సుగతులు తప్పి తిరుగును. కాలమాన సంకల్పంబులకు వికల్పంబులు పుట్టును. ఆధ్యాత్మిక యోగపురుషులకు మహత్ప్రకాశంబగును. మహానీయులు కాలు మడయుదురు. ముక్కొండ మల్లయ్యకు మొక్కులు చెల్లించెదరు. లంకమల రామేశ్వరుని రాకడ నిజంబగును. సోమశిల గండికమను మార్గమునందు దుర్గాధిపతి దురిత భంజనుండై ధూర్జటి



పర్యాయనామసంవత్సర ద్విగుణ కాలాంతరత్రయ మాసంబున భాసుర భానువాసరంబున పంచాక్షర ప్రకాశ ప్రళయ నక్షత్ర దక్షిణ కాలమునకు పక్షద్వయంబున ప్రవేశంబగు బంగారు జంగమయ్య లింగాగ్ని ప్రజ్వరిల్లును లీలావతారంబులు లీనంబులగును. అంగాంగంబులు హరించును. ఆర్తజనానందంబగును. అంబుజసంభవుని వ్రాత అంతంబగును. అధిక తేజోపరమేష్ఠి ప్రకాశం పరమ నదీప్రాంత పట్టణ ప్రవేశంబగును. పరమ యోగీశ్వరుల కాలమునకు పంచక మొక్కటిన్ని పై మాసంబులు పదింటిమీద మమకుమార మహత్ప్రకాశంబగును. మలినంబులు మాయును. మార్గశిర మాసమునకు మందిరము చేరును. మహానంది మార్గమునందు మరుగుకొండలు మాడును. దాటిపోవ నచ్చోట నెవ్వరు, దురో వారే వచ్చునట్టి వీరయోగియని వక్కాణించే యుంటిమి. ఇందుకు మీకు ఆనవాలు ఇది గాక మీకు మాకు మాలిమియైన మధ్యమ సుఖజన్మ స్థానమందిరము. ఆడమళయాళము. అది సప్త సందర్శనము సఫలంబౌటకు గురుతు మరియును సపరివార సమేతంబుగా శంకర సన్నిధానము సాక్షి సర్వసాధారణంబగుగురి. సంతతమును సర్వఋషి సమాగమ సపరివారముతో నేనును, నిజభక్త హృదయాంతరాళమున నిలచి నిఖిల వేద రహస్యతత్వ మహాతత్వ ఆది కాల కథాసందర్భమును అఖిలయోగ జ్ఞాన, భక్తిజ్ఞాన గతహేమ్య జ్ఞానంబులును గ్రంథరీత్యా సుబోధకముగా బోధించు

చుంటిని. కాన ఇన్నిటికిని హెచ్చగు ఆనవాలుగాన మనోనిర్మలమును పొందుడు. నిర్ఘాత వాతజాత ఘాతుకమగును. అగ్ని ప్రకాశంబగును. సకల చరాచరంబులకు సంతాపంబులు పుట్టును. మహోత్పాదంబులు నలువంకల వినంబడును. సర్వజీవంబులు సంక్షోభించును. సుజనులకు మహోపకారంబగు పనిగనుక స్వామిద్రోహులకు సుగతి మార్గంబులు కలుగును. ఆదిప్రేరేపితంబైన శక్తి భీకరాకారంబైన కథాచిత్తుగా కనబడును. దాని యార్పులచేత నఖిల భూతంబులకు మనోవికల్పంబులగును. ఆ సమయంబున మీరును మీ సహచరులును సమానులును సద్భక్తులును సపరివార జనంబులును సకలజన సంయుక్త సుగుణధ్యాన అస్మద్దివ్యనామ పఠనా పరులై ఆనందముగా నుందురు. శ్రీ గురువేన్నమః॥*

అని కాలజ్ఞానబోధను ముగించిరి.

శ్రీ స్వాములవారు వివరించిన కాలజ్ఞానమునకు మిగుల సంతసించి వారిని పట్టణమంతయు నూరేగింపజేసి వారి వసతి గృహము చెంత విడచి సెలవుగైకొని వెడలిపోయెను. అంత స్వాములవారు విడిదిచేసిన గృహయజమానియు సకలశాస్త్ర పండితుండునగు కొసనా సాంబమూర్తి యాచార్యులు

---

*ఈ కాలజ్ఞానము భక్తురాలగు కీర్తిశేషులు చల్లమ్మగారు పఠించిన విధముగనే వ్రాయబడినది. భాషాదోషములు సవరింపలేదు. దీనిని చదువగా చదువగా భావములు బోధపడగలవు.



స్వామికి వినయపూర్వకముగా వందనములాచరించి "తండ్రీ! తమ యాశీర్వచన ప్రభావమువలన సకల శాస్త్రములను ధారణ పొందగలిగితిని. కాని లోక కళ్యాణమును కలిగించు ఆగమశాస్త్ర విషయములను బోధించు సద్గురుఁడు ప్రాప్తింపలేదు. మన మతము సత్యము, ధర్మము, అహింస, సమానత్వము లనియెడు నాలుగు గోడలపై నాధారపడియుండుటంజేసి ధర్మోద్ధరణార్థము యథాశక్తి కృషిజేయుటకు ఆగమశాస్త్ర పరిజ్ఞాన మవసరమను సంకల్పము చిరకాలము క్రిందటనే పొందియుంటిని. దానంజేసి - దయతో నద్దాని నే ప్రసాదింప కోరుచుంటిన" ని వేడుకొనఁగా స్వామి సంతోషచిత్తుఁడై దానిని బోధింపదొడంగెను.

## ఆగమ శాస్త్రముల వివరణము.

"నాయనా! లోకకళ్యాణముకలిగించు దేవాలయముయొక్కయు, దేవతావిగ్రహముల యొక్కయు నిర్మాణప్రక్రియలను, ప్రతిష్ఠాపద్ధతులను, దేవతా సాన్నిధ్యమును పొందుచు కొనుటకై చేయవలసిన పూజాపురశ్చరణాది ప్రకారములను ఆగమశాస్త్రము బోధించును. భగవంతుని ఆగమమును గూర్చి తెలుపుటవలన ఆగమ శాస్త్ర మనఁబడుచున్నది.

ఈ శాస్త్రమునకు అనుబంధములుకాని విద్యలు, కళలు ర్వపురుషార్థములు కాని లేవు. ఆత్మ పరమాత్మలయు,

ఇతర జగద్వస్తువుల స్వరూపాదులను పురుషార్థములను తత్సాధనాదులను వేదాంతమువలన నెఱిఁగినప్పటికిని స్వానుభవ గోచరమగునటుల వానిని ప్రదర్శించునది యాగమ శాస్త్రములని యెఱుంగుము. దీనివలన తత్సాక్షాత్కారమును సంపాదించగలవు. క్షీరసముద్రాదులనుండి దేవతాశక్తిని ఆకర్షించి పూర్ణకుంభమునకు తద్ద్వారమున యంత్రములయందును ప్రసరింపజేసి ప్రతిష్ఠించి పూజా పురశ్చరణాదులచే ఆ శక్తిని దినదిన ప్రవర్ధమాన గావించి సకల ప్రాణులకును వారి అభీష్టములగుటచే కూర్పు విధానమును ఆగమ శాస్త్రము కలుగజేయుచున్నది. ఇది వేదమునకువలె అ - సమన్తాత్ గమ్యన్తే నిఖిలా అపి అర్థా ఇతి ఆగమః - అను వ్యుత్పత్తి ననుసరించి జ్ఞాతవ్యములగు అన్నిసంగతులను పూర్తిగ దెలుపుచు అలౌకిక శ్రేయస్సాధనరూపములైన వివిధ ధర్మములను బోధించుచు నిత్యనిర్దుష్టములుగ నుండుట వలన ఆగమశాస్త్రమని పేరుకలిగినది. మరియు ఆగత-గత-మత శబ్దముల మొదటియక్షరముల కూడికవలన ఆగమ శబ్దము కలిగినదనియును నెఱుంగుము.

ఆగమశాస్త్రములయందు శైవపరములు, విష్ణుపరములు, శక్తిపరములని మూడురకములు కలవు. శక్తిపరములకు శాక్తేయాగమములకు తంత్రములనియును వ్యవహారము కలదు. మన దక్షిణదేశమునందు శైవ వైష్ణవాగమములు ప్రచారము పొందియున్నవి. వీనియందు యంత్ర మంత్ర



ఉపాసనావిధులును దేవాలయనిర్మాణము విగ్రహనిర్మాణము ప్రతిష్ఠ, వాస్తు శిల్ప గానపాఠాది విశేషములును పంచకాల పూజా పురశ్చరణాదులును చెప్పబడినవి. శాక్తేయ గాణాపత్య భైరవాది తంత్రములయందు యంత్ర మంత్ర తంత్రములే ముఖ్యముచే తెలియవచ్చును

శైవాగమములు శివుని ముఖములనుండి యిరువది యెనిమిది పుట్టినవి. శివునియొక్క సద్యోజాత ముఖమునుండి కామికము. యోగజము చింత్యము కారణము అజితము అనెడు అయిదు ఆగమములును; వామదేవ ముఖమునుండి దీప్తము, సూక్ష్మము, సహస్రము, అంశుమాన్, సుప్రభేదమును అయిదును మొత్తము యీపది శివభేదములగు ఆగమములును; అఘోరముఖమునుండి విజయము, నిశ్వాసము, స్వాయంభువము, అనిలము వీరము అను అయిదును; తత్పురుష ముఖమునుండి రౌరవము, మకుటము, విమలము, చంద్రజ్ఞానము, బింబము, అను నైదును; ఈశానమునుండి ప్రోద్గీతము, లలితము, సిద్ధము, సంతానము, సర్వోత్తమము, పారమేశ్వరము, కిరణము, వాతులము అను నెనిమిదియును మొత్తము పదునెనిమిది రుద్రభేదములగు ఆగమములును ఉద్భవించినవి. శివభేదములగు ఆగమములకు ఒక్కొక్క దానికి ముగ్గురు ప్రవర్తకులును రుద్రభేదములగు ఆగమములకు ఒక్కొక్క దానికి ఇద్దరు ప్రవర్తకులను ప్రసిద్ధులైరి.

సృష్టి సమారంభమున భగవంతుఁడు ఇచ్ఛాశక్తి చేత భువనోత్పత్తికై యోగమాయచే సృష్టిబీజము చిలుక

రించెను. అందుండి నాదమును, దానిక్రింద శరత్కాల చంద్రునివంటి విత్తును కలిగినవి. దానిక్రింద అంబిక అనుశక్తియును, దానిక్రింద వామశక్తికి అపరరూపములోగా జయ, విజయ, అజిత, అపరాజిత, నివృత్తి, ప్రతిష్ట, విద్య, శాంతి, ఇజంతిక, దీపిక, రేచిక, మోచిక, వ్యోమరూప, అనంతర, అనాథ, అనాశ్రుత యనెడు శక్తులుకలిగి వానిచే లోకమంతయును వ్యాపించెను. వీనినుండి ఏబది అక్షరములు కలిగెను. స్వరాక్షరమున శివుడును, వ్యంజనాక్షరమున శక్తియును అధిష్టించి యుండిరి. స్వరవ్యంజనములు కూడికచే వర్ణములు పదములు వాక్యములు ఏర్పడుటవలన అర్థప్రీతి కలిగెననుట శైవ సంప్రదాయము. ఇందు జ్ఞాన, క్రియా, యోగ, చర్యా పాదములను నాలుగు పాదములు గలవు.

జ్ఞానపాదమువలన పశుపతి పాశమను మూడు పదార్థ స్వరూపలక్షణ ప్రమాణములును ముప్పదియారు తత్త్వముల స్వరూపమును; తత్త్వరూపము, తత్త్వదర్శనము, తత్త్వశుద్ధి, ఆత్మరూపము, ఆత్మదర్శనము, ఆత్మశుద్ధి, శివరూపము, శివదర్శనము, శివయోగము, శివభోగము అను పది కార్యలక్షణములు నిరూపింప బడినవి.

క్రియాపాదమునందు మంత్రవిభాగమున ఆయా క్రియలకు కావలసిన మంత్రములను; క్రియావిభాగమున కొలతలు గర్భన్యాసము, శిలాసంగ్రహణము, లింగమూర్తుల ప్రతిష్ట, అనుజ్ఞ విఘ్నేశ్వర పూజ, వాస్తుశాంతి, మృత్సంగ్రహణము,



అంకురార్పణము, రక్షాబంధము, కుంభస్థాపనము; కలాకర్షణము, యాగశాల, కుంభాభిషేకము, మహాభిషేకము, మండలాభిషేకము, ఉత్సవములు, ప్రాయశ్చిత్తములు, నిత్యనైమిత్తిక కామ్యపూజలు మొదలగునవి చేయు వివరణములు కలవు. మరియు మూలాధారము స్వాధిష్టానము మణిపూరకము అనాహతము విశుద్ధి ఆజ్ఞ అను షట్చక్రముల స్వరూపము, బ్రహ్మరంధ్రము, బ్రహ్మగ్రంధి రుద్రగంధి, సహస్రారము, కుండలిని మొదలగువాని స్వరూపము, యమనియమాది స్వరూపములు, వర్ణాశ్రమ ధర్మాదులు చెప్పబడెను.

చర్యాపాదమునందు పూజకు కావలసిన ఉపకరణములు, హవిష్పాకము, ఆరాధనవిధులు ఉపచారములు నిరూపించబడి యున్నవి.” అని పలికి తదనంతరము ఆగమశాస్త్ర రహస్యంబుల నన్నిటిని ప్రబోధించి సంతృప్తిపఱచెను.

## గుణపాఠము

శ్రీ వీరబ్రహ్మేంద్రస్వాముల వారితో పీఠసహితముగ ననేకులు విచ్చేసియుండిరి. శ్రీ స్వాములవారెల్లకాలములయందును ఘనసన్మానములను పొందుచుండిరి. సిద్దయ్యయును శ్రీ స్వాములవారితో సమానముగ గౌరవింపబడుచుండెను. హైదరాబాదు నవాబు స్వమతాభిమానముచే ప్రత్యేకించి సిద్దయ్యను మిక్కుటముగ సన్మానించియుండెను. ఇయ్యది మిగిలిన శిష్యులకు సంతాపకారణమై తమకట్టి గౌరవమర్యా

దలు జరుగకుండుటంజేసి సిద్ధయ్యపై నీర్ష్యవహించిరి. సిద్దయ్య ఆధిక్యతకు శ్రీ స్వాములవారే కారకులనియు, నిక యుపేక్ష వహించుట తగదనియు; సిద్ధయ్యకంటె వారధికంబగు గౌరవ మర్యాదఁను పొందుటకు వలయు మార్గముల నాలోచింప వలయుననియు నాలోచింపసాగిరి.

సర్వసాక్షియగు శ్రీ స్వాములవారు శిష్యుల మనోగతాభిప్రాయముల నెఱింగినవారై వారలకు తగు గుణపాఠమును చెప్పవలయునని సంకల్పించిరి. శ్రీ గురు పీఠము హైదరాబాదును డి బయలు దేరును. మార్గ మధ్యమున శ్రీ స్వాములవారు తన మహిమచే చనిపోయిన శునకము నొకదానిని సృష్టించెను. ఆ కుక్క శరీరమంతయు కుళ్ళి పురుగులతో నిండి భరింపశక్యముగాని దుర్గంధమును వెదజల్లుచుండెను. శ్రీ స్వాములవారిని వెంబడించుచున్న శిష్యవర్గము వారెల్లరును కడుంగడు దూరమునుండియె ఆ దుర్గంధమును గ్రహించి చెడువాసనను భరింపజాలక యసహ్యపడుచు ముక్కులను మూసికొని నడువసాగిరి. సిద్దయ్య శ్రీ గురునిపగిది .

“ సుఖదుఃఖే సమేకృత్వా ” ( గీ 2-38 )


సుఖదుఃఖములను సమానముగా భావించుమనియెడు భగవానుని వాక్యము లాచరణయందుంచుకొనిన విరాగియగుటంజేసి యా దుర్గంధమును గమనించక యథావిధిగ స్వాము



లవారిని యనుసరించి వచ్చుచుండెను. వారెల్లరును జీర్ణశునకము గల తావున కేతెంచిరి. అంత స్వాములవారు తన శిష్యుల నందఱిని యచ్చోట నిలువుఁడని యాజ్ఞాపించెను. తదనంతరము తనశిష్యుల గాంచి “బిడ్డలారా! ఈయది యమృత శునక కళేబరము. ఇందొక యద్భుతమహాత్మ్యము గలదు. దీనిని భక్షించినవారికి పూర్వజన్మజ్ఞానము, దివ్యదృష్టి, దివ్యజ్ఞానము దూరశ్రవణ మిత్యాది యద్భుతశక్తులు ప్రాప్తించుటయెగాక భూత భవిష్యద్వర్తమానములు కండ్లకు గట్టినట్లగును. మీరందఱును దృఢసంకల్పము గలవారమనియు, ఉత్తమవంశ సంజాతులమనియు, గురుసేవా దురంధరులమనియు మీలో మీరు చెప్పుకొనుచు సిద్ధయ్యను తేలికగ జూచుట గమనించియుంటిని. మీరలు నిజముగ గురుసేవా దురంధరులే యగుచో గురుదక్షిణగ ‘ఈ’ శునకమును భక్షింప గోరుచుంటిని.”— అని పలుక శిష్యులందఱును నిశ్చేష్టులై ఒకరిముఖము నొకరు చూచుకొనుచు నా దుర్గంధము బారినుండి తప్పించుకొను తెఱవు లేక తలలువంచి నిలువంబడియుండిరి. ఆ శునకమును భక్షించుట కెవ్వరును సంసిద్ధులు కాజాలకపోయిరి.

అంత సిద్దయ్య శ్రీ స్వాములవారి మాటలయందలి యంతరార్థమును గ్రహించియు నయ్యది గురునిచే సృష్టింపఁబడిన యమృతశునకంబని యెఱింగి గురునిచూచి “స్వామీ! మీ యనుజ్ఞయగుచో నే నద్దానినే భక్షింప సంసిద్ధుండనై

యుంటిన"ని పలుక "సిద్దా! నీ సామర్థ్యము నే నెఱుంగుదును. అద్దానిని యమృతతుల్యంబుగ నెంచి భక్షింపుము" అని పలికి సిద్దయ్య వీపును తన చేతితో నిమిరెను, సిద్దయ్య సందేహింపక నిశ్చలచిత్తుఁడై శ్రీ వీరబ్రహ్మేంద్రస్వాముల వారికి ప్రదక్షిణ నమస్కారములు గావించి శునకము చెంతకేగి పద్మాసనము వైచుకొని యద్దానిని ఒకత్రుటిలో భుజించెను. ఆ దృశ్యమును చూచుచున్న మిగిలిన భక్తులందఱును సిగ్గును ఆశ్చర్యమును పొందసాగిరి. నావంటి బ్రాహ్మణ శిష్యుఁడొకఁడు సిద్దయ్య సహజముగా మాంసభక్షకుల యింట జననమందిన వాఁడగుటచే నతఁడద్దానిని భుజించుటయందు వింత లేదనుకొనియెను. సిద్దయ్య దానిని భుజించిన వెనువెంటనే స్వామి చెంత కేగి పాదాభివందనము గావించెను. అంత శ్రీ వీరబ్రహ్మేంద్రస్వాములవారు సిద్దయ్య శిరముపై హస్తమునుంచి 'చిత్తశుద్ధోభవ' యని యాశీర్వదించి తక్కంగలవారల గాంచి "నాయనలారా! సిద్దయ్య యొక్క గురుసేవాదీక్షను ఇప్పటికైనను గ్రహించియుందురు. మీర లెవ్వరును నాయాజ్ఞను పాలించలేక పోయినను సిద్దయ్య పాలించగలిగెను. దానంజేసి మీరలీతనిపై అసూయాద్వేషముల వహించుట తగదు. ఇతఁడు సద్గురు కృపాకటాక్షవీక్షణంబునకు పాత్రుండగుటంజేసి నాతో సమానము గౌరవింపఁబడుచుండెను. మీయందలి యసురసంపద వలన మీకా యోగ్యత కలుగ లేదు.



సిద్ధయ్య కుక్కను తింటున్న దృశ్యము

శ్లో॥ దంభోదర్పోభిమానశ్చ । క్రోధః పారుష్య మేవచ
అజ్ఞానం చాభిజాతస్య । పార్థసంపద మాసురీం ॥ (గీ-16-4)

అని చెప్పబడియున్నది. తాను ధర్మములు చేసినట్లును భక్తునివలె నటించుటయు మొదలుగాగల దంభమును; విద్య వలనగాని, ధనమువలనగాని, బంధువులవలనగాని, కీర్తివలన గాని గర్వము కలిగియుండుటయును; తాను గొప్పవాడనని భావించుటయును; కఠినముగా మాటలాడుటయును; అజ్ఞానమును అనునవి అసురసంపద ననుసరించి జన్మించిన వారియందుండును.

సిద్దయ్య పుట్టుకచే మహమ్మదీయుడే యైనను వానపల్లి రామన్న పంతుల బోధలచే బాల్యమునందే మాంసాహారమును వర్జించియుండెను. అతడిపుడు భుజించినది శునకము కాదు. మీ నయనములకటుల కన్పించుపగిది సంకల్పించి యుంటిని. అయ్యది అమృత శునకమని ముందుగనే తెల్పియుంటిని గాన అయ్యాని ఆతడు దాన్నియం దుంచబడిన యమృతమని గ్రహింపుడు. మీరును సిద్దయ్యవంటి యుత్తమ గుణసంపద గల వారలగుదురుగాక! 'దైవీసంపద్విమోక్షాయ' మోక్షమును పొందుటకు దైవీసంపద యవసరము గాన మీయందు దైవీసంపద వృద్ధి చెందుగాక! యనిపలికెను. అంత నా భక్తులు స్వాములవారి మహిమలకును సిద్దయ్య యొక్క నిశ్చలభక్తి విశ్వాసములకును ఆశ్చర్యపడుచు కొంతదూరమేగిన పిదప గురుని యాజ్ఞచే నొక వటవృక్షము



నీడ విశ్రాంతి పొందసాగిరి. అంత స్వాములవారు "సిద్ధా! ఇపుడొక వింత జరుగుచున్నద" ని పలికి మిన్నకుండెను.

## కుష్ఠువ్యాధి హరణము

వారు విశ్రమించిన విశాల వటవృక్షమునకు దాపునగల వేరొక తరుచ్ఛాయయందు కుష్ఠువ్యాధి గ్రస్తుండైన యొక బ్రాహ్మణుండు తన భార్య తొడపై శిరమునుంచుకొని పరుండి బాధను భరింపజాలక "ఓ దేవాదిదేవా! పరమేశ్వరా! పరమపావనా! పరమకళ్యాణ గుణాభరణా! పాపహరణా! పుండరీకవరదా! పురాణపురుషోత్తమా! భక్తవత్సలా! భవబంధ విమోచనా! పుండరీకనయనా! భుజగేంద్ర శయనా! కరుణాకర! కామితార్థప్రదా! నందకుమారా! నవనీతచోరా! ఇందిరారమణ! ఇభరాజగమనా! సుందరాకారా! మందరోద్ధారా! అఖిలాండకోటి బ్రహ్మాండనాయకా! పాహిమాం!! పాహిమాం!! నేనే బాధను భరింపజాలను తండ్రీ! నన్నీ బాధనుండి విముక్తుని జేయవే!!", అని యేడ్వదొడంగెను. ఆతని ధర్మపత్నియును భర్తయొక్క బాధను చూడజాలక కంటినీరు స్రవించుచుండ భగవంతుని ప్రార్థించుచుండెను. వారి దీనాలాపములు స్వామి చెవిని బడెను వెంటనే వీరబ్రహ్మంగారు తన శిష్యులను ఈ నిర్జన ప్రదేశము నందల్లెవ్వరు దుఃఖించుచుండిరో చూచి రండని పలుక, వారు కాగడాలను వెలిగించుకొని పరిసర ప్రాంత

మును పరిశీలించి కుష్టువ్యాధి పీడితుండగు విప్రునిగాంచి యా విషయమును స్వాములవారికి విన్నవించిరి.

శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారు శిష్యసమేతంబుగ నా దంపతుల చెంతకేగి "తల్లీ! మీరెవ్వరు? ఈ కీకారణ్యంబున యిట్లు ఒంటరిగ నేల యుండిరి?" అని యడిగెను. అంత నామె "మహాత్మా! మీరెవ్వరో తపస్సంపన్నుల వలె నున్నారు. మీదర్శనభాగ్యవిశేషముచే మాదీనస్థితి తొలంగునని మనస్సాక్షి చెప్పుచున్నది. కాని — మా దౌర్భాగ్యస్థితిని తమవంటి మహాత్ములకు విన్నవించి మిమ్ముల నొప్పించుట శ్రేయముగాదు. మేము ఆకలిచే మిగుల డస్సియుంటిమి గాన మీరడిగిన ప్రశ్నలకు సమాధానముల చెప్పజాలకుంటిమ"ని మిన్నకుండెను.

అంత శ్రీ స్వాముల వారా దంపతుల క్షుద్బాధా నివారణార్థంబై ఫలములను దెప్పించి వారు భుజించిన యనంతరము సందేహింపక మీకథ చెప్పుడని యడిగెను. అంత నామె "స్వామీ! మాది కాంచీపురమునకు సమీపంబునగల నొక యగ్రహారము. మేము పుట్టుకచే బ్రాహ్మణులము. నా భర్త సుమారు పది సంవత్సరములనుండి యీ దీర్ఘవ్యాధిచే మిగుల బాధపడుచుండెను. ఈ వ్యాధిని నివారించుకొను మార్గమును వెదకుకొనుచు సకలతీర్థయాత్రలను సేవించుచు మీవంటి పుణ్యపురుషుల దర్శించుచుంటిమి. కాని - ఇంతదనుక దయామయుఁడగు భగవంతుఁడు మాపై దయ



చూపడయ్యెను. మా క్షుద్బాధను నివారించిన మీకు సహస్ర ప్రాంజలులు." అని నమస్కరించెను. అంత స్వాములవారామె నూరడించి "తల్లీ! మాతృహా పితృహా మహాకుష్ఠీ భవేద్ధ్రువం - అని చెప్పబడి యుండుటవలన పూర్వజన్మమునందు మాతాపితలకు హాని కలిగించిన వాడీ జన్మమునందు కుష్ఠురోగి యగును. నీభర్త పూర్వజన్మమునందనేక సత్కార్యముల గావించి పుణ్యమునార్జించి యుండినను తల్లిదండ్రుల కపకృతి గావించుటవలన యీ జన్మమునందు కుష్టువ్యాధిచే పీడింపబడుచున్నాడు. దీనిని నివారింతును." అని పలికి యా బ్రాహ్మణుని శరీరమును ఆపాదమస్తకము తన హస్తమున స్పృశించగ యాతని వ్యాధి తొలంగి వజ్రదేహుఁడయ్యెను.

తన భర్తయొక్క కుష్టువ్యాధి క్షణములో మటుమాయమగుట గాంచిన బ్రాహ్మణి మిగుల యానందాశ్చర్యములను పొంది స్వామికి ప్రత్యుపకారము గావించు శక్తిలేక సిగ్గుచెంది "స్వామీ! మీరు మమ్ముల నుద్ధరింప నేతెంచిన దైవస్వరూపులు. మాయొక్క స్థితిగతులు మీకవగతములై యుండును. మీకెట్టి ప్రత్యుపకారమును చేయఁజాలని దుస్థితి యందుంటిమి. మీపాదసేవ చేసికొనుచు తమచెంతనే యుండునటుల వరమును ప్రసాదింపుడ"ని ప్రార్థించెను. అంత స్వామి మందహాసము చేయుచు "తల్లీ! నీ పాతివ్రత్య మహిమచే నీభర్త పురాకృత కర్మము హరింపఁబడినది. నేను నిమిత్తమాత్రుఁడను. మీరింకను గృహస్థాశ్రమమున ప్రాపం

చిర సుఖముల ననుభవించుచు పుత్రపౌత్రాభివృద్ధి పొందగలరు. కాన మీరు మీ గృహంబునకేగుడు. కొంత వలయును. కాలము తరువాత నేను మీ గ్రామము విచ్చేయుదును. అట్టి తఱి గొప్ప యుత్సవమొండు గల్పట్టును. దానిచే మీకెట్టి హానియును వాటిల్ల నేరదు. మీరెట్టి సంశయమును పెట్టుకొనక మీ గృహంబున కేగుడు. అని పలుక నా పుణ్యదంపతులు "స్వామీ! మాకు దయతో మంత్రోపదేశము గావింపుడు." అని కోరిరి. అంత స్వాములవారు 'ఓం హ్రీం క్లీం శ్రీం నమశ్శివాయ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామినే నమః' అను దివ్యమంత్రము నుపదేశించి "బిడ్డలారా! ఈ మహా మంత్రమును మీరెల్ల వేళల జపించుచుండినచో సకల కలుషములు హరింపబడి యీప్సితార్థసిద్ధిని పొందగలరని" పలికి వారికి వీడ్కోలు పలికెను.

తదనంతరము షాబాద్, షాద్, కలవకుర్తి వనపర్తి, కొల్లాపురము, నందికొట్కూరు, నంద్యాల, మీదుగ బనగానపల్లి చేరి కొన్నిరోజు లచ్చోట విడిదిచేసి భక్తులను బనగానపల్లి నవాబును ఆశీర్వదించి కోయగుంట్ల సిరివేలు మీదుగ కందిమల్లయ్యపల్లె చేరుకొనెను.

## కడప నవాబు కథనము

ఒక దినంబున స్వాములవారు శిష్యులెల్లరకు జ్ఞానబోధ గావించుచుండు సమయంబున కడప నవాబు దగ్గఱ



నుండి జవానులు ఒక జాబును తీసికొనివచ్చి శ్రీ స్వాముల వారి కొసంగిరి. ఆ జాబు నందలి విషయములనెల్ల దివ్య దృష్టిచే జూచిన శ్రీ స్వాములవారు సిద్ధయ్యకు ఆజాబునొసంగి చదువ నియోగించెను. అంత సిద్ధయ్య దానిని చదువ నారంభించెను.

"... ... ... శ్రీ కందిమల్లయ్యపల్లె మఠాధిపతులగు శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాములవారికి కడప నవాబు సలాములుచేసి తెలియజేయునది యేమనగా-

మీరు మా రాజ్యములోగల ముడిమాలగ్రామ కాపురస్థుడైన షేక్ పీరుసాహేబు కుమారుని మతభ్రష్టుని గావించి మీ మతమునందు కలుపుకొనిరని వినియుంటిమి. మా మతమునందు మీరు ఈర్ష్య జూపుచున్నటుల గూఢచారులు పిర్యాదులను దెచ్చిరి. కాన మీపై రాజద్రోహ నేరము మోపబడినది. ఈ హుకుం జూచిన వెంటనే దర్బారునకు హాజరై మీ నేరమును ఒప్పుకొనవలసి యున్నది. లేనిచో - కఠినచర్య తీసికొనబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

ఇట్లు, కడపనవాబు (మొహరు)"

— అని చదివి "స్వామీ! ఈ చిన్న విషయమునకు మీరు కడప పోనవసరము లేదు. నేనేపోయి నవాబును సమాధానపరచి వచ్చెదను. నన్నాశీర్వదించి పంపుడ"ని పలికెను. అంత శ్రీ స్వాములవారు సిద్ధయ్యను దీవించి జవానుల వెంట పోవ నియోగించెను.

సిద్దయ్య జవానులతో కలిసి కడపకు పోవుచుండెను. మార్గమధ్యమున జవానులు సిద్దయ్యతో "స్వామీ! మన అల్లాకంటె హిందువుల దేవుడు గొప్పవాడని యేల తలంచిర" ని యడుగ సిద్దయ్య వారితో "నాయనలారా! నేనే కాదు. ఇంకను మీవంటివారి ననేకులను హిందువులుగా మార్చుటకొరకే కడపవచ్చుచుంటిని." అని పలికి మాయ మయ్యెను. జవానులు సిద్దయ్య మాయమగుటను కనులార గాంచి యాశ్చర్యపడి నవాబు చెంతకరిగి జరిగిన విషయమును విన్నవించ మానవుడదృశ్య మగుటాయని యాశ్చర్యపడెను.

కడప పట్టణమునం దధిక సంఖ్యాకులు మహమ్మదీయులై యుండిరి. అదృశ్యుడైన సిద్దయ్య కడపయందొక తరుచ్ఛాయ యందాశీనుండై జపము గావింప మొదలిడెను. అతనిని గాంచిన మహమ్మదీయులు 'ఎవడో మహానుభావుడరుదెంచెనని చుట్టును చేరి యాతనితో సంభాషింపదొడంగిరి. సిద్దయ్య వారల మనోభిప్రాయంబుల కనుగుణంబుగ జవాబు లనుచెప్పుచు వారిని మెప్పించి హిందువులుగ మార్చుచుండెను. రెండు మూడు దినములలో మహమ్మదీయు లనేకులు తమ గడ్డములను తీయించి పిలకలను బెట్టుకొని విభూతిరుద్రాక్షలను ధరించి యపరరుద్రుల భంగి రూపొందిరి. ఈవిషయమును గమనించిన మహమ్మదీయ మత గురువగు ఖాజీ కోపోద్రీపుండై సిద్దయ్య చెంత కరిగి పట్టణమును విడిచి పొమ్మని యాజ్ఞాపించెను. అంత సిద్దయ్య ఖాజీని జూచి 'స్వామీ! తన



కోపమె తన శత్రువనెడు విషయము మీ రెరుంగరా! కోపము పాపమునకు మూలముకదా! చేతకాని వానికి కోపము మెండను నానుడి వినియుండలేదా? అయినను నే నిచ్చోటికి వచ్చుటలో ఏదోషమును కనుగొనిరి? మీనవాబు గారు మాగురుదేవుల రమ్మని యాజ్ఞాపించ సాహసించిరే! ఇదితగునా? - వారి అనుమతితోడనే నేనిచ్చటకు వచ్చి యుంటినిగదా! నేనువచ్చిన కార్యక్రమము ముగిసినవెంటనే శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామిని తలంచుకొనుచు తిరిగి పోగలను." అని పలుక కుటపన్నిన ఖాజీ 'సరే! ఇచ్చటనే యుండుము'ని పలికి నవాబు చెంత కేగి "ప్రభూ! మొన్న మనజవానులను మోసగించిన బ్రహ్మంగారి శిష్యుడు మన పట్టణమున ప్రవేశించి యనేకులను మతభ్రష్టుల గావించుచున్నాడు. జాగు చేయక వానిని బంధింప నాజ్ఞాపింపుడు." అని వచియింప నవాబు సిద్దయ్యను గొనిరండని నౌకరుల కాజ్ఞాపించెను. సిద్దయ్య నౌకరులవెంట దర్బారునకు విచ్చేసెను.




## సిద్దయ్య శక్తి ప్రదర్శన

సిద్దయ్య దర్బారునకు వచ్చి నవాబునకు నమస్కరింపకయె తన జపమాలను త్రిప్పుకొనుచుండెను. తనకు నమస్కరింపకయె నిర్లక్ష్యముగ నిలువబడియున్న సిద్దయ్యను గాంచిన నవాబు అతని చర్య నవమానముగ నెంచి కోపముతో "ఓరీ! నీవెవ్వండవు? ప్రభువును గౌరవించు టెఱుం

గని మూర్ఖులను నా రాజ్యము నందు గలరా ? నిన్ను చూడ చాల డాంబికముగ గన్పట్టుచుంటివి" అని గద్దించెను. అంత సిద్దయ్య తాను బ్రహ్మంగారి శిష్యుడననియు, తన్ను సిద్దయ్య యని పిలుచుచుందురనియు, మీ కోరిక ననుసరించి మా గురువునకు మాఱుగ నేనే వచ్చితిననియు చెప్పెను. అంత నవాబు కోపముతో 'నీకును, నీగురువునకును తగిన శిక్ష విధించవలయును. మీ గురువును చీడపురుగులై మా మతమునకు హాని కలిగించుచున్నార'ని పలుకగ సిద్దయ్య నవ్వుచు 'మతమన్న అనంగా మనస్సునకు ప్రతిబింబము. మతము లెన్నియైనను దేవుడొక్కడే! నగలు ఎన్నివిధములుగా నున్నను వాని యందలి బంగారమొక్కటియే కదా! ఘటము లెన్ని భంగుల రూపొందించినను మట్టి యొక్కటియే కదా! శరీరము లెన్ని యున్నను వానియందు వెలుంగు పరమాత్ముడొక్కడే! 'నదీనాం సాగరోగతిః' నదులన్నిటికి సముద్రమే గతియగు విధమున మతములన్నియును దేవునకు చెందినవియేయగును. అను పరమసత్యమును గుఱుతించి జన్మవిముక్తిగోరెడు దైవ స్వరూపుడగు నాగురుదేవుని తలంచుకొనుచుంటిని. నేను నీకు నమస్కరించిన కారణంబున నీలో నీర్ష్యాసూయాద్వేషములు ప్రబలినవి. నా నమస్కారమును నా గురుదేవుడు తక్క తదితరులు భరింపజాలరు. కాన - నేను నీ క్షేమమును కాంక్షించి నీకు నమస్కరింపలేదు. నీ శక్తిసామర్థ్యములను బోధపఱచుకొనుటకు తగు నవకాశము గల్పించు



చుంటిని. నీ సేవకులచే నొక పెద్ద బండరాతి నొకదానిని తెప్పించుము. నా శక్తిసామర్థ్యముల నయ్యదియే బోధించగలదని" పలుక నవాబందులకు వలయు నేర్పాటు గావించెను. ఈ విషయము పట్టణవాసులందఱకిని తెలియుటంజేసి యచ్చోట జరుగనున్న వింతను కనుంగొను నిచ్ఛతో జనులు తండోపతండములుగ దర్బారునకు వచ్చిరి. ప్రజలందఱును జూచుచుండ సిద్దయ్య ఆ బండ వంక దిరిగి గురుని ధ్యానించుచు చేతులనెత్తి నమస్కరించెను. అతడు నమస్కరించిన తక్షణమే ఆ రాయి పెద్ద ధ్వనితో ముక్కలు ముక్కలుగా పగిలిపోయెను. ఆదృశ్యమును గాంచిన వారలెల్లరును నిశ్చేష్టులైరి.

అంత సిద్దయ్య నవాబును చూచి 'నాయనా! చూచితివిగదా! నేను నమస్కరించుటచే మదీయ నమస్కార ప్రభావవశంబున రాయి ముక్కలు ముక్కలుగ నైనది. నీకు నమస్కరించియుండునెడ మరణించియుందువు. దానం జేసి నీకు నమస్కరించియుండలేదు. ఇప్పటికైనను సనాతన మతమునందలి యుదాత్తను గుఱుతింపుము. సహస్ర గాయత్రీజప పరాయణులుగాని, నిత్యాగ్నిహోత్రులుగాని, బ్రహ్మజ్ఞాన సంపన్నులుగాని అల్పజ్ఞులకును, అజ్ఞానులగు అధికారులకును ఎట్టి పరిస్థితులయందేనియు నమస్కరించుట శ్రేయముగాదు. అజ్ఞానవశమునను అధికారమదమునను అట్టివారిచే వందనముల గైకొను వారలకు పతనము తప్పదు." అని పలుక

నవాబు సిగ్గుతో తలవంచుకొని "స్వామీ! మీ ప్రభావము తెలియంగక కోపించి దుర్భాషలనాడితిని. నా తప్పిదమును మన్నింపుడు. మతావేశపరులగు ఖాజీయొక్కయు, కొందఱు జవానుల యొక్కయు మాటలను విశ్వసించి, మీ గురుదేవులను రమ్మని యాజ్ఞాపించి యుంటిని. వారు బనగానపల్లి యందును, హైదరాబాదునందును చూపిన మహాత్మ్యములు బూటకములని దుర్బోధగావించి యుండిరి. మీయందే ఇట్టి శక్తి సంపద యున్న యెడల మీగురువులయం దెట్టి శక్తి యుండునో వేఱుగ నూహింపపని లేదు. నాచే చేయఁబడిన యపరాధములను మీగురుశిష్యు లిరువురును మన్నించి మమ్ము కృతార్థుల గావింపుడ" ని ప్రార్థించెను. అంత సిద్దయ్య అతని యందు గలిగిన హృదయ పరివర్తనకు మిగుల సంతసించి, యాతడొసంగిన సన్మానముల స్వీకరించి హిందువులుగ మారిన మహ్మదీయులకు వానిని పంచిపెట్టి యచ్చటనుండి నవాబును వెంటనిడుకొని కందిమల్లయ్యపల్లె చేరి జరిగిన దంతయును శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారికి విన్నవించి నవాబును తక్కంగలవారలను ఆశీర్వదింపజేయించి వీడ్కోలు చెప్పెను. శ్రీ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారు సిద్దయ్య యొక్క ఉదాత్తతకు మిగుల సంతసించి 'కృణ్వంతో విశ్వమార్యం' (ప్రపంచంలోని మానవులందఱిని ఆర్య మతములో కలుపుము) అను ఋగ్వేద నినాదమును స్మరణకు దెచ్చుకొని "సిద్దా! నీవు సకల సిద్ధులను ప్రాప్తించి సార్థకనామధేయుఁడవుకమ్ము!" అని హృదయపూర్వకముగా నాశీర్వదించెను.



## లోహపానము

శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారు జ్ఞానప్రబోధము గావించుటకై పరిసర ప్రాంతముల సంచారార్థ మొక శుభ దినంబున శిష్యసమేతంబుగ బయల్వెడలి 'దిగువమెట్ల' అను గ్రామము చేరెను. ఆ గ్రామమునందు విశ్వబ్రాహ్మణుల కుటుంబము ఒకటి మాత్రమే కలదు. శ్రీ స్వాములవారు విచ్చేయుచున్నారని యెఱింగిన గ్రామవాసులు స్వామికెదురేగి సగౌరవముగ తీసికొని వచ్చుచుండిరి. శ్రీ స్వాములవారు సర్వజ్ఞులగుటవలన యా గ్రామమునందు నివసించుచున్న విశ్వబ్రాహ్మణుని గృహము చెంతగాని వీధియరుగుపై [illegible]కరుగుచున్న అప్పలాచార్యునిగాంచి "నాయనా! దాహమగుచున్నది. కొంచెము మంచితీర్థము నిప్పించుము" అని అడిగెను.

అంత ఆచారి విసిగికొనుచు 'మహానుభావా! ఇంటి యందెవ్వరును లేరు. ప్రక్కనే చెరువుకలదు. అటకుపోయి దాహముతీర్చుకొనుడ'ని పలికెను. అంతట సిద్దయ్య నవ్వుకొనుచు 'అయ్యా! మాగురుదేవులు విశ్వబ్రాహ్మణు లగుటవలన దాహము నిమ్మని స్వకులమువారి యిల్లుగదా యని యిమ్ముల నడిగిరి. మీరు యితరుల యిండ్ల దాహము పుచ్చుకొందురా? మీరే పుచ్చుకొననిచో విశ్వబ్రాహ్మణ సంప్రదాయము ననుసరించి మాగురుదేవు లెట్లు పుచ్చుకొందురు. కేవలము భగవత్ స్వరూపులగు శ్రీ వీరబ్రహ్మేంద్రస్వాముల

వారు మీయింటికి విచ్చేయుటయే అద్భుత విషయము. దీనియందు ఏదో గూఢార్థ మిమిడియుండును. దాహము నిచ్చునంతలో నీ కర్తవ్యమునకు భంగమేమి కలుగును?' - అని పలుక ఆచార్యులు విసిగికొనుచు సిద్ధయ్యను జూచి "ఆయన నీకు గురువై యుండవచ్చును. నీకు వానియందు గురి కలదు కాని నాకెట్లు కలుగును. కష్టపడి పనిచేసికొని బ్రతుకుటకు బద్ధకించు సోమరితులు కొందరు మా కులమునకు అప్రతిష్ఠ తెచ్చుచుండిరి. 'నియంతం కురుకర్మత్వం' నీకు నియమింపబడిన పనిని చేయుము అను మహావాక్యమును సరకుగొనక యుండిరి. ఇట్టివారలెల్ల మహాత్ము లెట్లగుదురు? సర్వాంఖల్విదం బ్రహ్మ - అని దొంగమాటలను చెప్పుచుందురు. సర్వమును పరబ్రహ్మ స్వరూపమే యగుచో నేను కరుగుచున్న యీ లోహముకూడ పరబ్రహ్మ స్వరూపమే కదా! ఆయనలో భేదభావము లేనిచో కరుగుచున్న యీ లోహమును త్రాగి దాహము తీర్చికొనవచ్చును." - అని ఎక్కసము లాడుచు లోహము కరుగుచున్న మూసను పట్టకారుతో పట్టుకొని స్వామికి అందజేసెను. స్వామి ఎట్టి యభ్యంతరమును పలుకక చలినీటిపాత్రను పట్టుకొను భంగి యీ మూసను చేతిలో నందుకొని మంచినీరు త్రాగు విధమున గుటగుట త్రాగివైచి 'అప్పా! నా కింకను దాహశాంతి కలుగలేదు. మీయింట యింకను లోహములుండుచో వానిని కరిగించి దాహమునకిమ్ము' - అని యడుగ అప్పలాచార్యులు నిశ్చే



ష్టుండై ఈ మహాత్ముండు తన కేమి శాపము నొసంగునో యని భయపడి, వణకుచు మేనెల్ల చెమటల గ్రక్కుచు, స్వామి పాదములపై వ్రాలి 'స్వామీ! నా అవివేకమును మన్నింపుము. శాస్త్రోక్తముగ విధినిర్వహణము గావించుచుంటినను అహంభావముచే నట్లు ప్రవర్తించి యుంటిని క్షమింపుడ"ని ప్రార్థించెను. అంత స్వామి చిరునగవుతో "నాయనా! 'నియతంకురు కర్మత్వం' అను గీతావాక్యమునందు గల భావమును నీవు సరిగా బోధపఱచుకొనినట్లు గన్పట్టుట లేదు. నాకు నియమింపబడిన పని జ్ఞానబోధ. నీకు నియమింపబడిన పని నగలుచేయుట. ప్రాణుల పూర్వకర్మము ననుసరించి కర్మత్వము నిర్ణయింపబడుచుండును" అని పలికెను.

శ్రీ స్వామి లోహపానము చేయుట గాంచిన గ్రామవాసులు అచ్చెరువునందుచు వారి సంభాషణమును వినుచుండిరి. ఇంతలో నొక బాలుడు పరుగునపోయి ఒక చెంబుతో మంచినీరు దెచ్చి 'తాతా! ఇదిగో మంచినీరు' - అని అందించెను. శ్రీ స్వాములవారు బాలుని శిరముపై హస్తము నుంచి యా నీటిని గైకొని దాహశాంతిని బొందెను. అంత అప్పలాచార్యులు ఆశ్చర్యపడుచు "స్వామీ! ఆ బాలుడు మా జాతివాడు కాడు. రెడ్లవంశమునకు చెందినవాడు. వారి చేతి మంచితీర్థమును మనము గ్రహింపరాదు." అనిపలికెను. అంత స్వామి బాలుని యాశీర్వదించి అప్పలాచార్యుని చూచి "నాయనా! ఈ బాలునియందు భూతదయ గన్పట్టుచున్నది.

మన సనాతన మతము సత్యము, అహింస, భూతదయ, (ప్రేమ) సమానత్వము లనబడెను. నాలుగు గోడలపై నాధారపడి యున్నది. మానవులందరును ఒకటేయను వేద ధర్మమును విస్మరించి కులతత్వమునకు దాసుండవైతివి. కుల తత్వమును పాటించుట యజ్ఞానుల ప్రధాన లక్షణము. నీయందు నాకెట్టి కోపమునులేదు. నీవు నాకెట్టి యపచారమును చేసియుండలేదు. శాస్త్ర ప్రమాణముల ననుసరించి నీవు పాపము చేసినటుల నిర్ణయింపఁబడుచో పశ్చాత్తాపమే వలన కొంత శమించును గాన చింతింపకుము" ని పలుక అప్పలాచార్యు లాదినమున తన యింట నాతిథ్యము స్వీకరించి జ్ఞానభిక్ష పెట్టుడని ప్రార్థింప స్వామి వల్లెయని యాతడొసఁగిన యాతిథ్యమును స్వీకరించెను.

తదనంతరము మానవులు సత్కర్మల నాచరింప వలయునని దెల్పి వానివలన కలుగు ఫలంబుల బోధింపదొడంగెను. అప్పలాచార్యులును, మిగులిన భక్తులును శ్రద్ధగా వినజొచ్చిరి.

## సత్కర్మల ఫలితములు.

"నాయనలారా!

శ్లో॥ "పూర్వజన్మ కృతం పాపం వ్యాధిరూపేణ బాధితే॥"

పూర్వజన్మమునందు చేసిన పాపములు వ్యాధిరూపముననుు, మృత్యురూపముననుబాధించును. కష్టసుఖములును



పూర్వకృత పుణ్యపాపములచేతనే ప్రాప్తించును. మనలకు కష్టములు కలిగించువారలెల్లరును నిమిత్తమాత్రులగుదురు వారలను దూషించుటచే తిరిగి పాపమును చేసినవారల మగుదుము.

— "బుద్ధిః కర్మాను సారిణీ"

పూర్వజన్మ కర్మము ననుసరించియే బుద్ధియును నడచుచుండును. మనము సత్కర్మముల నాచరించుచో ప్రవర్తన ధర్మమార్గమునందే యుండును. దుష్కర్మలచేయుచో చెడుమార్గమునందే యుండును. సమయోచిత జ్ఞానము సహితము పూర్వకృతము ననుసరించియే కలుగును.

పూర్వము గౌతమియను పేరుగల తాపసకాంత యుండెను. ఆమె కుమారుఁడు సర్పదష్టుఁడై యకాలమరణమును పొందెను. అంత నామె పుత్రశోకమున విలపించుచుండ నయ్యది గాంచిన నొక బోయవాఁడు ఆమె నూరార్చనెంచి "అమ్మా! నీకుమారుని మరణమునకు కారణంబైన నాగరాజును బంధించి వాని తల చీల్చెద" నని పలికెను. అంత గౌతమి "వత్సా! దానిని చంపుటచే నేమి ప్రయోజనము కలుగగలదు? నాకుమారుఁడు పునర్జీవితుఁడు గానేరఁడు గదా! వాని కర్మము అట్లున్నయది. పాము ననేల? యని పలికెను. అంత నా బోయవాఁడు సంతృప్తి చెందక యాసర్పరాజమును బంధించి గొనివచ్చెను. అంత పాము "నే నేమి

చేయుడును. మృత్యువు నన్ను కరువ నియోగించెను. దానం జేసి - మృత్యువు నాజ్ఞ శిరసా వహించితిని. ఇయ్యది నా దోషము కానేరదు. ఈ దోషమునకు కారణమగు మృత్యువును శిక్షించుట లెస్స" యని పలికెను. సర్పము ప్రాణాపాయ స్థితియందుండుట గమనించిన మృత్యువు దానిని రక్షింప నెంచి "ఓయి! నేను మృత్యువును. ఈ కార్యము ఒకరు చేసిరనియు; ఒకరు చంపిరనియు ననుకొనుట యజ్ఞాన లక్షణ మగును. ఎవరి ప్రారబ్ధ మెటుల గలదో యటులే జరుగక మానదు. ఇతరులెల్లరు నిమిత్తమాత్రులని యెరుంగుము. నడిపించునది కర్మయనియే గ్రహింపుము. పాము గాని నేను గాని వానికి మరణమును కలుగజేసిన వారలము కాజాలము. కర్మ బలవత్తరమైనది." యని పలుకఁగా నా బోయవాఁడు సర్పరాజమును విడచి, కర్మ ప్రభావమును గురుతించినవాఁడై గౌతమిని తల్లిగా భావించి యామెకు పరిచర్యల గావించుచు సన్మార్గవర్తనుఁడై కాలము గడిపి యుత్తమ మగు జన్మమును పొందగలిగెను. దానం జేసి సత్కర్మముల నాచరింపవలయును.

లోకోపకారార్థమై ఆశ్రమమునుగాని, ధర్మశాలను గాని నిర్మింప జేయుచో బ్రహ్మలోకము ప్రాప్తించును. సత్పురుషులు ఆ ఆశ్రమమునందుగాని ధర్మశాలయందుగాని ముహూర్తకాలము విశ్రమించి తృప్తిని పొందుచో నిర్మాతకు స్వర్గము ప్రాప్తించును.



వ్యాధిపీడితుని, దారిద్ర్యము ననుభవించుచున్న వానిని కాపాడుటవలన భగవదనుగ్రహము ప్రాప్తించును. దానంజేసి పెద్దలు 'మానవసేవయే మాధవసేవ' యని పలుకుచుందురు. ఇందువారయుత బహుళ చతుర్దశి యందు రుద్రాభిషేకము గావించుచో రుద్రసాయుజ్యమును పొందును అష్టమీ సోమవారము సంద్రైనచో నారికేళ జలముతో నభిషేకము గావించవలయును నెయ్యి, పాలు, తేనె యభిషేకమునకు ప్రశస్తములు. తేనెతో అభిషేకము వలన మధురగాత్రము కలుగును." అనిపలికి మిన్నకుండెను. అంతదనుక స్వామిచెంత వేచియున్న బాలుఁడు "తాతా! మాయింటికివచ్చి భోజనము చేయవా?" అని అడిగెను. అంత స్వామి "చిట్టితండ్రీ! మీ తల్లిదండ్రులు కడుఁగడు పేదవారుకదా! మీ యింటగల రాగిసంకటి మీ ముగ్గురకు చాలదు. అట్టియెడ నాకెట్లు పెట్టగలరు?" అని అడుగ బాలుఁడు తనకుపెట్టు రాగిసంకటియే నీకుపెట్టి నీరుత్రాగి యుండెదనని పలికెను. బాలుని యుదాత్తతకు స్వామి మిగుల సంతసించి శిష్యసమేతముగ బాలుని యింటికేగెను. బాలుని తల్లి మిగుల చింతించి యేమిచేయుటకును తోచక వచ్చిన వారలకు యథాశక్తి మర్యాదలను గావించి వంటగదిలోనికి పోయి చూచెను. అచ్చోట అందఱికిని సరిపడు నాహారపదార్థములును పిండివంటలును గన్పట్ట మిగుల నాశ్చర్యపడి సంతోషచిత్తయై వచ్చినవారలకెల్ల వడ్డించి తృప్తిపఱచెను.

నాటినుండియు వారిపాత్ర అతియపాత్ర యయ్యెను. మహాత్ములు పాదమూను వారియింటి సకల సంపదలును కలుగుచుండును. స్వాములవారు ఆదంపతులను చిరంజీవిని యాశీర్వదించి జ్ఞానబోధ గావించి మంత్రోపదేశమును కోరినవారికెల్లరకు గావించిరి తదనంతరము వారలెల్లరకు పూజావిధుల గూర్చి వివరించుట యవసరమని తలంచి " నాయనలారా!

## పూ జా వి ధు లు

పూజింపదగిన మూర్తులను భూమిపైనుంచి పూజించుట శ్రేయముగాదు. పది యంగుళముల యెత్తుగల ఆసనమునందు విగ్రహ యంత్రాదుల నర్పింపవలయును. అట్లుకానిచో—

శ్లో॥ భూమౌచైవ కృతా పూజా పుత్రాయుర్ధన నాశనీ ।
దశాంగుళ ప్రమాణావా తిద్వ్యంగుల మతావునః ॥

— అను ప్రమాణము ననుసరించి విగ్రహాదులను భూమిపై నునుచి పూజించుచో పుత్రులు, ఆయువు, సంపదలు నాశనమగును గాన పది లేక పదునైదంగుళముల నెత్తుగల పీఠమునందుంచి పూజించుచో ఫలితము కలుగును. నేలమీద నేదియో యాధారమునుంచి పూజించుటవలన దుష్ఫలితములు ప్రాప్తించును. పూజావిధానాధులలో ధూప దీప నైవేద్యములు ముఖ్యములైయున్నవి.

శ్లో॥ దేవాగారే ద్విజాగారే దీపందత్వా చతుష్పదే ।
మేధావీ జ్ఞానసంపన్నః చక్షుస్మాన్ జాయతేనరః ॥



— అను ప్రమాణము ననుసరించి దేవపూజా మందిరములయందును, ఉపనయన సంస్కారమును పొందిన వారి ఇంటియందును నాలుగుబాటలు కలియుచోటను దీపము పెట్టుటవలన బుద్ధివికాసము, జ్ఞానసంపద నేత్రదృష్టి పొందగలరు. దానంజేసి దైవపూజా విధులకు దీపారాధనము ముఖ్యము. కర్పూరహారతి చాల శ్రేష్ఠమైనది. అద్యాది అశ్వమేధయాగ ఫలము నొసంగును. వంశవృద్ధి కలుగును. దానంజేసి—

శ్లో॥ ప్రజ్వాల్య దేవదేవస్య కర్పూరేణతు దీపకః ।
అశ్వమేధ మవాప్నోతి కులంచైవ సముద్ధరేత్ ॥

— అని చెప్పబడియున్నది. ఈ పూజా విధానమునకు భక్తిభావన శ్రద్ధాదికము లతిముఖ్యములు. భక్తిలేని పూజ అయిదవతనము లేని వనితయొక్క అలంకారముతో పోల్చదగినది. భక్తికితోడు శ్రద్ధ ముఖ్యము. శ్రద్ధవలన కార్యవిజయము కలుగును. దానంజేసి దేవతాపూజకు భక్తిశ్రద్ధలు భావన జీవములైయున్నవి. పూజకు ఆడంబరము, ఆరాటము వర్జనీయములు. మానసిక స్థయిర్యము ముఖ్యము.

" సూర్యోదయం వినానైవ వ్రతదానాదిక క్రమ ఇతి ।"

— అను మార్కండేయపురాణ ప్రమాణము ననుసరించి ఉషఃకాలమగు సూర్యోదయమునకుపూర్వము స్నానమాచరించి దానము పూజావిధులు నెరవేర్చుట శ్రేష్ఠము.

పూజావిధానములు పలువిధములుగా నుండును. వారి వారి శక్తికి యభిమానమునకు తగురీతిని పూజా విధానాధులను నిర్ణయించుకొని యాచరింప వలయును. పంచోపచార పూజలు, దశోపచాల పూజలు, షోడశోపచార పూజలు, ద్వాత్రింశోపచారపూజలు, షట్త్రింశోపచారపూజలు, చతుషష్ట్యోపచార పూజలు, చతుర్వింశోపచార పూజలు మొదలగు వానియందు ఒకదానిని గైకొనుట మంచిది. పంచోపచారపూజలు జపకాలమున జపమునకు ముందును,అంత్యమునందు నాచరించుట, అర్ఘ్యము, పాద్యము, ఆచమనము స్నానము వస్త్రము, పుష్పము, గంధము, ధూపము, దీపము నైవేద్యమను పదంటితో చేయుపూజ దశోపచార పూజ యగును.

ఆసనము, స్వాగతము, అర్ఘ్యము, పాద్యము, ఆచమనీయము, మధుపర్కము, స్నానము, వస్త్రము. యజ్ఞోపవీతము. గంధము, పుష్పము,ధూపము,దీపము, నైవేద్యము, మంత్రపుష్పము ప్రదక్షిణ నమస్కారములతో చేయు పూజ షోడశోపచార పూజయగును. ఇట్లు పూజావిధానమునందు ప్రచార భేదములున్నను. యదాశక్తి స్వేష్టయిః ఏవో విచారకైః దేవతా పూజనం' యని చెప్పబడుటచే యథాశక్తితో తగురీతిని ఉపచారములతో దేవతా పూజ గావించవలయును. భక్తి శ్రద్ధాగరీయసీ - భక్తి శ్రద్ధలకు లోపము కలుగనీయరాదు.





శ్లో॥ నాక్షతైరర్చయే ద్విష్ణుః । నతులస్యా గణాధిపం ।
నదూర్వయా యజేద్దుర్గాం । బిల్వపత్రైశ్చ భాస్కరం ।
ఉన్మత్తమర్క పుష్పంచ । విష్ణోర్వర్జ్యం సదాబుధైః ।
నలక్ష్మీం ద్రోణకుసుమైః । నతమాలై స్సరస్వతీః ।
నభైరవం మల్లికాభిః । నకేతక్యా సదాశివం ॥

— అను ప్రమాణము ననుసరించి విష్ణువును అక్షతలతోను, గణపతిని తులసితోను, దుర్గను గరికతోను, మారేడుపత్రితో సూర్యుని ఉన్మత్త అర్క పుష్పములతో శ్రీ మహావిష్ణువును, తుమ్మిపూలతో లక్ష్మీదేవిని. తమాలపూలతో సరస్వతిని, మల్లెపూలతో భైరవుని, మొగలిపూలతో శివుని పూజింపరాదు. ఈ నిషేధవస్తువుల నెఱింగి మిగిలినవానితో పూజింపవలయును.

శ్లో॥ మహాభిషేకం సర్వత్ర శంఖేనైవ ప్రకల్పయేత్ ।
సర్వత్రైవ ప్రశస్తః అబ్జశ్చైవ సూర్యార్చనంవినా ॥

— యను ప్రమాణము ననుసరించి శివుని యభిషేకమునకును. సూర్యుని యభిషేకమునకును, లక్ష్మి యభిషేకమునకును పూజావిధులకు మాత్రము శంఖముతో నీరు నిషేధించవలయును. శంఖతోయము తక్కిన్గల పూజలకుమాత్రమే శ్రేష్ఠమని గ్రహించవలయును. పూజానంతరము క్షమాపణము చెప్పుకొనవలయును. సకలవిధములగు పూజలకు విధింపబడి నిషేధములను గుఱుతించి నిర్వర్తించుటచే ఫలప్రదములు కాగలవు—'' అని దెల్పిరి. మరుదినమున యచటనుండి బయలుదేరి.

## నంద్యాల ప్రవేశము.

శ్రీ స్వాములవారు మహానంది చేరుకొని నందీశ్వరుని సేవించి యటనుండి బయలుదేరి మార్గమధ్యంబునఁగల జనులకు హితోపదేశముల గావించుచు నంద్యాల చేరుకొనిరి.

విశ్వబ్రాహ్మణులకు పంచాననము వారని నామాంతరము కలదు. పంచ అనఁగా నైదు; ఆననము అనఁగా ముఖము.

శ్లో॥ మనూనాం లోహకర్మాణి । మయానాం దారుకర్మాణి ।
త్వష్టాకార్మక కర్మాణి । శిలాకారంతు శిల్పినః ।
విశ్వజ్ఞా స్వర్ణకర్మాణి । పంచబ్రహ్మ మయంజగత్ ॥

--- అని చెప్పబడి యుండుటవలన ఇనుప పనివారు మనుసంతతివారనియు; కఱ్ఱపని చేయువారు మయసంతతివారనియు; లోహపుపనుల చేయువారు త్వష్టసంతతి వారనియు; శిల్పవిద్య చేయువారు శిల్పసంతతి వారనియు; బంగారునగలు చేయువారు విశ్వజ్ఞసంతతి వారనియు తెలియుచున్నది.

శ్లో॥ సద్యోజాతం వామదేవం । అఘోరం పురుషం స్తథా ।
ఈశాన్యముఖ సంజాతా । పంచైతే విశ్వకర్మణః ॥

సద్యోజాతము, వామదేవము, అఘోరము, పురుషము, ఈశాన్యము అనబడు అయిదు ముఖములలో మొదట విశ్వకర్మ జన్మించెను. ఈ అయిదు ముఖములు శైవ పురాణములయందు శివునకు, వైష్ణవ పురాణముల



యందు విష్ణువునకు, శాక్తేయమునందు శక్తి. సృష్టికర్తయగు బ్రహ్మదేవునకును వలదని తెలుపబడియున్నది.

శ్లో॥ అయోమనుశ్చ ఋగ్జాతం । వామయోధార్య జుస్తథాః ।
తామ్రత్వష్టార జస్సామా । శిలాశిల్పి రథర్వణః ।
రౌప్యం విశ్వజ్ఞప్రణవం । పంచబ్రహ్మ విధీయతే ॥

--- అను మూలస్తంభవాక్యము ననుసరించి సద్యోజాత ముఖమునుండి మనుబ్రహ్మయును, అతనివలన ఋగ్వేదమును; వామదేవ ముఖమునుండి మయబ్రహ్మయును, అతనివలన యజుర్వేదమును; అఘోరముఖమున త్వష్టబ్రహ్మయును, అతనివలన సామవేదమును; పురుషముఖమున శిల్పబ్రహ్మయును, అతనివలన, అథర్వణ వేదమును; ఈశాన్యముఖమున విశ్వకర్మయును, అతనివలన ప్రణవ వేదమును కలిగెనని తెలియుచున్నది.

అందుచే వీరెల్లఱు నొకేకులముగా సంఘమునందు గుర్తింపబడి పంచాననమువారని వ్యవహరింపబడుచువచ్చిరి. కాలక్రమంబున విశ్వకర్మసంతతి వారగుటంజేసి విశ్వబ్రాహ్మణులను ప్రసిద్ధి గడించిరి. విశ్వస్య బ్రాహ్మణః విశ్వబ్రాహ్మణః అను వ్యుత్పత్తి ననుసరించి విశ్వముయొక్క బ్రాహ్మణులు అనగా జగద్గురులను పేరువహించిరి.

నంద్యాలయందుగల విశ్వబ్రాహ్మణులు మిగుల ధనవంతులగుటంజేసి యహంకారపూరితులై తామె మహాపండితులమని విఱ్ఱవీగుచు ఆడినది ఆటగ పాడినది పాటగ

కాలము గడుపుచుండిరి. వారియందు వినయ విధేయతలు అతిథి మర్యాదలు అదృశ్యములయ్యెను. ఆ సంగతిని గ్రహించిన స్వాములవారు వారిని న్యాయానువర్తనులుగ మార్చవలయునని సంకల్పించిరి. శ్రీ స్వాములవారి రాకను విశ్వబ్రాహ్మణు లెవ్వరును సరకుచేయలేదు. ఆ గ్రామమునందు గల యష్టాదశ వర్ణములవారును భక్తిప్రపత్తులతో స్వాముల వారిని ఆదరించి వారొసంగు తీర్థప్రసాదంబులను గైకొనుచుండిరి.

విశ్వబ్రాహ్మణు లెవ్వరును స్వామి దర్శనార్థము వచ్చుటలేదు. అంత స్వాములవారు భిక్షకై విశ్వబ్రాహ్మణుల గృహంబులకేగ సంకల్పించి శిష్యులతో బయలుదేరి. ఒక సంపన్నుని యింటికేగిరి. ఆ సంపన్నుడు స్వామిని హేళనజేయుచు నేదైనవృత్తి చేపట్టి సుఖముగ జీవించక నీచమగు యాచనవృత్తి నేల యవలంబించితివని యడిగెను. అంత స్వాములవారు చిఱునవ్వుతో "లక్ష్మీపుత్రులగు మీరట్టి భంగి పలుక నేనేమియు సమాధానము నొసంగజాలను కష్టపడుట శరీరమునందు శక్తియుడిగినది. మీరు మమ్మాదరించనిచో బ్రతుకు దుర్భరమగును. మా శిష్యులందఱును ఆకలిచే నకనకలాడుచుండిరి. నా వెంట వచ్చిన యీ సిద్దయ్య ముఖ్యముగ నాకలిబాధ కోర్వజాలడు. ఇపుడు మీరన్నము పెట్టిన పుట్టెడుబియ్యపు టన్నమును తినగలడు" అని పలుక నా విశ్వబ్రాహ్మణుడు మిగుల కోపించి యొక



మెతుకైనను మిగులకుండ తినగలిగినచో నట్లే వంటచేయించి పెట్టెదనని పంతముబూన దానికి గురుశిష్యు లిరువురును అంగీకరించిరి

పంతము ననుసరించి వెంటనే యా విశ్వబ్రాహ్మణుడు పుట్టెడుబియ్యమును తెప్పించి వంటచేయించెను. ఈ వార్త క్షణములో ప్రాకిపోవుటంజేసి యా వింతనుజూడ ప్రజలు తండోపతండములుగ విచ్చేసిరి. అంత స్వాములవారు సిద్దయ్యను జూచి "బిడ్డా! ఈ అన్నమంతయు తిని ఆకలి తీర్చుకొనుమ"ని పలికెను. సిద్దయ్య గురుదేవుని యాజ్ఞానువర్తియై ఆ యన్నపురాశిముందు దాసీనుండై జనులెల్లఱును జూచుచుండగ నొక మెతుకైనను విడువక భుజించి హాహాకారములు జేయుచు అన్నము చాలక కన్నుల నెఱ్ఱజేయుచు "ఓరీ! ధనమదాంధులారా! నాకింకను ఆకలి తీరలేదు. మీ మీ యిండ్లలోగల బియ్యమునెల్ల దెప్పించి వండిపెట్టుడు లేనిచో మిమ్ముల నందఱిని క్షణములో దినివేయుదు" నని హుంకరింపసాగెను. అంత నచ్చోటగల విశ్వబ్రాహ్మణులెల్లరును భయమంది తమకెట్టియిక్కట్టులు రానున్నవోయని తమ యపరాధముల మన్నింపుమని స్వామిని ప్రార్థించిరి. అంత స్వామి మందహాసముతో

"నాయనలారా! మీకెట్టిభయమును వలదు. మీకు జ్ఞానోదయమును కావింప వచ్చితిని కాని హానికల్గించుటకు రాలేదు." అని యూరడించి జనులెల్లరు జూచుచుండ తన

రి కత్తహస్తంబున విభూతిసృష్టించి సిద్దయ్యనోటియందు వేయఁగ నాతఁడెప్పటియట్ల శాంతించి గురునిచెంత నమస్కరించుచు నిలువబడెను. ఈ సంఘటనమును గాంచిన పంచాననము వారెల్లరును స్వామి గొప్ప దైవబలసమన్వితుండని గ్రహించి కడుంగడు భక్తిశ్రద్ధలను జూపిరి. వారెల్లరును శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారివలన తత్త్వోపదేశమును పొంది సృష్టిక్రమమును, సృష్టిరహస్యమును గ్రహించి కృతార్థులైరి.

శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారు పురజనుల కోరిక ననుసరించి కాలజ్ఞానబోధ గావించిరి *

## అహోబిలక్షేత్ర సందర్శనము.

శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారు నంద్యాల గ్రామవాసుల సత్కారముల నందుకొని యటనుండి బయలుదేరి మార్గమధ్యంబునగల జానపదులకు ధర్మప్రబోధము గావించుచు పాదచారులై అహోబిలమును చేరుకొనిరి.

కర్నూలు మండలమునందలి శిరివేలు తాలూకాలోని యహోబిలము ప్రసిద్ధమగు నృసింహక్షేత్రమై యున్నది. శ్రీ నృసింహస్వామి వెలసియున్న యీ పర్వతరాజమునకు గరుడాద్రియని వ్యవహరించుచుందురు. ఇందు కొండప్రారంభము నందొక గుహాయును కొండ సగమెత్తున నొక గుహాయును కొండ పైభాగము నందొక గుహాయును గలవు ఈ

* నంద్యాలయందు చెప్పబడిన కాలజ్ఞానము లభించలేదు.



మూడు గుహాలయందును శ్రీ నృసింహస్వామి గృహంబులు కలవు. వీనినంటి దేవాలయ కట్టడములు నిర్మించబడినవి. ఈ దేవస్థానమును శ్రీ శంకర భగవత్పాదులు దర్శించినటుల శంకరవిజయము నందును; మధ్వరాయస్వామి దర్శించినటుల మధ్వచరిత్ర యందును; చైతన్యస్వామి దర్శించినటుల చైతన్య చరితామృతమునందును వివరింపఁబడియున్నది.

ఇచ్చోట ప్రతి సంవత్సరమునందును ఫాల్గుణపౌర్ణమా దివసంబున గొప్ప యుత్సవము జరుగుచుండును. అహోబిలమునకు చిన్నవోబులమనియు పెద్దవోబులమనియు పేరులు వినంబడుచుండును. ఆ ఆలయ నిర్మాణమునందు శిల్పాచార్యులు చూపిన నైపుణ్యము మిగుల యాశ్చర్యజనకముగా నుండును. ఆ నిర్మాణము మానవాతీతముగా దోచుటవలన దేవతలొకనాటిరేయివచ్చి వానిని నిర్మించి వెడలిరని ప్రజలు చెప్పుకొనుచుందురు. దేవాలయమునందు గల శాసనము ననుసరించి యియ్యది ప్రతాపరుద్ర మహారాజుచే నిర్మింపబడినటుల విశదమగుచున్నయది. శ్రీ నృసింహస్వామిచరిత్ర యంతయు నిచ్చోట శిలలపై చెక్కఁబడియున్నది. కొండపై నున్న ఆలయము నందొక విచిత్రంబగు చలువరాయిగలదు అచ్చటనిలచి నారాయణ నామ సంకీర్తనము చేయుచో నీటి తుంపరలు రాలును. కొండపై నొక యుక్కుస్థంభముగలదు. హిరణ్యాక్షుఁడు చంపబడినటుల చెప్పబడుచున్న ప్రదేశము నందొక ఎఱ్ఱనీటి కోనేరు గలదు. భక్తులందు జలకమాడి దేవుని దర్శించుచుందురు.

శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారు శిష్యసమేతముగ లక్ష్మీ నృసింహస్వామిని దర్శించి అందుముగల విశేషంబులను శిష్యులకు వివరించుచు నటనుండి కడపకు పయనమైరి.

## బ్రహ్మరాక్షసి గర్వభంగము

మార్గమధ్యంబున సూర్యుడస్తమించుటచే వారొక వృక్షము క్రింద విడిది చేసిరి. ఆ చెట్టుపై చిరకాలము నుండి యొక బ్రహ్మరాక్షసి వాసము చేయుచు నా త్రోవం బోవు బాటసారుల బట్టి చంపుచుండెను. దానం జేసి యీ విషయము నెఱింగిన వారలెవ్వరును ఆ మార్గంబునం బోవుటకు సాహసింపకుండిరి. విధివశమున శ్రీ స్వాములవా రా వటవృక్షము క్రిందనే విడిది చేసిరి. యనంతరము వారి శిష్యులు ఆహార పదార్థములను పచనము గావించిరి. భోజనార్థము విస్తరుల నిర్మించుకొనుటకై ఆకుల గోయనెంచి గురుని యనుమతిచే నొక శిష్యుడు ఆ చెట్టునెక్కి ఆకుల గోయ మొదలిడెను. అంత బ్రహ్మరాక్షసి వాని ధైర్యమున కబ్బురమంది తన సూక్ష్మశరీరమును పెంచి కన్నులెఱ్ఱజేసి హాహాకారములు గావించుచు నా శిష్యునిపై కురికెను. అంతనాతడు భయభయమంది క్రిందపడి స్మృహ గోల్పోయెను. తదనంతరము ఒకరి వెనుక నొకరు చెట్టునెక్కి మొదటి వాని పగిది స్మృహ దప్పి క్రిందబడుచుండుట గావించి సిద్ధయ్య ఆశ్చర్యపడి జపనిష్ఠయందున్న స్వామిచెంతకేగి చేతుల జోడించి నిలువంబడి



యుండెను. అంత స్వాములవారు సిద్ధయ్య సందేహమును గ్రహించి కండ్లు తెఱచి 'నాయనా! వారందఱును నిశ్చలతత్త్వ రహితులగుటచే స్వల్పవిషయమునకు వెఱగంది నేల కూలుచుండిరి. ఈ చెట్టుపై నొక బ్రహ్మరాక్షసి గలదు. అయ్యది బాటసారుల పీడించుచు చేయరాని దుష్కృత్యముల గావించుచున్నది. దానిని దండింపనెంచియే మనమిచ్చోట విడిది చేసియుంటిమి. నీవు ఈ వెండిబెత్తముతో చెట్టునెక్కి యది యెన్ని మాయోపాయంబుల పన్నినను చలింపక బెత్తమును విడువక దాని కొప్పుబట్టి క్రింది కీడ్చుకొనిరమ్ము" అని ఆజ్ఞాపించెను.

గురుదేవుని యాజ్ఞానువర్తియైన సిద్ధయ్య చెట్టునెక్కెను. బ్రహ్మరాక్షసి యాతనిమీదికి రాక యత్నించుచుండ సిద్ధయ్య తన చేతనున్న బెత్తమును ఆరక్కసి శిరముపై నుంచబోయెను. అంత నయ్యది వెఱగంది మాయోపాయముచే బెత్తమును హరింపనెంచి దేవతాస్త్రీవలె సుందరరూపమును దాల్చి సిద్ధయ్య చెంతజేరి మోహావేశమును ప్రదర్శించెను. సర్వసంగ పరిత్యాగియగు సిద్ధయ్య లేశమైనను చలింపక వెండిబెత్తమును దాని శిరముపై నుంచెను. అంతటితో నా బ్రహ్మరాక్షసి తనశక్తిని గోల్పోయెను. సిద్ధయ్య దాని జుట్టునుపట్టి వృక్షమునుండి క్రిందకుదింపి స్వాములవారికి నొప్పగించెను. అంత నా బ్రహ్మరాక్షసి దీనవదనముతో "మహాత్మా! నికృష్టమగు నీ రక్కసి జన్మమునుండి నన్ను



బ్రహ్మరాక్షసి

విముక్తురాల గావింపుడు. తమరు నాకు తరుణోపాయమును చూపుడ" ని ప్రార్థింప దొడంగెను. అంత స్వాములవారు "ఓసీ! బ్రహ్మరాక్షసీ! ఇదియంతయును నీ పూర్వజన్మ కర్మ ఫలితముచే ప్రాప్తించినది. నీవింకను కొంతకాలము ఇట్లే యుండవలయును. నావలన నీవు విముక్తిని పొందజాలవు. కొలదికాలము తరువాత ఈశ్వరమ్మయను భక్తురాలు శిష్యసమేతముగ నీ మార్గంబున పోవుచు నీ దుస్థితిగాంచి జాలినొంది జన్మరాహిత్యము కలుగు మార్గము నుపదేశించును. ఆమె వచ్చుదనుక నీకు ఆకలిదప్పులు కలుగకుండునటుల చేయదలంచితిని. గాన నోరు తెరవుము" ని దాని నోటియందు విభూతిని సృష్టించివైచెను. అంత నా బ్రహ్మరాక్షసి సకలావయవంబులు బంధింపబడి యందే పడియుండెను. తదనంతరము స్వాములవారు స్పృహతప్పి పడియున్న తన శిష్యులపై విభూతిని సృష్టించి చల్లిరి. వారెల్లరు నిద్ర మేల్కాంచిన వారిభంగి లేచికూర్చుని సిద్దయ్యవలన జరిగిన యుదంతము నెరింగి అట పడియున్న రక్కసినిచూచి యచ్చెరువు నొందిరి. తదనంతరము నిశ్చింతగ భోజనములు చేసి యారాత్రి గడిపి మరునాడు పయనము సాగించిరి. వారు కడప పట్టణప్రాంత పరిసరములకు చేరుకొనిరి.

## నవాబు ఆతిధ్యము.

శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారు కడప వచ్చినటుల వేగులు తెచ్చిన వార్తనువిని నవాబు సపరివారముగ నెదు

కేగి సలాములు గావించి, స్వాములవారిని పల్లకియందు నగరమంతయు నూరేగించి తన భవనమునకు గొనిపోయెను. నవాబు స్వాములవారిని అర్ఘ్యపాద్యాది విధుల పూజించి యా నగరమునందుండు నంతకాలము తన భవనమునందె యుండి తనయాతిథ్యము స్వీకరింపగోరెను. దానికి స్వాములవారంగీకరించిరి.

మరుదినంబున నవాబు తన ప్రజలు వేదాంతరహస్యంబుల నెఱుంగగోరి వేగిర పడుచున్నందున నగరమధ్యగల మైదానమునందు సభ నేర్పాటుచేయుటకు స్వామి యంగీకారమును తెలుపగోరెను. అంత బ్రహ్మంగారు "నాయనా! నీ యాలోచనలన్నియు నాకు తెలియును. నీ యిచ్చవచ్చినటులనే కానిమ్ము"ని పలికి మిన్నకుండెను. అంత నవాబు స్వాములవారి వేదాంతోపన్యాసమును గూర్చి దండోరా వేయించెను. నగరవాసులెల్లరు నానందముతో జయ జయ నినాదములు పలుకుచుండ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారు వేదికపైకి విచ్చేసి ధర్మప్రబోధమును గావించిరి. స్వాములవారు సభముగిసిన యనంతరము విడిదికేగి యథావిధిగా ననుష్ఠానములను ముగించుకొనిరి.

## శంకానివృత్తి.

ఇంతలో నవాబు మనసునందతి విచిత్రమగు కోరిక యుదయింప స్వామిచెంతకేగి నిలువంబడెను. స్వాములవా



రాతనిని గాంచి మందహాసము గావించుచు "నాయనా! నీలో కలిగిన కోరిక దీర్చుట నా ధర్మము. రేపు సభామధ్యంబున నీవు తలంచిన చూడిగుఱ్ఱమును రప్పించినచో నీ సంశా నివృత్తి గావింపగలన"ని పలికెను. నవాబు స్వాములవారి యద్భుతశక్తికి విస్తుబోయి మరునాటి సభయందు స్వాములవారియెదుట చూడిగుఱ్ఱమును నిలువబెట్టించెను, అంత స్వాములవారు గుఱ్ఱమును పరిశీలించి నవాబుతో "బిడ్డా! ఈ గుర్రముయొక్క దర్భమునందు బూడిదవర్ణము కలిగి వీపుపై నొక తెల్లనిమచ్చ గలిగిన మగశిశువు గలద"ని పలికెను. అంత స్వాములవారు చెప్పిన విషయములను నవాబు విశ్వసింపక సందేహింప స్వాములవారు "నాయనా! సందేహము సకలవిధ యనర్థములకును మూలము. నీకింకను నా వాక్కుపై విశ్వాస ముదయించలేదు. ఈ గుర్రమునకు చుట్టును ఒక తెఱ కట్టించుము. దాని గర్భమునందుగల శిశువును నీకే గాక అందరికిని చూపుదును. నీ గుర్రమున కెట్టి ప్రాణాపాయమును నావలన కలుగనేరద"ని పలికెను.

ఆ పలుకులకు సభాసదులెల్లరును నచ్చెరువు నొందిరి. నవాబు స్వామియాజ్ఞానువర్తియై గుర్రముచుట్టును నొక తెర కట్టించెను. అనంతరము స్వాములవారు తెరలోనికేగి గుర్రము నడుముపై తన వెండిబెత్తమునుంచి "బిడ్డా! బయటకురమ్ము"ని పలికి తెరవెలుపలికి వచ్చిరి. శ్రీవారి వెనుక గర్భస్థశిశువు మెల్లగ నడచుచువచ్చి సభలోవారి

కండలను కనపించి తిరిగి తెరలోనికిపోయి గర్భగృహమందు ప్రవేశించి యథా ప్రకారముగ నుండెను. అంత సభాబును సభాసదులును మిగుల యాశ్చర్యచకితులైరి. తదనంతరము సభాసదుల కోరిక ననుసరించి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారు కాలజ్ఞాన రహస్యంబుల వివరింప దొడంగిరి.

## కాలజ్ఞానము

“నాయనలారా! కలియుగాబ్దములు అయిదు వేల యేడవ సంవత్సరము వందెక్కువగా గాలివానలు వీచెంచును. అయిదు వేల యిరువది యెనిమిదవ సంవత్సరమగు ప్రభవ నామ సంవత్సరమునందును గాలివానలచే చెట్లు విరిగిపడును భూకంపములు కలుగును. తదనంతరపు విభవ (5029- క్రీ. శ 1928-29) సంవత్సరంబున వృక్షచ్ఛేదనమగును.

2 కలి 5030 సంవత్సరమగు శుక్లనామ సంవత్సరమున (క్రీ శ. 1929-30) న స్వదేశ సమ్మతంబులగు పద్ధతులు సిద్ధాంతములు నగును.

3. కలి 5031 ప్రమోదూతనామ సంవత్సరము (క్రీ శ. 1930-31) నందు ఆషాఢమాస మధికమగును. వర్ణ[illegible]తములకు భేదములేదని వినంబడును. నేను నాసంబంధమగు తెల్లకోక కట్టుదురు వస్త్రములు స్వాయమగును. పూర్వ ధర్మములు కట్టడి చేయంబడును.

---

2. స్వాతంత్ర్యోద్యమము, ఉప్పుసత్యాగ్రహము జరిగి శ్రీవారి మాటలు యదార్థములయ్యెను.



4. కలి 5032 సంవత్సరమగు ప్రజోత్పత్తినామ సంవత్సరము (క్రీ. శ. 1931-32) ఆషాఢ మధికమగును. ప్రభువు పట్టాభిషేకము దూరమై బహునాయకము చిత్రవిచిత్రములగు మీమాంససభలు జరుగును.

5. కలి 5033 అంగీరసనామ సంవత్సరే కార్తీక మాసే నవమ్యాం శుక్లపక్షే యామార్ధం (ది 2-11-1932) వీరభోగవసుందరః.

6 కలి 5034 శ్రీముఖనామ సంవత్సరము (1933-34) ఆనంద (1974-75) నందనం (20-12-1?) మధ్య శ్రీమత్రైవల్యం శ్రీముఖ పింగళి పిలంపిలః, ఆంధ్ర సింధు వేదములోని ధర్మములు నడచును. పిలంపిలః అనగా శ్రావణ మాస శుద్ధ పూర్ణిమనుండి రజస్వరాలైన స్త్రీలకు వివాహములు జరుగును.

7. కలి 5035 భావనామ సంవత్సరము (1934-35)న ఆంధ్ర సింధు వేదమగు సభలు జరుగును. రాజ్యకల్లోలము [illegible]కు కారణ మేర్పడును.

8. కలి 5036 యువనామసంవత్సరము (1935-36)న మహాత్కార్యములు మహాత్ముల సభలు జరుగును. ప్రపంచ [illegible]ధంబగు యుద్ధములు ప్రారంభమగును.

---

3. స్వాతంత్ర్యమునుగూర్చి అన్నిమతములవారును [illegible]రి. ఖద్దరుధరించిరి. ఇట్టివిధముగా ప్రతివిషయమును [illegible]గ్రత్తగా నమన్వయ పఱచుకొనుడు.

9. కలి 5037 ధాతనామ సంవత్సరము (1936-37) అంధాతు అనే మహాదివ్యవాక్యమే కారణ పక్షం పక్షం మయం మయం, మంజిష్ట యను మాఘువ చెట్టు యజ్ఞశాలలో ఈ త్యాగము చేయు దివసము కలుగును.

10. కలి 5038 ఈశ్వరనామ సంవత్సర మాఘశుద్ధ దశమీ గురువారము (ది 10-2-1938) సాంధ్రసింధు వేదమునకు సంబంధించిన వారలకు ఉద్యోగములిచ్చెదరు.

11. కలి 5039 బహుధాన్యనామ సంవత్సరము (1938-39)

శ్లో॥ బహుధాన్య దుష్టపూర్వాణి సిల్పాని వివిధానిచ ।
చతుర్దశబ్ద దుర్భిక్షంచ మహారణ ముద్భవం ॥

బహుధాన్య సంవత్సరము (1938) మొదలు నందన నామ సంవత్సరం (1952-53) వరకు భూభారము అంతరించుట, జననష్టము. ధననష్టము అష్టకష్టములు జరుగును,

12 కలి 5040 ప్రమాధినామ సంవత్సరం (1939-40) మీనరాశికి శని వచ్చుటవలన యుద్ధ ప్రారంభమై ప్రజాక్షయము కలుగును.

13. కలి 5041 విక్రమనామ సంవత్సరం (1940-41) న గురుడు మేషరాశికి వచ్చును. రాజాధిరాజులు రణరంగముచేత ప్రజాక్షయమై పోవును గడిపట్టణంబులు కూలిపోవును. మంది మిద్దెల నమ్మినవారు మారణమై పోవుదురు.



పదివేలముగ్గురు మౌనమానసులు పరోపకారముగు పరబ్రహ్మ వంశమందు ఆ యుపాసన పట్టుదలతో పట్టుదురు. సాంధ్ర సింధు వేదముసభలు శిక్షపొందుదురు.

14. కలి 5042 వృషనామ సంవత్సరము (1941-42) నందు గురుశనులు వృషభచార సలుపుదురు. భూలోకమునందు గ్రామములు పట్టణములు వనాంతరములయందును నెత్తురువాన కురియును. సకలజాతుల దొరలు నష్టమగుదురు.

15. కలి 5043 చిత్రభానునామ సంవత్సరము (1942-43) గురుడు మిధునరాశి వచ్చును. కలహములు కలిగియు సాధారణ వైరివర్గముగా నుండును. ప్రజలు రోగములచే బాధపడుదురు.

16. కలి 5044 స్వభానునామ సంవత్సరము (1943-44) న గురుడు కర్కి-కి వచ్చును. కలహము లంతరించును. ఆనందాశ్రమము లుద్భవించును. కృతయుగ ధర్మమునకు కారణమేర్పడును. శ్రీరామరూప సర్వయ మేర్పడును, త్రేతాయుగ సపర్యలు జరుగును. కాలజ్ఞాననిర్ణయ మేర్పడును,

శ్లో॥ యదా చంద్రశ్చ సూర్యశ్చ తదా తిశ్యతి బృహస్పతి ।
ఏకరాశే సమేష్యంతి తదాభవతి తత్కృతం ॥

చంద్ర సూర్య గురులు పుష్యమీ నక్షత్రమునందు ...నముగా నొకేపర్యాయము చేరునపుడు కలిధర్మములు ...ష్టమై కృతయుగధర్మ మేర్పడును.

17. కలి 5045 తారణనామ సంవత్సరము (1944-45) న గురుడు సింహరాశికి వచ్చును. ప్రభుత్వ స్వరూపంబునకు వ్యతిరేకము జరుగును.

18. కలి 5046 పార్థివనామ సంవత్సరము (1945-46) నందు గురుడు కన్యారాశికివచ్చును. అందటును కల్కి భగవానుని తలంచుకొందురు.

19. కలి 5047 వ్యయనామ సంవత్సరము(19-6-47) న గురుడు తులారాశికి వచ్చును. ధూమకేతువు పుట్టి క్షామ మేర్పడును. ప్రజాపీడ కలుగును.

20. కలి 5048 సర్వజిత్తు నామ సంవత్సరము (1947-48) న గురుడు వృశ్చిక రాశికి వచ్చును. అధిక వృష్టి చేత ఫలవృద్ధికలిగి సుభిక్షమేర్పడును. స్వపరిపాలనము సిద్ధించును. సిద్ధప్ప సిద్ధిపొందును.

21. కలి 5049 సర్వధారినామ సంవత్సరం (1948-49)న గురుడు స్వస్థానముపొందును. వీరభోగవసంతరాయలు దుష్టశిక్షణ మొనరించి సృష్టిపాలన మొనర్చి పుణ్యాత్ములను రక్షించును.

22. కలి 5050 విరోధినామ సంవత్సరము (1949-50) న గురువు మకరరాశికి వచ్చును. వీరభోగ వసంతరాయలు సర్వరాజుల జయించును. సకల పరాక్రమములతో బ్రహ్మాండమంతయును సత్యం వ్యాపింపజేయును. శ్రీశైలం జేరి మల్లిఖార్జునేశ్వరుని దర్శించి చంద్రగుప్త మహారాజ



శాపవిమోచనంచేసి పాతాళగంగ పాసనం బొనరించి కమ్మన్న పనులెల్ల అరక్షణంలో నగుచుండును *

23 కలి 5051 వికృతినామ సంవత్సరమున గురుడు కుంభరాశికి వచ్చును. వీరభోగవసంతరాయలు ఏకచక్ర పరిపాలన మేర్పడుటకు కారణమేర్పడును.

24 కలి 5052 ఖరనామ సంవత్సరమున గురువు మీనరాశికి వచ్చును. కీర్తివంతులైన వీరభోగ వసంతరాయల (లక్షణసమన్వితున)కు పట్టముపట్టును. దేశమంతటను సర్వులు సజ్యోఘృత పాయసాన్నమే భుజించి సర్వసౌఖ్యములతో

---

* క్రీ. శ. 1609 నుండి 1623 వరకు అరవదేశమందలి మధురరాజ్యమును ముత్తు వీరప్ప పాలించెను. ఇతనికి వీరభోగ వసంతరాయలను పేరుకలదు. ఈతడు మధుర దేవస్థానమున గట్టించిన మంటపమును వీరభోగ వసంత రాయ మంటపమందురు. ఈ దినములయందు స్త్రీలోలుడై రంగేళిగా తిరుగువానిని హేళనగా వీరభోగ వసంతరాయ లనుట వాడుకయందు కలదు. శ్రీ స్వాములవారు చెప్పిన వసంతరాయలు ముత్తు వీరప్ప కాదు. ఇచ్చట చెప్పబడినవాడు ఆంలక్షణములుగల నెహ్రూ అయివుండును. పంచశీల ప్రచారము చేసెను. స్వామి తలచిన ముఖ్యపురుషుడితడు కానేరడు.

రామరాజ్య మనంబడును. (అనగా మన స్వరాజ్యము రామరాజ్యముగా భావించుటయై యుండును. శ్రీ వీరబ్రహ్మముగారు వీరభోగ వసంతరాయలుగా నుద్భవించు కాలగణము వేఱుగా చెప్పబడియుండుటచే మధ్యగలవానిని విడచి దానిని చెప్పుట సమంజసముకాదని విడువబడినది.)

25. నందన సంవత్సరం కలి సంపూర్ణముగా అంతరించి సత్యపాలనగలిగి ఏకఛత్రాధిపత్యం వలన కలికి భగవానుండనే వీరభోగ వసంతరాయలు వీరధర్మ పరిపాలనము చేయును. శ్రీ గురుపరబ్రహ్మణేనమః ॥"

— అని ముగించిరి. సభాసదు లానందముతో జయ జయ ధ్వానములు సలిపిరి.

## చోర బాధ

కొన్ని దినముల యనంతరము శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారు శిష్యసమేతముగ కడపనుండి బయలుదేరి పొద్దుటూరుమీదుగ అల్లాడు పల్లెకు విచ్చేసి తుంగభద్రయందు స్నానమాచరించి అటగల శ్రీ వీరభద్రస్వామిని దర్శించిరి. మరుదినంబున యటనుండి పయనమై అరణ్యమార్గమున పోవుచుండిరి. ఆ యడవుయందు పేరుమోసిన తొమ్మండ్రు దొంగలు నివసించుచుండిరి. వారా మార్గమున పోవు బాటసారులను దోచుకొనుచు జీవించుచుండిరి. వారి నివాస విషయ మెఱింగిన వారెవ్వరును ఆ మార్గమున ప్రయా



ణము సాగింప సాహసింపరు. శ్రీ స్వాములవారు శిష్యసమేతముగ ఆ మార్గమున పోవుచుండ నొక బాటసారి యెదురై "అయ్యా! ఈ త్రోవయందు గజదొంగలు తొమ్మండ్రు కాచియుండిరి. ఈ మార్గమునపోవుట ప్రమాదకరము. నేను వారిబారినుండి తప్పించుకొని బ్రతికి బయట పడగలిగితిని." అని హెచ్చరించెను. ఆ బాటసారి పలుకులను వినిన శ్రీ స్వాములవారు "బిడ్డా! నాయందుగల యరిషడ్వర్గాది దొంగల సమూహమును దిగమ్రింగియుంటిని. అట్టి నన్ను పాంచభౌతికమగు నా దొంగలు నన్నేమియు చేయజాలర"ని పలుకుచు సాగిపోయెను.

కొంతదూరము పోవుసరికి వేచియున్న దొంగలు స్వాములవారిపై నొక్కుమ్మడిగ దాడిసలిపిరి. వారిని గాంచిన శిష్యవర్గము ఆత్మరక్షణకై ఎవరియత్నములను వారు గావించుకొనిరి కాని సిద్ధయ్యమాత్రము చలించక గురుని సన్నిధియందే నిలువబడి యుండెను. ఇంతలో దొంగలు స్వామిచెంత జేరి "ఓరీ! కాషాయవస్త్రములు ధరించి దొంగమాటలు జెప్పుచు నీవు సంపాదించిన ధనమునంతయు నిచ్చటపెట్టుము లేనిచో నీ ప్రాణములు దక్కవు." అని పలికి స్వాములవారిని దండించుటకై వారల చేతులయందలి కర్రలను పైకెత్తిరి. అంత స్వాములవారు తమదృష్టిని వారి చేతులపై సారించి యొకక్షణము యోచించి వారల గాంచి "నాయనలారా! నన్ను కొట్టి ధనము దోచుకొనుటకు మీరు

వచ్చిరి కాని- మాయొద్దగల ధనమునుగొనక యట్లే నిలువబడి యుండి కాలముగడుపక నాయొద్దగల సర్వస్వమును గొనిపొండ’’ ని పలికెను. స్వామి మహిమవలన దొంగల యొక్క చేతులు ఎత్తినవి యెత్తినట్లే యుండెను. వారెంత ప్రయత్నించినను వారిచేతులు స్వాధీనము కాలేదు. అంత వారు స్వాములవారి మహాత్మ్యమును గురుతించి చింతించుచు ‘‘స్వామీ! మా తప్పిదమును మన్నింపుడు. మేమీవృత్తిచే చిరకాలమునుండి జీవించుచుంటిమి. మీవంటి మహానుభావులను మే మెన్నడును చూడలేదు. మహాత్మ్యములు కట్టుకథలను విశ్వాసమువలన సాధు సజ్జనులను కూడ పీడించి పాపము కట్టుకొంటిమి. మా చేతులను ఎప్పటియట్లె చేయుడ’’ ని వేడుకొనిరి.

అంత స్వాములవారు ‘‘ బిడ్డలారా! పశ్చాత్తాపమువలన చేసినపాపము కొంత హరించును. మీకోరిక ననుసరించి మీచేతులను మీకు స్వాధీనము చేయుచున్నాను.’’ అని పలికిన తక్షణమె వారిచేతులు వారికి స్వాధీనమయ్యెను. అంత వారు తమ చేతులయందలి కఱ్ఱలను దూరముగ విసరివైచి స్వాములవారి పాదములపైబడి ‘‘స్వామీ! మేమెన్నడునిక నిట్టి దుష్కార్యములను జేయక మంచిమార్గమున జీవించునట్లాశీర్వదింపుడు. మా పాపములు తొలగుటకు మార్గము నుపదేశింపుడ’’ని ప్రార్థించిరి.



విష్ణ్వంశ సంభూతులు శివరహస్యములను. శివాంశ సంభూతులు విష్ణుతత్త్వములను, బ్రహ్మాంశ సంభూతులు శివకేశవ రహస్యములను వెల్లడి చేయుచుందురు. శ్రీ స్వాములవారు విష్ణువుయొక్క అంశములందొకటి యగుటంజేసి స్వనామముయొక్క ఉత్కృష్టత వివరింపక శివునియొక్క అంశలయందొకఁడగు సిద్దయ్యను జూచిరి. అంత సిద్దయ్య దొంగలను లెండనిబలికి ‘‘నాయనలారా! చింతింపకుడు. పూర్వము వాల్మీకిమహర్షి దొంగతనముచేతనే జీవించెడివాడు. తన తప్పిదమును గుర్తించిన తరువాత రామతారకమును పఠించి పవిత్రుడయ్యెను. అట్లె మీరును రామభజన చేసికొనుచు కష్టపడి జీవింపుడు. మీకెట్టి లోపమును రాకుండ రామచంద్ర భగవానుఁడు చూచుచుండు’’ నని పలుక సంతోషముతో వారికడ సెలవుగైకొని రామభజన చేసికొనుచు వెడలిపోయిరి.

తదనంతరము శ్రీ స్వాములవారు సిద్దయ్యకు తత్త్వవిషయములను దెలుపుచు అరణ్యముదాటి పుష్పగిరి (?) యను గ్రామము చేరి నడుమవీధినుండి పోవుచుండిరి. మఠసంప్రదాయము ననుసరించి ముప్పదిరెండు బిరుదులను ముప్పదియిద్దరు శిష్యులుచేత ధరించి స్వామికి ముందు నడచుచుండిరి కొందఱు శిష్యులు వేదాధ్యయనము గావించుచుండిరి వారి యాగమనము చూచువారలకు నయనానంద

కరముగ నుండెను. అంత నా గ్రామపెద్దలు తమలో దాము యోచించుకొని స్వామి చెంతనున్న సిద్దయ్యను స్వాములవారి పేర నామధేయము నడిగిరి. అంత సిద్దయ్య "స్వామీ వీరు శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మము గారు. కందిమల్లయ్య పల్లె మఠాధిపతులు. విశ్వబ్రాహ్మణులునై యుండిరి. నేను సిద్దయ్య యని పిలువబడుచుందును. ఏకులమని నన్ను వివర మడిగితే ఏమని చెప్పుదు లోకులకు పలుగాకులకు" అనుచు నొక తత్త్వము నాలాపించెను.

అంత నా బ్రాహ్మణ సంఘమువారు కోపించి "ఓరీ భ్రష్టుండా దూదేకులవాడివై యుండియు విభూతిని రుద్రాక్షలను ధరించి బ్రాహ్మణవేషమున నొకచేత జపమాలను ద్రిప్పుచు ఒక కంసాలివానిని వెంటనిడుకొని మమ్ము పరిహాసము గావింప జూచుచుంటివి. లకారము నీచద్యోతకము. నీగురువు కులమునందే లకారముకలదు. నీచులని యెఱింగియే పూర్వులు కులముయందు లకారమునుంచిరి. సాలి, కంసాలి, మంగలి, చాకలి, మాల మొదలగు వారెల్లరును నీచజాతులకు చెందినవారే యగుదురు. కంసాలివాఁడు గురువును దూదేకులవాఁడు శిష్యుఁడునగుట చాల బాగుగ నున్నది. నిన్ను శిష్యునిగా చేసికొనుట నీగురువునకే చెల్లును. మీ వేదాంతము మట్టికలిసినట్లై యున్నది. 'సాలీ దేంద్ర సభా మధ్యే సాతాని పండితోత్తమః' అనునట్లు మీరు అల్పజ్ఞులు మూర్ఖులు నమాయకులు నగు చేతిపనివారలచెంత యాధి



పత్యము చెంద నర్హులుగాని మా యగ్రహారమునందును సకల శాస్త్ర పండితులమగు మా ముందును నిలువ అర్హత లేదు. వెనుకకు మరలిపొండ"ని గద్దించిరి.

### శాపవాక్కులు

వారిపలుకులు స్వాములవారికి కటువుగా దోచినవి. వెంటనే స్వాములవారు "ఔను. అల్పజ్ఞులగు ఆంధ్రులకు ఆంధ్రభాషా వ్యాకరణకర్త యా సాతానివాఁడే యగు గాక!" * అని పలికిరి. అంతవారు "మా బ్రాహ్మణ్యము నీవనునట్లు సాతానివాని మాటలు శిరసావహించు దుస్థితిని ఎన్నడును పొందజాలదు. నీ యహంభావమును హరించి యగౌరవపరచిగాని నిన్ను యిటనుండి పోనీయము. నీవు నీ శిష్యులచే వేదాధ్యయనము చేయించుచుంటివి.

### శూద్రుల యనర్హత

బ్రహ్మసూత్రముల ననుసరించి—

'సంస్కార పరామర్శాత్ తదభా వాభిలాపాచ్చ'— అను సూత్రముచేతను 'తంహోపనిన్యే' 'అధీహి భగవః' మొదలగు ఉపనిషద్వాక్యముల చేతను శూద్రునకు బ్రహ్మ

---

* కాలాంతరమున శ్రీ పరవస్తు చిన్నయ్యసూరి బాలవ్యాకరణమును రచించి మనభాషపై ఆధిపత్యమును పొందెను. అతఁడు స్వామివాక్కు ననుసరించి సాతానియగుట విచిత్రమును ఆశ్చర్యకరమును అయియున్నది.

విద్యాధికారము లేదు. 'తదభావాభిలాపాశ్చ' శూద్రుని కుప
నయన సంస్కారము లేదు.

న శూద్రే పాతకం కించిత్ న చ సంస్కార మర్హతి;
శూద్రశ్చ తుర్థోవర్గ ఏకజాతిః; మీకు భక్ష్యాఽభక్ష్య
విభాగా భావకృతమైన పాతకము కాని సంస్కారము కాని
లేదు. మీరందరును నాకేజాతికి చెందిన నికృష్టులు.

'శ్రవణాధ్యయ నార్థ ప్రతిషేధాత్ స్మృతేశ్చ'—
వేద శ్రవణాధ్యయనాదులను శూద్రునకు నిషేధించుటవలన
స్మృతివలనను శూద్రునకు అధికారము లేదు." అని గద్దించిరి. అంత సిద్దయ్య "అయ్యా! కోపము పాపమునకు
మూలము.

అశాంతస్య కుతస్సుఖమ్ (భగ - 2-66)

శాంతము లేనివారికి సౌఖ్యము ఎక్కడిది? మీకోపము
మీకే నష్టము కలిగించును, మీ ప్రశ్నలకు సమాధానము
నేనే చెప్పగలను. ఈ చిన్నవిషయమునకు మా గురువులతో
పనియేమి?" అని పలికెను. మండుకొండయందు స్వాముల
వారును వారి శిష్యులును అట్లె నిలబడి చూచుచుండిరి.
సిద్దయ్య పుష్పలగుడన్యాయము * ననుసరించి వారికి బుద్ధి

* పుష్పలగుడ న్యాయము :— అఱచి అల్లరి చేయుచున్న కుక్కలలో నొక కుక్కపై విసరినకఱ్ఱ, దాని చుట్టు ప్రక్కలగల కుక్కలనుగూడ శాంతింపజేయును. బాధ కల్గించు దుష్టులలో నొక్కనికి ప్రతీకారి నొసంగిన తక్కిన వారును శాంతించెదరు.



చెప్ప నిర్ణయించుకొనెను. అంత సిద్దయ్య వారినిజూచి—
"స్వామీ!

(ఆ. వె.) కులము చేతబట్టి గుంపించ నేటికి
పాదులున్నచోట ప్రబలు విత్తు।
లేటి కులములింక నెక్కడి ద్విజుడయా!
విశ్వదాభిరామ వినుర వేమ ॥

కు ల వి చ క్ష ణ

మీ విప్రకులమే జ్ఞానమునకు కారణమని చెప్పుట వర్జనీయము. ఏలయన - పాదుకట్టి విత్తునాటి నీళ్లు పోసిన యెడల చెట్టు బాగుగా మొలుచును. అనఁగా విత్తనమునకు పాది యెట్లు ప్రశస్తమో అట్లే జ్ఞానమునకు చిత్తశుద్ధిగల శరీరమే శ్రేష్ఠము.

లకారము నీచద్యోతకమని మీరు మమ్ము నిందించుచుండిరి.

(ఆ వె) మాలవానినేల మరిమరి నిందింప।
నొడల రక్తమాంస మొకటిగాదె
దానిలోన మెలఁగు వానికులం బేది?
విశ్వదాభిరామ వినుర వేమ ॥

మీరు లకారయుత కులంబులను నిందించుటయందు
[illegible]ము లేదు. వానియొక్క శరీరమునందలి రక్తమాంసము
[illegible]లను మీ శరీరాంతర్గత రక్తమాంసములును సమమే కాని

వేఱుకాదు. అందఱియందును వెలుగు పరమాత్మ డొక్కడే కదా !

శ్లో॥ జన్మనా జాయతే శూద్రః । కర్మణా జాయతే ద్విజః ।
వేదపారేణ విప్రస్యాత్ । బ్రహ్మజ్ఞానంతు బ్రాహ్మణః ॥

పుట్టుకయందు ప్రతివారలును శూద్రులే యగుదురు. ఆత్మసంస్కారాది సత్క్రియలచే ద్విజత్వము కలుగును. వేదాధ్యయనంబుచేత విప్రుఁడగును. బ్రహ్మజ్ఞానము కలిగినవాడు మాత్రమే బ్రాహ్మణుఁడగును. దానంజేసి బ్రహ్మజ్ఞానరహితులు మీరెల్లరును బ్రాహ్మణులు కానేరరు.

(ఆ.వె) జాతినీతి వేరె జన్మంబులొక్కటి
అరయ తిండ్లువేరె యాకలొకటి
పసువన్నెలవేరె పాలెల్లయొక్కటి
విశ్వదాభిరామ వినురవేమ ॥

బ్రాహ్మణాది జాతులును, గృహస్థాశ్రమాది ధర్మములును వారి వారి మతాచారమును వేర్వేఱుగా నుండినన్ను జన్మమాత్రము అందఱికిని యొకటిగనేయున్నది. ఆహారవస్తువులు వేర్వేరుగా నుండినను ఆకలిమాత్రము అందరికిని యొక్కటిగానె యుండును. పశువులు నల్లగను తెల్లగను కపిలవర్ణముగను వివిధవర్ణములు కలిగియుండినను పాలుమాత్రము ఒకటిగనే యుండును. అందువలన జాతులన్నియు నొక్కటే. సంఘ వ్యవహారములకు భంగము వాటిల్లకుండు



టకై గుణకర్మస్వభావముల వన [illegible] దేశము
గించబడి యున్నది. దాన [illegible] గాని
భగవద్గీతయందు— [illegible] సారిగ

శ్లో॥ "చాతువర్ణం మయాసృష్టం .

— అని చెప్పబడియున్నది.

ఆ.వె. ॥ కన్యవరుఁడుజేరి కలియంగనొకఁ
నుచ్చయందు సిందముద్భవించె
హెచ్చుకులజుఁడెవడు హీనుండెవడురా
విశ్వదాభిరామ వినురవేమ ॥

కం॥ అజ్ఞానమె శూద్రత్వము
సుజ్ఞానమె బ్రహ్మమనెడి శ్రుతులనువినరా
అజ్ఞానముడిగి వాల్మీకి
సుజ్ఞానపు బ్రహ్మమందె చూడరవేమా ।

— అను వేమన పలుకులను బోధపఱచుకొనుఁడు.

వేయేల ? మహాభారతమునందలి శాంతిపర్వమున—

ఆ.వె. పాపవర్తనుండు బ్రాహ్మణుడయ్యును ।
నిజము శూద్రుకంటె నీచతముడు ।
సూనృతవ్రతుండు శూద్రుడయ్యునుగూడ ।
నతఁడు ద్విజుడటంచు నందురవని ॥

అని చెప్పబడియున్నది. మీయందు శాంతిశమదమాది సంపత్తి గన్పట్టుటలేదు. ఆ సద్గుణసంపద కలవాడే

వేఱుకాదు. అందఱియందును వెలుగు పరమాత్మ యొక్కఁడే కదా!

శ్లో॥ జన్మనా జాయతే శూద్రః । కర్మణా జాయతే ద్విజః ।
వేదపాఠేన విప్రస్యాత్ । బ్రహ్మజ్ఞానంతు బ్రాహ్మణః ॥

పుట్టుకయందు ప్రతివారలును శూద్రులే యగుదురు. ఆత్మసంస్కారాది సత్క్రియలచే ద్విజత్వము కలుగును. వేదాధ్యయనంబుచేత విప్రుఁడగును. బ్రహ్మజ్ఞానము కలిగినవాడు మాత్రమే బ్రాహ్మణుఁడగును. దానంజేసి బ్రహ్మజ్ఞానరహితులగు మీరెల్లరును బ్రాహ్మణులు కానేరరు.

(ఆ.వె) జాతినీతివేరె జన్మంబులొక్కటి
తిరయ తిండ్లువేరె యాకలొకటి
పసువన్నెలవేరె పాలెల్లయొక్కటి
విశ్వదాభిరామ వినుర వేమ ॥

బ్రాహ్మణాది జాతులును, గృహస్థాశ్రమాది ధర్మములును వారి వారి మతాచారమును వేఱ్వేఱుగా నుండినను జన్మమాత్రము అందఱికిని యొకటిగనేయున్నది. ఆహారవస్తువులు వేర్వేరుగా నుండినను ఆకలిమాత్రము అందరికిని యొక్కటిగానె యుండును. పశువులు నల్లగను తెల్లగను కపిలవర్ణముగను వివిధవర్ణములు కలిగియుండినను పాలుమాత్రము ఒకటిగనే యుండును. అందువలన జాతులన్నియు నొక్కటే. సంఘ వ్యవహారములకు భంగము వాటిల్లకుండుటకై గుణకర్మస్వభావముల ననుసరించి వర్ణవ్యవస్థ రూపొంగించబడి యున్నది. దానంజేసియే శ్రీకృష్ణపరమాత్మ భగవద్గీతయందు—



శ్లో॥ "చాతుర్వర్ణం మయాసృష్టం గుణకర్మ విభాగశః"

— అని చెప్పబడియున్నది.

ఆ.వె. ॥ కన్యవరుఁడుజేరి కలియంగనొకవాడు
నుచ్చయందు పిండముద్భవించ
హెచ్చుకులజుఁడెవడు హీనుండెవడురా
విశ్వదాభిరామ వినుర వేమ ॥

కం॥ అజ్ఞానమె శూద్రత్వము
సుజ్ఞానమె బ్రహ్మమనెడి శ్రుతులనువినరా
అజ్ఞానముడిగి వాల్మీకి
సుజ్ఞానపు బ్రహ్మమందె చూడర వేమా ।

— అను వేమన పలుకులను బోధపఱచుకొనుఁడు.

వియేల ? మహాభారతమునందలి శాంతిపర్వమున—

ఆ.వె. పాపవర్తనుండు బ్రాహ్మణుడయ్యును ।
నిజము శూద్రుకంటె నీచతముడు ।
సూనృతవ్రతుండు శూద్రుడయ్యనుగూడ ।
నతఁడ ద్విజుడటంచు నందురవని ॥

అని చెప్పబడియున్నది. మీయందు శాంతిశమదమాది సంపత్తి గన్పట్టుటలేదు. ఆ సద్గుణసంపద కలవాడే

బ్రాహ్మణుండగునుగాని అసూయా ద్వేషములు, అహంభావము, గర్వ మిత్యాది యసురసంపద నిందార్హముగదా! మీవలెనే శంకరాచార్యులవారును ఆదియందు జాతిభేదములను పాటింప నట్టివిలేవని వారికి పరశివుడు చండాలరూపమున ఉపదేశము నొసంగియుండెను. మనీషా పంచకము నందలి-

శ్లో॥ సత్యాచారస్య గమనేకదా చిన్ముక్తిదాయకం।
కాశీక్షేత్రం ప్రతిసహ గౌర్యమారేతు శంకరం॥

--- అను శ్లోకమును స్మరణకు దెచ్చుకొనుడు" — అని పలికెను.

సిద్దయ్య పలుకులు ములుకులవలెదోప నా దొరకుమారుడు హేళనజేయుచు "ఓరీ! సిద్దా! నీవిజ్ఞానము బాగు బాగు. వేమన పద్యములను బాగుగా ధారణచేసితివి. వేమనయును శూద్రుడేయగుట మేమెఱుంగమా? వాడును కంసాలివాని శిష్యుడేకదా! వానిమాటలు ప్రమాణము లెటులగును! కట్టుకథలను అపండితుల పలుకులను మేము విశ్వసింపము' అని పలికెను.

ఆతనిపలుకులకు స్వామి చింతించి వానితో 'నాయనా! నీవు పుట్టుకచే బ్రాహ్మణుడవై యుండియు బ్రాహ్మణుల యందలి భేదములనుగాని పూర్వోత్తరములనుగాని యెఱుంగవు. వానిని వివరింతును వినుము.



## బ్రాహ్మణుల పూర్వోత్తరములు.

ఆదియందు బ్రాహ్మణ క్షత్రియులు నొకేవర్ణముగ నెంచబడుచుండెడివారు. వారియందు కేవలము దపోవృత్తి నియమముగల్గి ఋషులై యాశ్రమవాసులైనవారు బ్రాహ్మణులుగను, ఆయుధధారులై శరీరబలము నుపయోగించుటయె వృత్తిగాగల్గి యుద్ధసంయుద్ధులై రాజకార్యముల యందు నిమగ్నులై యైహికవాంఛల గల్గినవారు క్షత్రియులనియు నానాటి కేర్పడిరి. ఇట్లయ్యును సంబంధ బాంధవ్యములు కలిగియుండిరి. బ్రాహ్మణుండగు జమదగ్ని తల్లియగు సత్యవతీదేవి క్షత్రియుండగు గాధిరాజు కుమార్తెయై యుండెను. బ్రాహ్మణుండగు గౌతముని భార్య యహల్య క్షత్రియ కన్యయైయుండెను. ఇటుల నెన్నియో నిదర్శనములు కలవు. కాలక్రమమున కులభేదపు టేర్పాటు బలమయ్యెను.

పిదప బ్రాహ్మణులు వింధ్యపర్వతమున కుత్తర దేశవాసులందఱును గౌడబ్రాహ్మణులనియును, దక్షిణదేశవాసులందఱును ద్రావిడబ్రాహ్మణులనియు బిలువబడిరి. ఉత్తర దేశ దేశ నివాసులు మత్స్యమాంస భక్షకులుగను దక్షిణదేశ ద్రావిడశాఖవారు జైన బౌద్ధమత ప్రాబల్యముచే శాకాహారులైరి. కాలానుగతమున నీ రెండు [illegible] బ్రాహ్మణులును నానాప్రకారులై దేశీయాంతశాఖలై పలువిధశాఖలుగ నేర్పడిరి.

వింధ్యోత్తరవాసులగు గౌడులు 1 గౌడబ్రాహ్మణులనియు 2 కన్యాకుబ్జులనియు 3 సారస్వతులనియు 4 ఉత్కళబ్రాహ్మణులనియు 5 మైథులనియు నైదుశాఖలుగ చీలిరి. వింధ్యపర్వతపంక్తికి దక్షిణదేశమునగల బ్రాహ్మణులు 1 ద్రావిడ బ్రాహ్మణులనియు 2 ఆంధ్ర బ్రాహ్మణులనియు 3 మహారాష్ట్ర బ్రాహ్మణులనియు 4 కర్ణాటకులనియు 5 ఘూర్జరశాఖ బ్రాహ్మణులయు నైదుశాఖలుగ జీలిరి. కాలక్రమంబున యంతశ్శాఖలు పలుతెఱంగు లేర్పడినవి. నేటికిని గౌడశాఖలైదును కాలానుగతముగ నేదేశములకుం జేరి యెచ్చట వసించుచున్నను మత్స్యమాంసముల భుజించువారుగనే యుండిరి. ద్రావిడశాఖలైదును కాలానుగతముగ నేయే దేశములకుం జేరి యెచ్చట వసించుచున్నను శాఖాహారులుగనే యుండిరి.

ద్రవిడదేశ వాసులు ద్రవిడులనంబరగినను, మహారాష్ట్రులు ఆంధ్రులు, ద్రావిడులు, కర్ణాటులు, ఘూర్జరులను పంచద్రావిడు లనుచుండిరి. ఇటుల రెండు తెఱంగుల వాడుక గల్గినను ద్రావిడులు అను వాడుకపద మాంధ్రదేశమునందు కాపురముకుదిరిన ద్రవిడదేశపు బ్రాహ్మణులకు మీకు ప్రసిద్ధమైయున్నది. మీరు తమిళదేశీయులైనను ఆంధ్రదేశమున చిరకాలముక్రిందటనే నివాస మేర్పరచుకొని ఆంధ్రులైపోయిరి. మీ మాతృభాషయగు తమిళమును మరచిపోయిరి. ఆంధ్రపదములను కలుపుకొన తమిళజన్యమగు తెలుగును



మాతృభాష జేసికొనిరి. మీరు తొలుదొల్త దక్షిణదేశము నందలి వెలంగమానవంబను గ్రామమునుండి బయలువెడలి యాంధ్రదేశమున కరుదెంచిరి. మీ రందరు నొకసారిగ వచ్చియుండ లేదు.

అలనాఁడు తంజావూరు రాజ్యము నేలుచుండిన రాజరాజచోళుఁడను భూపతి, ఆంధ్రదేశ మేలుచుండిన చాళుక్యరాజుల జయించి యిట తన ప్రతినిధులను పరిపాలన మొనర్ప నియమించి, తిరుగ తన స్వదేశమునకు మరలెను. తరువాత కొంతకాలము ఆంధ్రదేశము తమిళుల యధికారముక్రిందనే యుండెను. ఆకాలముననే మీరు ఆంధ్రదేశము చేరుకొని యధికార మదముతో స్థానికులగు నాంధ్రబ్రాహ్మణులను శూద్రులలో గలుపగలిగిరి - అని పలికెను.

అంత వైదిక బ్రాహ్మణుడు ఆశ్చర్యనిమగ్నుడై "అయ్యా! తమరు సెలవిచ్చు విషయంబు లెన్నడును మేము వినియుండ లేదు. మాపూర్వు లాదియందెట్లు ఆంధ్రదేశము జేరిరో వివరింపవలయున"ని మిన్నకుండెను.

"మీపూర్వు లాదియందు గోదావరీ మండలమునందలి ర్యాలి యను గ్రామమున నివాస మేర్పరచుకొనిరి. ఆ గ్రామమున నేటికిని యరవవీధి యను పేరుగల వీధి కలదు. అందు అప్పలవారను ఇంటిపేర బరుగు ద్రావిడులు వసించుచుండిరి. ఆ యూరగల జగన్మోహినీ విగ్రహమును మీవారు

తమిళ దేశమునుండియే గొనివచ్చిరి. ఈ గ్రామమునకు కొంతదూరమును పేరూరను గ్రామమును నిర్మించుకొని యుండిరి. పెద్దయూరను అర్థమువచ్చుటకై దానికి పేరూరని పేరిడిరి. కోయంబత్తూరు పురముకడ నేటికి నీ పేరూరను పేరుగల పెద్ద గ్రామమొకటి కలదు. ఆగ్రామ నామధేయ మునే యిటుల వాడుకొనియుండిరి. ఆ గ్రామమునుండియె ద్రావిడులలో నొక శాఖవారికి పేరూరు ద్రావిడులనియు పెద్ద ద్రావిడులనియు ప్రసిద్ధికలిగినది. ఆ యాదికాలములందు, పద్మసోమయాజుల సోమనాధ మహావ్రత సోమయాజి యను వారలు ప్రముఖులు. వారా గ్రామమునందలి ద్రావిడులంద రకు నగ్రహారముగ నిచ్చిరి. నేటికిని అందు సోమనాధపుర మనియు, ఆయన ధర్మపత్ని పేర లక్ష్మీ దేవి యగ్రహార మనియు భాగములు కలవు. ఆ ప్రాంతము తోటల ప్రదేశ మగుటచే కోనసీమయని వ్యవహరింప బడుచున్నది. అచట గల మీ ద్రావిడులకు కోనసీమ ద్రావిడులనియు వాడుక యేర్పడినది.

తరువాత కొంతకాలమునకు మీవారు కొందరు విశాఖ మండలమునందలి దిమిలి గ్రామమునకుంజేరి యది యుగూడ నొక ప్రధానస్థానముగ నేర్పరచుకొని దిమిలి ద్రావిడులనంబరుగు చుండిరి. మీలోని పేరూరు ద్రావిడు లకును, దిమిలి ద్రావిడులకును భోజన ప్రతిభోజనములున్నను వివాహ సంబంధములు జరుగక నిలచిపోయినవి. కొలది



కాలము గడచిన తరువాత వడమశాఖ ద్రావిడులును బృహచ్చరణ ద్రావిడులును సంబంధ బాంధవ్యములొనర్చు కొనగలరు.

ఇటుల గూడిన పదమూడు గోత్రములవారే కాక ఆరామ ద్రావిడులనువారును ఆంధ్ర దేశమునకుంజేరిరి. ఇటులనే నెల్లూరు మండలమునగల పూదూరను గ్రామము కొందరు ద్రావిడులకు ప్రధానస్థాన మగుటవలన పూదూరు ద్రావిడులనం బరుగుచున్నారు. వీరు ఆంధ్ర దేశమునందుండి 'అయ్య' లనిపించు కొనుచుండినను తమిళ దేశము నందుండి వారు 'అయ్యర్' అనిపించుకొనుచు నందరేకముగ నుందురు. మీ ద్రావిడులరవసీమనుండి యాంధ్ర దేశమునకు వలస వచ్చుటంగూర్చిన చరిత్రమునంతయు 'దండకవిలె' యను పేరిట సంస్కృతమున వ్రాసియుండిరి. దానిని చదువగోరి నచో గోదావరీ మండలమునందలి పేరూరుపోయి చూడుము నేర్వేరు కాలములందు చీలిన ద్రవిడశాఖలు పదునాలుగు నేటికిని కలవు. మీలోని స్మార్తులకు అయ్యర్ అనియు రామానుజీయ వైష్ణవ మతస్థులకు అయ్యంగార్, ఆచార్యర్ అనియు బిరుదనామములు పేరునకు బిదప జేర్చి వాడుకొను చుండిరి." అని పలుకగా నా బ్రాహ్మణుడు 'మీలోని శాఖలు తెలుపుడు చూతము'ని పలికెను.

అంత చిరునగవుతో "మీ సంగతులు నే నెరుంగనని భావించుచుంటివి, సర్వమును మాకే తెలియును కాని యిత

రులకేమియు తెలియదని యూహించుకొనుట యజ్ఞానుల లక్షణము. నీవును అజ్ఞానాంధకారమున మునుఁగుచున్నందులకు చింతించుచున్నాను. నీకు జ్ఞానోదయ మగుగాక యని సత్సంకల్పము జేయుచుంటిని. నీ వడిగిన వివరములను వివరింతును వినుము. మీయందుగల శాఖలయందు ఆరామ ద్రావిడు లొకరని దెల్పియుంటిని. ఈ శాఖవా రాంధ్రదేశమునకు చేరి ఆరామ ద్రావిడులను పేరునసే బరగుచున్నను 'అయ్యర్' అను బిరుదనామము వాడుటలేదు. స్మార్తశాఖను గురుక్కల్ శాఖను జెందిన నంబులారామద్రావిడ శాఖను చెందినవారలె యని గ్రహింపుము. వీరివలెనే కోనసీమ ద్రావిడులును 'అయ్యర్' బిరుదము వాడుకొనుటలేదు. అరవదేశమునగల పూదూరి ద్రావిడులు 'అయ్యర్' బిరుదనామము వాడుక చేయుచుండ ఆంధ్రదేశము చేరిన పూదూరి ద్రావిడులు 'అయ్య' బిరుదనామము వహించియున్నారు. మీ స్మార్తశాఖయందు అష్టసహస్రము; చోళి; తన్నాయిరము; తిల్లమువ్వాయిరము; వడములు; తుమ్మగుంట ద్రావిడులు; బృహచ్చరణులును గాక తన్త్రోపాసకులైన శాక్తేయులును గలరు. మీజాతియందు శుద్ధ అరవలమనియు, మధ్వమతస్థులమనియు జెప్పుకొను వీరవైష్ణవులును గలరు. వీరు ఇతర అరవవారి పడచులం గైకొందురు కాని యితరులకు తమపడుచుల నీయరు. పంక్తిభోజన మొనర్తురు. విష్ణుచిహ్నముల ధరించి శివభక్తులుగను విష్ణుభక్తులుగ నున్న స్మార్త శాఖీయులగు భాగవతులగూర్చి నీకు వివరింపబనిలేదు.



ఇక శ్రీవైష్ణవులగూర్చి వివరింతును వినుము. రామానుజీయ వైష్ణవులును విశిష్టాద్వైత సిద్ధాంతము వారు నగు వీరియందు వడగలై, తేంగలై యను రెండు భేదములు గలవు. వడగలలుత్తర సంప్రదాయజ్ఞులు. వీరు ముఖమున నామము క్రింద ముక్కుపైకి దిగునట్లు పాదమిడరు. తేగలులు దక్షిణ సంప్రదాయము కలవారగుటంజేసి నామము క్రింద ముక్కుపైకి దిగునట్లు పాదమిడుదురు. వీరుగాక మీ జాతియందు వీరశైవులమనియు శివార్చన వృత్తిగలవారమనియు చెప్పుకొను గురుక్కల్ వా రాదిశైవులనిపించుకొనుచుండిరి. వీరు కంచి తెగయనియు. తిరుకాలంగాడు తెగమనియు వాలాజాపేట తెగయనియు మూఁడు తెగలుగా విడిపోయిరి. వీరు నాయక, దీక్షిత, భట్టర్ అను బిరుదనామముల ధరించుచు ఆగమ ప్రధానముగ జెప్పెడు వేదమును వదలనివారై యుండిరి. వీరికి బోధాయనసూత్రము ప్రధానగ్రంథము. వీరు శివాలయముల కర్చకులుగ నుండిరి.

## బ్రాహ్మణులయందలి విభేదములు.

పంచద్రావిడ శాఖలలో నొక తెగవారగు మీరు ఆంధ్రదేశవాసులై తదనంతరము ఆంధ్రబ్రాహ్మణులని వ్యవహారింప బడుచుండిరి. మీయందనేక తెగలు గలవు. మహారాష్ట్ర బ్రాహ్మణులు కొందఱాంధ్రదేశమున కాపురమునకు కుదిగిరి. కొందఱు నియోగులయందు లీనమైరి.

కొందరు కరణకమ్మ వ్యాపారులయందు కలిసిపోయిరి. మహారాష్ట్ర దేశపు బ్రాహ్మణులును, కన్నడ దేశపు బ్రాహ్మణులును ద్వైతమతస్థులు. వారాంధ్రభూమియందు గాపురమునకు కుదిరి మధ్వులనుపేర వ్యవహరింపబడుచుండిరి. వీరు ఉడిపిమఠమునకు జెందినవారయ్యు నాంధ్రులయిరి. తమిళ దేశమునుండి ఏతెంచిన స్మార్తులు పేరూరి ద్రావిడులనియు, పుదూరి ద్రావిడులనియు. వ్యవహరింపబడుచు నాంధ్రశబ్ద వాచ్యులైరి. ఆంధ్రసీమల నివాస మేర్పరచుకొనిన ఆరామ ద్రావిడులాపేరనే ఇటు నాంధ్రులైరి. గురుక్కల్ శాఖవా రరవసీమలనుండి ఆంధ్రదేశమున కేతెంచి ఆదిశైవులైయుండిరి. అరవదేశపు రామానుజీయ వైష్ణవులు ఆంధ్రదేశ వాసులై ద్రావిడవైష్ణవు లనంబరుగుచు, వారియందుగల వడగలై తేన్గలై భేదములు పాటింపబడుచునే యుండగలదు. ఉత్కలదేశము నుండి విచ్చేసిన శిష్టుకరణములు నేడాంధ్రులై గౌడబ్రాహ్మణ శిష్టుకరణము లనంబరగుచుండిరి. అటులనె సారస్వతు లాంధ్రదేశమున యాంధ్ర సారస్వత బ్రాహ్మణులుగ యుండిరి. ఆ క్రమమందుగల అంతశ్శాఖల యందు కొన్ని ముఖ్యములగు వానిని వివరింతును వినుడు.

## వెలనాటి శాఖవారు.

వెలనాటి శాఖవారికి వైదికులను వ్యవహారముగలదు. వీరియందు వెలనాటి వైదిక బ్రాహ్మణులనియు, పేరుంబేటి



వెలనాటివారనియు. వెలనాటి పూజారులనియు మూడు అంతశ్శాఖా భేదములు గలవు. గుంటూరు ప్రాంతమున 'వెల్ల' యను ప్రసిద్ధిచెందిన గ్రామమువలన యాదికాలమున వెల్లనాటిసీమ, వెల్లనాడను పేరులుగలవు. కాలక్రమంబున లకారముయొక్క ద్విత్వముజారి వెలనాడను వాడుక కలిగినది. ఈ సీమయందు ఆదిలో స్థిరపడుటంజేసి వెలనాటిశాఖ యను పేరు కలిగెను.

## నియోగులు.

వీరు ఆదియందు వెలనాటిశాఖకు జెందినవారయ్యును మధ్యకాలమునందు విడిపోయి నియోగులైరి. లౌక్యవృత్తి యందు నియోగింపబడినవారని, ముఖ్యరహస్యమును మరుగుపరచుకొనిరి. ఆ రహస్యము మాకు చెప్పదలచుకొన లేదు. వీరియందార్వేల కుటుంబములు లౌక్యవృత్తియందు ప్రవేశించుటచే ఆరువేల నియోగులైరని సమర్థించబడును వారియందు ఇంటిపేరులు రాజులనియు, ప్రగ్గడలనియు గలవి కొన్ని గన్పట్టగలవు. వీరియందు కొందఱు శైవులై లింగధారణ దీక్ష నందినవారుకలరు. నంబులలో కొందఱు శైవులై లింగధారణదీక్ష పొంది లింగధారి నియోగులలో చేరినవారును; యాజ్ఞవల్క్యులనుండి శైవలింగధారణ దీక్ష నందిన వారును నియోగులయందు కలిసిరి. అంతియెగాక కేవల కృష్ణయజుర్వేదులగు నియోగులయందచ్చటచ్చట శుక్ల

యజుర్వేదుల నియోగులను కలిసియే యుండగలరు. రామా
నుజీయ వైష్ణవదీక్ష యగు సమాశ్రయణ దీక్షనందిన నియో
గులును కలరు. ద్వైతమతస్థులగు మధ్వనియోగులును
గలరు ఆరాధ్యులందఱును నియోగులుగనే గణించబడు
చుందురు. ప్రత్యేకముగ నియోగులను ఎంచిచూచిన
ఆర్వేల నియోగులు, ఆర్వేల కమ్మలు, బడగలనాటి నియో
గులు, పెసరవాయి నియోగులు, చక్రధారి నియోగులు,
నందవరీకులు, పాగ్నాడు నియోగులనబడు పాకనాటి నియో
గులు, అను ఏడు అంతశ్శాఖలు కలవు. ఆరాధ్యులయందు
ఆరాధ్యత్రయమనియు, పండిత త్రయమనియు రాజత్రయమ
నియు, మూడు తెగలు గలవు. రేవనారాధ్యులు, ఉద్భటా
రాధ్యులు, పండితారాధ్యుల సంతతివారిని ఆరాధ్యత్రయ
మందురు. శ్రీపతి పండితులు, మల్లిఖార్జున పండితులు, మం
చన పండితుల సంతతివారు, పండిత త్రయము వారని యం
దురు. గొట్టూరు బాచిరాజు; సకలేశ్వర మాదిరాజు;
మండంగి బసవరాజు; అను వారి వంశమువారలను రాజ
త్రయమని యనంబడు ఆరాధ్యులు. ఇయ్యవి యారాధ్య
శాఖలని యెఱుంగునది.

## కరణకమ్మలు.

వీరు స్మార్తశాఖవారగు నద్వైత మతస్థులయ్యు
ద్వైతులగు మధ్వులతో సంబంధ బాంధవ్యములు గలిగి
యుందురు. వీరిని కరణకమ్మ వ్యాపారులనియు నందురు.



వీరియందు ఓగేటి కరణకమ్మలనియు, కొలిజేటి కరణకమ్మ
లనియు, బగల్నాటి కరణకమ్మలనియు మూడు అంతశ్శా
ఖలు గలవు. వీరు మహారాష్ట్ర దేశమునుండి వచ్చి ఆంధ్ర
దేశమున స్థిరపడి యాంధ్రపద వాచ్యులైరి. వీరందరు మహా
రాష్ట్ర శాఖలలోని దేశస్థులనబడుదురు. నాసికపట్టణము
దరినున్న కొంబరిగాన్ గ్రామమునుండి కొంబగాం
వారనియు; గుల్బర్గాపురము నుండి కలబరిగి వారనియు;
విజాపురమునుండి విజాపురపు వారనియు నింటిపేర్లుగల
కుటుంబములు గలవు. ఇందు విజాపురము వారు మధ్వమతము
నవలంబించిరి నాభి, బీరకాయల, సన్నిపీసు. మొసలికంటి
పీల్ఖానా మొదలగు యింటిపేరులు ఉద్యోగధర్మము ననుస
రించి యేర్పడినవి. వసంతరావు మొదలగు నింటిపేరులు
మూలపురుషునివలన నేర్పడినవి. వీరందరు ఋగ్వేదులు.
వీరియందు కరణకమ్మ వైదికశాఖయొకటి గలదు. వారికి
కరణకమ్మ దేవతలనియు, దేవతాశాఖవారనియు గూడ
వాడుక యేర్పడును. వారు తక్కినవారికి గురుకుటుంబములు
గను, పురోహితులుగ నుందురు. సాలగ్రామము వారనియు,
పొట్టికొండవారనియు గృహనామములు పొందిన దేవతా
శాఖవారును గలరు. వీరికి మహారాష్ట్రమున కులబ్రాహ్మణు
లని పేరుకలదు. పౌరోహిత్యము చేయు అగ్రశాఖకు చెందిన
వారైనను ఆంధ్రులుగ నేడు వ్యవహరింపబడుచుండిరి.

## తెలగాణ్యులు.

వీరు వాజసనేయ ప్రథమశాఖవారు. తెలగాణ్యు
లనంగా తెలంగాణా దేశస్థులని భావము చోళులకాలమున

వీరు తమిళదేశమునుండి వచ్చి తెలంగాణమునందు స్థిరపడి తెలగాణ్యులైరి. వీరును తెలగాలని చెప్పబడు కులమువారును దేశపరముగ పేరొందినవారేయని యెఱుఁగుడు. వీరియందు స్మార్తులు, వైష్ణవులు గలరు. వైష్ణవులను గోలకొండ వ్యాపారులనుట కలదు. వైష్ణవ గోలకొండ వ్యాపారులందు కౌండిన్య, భరద్వాజ, భార్గవ శ్రీవత్స, హరిత ఆత్రేయ అను గోత్రములు గలవు. వీరు మతకర్మములందు తమపేరుల తుద నాచార్యశబ్దమును విధిగా వాడుదురు. తెలగాణ్యులయందు నేడుగల నియోగి వైదిక యంతర్భేదములు అంతరించిపోవును.

మురికినాటి బ్రాహ్మణులు.

వీరు ద్రవిడదేశము నందలి మురుక్కనాడు నుండి వచ్చిరి. వీరు వాజసనేయ ప్రథమశాఖకు చెందినవారై యుండిరి. వీరియందు చెన్నూరి మురికినాటివారనెడు అంతశ్శాఖ యొకటి గలదు.

బ్రహ్మపుర వైష్ణవులు.

రామానుజీయ వైష్ణవ విశిష్టాద్వైత సిద్ధాంత మతస్థులగు బ్రహ్మపుర వైష్ణవులు గోలకొండ వ్యాపారులని వ్యవహరింపబడుచుండిరి. వీరిని తెలంగాణ్యపు నియోగులనియు, ఉత్కళదేశము నందలి బ్రహ్మపుర (బరంపురము) వైష్ణవులనియు చెప్పబడుచుందురు. వీరియందైకమత్య మధి[illegible]మయ్యును భేదములు కలవు. వీరియందు గాదివారియందొక



శాఖయు; కొండుబత్తివారు, గుండాలవారు, గుండుమళ్ళవారలలో నొకశాఖయు; న్యాయపతివారు, పరాంకుశము వారు, బచ్చువారు, మంగువారలందొక శాఖయు; రాపోలువారు పూర్వవైష్ణవులనంబడుదురు. వీరు శ్రీ వేంకటేశా[illegible]ది భట్టరువారి సంతతివారనియు, తిరుమల నివాసులగు వైష్ణవ సంప్రదాయస్థులనియు నెఱుంగుడు. వీరికి భట్టరులని వాడుక కలదు. వీరిలో కొందరు గోలకొండసీమకేగి యచ్చట నివాస మేర్పరచుకొని గోలకొండ భట్టరులైరి. కొందరు దక్షిణదేశపు సీమలకరిగి తిరిగివచ్చినవారు ద్రావిడ వైష్ణవులనబరుగుదురు. వ్యాపారవృత్తిచే క్రమక్రమముగ నుత్తర సర్కారులకును నెల్లూరుసీమకును జేరిరి. (బరంపురపు) బ్రహ్మపురపు సీమయందు వీరధికముగ గలరు. కొన్ని తెలగాణ్య కుటుంబములు వైష్ణవమత స్వీకరణము గావించి సంస్కారములను పొంది వీరియందు విలీనమైరి. గాది, గుండుమళ్ళ, మంగు, పన్యాల, ఔసరాల, గంధంరాజు, దాశిరాజు, మద్దుశేటి, శంబరాజు, దేవరాజు, ద్రోణంరాజు వారల కుటుంబములయందు కొందరు వైష్ణవమత స్వీకరణానంతరము గోలకొండ వ్యాపారులయందు లీనమైయుండిరి.

వైఖానసులు.

రామానుజీయ వైష్ణవ విశిష్టాద్వైత మతస్థులుగానున్న వైఖానసులకు 'విఖనససూత్రము' ప్రధానగ్రంథము.

వీరు నామమును ముక్కుపైకి దిగునటుల పాదమునిడకవడ గల సంప్రదాయమున ధరించెదరు.

## నంబులు

స్మార్తబ్రాహ్మణ శాఖయగు నంబులు ఆరామద్రావిడులమని చెప్పుకొనుచుందురు. కాని ఆరామద్రావిడులమని చెప్పుకొనువారితో వీరి కేవిధమగు సంబంధమును లేదు. వీరియందనేకులు పౌరోహిత్యము వృత్తిగా స్వీకరించిరి, జ్యోతిష శాస్త్రవేత్తలును, వైద్యులును వీరియందు గలరు.

ఇంకను మీయందు కాసలనాటివారు - ఉసలనాటివారు - వేగినాటివారు - వరుణసాలురు - త్రిలింగదేశపు తైలంగ నామ వీదులు - ఆంధ్ర వైష్ణవులు - తూర్పునాటి వైష్ణవులు - అను శాఖలుగలవు. స్మార్తవులగు పౌన్నాడీ బ్రాహ్మణశాఖవారు అరదుగ గన్పట్టుచుందురు.

## వర్ణవ్యవస్థా పరిణామము

ఓ నామధేయపు బ్రాహ్మణులారా!! మీ మనసుల్ నిర్మలములుగావు. మీయందు స్వార్థపరత నానాటికి విజృంభించుచున్నది. మీరెవరో మీకు తెలియదు. మన పాత విషయములయందు మీకుగల జ్ఞానము మేడిపండువంటిది. మన మతమున కాదియందు పేరులేదు. కొంతకాలము సనాతన మతమని వ్యవహరించి యుండిరి అనంతరకాలమునందు సింధునదియొడ్డున నివసించుప్రజల మతమగుటచే సింధుమత



మనియు. మఱికొంత కాలమునకు సింధువులే హిందువులుగను వాడుక గొనియుండిరి. దానంజేసి—హిందువులమతము హిందూమత మయ్యెను. హిం- అనగా పాపము; దూ- అనగా దూరయతి; అనగా పాపమును దూరముచేయు మతమను వ్యుత్పత్తి మీ రెరుంగనిది కాదు. ఇంత చక్కని ఉద్దేశ్యములతో నేర్పడిన మనమతము క్రమ క్రమముగా మారినది. ఈ పరిణామమునకు అనేక పరిస్థితుల ప్రాబల్యము కారణమైయుండునని శైలిగా జెప్పంబడిలేదు. మన హిందూమతము నందనేక శాఖోపశాఖ లేర్పడినవి. వానిని గుఱించి తెలిసికొనుటకు మీవంటి సాధారణ పండితులకు సాధ్యముకాదు. మతమునందు శాఖలుకలిగిన విధంబుననే కులవ్యవస్థయందును అనేక శాఖోపశాఖలు కలిగినవి. వానినన్నిటిని వివరించవలయుననిన చాల సమయము తీసుకొనును.

వేదకాలమునందు కులములపట్టింపు లేదు. ప్రతివ్యక్తియును తన యభిరుచికి తగువృత్తిని చేపట్టి అధికారము ప్రసాదించబడి యున్నది. మీ కుమారులు మీ వృత్తినే చేయవలయుననెడి నియమము లేదు కాని కాలము గడచుకొలది కొన్ని మార్పులు కలిగినవి. దానంజేసి— శ్రీకృష్ణ పరమాత్మ తన గీతయందు చాతుర్వర్ణ్యం మయాసృష్టం గుణకర్మ విభాగశః (4-13) అని పేర్కొనియుండెను. అనగా వారి వారి గుణకర్మల ననుసరించి నాలుగు వర్ణము

లను నేనే సృజియించితినని భావము. పుట్టుకచే జాతిభేదములు కలుగలేదు. ఎట్లన— మంచి రాజకీయ దురంధరుండును పరిపాలనాతత్వతగలవాడును క్షత్రియునిగా జీవితమును ప్రారంభించిన వాడును నగు విశ్వామిత్రుండు జ్ఞానమును పొందిన తదనంతరము తపోశక్తి నార్జించి బ్రాహ్మణుండయ్యెను. ఏతద్విషయమును భారతము నందు భీష్ముడు ధర్మరాజునకు—

కం॥ నరనాథుండై యుండియుఁ
జరుతరగుణ సంక్రమమున సద్బ్రాహ్మణతా
స్ఫురణంబ బడసెఁ దపమునఁ
గం మధికంబతనియందు గలిగెఁగుమారా ॥

(అను శాసనికపర్వం ఆ ౧)

—యని చెప్పియుండెను. ఇట్టి యుదాహరణముల భారతమునందు కోకొల్లలుగా లభించగలవు. వేమనను మీరు ఈసడించుచుండిరి కాని—

ఆ. వె॥ వేయివిధములమల వేమనపద్యము।
లర్ధమిచ్చువాని నరసిజూడ।
చూడచూడబుట్టు చోద్యమౌజ్ఞానంబు।

కాన- వేమనను నిందించుట మీకు శ్రేయము కాదు. వేమనకు తెలియని రహస్యములు లేవు. అతడు యదార్థమును బహిరంగముగా చాటుటచేత మీకు కష్టము కలిగి నిందించి పాపమును కట్టుకొనుచుండిరి.



ఆ. వె॥ తనదుతల్లిలంజె తనయాలు మాదిగ
శ్రీపతి గురుఁడు వశిష్ఠుడరయ
తపముచేత ద్విజుఁడు తర్కింపకులమెట్టు
విశ్వదాభిరామ వినర వేమ ॥

వశిష్ఠుడు వేశ్యయగు నూర్వశికి పుత్రుఁడు. అతని భార్య అరుంధతి మాతంగకన్య. అతఁడు శ్రీరామచంద్రుని గురుడు. తపసుచేత ద్విజత్వమును పొందగలిగి యుండెను కదా! భృగు మార్కండేయాదులను విడచి మిగిలినవారల విషయము తెలిచిచూడ—

శ్లో॥ ఋష్యశృంగ మృగేజాత । కౌశికో గాధినందనః
జంబుకో జంబుకోత్పత్తి । గౌతమో గౌతసంభవః ।
వాల్మీకో వల్మికోత్పత్తి । అగస్త్య కుంభసంభవః ।
వ్యాసో లుబ్ధక సంభూ । వశిష్ఠో పూర్వశీసుతః
నారదో రజకీపుత్రో । కౌండిన్యో ముండకీసుతః
మంతగస్య మతంగస్యాత్ । మాండవ్యో రండలేసుతః
సాంఖ్యాయ స్వపచ సంభూతా । గాంగేయో గర్ధభసుతః ।
శునకీ గర్భసంభూతో । శౌనకాది మహామునిః ॥

—అను ప్రమాణవిషయములు మీ రెఱుఁగనివి కావు పూర్వకాలమందు సంఘ నియమముల కొఱకానాటి ప్రభువులు నాలుగు కులాలు ఏర్పరచినట్లును కాలగతిలో అనులోమ విలోమ సంబంధములజే ననేక శాఖోపశాఖలు ఏర్పడినట్లును బోధపడకపోదు.

విద్యావంతులు, మేధావులు, ప్రజ్ఞాదురంధరులు, నీతి కోవిదులు నగు వారందఱును బ్రాహ్మణులుగను; ధర్మ శాస్త్ర పరిజ్ఞానము కలిగి శక్తి సామర్థ్యముతో దేశము కొఱకు ప్రాణత్యాగము చేయుటకేనియు సంసిద్ధులుగ నుండి పరిపాలనాదక్షత గలవారందఱును క్షత్రియులుగను; వ్యవహారజ్ఞానము కలిగి వర్తక వ్యాపారములను హస్తగతము గావించుకొనిన యుక్తిపరులు వైశ్యులుగను; వ్యవహారజ్ఞాన రహితులును, మూర్ఖులును ఎల్లఱకును సేవచేయుటయే ధ్యేయముగా గల అమాయకులందఱు శూద్రులుగను అలనాడు విభజింపబడి యుండిరను విషయము శాశ్వతసత్యమని మీరు గుర్తించియే యుందురు. ఈవిధముగా విభజింపబడిన వారలందఱికిని తాము నిర్వర్తింపవలసియున్న ధర్మములు కూడ నిర్దేశింపబడినవి. అయితే- కొంత కాలమువరకు వారి వారి గుణకర్మ స్వభావాదుల ననుసరించి కులాలు పరీక్షా పూర్వకముగా నొక నియమిత కాలమునందు బ్రాహ్మణ క్షత్రియులు ఏర్పాటు చేయుచు వచ్చియుండిరి. విద్యాగంధము లేని రాజులు పాలనకువచ్చిన కాలమునందు స్వార్థపరులా పద్ధతిని రద్దుపరపించి పుట్టుకతో వచ్చినదే కులమని నిర్ణయించిరి. తమసంతతి వారికే అన్ని గౌరవ మర్యాదలును జరుగవలయుననియు, ఇతరులకు జరుగరాదనియు వారియందు స్వార్థము మొలకెత్తుటయే ఈ అనర్థములకు మూలము. వారు వేదాభిప్రాయమునకు భిన్నముగ ననేక చట్టములు



చేయించి వానినెల్ల తమతమ గ్రంథములయందు వ్రాయించుకొనియుండిరి. మీయందు సత్యాన్వేషణము కొఱవడుట వలననే తుదకు వేదశాస్త్రములు శూద్రులు చదువరాదనియు, వారికా యధికారము లేదనియు కట్టుదిట్టము చేయగలిగిరి.

"కృణ్వంతో విశ్వమార్యం" (ఋ వే)

ప్రపంచములోని మానవుల నందఱిని ఆర్యమార్గము నందు విలీనము గావింపుడనెడు ఋగ్వేద నినాదమును మరుగుపరచిరి. అమాయకులగు శూద్రులు దీనిని కాదనలేక పోయిరి.

నాలుగు కులములుగా విడదీయఁబడిన మన సంఘము సంఘ. సంఘ నియమములకు లొంగక ఎదురుతిరిగిన వారినెల్ల వెలియుట ప్రారంభమయ్యెను. చెప్పితే విననివాడు ఛండాలుండని వానిని ఊరికి దూరమునెట్టి మానవత్వము లేక అస్పృశ్యులని పేర్కొనగలిగిరి. ఈవిధముగా నేర్పడిన ఐదు కులాలయందు కాలక్రమముగా జనాభా పెరుగుదలతోపాటు ఆచార వ్యవహారములు భేదించుటంజేసియు మానసికతత్త్వములు మార్పుచెందుటంజేసియు, వృత్తి ప్రతిపాదిక ననుసరించియు ఒక్కొక్క జాతియు ననేక శాఖోపశాఖలుగా విడిపడినవి. తుదకు శాఖాంతర వివాహములు సహితము నిషేధించు దుస్థితి ప్రాప్తించినది

ప్రతి మానవుడును తన గుణములకు తగిన కర్మలను ఆచరించుచుండును. గుణభేదము ననుసరించి కర్మభేదము

కలుగుచుండును. దానంజేసియే— చాతుర్వర్ణ్యం మయా సృష్టం గుణకర్మ విభాగశః (4-13) అను గీతావచనము పేర్కొనంబడి యున్నది. దానంజేసి వర్ణభేదములకు గుణమే ప్రధానమగును కాని జన్మము కానేరదు. మానవులందరి యందును సత్త్వగుణము, రజోగుణము, తమోగుణమనెడు త్రివిధగుణము లిమిడియుండును వీనినే ముముక్షువులు ఓంకారము నందిమిడియుండిన అకార ఉకార మకారములతో పోల్చి చెప్పుచుందురు.

మనము సాధారణముగా సుగుణమనియు దుర్గుణమనియు, రెండువిధములుగా వ్యవహరించుచుందుము. ఈ రెండు గుణములును సత్త్వరజస్తమోగుణత్రయ సమ్మేళనముచేతనే ఏర్పడినది కాని వేఱుకాదు సృష్టియందుగల సర్వగుణావగుణములు. ఈ మూడు గుణములలోనుండియే ఉద్భవించి యున్నవి. దానంజేసియే భగవద్గీతయందు—

శ్లో॥ నతదస్తి పృథివ్యాం వాదివిదేవేషువా పునః ।
సత్త్వం ప్రకృతి జైర్ముక్తం యదేభిస్స్యాత్త్రిభిర్గుణైః ॥
(18-40)

— అని చెప్పబడియున్నది. అనఁగా ఈ మూఁడు గుణములలో ప్రకృతి కూడియుండును, వీనిని విడచినది ఏదియును ఇహపరములయందు దీమన్మాత్రమును లేదని భావము. గుణభేదము ననుసరించియు కర్మభేదము ననుసరించియు నాలుగు కులంబుల కల్పించియుంటినని శ్రీకృష్ణపరమాత్మ



గుణములకు కర్మములను స్వభావములను విపరించియుండెను.

శ్లో॥ శమోదమస్తపశ్శౌచం క్షాంతిరార్జవమేవచ ।
జ్ఞానం విజ్ఞాన మాస్తిక్యం బ్రహ్మకర్మ స్వభావజమ్ ॥
(భగ 18-42)

అనఁగా శమము, దమము, తపస్సు, శౌచము, క్షమ, ఋజుత్వము, జ్ఞానము, విజ్ఞానము, ఆస్తిక్యము బ్రాహ్మణత్వమునకు స్వభావసిద్ధమగు కర్మములు. ఇందేదియును మీయందు గన్పట్టుటలేదు.

శ్లో॥ శౌర్యం తేజోధృతిర్దాక్ష్యం యుద్ధే చాప్య పలాయనమ్ ।
దాన మీశ్వర భావశ్చక్షాత్రం కర్మసభావజమ్ ॥
(గీత 18-43)

ఇక—శౌర్యము, తేజస్సు, ధైర్యము, సామర్థ్యము, సమరమునందు వెనుజూపకుండుట, దానగుణము, ఉదార స్వభావమును క్షత్రియత్వమునకు స్వభావసిద్ధమగు కర్మములు. ఇందేదియును మీయందు గన్పట్టుటలేదు గాన— మీరు క్షత్రియులునుగారు.

శ్లో॥ కృషి గోరక్ష వాణిజ్యం వైశ్యకర్మ స్వభావజమ్ ।
పరిచర్యాత్మకం కర్మ శూద్రస్యాపి స్వభావజమ్ ॥
(గీత 18-44)

కృషి (వ్యవసాయము) పశురక్షణ, వాణిజ్యము వైశ్యత్వమునకి స్వభావసిద్ధ కర్మములు. సేవలుచేయుట

శూద్రత్వమునకు స్వభావసిద్ధమగు కర్మము. ఈ మూడు శ్లోకములయందును స్వభావజమ్ అను పద ప్రయోగము నందు విశేషముకలదు. ఆయా వర్ణములకు విహితంబులగు కర్మములు వారికి స్వభావసిద్ధములై యుండవలయును. అనగా పుట్టుకతో వచ్చెడు గుణములై యుండవలయును. నిర్బంధమువలన గాని దయవలన గాని లాభాపేక్షచే గాని చేయుపనిగా నుండరాదు. ఆ పనులు నిర్వహించుటయందట్టి శ్రమయును ప్రాప్తించరాదు అది వారలకు స్వభావములై యుండందగు. దీనినిబట్టి స్వభావము నాధారము చేసికొని నిర్ణయము గావించవలయును. కాని జన్మమునుబట్టి వర్ణనిర్ణయము మన మతమునందు వర్జనీయము. దానంజేసియే—

శ్లో॥ ప్రకృతేః క్రియమాణాని గుణైః కర్మాణి సర్వశః ॥

(భగ 3-37)

అనగా మానవునిచేత కర్మలను చేయించునవి వానియందు అంతర్గతమైయుండు గుణంబులేయని భావము.

భారతము అను శాసనిక పర్వాంతర్గత యుమామహేశ్వర సంవాదమునందు—

శ్లో॥ ఏభిస్తు కర్మభిర్దేవి శుభైరాచరితైస్తథా ।
శూద్రో బ్రాహ్మణతాంయాతి వైశ్యః క్షత్రియతాం వ్రజేత్ ॥

శ్లో॥ నయోనిర్నాపి సంస్కారో నశ్రుతం నచ సంతతిః ।
కారణాని ద్విజత్వస్య వృత్తమేవతు కారణమ్ ॥



శ్లో॥ సర్వోయం బ్రాహ్మణో లోకే వృత్తేనరవి ధీయతే ।
వృత్తే స్థితస్తు శూద్రోఽపి బ్రాహ్మణత్వం నియచ్ఛసి ॥

— అని చెప్పబడియున్నది అనగా మంచిపనులు చేయుటచేత శూద్రుడు బ్రాహ్మణత్వమును పొందును. వర్ణోచిత కార్యముల నెఱపు వైశ్యుడు క్షత్రియుడగును. దానంజేసి పుట్టుకతో కులము ఏర్పడదు. పుట్టుక, ఉపనయనాదులు వేదాధ్యయనము ద్విజత్వమునకు కారణములు గావు మంచినడత యొక్కటియే కారణమగును. లోకములో బ్రాహ్మణత్వమంగయు సద్వృత్తి చేతనే కలుగును సద్వృత్తియందున్న శూద్రుడును బ్రాహ్మణత్వమును పొందును. దానంజేసి యెల్లఱును వేదాధ్యయనార్హత కలదు.

ఆ మహాభారతము నందలి యరణ్యపర్వమునందు యుధిష్ఠిరునిగూర్చి వైశంపాయనుడు—

శ్లో॥ నకులేన నజాత్యా వాక్రియాభిర్బ్రాహ్మణో భవేత్ ।
చండాలోపి హివృత్తస్థో బ్రాహ్మణస్స యుధిష్టర ॥

శ్లో॥ ఏకవర్ణం మిదంపూర్ణం విశ్వమాసీ ద్యుధిష్ఠిర ।
కర్మక్రియా వివేషేణ చాతుర్వర్ణ్యం పతిష్ఠితమ్ ॥

శ్లో॥ సర్వేవై యోనిజామర్త్యాః సర్వేమూత్ర పురిషిణః ।
ఏకేంద్రియార్థశ్చ తస్మాచ్ఛీల గుణైర్ద్విజః ॥

శ్లో॥ శూద్రోఽపి శీలసంపన్నో గుణవాన్ బ్రాహ్మణోభవేత్ ।
బ్రాహ్మణోపి క్రియాహీనం శూద్రాత్ప్రత్యవరోభవేత్ ॥

శ్లో॥ నజాతిర్దృశ్యతే రాజన్గుణాః కళ్యాణకారకాః ।
జీవితం యస్యధర్మార్థం పరార్థే యస్యజీవితమ్ ॥

— అని చెప్పియుండెను అనగా కులముచేతను పుట్టుకచేతను గాక కార్యములచేతనే బ్రాహ్మణుడగును. ఓ యుధిష్ఠిరా! మంచినడవడి గలవాడు చండాలుడైనను వాడు బ్రాహ్మణుడే యగును. ఈ ప్రపంచము ఏకవర్ణముతోనే నిండియుండెను. కర్మక్రియా విశేషముచేత నాలుగు వర్ణములను ప్రతిష్ఠింపబడినవి. నరులందఱును యోనిసంభవులే కదా? అందఱును మూత్రపురీషములు గలవారును, ఒకేవిధమగు ఇంద్రియములను, వాని ప్రయోజనమును గలవారును నైయుండిరి కాబట్టి ఎవ్వడైనను సదాచార సద్గుణముల చేత ద్విజుడగును. శూద్రుడయినను వాడు సదాచార సంపన్నుడును గుణవంతుడునగుచో బ్రాహ్మణుడేయగును. బ్రాహ్మణుడైనను క్రియాహీనుడగుచో శూద్రునికంటె తక్కువవాడగును. ఓ రాజా! జాతియందేమియును లేదు, గుణములే కళ్యాణ దాయకములు. ఎవనిజీవితము ధర్మార్థమును పరోపకారార్థమును నగునో అట్టివాడే బ్రాహ్మణుడగునని భావము. దానంజేసి యెల్లఱును వేదాధ్యయనార్హులే కదా!

ఆ మహాభారతమునందే అరణ్యపర్వాంతర్గత నహుష ప్రశ్నలకుత్తరము నొకమారు పరిశీలింపుడు

శ్లో॥ సత్యందానం క్షమాశీల మానృశంస్యం తపోఘృణా ।
దృశ్యంతేయత్ర నాగేంద్ర స బ్రాహ్మణ ఇతిస్మృతః ॥



శ్లో॥ శూద్రేతు యద్భవేల్లక్ష్యం ద్విజేతచ్చన విద్యతే ।
నవైశూద్రో భవేచ్ఛూద్రో బ్రాహ్మణోనచ బ్రాహ్మణః ॥

శ్లో॥ యత్రైతల్లక్ష్యసే సర్పవృత్తం సబ్రాహ్మణః స్మృతః ।
యత్రైతన్నభవే త్సర్పతం శూద్రమితి నిర్దేశేత్ ॥

ఓ నాగేంద్రా! సత్యము దానము క్షమ శీలము అహింస తపము కరుణ ఎక్కడ కనబడునో వాడే బ్రాహ్మణుడుగా నెంచబడును. ఇవి శూద్రునియందుండి బ్రాహ్మణునియందు లేకపోయినపక్షంబున ఆశూద్రుడు శూద్రుడు గాడు; ఆ బ్రాహ్మణుడు బ్రాహ్మణుడు గాడు ఈ గుణము లెవరియందుండునో వాడు బ్రాహ్మణుడుగా నెంచబడును. ఎవనియందు లేవో వాడు శూద్రుడని నిర్దేశింపబడును.

యక్షప్రశ్నలయందు

శ్లో॥ రాజన్ కులేన వృత్తేన స్వాధ్యాయేన శ్రుతేన వా ।
బ్రాహ్మణ్యం కేన భవతి ప్రబ్రూహ్యేతత్సునిశ్చితమ్ ॥

ఓ రాజా! కులముచేతనా? వృత్తముచేతనా? స్వాధ్యాయముచేతనా? శ్రుతముచేతనా? బ్రాహ్మణత్వము దేని వలన కలుగును? ఇది సునిశ్చితముగా జెప్పుము!' అని అడుగగా ధర్మరాజు—

శ్లో॥ శ్రుణు యక్షకులంతాత నస్వాధ్యాయో నచశ్రుతమ్ ।
కారణం వా ద్విజత్వేచ వృత్తమేవ న సంశయః ॥

ఓ యక్షా! వినుము, కులమును స్వాధ్యాయమును శ్రుతమును బ్రాహ్మణత్వమునకు గారణముగాదు; నిస్సం

శయముగా మంచినడత యొక్కటియే కారణము' అని చెప్పెనుగదా! దానంజేసి యెల్లఱకును వేదాధ్యయనార్హత కలదు.

అరణ్యపర్వమునందే—

శ్లో॥ శూద్రయోనౌ హి జాతస్య సద్గుణాను పతిష్ఠతః ।
వైశ్యత్వం లభతే బ్రహ్మన్ క్షత్రియత్వం తథైవచ ॥

— అని చెప్పబడియున్నది. అనఁగా శూద్రయోనిని యందు బుట్టినవాఁడు సద్గుణములు పట్టుబడుటవలన వైశ్యత్వమును, అటేవిధముగా క్షత్రియత్వమును పొందును. ఋజుమార్గమున బ్రవరించువాఁడు బ్రాహ్మణత్వము సహితము కలుగును. దానంజేసి- వేదాధ్యయనార్హత అందఱకును కల్గుదనియే సిద్ధాంతమగును.

భాగవతము సప్తమస్కంధమును పరిశీలింపుడు.

అందు—

శ్లో॥ యస్యయల్లక్షణం ప్రోక్తం పుంసోవర్ణాభి వ్యంజకం ।
యఁదన్యత్రాపి దృశ్యేత తత్తేనైవవినిర్దిశేత్ ॥

—అని జెప్పబడియున్నది. అనఁగా ఎవనికేలక్షణము చెప్పఁబడినదో యదియే వర్ణాభివ్యంజకము. ఈలక్షణములు ఇతరులయందు గన్పట్టినపక్షంబున వానిచేతనే వర్ణము నిర్ణయించవలయును. దానఁజేసి- వేదాధ్యయనార్హత యెల్లఱకును కలదుకదా!



విష్ణుపురాణమునందు 'ముద్గలాచ్చ మౌద్గల్యాః క్షత్రోపేతాద్విజాతయో బభూవుః' అని చెప్పబడి యుండుటవలన ముద్గలునివలన మౌద్గల్యగోత్రులయిన క్షత్రియవంశ బ్రాహ్మణులు కలిగిరని తెలియుచున్నది.

హరివంశమునందు—

శ్లో॥ పుత్రః ప్రతిరథస్యాసీత్ కణ్వః స్సమభవన్నృపః ।
మేధాతిథిస్సుతస్తస్య యస్మాత్ కణ్వోభవేద్ద్విజః ॥

— అని చెప్పబడియుండుటచే ప్రతిరథుని కుమారుఁడు కణ్వుడను రాజనియు, ఆ రాజునకు మేధాతిథియను కొడుకు కలిగెననియు. అతనివలన కణ్వుడను బ్రాహ్మణుఁడు పుట్టెననియు తెలియుచున్నది. దానంజేసి క్షత్రియునకు పుట్టినవాడు బ్రాహ్మణుడయ్యెను గాన- వర్ణము పుట్టుకతో వచ్చునది గాకపోవుటవలన వేదాధ్యయనార్హత అందఱకును కలదుకదా!

ఛాందోగ్యోపనిషత్తు చతుర్థ పాఠకములోని ద్వితీయ ఖండమును పరిశీలింపుడు. అందుగల 'తస్యాహ ముఖము పోద్గృహ్ణన్నువాచాజహారేమా శూద్రానేనైవ ముఖేనాలాపయిష్యథా ఇతి తేహైతే రైక్వపర్ణానామ మహావృషేషు యత్రాస్మా ఉవాస తస్మై హోవాచ' అను మంత్రమువలన శూద్రుఁడు విద్యోపదేశమున కర్హుడయినట్లును రైక్వపర్ణమనఁబడిన గ్రామమునందు జ్ఞానోపదేశమును పొందినట్లును తెలియుచున్నది కదా! దానంజేసి- వేదాధ్యయనార్హత

యందఱకును గలదని వేఱుగా జెప్పఁబనిలేదు. సత్యము పలికి నందున సత్యకామజాబాలి బ్రాహ్మణుండని నిర్ణయింప బడి నట్టుల ఛాందోగ్య శ్రుతి దెప్పుచున్నది. శంకరులు రచించిన సర్వసిద్ధాంత సంగ్రహామునందు వ్యాసమతమని వివరించిన (47 నుండి 54 వరకు గల) శ్లోకములను పరిశీలింపుఁడు. ప్రతి వర్ణము వారికిని మోక్షముబొందు నధికారము కలదని చెప్పిరిగాన వేదాధ్యయనార్హత అందరకునుగలదు.

నాయనలారా! మీకు తెలియని వింతలను దెల్పెచుంటిని వినుడు. నేపాళములోని బ్రాహ్మణులు మహిష మాంసమును భక్షించెదరు. కాశ్మీర దేశములో బ్రాహ్మణులు మహమ్మదీయులు వంటచేసినచో భుజింతురు. సింధు దేశములోని బ్రాహ్మణ క్షత్రియులకు వంటను వైశ్యులొనర్తురు. మాళ్వాలోనగు ప్రదేశములయందు తోళ్ళతిత్తుల యందలి నీటిని బ్రాహ్మణులు పవిత్రజలముగా భావించి తీసికొందురు. ఉత్తర దేశములో బ్రాహ్మణేతరులు తెచ్చిన నీటిని విప్రులు వాడుదురు. దీనికి మీరేమందురు!

పరాశరస్మృతికి మాధవాచార్యులు వ్రాసిన వ్యాఖ్య చూడుడు. అంతయును ఒకటే వర్ణముకద! దేశాది నిమిత్తములచే భిన్నాచారము లధికమయి పెక్కు నిబంధన గ్రంథములు ప్రబలినవి. నిర్ణయసింధువు ధర్మసింధువు, హేమాద్రి కమలాకర మిత్యాదులందుల నుదాహరణములగును. వేయేల?—



శ్లో॥ జాతోవ్యాసస్తుకైవర్త్యాశ్శ్వపాక్యాస్తు పరాశరం ।
బహవోన్యేపి విప్రత్వం ప్రాపయే పూర్వమద్విజాః ॥

(భారతం - అరణ్యపర్వము)

వ్యాసుడు పల్లెదానివలన, పరాశరుడు మాలదాని వలన బుట్టిరి. ఇట్లు పూర్వమనేక ద్విజేతరులు బ్రాహ్మణత్వమును పొందియుండిరి. దానంజేసి- యెల్లఱకు వేదాధ్యయనార్హత కలదు.

నాయనలారా! భారతయుద్ధ కాలమునందు ఉత్తర దేశమున నూటయాబదియారు తెగలను ఇతర జాతీయు లగు యవనాదు లిరువదియారు తెగలును; దక్షిణదేశమున యేబదిరెండు తెగలను గలరని భీష్మపర్వమునందు వర్ణింప బడియే ఉన్నది. వర్ణాశ్రమ ధర్మములు శ్రుతి స్మృత్యాదులలో జెప్పబడిన ట్లిప్పుడాచరణలోలేక స్వార్థపరుల వలన మారినది. దానంజేసియే నేను రావలసివచ్చినది.

శ్లో॥ జన్మనా జాయతేశూద్రః కర్మణాజాయతే ద్విజః ।
వేదపారేణ విప్రస్యాత్ బ్రహ్మజ్ఞానంతు బ్రాహ్మణః ॥

— అను ప్రమాణము మీరెఱుంగనిది కాదు. ఎవ్వడైనను పుట్టుకయందు శూద్రుఁడేయగును. ఉపనయనాది సంస్కారములచే ద్విజుడగును. వేదాధ్యయనము చేయుచో విప్రుఁడన బరగును. బ్రహ్మజ్ఞానము పొందగలిగినపుడే బ్రాహ్మణత్వము పొందగలుగును. బ్రహ్మజ్ఞానము లేని

వారు బ్రాహ్మణులు కానేరరు కదా! దానంజేసి వేదాధ్యయనార్హత, బ్రాహ్మణత్వమును పొందునర్హత యెల్లరకును గలదని వేఱుగా జెప్పబనిలేదు."* — అని యుపదేశించిన స్వాములవారి బోధలను గ్రహింపజాలక మూర్ఖులై మార్గమున కడ్డుపడి యొకయడుగైనను కదలనీయక చుట్టుముట్టి యల్లరి చేయదొడంగిరి. వారి యవివేకమునకు సిద్ధయ్య మిగుల చింతించి 'వినాశకాలే విపరీతబుద్ధిః' అనుకొనెను. అంతలో స్వాములవారు విప్రులనుగాంచి "మీరు అజ్ఞానులవలె గన్పట్టుచుండిరి. అంతియెగాక మా పథమునకు అడ్డు తగిలి మమ్ము పోనీయక నిర్బంధించుచుండిరి. ఇయ్యది మిమ్ములనేగాక మీ పుత్ర పౌత్రులకు సహితము అధోగతిపాలు చేయును" అని పలుక వారావేశముతో "శివ [illegible] మెట్టవేదాంతులకు మాగ్రామము ప్రవేశించు అర్హత లేదు. నీకు శృంగభంగము గావింపక పోనీయము"ని యెవరి యిచ్చ వచ్చినటుల వారు పలుకజొచ్చిరి.

## పరశురామప్రీతి.

అంత శ్రీ స్వాములవారు విసుగుచెంది మౌనముద్ర వహించి తనదృష్టిని బ్రాహ్మణులు నివసించు గృహములపై


* విశేష వివరముల నెఱుగగోరువారు నాచే రచియింపబడియున్న "వర్ణ వ్యవస్థా పరిణామము" — అను గ్రంథమును పఠియించునది.



ప్రసరింపజేసెను. అంత నాయిండ్లన్నియును పరశురామప్రీతి (తగులబడుట) యగుచున్నటుల గన్పట్టెను. అంత నా బ్రాహ్మణులయందు హాహాకారములు బయల్వెడలినవి. వారియందు కొందరు ధైర్యముచేసి తమ యాలుబిడ్డల రక్షించు నిమిత్తమై పరువులెత్తిరి.

బ్రహ్మంగారి ప్రబోధములు వినిన వారలయందు సుప్రసిద్ధ పండితులగు నల్లూరు విప్రులు వారు చెప్పినది యదార్థంబగుటచే కాదనజాలక మిన్నకుండి యాలోచించుచుండు తరి తమతమ యిండ్లు దగ్ధమగుట గాంచి యయ్యది శ్రీ స్వాములవారి మహాత్మ్యంబుగ గురుతించి పరిహాసము చేయుటవలన తత్ఫలితము ననుభవించక తీరదని దలంచి స్థిరచిత్తులై స్వామినిగాంచి "మహానుభావా! మీ శక్తి సామర్థ్యంబుల నెరుంగక యజ్ఞానవశంబున యాభిజాత్యంబుచే మీకు అపచారము గావింపబడినది. మావారు చేసిన తప్పిదమును మన్నించి మమ్ము కాపాడుడ"ని ప్రార్థింప దొడంగిరి. స్వాములవారు మందహాసముజేయుచు వారంకభయప్రదానము గావించి తిరిగి తనదృష్టిని యా గృహంబులపై మరల్చినంత యగ్నిహోత్రుండదృశ్యుండయ్యెను. వారిగృహంబు లెప్పటియట్లు గన్పడజొచ్చెను.

భార్యాబిడ్డలను రక్షించుకొనవలయునని తమ తమ గృహంబులకు పరువులెత్తిన బ్రాహ్మణులు పరశురామప్రీతి యగుచున్న తమ గృహంబులు యథావిధముగ నగుట



బ్రాహ్మణుల ఇండ్లు తగులబడుట.



కాశ్చర్యపడిరి, కాని వారియిండ్లు దగ్ధమైనటుల గుఱుతుగ గృహములందు చొఱబడిన సమయమునందు వారి శరీరములపై నేర్పడిన బొబ్బలు గన్పట్టుచునే యుండెను. అయ్యది స్వాములవారి మహాత్మ్యంబని గ్రహించి పరుగున స్వామిని సమీపించి తమతమ పశ్చాత్తాపములను ప్రకటించిరి. అంత స్వాములవారు "భూసురోత్తములారా! మీకు జ్ఞానోదయం బగుటచే కడుంగడు సంతసించుచుంటిని. ఇప్పటికేని మా ఘటోర్వివను మమ్ము పోనిండ" ని యడిగెను. అంత వారు పశ్చాత్తాప హృదయులై "స్వామీ! మిమ్ము నిష్కారణముగ మండుకొండయందు మానవత్వమును మఱచి బాధించితిమి. కాని- మాయందు మీరు దయచూపిరి. మీ యుదాత్తను మే మెల్లరమును బోధపరచుకొంటిమి. దయజూపి మా గ్రామంబున కొన్నిదినంబులుండి మా యాతిథ్యమును స్వీకరించి మమ్ము కృతార్థుల గావింపుడు" అని ప్రార్థించిరి. దయార్ద్రహృదయులగు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారు వారిమనవిని యంగీకరించెను.

అంత శ్రీ స్వాములవారి నొక పల్లకియందు కూర్చుండబెట్టుకొని మంగళవాద్యములతో నగరమునం దూరేగించి యొక నిత్యాగ్నిహోత్రునియింట విడిది నేర్పాటు గావించిరి. ...బారోసంగు తీర్థప్రసాదముల గైకొనుచు సంతృప్తి జెందుచుండిరి. శ్రీ స్వాములవారికి భిక్ష నొసంగుటకు వారిలోవారు పోటీలుపడసాగిరి. అంత నొకదివసంబున

విజ్ఞులు కొందఱు స్వాములవారి చెంత జేరి 'స్వామీ! తమరు రచియించిన కాలజ్ఞానగ్రంథ విషయమును గూర్చి మీ శిష్యులవలన వినియుంటిమి. మాకా గ్రంథ రహస్యంబులను వివరించి మమ్ము కృతార్థుల గావింపుడ'ని కోరిరి. మరుదినంబున వారిచే నేర్పాటుచేయబడిన సభయందు కాలజ్ఞాన గ్రంథ రహస్యముల వివరింపసాగిరి.

## కాలజ్ఞానము.

నాయనలారా! నేను చెప్పునది శ్రద్ధగా వినుడు. నేను కలియుగమునందు దుష్టశిక్షణ శిష్టపాలంబులకై శ్రీ వీరభోగ వసంతరాయల యవతారంబున యరుదెంతును. మా రాకకు ముందు మార్గశిరమాసంబున దక్షిణదిక్కున తోకచుక్క పుట్టును. క్రోధినామ సంవత్సర మార్గశీర్ష శుద్ధ పంచమీ యిందువారమున పునర్వసూనక్షత్ర యుక్త కర్కాటక లగ్నమునందు నేను విచ్చేయు సమయమునందు దక్షిణమున నుత్పాతమగు నక్షత్రము పుట్టును. దానిని జనులందఱును జూడగలుగుదురు. ఆ కాలమునకు నాలుగు వర్ణముల వారును సురాపానము చేయుచు భ్రష్టులైయుందురు. వేదములంత్యజాతుల పాలగును. దేవాలయములయందనాచారులు పూజారులగుదురు మీ బ్రాహ్మణులకు కలి 5000 వరకు పూజనీయులై యుందురు. తదనంతరము క్రమక్రమముగా భ్రష్టులగుదురు. విధవావివాహముల గావింతురు. వర్ణాంతర వివాహములకు ముందడుగు వేయుదురు. నీచులను కొలచి



బ్రతుకుదురు. స్నాన సంధ్యానుష్ఠానములు మానెదరు. క్షత్రియులు వ్యవసాయముచే జీవింతురు. విశ్వబ్రాహ్మణుల ప్రతిష్ఠ పడిపోవును. బంగారము విలువ తగ్గును. వనితల వస్త్రములు బరువుగా తలంతురు. క్రొత్తరకపు కోకలు వచ్చును. నేను వచ్చు సమయమునకు దేవబ్రాహ్మణులు పురోహితులగుదురు. బ్రాహ్మణులకు పీటలు, మాలలకు మంచాలమరును. బ్రాహ్మణుల తలచి పిలిచెడువారు లేకుండగు. విప్రులు కులవృత్తిని మాని ఉద్యోగములు చేయుదురు నాలుగువర్ణములవారి వృత్తులు మారును. బ్రాహ్మణులు పొట్టలకై పండెడుభూముల నమ్ముకొందురు నేనువచ్చుసరికి వారికి తినుటకు తిండియు కట్టుటకు బట్టయు లేకుండును. బ్రాహ్మణులకు దేవబ్రాహ్మణులకును వైరంబు లుండును. [illegible]ఇండ్ల నింటికిద్దరు విధవలుండుదురు. బ్రాహ్మణాధికారము హీనమగును నీచుల స్నేహములు నిలచియుండును. నా మాటలు నిలకడమీద ఋజువగుచుండును.

ఫాల్గుణమాసమున వీరభోగ వసంతావతారుండనై [illegible]గుమారల ఖడ్గముధరించి శ్రీశైల పర్వతముమీదికి వచ్చి యచ్చటి ధనమంతయు జనులకు పంచియిత్తును. ఇది [illegible]నుగాక నేను కేదారవనములో కఠోరతపము గావించి శ్రీరామచంద్రుని వారిచే మానవ వరముం బొంది యుటనుండి [illegible]నునామ సంవత్సర చైత్రశుద్ధ దశమీ బుధవారమున [illegible]రువాడయందలి యింద్రకీలాద్రికిపోయి మహర్షులను

దర్శించి కార్తవీర్యార్జున దత్తాత్రేయుల వారలకడ కొన్ని విద్యలునేర్చి శ్రీశైల మల్లిఖార్జుని సేవించి, అది దత్తాత్రేయులవారిని దర్శనముపొంది మహానందిని జేరి, రెండు నెలలు వేచి, యటనుండి శ్రావణశుద్ధ పౌర్ణమీ శ్రవణానక్షత్ర యుక్త కుంభలగ్నమున వీరనారాయణపురము విచ్చేసి పదునైదు దినములు నిలచి తుదకు వచ్చెదను. నేనువచ్చు సమయము నాటికి ధనమదాంధులు అడుగంటిపోవుదురు నా మాటల నమ్మినవారు సకలభోగములు పొందియుందురు. సాగర జీవులు సాగరములు కలుషితములగుటచే మరణించును. కొండలమీద మనుజులు బంగారుగనులు కనుగొని కొండలు పిండిచేయుదురు. కొండలందు సురుగులజూచి వా.. మేర్పరచుకొందురు. కాశీమండలములో కలహాలుకలుగును దేశము మూడుముక్కలగును. సమతావాదులు సామ్రాజ్యాలేలుదురు. జుర్రేటియొడ్డున సృష్టి నెరుంగు యోగు లుద్భవింతురు. యాగంటీశ్వరుడు భక్తుల రక్షించును. వావివరుసలు లేకుండ నరులకు విరహములు పుట్టును. కులగోత్రవ.. జాతినీతులులేకుండ పెండ్లిండ్లు జరుగును. రెట్టాలచెరువుక్రింద ఉత్పాతముపుట్టును. వినాయకుడు వలవలా ఏడ్చును. కలి 5040 దాటిన తదనంతరము క్రమక్రమముగ తీర్థము.. తమ పవిత్రతను కోలుపోవును. గంగాదేవి అదృశ్యమగును. సూదిముక్కులవారు సామ్రాజ్య మేలుదురు. కొచ్చెర్లకో.. కోచెళ్ళ పిళ్ళరాయుడు (గణపతి) జనులతో మాటలాడును.



కృష్ణదేవరాయలు వచ్చినపుడును ..వతారము వచ్చినపుడును కలియుగమున నారూపము జూపుదును. భూమియందెచ్చట చూచినను ధనమమితమగును. నేను రాములవారి యవతారమునెత్తి ఋష్యాదులకడకు బోయి సెలవు గైకొని యున్నసంగతి తెలుపుదును పాతాళగంగలో సింకిపోవును. భూతలంబున మంటలెగయును. నాలుగు సముద్రముల మధ్యనున్న ధనము శ్రీశైలము చేరును. నూట యిరువది తిరుపతులు తిరోహితమగును. అదే నా రాకకు నిదానమగును.

గండికోటలో ముండలబారంతా ముదముతో ..గ్నాలు చేయుదురు. వాలలాడుచు గోలకొండక్రింద బాలలు ..ట్నాలేలుదురు మహానంది మరుగున మహిమలు పుట్టును. ..టదేశములవారు ప్రబలమైయుందురు నారాకకు ముందు చిత్రవిచిత్రములు పుట్టును. శృంగేరి పుష్పగిరిపీఠములు ..చానవమువారి పాలగును. తూర్పుదేశము (బంగళాదేశము) ధూళియై పోవును. విత్తంబులేక విలవిల లాడుదురు ..శవాణి అన్నపూర్ణాదేవి పాదిల నిమ్మవ్వ శ్రీశైల భ్రమరాంబలు కనకదుర్గాంబలు మంగళకాంతు లిత్తురు. ..వంతు లాదియందణగిపోదురు. కాశీదేశమున ఘనముఖులు ..కళలాడుచు నిలతురు. పడమటదేశము ప్రబలమై ..ను. కాశీదేశమునుండి వెనుకముఖములవారు వత్తురు. ..నది యందాచారములు తొలగును. బ్రహ్మకపాలములో

రామచిలుక రాజ్యమేలును. హరిద్వారమున మఱ్ఱిచెట్టుపై మహిమలుపుట్టును. మాలలయింటి మహాయోగులు పుట్టుదురు. హరిద్వారముపోవు మార్గము మూయబడును. అహోబిలమునందలి యుక్కుస్తంభమునకు కొమ్మలుపుట్టి జాజిపువ్వులు పూయును. ఇది నా రాకకు నిదర్శనము. ఇంకను ఈ భూమియందనేక యద్భుతములు కలుగనున్నవి. ఆడవారు అధికారము పొందుదురు. సకలవృత్తులు సమానమగును. జనులందఱు మాంసాహారులగుదురు. మేణులవఱకు శాఖాహారులు పెరుగుదురు. స్వార్థముచావదు. త్యాగము తొలగిపోవును. ఆకాశములో మనుష్యులెగురుదురు. లోకాలు చూడగోరువారి యత్నములు విఫలమగును. కలిపురుషుని మహిమచే రాజ్యాల రూపులుమారును. జగమంతా ఒక్కరాజ్యమగును. వేదమతము విరళమగును. శ్రీ గురువే నమః"

—అని కాలజ్ఞానమును వివరించిరి.

కాలజ్ఞానమును వినిన యగ్రహారీకులందఱును మిగుల సంతసించి శ్రీ స్వాములవారిని వేనోళ్ళ కొనియాడసాగిరి. గ్రామమునందు గల బాలసుబ్రహ్మణ్యశాస్త్రి యష్టాదశ పురాణముల సారము నెఱింగినవానిగ ప్రసిద్ధి గడించెను. అతఁడు శ్రీ స్వాములవారి కాలజ్ఞానమును వినిన యనంతరము తనకుగల శంకల తొలగించుకొనగోరి భవిష్య పురాణము చేబూని స్వామిని దర్శించి "స్వామీ! తమ యనుగ్రహమువలన శ్రీ వ్యాసభగవానులు వ్రాసిన పురాణముల



న్నియు నామూలాగ్రము పఠియించి కీర్తిప్రతిష్ఠల నార్జించితిని. కాని— భవిష్య పురాణమునందలి కొన్ని శ్లోకములకు సమన్వయము చేయుశక్తి చాలకున్నది. నాకు సందేహము గల శ్లోకముల పఠించెదను. వానిని సమన్వయపఱచి బోధింప ప్రార్థించుచుంటిని" అని వేడుకొనఁగ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారించుక యోచించి "నాయనా! నీ సందేహము లెల్ల యవగతములైనవి. వానిని నీవు పఠింప నవసరము లేదు. నీకు సందేహముగల శ్లోకములను జూచుకొనుము నేనువదించునది శ్రద్ధగ వినుము. నీసందేహములు తీరు" నని పలికిరి. శ్రీ బాలసుబ్రహ్మణ్యశాస్త్రి భవిష్యత్ పురాణమును* తెరచి చూచుకొనుచుండ స్వాములవారు కండ్లుమూసికొని శాస్త్రి చూచుచున్న శ్లోకములను చదువుచు భావము చెప్పదొడంగిరి.

---

* భవిష్యపురాణము :- ఇది లింగ, కూర్మ్య పురాణముల యందు ఆఱవ పురాణముగను, శివపురాణమున నైదవదిగను, దేవీభాగవతమున మూఁడవదిగను, భాగవతమున పదియవదిగను, తక్కినవాటియందు తొమ్మిదవదిగను చెప్పబడినది. ఇది సుమంతుఁడు శతానీకునకు జెప్పినది. ఇందు అర్కప్రభావ భవిష్యత్కల్పాదులు గలవు. శ్లోకసంఖ్య శివపురాణమునందు 18500 గను, నారదీయమున 1400 గను, బ్రహ్మవైవర్తమున 14500గను, తక్కినవానియందు 19500 గను చెప్పబడియున్నది. దీనిని తెలుఁగు తాత్పర్య సహిత

ముగ కూర్చుటకు చేయు ప్రయత్నమునందు భవిష్యత్తునకు చెందిన కొన్ని శ్లోకములకు సమన్వయము కుదురుట దుస్తరముగానున్నది. కాలక్రమమున దానిని సమన్వయపరచి రచన పూర్తిగావింప ప్రయత్నించెదను.

## భ వి ష్య పు రా ణ ము

సూ త ఉ వా చ—

శ్లో॥ ఇతిశ్రుత్వాబలిః దైత్యః దేదానాం విజయంమహత్ ।
రోషణం నామదైత్యేంద్రం సమాహ్వాయ వచోఽబ్రవీత్ ॥

శ్లో॥ సుతః తిమిరలింగస్య సరూషో నామవిశ్రుతః ।
త్యంహితత్ర సమాకామ్య దైత్యకాయః మహత్కురు ॥

శ్లో॥ ఇతిశ్రుత్వా సవై దైత్యః హ్యాది విప్రోత్తరోషణః ।
ననాశ వేదమాగం స్థాన్ దేవలోదేశ మాస్థితః ॥

శ్లో॥ పంచవర్షం కృతం రాజ్యం తస్తుతోబాబరాఽభవత్ ।

నాయనా! తిమిరలింగడను రాక్షసుడు ముకుళవంశమున (మొగలువంశమున) తైమూరనుపేర జన్మించును. పాతాళలోకవాసులకు ప్రభువగు బలిచక్రవర్తి దేవతల ఘన విజయమునుగూర్చి విని రోషణ అను పేరుగల రక్కసుని; తిమిరలింగుని కుమారుడగు సరుషునకు సహాయము చేయుట కొఱకు పిలిపించి భూలోకమున జన్మింపజేయును. మా వైదిక ధర్మము ననుసరించు ఆర్యులనందఱిని ఢిల్లీపై చేసిన దండయాత్రతో అంతముగావించును. సరూషుని కుమారుడగు



బాబరా (బాబరు చక్రవర్తి) భరతవర్షమును అయిదు సంవత్సరములు పరిపాలించును.

శ్లో॥ వింశదబ్దం కృతంరాజ్యం హోమాయుః తత్సుతోఽభవత్ ।
హోమాయుషా మహాన్దేన దేవతాశ్చ నిరాకృతః ॥

అమితముగా సురాపానము చేయు వ్యసనముగలవాడైనను బాబరా (బాబరుచక్రవర్తి) కుమారుడగు హోమాయు (హుమాయూన్ చక్రవర్తి) దేవతలపై ద్వేషముతో నిరువది సంవత్సరములు పరిపాలించును.

శ్లో॥ తే సురాః కృష్ణచైతన్యం నదీహోపవనే స్థితమ్ ।
తుష్టువుః బహుధా తత్రశ్రుత్వా కృద్ధోహరిః స్వయమ్ ॥
స్వతేజసాచ తద్రాజ్యం విఘుభూతం చకారహః ।
తత్సైన్య జతితై లోకైః హోమాయుశ్చ నిరాకృతః ॥

వత్సా! బంగాలాదేశమని పిలువబడెడు మండలమున నవద్వీపమున్న నదీహోప వనమునందు నివసించుచుండు విష్ణ్వాశయగు శ్రీకృష్ణ చైతన్యునితో తమ కష్టములను దేవతలును, భక్తులును మొఱపెట్టుకొందురు. దేవతల ఆత్మ విశ్వాసమునకు భంగకరంబుగను, విగ్రహారాధనమును తెగడుటచేతను, ఆచార వ్యవహారములను దూషణభావముచే తిరస్కరించుచుండుటచేతను శ్రీకృష్ణచైతన్యస్వామి కోపించి హోమయుని (హుమాయూనును) శపించును. తత్ప్రభావము వలన యాతనిసైన్యమాతనపై తిరుగుబాటుచేయును. దాని వలన రాజ్యభ్రష్టుడు కాగలడు.

తీర్థరాజమైన ప్రయాగయందు ఇంద్రాది దేవతలు సమావేశమై తమ కులగురువగు బృహస్పతి యాదేశానుసారముగ భరతఖండమునందలి వివిధ ప్రాంతములలో తమ తమ యంశలను సద్భవింప జేయుదురు. కలియొక్క అధర్మ ప్రవృత్తులను, బలియొక్క దుష్టప్రభావములను అంతము గావించుటకు శ్రీ మహావిష్ణువుయొక్క యంశలందొక యంశ నవద్వీపమునందు శ్రీకృష్ణచైతన్యునిగా నవతరించినభంగి వారును ఉద్భవించెదరు. ఆ అంశలే శ్రీ రామానందుడు వారును ఉద్భవించెదరు. ఆ అంశలే శ్రీ రామానందుడు, నిత్యానందుడు, కబీరు, నానక్, రైదస, ధుండిరాజ, శంకర, రామానుజ, మధ్వ, ఆనందగిరి, నింబార్క, ధన్వంతరి, వరాహమిహిర, వాణీభూషణ, విష్ణుస్వామి, భట్టోజీ మున్నగా గల మహాత్ములై తమ ప్రవచనములచేత వేదధర్మోద్ధరణమునకై కఠోరదీక్ష వహించి శ్రమించెదరు. దేవతలనేకులు సామాన్యమానవులై శ్రీకృష్ణ చైతన్యుని శిష్యులుగా నావిర్భవించి తమ కార్యక్రమము ముగిసిన తదనంతరము నిశ్చలసమాధిని పొందుదురు. బెంగాలునందలి పవిత్ర గంగానదీ తీరమున శాంతిపురమున నిత్యానందులవారును, మగధ కాలింజర (కీలాంజర్) యందు రైదసులవారును, కబీరరవారును. నైమిశారణ్యమునందు సాధనులవారును అవతరించి కార్యక్రమానంతరము యోగసమాధిని పొందుదురు. వీరినిగూర్చి



శ్లో॥ నిత్యానందః శాంతిపురే నదీహా పత్తనేహరిః ।
కబీరో మాగధేదేశే రైదాసస్తు కలింజరే ॥

— అని చెప్పబడియున్నది.

శ్లో॥ మహారాష్ట్రైః తదాతత్ర శేషశాజః సమాస్థితః ।
దేహలీనగరే రమ్యే మ్లేచ్ఛోరాజ్యం చకారహ ।
ధర్మకార్య కృతేతేన తద్రాజ్యం పంచహాయనమ్ ॥

శేషశాకుడను (షేర్ షా) నతడు మహారాష్ట్రుల సహాయమున (హుమాయూను) హోమాయు పదవిచ్యుతుడైన కాలమునందు దేహలీనగరము (ఢిల్లీ) ను వశము గావించుకొని అయిదుసంవత్సరములు పాలించును.

శ్లో॥ బ్రహ్మచారీ ముకుందశ్చ శంకరాచార్య గోత్రజః ।
ప్రయాగేవ తపఃకుర్వన్ వింశచ్ఛిష్యైర్యుతః స్థితః ।
బాబరేణచ ధూర్తేన మ్లేచ్ఛరాజేన దేవతః ।
త్రింశితాఃస తదాజ్ఞాత్వా వహనాదేహంజుహావవై ।
తస్యశిష్యాగతావహనౌ మ్లేచ్ఛనాశనహేతునా ॥

హోమయు (హుమాయూను) తండ్రియగు బాబరా (బాబరు చక్రవర్తి) పరిపాలనచేయు కాలమునందు శ్రీ శంకరాచార్య గోత్రీకుడగు ముకుందుడను యొక బ్రాహ్మణ బ్రహ్మచారి తన యిరువదిమంది శిష్యులతో గూడి ప్రయాగయందు ఘోరతప మాచరించుచుండెను. మొఘల (మోఘుల్) వంశీయులగు రాజుల వేదధర్మ విరుద్ధ కార్యలనుజూచి (విని) యా పవిత్ర బ్రహ్మచారి శిష్యసమే

తుండై ఈ భరతవర్షమును మ్లేచ్ఛులు పాలించరాదను కోరికగలవాడై అగ్నికి యాహుతియయ్యెను ఆ ముకుందుడు రోమసహితమగు నావుపాల నొకమారు త్రాగియుండుటం జేసి తద్దోష పరిహారార్థము మ్లేచ్ఛునిగా జన్మింగవలసి వచ్చును. ఆ విషయమై—

శ్లో॥ గోదుగ్ధేచస్థితం రోమపీత్వాస పయసామినిః ।
ముకుందః తస్యదోషేణ మ్లేచ్ఛయోనౌ బభూవహ ॥

—అని చెప్పఁబడియున్నది.

శ్లో॥ హోమాయుషశ్చ కాశ్మీరే సంస్థితస్యైవ పుత్రకః ।
జాతమాత్రే సుతేతస్మిన్ బాగువాచా శరీరిణీ ।
అకస్మాచ్చా వరోజాతః పుత్రోఽయం సర్వభాగ్యవాన్ ।
పైశాచే దారుణే మార్గేనభూతో న భవిష్యతి ।
అతస్సోఽకబరో నామ హోమాయు స్తనయ స్తవ ।
స ముకుందో ద్విజః శ్రీమాన్ దైవాత్ త్వాదేహమాగతః ॥

హోమాయు (హుమాయూన్) కాశ్మీరమునందు తల దాచుకొని యుండఁగా నతనికొక కుమారుఁడు కలిగెను. ఆ సమయమున ఆకాశవాణి 'ఓ మహారాజా ! నీ పూర్వపుణ్య విశేషవశమున మణివంటి ఈ కుమారుని పొందితివి. జన్మతహా ఈతడు మ్లేచ్ఛుడైనను ఇంతకుముందు పైశాచిక (మహమ్మదీయ) మతమును అనుసరించినవాడు కాదు. దానం జేసి యీ జన్మమునందును ఆ మతమును అనుసరింపడు. కనుక ఇతనికి అకా-బారా యని నామకరణము చేయుము



(అకస్మాత్-బరహా=అక్బరహా) పూర్వజన్మమునందు ఇరువదిమంది శిష్యులకు గురువైన బ్రాహ్మణ ముకుందుఁడే దైవానుగ్రహ విశేషమున నీకు పుత్రుఁడై జన్మించెను." అని పలుకును. ఈ వార్తనువిని హోమాయు (హుమాయూను) భూవిరాళములతో సంతర్పణము గావించి అమితమగు ప్రేమతో కుమారుని పెంచును. అక్బరు పదేండ్ల ప్రాయమున హోమాయు (హుమాయూన్) శేషకులను జయించి ఢిల్లీని ఆక్రమించుకొని ఒకసంవత్సరము పాలించును. తదనంతరము అక్బరు రాజగును.

శ్లో॥ సోమపామాన సింహశ్చ గౌతమాన్వయ సంభవః ।
సేనాపతిశ్చ నృపతేః ఆర్యభూప శిరోమణేః ॥

ముకుందుని శిష్యవర్గమునందు ముఖ్యులును, ప్రియులును, అనుయాయులును నగు నేడు గురుశిష్యులు ఈ భూమియందు కొందఱు మ్లేచ్ఛులుగను మరికొందరు అగ్గారసులు (రాజపుత్రులు) గను వివిధ కులములయందు జన్మించెదరు వారెల్లరును అక్బరు దర్బారును అలంకరించెదరు. కేశవుఁను వాడు గుణసేనునిగను; మధ్వుడు వైజవాడుఁగను జన్మించెదరు. మాధవుడు మధ్వాచార్యుని శిష్యుఁడును గొప్ప వైష్ణవగాయకుడునగు హరిదాసునిగను జన్మించును. (ప్రసిద్ధ గాయకులగు తాన్ సేన్, బైజుబాబరాలు ఇతనిశిష్యులే యగుదురు.), దేవాపి పశ్చిమభారతమున (పంజాబునందు) బ్రాహ్మణవంశమునందు గొప్ప కవియగు వీరపాలుని

(బీర్బలు)గా జననమందును. సోమపయను నాతడు గౌతమ గోత్రుండుగా మానాసింహుని (రాజామానసింగ్) గా జననమంది అక్బరుయొక్క సైన్యాధక్షుడగును. శూర అనునతడు దక్షిణ భారతమున బ్రాహ్మణ వంశమున బిల్వమంగళుడను పేర జననమంది గొప్ప కామశాస్త్ర పారంగతుడై వెలుగొంది యక్బరునకు ప్రియతమ స్నేహితుండగును. చండాల యను పేరుగల శిష్యుండు ప్రాచ్య హిందూదేశమున బ్రాహ్మణ గృహంబున మదనుండను పేర జన్మించి రామాహా క్రీడయందు గొప్ప నిష్ణాతుండగును, మిగిలిన పదముగ్గురు శిష్యులును భారతదేశము నందితర ప్రాన్తములయందు జన్మించెదరు. శ్రీధరుండను నతండు అనప కుమారుండుగ జన్మించి తులశిశర్మ (తులసీదాసు) యను పేర వ్యవహరింపబడుచు శ్రీకృష్ణ చైతన్యస్వామి శిష్యుండగు రామానందుని శిష్యుండగును. ఆతండు నారీశిక్షయందు గొప్ప కవియును పురాణ నిపుణుండునగును. శ్రీపతియను నాతండు జాత్యంధుండుగ జన్మించి సూరదాసను పేర గొప్ప కవియై, మధ్వాచార్యుని శిష్యుడై కృష్ణలీలలను రచించును. శంభు నామధేయుండగు ముకుందుని మరియొక శిష్యుడు చంద్రభట్ట కుటుంబమున యుద్భవించి విష్ణుభక్తుండై శ్రీ రామానందుని శిష్యుండగును. వరేణ్యుండు అగ్రభుక్ గా జన్మించి జ్ఞానయోగియై హిందీకవి యగును. రామలీల రచయితయగు తిలకుడుగా మధుప్రతియను నాతడు జన్మించును. సీతాలీలని రచిం-



చుటకు విమ యను నాతండు దివాకరునిగా జన్మించును. వీరిరువురును (కీలకుడు మరియు దివాకరుడు) రామానందుని శిష్యులే యగుదురు. దేవఖాన్ అనునతండు విష్ణుస్వామి శిష్యుడగు కేశవుండుగా జననమంది ఆదియందు రచించు కావ్యదోషముల చేప్రేతయై తదనంతరము శ్రీరాముని గూర్చి గ్రంథమును రచియించి సద్గతిని పొందును. (స్వర్గమునిశ్లోకము నందు కలదు) సోముండను శిష్యుడు వ్యాసుండను నామధేయమున జన్మించి నింబాదిత్యుని శిష్యుడై రాసలీలయను గ్రంథమును రచించును. వర్ధనుండు చరణదాసుండుగా జన్మించి గాదసునకు శిష్యుండై జ్ఞానమాలయను గ్రంథమును రచియించును. వార్ధకుండను నాతండు రత్నభానునిగ జన్మించి గోపనుని శిష్యుండై జైమినీకృత గ్రంథరాములను హిందీలోనికి యనువదించును. రుచియను నాతండు రోచనునిగా జన్మించి శ్రీ మధ్వుని శిష్యుడై గొప్ప గాయకుండగును. మాంధాతయనునతండు కాయస్థవంశమున భూపతిగా జన్మించి శ్రీమన్మహా భాగవతమును హిందీలోనికి యనువదించును.

శ్లో॥ మాసకారో నారి మన్నారి దేహము పాగతః ।
మీరానామేతి విఖ్యాతా భూపతేస్త నయాశుభా ॥
మాశోభావతనౌ యస్యాగతిర్గన సమాకిల ।
సా మీరాచబుధైః ప్రోక్త మధ్వాచార్యమతేస్థితా ॥
ఏవం తే కథితం విప్రభాషాగ్రన్య ప్రకారణం ।
ప్రబంధం మంగళకరం కలికాలే భయంకరే ॥

సభూపోఽకబరోనామ కృత్వారాజ్య మకంటకం ।
శతార్ధేన చ శిష్యైశ్చ వైకుంఠభవనం యయౌ ॥

ముకుందుని తుదిశిష్యుండగు మానకారుండు ప్రాయోపవేశ సమయంబునందొక స్త్రీని గుఱించి యాలోచించుచుండుటంజేసి భూపతికుమార్తెయగు 'మీరా' (మీరా బాయి) గ జన్మించెను. ఆమె మధ్వాచార్యుల శిష్యురాలై శ్రీకృష్ణుని భక్తురాలగును ఓ శౌనకా! ఆవిధంబుగ కలియుగమునందు అక్బరు భారత దేశమును పరిపాలించు కాలమునందు సంస్కృతేతర భాషలగు హిందీ మొదలగు వానియందు సాహిత్యము మతము మున్నగువానియందు గొప్పకృషి జరుగగలదు. సుమారు అర్ధశతాబ్ది పర్యంతము ధర్మపరిపాలనము గావించిన పిదప అక్బరు తన శిష్యులందఱితో గూడి వైకుంఠమున కేగును.

శ్లో॥ సలోమ తనయస్తస్య కృతం రాజ్యం పితుస్సమమ్ ।
ఖుర్దకః తనయస్తస్య దశాబ్దంచ కృతం పదమ్ ॥

శ్లో॥ చత్వారస్తనయాస్తస్య నవరంగోహి మధ్యమః ।
పితరంచ తథాభ్రాతౄన్ జీత్వారాజ్యమచీకరత్ ॥

శ్లో॥ పూర్వజన్మని దైత్యోఽయం అంధకోనామ విశ్రుతః ।
కర్వభూమ్యాం తదంశేన దైత్యరాజాజ్ఞయా యయౌ ॥

శ్లో॥ తేనైవ బహుధామూర్తిః భ్రంశితాశ్చ సమంతతః ।

శ్లో॥ దృష్ట్వాదేవా సదాఽగత్యకృష్ణ చైతన్యమబ్రువన్ ।
భగవన్ దైత్యరాజాంశః సజాతశ్చ మహీపతిః ॥
భ్రంశయిత్వా సురాన్ వేదాన్ దైత్యయక్షం వివర్ధతే ।



ఇతిశ్రుత్వా సయజ్ఞాంశః నదీహోపవనేస్థితః ।
శశాపతందురాచారం యథా వంశక్షయోభవేత్ ।
రాజ్యమేకోన పంచాశత్ కృతంతేన దురాత్మనా ॥

ఈ ఆర్యభూమిని అక్బరు కుమారుడగు సలోమా (సలీమ్) తన తండ్రివలెనే ధర్మయుక్తముగ పరిపాలించును. అతని కుమారుడగు ఖుర్దాకా ( షాజహాన్ ) పదిసంవత్సరములు పరిపాలించును, ఖుర్దాకా యొక్క నలుగురు కుమారులలో నొకడగు నవరంగుడు (ఔరంగజేబు) తండ్రిని సోదరులను హతమార్చి సింహాసనము నాక్రమించును ఇతడు తన పూర్వజన్మమునందు పురాణఖ్యాతి నార్జించిన యంధకాసుర నామధేయుడగు రాక్షసరాజయి యుండెను. అసురరాజగు బలిచక్రవర్తి తనకత్యంతాభిమానపాత్రుండగు స్నేహితుండును, ధర్మనాశకుండును నగు కలియొక్క చేష్టలను ప్రేరేపించు నుద్దేశ్యముతో నీకర్మభూమియందు జన్మించుమని యాదేశించును. దానంజేసి భారతదేశము నందవతరించును అందుచే ఆత్యమత ద్వేషకుడగు ఔరంగజేబు లెక్కలేనన్ని విగ్రహములను నిర్దాక్షిణ్యముగ పగులగొట్టి దేవతలను వారలను మూర్తివిహీనుల గావించును ఇదియంతయు జూచిన దేవతలు బెంగాలునందలి గంగానదీ తీరమునందున్న (నవద్వీప) నదీహా ఉద్యానవనమునందు వసించు సనాతన ధర్మరక్షకుడగు శ్రీ చైతన్యుని దర్శించి కలి ప్రేరేపితమగు ఔరంగజేబుయొక్క చేష్టలనుగూర్చి "ఓ దయామయా! ఒక రాక్షసుండు రాజ్యరికము జేయుచు దేవతలను వేదము

లను సర్వనాశనము చేయుచు నీ భూమండలము న దసుర ప్రవృత్తిని ప్రేరేపించుచున్నాడ'' ని మొరలిడుదురు. యఃజ్ఞాం శగా ప్రసిద్ధుఁడగు శ్రీ చైతన్యులవారు దుర్మార్గుండగు నవరంగుని (లోరంగజేబును) శపియింతురు. నవరంగుడు నలువదితొమ్మిది వత్సరములు పాలించును. శ్రీ చైతన్యుని శాపకారణమున ముకుళ (మొఘల్) వంశము నాశనమగును.

శ్లో॥ సేవా జయోనామ నృపః దేవపక్ష వివర్ధనః।
మహారాష్ట్ర ద్విజ స్తస్య యుద్ధ విద్యా విశారదః
హత్వాతం చ దురాచారం వత్పుత్రాయచ తత్పదమ్
దత్వాయయౌ దాక్షిణాత్యే దేశేదేవ వివర్ధనః॥

శస్త్రాస్త్ర పారంగతుడును మహారాష్ట్ర బ్రాహ్మణుడు (దాదాజీ జ్ఞానదేవ్) నగు ఆచార్యుని చేత యుద్ధతంత్రముల నెఱింగు సేవాజయ (శివాజీ) మహారాజు దేవతలక్షేమమును కోరినవాఁడై నవరంగునిచంపి నవరంగుని కుమారుండగు అలోమా (మొదటి ఆలం) కు అప్పగించి దక్షిణ హిందూదేశమును చేరును.

శ్లో॥ అలోమానామతనయః పంచాబ్దం తత్పదంకృతమ్।
తత్పశ్చాత్ మరణంప్రాప్తః విద్రఘేనరుజామునే।
విక్రమస్య గతేరాజ్యే స ప్తత్యు త్తరకంతకం।
జ్ఞేయం స ప్తదశం విప్రయదా లోమామృతింగతః॥



ముకుళవంశమునకు తుదివాడనదగు అలోముఁడు గాద్యమును అయిదు సంవత్సరములు పరిపాలించి రాచపుండుచే బాధింపబడి విక్రమశకము 1770 (క్రీ.శ. 1712) నందు మరణించును

శ్లో॥ తాలనస్య కులేజాతః మ్లేచ్ఛో ఫలఋషోబలీ।
ముకులస్య కులంహత్వా స్వయంరాజ్యం చకారహ।
దశాబ్దంచకృతం రాజ్యంతేన భూపేన భూతలే।
శత్రుభిః మరణంప్రాప్తః దైత్యలోక ముపాగమత్॥
మహామదః త త్తనయః వింశత్యబ్దం కృతంపదం।
తద్రాష్ట్రే నాదరోనామ దైత్యాదేశ ఉపాగమన్।
హత్వాఽర్యాంశ్చ సురాన్ జిత్వాదేశం ఖురజమ్యయౌ॥

ద్వాపరయుగాంతమునందు జరిగిన మహాభారత యుద్ధమున శివశాప ఫలితముగా పాండవమధ్యముఁడగు భీమసేనుఁడు మ్లేచ్ఛనాయకుఁడుగను, పృధ్వీరాజుయొక్క సడావాలిగుడగు తాలనునిగా జన్మించును. తాలన వంశీయుడైన పరాక్రమశాలి, ఫలఋషుడను మ్లేచ్ఛుడు ముకుళవంశమును అంతరింపజేసి పది సంవత్సరములు పరిపాలించును. అతఁడు గన శత్రువులచే నిహతుఁడగును. అతని కుమారుడగు మహామాద యిరువదియైదు సంవత్సరములు పాలించును. ఆ సమయమున నాదర (నాదిర్షా) యను గొప్ప రాక్షసుఁడు ఆర్యావర్తముపై దండెత్తి యార్యులను హతమార్చి దేవతలను జయించి (గుడిగోపురములను పాడుచేసి) తన స్వదేశంబగు ఖురజమునకు చేరును.

శ్లో॥ ఇత్యుక్తం వచనేతస్మిన్ గురుండాః కాలనోదితాః ।
స్వసైన్యైశ్చక్షయం జగ్ముః వర్షమాత్రాన్తరేఖిలాః ।
సర్వేత్రింశ స్సహస్రాశ్చ ప్రయయుః యమమందిరే ।
వాగ్గగడైః సచభూపాలః వాడిలోనాశమాత్పవాన్ ।
గురుండో నవమః ప్రాప్తః భేకలోనామ వీర్యవాన్ ।
న్యాయేనకృతవాన్ రాజ్యం ద్వాదశాబ్దం ప్రయత్నతః ।
ఆర్యదేవేచ తద్రాజ్యం బభూవ న్యాయశాసతి ॥

ఇది యెరింగిన శ్రీ చైతన్యస్వామి "మురవంశము పేరుతో నావిర్భవించిన వారందఱును హతులగుదురుగాక !" యని శపించును. ఆ శాపఫలితముగ పదమూడువేల మంది గురుండలును వారి రాజగు వాడ్డిలునితో సహా ఒక సంవత్సర కాలమున సైనికతిరుగుబాటుచే మరణించెదరు. తొమ్మిదవ గురుండి అయిన భేకలుఁడు శక్తి సామర్థ్యములు కలిగి యీ ఆర్యభూమిని పదిరెండు వత్సరములు పరిపాలించును.

శ్లో॥ లార్డలోనామ విఖ్యాతః గురుండో దశమోహితః
ద్వాత్రింశాబ్దంచ తద్రాజ్యం కృతంతే నైవర్ధామణా ।
భూయోదశేగురుండాశ్చమౌనా యేకాదశైవతు ।
శతాన్యర్ధ చతుర్థాని భవితారస్త్రయోదశ ।
గురుండా వృషలైస్సార్ధ భోజ్యాస్తే మ్లేచ్ఛజాతయః ॥

గురుండలలో కడపటివాఁడును, పదియవవాఁడును, ధార్మికచింతన కలవాడును నగు లార్డలప్రభువు ముప్పదిరెండు సంవత్సరములు పాలించి స్వర్గలోకము చేరును *

* భవిష్యత్పురాణమునందు ఖచ్చితముగ గురుండల పరిపాలన మేసంవత్సరమున ముగియునో తెలుపకయే తరు



వాత పాలించు వంశమునుగూర్చి చెప్పబడియున్నది. కాని- శ్రీ భాగవతమునందును, బ్రహ్మాండ పురాణమునందును ; భవిష్యత్పురాణమున కనుబంధములై గురుండలను గూర్చి వారి తరువాత వారిని గూర్చియు స్పష్టముగ చెప్పుచున్నవి. వారెవరో బోధపడుట లేదు. భాగవతములోని తుదిస్కంధము నందలి ప్రథమాధ్యాయమునందు ఏడుగురు అభిరలు, ఎనమండ్రు యవనులు, పదినలుగురు తురుష్కులు, పదిమంది గురుండలు, పదునొకండు మౌనులు ఒకవేయి తొంబదితొమ్మిది సంవత్సరములు పాలింతురని చెప్పుచున్నది. కాని- బ్రహ్మాండ మహాపురాణమునందు గురుండులు మాత్రమే మూఁడువందల సంవత్సరములు పాలింతురని గలదు. ఆ విధముగా క్రీ.శ. 1783 నుండి కలికథవద్ద గురుండల పరిపాలన ప్రారంభమై 200 సం॥ సాగునని భవిష్యత్పురాణము బ్రహ్మాండపురాణము చెప్పుచున్నవి.

సూత ఉవాచ :—

శ్లో॥ పురాచైత్రరథేదేశే నానా జననిషేవితే ।
వసంతసమయే ప్రాప్తే క్రీడాన్త్యత్ర దివాకరః ।
మంజుఘోషాచ సర్వేశ్యా శుకస్థానే సమాగతా ।
దృష్టవాతం సుందరం బాలం మోహనాయ సముద్యతా ।
గీతానృత్యాది రాగాంశ్చకృత్వా సా కామవిహ్వలా ।
ప్రాంజలిం ప్రణతా బద్ధ్వా పునస్తుష్టావ తంమునిమ్ ।
తదాశుకస్తు భగవాన్ పద్యం స్తుతిమయం శుభమ్ ॥

శ్రుత్వాప్రసన్న హృదయః వరంబ్రూహీతి సోఽబ్రవీత్ ।
సా తుశ్రుత్వాశుభం వాక్యం ప్రోవాచ శ్లక్ష్ణయాగిరా ॥
పతిర్మే భవహేనాయ శరణాగతవత్సలా ।
ఇతిశ్రుత్వా తు వచనం తథాకృత్వా తయాసహ ।
సరేమే మునిశార్దూలః శుకో విజ్ఞాన కోవిదః ।
తయోస్సకాశాత్ సంజజ్ఞే మునిర్నామ సుతోఽనయోః ॥

సూతుడిటుల చెప్పుచున్నాడు- ఒకప్పుడు చైత్రరథ పట్టణమునందు దేవతలందఱును వసంతోత్సవము సంతోషమునందుండగ మంజుఘోషయను దేవదాసి శుకమహర్షి ఆశ్రమమును సందర్శించును. ఆ మహర్షి అందచందముల గాంచి మోహపరవశురాలై తన చాతుర్యమును ప్రయోగించుచు నాతని పాదముల చేత గ్రోలి పరిగ్రహింప ప్రార్థించును. ఆ మహర్షి ఉపనిషత్ విఖ్యాతమైన బ్రహ్మనిష్ఠ ననుసరించుచున్నను ఆమెకు వరమునొసంగి తన్మూలమున "ముని" యను పేరుగల కుమారుని పొందును.

శ్లో॥ తపశ్చాచార బలవాన్ ద్వాదశాబ్దం ప్రయత్నతః ।
తస్మైదదౌ తదాపత్నీం స్వర్ణదేవస్య వైసుతామ్ ॥
కుబేరో రుద్రసహితః సమునిస్తు ముదాన్వితః ।
తథారేమే ప్రసన్నాత్మా తయోర్జాతా సుతోత్తమా ।
కిన్నరీనామ విఖ్యాతా హిమతుంగ సముద్భవా ॥

శుకమహర్షి కుమారుండగు ముని మహర్షియను పది రెండు వత్సరములు ఘోరతపము గావించును. స్వర్ణదేవుడు తనకుమార్తెను వివాహము చేసికొనుమని మునిమహర్షిని



కోరును. పరమశివుడును కుబేరుడును వారి దివ్యాంశలతో ఆ వివాహమును సందర్శించెదరు. ఆ దంపతులకు హిమాలయ శిఖరములయందు కిన్నరియను పేరుగల పుత్రిక కలుగును.

శ్లో॥ తపశ్చాచార సా దేవీరూపయౌవనశాలినీ ।
తదా ప్రసన్నో భగవాన్ శంకారో లోకశంకరః ।
మకరందాయ ధీరాయ దదౌతాం రుచిరాననామ్ ॥

మునికుమార్తెయగు కిన్నరి చాలకాలము తపస్సు చేసి పరమేశ్వరానుగ్రహమున ధీరుడగు మకరందుని పెండ్లియాడును.

శ్లో॥ మునిస్తుశంకరం ప్రాహ దేవదేవ నమోస్తుతే ।
మత్సుతాయై వరందేహి రాష్ట్రవర్ధన ముత్తమమ్ ।
ఇతిశ్రుత్వాశివః ప్రాహగురుడాంతేచ భూతలే ।
మధ్యదేశేచ తే రాష్ట్రం భవిష్యతి సుఖప్రదమ్ ।
త్రిశతాబ్ద ప్రమాణేన తత్పశ్చాత్ క్షయమేష్యతి ।
ఇతిశ్రుత్వా స మునిః హిమతుంగ నివాసకః ।
మకరందేన సహితః తత్రవాస మకారయత్ ।
ఇతితే కథితంవిప్ర పునఃశ్రుణు కథాంశుభాం ॥

ముని పరమశివుని ప్రార్థించి తన కుమార్తెయగు కిన్నరికి వరముల నొసంగుమని కోరును. అంత సదాశివుండు సంతుష్టుండై 'మీ సామ్రాజ్యము గురుండుల పరిపాలనాంతరము మధ్యదేశమున మూండు శతాబ్దములు వర్ధిల్లగల

ద'ని యనుగ్రహించును. అంతట మునిమహర్షి జామాతయగు మకరందునితో కూడ హిమాలయములయందు నివసించును.

ఓ శౌనకా! తదుపరిచరిత్రమును వినుము.

శ్లో॥ లార్ధలే స్వర్గతే ప్రాప్తే మకరందకులోద్భవాః ।
ఆర్యాః ప్రాప్తాః తదామౌనాః హిమతుంగ నివాసినః ।
బభ్రువర్ణే సూద్రమనసః వర్తులాదోర్ఘ మస్తకాః ।
ఏవం లక్షశ్చ సంప్రాప్తాః దేహలయ్యా బోద్ధమార్గరాః ।
ఆర్జింకో నామవై రాజా తేషాం తత్ర బభూవహ ॥

గురుండలలో నాఖరివాడగు లార్ధల మహారాజు గతించిన తదుపరి మకరందుని వంశీయులగు మానులు * హిమాలయ ప్రాంతములనుండి వచ్చి ఢిల్లీని ముట్టడించి ఆర్జిక మహారాజునకు పట్టముగట్టుదురు వారుకోలతలను,సన్నని ముక్కును గుండ్రని ముఖమును ఎర్రని శరీరఛాయను కలిగియుండి పుట్టుకచే నార్యులైనను ఆచార వ్యవహారముల యందు బౌద్ధులుగ నుందురు.

శ్లో॥ తస్యపుత్రో దేవకర్ణః గంగోత్రగిరి మూర్ధని ।
ద్వాదశాబ్దం తపోఘోరం తేపే రాజ్యవివృద్ధతే ।
తదా భగవతీ గంగా తపసా తస్యధీమతః ।
స్వరూపం స్వేచ్ఛయా ప్రాప్య బ్రహ్మలోకం జగామహ ॥

---

* ఈ జాతివారు నేడు హిమాలయములయందు గలరనియు, వారికి మనవలెగాక బొడ్డు పద్మమువలె విచ్చియుండుననియును, మనవంటివారితో మాటలాడుటకు విముఖులనియు నాప్రాంతము దర్శించినవారు చెప్పుచుండగా వినుచుందుము.



ఆర్జకుని కుమారుడగు దేవకర్ణుడు గంగానదీ జన్మస్థలమగు గంగోత్రిచెంత పండ్రెండు వత్సరములు తనయొక్క రాజ్యవిస్తీర్ణమునుగూర్చి ఘోరతప మాచరింప శ్రీ గంగాదేవి ప్రసన్నురాలై బ్రహ్మలోకమున కరుగును.

ఆవిధముగా కృతయుగమునందు మూడవపాదమున భగీరథుడు భూమండలమునకు గొనివచ్చిన గంగానది దేవకర్ణుని పరిపాలనాకాలమున పూర్తిగా నెండిపోవును. దేవీ భాగవతమున వారణాసి బృందావనము తీర్థములు తక్క మిగిలిన తీర్థములతో గూడి వైకుంఠమున కరుగునని పేర్కొనబడినది (చూ. 9 స్కం. 8 అ.)

కాని — పుష్యమిత్రుడను మహారాజు విక్రమశకము 2772 (క్రీ శ. 2714) నందు పూర్వపు విక్రమాదిత్యునివలె సకలతీర్థములను క్షేత్రములను మరల ప్రసన్నతగలవిగా చేయును.'' — అని ముగించిరి.

శ్రీ సుబ్రహ్మణ్యశాస్త్రికి గల సందేహములు నివృత్తియై స్వామి పాదములపై బడి యనుగ్రహింప వేడుకొనెను. అంత నాతని కిష్టదైవ మంత్రోపదేశము గావించి కృతార్థుని జేసి యాతని పునర్జన్మరహస్యమును వివరించిరి.

శ్రీస్వాములవారు మరుదినంబున యటనుండి బయలుదేరి కందిమల్లయ్యపల్లెకు జేరిరి. తదనంతరము వారు మఠమునందు భక్తులొసంగిన సువర్ణాభరణములతోడను రజిత వస్తు

వులతోడను శోభాయమానముగ నలంకరింపబడుచుండుటచే చూచువారలకు కనులపండువుగా నుండజొచ్చెను.

## చోరుల దృష్టి హరణము.

స్వామి మఠమునకువిచ్చేయు భక్తులయందొకనికి యా సువర్ణాభరణాదుల గాంచుటచే కన్నుగుట్టి వాని నెట్లయినను దొంగిలింపవలయునను సంకల్పముదయించెను. శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారు దేశసంచారార్థులై వెడలిన సమయము నందట్టి కార్యక్రమమును నిర్వహింపనెంచెను. ఇట్టి స్థితియందు స్వాములవారు సంచారములను విరమించుకొని మఠమునందే స్థిరముగనుండ సంకల్పించిరని మిగిలిన యంతేవాసులవలన యెఱింగి మిగులవగచి వాని నెట్లయినను నపహరింపవలయునని యత్నము చేయసాగెను.

ఆ చోరభక్తునకు కొందఱు దొంగలతో పరిచయము కలదు. ఒక దివసంబునందాతఁడు తన మనోగతాభిప్రాయమును తన మిత్రుల కెఱింగించెను. అంత వారియందొకఁడు 'నేఁడు అమావాస్య కన్నుపొడుచుకొనినను మన మితరులకు కానరానంత కటిక చీకటిగ నుండునుకాన యీ రాత్రియే దొంగతనమునకు మిక్కిలి యనుకూలముగ నుండు'నని పలికెను. మిగిలినవారలను వల్లెయని యానాటిరేయి దొంగతనము గావించుటకు తగు సన్నాహముల గావింపదొడంగిరి.

ఆ దినమునందు స్వాములవారు అమావాస్య యగుటంజేసి కాలాతీత మగుపరకును పూజలుగావించి మఠము



నకు తాళము వేయించి యింటికివచ్చి శిష్యులను గాంచి "నాయనలారా! మన మఠమునందీనాటిరేయి యొకవింత జరుగనున్నది. మీ రందఱును ఆ విశేషమును సూర్యోదయానంతరము చూడగలర"ని దెల్పి భోజనాదుల ముగించుకొని సుఖనిద్ర పొందిరి.

అందఱును గాఢనిద్రయందుండు సమయమునందు చోరులు మఠమునకు కన్నము బెట్టి మఠమునందు ప్రవేశించి దేదీప్యమానంబులగు దీపముల వెలుఁగునందు విగ్రహముల కలంకరింపఁబడియున్న బంగారునగలను శఠగోపమును, తదితర రజిత పాత్రాదులను మూటగట్టి యా మూటను చోరశిష్యుని శిరముపైనుంచి, వారెల్లరును కలిసి మఠమునుండి పారిపోవు యత్నమున కన్నముచెంతకు చేరిరి. కాని వారలకు కన్నము గన్పట్టదయ్యెను. ఎటుపోవుటకును దోచక తమ దుస్థితికి కడుంగడు చింతించుచు నటనే యుండిరి. వస్తువుల మూటయొక్క భారము క్రమాభివృద్ధి చెందుటవలన నా బరువును భరించనేరక నయ్యది దైవశక్తియని గమనించకయె దొంగ క్రింద పారవైచెను. తత్ఫలితముగ వానికి దుర్భరమగు శిరోవేదనము ప్రారంభమయ్యెను. అచ్చోట యఖండముగ వెలుంగుచున్న జ్యోతియును వారలకు గన్పట్టదయ్యెను. ఒకరినొకరు చూచుకొనజాలని స్థితికి వచ్చుటచే తమకు అంధత్వము ప్రాప్తించినదని గ్రహించిరి. ఇంతలో తెల్లవారెను.

శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారు బ్రహ్మముహూర్తంబున యథావిధిగ మేల్కాంచి స్నానసంధ్యానుష్ఠానములు దీర్చుకొని తన శిష్యులకు గ్రామపెద్దలను కొనిరండని యాజ్ఞాపించెను. స్వాములవారి పిలుపు నందుకొనిన గ్రామపెద్దలు వారివారి స్వకార్యములను సహితము విడచి వెనువెంటనే స్వామిని దర్శించిరి. అంత స్వాములవారు వారలనెల్ల దోడ్కొని మఠంబునకు విచ్చేసి తాళములను తీయించిరి. అందు అంధులైన దొంగలనుజూపుచు స్వాములవారు పెద్దలతో "నాయనలారా! దైవబలము నెఱుంగక యీ మూఢులు దొంగతనము చేయుటకు వచ్చి తమ దృష్టిని పోగొట్టుకొనిరి. వారలకీ ప్రాయశ్చిత్తము జరుగవలసి యుండుటచేతనే బుద్ధిః కర్మానుసారిణి యనుభంగి నిట్టి తలంపు కలిగెను." అని శాంతచిత్తులై పలికిరి. అంత నా పెద్దలు దొంగలనుగాంచి "ఇదియేమిపనిరా? దొంగతనము చేయుటకు స్వాములవారి మఠమే దొరికినదా?" యని గర్జించి వారలను స్థంభములకు కట్టించి దండింపసాగిరి. అంత నా దొంగలు "అయ్యా! మీరెన్ని కొట్టినను ప్రయోజనము శూన్యము. మా తనువులిట్టి దండనలకు అలవాటుపడినవి. మా యజ్ఞానవశమున స్వాములవారి మహాత్మ్యము నెరింగియు దొంగతనముచేయ సాహసించి కండ్లు పోగొట్టుకొంటిమి. ఇక నెన్నడును దొంగతనములు చేయు నవకాశము లేకుండగ స్వాములవారు శిక్ష విధించియే యుండిరి. ఇక



మమ్ము దండించవలదని" పలికిరి. అంత దయార్ద్రహృదయులగు శ్రీ స్వాములవారు వారిని విడిపించిరి.

## దృష్టిప్రదానము.

అంత నా చోరులు శ్రీ స్వాములవారి పాదములపై బడి తమ తప్పులను మన్నించి తిరుగ దృష్టిని ప్రసాదింపుడని ప్రార్థింపజొచ్చిరి. స్వాములవారు కొంతతడవు ఆలోచించి వీరలకు దృష్టిలేనిచో వీరి కుటుంబములు అన్నాహారములు లేక బాధపడగలరని భావించి దయతలచి వారల నూరడించి పీఠము చెంతకు గొనిపోయి సకలజన సమక్షమున పీఠము చెంతగల విభూతిని దొంగల నేత్రములపై నద్దెను. తన్మాత్రమున వారలదృష్టి యెప్పటియట్ల గన్పట్ట మిగుల సంతసమున శ్రీ స్వాములవారి పాదములపై బడి మాటిమాటికి వందనములు గావింపదొడంగిరి. వారియందు నగలమూట నెత్తుకొనిన శిష్యపరమాణువు శిరోవేదన భరించజాలక 'తండ్రీ! నేను మీ శిష్యుడనై యుండియు, ధనకాంక్షచే అపచారము చేసితిని. సంగ్రహించిన వస్తువులమూటను వీరెల్లరు నా శిరముపై నుంచిరి. ఆమూట తమ మహిమచే క్షణక్షణము భారము హెచ్చుచుండ దానిని భరింపజాలక మూర్ఖుండనై క్రింద పాఱవైచి దేవున కపచారము గావించితిని. తన్మూలంబున భరింపజాలని శిరోవేదనము కలిగి బాధించుచున్నది. దయతో నాదొసగును మన్నించి శిరో

వేదనమును హరింపుడ'ని వేడుకొనఁగ స్వామి వానిశిరముపై విభూతిని పోఁత్తించెను. అంత వాని శిరోవేదనము మటుమాయమయ్యెను. నాటినుండియు వారు చోరవృత్తికి స్వస్తి చెప్పి యవకాశము లభించునపుడెల్ల మఠమునందే కాలము గడుపుచు శ్రీ స్వామివారి ఉపదేశములను వినుచు భక్తులుగా మారిరి.

# పట్టాభిషేక ప్రకరణము



## సమాలోచనము.

శ్రీ వీరబ్రహ్మేంద్రస్వాములవారు తామెంచిన కార్యక్రమము చాలవరకు ముగిసినదని భావించి సమాధినిష్ఠయందుండ సంకల్పించుకొని; భార్యాపుత్రులను జూచి "నాకిక భూమిపై నుండుటకు ఇష్టము లేకున్నది కొలది దినములలో సమాధినిష్ఠకు బోవ సంకల్పించితిని. దానంజేసి పీఠాధిపత్యమునకు నా జ్యేష్ఠపుత్రుడయిన గోవిందాచార్యులు అర్హుడని తలంచుచున్నాను. అతనికి పట్టాభిషేకము చేయుటయందు మీయందెవరికేని యభ్యంతరములుండుచో వానిని వివరింపుడ"ని పలికెను. అంత గోవిందమ్మగారు మిగుల దుఃఖించుచు "స్వామీ! స్త్రీణాం పతిరేవ దైవము. పతివియోగము భరింపరానిది. మీరు నన్ను విడచి సమాధియందుండ నా జీవితము దుర్భరమగును. దానంజేసి మిమ్ము అనుసరించునటుల వరమును ప్రసాదింపుడ"ని కోరెను. అంత స్వాములవారు గోవిందమ్మగారిని గాంచి "సౌభాగ్యవతీ! నీవు బిడ్డలను కనిపెట్టుకొని యుండవలయును. నీపై చాల గురుతర బాధ్యత నిలిపి నేను సమాధికి పోవుచుంటిని. ఇట్టితఱి నీవు చింతింపరాదు.

'అంతవంత ఇమే దేహాః' (గీ 2-18)

ఈ దేహములు అనిత్యములు. ధర్మప్రబోధము కొరకును, మానవులయందు అసురసంపదను హరించుటకును మన

మవతరించి యుంటిమి. అందు నా కార్యక్రమము ముగిసినది'' అని పలికెను.

అంత గోవిందాచార్యులు తండ్రికి నమస్కరించి "తండ్రీ! నాకు తమరు పట్టాభిషేకముచేయ సంకల్పించిరి. కాని పీఠాధిపత్యమును నిర్వహించు శక్తి సామర్థ్యములు తపోబలము నాయందు గల్పట్టవు. సమస్త వేదాంతరహస్యములు సిద్దయ్యకు బోధించి, అతనిని మీయంతవానిగ జేసి యుండిరి. నాకు సంసార సాగర మీదుటయే దుర్భరముగ నున్నది. అట్టియెడ పీఠాధిపత్యమును నిర్వహింపజాలను. దానంజేసి సర్వసిద్ధులను పొందిన సిద్దయ్య మాకు జ్యేష్ఠ సోదరతుల్యుండు గాన యాతనికి పట్టాభిషేకము శ్రేయమని విన్నవించుకొను చుంటిమ''ని పలికెను.

అంత స్వాములవారు మందహాసము జేయుచు "కుమారా! నీ యుదాత్త భావములకు మిగుల సంతసించుచుంటిని.

ప్రియోహిజ్ఞానినోత్యర్థ మహంసచ మమప్రియః
(గీత 7-17)

జ్ఞానికి నేను ప్రియుండను. జ్ఞాని నాకు ప్రియమైన వాడు. నీయొక్క శక్తి సామర్థ్యములు నే నెఱుంగుదును. పీఠాధిపత్యము సంప్రదాయము ననుసరించి నీకే చెందును. నీకును తెలియని విషయములు లేవు. సోదరతుల్యుండగు సిద్దయ్య నీవు తలంచినపుడెల్ల వచ్చి నీ కండదండలుగ నుం



డును.'' అని పలికెను. అంత కుటుంబసభ్యు లెల్లరును మిగుల ముదమందిరి. గోవిందమాచార్యుల కోరిక పై శ్రీ స్వాములవారు సర్వశాస్త్ర విధానమును వివరించి మరణ కాలము నెరుంగు పద్ధతులను ఛాయాపురుష లక్షణములను వివరించి తృప్తిపఱచెను.

## అమ్మవారి యాగమనము.

కందిమల్లయ్య పల్లెయందు స్ఫోటకము తీవ్రరూపము దాల్చెను. గృహిణులందరును గ్రామదేవతయగు పోలేరమ్మకు చలిది నైవేద్యములను బెట్టుచుండిరి. వీరబ్రహ్మము గారి ధర్మపత్నియగు గోవిందమ్మగారు బిడ్డలున్న యింటి యందు చలిది నైవేద్యము పెట్టుట శ్రేయమని భావించి స్వాములవారింట లేని సమయంబునందిల్లంతయు నలికి ముగ్గులుపెట్టి స్నానముచేసి గతదినమున వండియుంచిన చలిది అన్నమునందు పెరుగుకలిపి దానినొక విస్తరియందు పడ్డించి వంటగది యందొక మూల గోడకు చంద్రాకారముగ పసుపుపూసి కుంకుమబొట్లు బెట్టి సాంబ్రాణి పొగవేసి నైవేద్యము చెల్లించుట కుద్యుక్తురాలైరి. అంతలో స్వాములవారు ఇంటికేతెంచి తనభార్య చేయుచున్న పనికి నవ్వుకొనుచు "దేవీ! అమ్మవారికి నైవేద్యము పెట్టవలయునను సంకల్పము నీయందు దయించుట నే నెరుంగుదును. నేను ఇంటికివచ్చు సమయాత్పూర్వము నైవేద్యము నొసం

గుట పూర్తిగావించ వలయునని భావించితివి. కాని— నేను ప్రతిదినము ఇంటికివచ్చు సమయమునకంటె ముందుగనె వచ్చియుంటిని. నీకు పోలేరమ్మకు భోజనము పెట్టవలయు ననెడు సంకల్ప ముండినచో ఆమెను స్వయముగ రప్పించి యుందును. ఇపుడైనను మించిపోయినదిలేదు. నీ యభిలాష దీర్చుటయే నా కానందమును గూర్చును. దానంజేసి నీవు వండదలచిన పిండివంటల నన్నిటిని త్వరలో పూర్తిచేయుము. ఈ దినమున మనతో భుజింపకర్నూలు నవాబు వచ్చును. పోలేరమ్మ మనతో సహపంక్తిని భోజనము చేయగలదు'' అని పలికెను. అంత గోవిందమ్మగారు పోలేరమ్మ దర్శనము కానున్నదని మిగుల యానందించి రకరకముల పిండివంటకములను తయారుచేసెను.

వీరబ్రహ్మముగారి యింటికి పోలేరమ్మ స్వయముగ భోజనమునకు వచ్చుననెడు వార్త క్షణములో గ్రామమంతయు ప్రాకినది. ఆవింతను గాంచనెంచిన ప్రజలు తండోపతండములుగ రాదొడంగిరి. ఆ సమయమునందె కర్నూలు నవాబుకూడ ఆ మార్గమున పోవుచు ఈ వింతవార్తను విని తన ప్రయాణమును రద్దుచేసికొని మఠమునకు విచ్చేసెను. గోవిందమ్మగారు వంటపూర్తియగుట భర్త కెఱిగింప ''దేవీ! పోలేరమ్మకు ఒకవిస్తరియందు వడ్డించి తదనంతరము నాకును కర్నూలు నవాబుగారికిని మన బిడ్డలకును, శిష్యులకును వడ్డించుము''ని పలికెను. గోవిందమ్మగారు స్వామి యాజ్ఞాను



సారము వడ్డనము గావించిరి. వింతజూడవచ్చిన ప్రజలు ఏమిజరుగునోయని నిశ్శబ్దముగనుండిచూచుచుండిరి. ఇంతలో పోలేరమ్మ ఒక వృద్ధతాపసివలె స్వాములవారి చెంతకు వచ్చి నిలుబడెను. స్వాములవా రామెనుజూచి ''తల్లీ! మీయమ్మ నీకొఱకేదియో ప్రేమమీర వంటకము గావించినది. దానిని భుజించి ఆమెకు తృప్తిని కలిగింపుము'' అని పలుక పోలేరమ్మమాట మాఱుమాటలాడక వారితో సహపంక్తియందు కూర్చొని భోజనము చేసెను. భోజనానంతరము పోలేరమ్మ ''తండ్రీ! నాకిక యనుజ్ఞ యిచ్చినచో పోయివచ్చెద''నని పలుక స్వాములవారు ''బిడ్డా! నేనిక కొలది కాలములో సమాధి నేగ నుంటిని నా రెండవకుమారుఁడు పోతులూరి ఆచార్యునకు నీవలన నొక యుపకారము జరుగవలసియున్నది. కనుక మా గోవింద తన మనసునందు నిన్ను ధ్యానించినపుడు వచ్చి యామె చెప్పునది చేయుము''ని యడిగెను. దానికి పోలేరమ్మ యంగీకారమును దెలిపి జనులెల్లరును జూచుచుండ నదృశ్యమయ్యెను. కర్నూలు నవాబు విస్తుపోయి స్వాముల వారికి పాదాభివందనము గావించి యనేక విధంబుల బ్రస్తుతించి సెలవుగొని వెడలిపోయెను. గ్రామవాసులు పోలేరమ్మను గాంచగలిగిన తమయదృష్టమునకు మిగుల యానందించుచు శ్రీ స్వాములవారిని వేనోళ్ళ పొగడుచు తమ తమ నిలవుల కరిగిరి.

## పట్టాభిషేకము.

శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారు తమ జ్యేష్ఠకుమారులగు గోవిందాచార్యులవారిని కందిమల్లయ్యపల్లె మఠమునకు అధిపతులుగ పట్టాభిషేకము జేసి తమకుగల ముప్పదిరెండు బిరుదముల నొసంగుటకు వైశాఖశుద్ధ సప్తమీ గురువారము ప్రశస్తముగనున్నదని సుముహూర్తమును నిర్ణయించి తాళపత్రములపై శుభలేఖలను వ్రాయించి భక్తాదులందఱకును పంపిరి.

శ్రీవారి శ్రీముఖమును అందుకొనిన భక్తులు దేశదేశములనుండి తండోపతండములుగ వచ్చుచుండిరి. కందిమల్లయ్యపల్లె పరిసరగ్రామము లన్నియు మిగుల కోలాహలముగ నుండెను. పట్టాభిషేక మహోత్సవమును తిలకించు కౌతుకులగు నవాబులును అరుదెంచి యూరివెలుపల గుడారములను నిర్మించుకొని వేచియుండిరి. కందిమల్లయ్యపల్లె పచ్చని తోరణములతో కలకలలాడుచుండెను. ఎచ్చోట చూచినను మంగళవాయిద్యములు మిగులమోదమును గూర్చుచుండెను. జనులెల్లరు నానందడోలికలయందు తేలియాడుచుండిరి సుముహూర్తము సమీపించెను. ఆసుముహూర్త సమయమునకు శ్రీ స్వాములవారు శాస్త్రోక్తముగ వేదపద్ధతియందు శ్రీ గోవిందాచార్యులవారికి పట్టాభిషేక మహోత్సవము కనులపండువగ జరిపించిరి. ప్రజలానందోత్సాహములతో చిన్నస్వాములవారికి జయజయధ్వనుల గావించిరి.



గోవిందాచార్యులకు పట్టాభిషేకము

పట్టాభిషేక మహోత్సవము జయప్రదముగ ముగిసెను. తదనంతరము సభయొకటి యేర్పాటు కావింపబడినది. ఆ సభయందు శ్రీగోవిందాచార్యులవారు తమ ప్రథమ సందేశము జనులెల్లరకు నందజేయవలయును. శ్రీగోవిందాచార్యులవారు సభాసదుల నుద్దేశించి వేదాంత విషయములు చెప్ప సంసిద్ధులైరి.


"నాయనలారా! బుద్బుదప్రాయమగు జీవితము నుండి తరించుటకు కొన్ని విషయముల ప్రాశస్త్యమును వివరింతును వినుడు.

## లింగవిషయము.

శ్లో॥ లీయతే గమ్యతేయత్ర । యేన సర్వంచరాచరమ్ ।
తతేతల్లింగమిత్యుక్తం । లింగతత్త్వ పరాయణైః ॥

అనఁగా చరాచరాత్మక జగమంతయు దేనినుండి కలిగి దేనియందు అణగిపోవునో అట్టి పరమేశ్వరుఁడే లింగమని భావము. ఇచట లీయమగుటచే మొదటి అక్షరమును, గమ్యమగుటచే రెండవ యక్షరమును తీసికొనఁబడినవి. మఱియు నీలింగము శివపంచాక్షరీ మంత్రమును నిరూపణాకారముగ వివరింపబడెను, ఎట్లన- పంచాక్షరీఛందస్సునందు

శ్లో॥ ఓంకార వదనాదేవి "వా" "య" కార పదద్వయీ ।
"శి" కార దేహమధ్యాచ "న" "మ" కార పదద్వయీ ।
పంచాక్షరీ పరావిద్యా సతారా లింగరూపిణీ ।
శివమంత్రాభిధా శైవీ మమాంగే సుప్రతిష్ఠితా॥



– అనుటవలన ప్రణవమును ముఖస్థానము నందును; నకార, మకారములు పదస్థానమునను; శికారము మధ్యమమునను; వాకార యకారములు భుజస్థానంబులుగను నుండ నాకారముగ లింగమేర్పడి పంచాక్షరీ మంత్రము విశిష్టమై శివలింగ మగును.

ఈమహాలింగమునం దాఱు భాగములు కలవు. అయ్యవి అధఃపట్టిక, అధఃకంఠము, కంఠము, ఊర్ధ్వకంఠము, ఊర్ధ్వపట్టిక (పానపట్టము), ఆద్యప్రకాశిక లేక లింగము లేక శిరము అని యెరుంగుము.

దేవాలయములో ప్రతిష్ఠింపఁబడు లింగములు :-

1) లింగము 2) బేరము 3) శాంకరమని మూడువిధములు. ఇందు శాంకరము శక్తి చిహ్నములతో కూడిన బాణలింగమని యెరుంగుము. మరియు బ్రాహ్మణులు రసలింగమును క్షత్రియులు బాణలింగమును వైశ్యులు స్వర్ణలింగమును, శూద్రులు శిలాలింగమును దేవతార్చనయందుంచి పూజించవలయును. దీనివిషయమై శివపురాణంబున 5-11-18 అధ్యాయములలో చదివియుందురు. పురుషులు స్ఫటికశివలింగమును, స్త్రీలు బలపపు శివలింగమును ధరించ వచ్చును.

## రుద్రాక్ష విషయము.

రుద్రాక్ష చెట్లు నేపాలు దేశము నందలి యడవులయందుండును, రుద్రాక్షపండునందలి గుంజు పులుపుఁగలిగియుం



డుటవలన ఆ దేశవాసులు చింతపండువలె భోజన పదార్థముగ వాడుదురు ప్రతి రుద్రాక్షయును ముప్పదిరెండు ముఖములు కలిగి యుండును. ఒకేముఖముఁగల రుద్రాక్షను ఏకముఖి యందురు. ఇవి లభించుట దుర్లభము. అట్లే ఎక్కువ ముఖములుఁగల రుద్రాక్షలును అరుదుగనే దొరకును. పంచముఖ రుద్రాక్షలు ఎక్కువగా దొరకుచుండును రుద్రాక్షలను విస్తారముగ శరీరమునందు ధరించుచో మనఃస్థైర్యము కలుగగలదు.

శ్లో॥ శిఖాయామేకాస్యం రుద్రాక్షం ధారయేద్బుధః ।
ద్విత్రిద్వాదశ వక్త్రాణి శిరసి త్రీణిధారయేత్ ।
షట్త్రింశద్ధారయేమూర్ధ్ని నిత్యమేకాదశాననాన్ ।
పంచసప్తదశాశ్యాని షట్షట్కర్ణద్వయేవహేత్ ।
షడష్ట వదనాన్కంఠే ద్వాత్రింశద్ధారయేత్సదా ।
పంచాశద్ధారయే ద్ధీమాన్చతుర్వక్త్రాణి వక్షసి ।
త్రయోదశ ముఖాన్బాహ్వోర్ధరే చ్చోడశ షోడశ ।
ప్రత్యేకం ద్వాదశవహేన్నవాస్యాన్మణి బంధయోః ।
చతుర్దశముఖాన్యజ్ఞసూత్ర మష్టోత్తరశతమ్ ॥

– అని ఆగమశాస్త్రంబగు శైవసిద్ధాంత శిఖామణి సప్తయందు చెప్పఁబడియున్నది. దానంజేసి శిఖయందు ఏకముఖ రుద్రాక్ష యొకటియును, శిరమునందు ఒక దివ్యముఖ ఒక త్రిముఖ, ఒక ద్వాదశ ముఖి మొత్తము మూడును, చెవులకు సప్తముఖులును, పంచములును, దశముఖులును, ఒక్కొక్క చెవియందు ఆరు వంతునను; కంఠము నందు

షణ్ముఖములుగాని యష్టముఖములుగాని కంఠమాలగా ముప్పది రెండును; వక్షస్థలమున చతుర్ముఖులు ఏబది మాలగా కూర్చియును; దండలయందు త్రయోదశముఖులు పనాఱు వంతున రెండు చేతులకును, నవముఖులు పండ్రెండు వంతున రెండు ముంజేతులకును; మేనున జందెమువలె పదునాలుగు ముఖములు గల రుద్రాక్షలు మాలగ నూటయెనిమిదియు మొత్తము రెండువందల తొంబది యెనిమిది ధరింపవలయు.

## వి భూ తి వి ష య ము.

గోమయముంబట్టి యెండించి దానిని శివాగ్నియందుంచి పంచాక్షరీ మహామంత్రము చేగాని, ప్రణవము చేగాని; ఆ శివాగ్నియం దాజ్య హోమ మొనర్చిన తదనంతరము దాని యంతట యది చల్లారగ విభూతి యేర్పడును. విభూతి, భసిత, భస్మ, క్షారరక్షా, పరాభూతియనంబరగు షట్ప్రభావ సంపన్నతలు దీనికి గల్గింపవచ్చును. ఇట్టిప్రభావ సంపన్నతం గల్గింప దీనిని పంచబ్రహ్మాత్మకముగ నొనర్చవలయును.

శ్లో॥ ఉత్తమాంగే లలాటేచ చక్రవణ ద్వితీయే తథా।
గళేభుజద్వయే చైవ హృదినాభౌచ పృష్ఠకే।
బాహుయుగ్మేకకుద్దేశే మణిబంధద్వయే తథా।
త్రిపుండ్రమ్భస్మ నాధార్యమ్మూల మంత్రేణ॥

- యను ప్రమాణము ననుసరించి మూలమంత్రము నుచ్చరించుచు విభూతి ధరించవలయును. ఆస్తికు లెల్లను దీనిని గ్రహింపగలర'ని తమ ప్రబోధమును ముగించిరి.



సూర్యాస్తమయానంతరము శ్రీగోవిందయాచార్యుల వారిని ఏనుగుపైగల యంబారీయందు కూర్చుండ నియోగించి మంగళవాద్యములు మిన్నుముట్ట ముప్పదిరెండు బిరుదములను ముప్పదియిద్దరు శిష్యులు ధరించి ముందునడచుచుండ మిగులశోభాయమానముగా నూరేగింపు గావించిరి.

వివిధప్రాంతములనుండి విచ్చేసిన విశ్వబ్రాహ్మణులు తమతమ గోత్రప్రవరల నెఱుంగగోరి మరుదినమున స్వాముల వారిని యడిగిరి. అంత వారు వివిధప్రాంతములనుండి విచ్చేసిన విశ్వబ్రాహ్మణులను తిలకించి "నాయనలారా! మీగోత్ర ప్రవరలు మీరెఱుంగనివి కావు. అయినను మీరు కోరిరి కాన తెలుపుటయందు దోషములేదు. సామర్థ్యముగలవారు వీనిని వ్రాసికొని భద్రపరచుట శ్రేయము" అని పలికిరి. అంత కొందరు వానిని వ్రాసికొన సంసిద్ధులైరి. *గోవిందయాచార్యులవారు గోత్ర ప్రవరను వివరింప దొడంగిరి.

## ఋగ్వేదీయుల సూత్రకర్తలు

సానగబ్రహ్మర్షి తన ధర్మపత్నియగు ఆదిశక్తియందు అయిదుగురు పుత్రులను పొందెను. వారియందు జ్యేష్ఠుండగు ఉపసానగ ఋషి తక్క తక్కంగలవారలు గృహస్థా

---

* తమిళమునందు రామలింగ చెట్టియార్ గారు వ్రాసికొనిన ప్రతిని ఆధారముగా తీసికొంటిని.

క్రమమును స్వీకరించిరి. వీరలందు ప్రతి యొక్కరును సుత పంచకమును పొందిరి. ఆ బిడ్డల యందు జ్యేష్ఠులెల్లరు సూత్రకర్తలైరి.

* మూలపురుషుడగు సానగబ్రహ్మర్షి సానగ సూత్రమునకు సూత్రకర్త యయ్యెను.

సానగబ్రహ్మర్షి రెండవ కుమారుడగు విభ్రాజముని యొక్క సుతపంచకమునందు జ్యేష్ఠుడగు మన్యుపతి సూత్రకర్త యయ్యెను. అట్లే మూడవ కుమారుడగు కశ్యపుని యొక్క జ్యేష్ఠపుత్రుండు సమంతసూత్రమునకును; నాలుగవ కుమారుండగు మనువిశ్వకర్మయొక్క పెద్దకుమారుడు వసశ సూత్రమునకును; కడగొట్టు పుత్రుండగు విశ్వాత్మకుని మొదటి కుమారుడు సుయతుసూత్రమునకును కర్తలైరి.

ఈ అయిదు సూత్రములవారును ఋగ్వేదీయులనంబడుదురు. ఈ అయిదు సూత్రములు ఏ ఏ యింటిపేర్లవారు ఎట్లు చెప్పుకొనవలయునో క్రమముగా వివరింతును.

## ఋగ్వేదీయుల గోత్రప్రవరలు

### —: 1. సానగ సూత్రము :—

అలమండవారును, కడియపువారును, కొండూరివారును, దండిలవారును, పోతులూరివారును. మండావారును నొక్కే గోత్రప్రవర కలిగి యుందురు. వారలెల్ల "సానగ బ్రహ్మర్షిః। ఉపసానగ - విభ్రాజ - కశ్యప - మను - విశ్వ



కర్మ - విశ్వాత్మక । పంచార్షేయ ప్రవరాన్విత । ఋగ్శాఖాయాం సానగసూత్రే । సానగ ఋషిగోత్రః" అని చెప్పుకొనవలయును.

అనంతపురపువారును, కంచర్లవారును, జవ్వాదివారును, నాళబందువారును, రుగడవారును నొక్కే గోత్ర ప్రవరలను కలిగి యుందురు. వారలెల్ల - "విభ్రాజ బ్రహ్మర్షిః। మను - మహామన్యు - బాబల - సంవర్త - విశ్వదత్త । పంచార్షేయ ప్రవరాన్విత । ఋగ్ శాఖాయాం । సానగసూత్రే । విభ్రాజ ఋషిగోత్రః।" అని చెప్పుకొనవలయును.

కన్నెగంటి వారును, కొమ్మోజు వారును. కొర్లాప వారును, గుత్తికొండవారును, మొగడవారును, రాయవరపు వారును. సరిదివారును నొక్కే గోత్ర ప్రవరులను కలిగి యుందురు. వారు - "కశ్యప బ్రహ్మర్షిః। సమంత - శ్వేతాంగ - పురజిత్ - భాను - జయపుత్ర । పంచార్షేయ ప్రవరాన్విత । ఋగ్శాఖాయాం । సానగసూత్రే కశ్యప ఋషిగోత్రః" — అని చెప్పుకొనవలయును.

---

తమిళభాషయందు అక్షరములు తక్కువయగుటవలన ఇంటిపేర్లయందు దొరలిన దోసగులు సవరించుకొన ప్రార్థితులు.

అమలాపురపువారును, నందికొండవారును, నాపాద వారును. వెదురుపర్తివారును నగు నీ నాలుగు ఇంటిపేర్ల వారును — "మనుబ్రహ్మర్షిః । వనజ- భాస్వంత- మధు- వసు - తాపస । పంచార్షేయ ప్రవరాన్విత । ఋగ్ శాఖా యం - సానగసూత్రే మనుఋషి గోత్రః॥" అని చెప్పుకొన వలయును.

ఉలవలపూడి వారును, చిన్నారివారును, పసుమర్తి వారును, పోలేపల్లి వారును, యెదురేశ్వరపువారును నగు నీ అయిదు గృహనామంబులవారును నొకే గోత్ర ప్రవర కలిగి యుందురు. వీరియందు భవిష్యత్కాలమున యెదురేశ్వరపు వారి యింటిపేరు ఎదురేశ్వరపు వారుగా మార్పు చెందును. వీరెల్లరును — "విశ్వాత్మక బ్రహ్మర్షిః, సుయతు- సుతత్వ ప్రబోధక - వసులోచన - చిత్రధర్మ । పంచార్షేయ ప్రవ రాన్విత । ఋగ్ శాఖాయం । సానగసూత్రే విశ్వాత్మకఋషి గోత్రః॥" అని - చెప్పుకొనవలయును.

—: 2. మన్యుపతి సూత్రము :—

కొడమగుళ్ళ వారును. పులపర్తివారును, యడ్లపల్లి వారును, యలవర్తివారును నొకే గోత్ర ప్రవరను కలిగి యుందురు. వీరెల్లరును—"మన్యుపతి బ్రహ్మర్షిః । మన్యు- మునిరాజ - మన్యుపతి - విశ్వానల - గంధవహ - పంచా ర్షేయ ప్రవరాన్విత ఋగ్ శాఖాయం మన్యుపతి సూత్రే।" - అని చెప్పుకొనవలయును.



అరిపాక వారును. గుగ్గిలపువారును, యానాం వారును. యేసూరివారును నొకే గోత్ర ప్రవరలను కలిగి యుందురు. వారెల్లరును — "మామన్యు బ్రహ్మర్షిః । శ్రీమను - మృత్యుంజయ - విరూపాక్ష - సభ్యర్షి - ధీబల - పంచా ర్షేయ ప్రవరాన్వితి - ఋగ్ శాఖాయం - మన్యుపతిసూత్రే- మామన్యుఋషి గోత్రః॥" - అని చెప్పుకొనవలయును

ఏడాకులవారును, కణవరపు వారును, పోలవరపు వారును, పోలిపల్లి వారును. సారిపల్లి వారును, నొకే గోత్ర ప్రవరులను కలిగి యుందురు. వారందఱును — "బూబల బ్రహ్మర్షిః । విందతేజ - మన్యుమాన్ భూవర - త్రియా ర్షేయ ప్రవరాన్విత ఋగ్ శాఖాయం । మన్యుపతి సూత్రే - బూబల ఋషిగోత్రః॥ — అని చెప్పుకొనవలయును,

కలిదిండివారు, కాకరపర్తివారు, చలపాకవారు, పున్నవెన్నెలవారును నొకేగోత్రప్రవరులను కలిగియుందురు. వారెల్లరును — "సంవర్తబ్రహ్మర్షిః శుభేక్షణ - భూసార - సువర్మత్రయార్షేయ ప్రవరాన్విత ఋగ్ శాఖాయం । మన్యు పతి సూత్రే - సంవర్తర్షి గోత్రః" అని చెప్పుకొనవలయును.

ఆవేటివారు, కట్టావారు, గుడ్లవారు, పందిరిపల్లివారు, మోసూరివారును నొకే గోత్రప్రవరులను కలిగి యుందురు. వారందరును — విశ్వదత్తబ్రహ్మర్షిః - సురూప - జితాశ- విశ్వవేత్తత్రయార్షేయ ప్రవరాన్విత ఋగ్ శాఖాయం మన్యు

పతిసూత్రే - విశ్వదత్తర్షి గోత్రః॥" అని చెప్పుకొనవలయును.

—: 3. సమంతసూత్రము :—

కారంపూడివారు, కెళ్ళవారు, నాదెళ్ళవారు, వీరవల్లి వారును నొకే గోత్ర ప్రవరులను కలిగి యుందురు. వారందరును — "సుమంత బ్రహ్మర్షిః - శుక్లాంగ - పురజిత్ - సుకేశ - త్రయార్షేయ ప్రవరాన్విత - ఋగ్ శాఖాయాం - సమంతసూత్రే సమంతర్షి గోత్రః॥" — అని చెప్పుకొనవలయును.

అంగలకుర్తివారు, కొండపల్లివారు, చిట్టూరివారు, చెరుకుపల్లివారును నొకే సూత్ర ప్రవరలను కలిగియుందురు. వారందఱును — "శ్వేతాంగ బ్రహ్మర్షిః। పాండువర్మ। సుఫాల - సుఖవాక్ - ధూర్తదూర - మరీచి - పంచార్షేయ ప్రవరాన్విత ఋగ్ శాఖాయాం - సమంతసూత్రే శ్వేతాంగర్షి గోత్రః॥" - అని చెప్పుకొనవలయును.

కలపాకవారును, ధోడ్లేటివారును, మహేశ్వరపువారును, మెల్లమర్తివారును రాజపల్లివారును తమగోత్ర ప్రవరలను— "పురంజయబ్రహ్మర్షిః। శుభ్రకేశి - సుచిత్ర - భాస్వంత - కర్మదక్ష - భోగమతి పంచార్షేయ ప్రవరాన్విత ఋగ్ శాఖాయాం - సమంతసూత్రే పురంజయఋషిగ్రోత్రః"- అని చెప్పుకొనవలయును.



కొంకేపూడివారును, నడుకూరివారును, మల్లవరపువారును, రోయిలవారును వారి గోత్ర ప్రవరలను — "భానుమతి బ్రహ్మర్షిః- సుమతి - ఉపదక్ష - అత్రి - త్రయార్షేయ ప్రవరాన్విత - ఋగ్ శాఖాయం సమంతసూత్రే భానుమతిర్షి గోత్రః॥" - అని చెప్పుకొనవయును.

కొండెంపూడివారు, కొమరోజువారు, గంగలకుర్తివారు గణేశ్వరపువారును వారి గోత్ర ప్రవరలను - "జయత్కుమార బ్రహ్మర్షిః - శుచిగుణ - తీక్షణదృక్ - చిత్రకార - అరుణపాద - సుబోధక - పంచార్షేయ ప్రవరాన్విత। ఋగ్ శాఖాయం- సమంతసూత్రే జయత్కుమార ఋషిగోత్రః॥" అని చెప్పుకొనవలయును.

—: 4. వనజ సూత్రము :—

అండలూరివారును, కందికుప్పవారును, తాడివాడ వారును, మోగంటివారును నొకే గోత్ర ప్రవరలను కలిగి యుందురు. వారందఱును - "వనజ బ్రహ్మర్షిః - వనజ - అంగీరస - భాస్వంత - సుముఖ జితాప పంచార్షేయ ప్రవరాన్విత - ఋగ్ శాఖాయం - వనజసూత్రే వనజఋషిగోత్రం॥" అని చెప్పుకొనవలయును.

చిటిమోజువారును, తుపాకివారును, నాగోజవారును, వంతరంవారును, వింజరపువారును - "భాస్వంత బ్రహ్మర్షిః- విభాసుర - సుగంధ - ఉపతాప - జితాంగ - ఉపమధు -

పంచార్షేయ ప్రవరాన్విత ఋగ్‌శాఖాయం వనజ గోత్రే భాస్వంత ఋషిగోత్రః॥'' అని చెప్పుకొనవలయును.

అలుగోలువారును, కడలివారును, కోలవెన్నువారును, నూకోజవారును, మడుపువారును తమ గోత్ర ప్రవరలను - ''మధుబ్రహ్మర్షిః- మాధుక ప్రమతి- సర్వభద్ర- పులస్త్య- వితమ - పంచార్షేయ ప్రవరాన్విత ఋగ్‌శాఖాయం వనజ సూత్రే మధుఋషిగోత్రః'' - అని చెప్పుకొనవలయును.

ఈతకోటవారును, కంటికవారును, కంఠవరపువారును, మీటకోటవారును - ''చిత్రవసుబ్రహ్మర్షిః - చిత్రవసు - ధీరమతి - చతుర్‌వాక్ - త్రియార్షేయ ప్రవరాన్విత - ఋగ్‌శాఖాయం -వనజసూత్రే చిత్రవసు ఋషిగోత్రః॥'' అని గోత్ర ప్రవరలను చెప్పుకొనవలయును.

అంగారపువారు, తూరుబాటివారు. నామగిరివారు, బొమ్మాళివారు, ముమ్మిడివారును- ''తాపస బ్రహ్మర్షిః। వనభుక్ - పులహ - సమబుద్ధి - త్రయార్షేయ ప్రవరాన్విత ఋగ్ శాఖాయం - వనజసూత్రే తాపసఋషి గోత్రః॥''-అని చెప్పుకొనవలయును.

## — 5 సత్యక సూత్రము —

కరెవరపువారును, జామివారును, మానేపల్లివారును, పాతివిల్లివారును తమ గోత్రప్రవరలను-''సుయతు బ్రహ్మర్షిః సుసాక్షి - ఉపసత్యక - వసుమతిజ్ఞ - యజ్ఞదీపక -సంతప-



పంచార్షేయ ప్రవరాన్విత - ఋగ్‌శాఖాయం - సత్యక సూత్రే - సుయతుఋషి గోత్రః'' అని చెప్పుకొనవలయును.

ధవిళేశ్వరపువారును, బమ్మరవిల్లివారును, బమ్మో వారును, మద్దిరాలవారును తమ గోత్రప్రవరలను - ''సుతతు బ్రహ్మర్షిః। సుమానస - గుణదర్శి - యజ్ఞకర - త్రయార్షేయ ప్రవరాన్విత - ఋగ్‌శాఖాయం - సత్యక సూత్రే సుతతుఋషిగోత్రః'' అని చెప్పుకొనవలయును.

గోళివారును, తమరాడవారును, వంగరవారును, వల్లూరివారును తమ గోత్రప్రవరలను - ''ప్రబోధకబ్రహ్మర్షిః సప్తగుణ పౌలస్త్య సుశక్తి కాలనాధ సుబర్హి పంచార్షేయ ప్రవరాన్విత ఋగ్‌శాఖాయం సత్యకసూత్రే ప్రబోధకఋషి గోత్రః॥'' - అని చెప్పుకొనవలయును.

అలజంగివారును, ఆకుపాటివారును, కొర్లపూడివారును, దోసూరివారును, యేటూరివారును తమ గోత్ర ప్రవరలను ''వసులోచన బ్రహ్మర్షిః ఆదిశైవ విధూర్వ ప్రలోచన త్రియార్షేయ ప్రవరాన్విత ఋగ్‌శాఖాయం సత్యకసూత్రే వసులోచన ఋషిగోత్రః॥'' అని చెప్పుకొనవలయును.

కారంశెట్టివారు, గిరిజాంవారు, బూరాడవారు, వల్లంపట్లవారును తమ గోత్రప్రవరలను - ''చిత్రధర్మబ్రహ్మర్షిః। ధర్మరధ శాంతమతి సుధాబోధా చిత్రధర్మ గగ్గురు పంచార్షేయ ప్రవరాన్విత ఋగ్‌శాఖాయం సత్యకసూత్రే చిత్రధర్మ ఋషిగోత్రః॥'' - అని చెప్పుకొనవలయును.

## యజుశ్శాఖీయుల సూత్రకర్తలు

సనాతనఋషి తన ధర్మపత్నియగు పరాశక్తియందు అయిదుగురు పుత్రుల గాంచెను. వారియందు జ్యేష్ఠుండగు ఉపసనాతనఋషి తక్కుంగలవారలు గృహస్థాశ్రమమును స్వీకరించిరి. వీరలందు ప్రతియొక్కరురు సుతపంచకమును పొందిరి. ఆ బిడ్డలయందు జ్యేష్ఠపుత్రులెల్లరు, సూత్రకర్తలైరి.

మూలపురుషుండగు సనాతనఋషి సనాతనసూత్రమునకు కర్తయయ్యెను. సనాతనఋషి రెండవ కుమారుండగు వామదేవర్షి యొక్క సుతపంచకము నందు జ్యేష్ఠుండగు, మయర్షి మానుమసూత్రమునకు సూత్రకర్త యయ్యెను. అటులనే మూడవ కుమారుండగు విశ్వతక్షుని జ్యేష్టపుత్రుండగు వర్ధకఋషి వర్ధకసూత్రమునకును; నాలుగవ పుత్రుండగు ప్రతితక్షుని పెద్దకుమారుడు విశ్వతోముఖ సూత్రమునకును; కడగొట్టుకొడుకగు సునందుని మొదటి కుమారుడు రైవతసూత్రమునకును కర్తలైరి.

ఈ అయిదు సూత్రములవారును యజుర్వేదీయులనంబడుదురు. ఈ అయిదు సూత్రములు ఏవే యింటిపేరులవారు ఎట్టిపగిది చెప్పుకొనవలయునో క్రమముగా వివరింతును వినుడు.



## యజుర్వేదీయుల గోత్రప్రవరలు

### —: 6. సనాతన సూత్రము :—

ఆకోజవారును. ఆకోజవారును, గార్లపాటివారును గురుజపల్లివారును, పైడికల్లవారును, బాణాలవారును, ములగాలపల్లివారును, సున్నపువారును, శాఖరపల్లివారును నీకే గోత్రప్రవరను గలిగియుందురు. వారెల్లరును సనాతన బ్రహ్మర్షిః ఉపసనాతన వామదేవ విశ్వచక్షు ప్రతితక్ష సునందన పంచార్షేయ ప్రవరాన్విత, యజుశ్శాఖాయం సనాతనసూత్రే సనాతన ఋషిగోత్రం:" అని చెప్పుకొనవలయును.

అజ్జరపువారును, గానాలవారును, మేడిదవారును, లక్కోజువారును, లోచర్లవారును "వామదేవబ్రహ్మర్షిః మయ సనత్కుమార ధార్మిక విధాతృ ద్విజధర్మ పంచార్షేయ ప్రవరాన్విత యజుశ్శాఖాయం సనాతనసూత్రే వామదేవ ఋషిగోత్రః" — అని చెప్పుకొనవలయును.

కొండేటివారును, నాగులకొండవారును, సూదికొండవారును, శృంగవరపువారును తమ గోత్రప్రవరలను "విశ్వచక్షు బ్రహ్మర్షిః - వర్ధక బావబోధ తక్షు శాంతమతి యజ్ఞసేన పంచార్షేయ ప్రవరాన్విత యజుశ్శాఖాయ సనాతన సూత్రే విశ్వచక్షు ఋషిగోత్రః — అని చెప్పుకొనవలయును.

అయినవిల్లి వారును, భంగిపురపు వారును, లాసేటి వారును, సారిపెంటవారును తమ గోత్ర ప్రవరలను - "పతి తత్ప బ్రహ్మర్షిః - చక్షుస విశ్వదత్త విశ్వాత సుమేధత పర్ణ పంచార్షేయ ప్రవరాన్విత యజుశ్శాఖాయాం సనాతన సూత్రే ప్రతిపత్త ఋషిగోత్రః॥" అని చెప్పుకొనవలయును.

ఆగూరివారును, చింతాడవారును, తాడితూటివారును నేపల్లివారును, పండూరివారును తమ గోత్ర ప్రవరలను "సునంద బ్రహ్మర్షిః రైవత ప్రవర జయధన్వ విద్యాఋషి పరిషంగ పంచార్షేయ ప్రవరాన్విత యజుశ్శాఖాయాం సనాతనసూత్రే సునందఋషిగోత్రః॥" అని చెప్పుకొనవలయును.

—: 7 మానువ సూత్రము :—

కడగరవారు, దుప్పలపూడివారు, ముడిదాపవారు, మంతినవారు, ముంతావారును నొకే గోత్ర ప్రవరను కలిగియుండిరి. వారెల్లరును "మానుమయ బ్రహ్మర్షిః మానసారాధ మూర్ధణి ధార్మిక సుకుమార దేశిక పంచార్షేయ ప్రవరాన్విత యజుశ్శాఖాయం మానవసూత్రే మానవమయ ఋషిగోత్రః" అని చెప్పుకొనవలయును

అరసాడవారును, కలిఘట్లవారును, గొంజేటివారును, భోగివారును, సింహాద్రివారును తమ గోత్రప్రవరలను "సనత్కుమార బ్రహ్మర్షిః ఉపావన అధీరకుగుణజ్ఞ త్రియార్షేయ ప్రవరాన్విత యజుశ్శాఖాయం మానువసూత్రే సనత్కుమార ఋషిగోత్రః॥" - అని చెప్పుకొనవలయును.



కొమ్మనపల్లి వారు, చింతలపూడివారు, మరడానివారు, మండరోజవారు, శంఖానవారు తమ గోత్ర ప్రవరలను "ధార్మిక బ్రహ్మర్షిః విష్టర ఉపధార్మిక ధర్మపతి త్రయా త్రియార్షేయ ప్రవరాన్విత యజుశ్శాఖాయం మానువ సూత్రే ధార్మికఋషిగోత్రః॥" - అని చెప్పుకొనవలయును.

అద్దలవారును, పారాదివారును, బలగావారును, బల్లంకివారును, బాసూరివారును తమ గోత్ర ప్రవరలను "విధాతృ బ్రహ్మర్షిః ప్రబోధన వైధాతృ యజనర్మ దేవసేన విశాలక పంచార్షేయ ప్రవరాన్విత యజుశ్శాఖాయం మానువ సూత్రే విధాతృఋషిగోత్రః॥" అని చెప్పుకొనవలయును.

అరటికట్లవారును. కంచరాపువారును, తామాడవారును, తమ గోత్రప్రవరలను - "ద్విజధర్మ బ్రహ్మర్షిః ధర్మజాని దేవర్షి నగవాస త్రయార్షేయ ప్రవరాన్విత యజుశ్శాఖాయం మానువసూత్రే ద్విజధర్మఋషిగోత్రః॥" - అని చెప్పుకొనవలయును.

—: 8 వర్ధక సూత్రము :—

తర్లాడవారు, మారడపూడివారు. ములగాడవారు, వెల్లేరువారు, సౌమిత్రివారు నొకే గోత్రప్రవరలను కలిగియుండిరి. వారెల్లరును "వర్ధక బ్రహ్మర్షిః వార్ధక శైవబోధ శ్రీయుత త్రయార్షేయ ప్రవరాన్విత యజుశ్శాఖాయం వర్ధక సూత్రే వర్ధకఋషిగోత్రః॥ - అని చెప్పుకొనవలయును.

కనుగంటివారును, కాదవారును, చిన్నాపవారును, తాటురపల్లివారును, భరణికవారును, మండూరివారును తమ గోత్రప్రవరలను - "భావబోధ బ్రహ్మర్షిః సోమలాంగ లోకైక కర్మనిష్ఠ త్రయార్షేయ ప్రవరాన్వితయజుశ్శాఖాయం వర్ధకసూత్రే భావబోధ ఋషిగోత్రః॥" - అని చెప్పుకొనవలయును.

అప్పలబత్తులవారు, నడికుదిటివారు, జెజ్జంకివారు, మరపాకవారు, ముసలాడవారు శివకోటివారు తమ గోత్ర ప్రవరలను-"తక్షు బ్రహ్మర్షిః స్థపతియాజ్ఞిక యాగావన యజర్షి దుగ్ణజ్ఞ పంచార్షేయ ప్రవరాన్విత యజుశ్శాఖాయం వర్ధక సూత్రే తక్షుఋషిగోత్రః॥" - అని చెప్పుకొనవలయును.

అటలివారు. అల్లవరపువారు, అంపల్లివారు, అంపావిల్లివారు తమిరివారు ములగపాటివారును తమ గోత్రప్రవరలను "శాంతమతి బ్రహ్మర్షిః నియమర్షి విజిత్ అనంతసూక్ష్మదర్శి నిలయస్పృట్ పంచార్షేయ ప్రవరాన్విత యజుశ్శాఖాయం వర్ధకసూత్రే శాంతిమతి ఋషిగోత్రః॥" - అని చెప్పుకొనవలయును.

కిల్లంపూడివారు, కింతలివారు, డోలావారు, నల్లబాటివారు, దెందులూరివారు, వుండవల్లివారు (ఉండవల్లివారు)ను తమ గోత్రప్రవరలను - "యజ్ఞసేన బ్రహ్మర్షిః యాజ్ఞసేని వృద్ధశ్రవణ విధికార త్రయార్షేయ ప్రవరాన్విత యజుశ్శాఖాయం వర్ధకసూత్రే యజ్ఞసేన ఋషిగోత్రః॥" అని చెప్పుకొనవలయును.



—: 9. విశ్వతోముఖ సూత్రము :—

తరణివారు, పోతకమూరివారు, బత్తులవారు. మూసాబత్తులవారు బుక్కారివారు, రాజాబత్తులవారును నొకే గోత్రప్రవరలను కలిగియుండిరి. వారెల్లరును - "విశ్వతోముఖ బ్రహ్మర్షిః దాతృస విశ్వతోముఖ విదతుక స్థాపక నీలాంగః పంచార్షేయ ప్రవరాన్విత యజుశ్శాఖాయం విశ్వతోముఖసూత్రే విశ్వతోముఖ ఋషి గోత్రః॥" అని చెప్పుకొనవలయును.

అరసవల్లివారును, ఆముదాలపల్లివారును, చిప్పాడవారును. పొదిలపువారును తమ గోత్ర ప్రవరలను "విశ్వదత్త బ్రహ్మర్షిః యజ్ఞేశ వైశ్యదత్త బ్రహ్మవేదీ త్రయార్షేయ ప్రవరాన్విత యజుశ్శాఖాయం విశ్వతోముఖ సూత్రే విశ్వదత్త ఋషిగోత్రః॥" అని చెప్పుకొనవలయును.

కొండవీటివారు, గోలుకొండవారు, చక్కపాటివారు, బోనుమద్దివారు దివిలివారును తమ గోత్ర ప్రవరలను - "విశ్వతబ్రహ్మర్షిః సౌమ్యనిర్వహణ ప్రాజాపత్య త్రయార్షేయ ప్రవరాన్విత యజుశ్శాఖాయం విశ్వతోముఖ సూత్రే విశ్వతఋషిగోత్రః॥" అని చెప్పుకొనవలయును.

గుంటముక్కలవారు, మల్లెడవారు, ముక్కామలవారు, మంగళాపురపువారు, శ్రీశైలపు రును తమ గోత్ర

ప్రవరను - "సుమేధబ్రహ్మర్షిః వినత విపులర్షి సౌమేధ విజ్ఞానధూర్వః పంచార్షేయ ప్రవరాన్విత యజుశ్శాఖాయం విశ్వతోముఖసూత్రే సుమేధ ఋషిగోత్రః॥" - అని చెప్పుకొనవలయును.

కణితివారు, పసదపువారు, పూసపాటివారు, రాయివలసవారు, సుగంధపువారును తమ గోత్ర ప్రవరలను - "పన్నబ్రహ్మఋషిః పార్ష్ణేయ జితేంద్రియ పీనవత్సా సుమోద యజుర్నిధి పంచార్షేయ ప్రవరాన్విత యజుశ్శాఖాయం విశ్వతోముఖ సూత్రే పన్నఋషిగోత్రః॥" - అని చెప్పుకొనవలయును.

—: 10. రైవతసూత్రము :—

ఆలూరివారు, గానుగులవారు, చింపపల్లివారు, మాచర్లవారు, మాసారపువారు, యాగంటివారును నొకే గోత్ర ప్రవరగలవారు. వీరందఱును తమ గోత్ర ప్రవరను — "రైవత బ్రహ్మర్షిః వైజన గుణశీల జనావాస ఓషధిజ్ఞ గుణాకర పంచార్షేయ ప్రవరాన్విత యజుశ్శాఖాయం రైవతసూత్రే రైవతఋషి గోత్రః॥"-అని చెప్పుకొనవలయును.

ఆరికకోటవారు, కిల్లంపల్లివారు, తొంగరాపువారు, వివిధరసపువారు, వెల్లటూరివారును వారి గోత్ర ప్రవరను- "ప్రవరబ్రహ్మర్షిః పుష్కర జహ్నుఋషిః। నారాయణ త్రయార్షేయ ప్రవరాన్విత యజుశ్శాఖాయం రైవస సూత్రే ప్రవరఋషీగోత్రః॥" అని చెప్పుకొనవలయును.



వలుప్పారివారు, కోష్టివారు, మచ్చపురి (మత్స్యపురి) వారు వీరమల్లువారును. తమ గోత్ర ప్రవరను - "జయధ బ్రహ్మర్షిః। గ్రహవేత్తా కీలజ్ఞ కులిశకృట్ త్రయార్షేయ ప్రవరాన్విత యజుశ్శాఖాయం రైవతసూత్రే జయధఋషి గోత్రః॥" - అని చెప్పవలయును.

గుడిపల్లివారు, పెరవలివారు, పెరుమాళివారు, పొన్నాదవారు, సూరవరపువారును, తమ ప్రవరను - "పరిమంగ బ్రహ్మఋషిః ఆర్యర్షి ఉత్సవ దత్తాత్రేయ ఋతుజ్ఞ పారిమంగ పంచార్షేయ ప్రవరాన్విత యజుశ్శాఖాయం రైవత సూత్రే పరిమంగఋషి గోత్రః॥" - అని చెప్పవలయును

కసిమెల్లవారు, బండివారు. మురమళ్ళవారు, నాలిందపువారు, యెచ్చర్లవారు. తమగోత్రప్రవరలను-"విద్యాంత బ్రహ్మర్షిః వ్రతధి సుమాకర కోలంబ అమృతబిందు కమల దృక్ పంచార్షేయ ప్రవరాన్విత యజుశ్శాఖాయం రైవత సూత్రే విద్యాంతఋషీ గోత్రః॥ - అని చెప్పుకొనవలయును.

## సామశాఖీయుల సూత్రకర్తలు.

అహాభూనఋషి తనధర్మపత్నియగు ఇచ్ఛాశక్తియందు అయిదుగురు పుత్రుల గాంచెను వారియందు జ్యేష్ఠుండగు ఉపాభూనఋషి తక్క తక్కుంగలవారలు గృహస్థాశ్రమమును స్వీకరించిరి. వీరలందు ప్రతియొక్కరును సుతపంచకమును పొందిరి. ఆబిడ్డలయందు జ్యేష్ఠులెల్లరును సూత్రకర్తలైరి.

మూలపురుషుండగు అహభూనఋషి అహభూనసూత్రమునకు కర్త యయ్యెను. అహభూనఋషి ద్వితీయ పుత్రుండగు భద్రదత్తుని సుతపంచకమునందు జ్యేష్ఠుండగు త్వష్టబ్రహ్మర్షి సంవర్త సూత్రమునకు కర్తయయ్యెను. అటులనే మూడవ కుమారుండగు కాండవఋషి జ్యేష్ఠ పుత్రుండగు లోకేశబ్రహ్మర్షి లోకేశ సూత్రకర్త యయ్యెను. నాలుగవ కుమారుండగు విశ్వరూపుని జ్యేష్ఠపుత్రుండు బోధాయనుండు బోధాయన సూత్రమునకును, కడగొట్టుకొడుకగు శ్రీముఖుని జ్యేష్ఠ తనూజుండు ప్రభోన్నత బ్రహ్మర్షి ప్రభోన్నత సూత్రమునకును కర్తలైరి.

ఈ అయిదు సూత్రములవారును సామవేదీయులనంబడుదురు. ఈ అయిదుసూత్రములు నే యే యింటిపేరుల వారెట్టిపగిది చెప్పుకొనవలయునో క్రమముగా వివరింతును వినుడు.

## సామవేదీయుల గోత్రప్రవరలు

### —: 1). అహభూన సూత్రము :—

అద్దంకివారు, గోటూరివారు గోసరవారు, గనుగపల్లి వారు, మబగాపువారు, మారోజవారు, వీపూరివారు నొక్క గోత్రప్రవర కలిగియుండిరి. వీరెల్లరును తమగోత్రప్రవరలను "అహభూనబ్రహ్మర్షిః ఉపాభూన భద్రదత్త కాండవ విశ్వాకార శ్రీముఖ పంచార్షేయ ప్రవరాన్విత సామశాఖాయం। అహభూనసూత్రే అహభూనఋషిగోత్రః॥" అని చెప్పుకొనవలయును.



గౌరీపట్నపు వారును, దొంతావర్తులవారును, పాటోజవారును, బసవేశ్వరపువారును తమ గోత్ర ప్రవరలను — "భద్రదత్త బ్రహ్మర్షిః త్వష్టయజ్ఞపాల కుశధర్మ తామ్రగర్భ అతిధాత పంచార్షేయ ప్రవరాన్విత సామశాఖాయం అహభూనసూత్రే భద్రదత్త ఋషి గోత్రః॥" - అని చెప్పుకొనవలయును.

చుక్కావారు, తాతూరివారు, దార్లవారు, పోలాకివారు, మరుకులూరివారు, వెదురాడవారును తమ గోత్రప్రవరలను - కాండవబ్రహ్మర్షిః లోకేశ పద్మదత్త వితమర్షి మేధామతి విశ్వమయ పంచార్షేయ ప్రవరాన్విత సామశాఖాయం అహభూనసూత్రే కాండవఋషి గోత్రః॥" - అని చెప్పుకొనవలయును.

కోసూరివారు, డొంకావారు, రాయిలవారు, సంగోజవారు తమ గోత్ర ప్రవరలను - "విశ్వరూపబ్రహ్మర్షిః బోధాయన జాతరూప। చిత్రసేన జయసేన విఘునస పంచార్షేయ ప్రవరాన్విత సామశాఖాయం అహభూనసూత్రే। విశ్వరూప ఋషిగోత్రః॥" అని చెప్పుకొనవలయును.

అద్దాలవారు, కిందరాడవారు, తలగాలవారు, పాగలపాటివారు, పూశ్రలూరివారు తమగోత్రప్రవరలను-"శ్రీముఖబ్రహ్మర్షిః ప్రభోన్నత దేవర వినయబ్రహ్మదీక్షిత హరిధర్మ పంచార్షేయ ప్రవరాన్విత సామశాఖాయం అహభూనసూత్రే శ్రీముఖఋషి గోత్రః॥ అని చెప్పుకొనవలయును.

—: 12. సంవర్తసూత్రము :—

కాళహస్తివారు, త్రాచులవారు, తుమ్మోజవారు, ముత్తోజవారు, యర్రోజవారు తమ గోత్రప్రవరలను-"త్వష్ట బ్రహ్మర్షిః। కత్యాయన। విశ్వరూప। మహావాక్య త్రయార్షేయ ప్రవరాన్విత సామశాఖాయం సంవర్తసూత్రే త్వష్ట ఋషిగోత్రః॥" అని చెప్పుకొనవలయును.

కట్టోజవారు గుడివాడవారు, గూడెవారు, దంతినాడ వారు సర్వసిద్ధివారు తమ గోత్ర ప్రవరలను - "యజ్ఞపాల బ్రహ్మర్షిః। హేతుజ్ఞ అధ్యాత్మవిద్। ఉగ్రర్షి ఆకాశ సామనిధి పంచార్షేయ ప్రవరాన్విత సామశాఖాయం సంవర్త సూత్రే యజ్ఞపాల ఋషి గోత్రః॥" - అని చెప్పుకొనవలయును.

కుద్యోటివారు, కొసనావారు, దండేబత్తులవారు, నల్లగొండవారు తమ గోత్ర ప్రవరలను - "కుశధర్మ బ్రహ్మర్షి। అద్వయవాది ధ్యానబిందు కంబువిద్ త్రయార్షేయ ప్రవరాన్విత సామశాఖాయం। సంవర్త సూత్రే కుశధర్మ ఋషి గోత్రః॥ - అని చెప్పుకొనవలయును.

గురుగువారు, తాళాలవారు, దాసరోజవారు, దాసువారు, పెనువత్సవారును తమ గోత్ర ప్రవరలను - "తామ్రగర్భ బ్రహ్మర్షిః ఋభుఅభావణ ఓఘువిద్ త్రయార్షేయ ప్రవరాన్విత సామశాఖాయం సంవర్తసూత్రే తామ్ర   షి గోత్రః॥" - అని చెప్పుకొనవలయును.



ధూళిపూడివారు, పుట్టావారు, సబ్బవరపువారు, సాధనాలవారు తమ గోత్రప్రవరలను - "అతిధాత్రు బ్రహ్మర్షిః యోగశిఖ ఉత్సాహర్షి అయకర త్రయార్షేయ ప్రవరాన్విత సామశాఖాయం సంవర్తసూత్రే అతిధాత్రు ఋషిగోత్రః॥" అని చెప్పుకొనవలయును.

—: 13. లోకేశ సూత్రం :—

అమృతలూరువారు, నల్లచర్లవారు, నిమ్మగడ్డవారు, రామోజవారు, నొకే గోత్ర ప్రవరను కలిగి యుందురు. వారెల్లరును తమ గోత్ర ప్రవరలను - "లోకేశ బ్రహ్మర్షిః గీర్వాణ అనంత శ్వాణజ్ఞ త్రయార్షేయ ప్రవరాన్విత సామశాఖాయం లోకేశ సూత్రే లోకేశ ఋషి గోత్రః॥" - అని చెప్పుకొనవలయును.

చందలూరివారు, తోలేటివారు, నందిగాంవారు, ముష్టిమండలవారు, ముష్టిమళ్ళవారు, వొంపోలువారును తమ గోత్ర ప్రవరలను — "పద్మతతు బ్రహ్మర్షిః కర్దమ యోగకుండలి ఐశ్వర్యకాలవిత్ పద్మర్షి పంచార్షేయ ప్రవరాన్విత సామశాఖాయం లోకేశ సూత్రే పద్మతతు ఋషి గోత్రః॥" అని చెప్పుకొనవలయును.

కురుమోజవారు, పడగానవారు, పడగావారు మోగులూరివారు వేములవారు తమ గోత్ర ప్రవరలను - "వితతు బ్రహ్మర్షిః నాధామృత చిత్రవిత్ మిహిర త్రయార్షే

ప్రవరాన్విత సామశాఖాయం లోకేశ సూత్రే వితథ ఋషి గోత్రః॥'' - అని చెప్పుకొనవలయును.

కొండిపర్తివారు, పల్లెరుముళ్ళవారు, యండపల్లివారు, రమణోజవారు తమ గోత్రప్రవరను ''మేధామతి బ్రహ్మర్షిః బిబదర్శి నేమికృత్ చంద్రభాగ సుభర్గజగజిత్ పంచార్షేయ ప్రవరాన్విత సామశాఖాయం లోకేశ సూత్రే మేధామతి ఋషి గోత్రః॥'' - అని చెప్పుకొనవలయును

చల్లావారు, తోణంగివారు, పాలతీర్థంవారు, పుల్లోజు వారు తమ గోత్ర ప్రవరలను - ''విశ్వమయ బ్రహ్మర్షిః ప్రవృత్త జయంత విశ్వక ర్మాత్రియార్షేయ ప్రవరాన్వితసామ శాఖాయం లోకేశసూత్రే విశ్వమయ ఋషి గోత్రః॥'' అని చెప్పుకొనవలయును.

—: 14 బోధాయన సూత్రము :—

కంచుమోజవారు, కోక్కెరవారు, బచ్చువారు, మారికిపూడివారు నాకే గోత్ర ప్రవరకు చెందియుండిరి. వారెల్లరును తమ గోత్రప్రవరలను - ''బోధాయన బ్రహ్మర్షిః బిందుజిత్ సర్వసారః భసితాంగ త్రయార్షేయ ప్రవరాన్విత సామశాఖాయం బోధాయన సూత్రే బోధాయన ఋషి గోత్రః॥'' - అని చెప్పుకొనవలయును.

దామ్మోటివారు, భోనగిరివారు. లంగోజవారు, శొంఠేన వారు తమ గోత్రప్రవరలను - ''జాతరూపబ్రహ్మర్షిః బడబః



సితపాళి భద్రపద త్రయార్షేయ ప్రవరాన్విత సామశాఖాయం బోధాయన సూత్రే జాతరూప ఋషిగోత్రః॥'' అని చెప్పు కొనవలయును.

కడారివారు, పెనుమర్తివారు, దేవరపల్లివారు మర జెట్టివారు తమ గోత్ర ప్రవరలను చిత్రసేన బ్రహ్మర్షిః దశూ కర సీహారభుక్ త్రయాధర్మ నాసత్య అంతద్రీ పంచార్షేయ ప్రవరాన్విత సామశాఖాయం బోధాయన సూత్రే చిత్రసేన ఋషిగోత్రః॥'' - అని చెప్పుకొనవలయును.

చించినాడవారు, మత్తుర్తివారు, ముదపాకవారు, వాసాబత్తులవారు, విశాకోటవారు, తమ గోత్ర ప్రవరలను జయసేన బ్రహ్మర్షి తూర్ణగ తుల్లజ జీగాత్ర దండర్షి త్రైష తపః పంచార్షేయ ప్రవరాన్విత సామశాఖాయం బోధాయన సూత్రే జయసేన ఋషి గోత్రః॥'' అని చెప్పుకొనవలయును.

కటకపువారు, కాకినాడవారు పేర్లవారు మద్దిముళ్ళ వారు తమ గోత్రప్రవరలను - ''విఘనస బ్రహ్మర్షిః వైఖానస హారిద్వారః ప్రజావాసః త్రయార్షేయ సామశాఖాయం బోధాయనసూత్రే విఘనస ఋషి గోత్రః॥'' అని చెప్పుకొన వలయును.

—: 15. ప్రభోన్నత సూత్రము :—

కొత్తలంకవారు. చల్లపల్లివారు, ముత్తెపువారును నాకే గోత్ర ప్రవరలకు చెందియు, వారెల్లరును తమ

గోత్రప్రవరలను - "ప్రభోన్నత బ్రహ్మర్షిః తటస్థ విజృంభ తతామోది త్రయార్షేయ ప్రవరాన్విత సామశాఖాయం ప్రభోన్నత సూత్రే ప్రభోన్నత ఋషి గోత్రః||" - అని చెప్పుకొనవలయును.

కొచ్చర్ల వారు. కందుకూరివారు, పొన్నపల్లి వారు, రాచకొల్ల వారును తమ గోత్రప్రవరలను - "దేవల బ్రహ్మర్షిః భాగ్యవిత్ మనోరాజ నిర్వాణ త్రయార్షేయ ప్రవరాన్విత సామశాఖాయం। ప్రభోన్నతసూత్రే దేవః ఋషి. గోత్రః||" అని చెప్పుకొనవలయును.

గెడ్డం వారు, జజ్జూరివారు, దర్జానవారు, లింగోజవారు, వాడాడవారును తమ గోత్ర ప్రవరలను- "వినయబ్రహ్మర్షిః తిరోధాన ధామనిధి తుషితర్షి త్రయార్షేయ ప్రవరాన్విత సామశాఖాయం ప్రభోన్నత సూత్రే వినయఋషిగోత్రః||" అని చెప్పుకొనవలయును.

అనుమంచిపల్లి వారును, గారోజవారును, ముసునూరి వారును, వడ్డెపాటివారును వరగానివారును తమగోత్రప్రవరలను "బ్రహ్మదీక్షిత బ్రహ్మర్షిః దీక్షజ తథ్యవాక్ యోగ తత్వర్షి ధ్యాననిష్ఠ ధరాపతి పంచార్షేయ ప్రవరాన్విత సామశాఖాయం ప్రభోన్నతసూత్రే బ్రహ్మదీక్షిత ఋషిగోత్రః||" అని చెప్పుకొనవలయును.

కొట్టిశవారును, తాళ్ళాసరివారును, యెనిచర్ల వారును, వానపాములవారును తమ గోత్ర ప్రవరలను - హా



బ్రహ్మర్షిః గమోదధి అద్వయవాది విగతాచారి త్రయార్షేయ ప్రవరాన్విత సామశాఖాయం ప్రభోన్నత సూత్రే హారిధర్మఋషీ గోత్రః||" - అని చెప్పుకొనవలయును.

## అధర్వణ శాఖీయుల సూత్రకర్తలు

ప్రత్నఋషి తన ధర్మపత్నియగు క్రియాశక్తియందు అయిదుగురు పుత్రులగాంచెను. వారియందు జ్యేష్ఠుండగు ఉపప్రత్నసఋషి తక్క తక్కంగలవారలు గృహస్థాశ్రమమును గైకొనిరి. వీరలందు ప్రతియొక్కరును సుతపంచకమును పొందిరి ఆ బిడ్డలయందు జ్యేష్టులెల్లరును సూత్రకర్తలైరి.

మూలపురుషుండగు ప్రత్నసఋషి ప్రత్నససూత్ర కర్తయయ్యెను. ప్రత్నసఋషి రెండవ కుమారుండగు రుచిదత్తుని సుతపంచకమునందు జ్యేష్టుండగు ప్రహర్షణ మహర్షి ప్రహర్షణ సూత్రమునకును; అట్లే మూడవ కుమారుండగు వాస్తుపతియొక్క జ్యేష్టపుత్రుండగు వాస్తుపురుషుండు వాస్తుక సూత్రమునకును; నాలుగవ కుమారుండగు కౌశలుని పెద్దకొడుకగు విశ్వభద్రుడు విశ్వభద్ర సూత్రమునకును; ఐదవ కుమారుండగు సనాభసుని పెద్దకుమారుండగు శర్వరఋషి శర్వరసూత్రమునకును సూత్రకర్తలైరి.

ఈ అయిదు సూత్రముల వారును అధర్వణ వేదీయులనంబడుదురు. ఈ అయిదు సూత్రములనే యే యింటి పేరుల వారెట్టి భంగి తమ గోత్ర ప్రవరలను చెప్పుకొనవలయునో క్రమముగా వివరింతును వినుడు.

## అధర్వణ వేదీయుల గోత్ర ప్రవరలు

### —: 16. ప్రత్నస సూత్రము :—

అత్తలూరివారు, అంగలకుదుటివారు, పాకలపూడి వారు, రాజమహేంద్రంవారు, వజ్రాలవారును నొకే గోత్ర ప్రవరలను కలిగియుందురు. వీరెల్లరును- "ప్రత్నస బ్రహ్మర్షిః ఉపప్రత్నస రుచిదత్త వాస్తోష్పతి కౌశల సనాభస పంచార్షేయ ప్రవరాన్విత అధర్వణశాఖాయం ప్రత్నస సూత్రే ప్రత్నసఋషి గోత్రః॥" అని చెప్పుకొనవలయును.

ఉత్తరశిల్పివారు, కొవ్వాడవారు, కోటిపల్లివారు, జొట్నూరివారు, ముసినాడవారును తమ గోత్ర ప్రవరలను - "రుచిదత్త బ్రహ్మర్షిః ప్రహర్షణ లోకవేత్త శిల్పికనుకు సహస్రబాహు దేశిక పంచార్షేయ ప్రవరాన్విత అధర్వణ శాఖాయం ప్రత్నససూత్రే రుచిదత్త ఋషిగోత్రః॥" - అని చెప్పుకొనవలయును.

అంతికాపల్లివారు, కమ్మరగుంటవారు, చెల్లూరివారు, రీసువారును తమ గోత్రప్రవరలను - "వాస్తుపతిబ్రహ్మర్షిః వాస్తుపురుష ఇంద్రసేన గిరిధర్మ వసుధర్మ వజ్రచేత పంచార్షేయ ప్రవరాన్విత అధర్వణ శాఖాయం ప్రత్నస సూత్రే వాస్తుపతి ఋషిగోత్రః॥" - అని చెప్పుకొనవలయును.

అల్లంపల్లివారు, ములగపాటివారు, మాదినవారు,



సత్యావరపువారు తమ గోత్రప్రవరలను - "కౌశల బ్రహ్మర్షిః విశ్వభద్ర జ్ఞానభద్ర దేవభద్ర వ్యంజక ప్రబోధక పంచార్షేయ ప్రవరాన్విత అధర్వణశాఖాయం ప్రత్నస సూత్రే కౌశల ఋషిగోత్రంః॥"- అని చెప్పవలెను.

ఇంకొల్లువారు గూడపాలవారు పుల్లేటివారు ముల్లేటివారును తమ గోత్ర ప్రవరలను- "సనాభస బ్రహ్మర్షిః శక్వర వేదపాల రాజధర్మ భోక్తవ్య ప్రజ్ఞామతి పంచార్షేయ ప్రవరాన్విత అధర్వణశాఖాయం ప్రత్నససూత్రే సనాభ ఋషిగోత్రంః"- అని చెప్పుకొనవలయును.

### 17. ప్రహర్షణ సూత్రము.

కూరాడవారు, చెరుకూరివారు, రైవరపువారు వల్లూరివారును ఒకే గోత్రప్రవరలు కలిగియుందురు. వారందఱును తమ గోత్రప్రవరలను "-ప్రహర్షణ బ్రహ్మర్షిః ప్రహర్షణ మహాకాల అధర్వశిరః త్రయార్షేయ ప్రవరాన్విత అధర్వణశాఖాయం ప్రహర్షణసూత్రే ప్రహర్షణ ఋషి గోత్రః॥"- అని చెప్పుకొనవలయును.

అమరాపువారును, ఏలేశ్వరపువారును, దిగుమర్తి వారును తమ గోత్ర ప్రవరలను "-లోకవేత్త బ్రహ్మర్షిః సర్వదృక్ మునినాయక విధిధర్మ త్రయార్షేయ ప్రవరాన్విత అధర్వణశాఖాయం ప్రహర్షణసూత్రే లోకవేత్త ఋషి గోత్రంః॥"- అని చెప్పుకొనవలయును.

మందలవారు, మందలపువారు, మొగలివారు, పోలేటి వారును తమ గోత్ర ప్రవరలను "-శిల్పిక మనుబ్రహ్మర్షిః శరోవన సత్యజ్ఞ కృశబుద్ధి కీర్ణకరః గోత్రభిత్ పంచార్షేయ ప్రవరాన్విత అథర్వణశాఖాయం ప్రహర్షణసూత్రే శిల్పిక మను ఋషిగోత్రః॥"- అని చెప్పుకొనవలయును.

కలవగుంటవారు కాటకోటవారు, కానూరివారు లింగగిరివారును తమ గోత్ర ప్రవరలను "-సహస్రబాహుబ్రహ్మర్షిః ఫలభుక్ వేదదృక్ సరవధి త్రయార్షేయ ప్రవరాన్విత అథర్వణశాఖాయం ప్రహర్షణసూత్రే సహస్రబాహు ఋషి గోత్రం॥"- అని చెప్పుకొనవలయును.

కంచరాపువారు, గూడాలవారు, గురజాపవారు, గంగారపువారును తమ గోత్ర ప్రవరలను "-దేశికబ్రహ్మర్షిః దుర్గమ దీర్ఘబాహు కుమార విజయధూర్జటి పంచార్షేయ ప్రవరాన్విత అథర్వణశాఖాయం ప్రహర్షణసూత్రే దేశిక ఋషిగోత్రం॥"- అని చెప్పుకొనవలయును.

## 18. వాస్తుక సూత్రము.

కొత్తుర్తివారును, యామలవారును, లంకపల్లివారును, వాడపల్లివారును వేమకోటవారును తమ గోత్ర ప్రవరలను "-వాస్తుకపురుషబ్రహ్మర్షిః। పత్రశాయి కృశాంగ అవధూత త్రయార్షేయ ప్రవరాన్విత అథర్వణశాఖాయం వాస్తుక సూత్రే వాస్తుకఋషిగోత్రః"- అని చెప్పుకొనవలయును.



ఏలూరివారును, కాశీవారును, కాశిపేట వారును, కొమరవిల్లివారును. బెట్టపల్లివారును, విప్పర్తివారును తమ గోత్ర ప్రవరలను "-ఇంద్రసేన బ్రహ్మర్షిః బిసాళనధవళాంగ నియతిజ్ఞ త్రయార్షేయ ప్రవరాన్విత అథర్వణశాఖాయం వాస్తుకసూత్రే ఇంద్రసేన ఋషిగోత్రః॥"- అని చెప్పుకొనవలయును.

కొల్లూరివారు గుండుముల్లవారు తుమ్మపాలవారు ముసునూరివారును తమ గోత్ర ప్రవరలను "-గిరిధర్మ బ్రహ్మర్షిః పృథుజాను సురేంద్ర పర్ణాశన త్రయార్షేయ ప్రవరాన్విత అథర్వణశాఖాయం వాస్తుకసూత్రే గిరిధర్మ ఋషిగోత్రః॥"- అని చెప్పుకొనవలయును.

కావ్యాలవారు కాండ్రేగులవారు దమరశిరివారు, దమరసింగువారు, ధర్మాసలవారును తమ గోత్రప్రవరలను "-వసుధర్మబ్రహ్మర్షిః ద్వైవత తేజోబిందు ప్రకామ్య తీక్ష్ణ వర్మర్షి పంచార్షేయ ప్రవరాన్విత అథర్వణశాఖాయం వాస్తుక సూత్రే వసుధర్మ ఋషిగోత్రః"- అని చెప్పుకొనవలయును.

అమలోజవారు, కొత్తకోటవారు కోరంటవారు హీరిన వారును తమ గోత్ర ప్రవరలను "-వజ్రచేత బ్రహ్మర్షిః కాలవిత్ సురమాని నిరాలంబ జ్ఞానచక్షు అజః పంచార్షేయ ప్రవరాన్విత అథర్వణశాఖాయం వా_కసూత్రే వజ్రచేత ఋషిగోత్రః"- అని చెప్పుకొనవలయును.

## —: 19. విశ్వభద్రసూత్రము :—

కప్పిలివారు ద్వారపూడివారు దూసావారు దేవర కొండవారును తమ గోత్ర ప్రవరలను విశ్వభద్ర బ్రహ్మర్షిః దక్షిణామూర్తి ఆమోదర్షి పులినస్త త్రయార్షేయ ప్రవరాన్విత అధర్వణశాఖాయం విశ్వభద్రసూత్రే విశ్వభద్ర ఋషిగోత్రః॥"- అని చెప్పుకొనవలయును.

కలహాండివారు, కొమర్లపూడివారు, దుద్దుపూడివారు, సక్కావారు తమ గోత్రప్రవరలను "-జ్ఞానభద్రబ్రహ్మర్షిః భావచారిసుఖాయన సర్వానువర్తి అధీరఋషిః వరగుణ పంచార్షేయ ప్రవరాన్విత అధర్వణశాఖాయం విశ్వభద్ర సూత్రే జ్ఞానభద్ర ఋషి గోత్రః॥"- అని చెప్పుకొనవలయును.

గొత్తివారు, చిలకలపూడివారు చిల్లాడవారు పామర్తి వారును తమ గోత్ర ప్రవరలను "-దేవభద్రబ్రహ్మర్షిః ఆత్మవిత్ కుశలర్షి అస్వప్న నిర్వాణ అతికల్పకు పంచార్షేయ ప్రవరాన్విత అధర్వణశాఖాయం విశ్వభద్రసూత్రే దేవభద్ర ఋషిగోత్రః॥"- అని చెప్పుకొనవలయును.

గూడపువారు చిత్తపురివారు తూరింగవారు వసుధా వారును తమ గోత్ర ప్రవరలను "-వ్యంజకబ్రహ్మర్షిః మాన్య గుణ చర్చాకర కల్పజ్ఞ త్రయార్షేయ ప్రవరాన్విత అధర్వణ శాఖాయం విశ్వభద్రసూత్రే వ్యంజక ఋషి గోత్రః।"- అని చెప్పుకొనవలయును.



గంగా ధరణివారును, చేజిక్కవారును బొల్లోజవారును తమ గోత్రప్రవరలను- "ప్రబోధక బ్రహ్మర్షిః ఖాతజ్ఞ తామ్రిక దక్షధీర త్రయార్షేయ ప్రవరాన్విత అధర్వణ శాఖాయం విశ్వభద్రసూత్రే ప్రబోధఋషి గోత్రః।"- అని చెప్పుకొనవలయును.

## —: 20. శక్వర సూత్రము. :—

ఈడలాడవారు తంగేడిపల్లివారు బూసిదిపాకవారు హీరోజవారును తమ గోత్ర ప్రవగలను- "శక్వరబ్రహ్మర్షిః యజ్ఞభుక్ అక్షర శుగుణజ్ఞ గంగావాస ఆత్మబోధక పంచార్షేయ ప్రవరాన్విత అధర్వణశాఖాయం శక్వరసూత్రే శక్వర ఋషిగోత్రః॥"- అని చెప్పుకొనవలయును.

అవుపాటివారు, గూడూరివారు, తాతోలువారు నడిపల్లివారును తమ గోత్ర ప్రవరలను- "వేదపాలబ్రహ్మర్షిః ప్రద్యుమ్న కాండజ్ఞ సర్వజ్ఞ త్రయార్షేయ ప్రవరాన్విత అథర్వణ శాఖాయం శక్వరసూత్రే వేదపాల ఋషిగోత్రః॥"- అని చెప్పుకొనవలయును.

గూడపల్లివారు, దొడ్డిపర్తివారు, దండువారు, యండమూరివారును తమ గోత్ర ప్రవరలను- "రాజధర్మబ్రహ్మర్షిః శరభ మనోజ్ఞ అనిమిష దుర్గస్త కల్పవిత్ పంచార్షేయ ప్రవరాన్విత అధర్వణశాఖాయం శక్వరసూత్రే రాజధర్మ ఋషి గోత్రః॥"- అని చెప్పుకొనవలయును.

మద్దుర్తివారు, మూర్నవారు, లంకవారు, నిడమర్తి వారు తమ గోత్ర ప్రవరలను- "భోక్తృవ్య బ్రహ్మర్షిః నీరద్రాంగ ఉపమర్షి విశ్వకర్మా త్రయార్షేయ ప్రవరాన్విత అథర్వణ శాఖాయాం శక్వర సూత్రే భోక్తృవ్య ఋషిగోత్రః॥"- అని చెప్పుకొనవలయును.

కొత్తపల్లివారు, పడిందలవారు, పంతమువారు, పింజపువారు వింజరపువారును తమ గోత్ర ప్రవరలను- "ప్రజ్ఞామతి బ్రహ్మఋషిః భూచరజ్ఞ పురోవిత్ సురవర త్రయార్షేయ ప్రవరాన్విత అథర్వణ శాఖాయాం శక్వరసూత్రే ప్రజ్ఞామతి ఋషిగోత్రః॥"- అని చెప్పుకొనవలయును.

## ప్రణవ శాఖీయుల సూత్రకర్తలు

సుపర్ణసఋషి తన ధర్మపత్నియగు జ్ఞానశక్తియందు అయిదుగురు పుత్రుల గాంచెను. వారియందు జ్యేష్ఠుండగు ఉపసుపర్ణసఋషి తక్క మిగిలిన నలుగురును గృహస్థులైరి. వీరలందు ప్రతియొక్కరును సుతపంచకమును పొందిరి. బిడ్డలయందు జ్యేష్ఠులెల్లరును సూత్రకర్తలైరి.

మూలపురుషుండగు సుపర్ణసఋషి సుపర్ణససూత్రమునకు కర్తయయ్యెను. అతని ద్వితీయ పుత్రుండగు విశ్వజ్ఞుని జ్యేష్ఠపుత్రుండగు మణిభద్రుండు మణిభద్రసూత్రమునకును, మూడవ కుమారుండగు పరీతఋషి యొక్క జ్యేష్ఠపుత్రుండు ఆదిత్యసేనుండా దిత్యసేన సూత్రమునకును, నాలుగవకుమా



రుండగు సౌరసేనుని పెద్దకొడుకగు తేజోధర్మర్షి మైత్రేయ సూత్రమునకును, చివరివాడగు సాంఖ్యాయన ఋషియొక్క జ్యేష్ఠ పుత్రుండగు ఉపకల్పర్షి భోధక సూత్రమునకును కర్తలైరి.

ఈ అయిదు సూత్రముల వారలను ప్రణవవేదీయులనియందురు. ఈ అయిదు సూత్రములనే యే యింటిపేరుల వారలెట్టిరీతి తమ గోత్ర ప్రవరలను చెప్పుకొనవలయునో క్రమముగా వివరించెదను వినుడు.

## ప్రణవ వేదీయుల గోత్ర ప్రవరలు

### 21. సుపర్ణస సూత్రము.

కఱుపర్తివారు, త్రిపురారివారు, నరవవారు, నాగమల్లివారు, పెట్లవారు, బొండాడవారు, మొగలికుర్తువారు, వెలగలేటివారును నొకే గోత్ర ప్రవరలు గలిగియుందురు. వారెల్లరును తమ గోత్ర ప్రవరలను "సపర్ణస బ్రహ్మర్షిః ఉపసుపర్ణ విశ్వజ్ఞ పరీత సౌరసేన సాంఖ్యాయన పంచార్షేయ ప్రవరాన్విత ప్రణవశాఖాయాం సుపర్ణస సూత్రే సుపర్ణ ఋషిగోత్రః॥"- అని చెప్పవలయును.

అడవికొలనువారు, అడవిపల్లివారు, గోనుగుంటవారు, పాటిమీదవారు, పుల్లేటిఋర్తివారు, పెదపాటివారు, పెదపలివారు, యేడిదవారును తమగోత్ర ప్రవరలను- "విశ్వజ్ఞ బ్రహ్మర్షిః మణిభద్ర మునిసువ్రత శ్రుతివర్ధన యాజ్ఞికసంజ్ఞక

పంచార్షేయ ప్రవరాన్విత ప్రణవశాఖాయం సుపర్ణసూత్రే విశ్వజ్ఞ ఋషిగోత్రః॥''- అని చెప్పుకొనవలయును.

కాలధరివారు, కౌలూరివారు, కందాళవారు, పొడుగువారు, నెల్లూరివారును తమ గోత్ర ప్రవరలను- ''పరీత బ్రహ్మర్షిః ఆదిత్యసేన అర్వాంతప అర్చిత కర్దమ పరాత్పర పంచార్షేయ ప్రవరాన్విత ప్రణవశాఖాయం సుపర్ణసూత్రే పరీతర్షిగోత్రః॥''- అని చెప్పుకొనవలయును.

గొల్లపల్లివారు, ధర్మవరపువారు, మానిపల్లివారు, వానపల్లివారును తమ గోత్ర ప్రవరలను- ''సౌరసేన బ్రహ్మర్షి తేజోధర్మ సుదర్శన ఉపగోప యజ్ఞ సాంత్వర్షి పంచార్షేయ ప్రవరాన్విత ప్రణవశాఖాయం సుపర్ణసూత్రే సౌరసేనర్షి గోత్రః॥''- అని చెప్పుకొనవలయును.

చోడవరపువారు, పిల్లెడవారు, నడితోకవారు, మందపాకవారు, శ్రీరామవారును తమగోత్రప్రవరలను- ''సాంఖ్యాయన బ్రహ్మర్షిః ఉపకల్ప దేవసేన ఆదిత్య నిగమ ఉపయజ్ఞ పంచార్షేయ ప్రవరాన్విత ప్రణవశాఖాయం సుపర్ణస సూత్రే సాంఖ్యాయన ఋషిగోత్రం॥''- అని చెప్పుకొనవలయును.

## 22. మణిభద్ర సూత్రము.

గొన్నాబత్తుల, చెన్నోజ, పెదగాడి, బెన్నాబత్తుల, వేమవరపువారలు తమ గోత్ర ప్రవరలను- ''మణిభద్ర బ్రహ్మర్షిః వాటకాంగ యాజక నాదబిందు సమావృత్త సర్వదమః పంచార్షేయ ప్రవరాన్విత ప్రణవశాఖాయం మణిభద్ర సూత్రే మణిభద్ర ఋషిగోత్రః॥''- అని చెప్పుకొనవలయును



కిల్లాడ, చెవ్వ్యారి, వరదాయను మూడింటి పేరుల వారును తమ గోత్ర ప్రవరలను ''మునిసువ్రత బ్రహ్మర్షిః ముద్గల పాశుపతి శేఖర త్రయార్షేయ ప్రవరాన్విత ప్రణవ శాఖాయం మణిభద్రసూత్రే మునిసువ్రత ఋషిగోత్రః॥''- అని చెప్పుకొనవలయును.

తాళాబత్తులవారు, మద్రికంటివారు, వల్లభాపురపువారును దమ గోత్ర ప్రవరలను- ''శృతివర్ధన బ్రహ్మర్షిః లభ్యజ్ఞ వరశిష్ట బ్రహ్మవిత్ త్రయార్షేయ ప్రవరాన్విత ప్రణవశాఖాయం మణిభద్రసూత్రే శృతివర్ధనఋషిగోత్రః॥''- అని చెప్పుకొనవలయును.

పట్నాలవారు, నెలమత్తుర్తివారు, విశ్వనాథపువారు, లోపెంటవారు తమ గోత్ర ప్రవరలను- ''యాజ్ఞిక బ్రహ్మర్షిః ఆత్మబోధ పరమహంస యువ్యజ్ఞ త్రయార్షేయ ప్రవరాన్విత ప్రణవశాఖాయం మణిభద్ర సూత్రే యాజ్ఞికఋషిగోత్రః॥''- అని చెప్పుకొనవలయును.

కరపువారు, దేవువారు, దేవాదులవారు, సజ్జనపువారును తమ గోత్ర ప్రవరలను- సౌంజ్ఞిక బ్రహ్మర్షిః హయగ్రీవ యమిః కాలాగ్ని రుద్ర త్రయార్షేయ ప్రవరాన్విత ప్రణవశాఖాయం మణిభద్ర సూత్రే సౌంజ్ఞిక బ్రహ్మర్షిః గోత్రః॥''-అని చెప్పుకొనవలయును.

## 23. ఆదిత్యసేన సూత్రము.

కేశవకర్తి వారును, వీరభోజనంవారును, శీలామంతుల వారు పరిక్కవారును తమ గోత్ర ప్రవరలను- "ఆదిత్యసేన బ్రహ్మర్షిః సాధక అంతిక సత్యవచార ధీరత త్రయార్షేయ ప్రవరాన్విత ప్రణవశాఖాయం ఆదిత్యసేన సూత్రే ఆదిత్యసేన ఋషిగోత్రః॥"- అని చెప్పుకొనవలయును.

ఉమ్మిడాలవారు. కర్రివారు, కోరుకొండవారు, కొ[illegible] వారు పరిక్కవారును, తమ గోత్ర ప్రవరలను- "అర్యంతక బ్రహ్మర్షిః నిరత అపదర ఫణినః దేవదత్త రూపాయన పంచార్షేయ ప్రవరాన్విత ప్రణవశాఖాయం ఆదిత్యసేనసూత్రే అర్వంతక ఋషిగోత్రః॥"- అని చెప్పుకొనవలయును.

నంబూరివారు, పెంటవారు, మారొక్కండవారు, శ్రీపాదపువారును తమ గోత్ర ప్రవరలను- "అర్చిత బ్రహ్మర్షిః వరగతి ఉత్తానపాది హిమావాస త్రయార్షేయ ప్రవరాన్విత ప్రణవశాఖాయం ఆదిత్యసేనసూత్రే అర్చితఋషిగోత్రంః॥"- అని చెప్పుకొనవలయును.

కడియంవారు, గన్నవరపువారు, జుత్తాడవారు బొద్దాగివారును తమ గోత్ర ప్రవరలను- "కర్దమ బ్రహ్మర్షిః ఛద్రద అవసిత భూరిశర త్రయార్షేయ ప్రవరాన్విత ప్రణవశాఖాయం ఆదిత్యసేన సూత్రే కర్దమ ఋషి గోత్రః॥"- అని చెప్పుకొనవలయును.



ఆమ్మనప్రోలువారును, కొలందివారును, తెనాలివారును, ధనాలవారును తమ గోత్ర ప్రవరలను- "పరార్చిత బ్రహ్మర్షిః వీరధర్మ నిగ్రహ ప్రాచీనయోగ్య విపాక శ్రామిక పంచార్షేయ ప్రవరాన్విత ప్రణవ శాఖాయం ఆదిత్యసేన సూత్రే పరార్చిత ఋషిగోత్రః॥"- అని చెప్పుకొనవలయును.

## 24 మైత్రేయ సూత్రము

కొడమంచిలివారు, జొన్నకోటవారు, పెదపూడివారు, పెదప్రోలువారు, పేరూరివారును తమ గోత్ర ప్రవరలను- "తేజోధర్మ బ్రహ్మర్షిః తైజస ధవర పండితః త్రయార్షేయ ప్రవరాన్విత ప్రణవశాఖాయం మైత్రేయసూత్రే తేజోధర్మ ఋషిగోత్రం॥"- అని చెప్పుకొనవలయును

కాకుమానువారు, ద్రాక్షారంవారు, పాలకొల్లువారు, బంగారువారు, స్వర్ణవారు, శిఖావారును తమ గోత్ర ప్రవరలను- "సుదర్శన బ్రహ్మర్షిః సౌవగ్ని విదుష్టాతర్ధగ సవాధ విధుః పంచార్షేయ ప్రవరాన్విత ప్రణవశాఖాయం మైత్రేయ సూత్రే సుదర్శన ఋషిగోత్రః॥"- అని చెప్పుకొనవలయును.

పట్నపువారు, భవిరివారు, సవిరివారు, వెన్నకోటవారు, లోలుగువారును తమ గోత్ర ప్రవరలను- "ఉపగోప బ్రహ్మర్షిః శారద మహిత నాగవాస త్రయార్షేయ ప్రవరాన్విత ప్రణవశాఖాయం మైత్రేయసూత్రే ఉపగోప ఋషి గోత్రః॥"- అని చెప్పుకొనవలయును.

దాకోజవారు, దమ్మానిపాటివారు, బూరగాంవారును తమ గోత్ర ప్రవరలను "యజ్ఞబ్రహ్మర్షిః కాలభాగ భావజ విశిష్ట అభితర్షి భర్గః పంచార్షేయ ప్రవరాన్విత ప్రణవశాఖాయం మైత్రేయసూత్రే యజ్ఞఋషిగోత్రః"- అని చెప్పుకొనవలయును.

చింతలూరివారు, చిలుకలపల్లివారు, పావులూరివారు. వసంతాడవారును తమ గోత్రప్రవరలను- "సాంత్వ బ్రహ్మర్షి! ప్రేరక సర్వభూషిత బుద్ధిసాక్షీ తురీయః గోపాయన పంచార్షేయ ప్రవరాన్విత ప్రణవశాఖాయం మైత్రేయ సూత్రే సాంత్వ ఋషిగోత్రః॥- అని చెప్పుకొనవలయును.

25. బోధక సూత్రము.

బైటారివారు, ముండూరివారు, జనాంవారును తమ గోత్ర ప్రవరలను- "ఉపకల్పబ్రహ్మర్షిః స్ఫోటాయననియంగ శాంతః త్రయార్షేయ ప్రవరాన్విత ప్రణవశాఖాయం బోధక సూత్రే ఉపకల్ప ఋషిగోత్రః॥ అని చెప్పుకొనవలయును.

అనుపోజవారును, జలదంగివారు, దేవళ భద్రవారు పూడివారును తమ గోత్ర ప్రవరలను- "దేవసేనబ్రహ్మర్షి! విశ్వధామ శంభుః సాంతర్దిః త్రయార్షేయ ప్రవరాన్విత ప్రణవశాఖాయం। బోధకసూత్రే దేవసేన ఋషిగోత్రః॥"- అని చెప్పుకొనవలయును.

కాటువారు, కాజవారు, చేబ్రోలువారు, చెంబోలు వారు, దిండువారు, పేల్పూరివారును తమ గోత్రప్రవరలను-



"ఆదిత్యబ్రహ్మర్షిః బంధమోక్ష సాత్విక అంతర్ముఖ పరంజ్యోతి త్రిప్రధాత్మ పంచార్షేయ ప్రవరాన్విత ప్రణవశాఖాయం బోధకసూత్రే ఆదిత్య ఋషిగోత్రః॥- అని చెప్పవలయును.

కాజులూరివారు, కింతాడవారు, పలిపిలివారు, పాలపర్తివారు, బొబ్బిలివారు, నేదులూరివారును తమ గోత్ర ప్రవరలను- "నిగమ బ్రహ్మర్షిః విముక్త వనస్పతి కేవలర్షి త్రయార్షేయ ప్రవరాన్విత ప్రణవ శాఖాయం బోధక సూత్రే నిగమఋషిగోత్రః॥"-అని చెప్పుకొనవలయును.

కోటవారు, తణుకువారు, పెదకోటవారు, పోటుపాటి వారును తమ గోత్ర ప్రవరలను- "ఉపయజ్ఞ బ్రహ్మర్షిః సదర్శ్య అవ్యాజ ధర్మాగ్ని ఔపయజ్ఞ యువాకః పంచార్షేయ ప్రవరాన్విత ప్రణవశాఖాయం బోధకసూత్రే ఉపయజ్ఞ ఋషిగోత్రః॥"- అని చెప్పుకొనవలయును.

—అని వివరించిరి. శ్రద్ధగల భక్తులు భాషాభేదము లేక వారి వారి భాషా లిపులయందు వానిని వ్రాసికొని భద్రపఱచుకొనిరి. అట్లు వ్రాసికొనిన వారలయం దన్య కులజులును గన్పట్టిరి. తదనంతరము శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారు తాము వైశాఖశుద్ధ దశమీ భానువారము సమాధి బొంద దలంచితినని ప్రకటించిరి.

శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారి సలహాననుసరించి గోవిందమాంబగారు సిద్ధయ్యను పూలకొఱకు బనగానపల్లెకు

—అని ఆదిశేషుని స్మరించవలయును. ఆసన విధులందు శిరస్సు నెట్లుంచు నదియు చెప్పఁబడనిచో స్వాధీన మగునేని జాలంధరము యోగ్యము. దృష్టినియమము చెప్పబడనిచో స్వాధీన మగునేని భ్రూమధ్యమున నిల్పుట యోగ్యము. చేతులెట్లుంచ వలసినదియు చెప్పఁబడనిచో సిద్ధాసనము నందువలె నుంచుట శ్రేయము. చేతులనే నడుమునైనను పట్టుకొమ్మని చెప్పఁబడనిచో బొటనవ్రేలు తర్జని కలిపి పట్టుట యోగ్యమని యెఱుంగుము *

ఆ. వె. ఆసనం బెఱుగక నామర్మ కర్మంబు
గురువు చేత దెలిసి కూర్చుకున్న
మనసు నిల్పుకున్న మరిద్విజుఁ డెట్లగు ?

పద్మాసనాది ఆసన లక్షణములను దెలిసికొనకయును, ఆసనముల రహస్యములను దానియొక్క ప్రయోజనమును గురువుల వలన తెలిసికొని, ఆ ప్రకారము చేయకుండినను, ఆసనస్థుడై యుండి మనసును స్థిరముగా నిలుపజాలక పోయినను, అట్టివాఁడు పునర్జన్మ రహితుఁడు గానేరడు. ఆసనము వలన ప్రయోజనమును భగవద్గీత పాతంజలియోగశాస్త్రము హఠయోగప్రదీపిక మొదలగు గ్రంథరాజముల యందు వివరించబడియే యున్నది. ఆసనముల యందు ముఖ్యమగు వానిని వివరింతును వినుము.

పాతంజలి యోగశాస్త్రము పా ౨ సూ ౪౬ నందు 'స్థిరసుఖ మాసనమ్' ఆసనము యొక్క దృఢాభ్యాసముచే



చిత్తమునకు స్థిరత్వ మేర్పడునని చెప్పబడియున్నది. హఠయోగ ప్రదీపికయందు 'కుర్యాత్తదాసనం స్థైర్యమారోగ్యం చాఙ్గలాఘవమ్'- ఆసనాభ్యాసముచే స్థైరమును అనఁగా చిత్తము చలింపజేయని స్థిరస్వభావమును, ఆరోగ్యమును, అంగ లాఘవమును కలుగజేయునని తెలుపబడినది. అంగ లాఘవమనఁగా శీతవాతాది దోషములు దేహమునకు ప్రాప్తింప కుండుట యని యెఱుఁగునది. దర్శనోపనిషత్తునందు- 'ఆసనం విజితం యేన జితం తేన జగత్త్రయం'- ఎవనిచేత ఆసనములు జయింప బడుచున్నవో వానికి మూడు లోకములు స్వాధీనములగును- అని చెప్పబడియున్నది.

1. పద్మాసనము :- ఎడమతొడమీద కుడిపాదమును, కుడి తొడమీద నెడమపాదము నుంచి వెనుక ప్రక్కగ కుడి చేతివలన ఎడమతొడపై నుండు కుడికాలి పెద్దవ్రేలును, ఎడమ చేతివలన కుడితొడపై నుండు ఎడమకాలి పెద్దవ్రేలును పట్టుకొని హృదయమునకు నాలుగంగుళము లవకాశముండునట్టుల ఱొమ్మున గడ్డము నుంచి భ్రూమధ్యమందు దృష్టిని నిలుపుట పద్మాసన మనఁబడును. ఇయ్యది సకల వ్యాధులను హరించును. దీనికి బద్ధ పద్మాసనమనియును శుభాసనమనియును నామాంతరములు గలవు.

2. స్వస్తికాసనము :- మోకాలికిని తొడలకును నడుమ రెండు పాదములం జొనిపి శరీరమును చక్కగ నిక్కించుట స్వస్తికాసన మగును. ఇది సుఖము నొసంగును.

3. ముక్త పద్మాసనము :- పద్మాసనము వేసికొని యుండి గడ్డంబును రొమ్మున హత్తించి చిత్తము నందు ధ్యానంబు చేయుచు అపానమును ఊర్ధ్వముగా రేచించి కుండలీశక్తి యుక్తముగ నిల్పి ప్రాణవాయువును విడుచుట ముక్త పద్మాసనమగును. దీనిచే నధికము జ్ఞానబోధము కలుగును. నాడీద్వారమునందు వాయువు నిల్చును. ఇట్టి విధముగా మృతులగువారును ముక్తిని పొందుదురు. దీనికి బద్ధ పద్మాసనమని నామాంతరము గలదు

4. కూర్మాసనము :- గుదమునకు ఉభయ పార్శ్వముల యందు రెండుకాళ్ళ మడిమలు హత్తించి రెండు మోకాళ్ళను భూమియందుంచి నిక్కచక్కగా గూర్చుండుట కూర్మాసన మనబడును. దీనిచే ఎనుబది వాతదోషములు తొలగిపోవును.

5. మయూరాసనము :- చేతివేళ్ళను విరళము చేసి నేలయందు మోపి చేతులను నాభి కిరుప్రక్కల యందుంచి ముఖమును పైకెత్తి కాళ్ళను నెమలితోకవలె చాచి పైకెత్తియుండుట మయూరాసన మనఁబడును. దీనిచే ఉదరసంబంధములగు గుల్మము మొదలగు వ్యాధులు తొలఁగి యాకలి పుట్టును. విషమును విషపదార్థములును జీర్ణమగును. త్రిదోషములును సర్వపాపములును తొలంగును.

6. అర్భకాసనము :- రెండుకాళ్ళను భూమియుందుంచి పిరుదలను క్రింద మోపియైనను మోపకయైనను



మోకాళ్ళమీద శిరమునుంచి మోకాళ్ళను రెండు చేతులతో చుట్టి పట్టుకొనుట అర్భకాసన మనఁబడును. ఇయ్యది యత్యంత సుఖాస్పదమైనది.

7. ధనురాసనము :- పాదాంగుష్ఠముల రెంటిని రెండు చేతులచే ధనురాకృతిగ వీపువెనుక చెవులవఱకు సరిగా బట్టియుండవలయును. అనఁగా కుడికాలి బొటనవ్రేలిని బట్టియుండు ఎడమచేతిని చాచికొని ఎడమకాలి బొటనవ్రేలిని బట్టియుండు కుడిచేతిని చెవివఱకు ఈడ్చుట యని భావము దీనిని ధనురాసనమని యందురు. ఇది కఫాదిదోషములను నివర్తింపజేసి మలశుద్ధిని చేయును.

8 గోముఖాసనము :- ఎడమకాలి మడమ కుడివీపు ప్రక్కగా కటిప్రదేశమునకు క్రిందుగను- అట్లే కుడికాలి మడమవీపు ప్రక్కగను మోకాలుమీద మోకాలు గదియ నుంచికూర్మాసనమువలె భూమియందుంచక శరీరము చక్కగ నిక్కించి భ్రూమధ్యమును వీక్షించుచుండుట గోముఖాసన మనఁబడును. దీనివలన అపానవాయువు సిద్ధి కలుగును. జలంధర వ్యాధి నివర్తించును. ధౌతి నాళిక్రియా సిద్ధులను కలుగును.

9. సిద్ధాసనము :- ఎడమకాలి మడమ మూలాధారమందును, కుడికాలిమడమ లింగస్థానమునందును ఉంచి శిరస్సును కంఠమును భుజములను చక్కగా నిక్కించి భ్రూమధ్యమును వీక్షించుట సిద్ధాసన మనఁబడును. దీనిచే

ఇంద్రియ నిగ్రహమును శరీర పాటవమును నిర్మల చిత్తవృత్తియును ప్రాప్తించును.

10. మత్స్యేంద్ర సిద్ధాసనము :- గుదమునకును లింగస్థానమునకును నడుమ ఎడమకాలి మడమచే హత్తించి కుడికాలి మడమను లింగస్థానమందు హత్తించి పద్మాసనస్థుడై నాసికాగ్రమును వీక్షించు భంగి వీక్షింప మత్స్యేంద్ర సిద్ధాసన మనంబడును. దీనివలన మోక్షకవాట ప్రతిబంధ నివృత్తియగును.

11. సింహాసనము :- అండముల క్రింది నరముల యందు తొడలయొక్క వెనుకటి భాగములు సోకునట్లుగా కుడిప్రక్క ఎడమ మడమను, ఎడమప్రక్క కుడిమడమనుంచి కుడి యెడమ చేతులవ్రేళ్ళను మోకాళ్ళమీదుగ సవ్యంబుగ నెడల్పుగనుంచి నిక్కించి కూర్చుండి నోరు తెఱచికొని నాలుకను జాచి ఏకాగ్రచిత్తుండై నాసికాగ్రమునుచూచుట సింహాసన మనంబడును. ఇయ్యది బంధత్రయమును దొలగించును.

12. కపాలాసనము :- తలక్రిందుగ నిలచి భ్రూమధ్యమందలి బిందువును జూచుచుండుట కపాలాసన మనంబడును. దీనిని ప్రతిదినమును జాముసేపు అభ్యసించుచుండినచో మూడు నెలలకు సకల రోగములు నివారణ మగును. ఆకలిపుట్టును, మృత్యుంజయుం డగును. మరియు శ్రమయును, మఱి మఱి అభ్యసించు చుండినచో విషయముల



వలన కల్గిన శ్రమయును నివర్తించును. దీనికి అధోముఖాసనమనియును, ఖగాసన మనియును, వృక్షాసన మనియును, విపరీతకరణి యనియును నామాంతరములు గలవు. విపరీతకరణియందు చేతులతో నడుము పట్టుకొనవలయును. ఈ యాసనము మొదటి దినము క్షణకాలమును మఱు దినము రెండు క్షణములును ఇట్లు క్రమ క్రమముగా దినమున కొక్క క్షణంబధికము చేయుచు నభ్యసించ వలయును

13. అపానాసనము :- ఒక పాదము భుజముపై నుంచి మరియొక పాదము నేలయందు మోపి నిలచి యుండుట అపానాసన మనంబడును. ఇయ్యది సకల పూరకములకును ఆశ్రయమైనది. అపానవాయువు వలన గలుగు దోషములను హరించును.

14 ప్రాణాసనము :- ఒక పాదమును తొడయందును, మఱియొక పాదమును భుజముమీదుగ నుంచుట ప్రాణాసనమనంబడును ఇయ్యది సకల సిద్ధులను ప్రసాదించును.

15. ముక్తాసనము :- ఎడమకాలి మడమచే మూలాధారమును గప్పి కుడిపాదమును ఎడమతొడపై నుంచుట ముక్తాసన మనంబడును.'' అని వివరించిరి శ్రీవారి బోధనలను వినిన భక్తగణము మిగుల యానందించి స్వాములవారిని వేనోళ్ళ పొగడిరి.

—0—

# సమాధి ప్రకరణము



## దేవరహస్యము.

శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారు చిరకాలము క్రిందటనే తమ కొఱకొక సమాధిని సిద్ధపఱపించుకొని యందు ప్రతినిత్యమును యోగ నిద్రాభ్యాసము గావించు చుండిరి. శ్రీ గోవిందయాచార్యుల పట్టాభిషేకానంతరము నాలుగవ దివసంబున సమాధి నొంద నున్నాడనని ముందే ప్రకటించి యుండెను వారి ప్రకటన ననుసరించి...వైశాఖశుద్ధ భానువారమున తమ పుత్రుడగు గోవిందయాచార్య స్వాములవారిని దగ్గఱకు పిలచి "నాయనా! నేను ఇచ్చటకు చేరి అజ్ఞానులను సుజ్ఞానులుగ మార్చుచు నూట డెబ్బదియైదు వత్సరముల యాయుః ప్రమాణమును పూర్తి గావించి యుంటిని. ఈకలికాలము నందు మానవుల మనస్సులను ధర్మమార్గమునకు మరలించి పరబ్రహ్మోపాసకులుగ నొనరించితిని. నేను నిర్వహించిన యీ కార్యభారము నీపై నుంచితిని గాన పామరుల యందు జ్ఞానజ్యోతిని వెలిగించుట నీ కాధర్మంబై యున్నయది. నియతంబుగ కర్తవ్యంబుగ నియమించ బడిన యీపనిని జేయుచుండుము. ఈదివసంబున మధ్యాహ్నము సమాధినిష్ఠ నుండక తప్పదు" అని హితులు గడిపెను. అంత గోవిందయాచార్యులు పామరునివలె ప్రకృతిచే బంధింపబడినవాడై దుఃఖింప దొడంగెను. అంత స్వాములవారు పుత్రుని యోదార్చుచు "నాయనా! నీకొక దేవరహస్యమును దెల్పెదను వినుము. పరమేశ్వరి నీకు పుత్రి

కగా నుద్భవించును ఆ వీరమాతకు భూతభవిష్యత్ వర్తమానములు కరతలామలకములు. ఆమె బ్రహ్మజ్ఞానియై నావలె ననేక మహిమలను ప్రదర్శించును. ఆమె సత్య వాక్కు గలదియై పలికిన పలుకులెల్ల సద్యోఫలమును బొందగలవు. తుదకామెయును నావలెనే సమాధిని ప్రవేశింపగలదు. నాకేవిధముగా మఠము లేర్పడి పూజాదులు జరుగుచుండునో- అదే విధముగా ఆమెకును జరుగగలవు. అందుచేత నీవు చింతించ వలసిన పని లేదు నీ యవసరముల నన్నిటిని నామెయే దీర్పగలదు. ఆ బాలికకు ఈశ్వరమ్మ యను నామకరణము చేయుము. నేను సిద్ధయ్యపై మిక్కుటముగ ప్రేమను జూపుచుంటినని నీ వెరుంగుదువు అతఁడు కేవలము ఈశ్వరాంశ సంభూతుఁడు పూర్వజన్మమున మా ప్రణాళి ననుసరించి రాచబిడ్డయై జన్మించి ప్రమాదవశంబున గోహత్య గావించి తదనంతరము నాశిష్యుండై తారకోపదేశమును బొందెను. గోహత్యాదోష ఫలితముగ తిరిగి మహ్మదీయ వంశమున జన్మించవలసి వచ్చెను. కర్మను బట్టియే [illegible] ములు ప్రాపించుచుండును. ఒక రహస్యమును దెల్పెద వినుము. శూద్ర ద్వేషులగు బ్రాహ్మణులు మరుజన్మంబున శూద్రులై పుట్టక తప్పదు. అట్లే బ్రాహ్మణ ద్వేషము గల వారు బ్రాహ్మణులై పుట్ట తత్ఫలితమును అనుభవించగల యును. మనము దేనిని ద్వేషించెదమో అయ్యది పొంద తీరవలయును. నాయనా! సిద్ధునియొక్క భక్తి అపారమైనది.



అతనికి పూర్వ పునర్జన్మల జ్ఞానము కలదు ...నీవు మీతల్లిని పూజించుచు ధన్యుఁడవుకమ్ము" అని దీవించెను.

శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారు సమాధిస్థులు పోవుచున్నారని విని ప్రజలా దృశ్యమును తిలకింప తండోపతండములుగా విచ్చేసియుండిరి. వారందఱును స్వాములవారు సమాధి చెందుట విషయమై మిగుల చింతాక్రాంతులై స్వామిని యనేక విధంబుల ప్రస్తుతి గావించుచు తుదిసారిగ కాలజ్ఞానమ్మును బోధింపుడని ప్రార్థించిరి. అంత స్వాములవారు మందహాసము జేయుచు వారి కోరికను మన్నించి కాలజ్ఞానబోధ గావించిరి.

—వారి బోధనలకు జనులందఱును మిగుల ముదమొందిరి.

తదనంతరము శ్రీ స్వాములవారు గోవిందమ్మగారిని గాంచి "సౌభాగ్యవతీ! నేను సమాధియందు ప్రవేశించు ముహూర్తము సమీపించు చున్నది. నేను సమాధి నిష్ఠయందు ప్రవేశించిన తదనంతరము లోకాచారము ననుసరించి వైధవ్యమును పొందనవసరము లేదు. నేను జీవసమాధిని పొందుచుండుటవలన సజీవునిగనే భావింపుము. నీవు పసుపు కుంకుమ మెట్టెయలు గాజులు పూసలు యథావిధిగ నుంచుకొనుము. నీవు వానిని తీయ లేదని నిందించినవారు అనేక కష్ట నష్టములకు గురి కాగలరు నామఠము శాశ్వతముగ నుండును కాని-మనవంశము అంతరించును. మన చిరంజీవి సౌభాగ్యవతి వీరనారాయణమ్మ సంతతివారు ఈ

పీఠాధిపత్యమును భక్తి శ్రద్ధలతో నిర్వహించగలరు. నేను బాహ్య ప్రపంచమునందు తిరిగి నంత కాలము నాతో నీవును ఎట్లు పూజింప బడియుంటివో- అట్లే నీ జీవితాంతమును పూజింప బడుదువుగాక! యని దీవించి ప్రజలను గాంచి "నాయనలారా! గోవిందాచార్యుల గర్భమున పంచమాతృక లుద్భవింతురు. వారు ఈశ్వరమ్మ, పార్వతమ్మ, గోవిందమ్మ, గిరితాంబమ్మ అను పేర్లతో వర్ధిల్లెదరు. మీకు వారు జ్ఞాన బోధలను గావించెదరు. నేను సమాధియందు ప్రవేశించిన యనంతరము సిద్ధని మూలమున యొక మహత్తర విషయము తెలియగలదు. నాసమాధి కాలమున పాపమాతడు లేకుండు నటుల చేయవలసి వచ్చినది. అతనికీర్తి యాచంద్రార్కము వర్ధిల్లుగాక!!" యని దీవించెను.

అంతలో గోవిందయాచార్యులవారు స్వాములవారిని గాంచి "తండ్రీ! మీ చేతిబెత్తమును, శిఖాముద్రికను, పాదుకలను, యోగదండమును, కమండలమును దయతో నాకు ప్రసాదింపుడ"ని ప్రార్థింప స్వాములవారు మంద సము జేయుచు "బిడ్డా! ఇవి మీకు చెందనేరవు పండ్రెండు వత్సరములహోరాత్రములు నాకు శుశ్రూష గావించిన శిష్యుడు సిద్ధయ్యకు చెందున"ని బలికి వాని నొసంగుటకు నిరాకరించెను. శ్రీవారు జనులందరిని యాశీర్వదించి మౌన ముద్ర వహించి సమాధియందొక యఖండజ్యోతిని ప్రజ్వరిల్ల జేసి యద్దానిని తన ప్రక్కనె యుంచుకొని సమాధినిష్ఠయందు



ప్రవేశించిరి. భక్తగణము జయజయ నినాదములను గావించుచు సమాధి తలుపులను బిగియించిరి. జనులు స్వాముల వారి మహిమలను తలంచుకొనుచు ఆనంద విచారములతో తమ తమ నెలవుల కరిగిరి.

## గురుని లీలా విలాసము.

గోవిందమ్మగారి యాజ్ఞావర్తియైన సిద్ధయ్య బనగాన పల్లి పోవుచుండెను. మార్గము కీకారణ్యమున నుండుటచే పగలు ప్రయాణము చేయుటయే యాకాలమున బహుదుస్తరముగా నుండెడిది. సిద్ధయ్య ఆరేయి యందా మార్గమున గురునామస్మరణము జేయుచు సమాధికి పుష్పములను వేగముగా గొని రావలయునను దృఢ నిశ్చయముతో పోవుచుండెను. మార్గమధ్యంబున రాళ్ళు రప్పలచే కలుగు బాధను గణింపడయ్యెను. అతడు బనగానపల్లి చేరకుండగనే సూర్యోదయమాయెను. దానం జేసి మార్గమధ్యమందుగల నొక సరోవరమునందు స్నానమాచరించి సద్గురుని తలంచుచు ప్రయాణము సాగించుచుండెను. ఇంతలో నామార్గమధ్యంబున యపరశివుని భంగి నొక వృక్షచ్ఛాయ యందు తపమాచరించుచున్న ముని పుంగవు డొకడు గన్పట్టెను. అతని తపోనిష్ఠకు భంగము కలిగించుట శ్రేయము గాదని పలుకరింపకయే సిద్ధయ్య తనదారిన తాను పోవుచుండ నా యోగీశ్వరుండు సిద్ధయ్యను పిలచి "నాయనా! నీ వెవ్వడవు! ఎచ్చోటి కేల పోవుచుంటివి! నీకే యాపద సంభ

వించి నటుల దోచుచున్నయది. అద్దాని సందేహింపక నాతో చెప్పుము. ఆ యాపదనుండి నిన్ను రక్షించెదన''ని పలికెను. అంత సిద్ధయ్య తాను పోవుచున్న కార్యమును గూర్చి ప్రయాణపు తొందఱయందు క్లుప్తముగ వివరించెను. అంత నా యతీశ్వరుడు 'సిద్ధయ్యా! బనగానపల్లె ఇచ్చటకు పది పంద్రెండు ఆమడలకు పైగా నుండును. నీవెంత వేగముగా పోయినను ఈదివసంబున బనగానపల్లి చేరలేవు. మీగురువు ఈదినంబుననే సమాధియందు ప్రవేశించుచుండ పుష్పములగొని యెట్లు పోగలవు? నేనొక యుపాయమును దెల్పెదను. నీగురువె పరబ్రహ్మావతారుండేని, నీయందు నిశ్చల భక్తి యుండెనేని, ముందునకు బోక ఈతావునందుగల చెట్లయందు ముండ్లులేని చట్టు గల ఆకులు నాలుగైదు గుప్పెడలు కోసికొని తీసికొని పొమ్ము. నీ గురు కటాక్షముచే నాపత్రములు కావలసిన పుష్పంబులగున''ని దెలిపెను.

అంత సిద్ధయ్య కాలయాపనము జేయ నిష్టములేక యాతని చెంత సెలవుగైకొని పది పంద్రెండడుగుల దూరమేగి వెనుదిరిగి చూచెను. కాని- తనతో సంభాషించిన యోగిపుంగవు డదృశ్యమగుటంజేసి యచ్చోట గన్పట్టడయ్యెను. అతడు నలువంకల వెతకి యాతని రూపురేఖలను స్మరణకు దెచ్చికొని, యాతని నెందును గానక యాశ్చర్య నిమగ్నుండై అయ్యది శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారి మహిమయేగాని వేరొండు గానేరదని నిశ్చయించుకొని తన



యుత్తరీయమును జోలిగ నొనర్చి యా ముని వాక్యముల ననుసరించి కంటకరహిత వృక్ష పత్రములను గోసికొని వెనుదిరిగి కంది మల్లయ్య పల్లెకు బయలుదేరెను. అప్పటి కొక జాము ప్రొద్దెక్కుటచే మార్గాయాసంబున దాహము కలుగుటంజేసి యచ్చోట గన్పట్టిన జలాశయము చెంతకేగి తలపై నున్న ఆకుల జోలిని గట్టున బెట్టి గురునామ స్మరణము గావించుకొనుచు సలిలము గ్రోలి దాహము తీర్చుకొని తన జోలి చెంతకేగెను. ఆ జోలినుండి వెదజల్లబడుచున్న సువాసనలను గమనించి తాను కోసిన యాకులు పుష్పములుగా మారుట యెఱింగి యిది యంతయును గురుదేవుని కరుణా కటాక్షముగా భావించి యానందించుచు ఆజోలిని తలపై నిడుకొని వేగముగ నడువ నారంభించెను.

ఇంతలో నాతని కెదురుగ నొక వృద్ధబ్రాహ్మణుడు వచ్చుచుండుట గాంచి యాతనిని పలుకరించి 'తమరెచ్చనుండి వచ్చుచుండిరని ప్రశ్నించెను. అంతనా శతవృద్ధుడు 'నాయనా! నేను మల్లేపల్లి గ్రామములయందు యాచన చేసికొనుటకు పోయి రాత్రి సోమిరెడ్డి పల్లెయందు నిద్రించితిని. తెల్లవారగనే కంది మల్లయ్య పల్లెకుపోగా నచ్చట శ్రీ వీరబ్రహ్మముగారి సమాధినిష్ఠా వృత్తాంతము నెఱింగి యచ్చోటికేగి వారలొసంగిన భూరిదక్షిణలను స్వీకరించి మిగుల ముదముతో నేనిటకు పోవుచుంటిని. నా యీ నూరేండ్ల జీవితమునందును ఇట్టి ఆనందము నెన్నడును

పొందలేదు. ఆవైభవమును ఆశ్చర్యకరమును, స్వాముల వారు సమాధికేగు ముందు తెలిపిన దేవరహస్యములను నేనెన్నడును వినలేదు, కనలేదు. వారి యుపన్యాసము వినుటచే నాయందుగల యనేక సందేహములు నివృత్తియైనవి వారు సమాధి ప్రవేశించు సమయమున జరగిన వైభవము ఇంతింతయని చెప్పనలవి కాదు." అని పలుక సిద్దయ్య ఆశ్చర్యపడుచు దుఃఖము ముప్పిరిగొన "స్వామీ! మీరు చెప్పినదంతయును యదార్థమేనా? మీ మాటలు నాకు మిగుల వ్యధను కలిగించుచున్నయవి. నా తండ్రి సమాధియందు ప్రవేశించెనను మాటలు పరిహాసవాక్యములు కావుకదా? లేక నా మనోనిశ్చలతను పరీక్షింపగోరి యిట్లు వచియించి యుండిరా? వేగమే వివరింపుడు. నా ప్రాణతుల్యుండైన గురుస్వామి నేను లేకుండగ సమాధినిష్ఠ కేగెననుటకు నా మనస్సాక్షి యంగీకరింపకున్నయది." యని మిగుల దీనముగా నడిగెను.

అంత నా వృద్ధ బ్రాహ్మణుడు "నాయనా! నేను మిగుల వృద్ధుడను. నీతో పరిహాసములాడుటకు తగినవయసు కాదు. నీ గురుడు నిజముగ జీవసమాధిని పొందెను. నీతో నసత్యముల బలుకుట లన నాకేమియును ప్రయోజనము లేదు. అచ్చట నేను స్వీకరించిన యీ భూరి విశేషములను తిలకించుము. నేను చెప్పినది యదార్థమని గాయత్రీసాక్షిగ ప్రమాణము చేయుచుంటిని.... నాకు భోజనమునకు వేళ



యగుచున్నదని" పలికి పోవనుద్యుక్తుండైన సిద్దయ్య దీనస్థితిని గాంచి యాతనిని విడచిపోవ మనస్సంగీకరించక నిలువంబడి చూచుచుండెను.

సిద్దయ్య గురుని సమాధివార్తను విని 'అంతవంత ఇమే దేహా' ఈ దేహము లశాశ్వతములను సూత్రమును మాయామోహితుండై మఱచి మనోచాంచల్యమును పొంది "తండ్రీ! నన్ను విడచిపోయితివా! నీవే సమస్తమని విశ్వసించి తల్లిదండ్రులను త్యజించి రేయింబవలు పదిరెండువత్సరములు సేవల నొనరించితిని గదా! దయమాలి కడకు నేను లేని సమయమునందు నీవు సమాధిని పొందితివా? నీవు లేకున్న నా జీవితమేల? ఇంకను నీవు ఏవో రహస్యముల వివరింతువని యాశించి లేచియుంటిని గదా!! నా ఆశలన్నియును గాలి మేడ లేనా? నీబిడ్డలకంటె మిన్నగా నన్ను జూచు వాడవు గదా! ఆ ప్రేమ యేమయ్యెను? పుష్పముల నెపమున నేను దగ్గఱ లేకుండ చేయుటకు నేనేమి యపరాధమును గావించి యుంటిని?"- అని దుఃఖించుచుండ ఆవృద్ధ బ్రాహ్మణుడు అతనిని యోదార్చుచు "నాయనా! జరిగిన దానికి వగచినను ప్రయోజనము లేదు. జరుగబోవు దానికి యత్నించుము. నీ కిటుల దుఃఖించుచుండిన నిన్నూరడించు వారలెవ్వరును లేరు. నీ గురుడు బోధించిన రహస్యములన్నియు మఱచి యజ్ఞానాంధకారమున మునింగి చిత్తచాంచల్యమును బొందితివి. నాయనా! దృఢచిత్తుడవుగమ్ము! నియతంకురు కర్మత్వం—"

అని పలికి యదృశ్యుండయ్యెను. సిద్ధయ్య అతఁ డదృశ్యుఁడగుట కనులారగాంచి యచ్చెరువంది కొంచెము యోచించి వృద్ధ బ్రాహ్మణుడును, తత్పూర్వము గన్పట్టిన యోగిపుంగవుడును నొకేరీతియందు అదృశ్యమగుట గమనించి, అయ్యది గురుని లీలగా గ్రహించి నవ్వుకొని స్థిరచిత్తము వహించి తానున్నది కాకమానదని ధైర్యము తెచ్చుకొని గురుధ్యానము గావించుచు పుష్పముల జోలిని శిరముపై నుంచుకొని నెమ్మదిగ నడచుచు కందిమల్లయ్య పల్లె జేరెను.

## గురుపత్నీ తిరస్కారము

సిద్ధయ్య మఠమునకు చేరుసమయమున సింహద్వారములు బంధింపఁబడి యుండుట వలన తలుపులు తెరువుడని పిలచెను. అతని కేకలను వినిన సేవకుఁడొకఁడు వచ్చి తలుపు తెరచి యడ్డముగా నిలువంబడి "సిద్ధయ్యా! గురుదేవులు సమాధియందు బ్రవేశించిరి. నీకిచ్చట పనిలేదు. కాన యింటికేగుమని గోవిందమాంబగారు అజ్ఞాపించుచున్నారు."— అని పలికి తలుపులు వైచెను. సిద్ధయ్యకు ఆపలుకులు ములుకుల భంగిదోప కొంత తడవు నిశ్చేష్టుఁడై యుండి తన దురదృష్టమునకు దనలో దాను నవ్వుకొని గురుని సమాధిని కనులార గాంచి తాను తెచ్చిన గురుప్రసాదిత పుష్పములచే తృప్తితీర పూజించుటకైనను యోగ్యత లేకపోయినదని మనసునకుంది, తుదకొక నిర్ణయమునకు వచ్చి సింహద్వారమునకు ముందు శీర్షాసనము వేసికొని తపస్సు చేయ దొడంగెను.



ఈ వార్త నెఱింగిన గోవిందమాంబగారు విచ్చేసి సిద్ధయ్యను పిలచెను. కాని-యతఁడు దీక్షయందుండుట నా తల్లి పిలుపు వినంబడదయ్యెను. అంతనామె యొకక్షణము యోచించి "నాయనా! నీ తండ్రియగు శ్రీ వీరబ్రహ్మేంద్రస్వాములవారి సమాధిని కనులారగాంచి. నీవుగొనివచ్చిన పుష్పరాజములచే బూజించి ప్రసాదమును గైకొనిపొమ్మ"ని పలికెను. గురుని నామము చెవుల సోకిన వెంటనే సిద్ధయ్య బాహ్యప్రపంచమునకు వచ్చి కన్నెదుటనున్న గోవిందమాంబను గాంచి సాష్టాంగ దండప్రమాణము లాచరించి "అమ్మా! నీకు నాపై నిప్పటికి దయకలిగినదా!" యని కన్నీరు గార్చుచుండ గోవిందమాంబ జాలినొంది "బిడ్డా! నీ యందు తండ్రిగారికి పూర్ణ కటాక్షముగలదు. నీవు సమయమునకు రాలేకపోయితివని వారు చింతించియే నిర్ణయించుకొనిన లగ్నము దాటిపోవునని యాలసింప వీలులేక దృఢ సంకల్పులై సమాధియందు గూర్చుండిరి. ఇకనీవు చింతించినను ప్రయోజనము శూన్యము. ఇపుడైనను సమాధిచెంతకేగి నీవు తెచ్చిన పుష్పచయముతో ప్రేమమీర పూజించి యింటికిపొమ్మ"ని పలికెను. అంత సిద్ధయ్య గోవిందమాంబ యాజ్ఞానువర్తియై పూలజోలిని శిరమున నిడుకొని సింహద్వారమును దాటి

లోనికేగి సమాధిచెంత చేరి తిరిగి ప్రకృతి మాయకులోనై దుఃఖము ముప్పిరిగొన స్పృహదప్పి ధరణిపై వ్రాలెను.

## సిద్దయ్య పరితాపము

కొంత వడికి సిద్దయ్య స్పృహదెచ్చుకొని కన్నుల వెంట నీరు గార్చుచు దుఃఖమును భరింపజాలక శిరమును మోద కొనుచు బిగ్గరగ నేడ్చుచు "తండ్రీ! వీరబ్రహ్మ గురువర్యా! సచ్చారిత్రా! భక్తవత్సలా! పరమపావనా! శ్రీమదఖిలాండకోటి బ్రహ్మాండనాయకా! సచ్చిదానంద స్వరూపా! జగద్గురూ! వీరనారాయణా! నీవు నన్ను రక్షించుట యే భారమయ్యెనా? నీదర్శన భాగ్యము నాకిక కలుగదుకదా!! నే నెవరిని యాశ్రయింతును? నాగతియేమి!!"- అని వివిధ రీతుల విలపించుచు సమాధిచుట్టును తిరుగుచు పలికిన పలుకులే పలుకుచు "తండ్రీ! నీ మహిమలు నేనెరుంగుదును. నాదుఃఖము నీ వెఱుంగుదువు. నన్ను నీవే యుపేక్షించుచుండ నాకు దిక్కెవ్వరు? నీ దర్శన భాగ్యము నాకిక కలుగదు. నేనెవరిని యాశ్రయింతును? నీదర్శన భాగ్యము కలుగనిచో నే నిప్పుడే ప్రాణత్యాగము గావించెదను." అని పలికి సమాధికి యెదురుగ పద్మాసనస్థుడై తన దృష్టిని నాసికాగ్రమున నిలిపి మనోమారుతముల రెంటిని మిళితముగావించి పంచప్రాణముల బందించి షడాధారంబుల భేదించి సహస్రారమందా పంచప్రాణంబుల జేర్చి యా సహస్రారమ్మున



భేదించి పరబ్రహ్మమునందు ఐక్యము చెందుటయే శ్రేయ
మని భావించి గురుని వివిధ భంగులస్తుతించి యోగనిమగ్న
డగుటకు సంసిద్ధుడయ్యెను. అంత సమాధినుండి "సిద్ధా!
అంతటి సాహసము చేయందగదు. ఆగుము ఆగుము" అను
వాక్యములు వినంబడియెను. అంత సిద్ధయ్య ఆపలుకులను
విని కొంచెమాలోచించి కంఠధ్వనిని గుఱుతించి తన ప్రయ
త్నమును విరమించుకొని సమాధి తలుపుల చెంతజేరి చెవి
యొగ్గి వినెను. అంతలో తిరిగి "సిద్ధా! సమాధిపై నుండిన
మూతబండను తొలగింపుము"- అను అమృత వాక్కులు
వినంబడెను.

## సద్గురుని దర్శనభాగ్యము

ఆ వాక్కులను వినిన సిద్ధయ్య మిగుల ఆనందముతో
పేదకు పెన్నిది దొరకిన చందమున యపరిమితానందముతో
సమాధి వాకిలి కడ్డముగ వేసిన మూతబండను తృటిలో
తప్పించెను, అంత ఆశ్రిత భక్తవత్సలుండగు శ్రీ వీర
బ్రహ్మేంద్ర స్వాములవారు సమాధినుండి వెలుపలకు విచ్చేసి
"సిద్ధా! ఇంత సాహసమున కేల నొడిగట్ట యత్నించి యుం
టివి? నీ భక్తి విశ్వాసములు నీ భక్తి విశ్వాసములు నేనెఱుం
గుదును. కర్తవ్యమును పాలించుటను మరచుట ధర్మ
మగునా? కర్తవ్యమును పాలించుటవలన నాభక్తులువిష్ణులోక
మును, నీభక్తులుశివలోకమును పొందుదురు. కాని ఈస్వర్గా
దులచే కలుగు సుఖము కొంత కాలముమాత్రమే యుండును.



'క్షీణే పుణ్యే మర్త్యలోకం విశంతి' (గీ 9-21) చేసిన
పుణ్యములు క్షీణించిన వెనుక; అనగా పుణ్యఫలము అనుభ
వించిన తదనంతరము మరల మర్త్యలోకము రావలయును.
ఇట్టి స్థితితో మనకు సంబంధము లేకపోయినను మానవావతా
రులమైతిమి గాన మన విధ్యుక్త ధర్మనిర్వహణ యందలసత
జూపరాదు." అని పలుకుచుండ సిద్ధయ్య గురుదేవుని పాద
ములపై బడి ఆనంద బాష్పముల రాల్చుచు "తండ్రీ! అనంత
దివ్యప్రభావ! దయామయ! నిర్మలాకార! నిష్కామ! నిర్వి
కల్ప! వీరగురుప్రభో! నాచిత్తము అన్యథాయుత్తము
గాకుండునట్లును, సద్భక్తిని నిష్కామ కర్మను ప్రసాదింపుము
నన్ని జనన మరణ ప్రవాహమునుండి రక్షింపుము" అని
ప్రార్థింప శ్రీస్వాములవారు "సిద్ధా! నేనిదివరకే పరతత్త్వో
పదేశము గావించు మార్గమును చూపియుంటిని అట్టియెడ
నీకు తిరిగి సందేహ మేలకలిగినది" అని ప్రశ్నించెను. అంత
సిద్ధయ్య స్వామికి నమస్కరించుచు "తండ్రీ! మీదయవలన
తత్త్వజ్ఞానమును పొందియుంటిని. కాని-మీయందలి భక్తి
విశ్వాసములచేతను, అనురాగముచేతను మాయకులోనై
దుఃఖించుచుంటిని. సర్వమును అశాశ్వత మనియును. జాతస్య
మరణం ధ్రువం అనియును, ఆత్మకు చావు లేదనియును మొద
లుగాగల సకల విషయంబుల నెఱింగియు పామరుని భంగి
దుఃఖించుచుంటిని. తమ దర్శన భాగ్యముచే నాకలుషములు
పటాపంచలములైనవి, కాని-నాయందు చిర కాలమునుండి

యుండిన కోరిక తీరలేదు నాకు దివ్య చక్షువునొసంగి విశ్వ రూపమును దర్శించు భాగ్యమును ప్రసాదింపుడ''ని ప్రార్థించెను. అంత వీరబ్రహ్మముగారు సిద్దయ్య శిరస్సుపై తమ దివ్య హస్తమునుంచి 'మనోవాంఛాఫల సిద్ధిరస్తు!' అని దీవించి అతని నేత్రములను స్పృశించెను. తదనంతరము సిద్దయ్య శ్రీస్వాములవారిపై తన దృష్టిని కేంద్రీకరింపగ శ్రీబ్రహ్మంగారి శరీరము క్రమక్రమముగా పెరుగుచున్నట్లు గన్పట్టెను. ఒక క్షణకాలమునందు భూమ్యాకాశముల నంటు స్థూల దేహమును కనుంగొనెను.

## గురుని యాదేశము

ఆ దివ్య మంగళ విగ్రహమును సందర్శించిన సిద్దయ్య మిగుల యానందించుచు 'తండ్రీ! నీ కృపాకటాక్ష వీక్షణములచే నీ యదార్థ రూపమును చూచి ధన్యుడనైతిని. నా చిరకాల మనోరథ మీడేరినది నా జీవిత శేషమును మీ నామ స్మరణ చేసికొనుచు గడపునటుల యనుగ్రహింపుము. స్వామీ! మానవ జన్మముపై నాకు విసుగు జనించినది. కాని-పురాకృత ఋణములు ఇంకనూ తీరలేదు. అవ్వియెట్లు తీరునో వివరింపుడని'' కోరెను. అంత స్వాములవారు ''నాయనా! నీవు ఈ తనువును విడచిన పిదప కలి శకము 4999 యందుత్తర దేశమున వైశ్యుల యింట జన్మించ వలయును. నీయందు వైశ్యుల ధనమదమును గూర్చియు వారల దుష్టమార్గ సంపాదనములను గూర్చియు ద్వేషభావము



అంతర్గతముగనున్నది. దానంజేసి నీవు వారి కులమునందు జన్మింపక తీరదు. ఆజన్మమునందు సకలజనులు నీకు స్వాధీనులగుదురు. కాని నీపూర్వజన్మంబున గోహత్యకు పూర్వము క్షత్రియ మదంబున యనేకుల వధించితివి కాన తత్ఫలితముగ రాజకీయంబుల శ్రమలను పొందుదువు. తదనంతరము మహాత్ముడని ప్రసిద్ధి చెంది యీ జన్మమునందలి కుల లక్షణములు నీ యాత్మ నంటియుండుటచే ఏకునుపట్టుట మేకపాలను త్రాగుట మొదలగు కర్మలను ఆచరించెదవు. నీచే హత్య చేయబడిన గోవు మానవ జన్మమునొంది మత మౌఢ్యముచే తన ఋణమును తీర్చికొనుటకు ఎదురుచూచి తుదకు నిన్ను మారణాయుధముచే తుదముట్టింప నంత నీవు నా నామస్మరణము జేయుచు విముక్తి పొందగలవు. కాన-చింతింపకుము నీపూర్వ జన్మమునందు నేనుపదేశించిన మదీయ రామతారక మహామంత్రమునే ఈ జన్మమునందును ప్రసాదించియుంటిని. పునర్జన్మమునందు నీ కా మంత్రము నుపదేశించు గురుడు లేకపోయినను సంస్కృతోపాధ్యాయుడు మార్గదర్శి కాగలడు.'' అని పలికి తనచెంతగల యోగదండము, పాదుకలు, చేతిబెత్తము, శిఖాముద్రిక సిద్దయ్యకు ప్రసాదించి ''బిడ్డా! నీవు ఇంటికేగి మీ తల్లిదండ్రుల మనోభీష్టమును నెరవేర్పుము. మాతృదేవోభవ, పితృదేవోభవ యను నుపనిషద్వాక్యములను విస్మరింపకుము. నీ మాతాపితల యభిమతము ననుసరించి వివాహము చేసికొని రాజయోగివై సుఖముగనుండుము,'' అని పలుక సిద్ధయ్య దీనవదనుండై ''తండ్రీ!! తమ

దయచే ఈ మాంసపిండము మంత్రపిండమయ్యెను. నన్ను తిరిగి సంసారకూపమునందు బడద్రోయుట యందంతరార్థము ఇమిడియుండును. సంసారసాగరమును తరించుట మిగుల దుస్తరము. తండ్రీ! నాకాకష్టము కలుగకుండగ జీవితాంతము బ్రహ్మచర్యదీక్షా పరతంత్రునిగ నుండునటుల వరమును ప్రసాదించుము''—అని ప్రార్థించెను.

శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారు మందహాసము చేయుచు "నాయనా! మంత్రలయ హఠరాజయోగముల యందు రాజయోగము ప్రశస్తము. దానంజేసియే నేను రాజయోగమును స్వీకరించియుంటిని. జనకాది మహర్షులును రాజయోగము చేతనే తరించియుండిరి. నాయనా! నీవంశము అభివృద్ధిచెంది పాలుపొంగుభంగి పొంగగలదు. నీకు తపోనిష్ఠాగరిష్ఠుండగు పుత్రుడుదయించును. వానికి నీతండ్రి నామధేయమునుంచుము. అతనివలన కాదగు కార్యభారము మిక్కుటముగ నుంచితిని. దానంజేసి గృహస్థాశ్రమము స్వీకరింపక తప్పదని'' చెప్పెను.

అంత సిద్ధయ్య "మీదయవలన నాకే కొఱతలును కలుగనేరవు. తమ యాజ్ఞానువర్తినై రాజయోగమును స్వీకరించెదను. విశ్వరూప సందర్శనముచే పవిత్రుడనైతిని గాన నాకెట్టి సందియమును లేదు." అని విన్నవించెను. అంత స్వాములవారు "సిద్దా! నీవును నావలెనే కీర్తిగాంచి జీవసమాధిని పొందగలవు." అని పలికి యాశీర్వదించి నా



నెప్పటివలె సమాధియందు ప్రవేశింప, సిద్ధయ్యస్వామి యాజ్ఞ ననుసరించి సమాధి తలుపులను మూసి బండను యథాతథముగా నుంచి గురుదేవునిచే ప్రసాదితములను నాలుగు పవిత్ర వస్తువులను కన్నులకద్దుకొని అటనుండి బయలుదేరి శ్రీ గోవిందమాంబ శ్రీ గోవిందయాచార్యుల వారల దర్శనము చేసికొని వారి సెలవును పొంది స్వగ్రామంబగు ముడిమాల కేగుటకై సంసిద్ధుడయ్యెను.

## తస్కర యత్నము.

శ్రీ సిద్ధయ్య గొనిపోవుచున్న యోగదండ కమండలుల నెట్లయినను పొందవలయునను సంకల్పము శ్రీ గోవిందయాచార్యుల స్వాములవారికిని శ్రీ పోతులూరయ్య యాచార్య స్వాములవారికిని కలిగినది. దానిని పొందు అర్హత సిద్ధయ్యకేగాని యితరులకు లేదని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వాములవారు ముందే చెప్పియుండిరి దానంజేసి సామదాన భేదదండోపాయములతో నవ్వానిని చేపట్టదలంచిరి. లోభగుణ మెట్టి మహాత్ములనైనను స్వాధినపరచు కొనుచుండును. దానిని జయించుట కడుంగడు దుస్తరము నిష్కామకర్మయోగులు తప్ప తదితరులద్దానిని జయింపజాలరు ఆపవిత్రవస్తుచయము నార్జించు సంకల్పమున వారిరువురును సుజ్ఞానులయ్యు మాయా మోహితులై తగు యోచనలగావించి తమకు హితులును, భక్తులుగ మారినదొంగలును నగుచినబుచ్చిరెడ్డి పెదబుచ్చిరెడ్డియను వారలను సహాయ్యమునకుదిరి యువకుగొంపోయి

"నాయనలారా! సిద్ధయ్య నాయనగారి వస్తువులను భక్తి శ్రద్ధలతో గొనిపోవుచున్నాడు. వానియందు మహత్తర శక్తులు గలవు. వానిని మన యాశ్రమమునందుంచి పూజింప సంకల్పించితిమి. మీరు మార్గమధ్యమున సిద్ధయ్యను అడ్డగించి మాకు తెచ్చియిచ్చిన మీకు మంచి బహుమానముల నొసంగుదుమ"ని వచియించిరి.

పూర్వాశ్రమమున వారిరువురును దొంగలే యగుట వలనను, పూర్వవాసనలు పూర్ణముగా నశింపక యుండుట చేత బహుమతుల నాశించినవారలై మఠాధిపతులయాజ్ఞను శిరసావహించి యా యకృత్యము నాచరింప సంసిద్ధులైరి.

అంత నా దొంగ భక్తులిరువురును కందిమల్లయ్యపల్లె ప్రక్కనున్న రెండు కనుమల మధ్యను సిద్ధయ్య కంటె ముందుగ మాటుత్రోవను వచ్చి సిద్ధయ్యకొఱకు వేచియుండిరి. సిద్ధయ్య గురునామస్మరణామృతమును గ్రోలుచు కుంచితాస్యుండై పరధ్యానముగ బోవుచుండెను. దొంగలు తమ యూహననుసరించి సిద్ధయ్యకు వెనుకనుండి వచ్చి తమచే బడియలతో సిద్ధయ్య శిరమును మోద సంసిద్ధులైరి. అంత నొక వ్యాఘ్రరాజ మతి భయంకరముగ వారిపై నురక బోయెను. దానిని గాంచి దొంగలు వెఱగంది పాఱిపోయి యాయుదంతమెల్ల గోవిందయాచార్యుల స్వాములవారికిని, పోతులూరి యాచార్యస్వాములవారికిని నివేదించిరి. సిద్ధయ్య తపోశక్తిని గురుదేవునియనుగ్రహమును నెఱింగినవారగుటచే



తమ యవివేకమునకు పశ్చాత్తాపమును పొంది, తమకు ప్రాప్తము లేదని తృప్తిజెంది యూరకుండిరి.

దారియందు దొంగలు వచ్చుటగాని శ్రీస్వాములవారు వ్యాఘ్రరూపమున ఆదొంగలకు గన్పట్టుటగాని సిద్ధయ్య యెఱుంగడు. కాలాంతరమునం దావిషయమును గోవింద యాచార్యులవలన విని యాశ్చర్యము నందెను. సిద్ధయ్య గురుదేవుని పాదుకలను, శిఖాముద్రికను, యోగదండము, కమండలమును గొని క్షేమముగా ముడిమాల చేరుకొనెను. ఇంటికి తిరిగి వచ్చిన పుత్రునిగాంచి సిద్ధయ్య తల్లిదండ్రు లపరిమితానందమును పొందిరి. వారు తమకు నమస్కరించుచు నిలువబడియున్న పుత్రుని కౌగలించుకొని యానందబాష్పములు విడచుచు "తండ్రీ! మా మొఱ భగవానుఁడాలకించి యుండెను. నేటినుండి నిశ్చింతగా కాలమును గడుపగలమ"ని పలికి తమ యానందమును వెల్లడించిరి.

కొంతకాలము గడచిన పిదప సిద్ధయ్యకు వాహము గావించిరి. సిద్ధయ్య రాజయోగియై గురుదేవుని పాదుకలను బెత్తమును, శిఖాముద్రికను, యోగదండమును, కమండలమును ఒక గదియందుంచి నిత్యమును భక్తిశ్రద్ధలతో పూజించుచు శ్రీ వీరబ్రహ్మేంద్రస్వాములవారి నామస్మరణము గావించుచు యోగసాధనము చేయుచు కాలము గడుపుచుండెను. అతనికొక కుమారుఁడుదయించగా వానికి పెద వీరను నామకరణము గావించెను.

## గోవిందమ్మ శాప వాక్కులు.

శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారు సమాధియందు ప్రవేశించి పదిమాసములు గడచెను. గోవిందమ్మగారు భర్తృనానతి ననుసరించి ముత్తయిదువుగనే యుండెను. అది కొందఱు అహంభావులకు కంటకముగనుండెను. పోతులూరయ్యగారు మఠమునకు ధనసహాయము నార్జించు నిమిత్తమై సంచారముచేయుచు నొక దివసంబున వనిపెంటగ్రామము చేరుకొనిరి. ఆగ్రామమునందలి విశ్వబ్రాహ్మణ సంఘమువారు స్వామి మాహాత్మ్యమును మరచి యజ్ఞానవశమున ధనమదాంధులై గోవిందమ్మగారు సశాస్త్రీయముగ వైధవ్యము నాచరించు వరకు తీర్థప్రసాదముల స్వీకరింపరాదని నిర్ణయించుకొని యుండిరి. దానంజేసి పోతులూరయ్యవారు తమ గ్రామమునకు విచ్చేసినను సగౌరవముగ నాహ్వానింపకుండిరి. అంత పోతులూరయ్య స్వాములవారు ఆశ్చర్యపడి సేవకులను బంపిరి. ఆగ్రామస్తులు తన నిశ్చయమును సేవకులకు దెలుప వారు మిగుల వగచి స్వామి చెంతజేరి విషయమును విన్నవించుకొనిరి. శ్రీస్వాములవారు యువకుడగుట వలన శాంతమును గోల్పోయి తాడితభుజంగముభంగి కోపోద్రేక మానసుండై మండిపడుచు వెనువెంటనే ఆగ్రామమును విడచి ముడిమడుగు చేరును.

ముడిమడుగునందును శ్రీపోతులూరయ్యవారికి యట్టి పరాభవమే ప్రాప్తించెను. చేయునదిలేక మండుటెండయందు



ముడిమడుగునుండి బయలుదేరి పోతులూరయ్యవారు కందిమల్లయ్యపల్లె జేరి గృహంబునకేగి తమతల్లినిగాంచి "తల్లీ! నే నొక విషయము నిన్నడుగదలంచి యుంటిని. మాజనకుడు సమాధియందు ప్రవేశించి పదిమాసములయ్యెను. వారు మరణించి యుందురనియు, దానంజేసి నీవు వైధవ్యమును పాటించవలయుననియు, అంతదనుక వనిపెంట, ముడిమడుగు గ్రామముల విశ్వబ్రాహ్మణ సంఘమువారు మన తీర్థప్రసాదముల స్వీకరింపజాలమనియు ఖండితముగ జెప్పియుండిరి. నేనీ యవమానమును భరింపజాలను. ఇందులకు మనమిప్పు డేమి చేయవలయునో నిర్ణయింపుము"ని పలికెను.

అంత గోవిందమాంబగారు కంట తడిబెట్టుకొని, యమిత క్రోధావేశపరవశురాలై కండ్లెఱ్ఱజేసి 'వనిపెంటవారు వల్లకాడుకాను. ముడిమడుగువారు ముదనష్టంగాను' అని పలికి కొంతవడికి శాంతించి పోతులూరి ఆచార్యులగాంచి "బిడ్డా! నీవు చిన్నవాడవు. నీ తండ్రిగారి శక్తి సామర్థ్యము లెఱుంగవు. ఆయన జీవించియే యుండెను. నేను వారి యాజ్ఞానువర్తినై ముత్తయిదువుగ నుంటిని. ధన మదమున కన్నులు గానక వనిపెంట. మునిమడుగు విశ్వబ్రాహ్మణులు తీసికొనిన నిర్ణయము వారి వినాశవమునకు మార్గమయ్యెను. వినాశకాలము దాపురించినపు డిట్టి విపరీతబుద్ధులు పుట్టుచుండును." అని పలుక పోతులూరయ్య సమాధిని బ్రద్దలుగొట్టి తన తండ్రి జీవించియుండెనో లేదో అని పరీక్షింప బూనుకొని

తన నిర్ణయమును తల్లి కెఱిగించెను. ఆమె ఎంత వారించినను లాభము లేకపోవుటవలన సిద్దయ్యా చెంతకు పంపెను.

అంత పోతులూరయ్యా ముడిమాల కేగి, సిద్దయ్యాను కలిసికొని మఠమునకు జరుగుచున్న యీ గౌరవమును గూర్చి వివరించి, దానిని తొలగించు తెఱ వెరిగింపకోర సిద్దయ్యా తన తల్లి చెప్పిన విధముగనే వివరించి మూఢుల మాటలకు వెఱగొంద వలదని హెచ్చరించి సగౌరవముగ కందిమల్లయ్యా పల్లెకు పంపెను.

పోతులూరయ్యా పలుభంగుల యోచించుచు నింటికి తిరిగివచ్చి శాంతించినవాని పగిది నటించుచు హేతువాదమునకు బద్ధుండై ప్రత్యక్షమును ప్రమాణముగా గొని పెద్దల మాటలను పెడ చెవినిబెట్టెను. బుద్ధిః కర్మానుసారిణీ-అందఱును నిదురించిన పిదప నర్ధరాత్రమున సమాధివద్ద కేగి సమాధి మూతనుదీసి ప్రక్కను పెట్టెను.

## పాపపరిహారమార్గోపదేశము.

సమాధియందు దీపమఖండముగ వెలుగొందుచుండెను. ఆ దీపకాంతియందు పోతులూరయ్యా తన తండ్రిని గాంచెను. వారు కనుల మూసికొని పద్మాసనస్థులై తపమాచరించుచుండిరి. అంత పోతులూరయ్యా తన తండ్రిని ధైర్యముతో పలుకరించినను సమాధానము రాదయ్యెను. దానంజేసి తన తండ్రి మరణించియే యుండునని భావించి,



కదిపి చూచెను. కాని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారు నిర్వికల్ప సమాధి యందుండుటచే బాహ్యస్మృతిని పొందలేదు. పరీక్షార్థము శ్రీ పోతులూరయ్యా తన తండ్రి గడ్డమును పట్టి యూచుచు పిలచెను.

అంత బ్రహ్మముగారు బాహ్యస్మృతిని పొంది తమ తపోభంగమునకు క్రుద్ధులై "ఓరీ! పాపీ! నాతపోభంగము జేసియుంటివి గాన" యని వలుకుచు శపించబోయి కుమారుని గాంచి గుఱుతించి శాంతచిత్తులై "నాయనా! పోతులూరా!! ఎంత పనిచేసితివి...కుమారుఁడ వగుటవలన నిన్ను మన్నించుచుంటిని. అయినను నీవు చేసిన పాపమునకు శిక్ష యనుభవించక తప్పదు." అని పలికెను. అంతదనుక నిశ్చేష్టుండైయున్న పోతులూరయ్యా వణకుచు తన తప్పిదమును గుఱుతించి దీనముగ "తండ్రీ! మిమ్ము చూడవలయు నను కోరిక బలవత్తర మగుటచేతను, తమ సమాధికాలమున నేను చెంతలేక పోవుటచేతను ఎవరేమిచెప్పినను వినక మూఢుండనై ఈ యపచారమున కొడిగట్టితిని. నన్ను మన్నించి చేసిన పాపమునకు పరిహారమార్గము నుపదేశింపుఁడ"ని ప్రార్థించెను

అంత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారు ప్రశాంత చిత్తులై గంభీరముద్ర వహించి "నాయనా! నీవు ఈ ఉదయముననే పత్నీ సమేతుండవై పండ్రెండు సంవత్సరము లరణ్యవాసము చేయుటకు పొమ్ము. మలమీదపల్లె యొద్ద

నున్న నొక చిన్నమెట్టపై పూత, కాయలేని చింతచెట్టు క్రింద చెఱువుగట్టున కూర్చుండి తపము గావింపుము. ఆచింత చెట్టొక కాయకాచి యదిపండి నీచేతియందు పడినపుడు నీ పాపము పరిహారింపఁబడినదని గుఱుతించి, యా ఫలమును భక్షించి పిమ్మట గృహోన్ముఖుడవు గమ్ము. తదనంతరము నావలెనే జీవసమాధిని పొందగలవు" అని దెలిపి మరల ఎప్పటివలె నిద్రాగరిష్ఠుఁడయ్యెను. అంత పోతులూరయ్య సమాధినుండి వెలుపలకు వచ్చి బండను మూసి రయంబున్న యింటికేగి నిదురించుచున్న తల్లిని మేల్కొలిపి జరగిన యుదంతమును దెలుప గోవిందమ్మగారు మిగుల దుఃఖించి పోలేరమ్మను తలంచుకొనిరి. అంత నామె ప్రత్యక్షంబై "తల్లీ! నన్ను పిలచిన కారణమేమి?" యని యడుగ గోవిందమ్మగారు "తల్లీ! మా పోతులూరయ్య పాపపరిహారార్థము వనవాసమున కేగుచున్నాడు నీవు వనసీమయందు నా బిడ్డను కాపాడుచుండవలయును ఆ భారమంతయు నీపై నుంచుచుంటిన"ని పలుక యద్దానికి తన యంగీకారమును దెలిపి పోలేరమ్మ అదృశ్యురాలాయెను

## శ్రీ పోతులూరయ్య వారి వనవాసము.

శ్రీ పోతులూరయ్య సూర్యోదయాత్పూర్వము తల్లి దీవెనలను పొంది భార్యయగు పార్వతమ్మతో కలిసి వనవాసమున కేగెను. పోలేరమ్మ వారి ననుసరించి పోయి వారి యోగక్షేమములను చూచుచుండెను.



అంత పోతులూరయ్య లింగాలకొండ చెంత పర్ణశాల నిర్మించుకొని పెద్దన్నయను బాలుని శిష్యునిగా జేసికొని యటనుండి జలగుండముకు జేరి కమ్మిపాపన్నకు దహనక్రియల గావించి, గోవిందమ్మ వస్త్రాభరణములను దొంగిలింప జేసిన శ్రోత్రపేట కృష్ణారెడ్డికి జ్ఞానోదయము గావించి మలమీద పల్లెజేరి తపమాచరించుకొనుచుండ నొక దివసంబున చింతకాయ తనచేతియందు పడుటచే వనవాసము పూర్తియైనదని గుఱుతించి కందిమల్లయ్య పల్లెకు పోవ సంసిద్ధుడయ్యెను. అంత పోలేరమ్మ తన్ను బ్రహ్మంగారి మఠము నందుండునటుల చేయకోర "పోలేరూ! నీవు మఠము నందుండుటకవకాశము లేదు. అటనుంచినచో నీకు జాతరలు జరగుటకభ్యంతర మేర్పడును. దానంజేసి నిన్ను వేఱొకచోట ప్రత్యేకముగ నుండునట్లు జేసెద"నని మాటనిచ్చి బయలుదేరిరి. కందిమల్లయ్య పల్లెకు సమీపమున రెండు కనుమల మధ్య క్రిందిభాగము నందుగల నొక వేపచెట్టును చూచి పోలేరమ్మను ఆచెట్టునందు ఐక్యపరచెను. ప్రతి వత్సరమున వైశాఖశుద్ధ దశమిరోజున శ్రీ వీరబ్రహ్మేంద్రస్వాముల వారికి ఆరాధనము జరుగును. మరుదినంబున యేకాదశి తిథియందు పోలేరమ్మకు పొంగళ్ళు వండిపెట్టి జాతరలు జేయుచుండిరి. ఆమెకు మలమీద పోలేరమ్మ అనియు, కనుమ పోలేరమ్మ అనియు ప్రసిద్ధ కలిగెను.

గోవిందమ్మగారి శాపవాక్కుల ననుసరించి మునిమడుగు వనిపెంట గ్రామములందలి విశ్వబ్రాహ్మణ కుటుం

బము లెల్ల నశించినవి. ఆగ్రామములందు నేటికిని విశ్వబ్రాహ్మణులెవ్వరును నివసింప యత్నించరు. అటుల యత్నించినవారు నశించుచుండిరి. ఆనాటినుండియు నాగ్రామమునందు కంచరపనిని మరాఠీలు మహమ్మదీయులు చేపట్టి చేయుచుండిరి. వారు శ్రీ స్వామివారి యారాధన సమయమునకు నేతిబుంగలు నూనెబుంగలు గొనివచ్చుట యాచారముగ నున్నయది.

## సిద్దయ్య మహిమ

ఈశ్వరాంశ సంభూతుండగు సిద్దయ్య ముడిమాల యందు నిరాడంబరముగ కాలము గడపుచుండెను. అతని యొక్క శక్తి సామర్థ్యములను గ్రామవాసులు గ్రహింపజాలకుండిరి. అతని ప్రథమ గురుండగు వాసపల్లి రామన్న పంతులుగారెడనెడ యాతని చెంతకు విచ్చేసి యాధ్యాత్మిక విషయముల చర్చించుచుండెను. తన శిష్యుని యందుగల యద్భుతశక్తులను తానితరులకు వివరించుట గురుధర్మమునకు భంగకరమనియు కాలప్రభావ వశమున నయ్యవి [illegible] బహిర్గతము కాగలవనియు విశ్వసించి ప్రసంగవశమునై తాను ఎవరితోడను దెలుపకుండెను.

ఒక దివసంబున సిద్దయ్య మిత్రుండగు తిమ్మారెడ్డి యను నతఁడు పరిసరగ్రామమునందు స్వగృహంబున సర్పదష్టుండై నురుగులు గ్రక్కుచుండెను. అతని బంధువులు మంత్ర తంత్ర చికిత్సాదులను జరిపించిరి గాని ఫలితము



శూన్యంబై సూర్యోదయ సమయమునకు మరణించెను. అంత నారెడ్డి మాతాపితలు నాలుబిడ్డలు మిగుల దుఃఖించుచుండ బంధుమిత్రులు వారల నూరడించి దహన సంస్కారమునకు వలయు జతనముల గావించి స్మశానవాటికకు గొనిపోయి దహన నిమిత్తమై చితిపై నుంచుటకు సంసిద్ధులయిరి.

అట్టి సమయమున కంది మల్లయ్య పల్లెనుండి సిద్దయ్య ముడిమాలకు వచ్చుచుండెను. మార్గమును చేరియున్న స్మశానవాటికయందు తిమ్మారెడ్డి దహన సంస్కారమునకు జరుపుచున్న ప్రయత్నములను గ్రహించి వారి చెంతకేగి "నాయనలారా! తిమ్మారెడ్డి యే కారణవశమున మరణించెన"ని ప్రశ్నించెను. అంత వారు "అయ్యా! రాత్రి పండ్రెండు గంటలకు పాముకాటుచే పొలమునుండి యింటికి వచ్చెను. నోట నురుగులు గ్రక్కుట జూచి మంత్రములను మందులను వేయించితిమి. కాని ప్రయోజనము లేకపోయినది. సూర్యోదయ సమయమున కితఁడు మరణించెన"ని దెలిపిరి.

అంత సిద్దయ్య తిమ్మారెడ్డి మరణించలేదని వారికి దెలిపి తాను శుచియై శ్రీ వీరబ్రహ్మేంద్రస్వాముల వారి చెంత నుపదేశము పొంది యుండిన సూర్యోపాసన మహామంత్ర రాజమును *తిమ్మారెడ్డిని, సూర్య భగవానుని చూచుచు నొకమారు పఠియింప శవము కదిలెను. అట్లు ముమ్మారు మంత్రించగ తిమ్మారెడ్డి లేచి నిలువంబడి

"నన్నేల కాటికి గొనివచ్చిరని" ప్రశ్నించెను. అంతసిద్దయ్య జరిగిన సంగతిని వివరించి వీడ్కోలు పలికెను. కాని- తిమ్మారెడ్డియును అతని బంధువులును తమ యింటికి రమ్మని కోరుట వలన వారియింటికి వారితో నేగెను. సిద్దయ్య తిమ్మారెడ్డిని పునర్జీవితుని గావించెనను వార్త యందఱును తెలియుటం జేసి సిద్దయ్యను జూచుటకై వచ్చి యాతనిని మెచ్చుకొనుచు దైవతుల్యునిగ భావించి నుతింపసాగిరి.

## గోవిందశాస్త్రి యాగమనము.

ముడిమాలకు సమీపమున పరుగురాళ్ళపల్లె కలదు. ఆ గ్రామమునందు గోవిందశాస్త్రి యను వేదపండితుఁడు నివసించుచుండెను. అతఁడు కడుంగడు బీదవాఁడై యుండుటం జేసి యొకనాఁడు సిద్ధవటము నందు జరగిన బ్రాహ్మణ సమారాధనమునకేగ పెద్దలు గంధమును తీయుపనిని గల్పించి యుండిరి. అంత గోవిందశాస్త్రి మాఱుపలుకక యగ్నిసూక్తమును పఠించుచు గంధమును తీసెను. ఆ గంధమును పూసికొనిన బ్రాహ్మణులకు శరీరమునందు మంట లుద్భవిం

---

*సిద్దయ్యగారికి స్వాములవారొసంగిన సూర్యోపాసనా విధానమును గ్రంథవిస్తర భీతిచే ఉపదేశప్రకరము నందు వివరించలేదు. దానిని ప్రత్యేక గ్రంథముగా కూర్చియుంటి నని గమనించ ప్రార్థితులు.



మిగుల వ్యథ చెందజొచ్చిరి. అంత గోవిందశాస్త్రి యది గమనించి తన పొరపాటునకు మిగులవగచి వరుణసూక్తమును జదువుచు నందఱకు తీర్థము నొసంగి వారిబాధను నివారించి భోజనమ్మైనను చేయకయే స్వగ్రామము చేరుకొనియెను నాటినుండియు నాతనియందు మంత్ర రహస్యముల నెఱుంగవలయునను దృఢ సంకల్పము కలిగెను. అతఁడు సర్పదష్టుఁడై మరణించిన తిమ్మారెడ్డి యను ధార్మికుఁడు సిద్దయ్యగారి యనుగ్రహవశమున పునర్జీవితుడయ్యెనను విషయమును విని ముడిమాలకు పోయి సిద్దయ్యగారి దర్శనము గావించెను. సిద్దయ్యను దర్శించిన వెంటనే నిశ్చల మనసును పొంది యాతనికి నమస్కరింప నుద్యుక్తుఁడయ్యెను.

గోవిందశాస్త్రి నమస్కరింపనున్నాడని సిద్దయ్యగారు గ్రహించి "అయ్యా! ఇటువచ్చి కూర్చొనుఁడు. మీరు నాకు నమస్కరింపరాదు. ఇతరులు జూచిన మీకును నాకును నపకీర్తి కలుగును. మీ ముఖతేజమును పరిశీలించి చూడగ నిత్య సహస్రగాయత్రి చేయువారలుగ గన్పట్టుచుండిరి. అదియునుగాక మీరు బ్రాహ్మణులవలె నుండిరి. నేను మహమ్మదీయుఁడను. బ్రాహ్మణులు మ్లేచ్ఛునకు నమస్కరించుట శాస్త్రవిహితము గాదు." అని పలుక గోవిందశాస్త్రి నమస్కరించుచు "స్వామీ! తమ రెఱుంగని ధర్మములేదు. గుణము ప్రధానముగాని కులము ప్రధానముగాదు.

*శ్రద్దధానశ్శుభాం విద్యామాదదీ తావరాదపి ।
—అను ప్రమాణము ననుసరించి మీరు పూజార్హులు
నేను మిమ్ములను సద్గురునిగా భావించియుంటిన''ని పలికెను.
సిద్దయ్య గోవిందశాస్త్రియొక్క భక్తివిశేషములను గ్రహించి ''నాయనా! లోకధర్మము ననుసరించి యట్లు వచియించి యుంటిని. నీ ఈప్సితము లీడేరును. గాయత్రీమాత నిన్ను పూర్ణముగ నాశీర్వదించినది. నీ సదభిప్రాయమును నేను గ్రహించియే యుంటిని. మున్ముందు నీవొక మహాత్ముఁడవు కావలసిన యోగము గన్పట్టుచున్నది.'' అని పలికి కూర్చుండ నియోగించెను. శిష్యుఁడు గురుని చెంత యాశీనుడగుట శాస్త్రవిరుద్ధమం యెఱింగిన గోవిందశాస్త్రి సందేహించుచు నట్లే నిలువంబడియుండెను. అంత సిద్దయ్యగారు ''నాయనా! నీసంకల్పమును గుఱుతించితిని. గురువానతియైన పిదప శిష్యుఁడాశీనుఁడగుటయందు దోషము లేదు.'' అని దెలిపి తనచెంత కూర్చుండబెట్టుకొని యోగశాస్త్రమెల్ల క్రమక్రమముగ బోధించుచు మంత్రోపదేశము గావించి జ్ఞానసంపన్నునిగ తీర్చిదిద్దెను. గోవిందశాస్త్రియును మంత్రసిద్ధిని పొంది మహాపురుషుఁడను కీర్తి వహించెను. ఇతడును అనేక మహిమలను చూపెను. నేటికిని పలుగురాళ్ళ పల్లెయందు

---

*మంచివిద్యను తక్కువవానినుండియైనను శ్రద్ధతో గ్రహించవలయునని భావము.



గోవిందయ్యగారి మఠము గలదు. అచ్చోట నిత్యమును నైవేద్య దీపారాధనాదిక్రియలు భక్తిశ్రద్ధలతో నిర్వహింపబడుచున్నవి.

## గోరక్షణ

భక్తులవలనను, గోవిందశాస్త్రి తిమ్మారెడ్డి మొదలగు శిష్యుల మూలముననూ, కనబఱచుచుండిన మహిమలచేతను సిద్దయ్యగారి కీర్తి నలుదిక్కుల వ్యాపింప దొడంగెను. ముడిమాలగ్రామమున సిద్దయ్యగారిని దర్శింపవచ్చు వారిసంఖ్య నానాటికి పెరుగజొచ్చెను. దానిని జూచి యాగ్రామ కరణము పాపరాజు సహింపజాలక దూదేకులవానికింత కీర్తియేల గలుగ వలయునను ద్వేషభావ మూని యవమానింప సమయమునకై వేచియుండి, యాతని విషయమై పలుగురితో [illegible] పూర్వకముగ సంభాషింప దొడంగెను.

ఒక దినంబున సిద్దయ్య పలుగురాళ్ళపల్లెకు పయనమై కరణముగారి యింటి ముందునుండి బోవుచుండ నాకరణము సిద్దయ్యగారిని పిలచి ''నీవు పండ్రెండు సంవత్సరములు సేవలు చేసినందుకా కంసాలి గురువు నీకేమిచ్చెను ! అంతకుమించిన యింకొక వర్ణపు గురు వెవడును దొరకలేదా ?'' యని ప్రశ్నించెను. పాపరాజు మాటలకు సిద్దయ్య నవ్వుకొని ''స్వామీ ! మాగురువుగారు నాకు తన పాదుకలను యోగదండమును బెత్తమును ప్రసాదించిరి''ని పలికెను. అంతకర

ణము పాపరాజు పరిహాసము జేయుచు "వెఱ్ఱివాఁడా పండ్రెండు సంవత్సరములు పాదసేవ చేసినందులకై తనపాత పాదరక్షల నిచ్చెనా?" అని పలికెను. సిద్దయ్యగారు పాపరాజు మాటలకు సమాధానము నొసంగక ప్రక్కకు తిరిగి పశువున దలించు భంగి గద్దించుచు 'ఛీ! తొలగిపో!' అని పలికెను. అదిచూచిన వారు సిద్దయ్య కరణము పాపరాజునకు బాగుగ సమాధాన మిచ్చెనని లోలోన సంతసించుచుండ పాపరాజు క్రుద్ధుఁడై కనులెఱ్ఱజేసి "సిద్దా! నీకు మర్యాద తెలియదు. పెద్దలతో మాటలాడునప్పుడు పశువు నదలించు భంగి మాటలాడితివి. నీవు భక్తుఁడవని యనుకొంటిని గాని యింత మూర్ఖుఁడవని దలంచలేదు. అందుచేతనే మా పెద్దలు కులము ననుసరించియే బుద్ధులుండునని యు కులమే ప్రధానమనియు దెల్పుచుందురు. నీకులమునకు తగిన విధముగనే వ్యవహరించి యుంటివి. వీని నెఱింగియే అలనాడు రామన్న పంతులును నీకు విద్య చెప్ప వీలులేదని కట్టడి చేసి యుంటిని. అధికారము మీజాతివారిని యగుటవలన నాకట్టడి చెల్లక పోయినది. దానంజేసి నీలో నింత యహంభావము పెరిగినది" యనిపలుక సిద్దయ్య మందహాసము జేయుచు "అయ్యా! గుమ్మడికాయల దొంగయనిన భుజముల తడుముకొను రీతిని నన్ను హేళన గావించియు పాతవిషయముల నేల తడుముకొనుచుండిరి. నేను మిమ్ముల హేళన చేయలేదు. ఇచ్చటకు సమీపమున వెలమవారి కొండలో మేయుచున్న తొలిచూలి యావుపై చిఱుతపులి దుముక సిద్ధముగ నుండుటచే దానిని వారించుచు నట్లు గద్దించియుంటిని. చిఱుతపులి పారిపోయి



నది. ఇఁక ఆ గోవునకు భయములేద"ని పలికెను. ఆమాటలను వినిన పాపరాజు కోపము విడనాడి యాశ్చర్యపడుచు నది యెంతవరకు సత్యమో పరిశీలింప నెంచి తలారులను వెలమవారికొండకు పంపెను. ఆలమందలను తోలుకొనుచు పశులకాపరులా తలారుల కెదురువచ్చిరి. అంత తలారులు 'నాయనలారా! ఎలమవారి కొండమీద నేదైన విశేషము నేడు జరిగెనా?' యని ప్రశ్నించిరి. అంతవారు "ఒక చిఱుత పులివచ్చి మాయావుపై బడబోయినది. అందుచేతనే మేము భయపడి ప్రొద్దుండగనే గోవులను మరలించుకొని వచ్చుచుంటిమి. ఈరోజున సమయమునకు సిద్దయ్యగారు వచ్చి యదలించనిచో మాగోవు పులివాత పడియుండెడిద"ని పలికిరి. ఆపలుకుల వినిన తలారు లానందాశ్చర్యముల బొందుచు వెను వెంటనే తిరిగివచ్చి యా వృత్తాంతమును పాపరాజున కెఱిగించిరి. అంత పాపరాజు పశ్చాత్తాపపడి 'సిద్దయ్య గొప్ప భక్తుఁడు. అంతియెగాక మహిమాన్వితుఁడు. నివురుగప్పిన నిప్పువలెనుండు సిద్దయ్య మహిమ నెఱుంగక కులద్వేషమునకు బానిసనై పరిహాసము గావించియుంటిని. దానంజేసి నాకు ప్రమాదము కలుగు నవకాశము గలదు'. అని తలంచి సిద్దయ్యకు క్షమార్పణము చెప్పుకొనెను.

సిద్దయ్య పాపరాజు ప్రార్థనల నాలించి "స్వామీ! మీరు నాకు చేసిన యపకారము శూన్యము. మీకు జ్ఞానోదయమగుట కంటె నాకు కావలసినది లేదు. పశ్చాత్తాపము

వలన సకల కలుషములు కడిగివేయబడిన''ని తెలిపి యాతని కోరిక మేఱకు మంత్రోపదేశము గావించి శిష్యునిగ గైకొనెను.

పాపరాజు వాక్చాతుర్యము గలవాఁడుగాన నాటి నుండియు సిద్ధయ్యను గూర్చి యందఱితోడను విశేషముగ చెప్పదొడంగెను. బ్రహ్మంగారిని హేళన గావించిన పాపరాజు 'బ్రహ్మంగారివంటి గురువు, సిద్ధప్పవంటి శిష్యుఁడు లేడ'ని వెలుగెత్తి చాటెను.

చరిత్రకారులు శ్రీ వీరబ్రహ్మేంద్రస్వాముల వారు పదునేడవ శతాబ్దము ప్రారంభము నుండి తుదివరకు (1600 to 1700) నుండి నటుల భావించుచుండిరి. ఆ కాలమునందు పశ్చిమాంధ్రదేశము మహమ్మదీయుల పాలనయందుండెను. హిందువులకును మహమ్మదీయులకును సఖ్యత లేక మత విద్వేషములు హెచ్చుగ నుండెను. శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారు శిష్యసమేతులై ప్రతిగ్రామమునందు సంచారము చేసి హిందూ మహమ్మదీయ సఖ్యతకు అవిరళ కృషి గావించుచు మానవులందరును భగవంతుని బిడ్డలేయనియును, కులమునుబట్టి మనుజులకు విలువ నొసంగరాదనియును, ఎవ డైనను గుణమును బట్టియే గొప్పవాడగుననియును చాటి చెప్పిరి. వీరు శిష్యుల ననేక పరీక్షలకు గుఱిజేసి యాపరీక్ష లకు నిలువ గలిగిన వారలకెల్ల బ్రహ్మవిద్యను బోధించి యుండిరి. వీరి బోధనలచే దేశమున కులమత ద్వేషము మటుమాయమైనవి. జనులందరును సోదరులను భావమ



వ్యాపించెను. వీరు స్త్రీలను, దీనులను, హరిజనులను, అజ్ఞానులను ఉద్ధరించుట కెంతయో కృషి గావించిరి. అందు కొఱకు ప్రజాభాషయందు గేయములను రచియించి హరిగోవింద గోవిందయను గోవింద వాక్యములచే ప్రజల నుత్తేజితుల గావించియుండిరి. వీరి తత్త్వములకును కాలజ్ఞానమునకును మిగుల ప్రచారము ప్రాప్తించియుండెను. వీరి మనుమరాలగు ఈశ్వరమ్మగారు తమ జీవితకాలమంతయు బ్రహ్మచారిణిగ నుండి తాతగారివలె దేశదేశములు తిరిగి ధర్మోద్ధరణము గావించి యుండిరి.

సిద్ధయ్యగారు ముడిమాలకు ఈశాన్యభాగమునందొక మఠమును నిర్మించుకొని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారి పగిది జీవసమాధి నొందిరి. వీరి కుమారులు పెదవీరయ్య గారును అచ్చటనే సమాధి చెందిరి. ఆమఠమునందు నేటికిని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారి పాదుకాదులు పూజింప బడుచున్నవి. ఇప్పటికిని వేలకొలది జనులు ఈపవిత్ర మఠముల సందర్శించి మనశ్శాంతిని బొంది ధన్యులగుచుందురు.

## ఉ ప సం హా ర ము.

శ్రీ విజయనగర సామ్రాజ్యము చిన్నాభిన్నమైన తదనంతరము క్రీస్తుశకము పదునేడవ శతాబ్దమునం దక్రమములు, అన్యాయములు, అనాచారములు, కులమత ద్వేషములు క్రమాభివృద్ధి నందినవి, అట్టియెడ సామాన్యజనులు

నిరాశా నిస్పృహలయందు మునిగియుండ శ్రీ వీరబ్రహ్మేంద్ర యోగి 'చెప్పలేదంటనక పొయ్యేరు నరులార మీరు!'- అని యుద్బోధించుచు ప్రజలను మేలుకొలిపి యుండెను. కలి యుగమునందు జరగనున్న వీరపరిపాలనము, దుష్టుల పాప కృత్యములు నపాయకర ప్రజల యీతిబాధలు వివరించుచు దారిద్ర్యము క్షామము భూకంపాదులచే ప్రజలు పొందనున్న దురదృష్టము నుండి విముక్తి ప్రసాదించుటకు శ్రీ వీరభోగ వసంతరాయులను ధర్మవీరు డవతరించి రామరాజ్యస్థాపనము గావించునని కాలజ్ఞానమును ప్రబోధించుచు నూతనోత్సాహ మును జనులకు బ్రహ్మంగారు కలిగించిరి. వీరు సర్వమతీయు లను సోదరులగా భావించి సమతా వాది [illegible] సర్వాంతర్యామియగు పరమాత్మ నుపాసించుటయే సర్వజ[illegible] సమ్మతమగు మతమని చాటి చెప్పియుండిరి. కక్కయ్య కథ[illegible] నము ననుసరించి యస్పృశ్యతా భావమును పాఱద్రోలుటకు[illegible] హరిజనోద్ధరణమునకును మార్గదర్శకత్వము వహించి న[illegible]డిరి. వీరి కాలజ్ఞానము నందలి వాక్యములు యదార్థము బోధపడగలదు. శూద్రులకు వేదమంత్రాధికారము లేదన[illegible]చుండుట గమనార్హము. 'బంగార మొల్లను- బరువుగా వాదమును ఖండించి బ్రహ్మము నెఱింగిన వారందఱు[illegible]చును! పాడు సొమ్ములు మాలపడునయ్యా బ్రహ్మం! బ్రాహ్మణులే యగుదురని బోధించియుండిరి. 'చిల్లరరాళ్ళ[illegible]రిగోవింద గోవింద! శివగోవింద! గోవింద!'' యని మ్రొక్కుతుండంటే చిత్తము చెడిపోవును- చిత్తమునందు[illegible]నము జేయుచు బంగారపువిలువ తగ్గుటను గూర్చి వీరు చిన్మయజ్యోతిని జూచుచునుండుము'- అని ప్రబోధించిన[illegible]రించియే యుండిరి. వీరు తమ ధర్మోపదేశములచే [illegible]పర్వతము సత్యాహింసలకు విలువ నొసంగి సకల



విగ్రహారాధనమును ఖండించి యుండలేదు. సన్యాసము స్వీకరించినగాని మోక్షము కలుగదను మూఢనమ్మకమును ఖండించి రాజయోగము విశిష్టమైనదనియును, నీతి నియమ యుత గౌరవప్రద సంసారికజీవితమును గడపుచు మోక్షము నార్జించదగు ననుభావము పెంపొందించిరి.

శ్రీ వేమన యోగీంద్రునివలెనే ప్రజాభాషయందు చెప్పిన కాలజ్ఞానతత్త్వములు, గోవిందనామములు బహుళప్రచారము పొందినవి. కపటయోగులను దొంగసన్యాసులను గుర్తింపు మని హెచ్చరించుచు 'బాధగురువుల పంచన జేరిన భావము [illegible]మనురా- ఒరే ఒరేయ్! భావమందున బ్రహ్మకాంతిని [illegible]చుచు నుండుట సరే సరే!'- అని ప్రబోధించియుండిరి. [illegible] ఆంతరంగిక నైర్మల్యమునకు విశుద్ధమైన ప్రవర్తనము [illegible]ంబగు ప్రాధాన్యము నొసంగి సోమరితనమును తెగడి

మతసారము నుద్బోధించి మానవులను ధర్మోన్ముఖులుగా నొనరించి యుండిరి. వీరి బోధనలు సర్వమానవజాతికిని శిరోధార్యములు. శుభం భూయాత్ !

ఇతి శ్రీమత్ కోదండ రామార్పణమస్తు ॥

మంగళం మహత్ ।

హరిః ఓమ్

శ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీ

—*—





శ్రీ రత్నా ప్రింటర్సు, రాజమండ్రి

READINGROM

